Barcode - 2040100047202
Title - Pandari Bhagavatam Dvipada kavyamu
Subject -
Author - P.Narayana Charyulu
Language - telugu
Pages - 635
Publication Year - 1978
Creator - Fast DLI Downloader
https://github.com/cancerian0684/dli-downloader
Barcode EAN.UCC-13
2040100047202

పండరీ భాగవతము

[ద్విపద కావ్యము]

రచన

పుట్టపర్తి నారాయణాచార్యులు

ప్రతులకు

పుట్టపర్తి నారాయణాచార్యులు

కడప.

రెండవ ముద్రణ
మార్చి, 1978

ముద్రణ
క్రాంతి ప్రెస్
12, ఫ్రాన్సిస్ జోసఫ్ స్ట్రీట్
మద్రాసు-1

పీ ఠి క

''మీా రేదియు పెద్ద గ్రంథమేల వ్రాయలేదు? ఇది చాల యేండ్లుగా - చాల మంది నన్ను వేసిన ప్రశ్న ప్రశ్నవేసిన వారే కాని-నా యుత్తరము విన్నవారే లేరు ఈ ''పండరీ భాగవతము'' వ్రాసి దాదాపు ముప్పది యేండ్లకు పైగా నైనది ఇరువదివేలకుపై చిలుకు ద్విపదలను వ్రాసియున్నాను కాని వీనిని గడ్డకు తెచ్చుకొను మార్గము! కాలము గడచుకొలది-నా నిరాశ యెక్కువైనది, నిరాశతో వ్రాతప్రతి యందుపేడయు బెరిగెను ఆ ద్విపదలలో గొన్నిటిని చెదలు దిన్నవి కొన్ని నీటిలోఁ దడిసిపోయినవి ఇప్పుడు ప్రచురించిన ద్విపదలు యీా ప్రమాదములకుఁ దప్పి నిలిచినవి కొందరీ రచనలను ద్విపదలని చప్పరించిరి వారికి చేనేమి బదులిత్తును? ఛంద పద్ధతిని జూచి రచనలపై రాగద్వేషములు పెంచుకొనువాడు-రసిక బ్రువుడు - అంతే

తెలుగు దేశములోని ప్రకాశకులు నన్ను దోచివేసిరి నే నిప్పటికి వ్రాసిన పుస్తకములు వంద కాని, వానితో ప్రకాశకులు ధనవంతులైనారే కాని - నా దారిద్ర్యము పోలేదు కాగా పోయిన సంవత్సరము - ఐదారు పుస్తకములు స్వయముగా వేసితిని వానిని కర్చుపెట్టుకొనుటలో కడపజిల్లా కలెక్టరుగారైన వి చంద్రమౌళిగారు యెంతో తోడ్పడిరి వారి యుదార హృదయమునకు నా నమస్కారములు జిల్లాపరిషత్తు డిప్యూటీ సెక్రటరీగారైన యానంబాక వెంకటేశ్వర్లుగారు సాహసముతో నాకు సహాయపడిరి వారిది వెన్నవంటి మనసు సెక్రటరీగారు తోడ్పడిరి కడపజిల్లా పరిషత్తు చేర్మన్ సూర్యనారాయణరెడ్డిగారు యీా ప్రయత్నమునకు తన చేయూత నిచ్చిరి పై యిర్వురి యుపకారమును స్మరింతును

అనంతపురం జిల్లా డిప్యూటీ సెక్రటరీగారైన పులికల్లు రామచంద్రపిళ్ళెగారును, విద్యాశాఖాధికారిణి కుమారి నంద్యాల లక్ష్మీదేవమ్మగారును, పుస్తకములు కర్చుపెట్టుకొనుటలో సాయ

పడిరి అనంతపురము-కర్నూలు-కడప మండలముల యుపాధ్యాయులందరును దోడ్పడిరి కర్నూలు జిల్లా శాఖాధికారి అనుపూరు నాగభూషణరావు నాకండగాఁ నిలిచెను వీరందరు నా కింతకుముం దొనర్చిన యుపకారఫలమే - యీ గ్రంథప్రచురణము

సాహిత్య అకాడమీ కార్యదర్శి దేవులపల్లి రామానుజరావు గారు నాకుఁ జిరకాలమిత్రులు సాహితీపరులు ఉదారులు వారు అకాడమీ పక్షమున మొదలు ''పండరీ భాగవతము'' నకై వేయి రూపాయలు మంజూరు చేయించిరి మరల నా కష్టములు చెప్పికొనగా సాహసించి రెండవ వేయి నిప్పించినారు వారికి నా నమోవాకములు అకాడమీ అధ్యక్షులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు నాకు చేసిన సాయము మరువరానిది వారి సహకారము లేనిచో అకాడమీ సాయము లభించి యుండెడిదిగాదు వారికి నా నమస్కారములు

సహృదయకవి వై సి వి రెడ్డి నా ''పండరీ భాగవతము'' వ్రాతప్రతిలో నుండగనే పలుచోటుల చదివి దాని ప్రచారమునకుఁ దోడ్పడెను అట్లే మరికొందరును బాసటలై నిలచిరి వారి యుపకారమును మరువ జాలను

సిండికేటు (అనంతపురం) బ్యాంకు మేనేజరు నంద్యాల వెంకట సుబ్బయ్య నాకభిన్న మిత్రుడు అతనికి నిండు దీవెనలు దీనిలో కొంత భాగమును తిరుపతి దేవస్థానము వారు 'సప్తగిరి' పత్రికలో చాల కాలము ప్రచురించిరి వారికి నా నమస్కారములు మా పాఠశాలలో నున్న వాట్కిన్సు సర్వాంగ సుందరముగ 'విఠలుని' బొమ్మ గీచి యిచ్చినాడు వానికి నా యాశీర్వాదములు శ్రీ ధనికొండ హనుమంతరావుగారు యెన్నో కష్టముల కోర్చి గ్రంథమును సుందరముగ ముద్రించి యొసగిరి వారికి నా మనఃపూర్వక నమస్కృతులు

ఇది భక్తి కావ్యము జరుగగల సర్వమునకును విఠ్ఠలేశ్వరుని దయయే ప్రధానమై నడిపించును

''పుట్టపర్తి''

విషయసూచిక

—o—

1	పుండరీక చరిత్ర	1
2	చోఖామేళుని కథ	213
3	నామదేవ చరిత్రము	287
4	గోరాకుంభారు కథ	457
5	నరహరి చరిత్రము	563

పుండరీక చరిత్ర

పండరీభాగవతము
(పుండరీక చరిత్ర)

ఓంకార వనజ పీఠోద్భవమాన
శంకారవాత భక్తజనహృదాసీన
నవికృతసంధాన నతి సుఖాధాన
వవగుణగణహీన, వఖిలప్రధాన
విశ్వవిధాన , సంవిత్సుఖతాన
విశ్వసమాధాన విశ్వావధాన
విశ్వప్రదీప, విశ్వేలప్రతాప
విశ్వైకరూప, విభిన్నోపతాప
పీశ్వరవినుత మునీశ్వరహృదయ
భాస్వన్నఖాంగణ బాలార్కమూర్తి
బోధావతార, దుర్వాదనికార
బోధైకసార దుర్బోధ్యప్రకార
గళిత వికార విక్రమకళాధార
సలలితశృంగార - శమితాపచార
క్షపిత రాక్షసవీర సరసవిహార
విపుల యశోహార - విశ్వనిస్తార
నాగమతాసార హంస నిధ్యాన
సాగరామృతము గోపీగణోరోజ
గంధిలవక్ష - వికచనేత్ర వనజ
బంధుర నీల దివ్యకటాక్ష పాత
సంచాలితామరీ సముదయ - విబుధ
సంచకుం గటితటీ సపదేక హస్త

సకల ప్రశస్తు, శాశ్వతు, నజు, నగుణు
చక చక న్మృదుహాస చంద్రయోత్ఫుల్ల
లలిత గండస్థలు లావణ్యమూర్తి
ఫలితావతారునిఁ బండరినాథు
సన్మన్నిధానంబు, నతి భక్తిఁ గొలిచి,
విస్మయావహమూర్తి విమల సత్కీర్తి
విదళితార్తి సంవిత్పరిస్ఫూర్తి,
మద భరాలసనేత్ర మంజుల గాత్ర
పద్మసుందరవేణి, పద్మప్రదాత్రి
పద్మనాభుని రాణి, భావించి వేద
సద్మీకృతాంభోజ సముచతుర్వక్త్రి
త్రిదశ భాగ్యవిధాత త్రిభువనతాత,
సదమల మునిజాత శరణప్రదాత
భక్తసంచయ వేత, భవభయత్రాత,
సక్తమానసమున శతధృతిఁ దలఁచి—
కవికుల మానస కలహంస భావ
నివహమాల్యాంచిత నీరదపార
దావదాత శరీర సఖిల పవిత్రి
పావనగాత్రి, నబ్జసమాన నేత్రిఁ
జంపకనాద నిలింపవిభూష,
శంపాతాఽజ్ఞాన, పంకహరాఽభిధాన
జ్ఞానప్రదాయిని, జ్ఞానైకమూర్తి
మౌని నిధ్యాన నభోనీరదమ్ముఁ—
దొలి మునుకుల నేర్చి కల కలఁ బలుకు
చిలువారు చిలుకతోఁ జెలఁగెడు దానిఁ
గవి సహృదయతాఖ్య కనకహర్మ్యమున
నివసించుదాని వీణియచెక్కు గిట
పలికించుదాని మజ్జ్వలసామపంక్తి

లలితహస్తాబ్జ పాటల కాంతిఁ జేసి
తన యక్షమాల కౌస్తుభమ నింపు దాని—
వనజగర్భుని తపఃఫలము మచ్చిత్త
ఫలకంబునను నిల్పి భారతీదేవి—
నెలవంక పూవు మిన్నేటి నెట్టెంబు
దుదురాకభోగులు మృదుల కటాక్ష
మధుర నేత్రములు వామాంగాయమాన
వామాక్షి వాసుకి వలయంబు - హస్త
భీమ త్రిశూలమ్ము వృథు సర్పరాజ
పట్టబంధం - బొవసరిత్సైన నగవు
వెట్టవ ధరియించి - నిబిడానుకంప
భోడవయి నిల్చిన భోళ్కిఁ జూపట్టు
మృదురూపు లోఁ జూపు నిడి పరీక్షించి,
నాయావలకు గీము నా చేయు నోము
నా యూర్పు నా చూపు, నాదు జీవనము
నా సకలంబైన నగవుల ఐరణి
నా పవిత్రి వినీత నా కేశమకుట
మణిఘృణి వేష్టిత మంజుల పాద -
వణిమాదివిద్యా మహాబోధ కలిత
కేళి భ్రూమధ్యస్థలీలోలమూర్తి
బాలిశజన మతి భ్రమకరి యోగ
విద్యావిధాన సంవేద్య మునీంద్ర
బోధ్య' సహస్రార పుష్కరశోధ్యఁ
గుండలినీశక్తి, గుహానిఁ జాముండి
ఖండేందుధర మనః కమల భౌరభము
మద భరాలసహాస, మంజుల భూష
మదిరావిఘూర్ణిత మృదితాక్షి మంజు
శింజాన మంజీర చిన్మయమూర్తి

గుంజావిభూషిత, కూట మాతంగి
మరకతశ్యామ, మన్మథరాజ్యలక్ష్మి,
గిరిరాజపుత్రికఁ గీర్తించి మ్రొక్కి—
తక్కిన దేవతాతతికి సద్భక్తి
నెక్కొన దలఁపించి నిటలంబు వంచి—
రామగుణగ్రామ రమ్యకాంతార
సీమ విహార రసికులైన యట్టి
వర కపీశ్వర కవీశ్వరుల భూషించి—
యరుదార వేదమ్ము లటు విభాగించి
జగతికి నొసఁగి సాక్షాద్విష్ణుఁడనగ
నెగడి - పంచమవేదముగ వెలుఁగొంద
భారతమ్మొనరించి భాగవతమున
సారవేదాంత విజ్ఞానమ్ము గుప్ప
కృతకృత్యుఁడయిన సుకీర్తి, మౌనీంద్ర
నుతమూర్తి, సంవిద్విధుత మనుజార్తి
విమలు "వేదవ్యాసు" విమతిఁ గావించి—
కమనీయ కవితా వికాసంబులకును
నవ వసంతంబైన నానార్థ భవ్య
కవికులగురు వచోగతిఁ గీర్తి సేసి—
భాస-సౌమిల్లక-బాణ దిఙ్నాగ
భాసుర శూద్రక ప్రముఖ సత్కవుల
లలితవాణీ తమాలతికాఽతివేల
పులకాయమాన వాక్పుష్పుల నెంచి
ధారుణీతలముఁ బూత మొనర్చు కొఱకు
భారతీదేవి పుంభావమ్ము పూని
పుట్టినట్టుల, రసమూర్తియై బిరుదు
గట్టిన కవుల సంస్కారమే కదల
రచన సేసిన మహారసిక కోటికిఁ

ప్రచుర నాటక కర్త "భవభూతి" నెంచి
ప్రవరసేనాదిక ప్రాకృత సుకవి
నివహంబు మదిలోన నిలిపి కేల్మోడ్చి—
తులసీ పవిత్ర భాషల రామపూజ
సలిపిన [1] తులసి కంజలి ఘటియించి—
సుడి గంటమూ బూని పండరీశ్వరుఁడె
పసగొని లిఖియింప భక్తి క్రమముగఁ
గవిత లల్లిన పూత భవులఁ జిద్గగన
రవులఁ [2] దుకాది సత్కవుల సేవించి—
తొలుదొల్తఁ దెలుఁగునఁ దొలకరి వేళఁ
బలుకు గోయిల క్రొత్త వగ వస్తు కవిత
నక్షర రమ్యత నఖిల సూరులను
బక్షంబు సేయంగఁ బలికిన యట్టి
భట్టారకుని —నిరవద్య పాండిత్య
పట్టభద్రుని గుణభద్రుని దలఁచి,
తెలుఁగు కొలంబు నోములు పండఁ బుట్టి
తెలుఁగు బల్కుల తీపి తెట్టున గట్టఁ
దనుపు వెన్నెల పల్లఁదనము శేఁకగురు
నెఱపిన జిగి ప్రియాతరుణాధరంపు
జవి మలయానిల సారసౌరభముఁ
జెవి కింపయిన విపంచికల క్వణన
మొకచోటఁ గూడ భావుకులు తూగాడ
నకలంకమగు కైత లల్లిన యట్టి
నిష్కంపు యోగి, నిర్నిద్రానురాగిఁ
దిక్కనామాత్యు నాదృతిఁ గీర్తి సేసి—
మల్లికాపరిమళం బల్లికొన్నట్టు

1 తులసీదాసు
2 తుకారాముడు మొదలైనవారు

లల్లి దెమ్మెర ల్లల్లనల్లన పిచు
కరణి - రచన సేయు ఘనుఁడు ప్రబంధ
పరమేశ్వరు"నకుఁ బన్నన మంజలించి—
యువికలావేశ విత్తార్ధ్యులై - దేశి
కవితఁ బరిమళం బవఘళింపంగ
జానుఁ దెనుఁగునఁ గూర్చి చనిన కళా ని
ధానుల - శివకవితతిఁ బ్రస్తుతించి—
పలికిన పలుకెల్లఁ బరమేశునెదుట
నిలిచిన దీపంబు కళికగా వెలయఁ
దలఁడింప విమతపంక్తులు వచోధాటి
కలఘు కవిత్వంబు లల్లిన శాస్త్ర
పరిణాహా గంధబంధురుఁడైన పాల
కురికి సోమన' కేటికోళ్ళు చెల్లించి—
దివనాథు నవతు నాచన సోమనాథు
మనమునఁ బలు మెచ్చు మలయంగ నొప్పి—
రాజాలకును గృతిరత్నంబు వీక
రాజరాజగు రఘురాము శ్రీ చరణ
వలయంబులో మాటి, వంగొన్న మేటిఁ
దలఁచి 'పోతన్న' స్వతంత్ర మానసుని
మరి యద్యతన కవివరశక్తి రక్తి
గుణుతించి - భావి విజ్ఞులఁ గుస్తరించి
భక్తుల దాసుండ భక్తుల లెంక
భక్తుల పడిగాపు భక్తిజీవనుఁడ
భక్తిగోత్రుండ - సద్భక్తి వంశ్యుండ
భక్తిదావల్యుండ భక్తిబంధుండ
విదితాష్ట భాషా కవిత్వ నిర్మాణ
మదబంధురుఁడ కళా మహాశ రాహస్య
పేనధి - నవధాన చిత్రచణుండ

భావుకు లెల్లరుఁ బ్రమదంబు నొంది
'భళి భళి' యని మెచ్చ భక్తకుటుంబ
ములు దల లార్చి కన్నులను మోడ్వంగ—
భక్తభండారంబు పండరీశ్వరుఁడు
రక్తి దులకాడ సంభ్రమితుఁ డావేశ
మున ఘల్లు ఘలు ఘల్లు మని వలయములు
వినదింపఁ బ్రేంకణంబునఁ జూప రసము
యమకంబు గమకంబు ♦ నమరిన జాతి
గ్రమ వాకాన్వయముఁ గారకముల సొంపు
పదములఁ దూగు నాదములలో బాగు
పదకవి గతియుఁ, జొప్పడినట్టి మితియు
ధ్వని యలంకార, ముత్తమ శైలి, పాక
మనవద్య మౌచితి యర్థవిన్యాస
మప్పుడప్పుడు గుప్పు గుప్పున వెడలి
ముప్పిరిఁగొన జేయ మోదంబు విబుధ
కోటికి రచియింతు ఘోర దుర్జన్మ
పాటన ప్రవణుఁడౌ పండరినాథు
గుణపరిమళములు గుబులుకొనంగ
నెనిమిది దిక్కుల నెంతయు వేడ్కఁ
బరమంబుఁ బండరీ భాగవతమ్ము —
నరు దరు దనఁదగు నా పురాణంబు
నకు మొదలెట్టి దన్ననుఁ బవిత్రంబు
సకల మునీంద్ర సంశ్రయమైన యట్టి
నైమిశంబనెడు గణ్యారణ్యమందుఁ
దాపస వ్రాతులు దత్త్వవిజ్ఞాన
సహితులు సమ్మోద మహితులు ♦ సుజన
విహితులు మునులెల్ల విశ్వేశ్వరునకు
నాతత వేదవిద్యాన్వయాపునకుఁ

ప్రీతిగా సత్రంబు వేల్వఁ దొడంగి
గుమి గూడి నిష్ఠించి విమల పురాణ
సముదయ గూఢార్థ సముపేతు సతి వి
నీతుఁ దోషిత బుధవ్రాతు విఖ్యాతు
సూతునిఁ జూచి విస్ఫుటవాక్యములను
వని రిట్టు లో సూత! వినయాధినేత!
మునిజన గీత! మా పున్నెంబు వలనఁ
గలిగిన దీనాడు గలిమలాపహము
దిలకింపఁగా భవదీయ దర్శనము—
నీ వెఱుఁగని యట్టి నిఖిల పురాణ
భావంబు లెవ్వియు లేవు రూపింప
వ్యాసాదులగు మునీశ్వరులును నీవు
భాషింప వలతురు బహు ధర్మములను,
గావున మాపైని గనికరం బుంచి
వే వివరింపుము విస్ఫుట ఫణితి
దైవతక్షేత్ర తీర్థమ్ములు పరమ
పావనంబు లయిన తావెద్ది గలదొ!
అని యిట్లు మునులెల్లఁ దమఁగూర్చి యడుగ
వినమితమస్తుడై వనజోపమములు
గరములు మొగిచి–పింగళజటా భార
పరిణతశిరు, వారిధరనీలదేహ
కాంత కాంతిచ్ఛటాఽఽకలిత దిగంత
దంతుర మృగచర్మధరు, మహాశాంతు
దండమండితు, మహోద్దండ పాపౌఘ
ఖండన కుశల తీక్ష్ణ కటాక్షపాతు
సాత్యవతేయు నిశ్చల భక్తియుక్తి
మత్యుపహాతుఁ జేఁ మవపారఁ దలఁచి
చిఱునవ్వు మోమున నెరయంగఁ బలికెఁ

పరమ పూరుషునకుఁ బ్రాణంబులార!
మునులార! విజ్ఞాన ఘనులార! పూత
తనులార! శాంత్యేకధనులార! కర్మ
పరులార! పరనయాకరులార! ముక్తి
తరుణీ స్వయంగ్రాహ వరపుణ్యులార!
చనవు సేయుటెగాక సకల విజ్ఞాన
మునకు నాశ్రయభూతులనఁ జనునట్టి
మీ యెఱుంగని యది మేదిని గలదె!
నాయందుఁ గృపసేసి నన్నడిగితిరి
ధన్యుండనైతి హస్తమ్ములు మోడ్చి
మాన్యులు మీకెల్ల మఱి మఱి మ్రొక్కి-
పండరీశ్వరునకు భక్త్యేకధనున
కండజగమనున కతి ప్రీతి నెఱిఁగి
విపుల ధర్మవ్రాత విజ్ఞాతమైన
యపగత కల్మషుండైన, విష్ణ్వంశ
మైన వేదవ్యాసుఁ డర్థితో నాకుఁ
దాను బోధించిన తత్త్వంబు వట్టి
పలుకుదు వినుఁడు సకలనాకిమౌళి
విలసిత నవరత్న వితతి పీరంధ్ర
రోచిర్వితాన విరోచమానాంఘ్రి
యాచాంత మన్మథుం డాదిదేవుండు
ప్రమథాధినాథుండు ప్రమథరూపుండు
ప్రమథిత రాక్షస ప్రభుకోటి కోటి
శాలక్తకాక్త సవ్యపదుండు విధృత
శూలుండు కలిత కంకాళుండు కాల
కాలుండు శాత్రవాఁభీలుండు భయద
ఫాలుండు-సంవర్తలోలుండు భువన
పాలుండు రమణీయలీలుండు భరణ

శీలుండు శ్రితదేవజాలుండు నీల
కంఠ ఘంటానాద కంపితాళుండు
లుంఠిత భక్తార్తి, లోలార్క నేత్రుఁ
డతిదృప్త వలదృప్త వితత పాప
సుతుఁడు రక్షఃపరివృతుఁడు హృత్కోణ
గతుఁడు మహర్షిసన్నుతుఁడు భక్తౌఘ
పాతుఁడు వేదాంతసమ్మతుఁడు నందీశ
కృతచాటు వచనుండు హతవికారుండు
సతత శుభంకరుం డతులిత మూర్తి
భూతిభూషితుఁడు విభూతిశోభితుఁడు
భూతభావనుఁడైన భూతేశుఁ డెపుడు
కృపతోడ సాక్షాత్కరించి భక్తులకు
నెపమింత నెట్టక నిర్వాణ సుఖము
నెట్టన దయసేయు నట్టి యాకాశి
దట్టుడు మునులకుఁ దలమానికంబు
శైవాగమాచార జటిలుండు నిబిడ
భావనానిగడిత భవుఁడు నిపీత
జలధి గాంభీర్యైక జలధి యగస్త్య
పెలువాఱుచుండెడి సిద్ధాశ్రమమునఁ
దనపత్నితోఁ గూడ ఘన తపోనిష్ఠ
బనుపడ నిష్ఠించి దినములు గడప
వింధ్యమహీధ్రంబు వంధ్యగర్వమున
నాంధ్యంబు గ్రమ్మిన సకల లోకైక
దీపకుండైన యాదిత్యునితోడఁ
బావనిశ్చయమునఁ బంతంబు పూని
పెఱుగంగఁ దొడఁగినఁ దఱుగంగఁ దొడఁగె
పరమ భూసుర విధి ప్రణిపాతాచార
ములు గాల గమనంబు దెలియని భానఁ

గళనేదె జగతి భాస్కరరుచుల్మాపె
రిక్కలు రాలె విదుక్కులు దూలె
దిక్కరుల్ మ్రొగ్గె, దిగ్భిత్తులు వ్ర
జలధులు దొనఁకె, భువలయంబు [illegible]
బలిలోకమున సర్పకులపతి దనికెఁ
గళవళపడసాఁగెఁ గంది భూతములు
కలగుండు వడసాగె గ్రహమండలంబు
దలసూప కడఁగె సదాగతి వింధ్య
కుల మహీధరకూట కోటి ఢీకొనఁగ
భంగు భంగున దిశాకరుల కర్ణములు
భంగంబు నొందంగఁ బలుమఱు మ్రోపె
బ్రహ్మాండ భాండ మా పట్టున బెగడి
బ్రహ్మాది దేవతావరులుఱిచ్చవడి
తమలోనఁ బెనవడి తమ తమకైన
క్రమమున యోచించి గటిబిటిఁ బడుచు
వారును వారును వైకుంఠమునకుఁ
బాఱి మెత్తనిపాన పరియంకమందుఁ
బవడించి దేవతా ప్రమదలు క్రమ
నవనవోత్సాహ స్తనంబులు నిక్క
పీచోపులిడఁగ సంయమ్మూర్తులైన
వాచంయములు రెండు ప్రక్కల నిలిచి
తన చెన్నుపైఁ గనుల్కవములు నిలిప
కొని చిత్రముల విధంబునఁ బొల్చియుండఁ
గనక గర్భతనూజుఁ డనురాగ భరిత
మనమున గాత్రమ్ము మహతిలోఁ గలిప
యావేశ వివశనాట్యమ్ముల తోడ
భావించి భావించి ప్రస్తుతింపంగ
నిత్యముక్తులు సమున్నిద్ర మానసులు

ప్రీత్యతిశయమున రెండు కన్నులను
నానంద బాష్పంబు లావరింపంగ
మేనులఁ బులకలు మిక్కిలి వొడమ
మోడుపుఁ జేతుల మ్రొక్కుచునుండ
వాడి చూపుల వింత వాలకంబమర
లలిత ముల్గటి మండలములు చలింప
ఘలు ఘల్లుమని మేఖలలు నినదింప
సరములు నిక్కఁ జూపఱకుఁ గాయ్యెక్కఁ
దరుణ గండస్థల భరితస్మితములు
దిక్కుల వెన్నెల్దీఎంప జేయఁ
జక్కని డెక్కులు విక్క లయాను
గతిగాఁగఁ జలియింపఁ గ్రమపాదమ్ము
లతి మనోహరరీతి వచ్చరలెల్లఁ
బ్రెక్కుణమ్ముమఁ జూవ శ్రీదేవిగమల
నెక్కొన్నచూపులు పీలముల్గుటియఁ
దన పాదముల పై వుదగఁ గూరుచుండి
యనువుగాఁ బరిచర్య లాచరింపంగఁ
గొలువు దీర్చినవానిఁ, గోటిసూర్యులను
జాలుకవ పేయు కాంతులు గలవానిఁ
బొడమూవధాకున్న బొడవులవాని
గడలేని వాని-నెక్కడ మన్నవాని
గుణములు లేకున్న గుణములు వొంది
గుణివోలె ఘాయలఁ గురియించు వానిఁ
గలిగియులేని సకల లోకములనుఁ
గలిగించి-వెలిగించి-మలగించువానిఁ
జిక్క చిక్కనివాని నెక్కటి వెలుఁగు
నెక్కటి-బగుతుల-దిక్కైనవాని
నిడుదఁ గన్నులవాని సదురాజునేలు

వదువున గనువట్టు వదనంబు వాని
నెగు భుజంబులవాని నెమ్మెదొలంకు
వగల నవ్వులుగల వాతెఱవాని
జిలుగు దువ్వటివాని శ్రీవత్సకాంతి
కలకల లాడు వక్షః స్థలివాని
వెడఁద పొక్కిలివాని-విశ్వవిశ్వములు
గడుకొని రక్షించు నెడగలవాని
నరిలేనివాని నిశ్చల మైనవాని
పరగఁ జెక్కులజాలు జవ్వాదివాని-
భువనంబు లేవియుఁ బొదలకమున్న
భవుకాలి గజ్జెలు పలుకకమున్న
జలధులు సర్వంబు నెలయకమున్నఁ
గలయంత జగతిఁ జీకటి రాకమున్నఁ
గమలంబు పొక్కిటఁ గదలక మున్నఁ
గమలోదరుఁడు శ్రుతుల్గఱవకమున్న
నటమున్న నటమున్న నటమున్నమున్న
వటపత్రశాయియై బొటవ్రేలి నోటఁ
జవుకుచుఁ దానొక్క శిశువు పోలికను
భువనంబులను బండి నవ నవ రీతిఁ
దనలోనెఁ దానవ్వు, దానికినవ్వు
తనరూపె దాఁజూచి, దానికి నవ్వు
తనపల్కు దావిని, దానికి నవ్వు
తనచేత దానెంచి దానికి నవ్వు
నవ్వుపుట్టుకఁ జూచినవ్వు క్రీడించు
నవ్వి శ్వకారణు నఖిలాఁభి గమ్యు
వేదాంత వేద్యు, సంవిన్మూర్తి, భేద
వాదాఽవిషయు, భవభేదన ప్రవణు
విశ్వేశు, విశ్వాత్ము, భక్తైకనిలయు

శాశ్వతానంద సంశ్రయు గుణాఽతీతు
సగుణు నిరంజను నిగడితభక్తు
నిగమాగ మాధీను నగణితశక్తి
నవ్విష్ణుదేవుని ననలారఁ గాంచి
చివ్వ నంగరములుపేర్చి మస్తములు
వంచి వందించి గీర్వాణ సంఘంబు
లంచిత మగుభక్తి నాత్మలు గరఁగఁ
బులకలు దనువులఁ దిలకంబులొత్త
నిలుచున్న, నపుడింద్ర నీలాచలంబు
చెలుల నెక్కొన్న చందురుని వెన్నెలల
తెఱఁగున నవ్వవా తెఱఁ గ్రందుకొనియె
నవ్విష్ణుదేవున, కద్దానిఁగాంచి
యవ్వెరించి దలంచి యఖిలగిర్వాణ
గణము నివారించి, కమలాక్షుఁగాంచి
వినయ మాధ్వీకమిశ్రణమున మిపులఁ
జవిఁగొల్పువాక్య సంచయములఁ బలికె
భువన పావనమూర్తి! పుణ్యైకవర్తి!
సదమలకీర్తి సంవిదిత లోకార్తి!
మదవినివర్తి! సమ్మద పరిపూర్తి!
జయభక్త మందార! జయదుష్టదూర
జయ జగదాధార! జగదేకవీర!
జయ నిత్యకల్యాణ! జయజనత్రాణ!
జయపాల దృగ్బాణ! సద్గుణాఽధీన!
జయవార్ధి పుత్రీశ! శమితాఽఽసురేశ!
జయభవ భయనాశ! జయసుప్రకాశ!
జయ మహోత్పలనేత్ర! జయసుచారిత్ర!
జయ నీలవృథుగాత్ర! జయమోక్షసూత్ర!
జయభక్త సంరక్ష! జయకృపాఽధ్యక్ష!

జయ సురశత్రు భంజన దక్ష వీక్ష!
విమల మౌనీంద్ర సంవిన్మూర్తి! గనుము
గమనీయ తరములు గన్నులనెత్తి
మమ్ము నీ వారిని మా తొలివేల్పు!
నెమ్మ వంబులు మోదనిభృతముల్గాఁగ
దేవాది దేవుండ! దేవతా వళికి
నీ వెరతకుఁడవు మాపెతలెల్ల
నీవెగాకింకిట నిలుకడ గాఁగ
నేవాఁడు విని తీర్పనెక్కటి గలఁడు?
ఆలకింపుము వింద్యమత్యవ శేవ
లోలమై త్రిభువన పాలకుండైన
దివస నాధునితోఁడఁ దెగమచ్చరించి
భువనంబులన్నిటి (బొరినాత్ర) మించి
గగనంబు దాటి భగణలోక మొరవ
తగ నాకలోకంబుదాటి సత్యంబు
వెనుకకుఁ దన్ని నిర్వేలప్రతాప
మునను పేథోండంబు మొనవధట్టించి
పెరిగిన దీవి యచ్చరులకు నింకఁ
దిరుగ భూములులేవు దివసనాథునకు
గమన మార్గము లేదు_గగనంబునందుఁ
గ్రమమైన గ్రహముల గతులునులేవు
వెలుఁగులేదింక భూవలయంబునందుఁ
జెలఁగవు భూసురావళి నిత్యకర్మ
ములు మారుతాంకూర చలనంబులేదు
నిలయెల్ల తీరువోయినది లేదొక్క
ప్రాణియుఁ ప్రాణంబుతోను సంవర్త
మీనాడె దోచివచ్చెనదో దేవ!
యేనేమి గావింతు నింక నా సృష్టిఁ

గావిత్తువో! లేక కన్నులు మోడ్చి
వనదింతువో! లోకపాలకుండివో!
కవిఎన వింత్యంబో! కమలాధినేత!
దయచేయు మనివంత దైవతలోక
భయ నివారకుండైన వనజాయతాక్షుం
డల్లన మొగమెత్తి పుల్లంబులైన
మొల్లలు నల్లినపోల్కి దయార్ద్ర
ములు గటాక్షమ్ములు నిలిపి వన్నిరు
చెలువొప్పవంతటం జిలికించినట్లుం
బలికె నీగతి జాలిబడవేల తుష్టి
విలుచనే నాదైవ నియతి వింధ్యమ్ము
పెరిగినంతటనె? భూసురకోటి పేగిం
బెరుగంగనిత్తునే! యరయంతి మున్న
ధరణీధ్రగర్వంబు దలగు మహాయ
మరుగుండు నా యాజ్ఞ, శిరములం దాల్చి
నా యగస్త్యునికడ కాతండు ప్రీతి
మీ యాపదలు దీర్చు మిన్నక యిపుడ
యని యట్లు పలియొంప నఖిలాగమాంత
వనజవనారుణుండనం బొల్చినట్టి
యక్కమలాక్షుని కజుండు గేల్మోడ్చి
తక్కొన్న భక్తి వందన మాచరించి
కదలిన వెనువెంటం గదలిరి సురలు
మదిలు నమ్ముదమున మదియించి మొదల
నంత సురశ్రేష్ఠు డఖిల గీర్వాణ
సంతతితోం గూడ నరసరం జారి
శర్వుండు దయతోడ సాక్షాత్కరించి
సర్వుల నిజ జూట చంద్రమః కిరణ
నికర నిష్యందిచంద్రికలతోం, దరుణ

వికచాబ్జ నిభనేత్ర విగళితాఽపాంగ
ములను, శారీరకమలములఁ జిత్త
మలముల నడఁచి నిష్ఫలుని రక్షించు
నట్టి వారాణసి నప్పుడు చేరి
చెట్టు చెట్టున వ్రేలి చిందిల్లు కావి
గోవణంబులఁ గాంచి గుప్పెదుదా?
భావజ సంహార ప్రస్తుతి గీత
నినదంబులను బ్రతిధ్వను లీనుదాని -
మిను గప్పుకొను హోమమేచక ధూమ
తతిచేతఁ బాప సంతతిఁ ద్రోలుదాని
నతి ముగ్ధ మునికన్య కాంతతలమ్ము
లందునఁ బండి రోమంథమ్ము సేయు
సుందర మృగవత్స నందమౌదాని—
వటుజన స్వాధ్యాయ వర్ణంబులెల్లఁ
బఠియించు శుకమ్ము వట్రిల్లుదాని
నలువొప్పఁగా మహిమ్నస్తోత్రములను
మరియు నిందిందిరంబుల నొప్పుదాని—
ఖగ గర్భ నిష్కుట గళితనీవార
నిగదిత జీవశాంతియయిన దానిఁ
బరమ పవిత్రలోపాముద్రవైన
చరణ చిహ్నముల, సుస్థిరమైన దాని
మునిగేయమాన వేదనినాద నిభృత
తమ సమీర తరంగ తతి వీచుదాని
సిద్ధాశ్రమముఁ జేరి, చిరతపోయోగ
సిద్ధ కాంతిచ్ఛటాఽఽబద్ధాఽపఘనుని
శాంతి కరండ నిశ్చల నేత్రదృష్టి
తంతు సందానితోత్తమ కుటీతలుని
రుద్రాక్ష భూతి వినిద్ర ముద్రాభి

ముద్రిత కృతక సంపూతావయవుని
లలిత కిసాల పాటల జటాగ్రంధి
కలిత హేమకిరీట కాంతివైభవుని
ప్రతిశివనామ సంభవదార్ద్రపులక
ప్రతతిని గూహాత వత్స ప్రదేశు
ప్రతిశివనామ సంభవదార్ద్రహాస
జాతచంద్రికా వితానిత పురోదేశు
ప్రతిశివనామ సంభవదార్ద్రబాష్ప
వితతి ముక్తాళికలిత హృదాకాశు
ప్రతిశివనామ సంప్రభవదుత్సాహ
గతి తరంగిత కాయకాంతి విశేషు
ప్రతిశివనామాంకురితర సావేశ
గతసైజ రవకంఠ ఘంటానివేశు
లోకైకధన్యు, త్రిలోకాఽఽభిమాన్యు
భీకరమన్యు, నిర్భీక చైతన్యు
విగత మాలిన్యు సంవిద్భాగ్య గణ్యు
న గణితపుణ్యు, దయైక శరణ్యు,
ప్రమథస్వరూపు, నిర్మథితోపతాపు
ప్రమిత చంద్ర కలాపు, ప్రమదదాఽఽలాపు
పరమ శివాఽఽచారు, భయద హుంకార
భరచలిత విమత భాగ్యవిస్తారుఁ
పంచాక్షరీ మంత్రపరు, లలాటాక్షి
వంచితమధుర శివాఽఽకారు, ధీరు
నయ్యగస్త్యునిఁ గాంచి హస్తద్వయమ్ము
చయ్యనఁద వటస్థలినిఁ గదించి
మ్రొక్కుచు నిల్చి నిరూపింప నీదు
దక్కువెక్కువయను తారతమ్యంబు
పరమపవిత్ర శాంభవవైదీక్ష

నరుదారఁబొరసిన యట్టి తేజమ్ము -
గనులెత్తి చూచె నగస్త్య యక్కమల
జుని మఱి దక్కిన సురసమూహమ్ము -
వెలఁది వెన్నెలతేట గిలకొట్టునట్టి
యెలనవ్వుఁదఱచు తెప్పల నస్తరించి -
ప్రవిమల భక్తి సంగతపులకాళి
కవచిత తనుఁడౌచుఁ గడువడిలేచి
తొదరి లోపాముద్రతోఁగూడ నజుని
యడుగులఁబడి తక్కనమరప్రవరుల
కెరఁగి పాద్యాది సత్క్రియలుగావించి
సురుచిరదర్భ విష్టరములయందు
నునవిష్టులనుఁ జేసి, యొక్కింత ప్రౌఢ
విపుల సల్లాప సద్విధి నేదదేర్చి
వినయ, మానతమైన తనువందు, నిడుఁద
కనులందు మృదుగళ ధ్వని యందుఁబొందు
పడగ రూపెత్తిన బత్తియుఁబోలెఁ
గడఁగి బ్రహ్మను గాంచి కలశజుం డనియె,
వందనం బిదెచిదానందా! గోవింద
నందన! సురబృంద వంద విధాయి!
శరణంబు లోకార్తిసంహర! మోహ
హర! యోగిదహర పుష్కరమధ్యవర్తి!
చిన్నశరీ బోధశృంగారరూప
వెన్నెలకోలు! నిర్వేలానుభావ!
యేటికోళ్లు! గుణత్రయోద్ధస్వరూప!
కూటస్థ! వేద నిష్కుట పరభృతమ!
పంచతన్మాత్రరూపా! నమస్కార!
మంచిత కర్మేంద్రియాతీత! పంచ
బుద్ధీంద్రియాతీత!—భూమ్యాదిక ప్ర

సద్భూతాఽతీత!—సద్విస్వరూప!
విషయస్వరూప! నిర్విషయ! విజ్ఞాన
విషయ! మోక్షానంద విషధి! భవార్తి
విషజాంగలిక! పూత! విశ్వాఽప్రతర్క్య
సమ్మతమూర్తి! విజ్ఞానసంపూర్తి!
సుషమాపరిష్కృత! శుద్ధకర్మాధ్వ
తోష స్వరూప! నిరీషణ! ముక్తి
భూషణ! సందేహదూషణ! భక్త
పోషణ! భక్త్యబ్జపూషణ! దుష్ట
శోషణ! శ్రుతితతి భాషణ! శోక
శోషణ! మునితపస్సుందర ఫలమ!
యాగాస్యమయ్య! మీ యాగమనంబు—
బహుతపంబులనైన, బహుళయాగాది
విహితనిష్ఠలనైన విధి బద్ధయోగ
మహితక్రమలనైన, సహరహరుదిత
బహుజపంబులనైన, భక్తిమార్గముల
నైనఁ దాంత్రికములనైన, త్యాగముల
నైన, వ్రతమ్ములనైన నిట్రులను
నైన, పునశ్చరణంబులనైనఁ
గానరానట్టి శోభగల నీవు
పొడసూపితివి ముందుఁబొడవయి నేఁడు
గడముట్టె నాపుణ్యకర్మంబులెల్ల
గంగసంగువ పైనిఁగడుకొని పాఱు
భంగిగానయ్యె సర్వాశ్చర్యరూప!
జలధికిఁ బాద్యపూజావిధానంబు
సలిపి, యొప్పింపంగఁ దలమగునేమి!
దినకరునకు వికర్తనునకు దీప
గణములచేఁ దృప్తిఁ గలిగింప నగునా!

కొండంతదేవునకుఁ బ్రయత్నమునఁ
గొండంత వత్తిరిఁ గూర్పఁగాగలమ్మో
యఖిలస్వరూపున కఖిల శక్తికిని,
నఖిలనిదానున కఖిలైకకర్త
కీ నీకు మా సాయమెంత! మా శేము
షీ నిపుణతయెంత! చేసెడు భక్తి
యెంత! సూపెడు శ్రద్ధయెంత! సన్నిష్ఠ
యెంత! శక్తియదెంత! యెంత మాకూర్మి!
యౌపచారికముగా నడుగుచెగాక
పావనవర్తి! సద్భావప్రవర్తి!
యడుగుచున్నాను, నాయడుగునీదానఁగు
నిదఁబోలదయ్య మీయెడను, నియ్యెడను
బాలచాపలముగా నగచి—సత్కరుణఁ
గీలించి—బదులివ్వఁ గృతమతి నగుదు—
వినవచ్చునో మీరు విచ్చేసినట్టి
పని! వినఁదగునేనిఁ బ్రార్థింతుమిమ్ము
సెలవిండు! నాసేయుసేవ గల్గినను
దలఁదాల్చి యానతిఁ దలకూర్తునమచుఁ—
దరువాత నరసహోదరుఁడు—విజ్ఞాన
పరిపూర్ణుఁడగు ఘటభవుఁడన్నయట్టి
నుడువులు—పెఱితేనె మడువులు—కూర్మి
పొడవులు—దనరొత్తి తొడవులు—నెఱిక
కడవలు—వినయంపుఁబడవలు—శ్రుతుల
మడవలు—దుష్టపొప్పడ నాలకించి—
యెనిమిదికన్నుల నిమపారి మివులఁ
దనుపారు జూపులఁదను వీక్షించి—
చెలువొప్పనప్పుడ చేయప్పళించి
బలు మొగంబున నిట్లు బలికె విధాత—

పరమర్షి! రమణీయతర వినయమునఁ
బరిగుప్తమై జ్ఞానబంధురంబైన
నీయుక్తి పేశల నీరదాసారపాత
మై, యింపువింపు సుధాంశునిరేఖ
వలె, వఱగప్పనత లిరుల వెనుక
వెలుఁగ తావులు చిమ్ము విరిగుత్తివోలెఁ
గరము మాచిత్త మాకర్షించె—జ్ఞాన
ధరమెల్ల నినుఁజేరి చరితార్థమయ్యె—
వదెచూడు! సమ్మీలితాక్షుఁడై, దీన
వదనుఁడై కూర్చున్నవాఁడె జముండు—
హుతవహుండదెగాంచు! వితతకీలుండు
గుత గుత యని లోనె కుములుచున్నాఁడు—
శక్రుఁడాతండె! నిర్వక్ర విక్రముఁడు
నాక్రమితుండయ్యె నలజడి చేత—
వరుణుఁ డాతండె నిష్ఠురపాశుఁ డిపుడు
వెరవేది—మినవీది—నరయుచున్నాఁడు
యాతుధానుండదే యటుసూడు! శోక
వీతప్రభుఁడు—కచ్చపీటఁబోయినది
బవనుఁడవ్వాఁడె తీవ్రావమానమున
వెవమించుచున్నాఁడు నిట్టూర్పుఁ బొగలు
వాఁడె కుబేరుండు! వనట యంతయును
గూడు గట్టినమూర్తి—గూరుచున్నాఁడు
వలిగిన చంద్రముః కళగల్గి—మత్త
మిలవంచె వీకామఁడీతఁడే సుమ్ము!
మఱిసిద్ధసాధ్య కిన్నరవర ప్రముఖు
లిరుఁగెలంకులవీరె! యిదుమల జడిసి—
మునులెల్ల వీరె చిద్ఘనులు పవిత్ర
తనులు—క్రియానిష్ఠ దళిత మానసులు—

నీరెల్ల నీప్రాపు నేరంగఁజేరి
వారిట బెద్దగా నమ్మఁ గిల్కొల్పి—
యిందఱకుపకార మిపుడు నీ వలన
సంధిల్లవలె లోక సౌఖ్యంబుగూడఁ—
దరువుల ఫలములు దనుపారినందఁ
దరువులు ఘటియింప దొరకొనునేమి?
జలదంబునందు నీరులు పెచ్చుపెరుఁగ
జలదముల్దాల్తునో జనములకిఁక!
సజ్జనుల్గావింప సర్వతమ్ము
త్రిజగముల నేమమిచ్చించి గాదె!
యటుగాన జగములకై నట్టినేగి
పటుబుద్ధి! నీవనివారింప వలయుఁ
బరికించితివొ లేదొ! పరమర్షి! వింధ్య
ధరణీ ధరమ్ము భాస్కరునకు నలిగి
యంతబ్రహ్మాండమ్ము నావరించినది
చింతింపు మొకదారి తెలుపవె వింధ్య
మదముదూలింప నమరులఁబాలింప
ముదము పెక్కువజగమ్ములను దేలింప.
లోక హితంబైన యాకార్యభరము
వీఁకున గొని ఎరవీఁకు లేకుండ
నిర్వహించెడువాఁడు నీవు దక్కంగ
సర్వదేవతలకు సకలైకనేత
వాసుదేవునకు నెవ్వరుఁ దోచలేదు
ప్రాశితజలధి! దబ్బఱమాటగాదు
దనుజారి పనుపుచేతనె సురౌఘమ్ము
మునులు-నీ సాహాయ్యమును గోరివచ్చి
రెట్లైన నీ కార్య మీడేర్పవలయు
కటకీకృతశ్రుతి! కమలనేత్రుండు

పనిచిన సమ్మతింపక యుండనగునె!
మునిశిరోలంకార! బోధావతార!
యన నంతఁగల శిష్యుఁడల్లంత ప్రొద్దు
వినజూచి మనజూచి కనుఁగవ మోడ్చి
యోచించి వేడి నిట్టూరుపు వృచ్చి
యాచితంబైన కార్యంబు సాధింపఁ
దనవాలుటయు నిందుధరుఁ బాసిపోవఁ
దనవాలమియుఁ దెల్పు తలఁపులోఁ గలిగి
యగుమలో శావశిక్షైనట్టి యిట్టి
యగచాట్లు వారింప నగుమ శ్రీ విష్ణు
నా నతియొనరింప నా మహాదేవుఁ
దేవమ్ము నియమింప నింకనొండేమి?
గాని శాపంబివ్వఁగాదు వింధ్యమున
శేవిష్ణు దానిచేనింకు వాయోర్మి
క్షమలేని తపము నిక్కము వితయందు
రమలినచిత్తులైనట్టి సంయములు
మఱి నయమ్మునఁ జెప్పు మాన్పింతునన్నఁ
దరముగా దతిదర్పదశ తచిత్తులకు
సామంబుహాస్య భాజనమౌను-గానఁ
బాములవలెఁ గఱవకయున్ననైన
విసము గుప్పెదువ్లొ బుస కొట్టవలయు
వనలార నే నిప్పుడా వింధ్యశిఖరి
కడకేగి' యోవత్స! వరువంగఁజాలఁ
బొడవెక్కుడగుటచే నడిఁదగ్గుమన్నఁ
దగ్గువాతఁడు భయంబగ్గలింపంగ
నగ్గిరీంద్రముఁ జూచియనవలెనింక
ననఘ! దక్షిణ దేశయాత్ర గావించి
పునెముఁ బండించినేఁబోదునోయేమొ

వారాణసికిని నా వచ్చెడు నటకు
నీ రీతినే యుండు మీ నియమంబుఁ
దప్పతివేని దగ్గ మొనర్తుశాప
మప్పుడ యొసఁగి యటంచు నేమఱల
రాదాదు నెనుదిర్గి వారాణసికిని
నీరీతిగా నెఱవేఱ మీ వ్రతము
గాని ప్రాణములంద ఖండేందుధరుని
నేను బాయఁగనోప నిజము నమ్ముగాని '
యని పల్కిన యగస్త్య నభివీక్షచేసి
వనజగర్భుఁడు గాఢవాత్సల్య మొనరఁ
బలికెనీగతి సుధాకలిత వాక్యములు
కులపతి! విజ్ఞాన జలధి! నీ కిట్లు
సామాన్య మానవ సాదృశ్యమొనర
నీ మాటలాడంగ నెట్లు చెల్లినది
వైరాగ్యమున సర్వవాంఛలు గోసి
ధీరులై పడిపన్నవారు మీవంటి
వారె మోహము నొంద ధారుణి నింక
నేరు మోహాదుల నింకింపఁ గలరు!
యా పశుపతి యఖిలాంతరస్థుండో!
వ్యాపకుండేకత్రవర్తి దానగునో!
యొకసారి నీ మది యోచింపనయ్య!
సకల విశ్వాత్ముండు, సకలాదినేత
సకల హృద్గ్రహవాసి, సకల విషయుఁడు
సకల చిన్మయమూర్తి, సకల కారణుఁడు
లేనట్టి తావెందు లేదంచు నేఁడు
నేను క్రొత్తగఁ జెప్ప విశ్వసింపుదునో!
వెలి చూపుఁగాక లోపలిచూపుఁ బూని
తిలకింపు నీ చిత్త జలజంబునందె

వెలుఁగుచునుండు నిచ్చలు దీపకళిక
వలె మానితానంద వనకోకిలమ్మ-
అది గాక జగములకై వ యాపత్తు
మదిగదింపకయ సామాన్యుల యట్లు
స్వార్థమ్ముఁ బూనిన సకలమునీంద్ర
సార్థమ్ము విన్ము నేపరికతోఁ గనదె!
తీర్థభూతుఁ డవింత దెలియంగలేవా!
స్వార్థమ్ముకంటె పరార్థమ్ము ఘనము
గదలి రావయ్య! లోకములెల్లఁగంది
ముదమేడినవి వింధ్యమదమునఁ బెగడి-
నిఖిలలోకమ్ములు నీయశోగరిమ
సుఖితులై గీర్తింప శుభసమయమ్ము
దనకుఁదావలచి ప్రాప్తముగాఁగ 'నేర'
వనెదవె! చాపల్యమున కోహటించి
ఇడునట్లు శోకైక శరణుడైనట్టి
మృడునకు నీ వని మిక్కిలి 'సేవ
యని యిట్లువన జాతతమ జాతుఁడంతఁ
బమసడ విజ్ఞాన వాదమ్ము సేయ
ఘటసంభవునకు వఖంపచబాష్ప
పటలమ్ము జటిలమై బర్వెఁగన్దోయి
నాపొంగునొకచేత నల్లనఁదుడిచి
శావదిగ్ధములు వృదాకుదీర్ఘములు
వదుపులుగట్టి నిశ్వాసములెవ్వెడలఁ
బదరవాతెఱ-దుఃఖమృదితమై నిలువ
కళనేద గాద్గద్య కలితవాక్యముల
జలజసంభవునితో 'సరి' మీ యనుజ్ఞ
సేకొంటి ననిరెండు సేతులుమోడ్చ
నాకౌకసులు మహానందంబుతోడఁ

దలలనల్లార్చిరి ధాతయుఁ బ్రేమ
విలసితంబగు కంట విధుశేఖరునకు
వసుఁగ్గై నమునిఁ జూచియార్య! మేనింకఁ
జనియెద మన్న వాచంయమిశ్రేష్ఠుఁ
డల్లనల్లార్చె నక్షిద్వయంబు
నెల్ల దేవతలతో నేగెవిరించి
పదపడిమౌనిలో పాముద్రఁగాంచి
మదిదుఃఖ వివశమైయదవదలాఁడఁ
గనుఁదోయి దృష్టనాకట్ట జలమ్ము
దనకరమ్ములు రెండు దలఁబూన్చి పలికె
 వినినావొ లోలాక్షి! విధుసూనుజాణ
తనము మాటలయందు దైవతగణము
దయసేసి వచ్చిన దానికారణము?
నయవిశారదులెల్ల నాకౌకసులుమ
దిన్నఁగాఁ దప్పించికొన్నారు దాము-
నన్నేరికొన్నారు నాతి! యిప్పనికి-
సకలలోకాధీశులకు విబుధాళి
కొక కొండ మచ్చర మడివింప చెంత!
దురితరాక్షస మహాత్తర కంఠదళన
ఖరకోటి, హరికోటి, వరశతకోటి
శతకోటి సమసుదర్శనమున్న దివిజ
తతిపాలకునకు నా దామోదరునకు
సాధ్యంబుగాలేదొ! విద్యగర్వంబు
వంధ్యవిక్రమమున వారించుకొఱకు?
సాధ్యంబుగానట్టి చపలాక్షి! ఎద్ద
సాధ్యాదులగు వియచ్చరనికరంబు
బడుగుబాపనిఁ జేరఁ బంపించినాఁడు
మదువంగనేల విష్ణునిపాడియింక!

నతని యానతి దాట నర్హంబుగాదు
సతి! నాకుఁ బార్వతీపతికి మిత్రుండు
హరిహరు లిరువు రేకాకార మనుచుఁ
బరమార్థ విదులైన పురుషుల హితవు
గావున—విష్ణునాజ్ఞను శివునదిగ
భావింపవలె ముని భావిత రీతి
వారాణసీశ్వరుఁ డీ రూపమునను
సారసనేత్రి! యాజ్ఞ నొసంగినాఁడు
నామదిలో నేమి వలసుదోచినదోఁ
సోమార్ధధరునకుఁ జూడవే బోటి!
నేటికిఁ గాశికా నిర్మల భూమిఁ
బోటులేదని నాకు సూచించినాఁడు
నని యట్లు సనపెడు తనభర్తఁ జూచి
వనితావిభూష లోపాముద్ర భర్తృ
చరణయుగధ్యాన పరతంత్ర వృత్తి
ధరణి జనించిన దాక్షిణ్యగుణము
ఫాలస్థలము గిలుబాడెడు వలక
జాలమ్ము నొకచేత సవరించికొనుచు
నొకవై పుఁగను బొమ్మమన్న మితంబు
సకియ గావించుచు క్షణము యోచించి
యోచనాంతరమున నొక కొంత నవ్వి
వాచంయమిని గాంచి వచియించె నిట్లు
సకలవిజ్ఞానైకశరధి! గాంభీర్య
వరిధి! ఏ వెఱుఁగని బహు ధర్మములను
నే నెఱుంగఁగ నేర్తునే! యేటిమాట!
కాని నా దొక్కటి గలదు విన్నపము
వారాణసీపురిఁ బాయఁ జేయుటయె
యారాజశేఖరు సఖిమతంబైన

జంకనేటికి! జంకిసాధించుటేమి?
యంకమై నిలువంగ నగునా భక్తులకు?
పరమేశ్వరుని మనోభావమ్ము నెదిరి
తిరుగంగ నెవ్వారు దిట్టలు గలరు?
అదిగాక జగములకైనట్టి వేగి
వదలింపలేని తపంబు వన్నదుగ
ఫలహీనమందును వరుల దుఃఖమ్ము
నలతిగాఁ జూతురే! యధ్యాత్మవిధులు!
వినఁబడఁగాలేదొ! వింధ్యపర్వతము
మనుదన్ని పెరిగిన మిక్కిలి భయము
దముఁ బొదివిన దుఃఖదళిత చిత్తముల
శ్రమఁజెంది ఘోషించు జనుల రోదనము!
గదలలేదొకపిట్ట గాలియుఁగూడ
మెదలలేదిటులున్న మేదినిపైని
బ్రదుకంగ నోపుదురా! మర్త్యగణము!
కదలుము వేవేగ గర్వాంధ వింధ్య
పర్వతాటోపమ్ము భంగింపఁజేసి
సర్వలోకములకు శాంతిదానమ్ము
గావింపు నీ చేయు గహనతపమ్ము
గావింపు నేఁడు విష్కలుష! సార్థకము
విశ్వసంపూజయే విశ్వేశుపూజ
విశ్వాత్ముఁడతఁడు సంవిదితవిజ్ఞాన!
యింక నుపేక్షింప నెంత కీడౌనొ!
శంకింప నేటికి సమయంబునందె
బదఁడు బోదమటన్న భార్యవీక్షించి
యదవదయైనట్టి యాత్మనాకింతఁ
గుదుటపఁ గొనితెచ్చి కులపతి యంత
ముదతి! నీ విజ్ఞానసూచకంబులగు

మాటలలోఁ గొంత మదిదేరుకొనియెఁ
బాటిగాఁ గొందు నీవాక్యమ్ము-బదము
నేఁడ ప్రయాణమై నియతినటంచుఁ
గూడియుండెడు వటుకోటి రావించి
తనతోడఁ గదలంగ ననుమతి చేసె
ముని గొందఱిని దక్క మునికుమారకుల
నచటనే నిలచి నిష్ఠాంచితు లగుచు
నచలిత తపము చేయఁగ నానవెట్టెఁ—
దమయాశ్రమము వీడి తరలుచున్నాఁడు
నమితానమరేశుండు-శమదమరిష్ఠుఁ
డయ్యగస్త్యుం డను నా వేఁడివలుకుఁ
జయ్యన నెవరేగి చాటినవారొ!
మునితతిశోకవాహము చే, ఘనవింధ్యగర్వ
జనితదుఃఖ మొకింత చవిచూడనట్టి
యయ్యాశ్రమములోని యఖిల జీవాళి
యయ్యవసరమున నలమటఁగుందెఁ—
బూరి మేయదు చింత గూరి సారంగి
మోర పైకెత్తి మబ్బులఁ దిలకించెఁ
గరము ముడ్చినది కుంజరము-కిసాల
పరివార మల్లన భక్షింపఁబోదు-
మూగవోయినది-సమ్మోదంబుతోడ
రాగంబు వాడదు భ్రమరాంగనయును
రెక్కలార్చదు మెడ నిక్కించి కనదు
వెక్కలి గ్రముఁగమ్ము వెట్టెఁ గీరమ్ము
సరసులలోనున్న సరపీఱపంక్తి
విరహదిగ్ధమ్ము-వాతెఱవిప్పలేదు
దలలార్పలేదు పూవులు మయూరములు
లలితపింఛచ్ఛత్రముల వార్పలేదు-

ధరణిలోపాముద్ర దయతోడఁ దాన
యరయ రక్షించిన యట్టి వల్లి వి
తానంబులెల్లఁ జింతాధీనములయి
దీన దీనంబుగాఁ గానుపించినవి
యంత నగస్త్య—భార్యామణి, దాను
సంతాపహృతకాంతి సంతాపుఁడగుచు,
జనకునికై వడిఁ దమఁజూచికొనుచుఁ
దనవెంట వచ్చు గొందఱు వటూత్తముల
తోఁ బయనింపంగఁ దొడఁగె నా రాజ
పీబంధుఁడగు శివుసేవల విడచి
వాసవప్రముఖ దివ్యౌఘకాంక్షితము
కాశీనివాస సౌఖ్యాతిశయమ్ము
నెలతాల్పు నెనరుఁజూపులలోని చలువ
బొలసంబు—శ్రీయన్నపూర్ణాకిపాల
కరవిలసద్రత్న కంకణక్వణన
భరిత భిక్షాదానపరమసౌఖ్యమ్ము
దలఁపునఁ బాసె నత్తపసికి—మదినిఁ
గులిశంబుఁ గొని తెగగ్రుమ్మినట్లయ్యె—
వణకంగఁ దొడఁగెను దనువెల్లఁ దనకు
దనికిఁ గంఠమ్ము గద్గదమయ్యె—నిట్టు
విలపింపఁ దొడఁగెను విశ్వేశుఁగుఱిచి
తల్లిఁ బాయు బిడ్డవిధంబున నతఁడు—
పలుకరా! నాతండ్రి! ప్రమథాధినాథ!
పలుకరా! నావాఁడ! భక్తవిధాన!
పలుకరా! పార్వతీపతి! చిదాకార!
పలుకరా! వాసుకివలయ! భూతేశ!
భూతభావన! ప్రాణభూత! భక్తకుల
తాత! సత్రాత! శీతాంశుమౌళి!

భవరోగహరణ! దైవతగణశరణ!
శివమూర్తి! విధుకీర్తి! చిదచిదానంద!
పదికోట్లు ప్రమథులు బలసి సేవింప
పదితిసంభవుల యుతాయుతుల్గొలువ
నసురు లసంఖ్యాతులై చుట్టియుండ
విషమపిశాచులు వేనవేల్గొలువ
భారంబుగాలేదా! భారమై నావా!
యేర దయామూర్తి! యేనొక్కరుఁడను!
రక్షించుఁబోవన్న త్రీక్షణుండెప్పు
దక్షిణమగు దయ నన్ను నమ్మకము
నేలపాలుగఁజేసి—యీలాగు నన్ను
నేలరా! నా తండ్రి యెడబాపినావు!
వారాణసీపురిఁ బాపుటకన్న
ఘోరాసిఁ గొని నాదు గుత్తుకఁ ద్రెంపఁ
గూడదా! తలఁబోడఁగూడదా! యిట్లు
పీడింపనేలరా! విషజకోటీర!
యన్నపూర్ణాదేవి యమృతహస్తమున
నన్నంబు పెట్టంగ నఖిల చింతలను
బాసి—సుఖంబున్నబడుగు—నాపైని
పేసిభారమ్ము—వేయఁగారానో!
పీసుతులందొక్కనికి వారుగాక
పీనరన వసింప నేనె బాహ్యుఁడనో!
ప్రళయకాలమునందు, భయదహుంకార
వలయవిఘూర్ణితాఽచలసముద్రాది
గళితలోకాళిపై—ఘనకరాక్షేప
ముల దిక్కులను మీటి—వలయంబులందుఁ
బిడుగులు నినదింప బెడిదంబుగాఁగ
వడుగులవిడి—తాండవారభటమ్ముఁ

గావించు నీకును—నావింధ్యమదము
ద్రోవంగరాదయ్యెనో! విరూపాక్ష!
నీవుగావలెనేమి! నీయాన యున్నఁ
గావలుండగు వింధ్యుఁ ద్రోవఁగాలేడా!
ధీరుఁడై నట్టి వందీశుఁడొక్కరుఁడు?
మారమారకుఁడ! ప్రమథకుమారకుఁడు
జాలఁడా! యొక్కండు శైలగర్వమ్ము
దూలింప—జగములఁ బాలింప నిపుడు
పరమూర్తి! నే నేడ దొరకితి నీకు!
వెరపునఁ జూచి మోపెత్తించు కొఱకు!
బోయివచ్చెదనయ్య భుజగభూషణుఁడ!
బోయివచ్చెదనయ్య! పూర్ణేందుధరుఁడ!
బోయివత్తుమ గృపాపూర్ణ! పురారి!
బోయివచ్చెద నన్న పూర్ణాధికారి!
నీ యిల్లు దాటించి నేఁడు ద్రోఁతివి
నీ యాన నికరాముతే! యమనియమ!
నా పీడ బోఁకదులే నీకు నింక
కూనపై దాక్షిణ్యగుణము మానితివి!
బోయివచ్చెద నన్నపూర్ణ! మాతల్లి
నీయింట వసియించి—నీపెట్టునన్న
ముమ భుజించెడు పున్నెమును నోచలేదు
నను వెడలించెనే! నాగారి నేఁడు—
నీపైనఁ జెప్పవే! నిఖిలపవిత్రి!
భావజారికి నాదు పరిదేవనమ్ము!
వినునా! వినండో! చందనగంధి! నీకు
ననుఁగూర్చి యేటికే న్యాయనిష్ఠురము
లుడుపుము—శివునకేఁ గడయైతి నింక
దొడుకొన నెవ్వరితోనేమి నాకు!

మఱవకువే నన్ను గిరిరాజపుత్రి!
మఱల నిన్గను నవసరము లేదమ్మ!
కాలభైరవ! క్షేత్రపాలక! నెవరుఁ
దాలిచి—నీపైన దయసేయవయ్య!
కైవల్యమణికర్ణికా! మణికర్ణి
కా! వచ్చెదను దల్లి! కనికరంబుంచు
మునిజనలక్ష్యంబ! ముక్తిమంటపమ!
నను మఱువఁబోకు మనమ్మునయందు
దుర్గ! వశీకృతభర్గ! దత్తాఽప
వర్గ! నే నికఁ బోయివచ్చెదనమ్మ!
లోలార్క! నీమొగసాలలో కాంతిఁ
దాలుచు పుణ్యంబు దప్పిపోయినది
కుక్కుటేశ్వర! నీకుఁ గొదలేని వేయి
మ్రొక్కులు నను మఱువఁబోకయ్య! తండ్రి!
వరకృపాకర! దండపాణి! నీ చెలిమి
మఱవను! ప్రేమనే మఱెదవోయేమొ!
వెడలించితివిగాని—యెడఁదలోఁ బ్రేమ
వెడనూకకోయి! గాశివిశ్వనాథ!
వెడలివత్తుమ డుంఠివిఘ్నేశమూర్తి!
యెదవిస్మరింపకు మెపుడు నాతండ్రి!
గంగ! యభంగతరంగ! ఎతాంగ
సంగశృంగారిత! సకలైకధాత్రి!
జలపక్షికుల కల కల మృదురాగ
కలితమనోజ్ఞ శీతలజలభరిత!
నీయంకతలముపై నిలచి—తావమ్ముఁ
బాయక కావింతు పరమభాగ్యమ్ము
దీఱిన దీనాఁడు—దీర్చినాఁడమ్మ!
యారాజకోటీరుఁడతి దయాపరుఁడు!

పోయివత్తువు మఱ్ఱెన్నఁడోకమ్మ! సౌఖ్య
దాయకి! యెన్నఁడు దరిసెనం బగునొ!
గలహంస! నాతోడఁ గదలిరావమ్మ!
నిలిచిన వచ్చెదవే! నెమ్మిమండి!
కదళికాకాంతర! గదలిరావోయి!
యెదపెతారమున నీవేల వచ్చెదవు!
శ్రీవిశాలాక్షి! విచ్చేయు నాతోడ
నీవేలవత్తు! గాశివిభుఁడాఁ
వటుకనాథా! నీవు వత్తువా! స్వామి!
యెటువత్తు వందువో! యీపురిఁ డాఁ
హరపదవివశమస్కరులార! దోడఁ
బరతెంతురా! యేలవత్తురు మీర
లని యిట్టులేడ్చుచు నలజడితోడఁ
బనివినమాటయే పనవుచు సారెఁ
దల మల్చిచూచుచుఁ దద్దయుఁ బాద
తలములు వడకంగ నిలుచుచు నిలిచి
కూలఁబడుచు భూమి సోలుచుఁ దాల్మి
దూలుచుఁ దవదైన లోలాక్షిపైని
నొఱఁగుచుఁ బ్రాణమ్ములురుగ కోటీరు
చరణస్థలంబునఁ బరిజుట్టి నిలిచి
తను తనుమాత్రుఁడై తరలె మునీంద్రుఁ
డనుసరించుచు రాగఁదనభార్య-వేద
పురుషుని వెనువెంటఁ బొల్పెవలార
నరుదెంచు శ్రౌతక్రియామూర్తి వోలె
లలితపాటల జటావిలసితమూర్తి
కులపతి యీరీతిఁ గులపత్నితోడ
నెల్లదైవతముల కేటికోళ్ళిచ్చు
చెల్లతీర్థమ్ముల నెలమిఁ గ్రుంకుచును

వనములు దాటి పర్వతములు దాటి
ఘనసరిత్తులుదాటి జనపదంబులను
దాటి లోకావన తత్పరత్వమునఁ
బాటింపకేపాటి పథిఁ బ్రయాసమ్ము
ననతికాలమున వింధ్యాఽధిత్యకలనుఁ
బనుపడ దరిఁజనఁ బర్వతేంద్రంబు
దూరంబునందుండి ధారుణీతల వి
హార కౌతుకమది ప్రేరేప రూపు
వడఁ యేతెంచు శబ్దబ్రహ్మవోలెఁ
గడుమించుమునిని పెన్కొనఁబూతమైన
వాక్కునఁ గొని లోపాముద్రఁగాంచి
నెక్కొన్న భక్తిచే నిలువు వణంక
వణఁకుఁ దనువునందుఁదొనకంగఁ బులక
లమరాగ మది గొంత యద్భుతం బింత
నంతసం బొక గొంత సరసత గొంత
వంతయుఁ గొంత నంతంతఁ బొంగార
నేపార మానవరూపంబు దాల్చి
యాపుణ్యునకు నెదురై వచ్చి నిలచి
వినయంబుతోడుత వినతి గావించి
తనకరంబునఁ జల్లి కొని పదదూళిఁ
గరముల మార్గంబు గానుపింపుచును
వరమునిఁ దోడ్కొనివచ్చెడు నపుడు
జలజల రాల్చెఁ బూవుల లతానివహ
మలనల్ల లేఁతగొమ్మలు దూగియాడఁ
బించగుచ్ఛమ్ములు విప్ప నర్తించె
నంచితగతి మయూరావళి, ముందుఁ
బలికెఁ గోయలనదువులు రక్తగాత్ర
ముల నెత్తి వీణాసమూహమ్ము వోలె

మారుతాపూరిత మంజులవంశ
వారమ్ము మ్రోసె నవార్యరీతిగను
జలధరమ్ములు ఎతచ్ఛత్రమ్ము లగుచు
నలసంబుగా వెంటవెంటి యేతెంచెఁ
జమరీగణంబు పుచ్ఛ సుమగుచ్ఛముల
రమణింపఁగాఁ జామరలు వీవఁ దొడఁగె
నీరీతి రాజోపచారంబు లొనర
ధారుణీధ్రముతోడఁ దవఎ యేతెంచు
చును దప్పవటు నేలబోలి కూర్చున్న
వనజాతనేత్ర లోపాముద్ర గూడ
నధరకృత్తికనవ్వు లల్లలనాడ
నదిరిపాటున నేల నధివసించినది
మునిశేఖరుండంతఁ గనుబొమ లెత్తి
యనె వింధ్యశిఖరితో నవఘ! యుత్తుంగ
తనుఁడీవు దుర్బల తపఎని నేను
నిను గమియింపగా నేరఁ గావునను
సామాన్యశైలంబు లీమహా నొప్పు
నేమంబుతోఁ గ్రుంగు వేలకు నిపుడు
గాదంటవా! నే నగస్త్య మున్నుంచు!
వాధారుణీధరుం డల్లలనాడఁ
జేతమ్ము దుఃఖసంవీతుఁడై గడు వి
వీతుఁడై శావమ్ము నెత్తిపైఁ బడునో!
ఎడుగుబోలిక యని భీతిల్లి మౌని
కొడఁబడి తనగర్వ ముత్తుత్తగాఁగఁ
బేరిమి విడచి కుశీరంబు వోలె
ధారుణిఁ గ్రుంగె దుర్వార తపోధ
నులకు నసాధ్యంబు గలుగునే! పుడమి,
జలజాప్తుఁ డంతఁ దీక్షకరాళి బెరయ

నలువుగా గగనాంగణమ్మున మెఱసె-
బలభేది ముఖ్యదేవాళి విమాన
పదగతులై బిట్టు బలికిరెన్మంద్రుఁ
బదలు మార్మ్రోయంగ సాధునాదంబు
లప్పుడగస్త్య వింధ్యాద్రి సభక్తి
నప్పునం బొనరించి నట్టి సేవలను
గైకొని-శిరమంటి కరము దీవించి
నాకిక నీదక్షిణాశకుఁ బోవ
వలయును దీర్ఘయాత్రలు దీర్చుకొనుటకుఁ
గులమహీధర! సముజ్జ్వలతుంగదేహ!
నావచ్చునంతకు నీవిట్లె యుండఁ
గావలె నామాటఁ గాదనకుండ
నని ధీరముగ నన్న నాపల్కుఁ గూడఁ
గొనియె శాపభయమ్ము గూరి వింధ్యమ్ము-
యీరీతి వింధ్యమహీధరాऽహంత
దీరిచి దయఁజూచి ధారుణికైన
వెగులు దప్పించి మునీంద్రుండు వింధ్య
నగపతి సాగనంపఁగ వర్షితులము
లటవీస్థలములెల్ల నమువదింపంగ
బటలు గుణించుచు సరిఁజనుదేఱ
వెడలి నానాతీర్థ వివరముల్గనుచు
మదఁతుకతో స్వామిమలసేరి-కార్తి
కేయు నజేయు దైతేయ భిదాయు
కాయు-సత్పురుషాఽనపాయు వీక్షించి
సర్వాంగములతోడఁ జాగిలి మ్రొక్కి
సర్వినభక్తి నీశ్వరునకమంగు
మునినిల్చినంత-సమ్మోదంబుతోడఁ
దన బాహునిబిడ బంధమ్మునయందుఁ

గదియించికొనె నీలకంఠ వాహనుఁడు-
తదుపరి భామినీ తతి తరళమ్ము
పరమపవిత్ర లోపాముద్రగూడఁ
గరము భక్తినిమ్రొక్కఁ గార్తికేయునకు
నాతిథ్యమునఁదీర్చె నా దంపతులకు
నాతతనుతి గిరీశాత్మజుండంత
మునిఁజూచిపలికె శంభునికుమారుండు
దనతోడనొక కొన్నిదినములుగడవ
లెవ నని-కులపతి వల్లె యటంచుఁ
దలనార్చె-మనము సాంద్రానందమొందఁ
బ్రతివాసరంబు తీర్థాది మాహాత్మ్య
మతి చతురతను సన్నుతిసేఁయ చెప్పఁ
దొడఁగె మహాసేనుఁడడకువతోడ
బడదారి వినుచుండ-నతితోడఁగూడి-
యొకనాఁడు గార్తికేయుఁడు దనతోడ
నకలంక తీర్థమాహాత్మ్య వర్ణనము
వలుపుచునుండెడి సమయంబునందుఁ
గులపతికౌతుక కలిత చిత్తమున
దేవసేనావిభుదృఢభక్తిఁగాంచి
యీ విధంబునఁబల్కె- సిద్ధ విజ్ఞాన!
యీ వెఱుంగనిగాథలేవియు లేవు
భూవలయంబునఁ బరుడు నీకెవ్వ?
రొక్కటి సందేహమున్నది నాకు
నిక్కంబుగాఁజూడ నీవు దక్కంగఁ
దెలియఁ జెప్పఁగ వలంతులు మఱి లేరు
విలసిత వేదార్ధ వేత్తలౌ వార
లది యేమటందువో! యనఘ! యీధరణి
సదమల తీర్థముల్వెలఁగఁగలవు

మూర్తులు గలవును మోక్షదామములు
గీర్తనీయమ్ములు క్షేత్రముల్గలవు
గాని-తీర్థంబున్న కడమూర్తిలేదు
కానము క్షేత్ర సంకలిత తీర్థమ్ము
వీరెండుఁగలిసిన నెనయదు మూర్తి
యారయ నదియున్న నమర వీరెండు
నొకచోటఁ దీర్థమత్యున్నతిఁగాంచు
నొకచోట దైవతంబొవరుఁ బెక్కువను
నమరు నొక్కట క్షేత్రమధిక మాహాత్మ్య
విమలమై యీగతి వివిధప్రదేశ
ములు దమయంతనఁ బొలుచుచు నుండుఁ
గలసి యేకడ నున్కి గానంగరాదు
దైవత క్షేత్రతీర్థంబులొక్కటను
వీవసుధాస్థలినెనసి-మాహాత్మ్య
కలితంబులై నెడగలదొ! యెఱుంగ
వలయునో శరవణభవ! దీనిఁదెలిసి
చిరకాలముగ నున్నయరగలిదీర్చు
మనుదుగ నని మునియన్నంతఁగన్ను
లఱమూతవెట్టి-మిన్నంకవీక్షించి
ధరణీతలము గాంచి యరసి దిక్కులను
యోచించి యోచించి యోరంతప్రొద్దు
దోచక యామౌనితోఁగుమారుండు
వలికె మునీ! మంచిప్రశ్నవేసితివి
దలఁపున నేమియుఁదట్టంగలేదు
బదులు నాకునుఁగూడ నిదివందియమ్మె
వదపద వోదము ప్రథితవిజ్ఞానుఁ
దైవ నాయకుని యంతికంబునకు
దీనావనవ్రతుఁడు దీనుండు దాను

మనసందియమ్మునమాన్చ వీక్షణమ
యని కుమారుండవ్వ నక్షులనీరు
గుదిగొనె మౌనికిఁ గోటి భావములు
మదిఁజిత్రదిరిగె గద్గద భరాక్రాంత
మగు కంఠమునమండి-యపుడూర్పుతోడ
నిగుడెఁ గానిమ్ము' మనిష్ఠురవాక్కు
గదలెఁ గుమారుండు గైసేసి యంత
మదిర నీలంబైన మదదిగ్గజిష్ఠ
నెక్కి యిర్వంకల నిందీవరాక్షు
లక్కజంబుగఁ జామరాళి వీవంగ
శివపరిచారికల్పెలువొంద భావ
భవపదగలు-దమ్మపడి గముల్వట్టి
మదమత్తకుచ విజృంభణముతో యక్ష
సదమలాంగులు సితచ్ఛత్రముల్వట్ట
సిద్ధసాధ్యాదులు సిద్ధులై వినయ
సద్ధులై-సాహోనినాదముల్సేయఁ
గిట కిట మని కౌను లటునిటుఁ దూఁగఁ
బటు కళత్రమ్ముల భావమ్ముతోడ
ఘలుఘల్లుమను మేఖలలతోడఁగూడి
వలుక వీణెలవలె గిలుకు మెట్టియలు
నొక్కింత వగలును నొక్కింత ఎగ్గు
నొక్కింత మదవృత్తి యొక్కింత దాల్మి
యొక వింతశృంగారమొదిగింప నమర
వికసితవదనలు విమలకర్పూర
పరిగంధిలములైన బాగాలుబూని
యరుదేర మనుజారాధ్య దేవతలు
కొలయు గుగ్గులు ధూపములును దిక్కుల
ములఁదన్ను-రత్నమంజులహసంతికలు

గొని యక్షకాంతలు మునుముందు నడువఁ
గనుల వెల్వడు నల్లగలువలు నింద్ర
నీల శృంగారవిశాల రోమములను
మేలంబులాడ విస్మేరంబుతోడ
నొకయెడ మదదిగ్గజోద్వృత్తి రాగఁ
జకిత శారకటాక్షజాలమ్ము గండ
ఫలకకాంతులు గూడఁబడి యొక క్రొత్త
కొలుపునఁ బరిసరంబుల నాక్రమింప
జలదవేణులు గొందరలసయానములఁ
గులుకుచు బుక్కాముగొంచును రాగఁ
బలు పాపతలచుట్టు లెలమి గుల్కంగ
వెలఁది వెన్నెల పూవులలర మస్తముల
నొసలి మిక్కిలి కన్నులెసఁగ ముమ్మొనల
నసలారు శూలంబులభ్రంబు నొరయఁ
బనుక తమ్మంటులు బమకపాత్రములు
గనుఁగవలకు విందుఁ గావించుచుండఁ
జర్మాంబరంబులు మర్మరింపంగఁ
గర్మసంహార! కాలకాల! గిరీశ!
హర! మహాదేవ! యంచాఉఉర్భటింపుచును
బరిజుట్టికొనిరాగఁ బ్రమథనాయకులు
దేవతానివహంబు దివినుండి గాంచి
యీ విభవంబున కిచ్చలోఁగరఁగి
ప్రస్తుత విదులు విన్యస్తాంజలులయి
స్వస్తివాదమ్ములఁ బ్రస్తుతింపంగ
నీరీతిఁ బోవు కుమారుతోఁగూడ
పారలిచారుండు సర్వమునీంద్ర
వారవంద్యుఁడు వెంట వటుసమూహమ్ము
గూరిన భక్తిదన్గొలుచుచురాగఁ

శై నమైవచ్చె లోపాముద్రతోడ
దీనావన వ్రతాఽదీనుఁడగస్త్య
దరిసి రంతట వారు ధవళకూటౌఘ
పరిచుంబితాంబరుఁ బ్రమథనాయకున
కనుఁగు మామఁద్రిలోక వినుతుని, మౌని
జనశరణుని, దేవవనితాముకురము
మేనామనోహరు మేదినీధర వి
తానంబులకునెల్లఁ దవయాజ్ఞ పూవు
దండగాఁమన్న యతంద్రప్రతాప
మండితు తుంగవిమాన సంశోభి
దేవతాపరిబృఢసేవితు విబుధ
భావితు హిమవంతు పట్టుప్రభావంతు
నాతుషార మహీధ్రమందు విశాల
శీతలకైలాస శిఖరంబుపైనిఁ
గొలువుదీర్చిన వానిఁ, గోరుభక్తులకుఁ
దలమున్కలుగ వరంబులనిచ్చు వాని
ముక్కన్ను గలవాని మ్రొక్కువేల్పులకు
దిక్కు రక్కసుల మర్దించెడు వాని
వాడని తలపూవువానిఁ బెక్కువకుఁ
గూడలి మిమకులు గొనియాడు వానిఁ
జిక్కి చిక్కనివానిఁ, జిన్మయాకారు
నెక్కటి ఋషులకు నెక్కివవాని
వెల్ల తత్తడివాని మల్లమందెల్ల
మొల్లమై యనుకంప బొలిచెడువాని
గిరిజామనోహరు-నురగ భూషణుని
సురరాజవందితు శోభితాకారుఁ
గనుగొని తమవెల్లఁ గనులుగా విమల
మనమెల్ల భక్తి నమ్మర్దంబు గాఁగ

వెలయఁ గుమారుండు వినయంబు దొలఁకఁ
దలవంచి పాదముల్దాఁక సర్వాంగ
పరిరంభణముసేసి పార్వతీశ్వరుఁడు
శిరముమూర్కొని కురుల్సెన్నుగాఁదడవి
చెక్కుగిటిమటల నక్కునఁజేర్చి
చిక్కని నెనరునశివఁజూచియనియె
వీఁడె నీసూనుండు వెలఁది! బృందార
కేదిత విక్రమాఢ్యా తహూ తవహుఁడు
వీక్షింపు మనినంత విశ్వేశ్వరియును
నక్షీణవాత్సల్యమమరఁ గుమారుఁ
గృతనమస్కారు సన్నుతగుణాఢ్యాధారు
వితతసంవిద్భారు, విగతవికారు
లోకైకశూరు నాలోకించి ప్రేమ
దూఁక బాహులతోడనాఁకట్టికొనియెఁ
దదనంతరం బిందుధారి దూరమున
మది మదిలో లేక నలఁగుచున్న
వాని నోడికలెత్తు బాష్పముల్గలుగు
వానిఁ, దానమ్మిన ప్రమథేశుపై నఁ
గోపంబుఁదాపంబుగుదిగొన మోము
సూపక తారాడుచున్నట్టి వాని
మునినగస్త్యునిఁజూచి మునవ్వుపెదవి
కొనలందుఁ గనులందుఁ గొనలుసాగంగ
నీకుండు వాత్సల్యభూషితుం దగుచుఁ
జేసన్నఁగను సన్నఁజీరె నీ గతిని.
రార! నా భాగ్యమందారభూజంబ!
రార! శైవపురాణ రమణీయభావ
సార నీరధి! జగత్సంరక్షణాఢ్య

వారసన్నుత! మదాభరణ! నాయూర్వ!
రారబ్రహ్మాది నిర్జరశోకభేత్త!
కాశికాపురినీవు పాయవగోలె
నీసమంతైనను వేడుకలేదు
నీరూపు నాకంటనిలువనిగోలె
యేరూపుగూడ నాకిందుచేలేదు
నీపల్కు చెవులధ్వనింపనిగోలె
యేపల్కు వినరుచియింపదు మదికి
నీతపస్పర్శంబు నిలచినగోలె
యేతగులముగూడ నింపదుసుమ్ము
యీ నాఁడు వీక్షించి తింకమద్వృత్తి
మానసం బానందమయమయ్యెనోయి!
భక్తులఁజూడనిభవుఁడు సంతోష
రిక్తుండటంచుఁ బాటి మునీంద్రుఁగమిచి
గరుపారుమేను నిర్గతమోదబాష్ప
భరితనేత్రములునై పరిపూర్ణకరుణఁ
బరిరంభణముసేఁ బాలేందుకుంద
పరిభూషితంబైన శిరమునవంచి
మునివరుమస్తమ్ము మూరుకొన్నంతఁ
దొనకేఁజంద్రునిమండితోరమ్ముగాఁగ
నమృతకణావళి యతిరమ్యహేమ
కమలసువాసనాకలిత జలమ్ము
మనమందఁదనువందు మధురశీతలము
మునినాయకునకంతమొల్లమౌ చిత్త
వృత్తి తాపమ్ము శరీరతాపమ్ము
నత్తమిల్లిన సమ్మదాఽఽపూర్ణుఁడగుచు
నటరాజపాదవందన మాచరించె
నిటలతటంబును ఘటియించి-మౌని

పదపడివచియించె ఫాలలోచనుఁడు
మృదుమధురంబుగా మిక్కిలివగపు
గూరినప్రతిఁజూచి గుణముల ప్రోక!
వారాణసీపురిఁగాచితినంచు
ఖేదమ్ము నొందకు-మేదినికైన
బాధలఁదీర్చుచే బహుతపఃఫలము
ధనము సంపాదించి-తానునుఁదినక
పదరుచు నొరులకివ్వకవృధాఽఽయాన
కలితుఁడై చెడిపోవుకాపురుషునకుఁ
దులయగుఁ దనముల దొడ్డగాఁజేఁ
దానిఫలంబు దీనానాధరక్షఁ
బూనివెచ్చింపక ముక్కారు తలిఁ
నిగమాగమంబుల నిశ్చితంబిద్ది
యగుమఁ గార్యము జగదారాధనంబు-
భక్తులేనాప్రాపు భక్తులేప్రోపు
భక్తుల విడనాడి బ్రదుకంగఁజాల
నొక్కక్షణం బిదియున్న సత్యంబు
నిక్కంబు దావంగ నేరనునేను-
కాని జగమ్ముల కష్టమ్ముదలఁచి
నే నియమించితి నిన్ను శ్రీవిష్ణుఁ
డనుపేర ఏవిరహంబునయందు
మనము నాపేగి నీకన్నవోయన్న!
గరువంబుగన్నప్ప క్రమమునుఁదప్ప
పెరిగినవింధ్యంబు పెంపునుఁ దెంపు
మాయించి జగములమాయదప్పించి
యాయరుక్కవకుమార్గమమరఁగావించి
యతికృతార్థుఁడవై తిపదల నేలింక!
మతికెక్కె నీభక్తి మావితంబగుదు

వంతసపడుమంచు శర్వుండు మునికి
వంతఁ దొలంగించెఁ బార్వతీదేవి
పరమపవిత్ర లోపాముద్రనర్థి
సరసనంభాషణాచాతురిఁ దేల్చె—
తరువాత ఖండేందుధరుఁడునుఁ బ్రమథ
పరివారమిర్వంక బలసి విల్వంగ
గిరిరాజపుత్రి సంబరమున నొక్క-
యురురత్న పీఠిపై నుపవిష్టగాఁగ
వందిఖుఁడెదుట సానందుఁడై నిలిచి
మందస్వనంబున మనవులు సెప్ప
యక్ష రక్షఃపిశాచాదులు—భక్తి
లక్షింపఁగార్యముల్గల వేమొయనుచుఁ
గాలభైరవుఁడు క్రోత్తాల ఖేతాళ
జాలంబుతోస్థలి సంరక్షసేయ
మగరాలజిగి—లీల మిగులుముఖ్యాల
జగిలెపై నుంచిన శార్దూలచర్మ
పరిశోభితంబైన వరమా——సనమున
సరసనితంబిని చామరా——లోల
కుంతలందగుచునుఁ గొలువొప్పఁదీర్చి
కాంతస్మితమ్ముఁ వక్త్రమునఁదొల్కాడఁ
దనయు మహోపేమఁ దన కుడిపైపు
దనరు హేమాసనంబున నున్నవాని
వీక్షించి—దంతపశక్షచంద్రికలు
నక్షికాంతులు మొత్తమై దిక్కులెనయఁ
బలికె మహోపేన! ప్రధితా—ఖిధాన!
లలిమీఱఁగా సామిమలనున్నయట్టి
పరివారమునకెల్ల భద్రంబెగదర!
దురుసుబిద్దండ! యెవ్వరితోడనైన

సత్యంబుగాఁజెప్పు పృచ్ఛఁగారాదొ
వచ్చెడువార్త రవంతముందుగనె।
యున్నదున్నట్లుగా నలికివడ్డట్లు
కున్న! దూకెదు దానికన్నను—వచ్చి
తైన నేమాయె—నీ యరుదెంచినట్టి
దాని—కేమైన నిదానంబు గలదొ!
తెలియఁజెప్పుమటన్నఁ దలవంచి సుతుఁడు
పలికె—వార్షుకమేఘలలిత మంద్రముగఁ
దను నగస్త్యుం డడిగిన ప్రశ్నవిధము
దనకుఁ దోపమియు—నాతండునుఁ దానుఁ
దనపాలదానికుత్తరమును దెలియఁ
జనుదెంచినట్టి యాచాడ్పును—నంత
సకలజ్ఞుడైనట్టి శర్వుండు—హాస
వికసితముఖుఁడౌచు విశ్వైకమాత
దెసఁజూచి పలికె వింటివె సుతుప్రశ్న
మనదృశాంగి! భవదభ్యర్థితంబు
నదిగాదె! యిప్పుడ ముదముతోఁ జెపుదు
మది సంశయమ్ములు మఱిగిపోవంగ
నవధానమున వినుండని కనుల్మూసి
పోవ—పండరినాథు శుద్ధరూపంబు
మనముల ధ్యానించికొని—మహానంద
జనిత పులకసంఘ సంభిన్నదేహుఁ
డగుచుఁ బల్కెను శంభుఁ డాదికాలమున
నగణితవిక్రముం డఖిలగీర్వాణ
గణధూమకేతువ ఖర్వగర్వుండు
జనియించె డిండీరుఁడనెడు రాక్షసుఁడు
వాఁడుగ్రతపముచే బ్రహ్మనొప్పించి
వాడిమిగల భుజబలము గాంక్షించి

పడఁ యసహనీయవర్తనం బగుచుఁ
గడు నిడుములు గూర్చెఁ గలిఁ ధారుణికి
నప్పుడు బ్రహ్మాదులైన దేవతలు
గుప్పునఁ బాఱి వైకుంఠమ్ము దఱిసి
కమలాక్షుఁ గనుఁగొని—తమ గోడు దెలిపి
సమితులై నీ శరణం బని వేఁడ
నెలనవ్వు పెదవియంచుల గిలుబాఱ
దళితాబ్జ మధుర నేత్రంబులయందుఁ
గరుణామధువు దొట్టఁగా—మురవైరి
యరసి దేవతల నిట్లనియె భయమ్ము
విడువుఁడో సురలార! విశ్వదుఃఖమ్ము
పొడమిన నద్దానిఁ బొర వడగించి
తొలఁచుటే మా పని దీనికై యింత
దెలుపంగవలయునే దీనత నిట్లు!
డిండీరుఁడను రక్కసుండు లోకములఁ
జండించి బాధింప శరణంబు గోరి
వచ్చితి రవ్వాని వర్తనంబులను
మచ్చరంబును మాకు మదికెక్కెనవియు—
యడగింతు మేమింకఁ బుడమి జనించి
యడఁజడి బడనేటికయ్య మీకిట్లు—
పొందు నిశ్చింతగా మందుండు మీరు
డిండీరుఁ, దీపైని డింకినయట్లె
యని యిట్లు వచియింప నతని వాక్యములు
విని దేవతలు మహా వినయసంభృతులు
ధృతసమ్మదులు పరిష్కృతదుఃఖు లగుచు
నతిపేఁమ మగిడిరి నాకంబు గుఱిచి—
సకియ! యత్తఱిని శ్రీ చంద్రాభిధానుఁ
దొక రాజు సమగూర్చి యుగ్రతపంబు

కలిఎన యా తేని సంతతనష్ఠఁ
గలికి! లోకమ్ము లాకులత నొందంగ
నాతఱి నేను ప్రత్యక్షమై నిలిచి—
యాతని వీక్షించి యడుగుమా! కోర్కె'
యన్నను—శ్రీచంద్రుఁ డత్యంత వినయ
సన్నమితాంగ డై శర్వ లోకేశ!
శ్రీమహావిష్ణు సదృశు నొక్క పుత్రుఁ
గామించి తీ కోర్కె గాదనకుండ
నిమ్ము నాకన్నఁ గానిమ్మురా వత్స!
యుమ్మహావిష్ణుం డ, యాత్మజుం డగుచుఁ
జనియించు నేటికి సందియపడగ?
వని పల్కె వచ్చితి నతివరో! నేను
డిండీరు నసురుని ఖండింపఁ బూను
పుండరీకాక్షుని పుడమి పుట్టుకకు
నా వరమొక సాధనంబయ్యెఁ జంద్రు
దేవేరి కడుపులో దీపితంబయ్యె
నా మధు మథను నంశాఽవతారంబు—
కామిని కంతటఁ గమనంబు దగ్గె
నెఱకొను బలుపెక్కె సరుచులు నిక్కె
విరిసెను గోర్కులు వేవిళ్ళ బెరసె
సిరితి ధృతగర్భభారయై, వికచ
సారసాక్షి నవమాసమ్ములు మోసి
కనియె సంతటఁ గుమారునిఁ బూర్వదిక్కు
గనినట్లు - వాసరకరుని - శ్రీకరుని—
వినియె శ్రీచంద్రుండు విమల పీయూష
మున కెనయగు దన పుత్రజన్మంబు
మిక్కిలి సంతుష్టి మిన్నంది సనతి
కెక్కె యాచారసమీహాతులై వ

ధారుణీసురుల నాదరముగఁ బిల్చి
వారికి దురగాది వస్తుసంపదల
నవ్వారిగా నిచ్చి యంతన బోక
యవ్వసుధాపతి యన్యులై వట్టి
వారికి నెల్లను వాంఛితంబుల న
పారంబుగా నిచ్చి ప్రమదంబు నించి-
కడు ముదంబున మల్లికార్జునుం డనుచు
నిడె సుతునకు నామ మెడద నుప్పొంగి—
పుత్రుండు దృఢతరగాత్రుండు — కీర్తి
పాత్రుండు శాస్త్రవద్యాత్రుండు కమల
నేత్రుండు సార్ధకక్షాత్రుండు సుజన
మిత్రుఁడే నస్తమోఽమిత్రుండు పెరిగెఁ
గ్రమముగా శ్రీచంద్రు ఘనపుణ్యజాల
మమరరూపయి నిల్చినట్లు ధారుణిని
తరుణచంద్రునిఁ బోలు తన తనూజాతుఁ
డొలపుఁ జూక్కలతోడఁ బురుడించు నట్టి
యాడు బాలకులతోఁ గ్రీడించునపుడు
వేడుక బొంగార వీక్షించి తాను
గావించినట్టి దుష్కరతపంబెల్ల
నీవిధిగా ఫలియించె నేఁడనుచు
జల జల రాల్చు శ్రీచంద్రుండు బాష్ప
సలిలంబు వనజాక్ష చరణపాద్యంబు—
ప్రేమసరస్సులో వికసించినట్టి
హేమాంబుజము మితి యెన్నంగరాని
మురువుల తొలికెంకి మోక్షగంధమ్ముఁ
బరగించు సరి క్రొత్త పస్నిటి చెంబు
వల్లవింపఁగ లోక భాగ్యంబులెల్ల
మల్లికార్జునుఁడు గ్రమమ్ముగా నెదిగి

కరితురగాది శిక్షలయందు శాత
కరవాల చాల నక్రమములయందు
వితత ధనుర్బాణ విద్యలయందుఁ
బ్రతిలేని నృపధర్మపద్ధతులందు
పక్షివాణీకల్పనాఽఖ్యానములందు
పక్షిణచాతురి నార్జించి మల్లి
కార్జునుం డమిత విక్రముఁడంచు నించె
నర్జునకీర్తి దిగంతమ్ములందు—
నొక్కనాఁ డాఖేటనోద్యుక్తులైన
యొక్కటి వీరులు నిరువంకలందుఁ
బరగి సేవింప శబరులు మృగవ్య
పరికరంబులతోడ బాలభానునకు
జోడైన మల్లికార్జునుఁడు దా వేఁట
లాడంగ నేఁగె మహారణ్యమునకు
నడియ డిండీరుని యావాసమగుట
మదదురుద్ధరుఁడైన మానుషాదుండు
కలిగిన యాయుల బలము వీక్షించి
చెలరేగి పిల్లిబెబ్బులి వోలె నార్చి
యాతశేశములు విద్రుచి-మహాఘోర
వీక్షణమ్ములఁ జిచ్చు పెటులుచు నంద
నెవ్వరురా! నేటి కివ్వనంబునకుఁ
జివ్వనఁ జనుదెంచి పేగి గావింత్రు
నేరరో కాక డిండీరుఁ డీ వనము
పేరినాఁడని గర్వచిక్కణ చిత్తు
లడగింతు పీచొంగు, నడకింతు లోక
మడబడివని దిశలదరంగఁ బలికి
పదపదంబునయందుఁ బ్రతిపదింపంగ
నదవదీ నహాత్మమైన నసుధాతలము

చనుదెంచి యాఖేట జనులున్నచోటి
కనుపమరోషరూక్షేక్షుఁడై నోరు
చప్పరించుచుమ్రింగఁ జనుదెంచునంత
నప్పుళిశాళను నల్లంత దూర
మునఁ జూచి మల్లికార్జునుఁడు రోసమ్ము
పెనఁగొన నోరోరి! మనుజాద! నిలుము
నిలుమనుచు న్సాహస నిభృతమైనట్టి
బలువింట నరివోఁప కులిశమ్మువోని
బాణమ్ము బరఁగింప వాని చర్మమ్ము
నేనియు ఖేదింపఁగా నోపదదియు —
పదపడి డిండీరుఁడ దలించి-తనకు
నెదురుగా నిలువంగ నిన్నేండ్లకొకఁడు
గలిగెఁబో! యనుచుఁ గలిగెనయేని
నిలువునఁ జెండాడనే! యన్నయనము
బలువిడిగిఱికొనఁ బరిసరస్థలిని
నెలకొని నాల్గుదిక్కులు బారసాచు
నట్టి వృక్షంబొండునెట్టన వెఱికి
యాట్టలమగు రోసమెనయంగఁ దాఁకు
దెంచిన భ్రూకుటిదీర్ఘచాపంబు
సంచాలితములొక్కపారిగ వంగ
వానిపట్టిన వృక్షఖంగమ్ము సేసె
బాణంబుఁ దొడి భీమబాహు విక్రముఁడు
మల్లికార్జునుఁ డంత మానుషఖాది
యుల్లంబు నూత్నశౌర్యోల్లసనంబు
పొందంగ మైపెంచి-పోరినిగర్జించి
గంధసింధురమట్లు గదిసి వేఱొక్క
వృక్షంబు విసరిన నాక్షణమందఁ
బ్రక్షీణముగఁ జేసె రాజసుతుండు

నడుగడుగున యందుఁబుడమి గ్రక్కదలఁ
గడు వెడిదంబు హుంకారంబుతోడ
డిండీరుఁ దంతటఁ జండించి బాహు
ఖండనంబునకుఁ బైఁబడవచ్చునంతఁ
గుండలీకృత చాపదండుఁడై శౌర్య
మండితుండైనట్టి మల్లికార్జునుఁడు
పదిఁబది గుదులుగా బాణంబులేయ
వదలించెనవియెల్ల హస్తమాత్రమున
నా రక్కసుఁడు గృపాణంబూచివైవ
వారణ రాజంబు వారణరీతిఁ
దరుశాఖనొడుచు విధంబున నొడిచి
దురుసునద్రుంచె మద్ధురముకూలమ్ము
నణువుశ్చ సేసె హస్తాగ్రమ్ముతోడ
పటిమటివీరీతి నాయుధచయము
దానవుఁడాకి కృతఘ్నునియందు
మానుగాఁగావించను మహోపకార
మట్లు వితథమైన నా రాజపుత్రుఁ
డెట్లు వంపఁగఁగాంతునే వీని నమచుఁ
దలపోయుచును లోహదండమన్నేర
వెలయుగదాదండమలవడఁ బట్టి
యంకించి విసరిన నర్కసహస్ర
సంకాశదీప్తులు జదలఁదన్నంగఁ
జిటచిట మొఱమొఱఁ జటులాగ్నికణము
లటునిటుఁ జెదరంగ నలుగులవుట్టి
యఖిల దిక్పాలకు లాక్రోశభరిత
ముఖులయి దిక్కులమొదళులకులుక
దిగ్గజంబులు బ్రగ్గ దిక్కులు బ్రొగ్గ
వగ్గిరులుమదగ్గ వసురులు బ్రగ్గ

జలధులు దెరల నాకులు వెఱవ బలఁ
గళవళపడి యహికులపతి బెదర
వరుదెంచి డిండీరు మరణసాధనము
శిరమునఁబిగ్వ, నుప్పరమునకెగసె
జల్లన రక్తమ్ము సంధ్యారుణమ్ము
మొల్లమై విబుధులు మోదింప మృత్యు
నలినాక్షిదాల్చుశోణమణి వితాన
కలితమైనట్టి ముక్తాజయమునుబోలె
నాదెబ్బతో శిరమదరి దుర్గర్వ
మేదిన డిండీరుఁడిలమీఁదఁబడుచుఁ
దనశక్తి దళియింపఁ దగినశౌర్యమ్ము
ఘనవిష్ణునకుఁ దక్కఁగలుగదెవ్వరికి
నగుపీతఁ దఖిలలోకావనశీలుఁ
దగణితశక్తియైనట్టి వైకుంఠుఁ
డని తలపోయ యయ్యభవునికరుణఁ
దనగ్రమ్ముకొన్న దుర్దమ మాయదలఁగఁ
గరయుగమ్మును మోడ్చి శిరమునువంచి
హరిహరి యని చరణాబ్జముల్వట్టి
దేవ! దేవాతీత! దివ్యావతార!
భావవందనపవనపవన! బ్రహ్మాదు
లకుఁ గానరాని దుర్లభుఁడ వీవొక్క
వికట రాక్షసుఁజూడ వేడుకపడితి
వెంతయద్భుతము! నాదెంతయదృష్ట
మంతమ్ము నొందవే హస్తంబునందు
నిఁకఁజింతలేదు నాకెప్పుడోవచ్చె
నకలంకమోక్షమనంత! వీవీక్షఁ
గరుణాబ్ధి! తామసాక్రాంతుండ నాకు
మఱపీకు మఱపించి యెఱుకనిచ్చితిని

ఘనయోగివర్యులకవిలియఁజేర్చి
మనహరి! నీకెంత మఱపురా! యనుచు
వినుతింపఁ దొడఁగిన విశ్వేశ్వరుండు
దననిజరూపంబు దయతోడఁజూపి
యోయిదానవ కోరుమొక్కవరమ్ము
నీ యభిమతమేమి! నెఱిదీర్తు నన్నుఁ
బలికె డిండీరుండు పరమసౌందర్య
జలధి! నా కన్నులు ఫలియింప ముందు
నిలిచికొంటివి వెన్నెలల ప్రోవ! మునులు
జలవాయుభక్షులై యలుగుల నొందఁ
గనరాని నీదు పొడగంటి ముక్తి
వనితాన్వయంగ్రాహ భాగ్యమ్ము గంటి
మృదుపదనూపురీకృత వేదనిచయ!
కొదయున్నదే యింక మదికి గోరంత!
యయినఁ గోరుమటన్న నడుగక యున్న
దయద్రోహ మటు లౌనొ, దానికి వెఱతుఁ
గోరికొందును దేవ! ధీరానుభావ!
దారుణంబగు నీగదాదండమునకుఁ
జిక్కి నే మోక్షంబు చేకొంటిఁ గాన
నిక్కాననమునకు నిదుము నన్నంప
పట్టి గదకుఁ బెట్టి పట్టి యభిఖ్య
కట్టింపు మిచట శృంగారమ్ము గాఁగ
నగరమొక్కటి యందు నగధారి! నీవు
నెగడి భక్తులనెల్ల నిత్యానుకంప
రక్షింపవలయుఁ దీర్థం బొందు నెఱపి
పక్షీంద్రవాహన! ప్రథితంబు గాఁగ
మన్నామమునను దన్మధ్యంబునందుఁ
బన్నుగా నాపైని బరఁపిన యట్టి

గద బ్రతిష్ఠింపుము కలికాల పాప
గదఁ జిక్కి యెవ్వఁడేగాని యా తీర్థ
మున మున్గి యాగదమొగిఁ గౌఁగిలింపఁ
దనపాపమెల్ల ను దలఁగంగవలయు
నిదియ కోర్కి యటన్న నిందిరాజాని
మది మెచ్చి యిచ్చితి! మహాత విచార!
చనుమంచు దేవతాజనము లాశ్చర్య
మునఁ జూడ వైకుంఠమునకును జంప
దళితపాపుఁడు, లోహదండమన్పేరు
చెలువొప్పఁ గానన సీమకుఁ బెట్టి
పురిగట్టి భాగ్యసంభరితమ్ము దివిజు
లరుదందఁ బై పేర నద్దానిఁ బిలచి
తీర్థంబు నిర్మించి ధృతి భువనావ
నార్థంబు దనగద నందుఁ దాఁచి
మల్లికార్జునదేవుఁ దల్లన మగిడె
ఫుల్లాబ్జనిభనేత్రములఁ జూచి దేవ
తలు జయ జయ నాదములను గావింప
వెలయుచు ఖచరులు సేవించిరాఁగ
నని యిట్లు గళకంఠుఁడతి భక్తి లోక
వినుతమౌ వైకుంఠు విక్రమగాథఁ
దెలియంగఁ జెప్ప వెన్నెలలు పాండఁ
దలపూవు గదలాడఁ దలవల్ల వార్చి
పలికెఁ బార్వతిఁజూచి యలికులవేణి
కలిమలాపహము, శ్రీకాంతు జన్మమ్ము
దెలిపెనేగద! దీనిఁ దెలుపఁగారాదు
కలితగర్వులకు బాపులకు రాగాంధ్య
లలిత నర్తషులకు గలిసేవకులకు
జలజాక్ష పాదపూజా వర్జితులకు

నక్షీణమైన రహస్యమ్ముగాఁగ
రక్షింపవలెనుమ్ము - రమణీయగాత్రి!
యధికారులగు వారలాకాంక్షసేయ
నిది సెప్పకున్నచో నెనయును బాప
మని వచియించిన నార్య సంతసము
గనఁదోయినాన, నోంకారపంజరున
కంజలించినఁ గుమారాదులు గూడ
నంజలించిరి భక్తి నఖిలేశ్వరునకు
ననియిట్లు సూతుఁడభ్యర్థితంబైన
వనజనాభుని పురావర్తనం బెల్ల
మునులకు నెఱిఁగింప మనములఁ గరఁగి
యనిరి సూతునిఁ గాంచి యతిధీసమేత!
జ్ఞానవిఖ్యాత! కర్ణామృతంబైన
యీ నలినాక్షమాహాత్మ్యవర్ణనము
వినఁగ వినఁగ మాకుఁ దనివోవలేదు
వినిపింపు మీ సత్రవిధి కృతార్థముగ
నన నవ్వు డా సూతుఁ డతులముల్లాన
మెనయ దేవాది దేవున కంజలించి
యీ రీతి వచియించె సారవిజ్ఞాన
నీరధులార! మునీశ్వరులార!
వినుఁడంతఁ బార్వతి విభుఁగాంచి-మధుర
వినయకుంచితనేత్ర వనజయై పలికె
పావనచారిత్ర! భవలతాదాత్ర!
భావితవారి! దుర్విభావ్య మాహాత్మ్య!
పాండురంగం బంచుఁ బ్రథగల్గ హేతు
వుండెడుఁబో! యొక్క- టుజ్జ్వలంబగుచు
నా కారణంబేమి? యది వివరింపు
మాకాంక్షగల్గిన దాదరింపంగ

ననుచు నర్థించిన నహారాజఘూషఁ
దనుపమంబై నట్టి యనుగంప వొదలఁ
బలికెఁ బార్వతిఁజూచి ప్రాణపదంబ!
విలసితంబుగ నది వినిపింతు వినుము
లోహదండపురంబులో వసియించు
నీహావివర్జితుం డిందిరారమణ
పదసక్తబుద్ధి నిర్వైరుఁడజ్ఞాన
గదవిహీనుఁడు దయాపదచిత్తుఁ డఖిల
భూతసమ్మతుఁడు సంపూర్ణసంతుష్ట
పీతపాపుఁడు భక్తవిహితధర్మాఽను
యాయి యాతిథ్యసంధాయి-సమ్మద ని
ధాయి సజ్జనులకు-దాక్షిణ్యవార్ధి
యవునవునని జను లభినుతింపంగ
నవ నీసురుఁడు జహ్నుఁడను పేరు గలిగి
యాతని సతికి సాత్యకియనునామ
మాతలోదరి పతికమరక్త పరమ
కరుణావికస్వర కమనీయ భర్తృ
చరణవిధ్యావతత్పర-మంజుమూర్తి-
యనుభవించిరి వార లర్థకామమ్ము
లనుగతికమ్ముగా నాత్మధర్మమున
కిట్టులెంతయొ కాల మేగెనే గాని
పుట్టలే దొకఁడైనఁ బుత్రుండు వారి
కా కొదవ దప్ప సాత్యకి మదియందు
నే కొఱంతయుఁ గూడ నిసుమంత లేదు
గమనించినాఁడు కాంక్షావివర్జితుఁడు
కమలాక్షి మదిలోన గలిగిన కొఱఁత
జహ్నుం డెఱుంగని చాయగా భావ
నిహ్నవం బొనరించి నిలుకడతోడ

నున్నాఁడు సాత్యకియోర్వలేదింకఁ
దిన్నఁగా నొక్కనాఁ డన్నువ పలికె
పతిదేవ! లోకసమ్మతము నాదైన
మతినున్న కోర్కె నీ మనమునయందు
భావింపఁగాలేదొ! భావింపనైన
నాశావిహీనండ నైనట్టిదాన
పరకుసేయవొ గాక! సుపుత్రముఖము
నరయు నంతకు నాకు నానందమేది?
చెప్పఁగా నెంచితి జీవితనాథ!
యెప్పుడో నీతోడ నీ చిన్ని కోర్కె
చెప్పనివ్వదు పాడు సిగ్గింతవఱకుఁ
దప్పదీ నాఁడు యథార్థంబుగాఁగఁ
బలికితి నాదగు వరము మన్నించి
కులభూషణం బొక్క కొడుకుఁ గావింపు
నాయందటన్న సన్నలువాఱ నవ్వి
మాయావిహీనుండు మధురాంగి కనియె
నిజము పల్కితివీవు నీరేజనేత్ర!
సుజన పూజితుఁడొక్క సూనుండు వలయు
గమనించినాఁడ నీకాంక్ష నేనాఁడొ
గమనింపవట్టులే గడపుచున్నాఁడ
సకలైకనాథు నిచ్ఛాప్రకారంబు
సుతముఁ జూకురను వచ్చును మానవులకు
వలవని కోర్కెల వలఁబడి శాంతి
దలఁగి సర్వేశ్వరుఁ గొలువంగ మఱచి
వితథంబుగాఁగ జీవితమును గడప
పతి! యది ముష్కర జన్మకారణము
చను యదృచ్ఛాలాభసంతుష్టు మౌని
జననిసుతంబైన సారమార్గముగఁ

పుత్రుండు లేడంచుఁ బొగులకు వనజ
నేత్రుఁడున్నాఁడ యన్నింటికిఁ దా కుదురు
అని యిట్లు బోధించు దన భర్తఁ గాంచి
వనజాక్షి మఱి యేమి పలుకక యుండెఁ
గాని చిత్తంబులోఁ గాంక్ష రవంత
మానలే దుగ్రమమ్ముగా నది పెరిగె
మఱి యొకనాఁడు సుందరి భర్తతోడ
నెఱిగించెఁ దన కోర్కె సరసమృదూక్తి
నానాఁడుగూడ విజ్ఞానబోధనము
చే నతివకు శాంతి చిగురింపలేదు
మఱి యొకపరిఁ జెప్పె మగనితో నతివ
దఱుగని యిచ్ఛ నాతఁడు దుష్ట వాగడె
పలుమాఱుఁ బనవుసు బడఁతి జహ్నాండు
పలుమాఱు విజ్ఞాన వాదమ్ము సేయుఁ
జెప్పెదుకొలఁదియుఁ జిగురొత్తెఁ గోర్కె
యప్పురంధ్రికి నింక నడగింప రాఁక
యేకాంతమున నుండి యేడ్చు న వ్వెలతి
యా కంటి నీటిలో నగపడుఁ గోర్కె
యూరుచు మాటికి నుసురుస్సురనుచు
నీరేజముఖి దాననినదించుఁ గోర్కె
పలుకక మౌనంబు పలుపును మగువ
పలుపు మౌనంబులోఁ బలుకును గోర్కె
శకునంబు లడుగును సకియ యా యడుగు
శకునంబులను దొడ్డ శకున మికోర్కె
వ్రతములు పెట్టు సువ్రత దాను బట్టు
వ్రతములకెల్లఁ గారణమిదే కోర్కె
కనులనుఁ గోర్కె నెమ్మనమునఁ గూర్కె
తనువునఁ బులక సంతతులలోఁ గోర్కె

పలుకులకు నొసంగు బదులుగఁ గోర్కె
తలఁపులలోఁ గోర్కె గలలెల్లఁ గోర్కె
నిలువునఁ గోర్కెలై నెలతఁ యున్నంతఁ
దిలకించె ధవుఁడు గోర్కెలబండియైన
తన ప్రియురాలి నల్లన యట్లు పలికె
వనితా! నేనెంత చెప్పినను నీ మనసు
శాంతింపలేద నిచ్ఛాధీనమగుచు
ఎంత పీడఁగలేదు ప్రతిభావమందు
నినదించుచుండె సుతునిదైన కోర్కె
తనుమధ్య! పుత్రుకై తపము సేయుదము
హరిఁ గూర్చి యాదేవు ననుకంపతోడ
సురుచిరగుణుఁడైన సూనుండు పొడమఁ
గాక లోకపుఁబాడిగా సుతుఁ బడయ
నీకును నాకుఁ జన్నె! యంచు నొడువఁ
దల వార్చి మోదించెఁ దరుణి తపమ్ము
ఫలియించి పుత్రుండు గలిగిన యట్లె
యాపై నిదంపతు లఖిలేశు గుఱిచి
తాపమ్ము దలఁపక తపము చరింపఁ
దొడఁగిరి నిష్ఠావిధూ నశరీరు
లెడపక జనులెల్ల దెంతయుఁ బొగడ
సలిలంబు గ్రోలినపతి యెలగాలి
పలుపు భక్షణవి నిశ్చలత మగండు
మగఁడు జలము గ్రోల మానినీమణియు
వగరుకారాకులఁ బ్రాణమ్ములోము
దినముల తరబడి దీనఁదేడి మఁగడు
తనుమధ్యగను దెర్వ దనుపమధ్యాన
యోగంబునందుండి యోరన్నినాళ్ళు
బాగు బాగని సురల్ ప్రస్తుతింపంగ

సలసలఁ దెరలు నెండలను జహ్నుండు
అలఘు పంచాగ్ని మధ్యంబున నుండి
తపమొనర్చిన లతాతన్విపితువుల
నెపము పెట్టకయ చన్నీటిలో మునిఁగి
కావించెఁ దపము నిష్కలుషుండు వాఁడు
గావలెనని యొంటికాలిపై నిలచి
కరములు మొగిచి యాకాశంబుకేసి
యరుణు వీక్షించుచు నటు నిష్ఠ బట్టి
నలివేణి చిటచిట నలియు నిప్పుకలు
వెలయుహసంతిక దలపైని బూని
పంచేంద్రియమ్ముల వశములై చిదియఁ
బంచవాయువులను బంధించిమించి
యొంటికాలనె నిల్చి యుగ్రతపంబుఁ
బంటింపకొనరించెఁ బదునాల్గు భువన
ములు నదగుబలొ చఁ జలియింప దేవ
తలు కబలిత భావతతు లౌచుపోల
నీగతిఁ దంపతులెవలేని తపము
సాఁగింపఁగా వారి సద్భక్తిమెచ్చి
వ్యాసాంబరీష రుక్మాంగదాదులును
భాసురముఖు లిరుప్రక్కలఁ గొలువ
ఖగరాజు నతమస్తకన్యస్తహస్తుఁ
డగుచు సన్నాహాయై యాజ్ఞ నీక్షింప
సముచితరీతి విష్వక్సేనుఁడావ
గమనింపఁ గరబంధకలిత శస్త్రిండు
ధృష్టస్తనా౨౨భోగలిష్టంబుకోడ
నష్టద్ధులు చామరాళి వీవంగ
మణిమయ కింకిణీ మంజీరకాంతి
గణవికస్వరపాదకమలయుగ్మండు

కనకాంబరాఽఽకీర్ణ ఘంటికా ఘటిత
ఘనసత్ప్రతీకశోభి కటివక్రతలుఁడు!
దర సుదర్శన గదాదండ కోదండ
పరనందకోద్భాసికరచతుష్టయుఁడు
కౌస్తుభశ్రీ కాంతకాంతి సంయుక్త
నిస్తుల వక్షః ప్రణిహిత చందనుఁడు,
ముకురోపమిత చకచకిత కపోల
వికసత్సుధాస్మేర విమలితాస్యుండు
కరుణాధరాఽఽపూర్ణక్రమపద్భక్త
వరమోక్షసుఖవై జనవలోచనుండు
సతతలక్ష్మీ ద్విజక్షతగుచ్ఛ విచ్ఛు
రితవక్త్ర బింబోష్ఠయుతహా సన్ముఖుఁడు
చంచరీకమసార సారాఽలకప్ర
పంచదూషిత తుంగఫాలభాగుండు——
పరమభక్తాఽఽలోకతరుణ చకోర,
పరివారహృత్సుఖంకరలపనుండు——,
అకలంక కంకణహారకేయూర
మకరకుండలశోభి మహనీయమూర్తి,
పొడసూపె నెదుట నా పుణ్య దంపతుల
యెడఁద నిండిన బత్తి పొడవైన యట్లు,
వారు జపించు దివ్యము మూలమంత్ర
మారంగ మానిసయ్యై నిల్చినట్లు
వారి యదార్థ్యవిశ్వాసమ్ము రూపు
గూరి కోరిక తేలికొనవచ్చినట్లు,
వారి మానసహర్మ్య వరదీపకళిక
ధారుణిఁ బొటెంచి దయవెల్గినట్లు
వారి సహస్రార వనజబంధురము
నేరుగాఁ బొడమి ఝుంకార మిచ్చినటు

వారి కలలఁ బూతవట్టిన కోర్కె
కోరిక లివ్వంగఁ గొమ్మ పాచినటు
వారి సర్వస్వమ్ము వారి ప్రేమమ్ము
వారి నిష్ఠాపూర్తి వారి తపస్సు
ఫలియించినది ముందు నిలిచిన దరులు
తిలకించినది ఏంత వెలుఁగు పూన్చినది
రమణీయ పీనదీర్ఘములౌచు భక్త
శ్రమమడంచెడు బాహుశాఖలతోడ ,
భుజశాఖలందునఁ బొలుచు పండ్షైన
యజపూజితం బాయుధావళితోడ ,
తళుకు వెన్నెలల దిక్తటులఁ గుప్పించు
సరిలేని హాసగుచ్ఛమ్ములతోడ,
హాసగుచ్ఛమ్ముల నందంద పొలయు
మాసరంబగు దృష్టి మధుపాళితోడఁ,
దలఁచు భక్తుల కోరికలను గొల్లలుగ
లలిఁ దీర్చు విష్ణుకల్పకము దోచినది
యాతఁడి జహ్నుఁ దత్యాయతానంద
శీతలహృత్సము పేతుఁడై, తెప్ప
లత్తి విలోకించె నిందిరారమణు
హత్తిన భక్తి యుద్వృత్తిమైఁ దొదల
నావిలోకనముతో నప్పుడు గుప్ప
లై వణుగొనె దృష్టు లాత్మేశుపైని,
వనజంబునకుఁ జుట్టు భ్రమరించు తేంట్ల
యనువునఁ జుట్టిన నతని పాదమ్ము,
లతని యంఘ్రుల దోయి నలరారు మధువు
నతిప్రేమమునఁ గ్రోలి యటనె చొక్కినవి
కటిమండలం బంతఁ గదియఁ బాఱినవి
కటితటంబున యందు ఘలుఘల్లు మనుచుఁ

బలుమాఱు పలుకు గంటల యెలపాట
చలువల పొలపంబు పొలయఁ దూఁగినవి——
వక్షస్స్థలంబును వలచి పాఱినవి
వక్షోనివాస శ్రీవత్సకాంతులకుఁ
గసులను జీకటుల్ గ్రమ్మిన వోలె
వెనుకాడి యచటనే విరిసి నిల్చినవి——
యధర బింబమ్మున కంత దూకినవి
యధరబింబములోని యరుణాంశుతతుల
కనురాగభరితమ్ములైనవి వోలెఁ
దనివిదీఱక యచ్చటనె పెనఁగొన్న——
వచ్చు వెన్నెలఁ జిల్కు వట్టి యా నగవు
ముచ్చటపడి యాన మొనసి నుగ్గినవి ,
చంద్రకాంతిమ్ములై సాంద్రానురాగ
తంద్రమ్ములౌచు నత్తఱిఁ గరఁగినవి ,
పలుకులు పలుకంగవలచె జహ్నుండు
పలుకులు-పలుకులై భావబంధములఁ
గరఁగి కన్నుల నోడికలుగ నిల్చినవి ,
చరణంబులను దాఁక జరగెను జహ్ను
కరములు, వెనుమత్తుగ వినవఁబోలెఁ
దరము దప్పనవి ముద్రతి సొక్కి సొక్కి——
యీరీతినే యుపచారంబుఁ దీర్ప
నేరక యవశుఁడై నిలుచున్న వానిఁ
బులకలు గులకరంబులు గొను స్వేద
కలితమౌ కుంచిత కాయంబువాని
నిలువెల్ల భక్తియై నిలచినవానిఁ
దలఁపెల్ల నాపఁ జిత్తడిగొన్నవాని
మనమెల్ల నిభృతసమ్మదమైన వానిఁ
దనకన్న వేఱు నమ్మనివాని జహ్ను

వునఁ గాంచి కరుణ యుబ్బొంగు కన్నులను
దనుపార విచ్చి-శ్రీధాముండు పలికె
బళిర జహ్నుకుమార! బళి భావధీర!
బళి చిత్సుఖాధార! పాపకురార!
బళి గళితవికార! బంధనిస్తార!
బళి గుణమందార! భక్తిశాసార!
కోరుకొమ్మోయి నీ కోరిక యేమి
గోరెదవో యన్న కోటిబాలార్క-
కాంతులు దనుఁ గప్పఁ గనులెత్తి యతుల
దాంతులైనట్టి వేదాంతులకెల్లఁ
గనఁగప్ప తిరుగు శ్రీకాంతునిరూపు
గనఁగొనఁగాలేక కడలొత్తికొనెడు
గరడులతోఁ బైనిఁ గవయు సుధాబ్ధి
తెఱఁగువ దూకు నా పరమపూరుషుని
పలుకుల మునిఁగి దిక్కులు దోచకుండి
తెలిసి కొంతవడికిఁ-దలవల్ల యెత్తి
పలికె జహ్నుండు జూపులఁ జిత్తమునఁ
బులకిత కరయుగంబుల నంజలించి
యెల్ల కోరికలకు నెల్లనీవగుట
నల్లలితాచార! చక్షులు పండ
నిన్నుఁ జూచిన యద్దనిండికొన్నదిర
నన్నుతరీతి నిద్భాప్రపంచంబు-
మఱియడుగఁగ నేది వరము దక్కినది
సురుచిరదేహా! నా చూపులు నీదు
పాదపద్మమ్ములపైఁగూర్కనిమ్ము
నాదైన హృదయం బనవరత మవిధిఁ
బోకుండ చిత్సుఖాద్భుతమైన యట్టి
శ్రీకాంత! నీప్రాఁపుఁ జేరఁగనిమ్ము

నాకరములు శుభాఽఽకరములై భక్త
లోకమ్ములకు శుభాఽఽలోకమ్ములై స
నకసనందనముఖాఽవికల విజ్ఞాని
నికరసుఖాఽఽధాన నిపుణంబులైన
తావక పదములఁ దరిసి పూజించి
సేవించుటందె మచ్చికఁ జెందనిమ్ము
నా పదమ్ములు వేదనాదాఽవతార!
నీపూజకై వస్తునివహంబుదెచ్చు
టందె చరించెడునట్లు గావింపు
నందనందన! సుధాకంద! గోవింద!
బృందారకానంద! విమల! ముకుంద!
చందనాఽనిల మృదుస్పర్శలకన్న
సుందరీపరిరంభ సుఖములకన్నఁ
జందు చందురువారు చంద్రిక కన్నఁ
జల్లనై యనితరసౌఖ్యంబుఁ గూర్చి
యుల్లంబు సొగియించు నున్నతంబులగు
తావక కథలు మోదంబునఁ బాడ
నే! వక్త్రమునకెప్పు డిచ్చగావింపు
నీవు లేనిది నన్ను నిలువకు మోయి!
భావంబునకు నీవె పట్టుగా నోయి!
యని యిట్లు భాషింప నరవిరికంట
ననుకంప దొలుకంగ నాజహ్నా శిరము
నిమిరి తథాస్తని నిరపేక్షుండు
తమిదొల్కు నగవులు దరశింపుచుండఁ
దరశాక్షి నపుడు సాత్యకిఁ జూచి బొలఁతి
వరము గోరుము త్యాగభరితమైనట్టి
నీ తపోనిష్ఠకు నెదలోన మెచ్చి
ప్రీతి వచ్చితి నన్నఁ గ్రీగండ్లయందు

లలిత లక్షాభంగములు వాని వెన్క
దులకింప గోర్కెయుఁ దోబూచు లాడఁ
గొడుకు గావలె ననెఁ గోమలి, మడఁతి!
కొడుకునిచ్చితిఁ దీఁకొను మనుపలుకు
వినవచ్చె వార్షుకవనద నినాద
మున కెనయయి పొల్తి మ్రొక్కి కన్నెత్తి
చూచెఁ జూచెడులోన సొగసులనెల్ల
నాచికొన్నయది-శ్రీనాథురూపమ్ము
గనులకుఁ జాటయ్యెఁ గడలెల్ల వెలసె
వనజాక్షిమదికి ఫక్కున నవ్వినట్లు
అప్పుడు జహ్నుఁ దయ్యతివనుఁ గాంచి
తప్పుసేఁతిగదే! తపమెల్ల నేలఁ
గలిపితి గదవె! నాకై పట్టి నట్టి
ఫలమంతయును వితవరచితి గదవె!
పొరపాటు పడితివే! మఱచితిగదవె!
పొరిని విజ్ఞానంపుఁ బుట్టుమార్చితివె!
భవబంధములు మాన్చు ప్రభుఁడు నిల్చుండ
భవబంధములఁగూర్చు వరము గోరుదురె!
విషయాఱతిగుండైన విభుఁడు నిల్చుండ
విషయ సుఖంబుల వెలఁది వేడుదురె!
వేదాంతవేద్యుఁడౌ వెలుఁగునిల్చుండ
బాధాకరము లోక పథము గోరుదురె!
మునిజనంబుల మనోధనము నిల్చున్న
మనసు మరులుగొన్న తమజఁ గోరుదురె!
మోక్షంబొసఁగు పరమూర్తి నిల్చున్న
మోక్షంబు విడిచి యేమోగోరికొంద్రె!
యున్నదే యమృతంబటన్నను గఱదు
తిన్నలు విడనాడి మన్నుడుగుదురె!

మందారవాసన ల్మలయుచు నున్న
సుందరి! దత్తూర సుమము లాశింత్రె,
తెలిపీరు విలఎల్ల పెలలఁ బోవిడిచి
బలముల కెండమావులను జేరుదురె!
నా దురదృష్టమో! నీ దురదృష్ట
మోదందడిగ! నిట్లు పుత్రునద్గించె
రమ్మికనంచు నారమణితోఁ గూడి
యమ్మహాత్మకుం డటుగూరి లోహ
దండపురమ్మును దడయక చేరె
వండజయామఁ దా వర్థించినట్లు
సుదతిశిరోమణి-చూలుదాల్చినది
మది మదిలో లేదు మగువ కానంద
మదిరాఽనుభూతితో-మగనికిఁగూడ
మది మదిలోలేదు మాయాఽనుబద్ధ
కింసార సంసార సంసక్తివదలి
కంసారి సేవింపఁగాఁ దప్పెనమచు-
కడచెఁ దొమ్మిది నెల ల్పడఁతికి నంతఁ
గడుపు భారంబయ్యె గమనంబు దగ్గెఁ
జెక్కులు దెలుపెక్కె, నెక్కె క్రమంబు
దక్కెను రుచులు గాంక్షలు మేర మీఱెఁ
జన్నులు బలిసె నిశ్వాసముల్వెలసెఁ
గన్నుల సుఖకాంక్ష గలవయ్యె వళులు
గనుపడవయ్యె-విచ్చిన పొన్నపూవు
కెనయైననాభి యంతన బిగుసెక్కె-
సకల గ్రహంబు లుచ్చంబులై వగతులు
ప్రకటించు నొకనాటి ప్రాభాతవేళ
మందమారుతములు మలయశైలేంద్ర
చందన గంధ సంబంధమ్ముతోడఁ

జలువలై ఘోలయుచు-సకల లోకముల
కలఁతలఁ బోకార్చు నట్టి కాలమునఁ
గనియె సాత్యకి యొక్క- కనకాఽవదాత
తనుఁడైనవానిఁ జక్కని కుమారకునిఁ
గొడుకు గల్గెనటంచుఁ గొండంతలయ్యెఁ
బడఁతియానలుగాని భగవత్పదాఽబ్జ
సన్నిహితేంద్రియ సంచయుండైన
తన్నాథునకు పమ్మదంబేమి లేదు
వారు వీరనుఁ జుట్టుఁ జేరి ధన్యుఁడవు!
ధీర! ఘోరంబైన దృఢతపం బూని
వనజనేత్రుని దొడ్డ మనమున కెక్కి
తనుజుఁ గాంచితి వంచుఁ దనుఁ బ్రస్తుతింప
మస్తక విన్యస్త హస్తుఁడై దుఃఖ
గ్రస్తుఁడై-యూర్పు లక్కజముగఁ జిమ్మ-
తన ప్రియపత్ని చిత్తాబ్జంబు జ్ఞాన
వనజాఽఽప్తకిరణ సంస్పర్శంబుచేత
నెన్నండు విరిసి శోభించునో! యాన
లెన్నండు గోయునో! యింక నటంచుఁ
దలపోయు పుట్టిన తనయు చిత్తమ్ము
కలిపాపబంధ సంగ్రస్తంబుగాక
భగవంతునందు సద్భక్తిచే విరిసి
నెగడునో! నెగడదో! యిగనంచు వందు
నా జహ్నా విట్టల ననవరతమ్ము
నోజ వేవేలుగా యోచించికొనుచుఁ
గలగంచుఁ-దనపుత్రుఁ డిలపైని సుగుణ
కలితుఁడై-నెత్తమ్మివలె విరియంగ
వలె నంచు శ్రీపతి పాదమ్ములందు
లలితపూజాకమలంబిట్లు వ్రాల

వలె నంచు-మధుధార వనజంబు, భ్రమర
కులముల రప్పించికొనునట్లు మధుర
గుణములచేత సజ్జనుల గణంబు
బనుపడ రప్పింపవలెనంచు సూర్య
కిరణసంపర్కంబు నెఱపిన యంత
విరియు తమ్మియుఁ బోలె-విజ్ఞానకాంత
మతులఁ గన్గొనినంత సకుల సద్భక్తి
నతిసేయ మోదమందగవలె నంచుఁ
దమ్మిలో తేఁటులు దమకర్ణికముఁ గ్ర
మమ్మునఁ జొచ్చెడు మాడ్కి- లోకమునఁ
జరియించుచున్న నేమఱక శ్రీకాంతు
చరణయుగ్మమ్ము లాసక్తి భజింప
వలె నంచు, మనమున దలలేని తలఁపు
తెలయించికొని చెవి కింపుగుల్కంగఁ
బుండరీకుండని పుత్రునిఁ బిలిచెఁ
దండిరి విజ్ఞాన ధన ధనదుండ.
పుండరీకా! యని పుత్రునిఁ బిలచె
పండజయాన సాత్వకి దన కమల
వెలుఁగులు గ్రుమ్మంగ వెల్గుల వెనుక
వలిరేఁగుచుండ నానందబాష్పములు
పుండరీకా! యన్న పూర్ణనామమ్ము
నిండు గొంతుకతోడ నినదించె దిశలు
పుండరీకా!' యన్న పూర్ణనామమ్ము
ఖండ సంప్రీతితో ఖగములు వాడె-
'పుండరీకా! యన్న పూర్ణనామమున
మండితగతిఁ దరుల్మస్తమ్ములార్చె
'పుండరీకా!' యన్న పూర్ణనామమ్ము
గండరోమాంచముల్గ్రిమ్ముకొనంగ

ఘోరు ఘోరుమటంచు భేరులు మ్రోయ
పౌరసంతానము ల్నవిగొని పలికె
పుండరీకా! యన్న పూర్ణనామంబు
దండివేడుకతోడ దా నాలకించి
యసదృశవాసన లలమికొనంగ
మిస మిస మధుధార మేదినిఁ గురియ
జల జల రాల్చెఁ బూవులఁ గల్పకములు
దల లార్చి యార్చి మిన్నులతోటలందు
ఘలు ఘల్లు మంచుఁ గంకణములెల్గివ్వ-
చలిత ద్విరేఫమంజులకైశ్య యగుచు
చలితాబ్జకుచములు చలిత తరంగ
లలితాంచలము, సముచ్చలిత చక్రాంగ
కుల కలకల సముజ్జ్వలసారిహార్య
కల నిక్వణమ్ములు చలితాబ్జ నాళ
కరములు-నెఱ ఘోయగమ్ములు గురియ
పరమూర్తి-దిక్కుంభ భరిత సత్కీర్తి
జగదేకధాత్రి యిచ్ఛాసంప్రదాత్రి
గగనవీధులను గంగమ్మయాడినది
కలకంఠ కలకంఠ కులములఁ బోలి
లలిమీఱ నస్వరః కలకంఠులెల్లఁ
బాడిరి వల్లకీక్వణనము ల్మీఱ
నాడిరి మేఖలల్గాడి మ్రోయంగ—
పుండరీకునిదైన పుట్టుకలోన
గండరించెనో లోక కల్యాణమెల్ల!
కమలెత్తుటనుఁ జూడఁగా నేర్చె శిశువు
గనులందుఁ గలువల కాంతులే దూయ
పెలపులువాఱ నవ్వులు నేర్చె శిశువు
నెలవగవుల వెన్నెలే గిలుబాడ

తలనెత్తి చుట్టుప్రక్కలఁ గాంచె శిశువు
దులలేని పీలాల యలకలే దూఁగ
కరరుహంబుల నానఁగా నేర్చె శిశువు
కరరుహంబుల సుధాకణికలే చినుక
పదముల నల్లార్చుటదినేర్చె శిశువు
పదపద్మములఁ డాలె బయలెల్లఁ బ్రాఁక
కలకల మని కేకిసలు పెట్టె, శిశువు
లలిత వీణానాదములె పలుకంగ-
నలకలు నుదుటిపై నటు నిటుఁ దూఁగఁ
గళనించు బాలు వక్త్రమ్మును గాంచి
నపుడు పున్నమ వచ్చినట్లు భావించు
ననగశేతరభావ యా మాతృదేవి
కర కంకణమ్ముల కాంతులు బయల
నెఱయ శిశువు కరనీరజంబులనుఁ
గదలించినప్పుడు కాంతకు దిశలఁ
గదురు సూర్యుని వేయికరములే దోచు
పలికించు సారెముద్దులుగార జనని
పలుకును జిలుఁగుచూపులలోనె వాఁడు
గిలిగింత పెట్టును గెరలింప జనని
సుఖవుగ నవ్వుఁ గన్నులతోనె వాఁడు
శిశువన్న నా తల్లికి- శుభంకరుండు
వసుదేవసుతుఁ డిద్ద వాత్సల్యభరము
బాలుఁ డటన్న నా ప్రమదకు భువన
పాలకుం డిచ్చిన వస్త్రాల మూట
పట్టియటన్న నా పడఁతికిఁ గనులఁ
గట్టిన విమల మోక్షానందభూమి
కాన యటన్న నా గోపికి జన్మ
మూనిన జ్ఞానవిద్యా నిధానంబు

యొక తనూజుఁడు దన కుద్భవంబందె
నికలేదు మఱఁతి, కీ రేడు లోకములఁ
గోరఁ దగినదేది కోరిన కోర్కె
గూరె సర్వేశ్వరు కారుణ్యమహిమ
రార! నా చనవుల రతనాల బరణి!
రార! నాకనులఁ బొంగారిన కోర్కె!
రార! నా జీవన రమణీయదీప!
రార! నా భాగ్యంబ! రార నా జియ్య!
రార! నా యింట వెల్గారు చంద్రుండ!
రార! నా హృదయ కాంక్షారామ శుకమ!
రార! నాయూర్పు! రారా! తపఃఫలమ!
రార! రారా! యని రమణీయనేత్ర
యెలుఁగెత్తి సుతుఁ బిల్చు పిలుపులో భక్తి
దెలుఁగెత్తి హరిఁబిల్చు పిలుపులే దోఁచు
నెలుఁగెత్తి సుతుఁబిల్చు పిలుపులో వగలు
దలకొన్న ప్రియురాలి పిలుపులే దోఁచు—
నెలుఁగెత్తి సుతుఁబిల్చు పిలుపులో కరుణ
బొలయు గద్గద నాదముల తీరు దోఁచు—
నెలుఁగెత్తి సుతుఁబిల్చు పిలుపులో హృదయ
తలము గప్పనది వాత్సల్యమ్ము దోఁచు—
నెలుఁగెత్తి సుతుఁబిల్చు పిలుపులో వాని
వలవనే బ్రదుకు దశా భయమును దోఁచు—
సర్వ రవంబులు సంఘీభవించి
యుర్వర పుట్టెఁ దానొక్క మానుండు—
నిడుదఁ గన్నులు మూసి నిదురించు నపుడు
గడలేక చూచు నప్పడఁతి గుమారు—
మినుకుఁ గాటుక పెట్టి కనుదోయి బెరుగు
పని యందు రేపాటి యయ్యెనో! చూడ

వలె నందుఁ గములు చేరలఁ గొల్చు ఎల్లఁ
దెలవవ్వ నవ్వు వెన్నెలఁ దానుఁ గరఁగి——
నడుపాడఁ దొడఁగెఁ గన్నయ్య కోమలికి
నడుపాడఁ దొడఁగె నానాకాంక్షలు హృది——
పలుకంగ నేర్చెను బాలుండు సతికిఁ
బలికెఁ గాంక్షవల్లకులు మధురముగ——
నాడంగ నేర్చె సాత్యకికొడు కంత
నాడె నామెకు హృదయంబునఁ గూడఁ
బొరుగిండ్ల కెల్లనుఁ బో నేర్చె సుతుఁడు
వరగాత్రికోర్కె భూవలయమే జూపె——
పీరీతిఁ బెరిగెఁ గుమారుండు తరుణ
మార రూపుఁడు కూర్మి మరువంపు మొలక
యంతట నక్షరాభ్యాస మహమ్ము
శాంతియుక్తుండైన జనకుండు దీర్చె——
నుపవీతుఁ గావించె యుక్తకాలమునఁ
గృపతోడ సర్వశక్తి, నిగమమాత,
గాయత్రి బోధించెఁ గలిమలాపహము
నా యాత్మజునకు బ్రహ్మనుబోలు దండ్రి——
చదివించెఁ గొమరుని బ్రహ్మండు వేద
మధిక శ్రద్ధాయుక్తి నతఁడు వల్లించె
వల్లించు టవనేమి! వరుసగా వచ్చె
నెల్లవేదములు దానే వాని వలచి——
పదశాస్త్రమందు దుర్వారనై కవాద
పదము వాక్యమ్మున పరమ ప్రమాణ
మందు వైశేషికమందు సాంఖ్యమ్ము
నందు యోగమ్మునయందు ననేక
మంత్ర తంత్రాది కర్మమ్ములను స్వ
తంత్రుఁ డయ్యెను బ్రహ్మతనయుఁ డప్పాట

స్మృతులెల్ల నేర్చె విశ్రుత ధర్మశాస్త్ర
తతినెల్ల కెదికె, సంతతనిష్ఠతోడ
నుపనిషత్తులు పార మొనరించె లోక
విపదంబుధుల దాట విజ్ఞాననౌక
నలరించు వేదభాష్యమ్ములు పదివె—
లలిమీఱ వాని కొనలు దాఁకె వివిధ
మహిత పురాణముల్ మదినాకళించె
మహానీద్ధృతుం డెందు మఱిలే డనంగ—
గానంబు, జంత్ర విధానంబు, తాన
మానప్రధానముల్ మర్దళప్రముఖ
చర్మవాద్యమ్ముల మర్మముల్ నేర్చె
మర్మజ్ఞుఁ డితఁడే మఱిలే డనంగ—
వివిధ నృత్యంబుల వేత్తయై వెలసె
వివిధ కళలయందు విశ్రుతుం డయ్యె—
పుండరీకుండన్నఁ బుండరీకంబు
పండితులకు మహా ప్రతిభాప్రభావ
విరచనాదరులు కవీశ్వరతతికిఁ
గరమొప్పుఁ బుండరీకము పుండరీకు
డెల్లసభలయందు నెసఁగెను సాంధ్య
మల్లికామృదుల నిర్మలమైన కీర్తి-
యెల్లగోష్ఠులయందు నెసఁగెను సుకవి
తల్లజుం డనెడునుదారయశస్సు
సకల సంగీత సంస్థలయందు వెలసె
నిఁక-పుండరీకున కెనలేదటంచు
సకల నాట్యవిచార సందర్భములనుఁ
బ్రకటమయ్యెను వాని బంధురకీర్తి-
చిన్నతనము-మిన్ను దన్నిన బుద్ధి
సమున్నత రూపంబు-సదమల యశము

వినుత సదాచారవిధి వినయమ్ము
గనుఁగొని-యిటువంటి ఘనుని నల్లునిగఁ
బడయు భాగ్యంబు మాపాల నున్నదియో!
పొడఁగనవలె నని భూసురు లెంద
రెందరో కన్యల నివ్వఁ గౌతుకము
నందడిగొనఁగ విచారించుచుండ
నఖిల భూసురమణియైన జహ్నుండు
సుఖవృత్తి నొకనాఁడు శుద్ధ విచారఁ
దన ప్రాణసతిఁ గనుఁగొని-కుమారునకు
ననురూప బాంధవ్య మమర వీక్షించి
పరిణయం బొనరింప భావంబు గలదు
అరసి చెప్పఁగదే! నీ యభిమతం బన్నఁ
బ్రీఁగండ్ల వేయి కోర్కెలు గుమిగూడ
నా గజగమన మందాలసరీతిఁ
గానిండ నుడుఁ బుత్రుఁ గనుఁగొనె వాని
మౌనమేయందు సమ్మతముఁ జూపించె
నంత జహ్నుండు విద్యాసముద్రుండు
శాంతచిత్తుఁడు-సదాచారవ్రతుండు
కులమును, రూపంబు, గుణమును గలిగి
సలిత లక్షణోజ్జ్వలయగు నొక్క-
కన్యాలలామమ్ము కాంత సౌభాగ్య
ధన్యను వీక్షించి తన కుమారునకుఁ
బరిణయ మ్మొనరించె బంధుజాలమ్ము
వరుని బాలికఁ గాంచి పరమ సమ్మోద
భరితులై పార్వతీ పరమేశ్వరులకు
సరియంచుఁ బలుమాఱు సంస్తుతింపంగ
నత్యంత మధురభావమ్ముచేత
సాత్యకిచిత్తంబు శబలితం బయ్యె

వర వధూవరులు సుందరహాసములనుఁ
జరణంబు లంటి సాష్టాంగమ్ము సేయ
తరువాతఁ గొన్ని వత్సరములు గడువ
పురుషపుంగవుఁడైన పుండరీకుండు
నవయౌవనోద్భిన్న నవ్యలావణ్య
ప్రవిమలతను యష్టిఁ బరగెడు దాని-
శాతశారకటాక్ష జాలమ్ముచే న
చేతనునకు మరు ల్చిమ్మెడు దాని
లలిత గండస్థల ఫలకమ్ములందుఁ
జెలఁగెడు శోణకాంతులు గలదాని
నలకావళీ పరికలిత నిటాల
తలముచేఁ జంద్రుఁద్రస్తరిపేయుదాని
నరుణమై యాన నాఽఽఖరణమైనట్టి
తరుణాఽధరమ్ముచేఁ దగ నొప్పు దాని
మదధిగ్గ మాతంగ మల్లకుంభములు
చదియఁగఁజాలు కుచద్వయి దాని
ననుభవించెఁ గుమారుఁ డానందసాంద్ర
మనముతో వికసిత వనజంబుఁ దేటి
యనుభవించినయట్టు లత్యంత ముదము
బెనఁగొనఁ జక్రంబు పెంటి జక్కవనుఁ
గలసినయట్లు ఎచ్చిలర తీవ్రఁ గొని
చలపట్టి మదనాగ మొలపెడునట్లు
కాయంబు గాయంబు గలిసి సర్పమ్ము
నోయన సమరతి నొనరించునట్లు
ఈరీతి సుఖములఁ గూరి యాత్మజుఁడు
సారసనేత్రి స్నుషయును గృహమ్ము
జీవవంతము సేయఁగా వీక్ష సేసి
భావమ్మునను బొంగెఁ బడఁతి సాత్యకియు

నిటులుండ నొకనాఁడు విటమనఃపేటి
పటు మన్మథాఽఽగమ పాండిత్యపాటి
రతి సుగంధితశాటి రతిరాజకోటి
తత కమ్ర కటిపేరి, కారుణ్యఘోటి
పువువిల్తుదైన యౌవనరాజు మఖిల
భువనైక మోహన పుణ్యఫలమ్ము
హృదయముల్దాటి యా వృతవల్లవులకు
నదరక, బెదరక, యలజడి లేక
లలిత విభ్రమకళా లతికయ పోలెఁ
పొలపంబు సూపు మిన్కుల మెఱుఁగుపోలె
మదనడిండిమ మూను మదహస్తి పోలె
పదనైన వలరాజు వంకిణి పోలె
పొలపు గ్రమ్ముఁగ వచ్చు కలహంస పోలె
పొలసు లార్చుచు నొవ్వు గల మీను పోలె
కడి పోని వలతేని కిడు దండపోలె
నడపాడు ప్రత్న రత్నశలాక పోలె
వెలయంగ నిఱచున్న వెన్నెల పోలె
వల గ్రమ్ము-జవ్వాది వాసనపోలె
రమణీయ మగు సాంధ్యరాగమ్ము పోలె
కమనీయ మగు కన్నె కలయును పోలె
తొలి రతిలో వింత సొలపును పోలె
కలరాగమునఁ గ్రొత్త కళయును పోలె
సమరతిలోని యుత్సాహంబు పోలె
శ్రమహీన మణిత విభ్రమరేఖ పోలె
స్పష్టంబు గాఁగ-నస్పష్టంబు గాఁగ
విష్టంబుతోడ సమీహిత భావ
ములనుఁ గుప్పించుచుఁ గిలకిల మనుచుఁ
దలిరుఁ గోయిల పడుచులు పోలె గంట

లలియంగ మేఖలాకలితముల్, డిళలఁ
బోలసాడఁ జూపులు, పూలనవ్వులును,
మదవృష్టి గురియంగ-మదనాభిషేక
సదమల జలకుంభ సదృశంబు లైన
బిలుఁగు గుబ్బలు-నాణి గల ముత్తియముల
బలుహారములు స్రుక్క-వగలును విక్క-
నా విటులకు మనోహరమైన తమ్మ
కావి గల్గిన కావి మోవి చలింప-
కరకంకణంబులు గల కంరములనుఁ
బరఁగింప రతికళాప్రౌఢ ప్రబంధ
ములు-పద్మముల దోయి పలఁదిన తొగరు
జిలుఁగుల త్తుక, కావి నెలకట్టు గట్ట
నిలపైని వస్త్రంపు నెటికలు దూల
వలయము ల్వాలుకంగ ఘలు ఘల్లు మనుచు
వివిధహస్తంబులు వివిధ భంగిమలు
వివిధ తాళంబులు వెరపునఁ గూర్చి
వివిధ ప్రబంధముల్ పెలమించి మించ
చవినించి యొక్కతె చక్కెరబొమ్మ
చదురు సూపుచు నున్న సభనుఁ గూర్చున్న
చదురు లెల్లరు మహాశ్చర్యంబుతోడ
బాళి దువాళింప వశము గాకున్న
నా లేమ నెనువెంట నంటు చిత్తముల
నల్లవో! మృదుగాత్రి! యవు కళాధాత్రి!
యల్లవో! సుఖదాత్రి! యల్లవో! యువతి!
బాపురే! పీయూష పరిపూర్ణపరం!
బాపురే! మదమత్త పల్లవమహామ!
బాగు బాగని పెద్ద పలుకుచుఁ దాల్కి
పీఁగుచు ముదులలో లోఁగుచు ధైర్య

మాగుచు నఱవుట్టి తూఁగుచుఁ గదియ
నేగుచు నెఱకొంగు లాగుచ బాళి
సోలుచు నుండంగ శుద్ధచిత్తుండు
పాలితాచారుండు బహుశాస్త్రవేత్త
కీర్తి సత్పరివేషమూర్తి విజ్ఞాన
పూర్తి మహాస్ఫూర్తి పుండరీకుండు
పుండరీకాక్షునిఁ బూజించుకొఱకు
మండితసద్వృత్తి మధురఁ దాలయము
వంకఁ బోవుచునుండి బలవద్విధాతృ
సంకల్పబలమున-జనసమూహమ్ముఁ
గాంచి తద్వీక్షణకాంక్ష నెద్దిరిగి
పంచాస్త్రనిభుఁడు సభాస్థలిఁ జేరె
చేరిన యంతటఁ జేరిన జనము
ధీరుని సుగుణమందారుని-పుండ
రీకునిఁ గాంచి-యుద్వృత్తిఁ బోవిడిచి
వీకున నల్లంత వెనుకకు నొదుగ
విరిపెను మునుము-సుందర నీలవేణి
తరుణ ఘనశ్రోణి వరమృదుపాణి
చకిత చకితనేత్రి సౌందర్య సార
ముకురంబు, విభ్రమ నికరంబు గూడఁ
గ్రేఁగంటితోఁ బుండరీకునిఁ జూచి
యాగువవ్వున నవ్వునట్లుగా నవ్వి-
కటకాముఖము పట్టి పటముష్టిబంధ
ఘటనంబుతోడ- మత్కటకాతకార
మగు దృష్టిఁ జిమ్మి నాట్యాంతరంబందు
నగవుల బరణియై బిగువుఁ జన్నులనుఁ
గ్రుమ్మెడు గతి ముద్దుగుమ్మ డగ్గరుచుఁ
గమ్మకస్తురి వింత కదిమమ్మటంచుఁ

గ్రమ్మఁగ నఱజార్చి కఱదున కొంగు
బొమ్మల నల్లార్చి వోయినదాని
యెదమేని నెత్తాని సుడిసిన ధైర్య
మెదలిన యెదనున్న యెద నెదలేక
మరుఁడు లేఁ దలిరాకు కరవాడియైన
కరవాలు చూఁప యక్కటికంబు ద్రోఁప
కరిఁచి మించి యగ్గలిక నివేక
ధరమెల్ల నొక క్రేటఁ బడిపోవ నఱకఁ
జిడిముడిపడి ప్రోడుపడి బేలుపడి నె
గడుపడి తొడిఁబడి తడఁబడి వెఱఁగు
పడి వెనుబడి చెఱఁబడి వెడగుపడి
వెడలఁబడంగనే నెరవున దప్పు
యతినేల విక్రమమైన మోహమ్ము
మతిగ్రమ్మ తాపమ్ము మనసును గ్రమ్మఁ
ధోరంబులగు నేడియూరుపు లొప్పదల
ఘోరమైనట్టి వికారముల్మెదలఁ
గన్నులఁ జీకటుల్లప్పుడమండ
నన్నలినాక్షి మాయాజాలమునకుఁ
జిక్కిన చిత్తంబు పేరుపరాక
స్రుక్కి నాట్యంబెల్లఁ జూచి యద్దాని
యన్నువ నవ్వును నన్నువ నడుము
నన్ను గ్రమ్మించెడు నట్టి లేఁ జూపు
తొగరువాతెఱ, జిగి దొలఁకుఁ గుచంబు
లగణిత మదదిగ్ధమైన సుశ్రోణి
నిటలఫలక వత త్కుటిలాలకములఁ
గుటిల చంద్రునిఁ గేరు కొమ్మ నెన్నుదురు
పెడఁదఁ గన్నులు జొత్తు లదరుఁ జెక్కిళ్ళు
తొడవయి కోఁచెరుఁబోలిన నాస

యచ్చొత్తినట్టులై యాత్మలో నిలువ
నచ్చపలాక్షి రూపం దలంచికొనుచుఁ
బోరి గృహమ్మున జేరెఁ బుండరీకుండు
సరసవాక్యామృత సంసేచనమున
నెదురుగాఁ బఱతెంచె నెలనాఁగభార్య
పదముల మృదుగతి వలయంబు లులియ
చిఱునవ్వు నవ్వె నెచ్చెలిఁ గాంచి భర్త
యఱమనస్సెనిచ్చె నానవ్వులందుఁ
దలఁచు నేదియొ బరధ్యానంబుతోడఁ
దలవంచి, తలనెత్తి తనలోనె వాఁడు
నవ్వుకొంచెదు నెదో యాకాశమందు
గుప్పు చూపులు_గుంపు గొన్న తుమ్మెదలు
పలుకఁ దాలో నేమొ! బలికిన యంత
నళుకు నెవ్వరును విన్నారేమొ! యనుచుఁ
గన్నీరు గార్చుఁ జిక్కఁగ భార్య బొంచి
కొన్నదో! యని కొనగోటనే చిమ్ముఁ
జిట్టమిడుచు నింతఁ జిక్కెలే యనుచు
గుట్టు రట్టుకునెక్కు నెట్టాకో! యనును
నంతలోననె నవ్వు, నంతలో మార్చు
నంతలో పెఱుఁగందు నంతలో మిడుకుఁ
బలుకఁడు భార్యతోఁ బలికింపనైనఁ
బలుకు వలుకవట్లు పలపల గాఁగఁ—
జదువఁ డేదియుఁ గాని చదివినసైన
మది మదిలో లేక మఱపునఁ జదువు
వాదంబు సేయండు వాదింపనైన
ఖేదంబుతోఁ బ్రతివాదికిఁ జిక్కు
మలుకు పెన్నెలలకు నళుకుఁ గోయిలకు
బెళుకు నారామ సంకులవాయువులకు—

పీకితిగా బాళిగూరి యావార
నీరజాక్షిని మది నిల్పి యికెట్లు
బారంబు లేక యా వలరాజు ముందఁ
దీరి మార్గము జూప దీనాస్యుఁ డగుచు
నొకనాఁడు దుర్వచనోద్యుక్త ఖండ
నికర నిబిడితంబు నిష్ఠురద్యూత
కలహపరాయణ కలితమ్ము నార్ద్ర
పలఖండతోరణాఽఽవళి పరివృతము
తాంబూల నిష్ఠీవతారకితమ్ము
శంబరశత్రు వసంత హర్మ్యమ్ము—
కాదంబరీ పూతిగంధజుష్టమ్ము
సాధుసంవాద ప్రసక్తి దూరమ్ము—
కుక్కుటనాద నిషిద్ధకర్ణమ్ము
కుక్కుట కలహ సంక్షోభసంజాత
రణబద్ధ దుర్విటాఽఽ రావసంకులము—
ధన పరిగ్రహణశ్రద్ధాయుక్తజరఠ
మాతృనానావిధ మధుర సల్లాప—
మాతత పావనృపాఽఽస్థావతలము
చోరైకనిలయమ్ము- సురతాఽతిరేక
ఘోర గదాఽఽక్రాంతవారాంగనంబు
నటనటీజటిలమ్ము-నటుకామశాస్త్ర
పఠన పారనయుక్త భవనాంగణమ్ము
నానావిధాఽఽతోద్యనాద కాంతంబు
నానావిధవిలాస నవ్యకామాఽఽస్త్ర
సదృశమత్తాంగనా సంచయాంకితము
పదిలమ్ముగా వేశవాటిలోఁ జొచ్చె-
నా వేళయందు బాహ్యేంధమందు
నా వెలంది యలంది యమిత లావణ్య

పేవధి యగుఁ గుచసీమఁ జందనము
తావిపూవులు జుట్టి తమకంబు మెట్టి
చెలువారు నుదుటిపైఁ దిలకంబు వెట్టి
జిలుఁగు పైరాణిపూవుల చీరఁ గట్టి
కులుకు గుబ్బలకుఁ గొంకుమఁ గొను పదఁక
గిలుకు మెట్టెలు జిలిబిలిగ గిలుక్క-
గిలుకు మనంగఁ బంజాలకమ్మల జిగి
తలిరులఁ బూయఁ జెక్కులదోయిపైని-
నిడు తమంగొనల నాగెడు కటాక్షములు
దడఁబడి త్రెవ్వినదండలై పొదల
నందంద ముత్యాలచందమై క్రొత్త
యందంబు జిమ్మ స్వేదాంబుకణంబు
లలమిన నిట్టూరు—పలసభావంబు
నలఁతి ఎగ్గును ద్రోఁప తలమూపు నిచ్చ—
రతికాంత రణశాంత రమణీయమైన
వితము వోలింప—మున్నత కుచంబులకు
నెత్తు వచ్చెడు నంచు నెంతయుఁ గిక్క-
హత్తినవోలె—హస్తాబ్జంబు తోడ
బంతిగొట్టుచు మన్న బయకారి—యంత
లంతలఁ బుండరీకాక్షునిఁ బుండ
రీకునిఁ గ్రీఁగంటఁ గ్రీడగాఁ జూచి
పాకూత మృదులహాసము కావి పెదవి
యంచుల నొదిగి—ముత్యము వోలె నాడ
మించు విధానఁ నాకుంచితగ్రీవ
రమణీయమైన వక్త్రంబుతో-జడయు
భ్రమియింప మదమని రథచక్రమట్లు
మణిమయమేఖలా మధురకళత్ర
ఘనభారవహన దుఃఖ శిరాహతమ్ము—

గమనంబు గడు చెమ్మ గలిగింప-గర్వ
తుముల కుచద్వయి దొనఁకఁ గంకణము
లెలుగింప-వలయంబు లులియ జార్తైవ్రట
వెలయ వెన్నెల గాయఁ దల మల్పిచూచు
చూపులలోనె యా సొబగుని హృదయ
మాపొత్తి తెగఁ గ్రుమ్మి-యటు మాయమైన
తనువెల్లఁ గన్నులై తడయక చూచి
మనవెల్లఁ గోర్కులై మఱవుట్టి నిలచి
తలనార్చి వంకబొమ్మల నార్చి-తఱమఁ
దళుకు తెప్పల నార్చి త త్తర పేర్చి
నడికోర్చి తన నడవడి దీర్చి-యిల్లు
వడి నార్చి పుండరీకుఁడు లోని కేఁగి
నిలువ జరద్విపంస్థుల పరీరంభ
నిలయ కార్కశ్యవంచిత సమాలంబి
కుచయుగ లాలాక్త గురుదంతనాన
నిచిత కాదంబరీ విష్ఠురగంధి
పలిత శిరస్క—విఫలితాతిహాస
జలపూర్ణనేత్ర—దుర్జన్మనికార
గతి—సమాశ్రితవిటతతి—వేశ్యమాత
యతనువ కెనయైన యా పుండరీకుఁ
జేవెలుంగునఁ గాంచి—చిత్తము వెనయ
నా వెఱ మార్చి—భాగ్యము భాగ్యమనుచు
నటు నిటుఁ జూచి—మాయాయత్నపటు వి
కటహాసమున నెద గంఎంచుమండ
రండు రం డీనాఁడు—రాజీవగంధి
పండు—ఘటించు— నా భాగ్యంపుఁ బంట
యొట్టిది నావ, మి మ్మీక్షించె నోటు
పట్టి—యీనాటికి ముట్టదు గూడు

సుదతి దాఁకదు మూర్కొనదు పూవుఁ, బెదవి 15
గదుర రేయెండ నవ్వదు—చదురాడ
దాడఁ జూడదు నడపాడదు సతులఁ
గూడదు—మఱుమాటలాడదు దిగులు
వీఁడదు నొక పాట బాడదు- వీణ
ఖోడిమి గుల్కంగఁ బూనదామిమ్మొ
గములను జిత్రించికొని వగఁ జక్కి-
వనవుచున్నది జింగఁ బాఎన పెంటి
కడకు నేటకి నేను గారింప నెటులో
గడి యొక్కటి గొని సాపడి-యొక యింత
గయి పేఁకొవి నిన్నె గనుల నిల్పికొని 20
కయికొన్న దా కందుకం బేమి పాలు
ఖోఁక మా బాబులు పున్నెంబు పండ
వాకిటికే నేఁడు వచ్చి నిల్చితిరి!
రండంచు నా తండి పుండరీకుని న
ఖండమౌ మర్యాద గలయది వొలెఁ
డొడుకొనిపోయి. వొప్పడిన కప్పురపుఁ
గిడు వాసనలు గ్రమ్మి ఘుమ్మనుచోట
ను త్తలి త్తల నున్న ఖ త్తకాళుల
చి త్తరువులు మత్తు హత్తించు చోట
వాసనావాఎత పర్యంక రత్న 25
భూషలై విటమనస్తోషంబు లగుచు
లలితపల్లవ తామ్రములు-యావకా క్త
ములు బాద ముద్రలు గలచోట
శయనమందిరమున నంస్థితుఁ జేసి
యయగారు వచ్చిరా రనుకేల రావె
యోలమ్మ ' యని ఎల్క-నొకసైపు నింత
దూలిన సైటతో లీలమై మరుని

బటువు బిల్లలఁ బోని పాలిండ్లు సుంత
పుటమార పైరిణీపూతైక దన్ని
నిడువాలు గల కీలు జడకొడ-బడుగు
నడుమడు గడుగున వడకంగ నడిగ
బిలిబిలి నవ్వు జెక్కుల దూఁగ-వచ్చి
తలుపోరఁగా నిల్చి తరుణి వీక్షింప
నా వెన్నెలలవాఁక యలమినఁ జిత్త
మావేశము గాఁగ నతిప్రయత్నమునఁ
గుదియించుచున్న దుర్మదమనోజాత
విధుత ధైర్యునిఁ గాంచి వేశ్యానవిత్రి-
యొకచేత నిలుచున్నయువిదఁ జూపించి
వికటహాసమున నీ విధముగాఁ బలికె
ననుభవించితిమి మేమును జాలి బాళి
చినతనమునఁ గాని చిత్రమీమరులు
కనివినికాన మెక్కడ నీజగాన
మనసుమార్చితిరేమొ మరులుమాతంగి
దినిఎంచి మంతర తీరత మిచ్చి
యనరాదు గాని మాయమ్మితో ననఁగి
పెనఁగంగఁ గోరి యా పెదసెట్టిగారు
మనసు వచ్చిన యన్నిమాడల నిత్తు
నీ పొందు నిమ్మ ని నిలువున వేడ
పావ-నీ పొందానవడి మతి దప్పు
చూడ దాతని సుంత చూపులు ద్రిప్పు
మాడ లెన్నైననూ మరులున కెచ్చె?
చెప్పు చూచితి నెంత జెప్పిన నిమ్న
దప్ప యోచింపదఁ దలిరాకుఁబోఁడి
వగకాఁడ! నీకునై వగఁజిక్కి తకుకుఁ
దెగ కన్నులందు నిండుగ నీరు నించి

నీవు వత్తువా! యంచు నీవున్న దిశకుఁ
దీవెలు వాఱించి తెలుప జూపులను-
వెలితిత్రోవలు గాంచి-పెదవి చిట్లించి
కళవళపడుచు జక్కవ పక్కి వోలెఁ
చూడుమా వీణియ గోడు మన్నెల్ల
గూడు గట్టెను కొనగోరు దాకించి
పలికింపలేదు తంత్రులు సంచుపాట
వలె వేయలేదఁ గోయల మూగ వోవ
వచ్చితివింకలే? వగలాఁడి కడకుఁ
దెచ్చికొన్నది నిన్ను తెగ తపయించి
చిలుక గోరంతలవలెఁ బూవుఁదాని
వలెఁ బాలు నీరునువలెఁ జందమామ
వెన్నెలవలెఁ బెనగొన్న కోర్కెలనుఁ
గన్నెయు నీవునుఁ గలిసి వేయేండ్లు
మనియుండవలె నంచుఁ దవలిద్దఁ జూచి
కనుఁగవ నవ్వ చక్కఁగ నిష్క్రమింపఁ
దేనె బూసిన వాలు బోని యా వేశ్య
దా -నిజమైన శాంతాశమ్ము-మరులు
గలిగినయదివోలెఁ గపట బాష్పములు
గలిగిన కనులఁ, జెంగటికి నేతెంచి
కలహంస పోలిక నిలిచి యున్నాళ్ళు
లలచి యీ నాటికి నమకంప గలిగి
యరుదెంచితిరో! యంచు ' నంతలోపలనె
కరకంకణమ్ములు గడు రవళింప
మెఱుఁగుఁబోఁడియు వాని మెడఁ గౌగిలించి
తఱుచుఁ జూపులనుఁ జిత్తమ్ముఁ గ్రుమ్మినను
గరమెత్తి తుమ్మెద గణులతో నెనయు
నెఱికురులనుఁ దీర్చు దరయుచు దానిఁ

బలికె మించులమూట! బన్నీటితేట!
గులుకుచూపుల దాన! కోర్కెలకోన!
తొలిచూపులోనె నా వలపెల్ల దోచఁ
గలిగిన చెలి! నిన్నుఁ గనుల వీక్షించి
యింటికేగితిఁ గాని యిం దదేదియునుఁ
గంటికి-నీ మూర్తి గనులకుఁ దట్టి
పడఁతిరో! నీ వేలు జడతోడు ఱవిక
నడఁగని గుబ్బలయాన నీవలఁదు
ఒత్తుకసాక్షిగా లలిమీఱఁ గన్ను
లెత్తి వీక్షింప లే దిల్లాలి నేటి—
కడుగవే! యీ గుండె గడియార మలఁత
బడనేల! దాఁ జేయు బ్రతిచలనమునఁ
బలుకు నెవ్వరి పేరొ! పద్మాయతాక్షి!
నిలుపనివ్వని కోర్కె నిలువునఁ బట్టి
పడికిని వెఱచి—రాఁజాలకపోతి
మొదటంటి యయ్యొ నిక్కడికిఁ దాపమ్ము—
యాలపించిన నింత నాపలేదంచు
బాల! యీనాఁడు నీపాలికేతెంచి
తని పుండరీకుండు దన యెద హత్తి
కొనియె వామాక్షిని గుబ్బచన్నులను
హత్తించె వామాక్షి గుత్తంబు గాఁగ
నత్తరుణుని బిరుసైన గుండెలకుఁ—
బలుకు లుత్తరములు గిలకిల నవ్వు
లొలయించుటలు గోపములు చీదరించు
టలు దనిముద్దులు పలుకులు జలుకు
లలరుట తెచ్చిన యాలింగనములు-
నింతలో మదదృప్తకాంతాకుచాత్త
కాంతకుంకుమ సదృశంబైన కాంతిఁ

బెరఁ పశ్చిమ ధరా ధరశృంగమందు
వరుణుండు నిలిచె సంధ్యాకాల సూచి
పుండరీకుండు పూజోఁడి మైపూఁత
గండరించెడు నెద కంపువోఁ గడిగి
చపలాక్షి వగతోడ సొఁగసంపుచును
గృవ దప్పుదురె! యంచు నెచ్చరింపంగ
నళుకుచు నులుకుచు నా భ్రముచ్చు గోర
దలఁకుచు నెటొ దొడ్డిదారి వీధిఁ బడె
నిటఁ దండ్రి దనకొడు కెన్నఁడే గాని
పటుబుద్ధి యిలువీడి బైటపోవండు
బోయిన నోరంత ప్రొద్దుండదేమొ
సాయంతనంబైన సరగ రాఁడంచుఁ
జింతించుచుండంగ నింతలో బుణ్య
వంతుండు దయపేపె వరకుమారుండు
నాయనా! సాయంతనంబైన సంధ్య
వేయవుగాకేమి! చిత్తంబు శాంతి
నుండునే గద! యెట్టులుండిననైనఁ
దండిరి! నెఱవౌనె ధర్మలోపంబు!
పండితుఁడవు క్రియాపరుఁడ వీవిట్లు
బండనైతివి—నగుబాటు గల్గెడునో!
యని యన్న నొక గొంత నణిగి—యా వార
వనితావిలాస సంపదలె భావించి
కొను చెట్లొ సంధ్యవార్చెను బుండరీకుఁ
డవనేల! ధర్మక్రియాసక్తి దలఁగి—
నమృతపూర్ణంబైన యట్టి భాండంబు
రమణీయ యౌవనరాజ్యాధినేత్రి—
కొలఁది యేశించి-కన్నులఁ జెదవులను
జిలుకు నవ్వులముందు నిలిచె నా భర్త

తల యెత్తి చూడండు తల్పంబుపైనిఁ
దల ద్రిప్పుకొని పండె-కలిలమానసుఁడు—
వెడవెడ గస్పిరు వెడలంగ—మనసు
దడఁబడ ధృతి గీడు పడి పరితాప
భరమునఁ బ్రాణేశుఁ బలికింపఁ బోయి
యరవాయి గొని యూర్పులదర, నవ్వాని
చరణపీఠంబున శిరముంచి పండెఁ
దరుణి యల్లుచుఁ జింతాతంతువులను—
తెలతెలవాఱె—దిక్కులఁ బక్కిగుంపు
లెలుఁగిచ్చె—విరుల మూతులు విచ్చెఁగాలి
పొచ్చె జగంబెల్ల నెలమి గుల్కంగ
వచ్చపలుండు వేదాధ్యయనంబు
సలుపుచున్నాఁడు స్వరసంచయమ్ము
జలిబిలి మ్రోయు-వన్నెల పెలయాలి
మొలనూలి జలుఁగు గంటల మ్రోఁతతోడఁ
బులకలు గ్రమ్మంగఁ బోలించికొనుచు
ముగిసె భోజన మంతఁ బుండరీకుండు
ముగుద యందిచ్చు తాంబూలంబు నమలి
కనుమూఁకొనెఁ దన కమలఁ గన్పడియె
మనసిజ రాజన్య మదహత్తి వోలె
నలసాలసములైన యాలోకనములఁ
జెలువు బండించి దిక్కులనెల్లఁ గందు
తము నాడుచుండిన కలికిరూపమ్ము—
తమకమంతటిలోనెదలమీఱె-దర్ప
కుఁడు కో యనుచు నార్పి పడి వాలుబూని?
జడిపించి పేర్చి నెవ్వడి నెదఁ గ్రుమ్మె—
మఱునిముసంబె భూసురకుమారకుఁడు
బరుగిడి సానింటఁ బ్రత్యక్షమయ్యె—

మిడిగల వజ్రంపు మిసుకుఁ గమ్మలును
గడియము ల్చెవులఁ జొక్కపు హారములును
ధరియించి గుజరాతు జరబాజు చీర
నెఱికలు మీగాళ్ళ నెఱప యాడంగ—
మొనలు నిక్కిన కుచమ్ములు గంటుకంఠ
మును—మందచలితము ల్ముద్దులు గురియఁ
గలహంసవలె వచ్చి కన్నుల కాంతి
పలువరుసలకాంతి పరిఢవిల్లంగఁ
గైదండ యొసఁగి చక్కఁగ శయ్య జేర్చి
యాదినంబును వింత యందము ల్మెఱపె
సంజకు విలు పేరె సరసవతంసుఁ
డంజాచు సంజాచు నానాఁడుఁగూడ
జనకుఁడు ప్రశ్నించె జాగేల ననుచుఁ
దనయు భారం బసత్యముతోడఁ దీఱె—
మఱుదినంబునుఁగూడ మధ్యాహ్నమందు
సరిగ సానింటఁ గాపురమయ్యె— రోయా
వెలఁదియు వివిధ మాయలను విలాస
ములను మత్తెక్కించెఁ బుండరీకునకు—
సంగ దట్టపుఁ గాంతి చెంగలింపంగ
సంగన దెలిచీర సలరారఁ గట్టి
మువ్వంక దీరి, సొంపుగ నిలుచుండి
నవ్వుఁ బరీరంభణం బొనరించుఁ
జెంగావి ధరియించి—చుంగులు దీర్చి
రంగారు మేలిముసుంగు ధరించి—
మొలకట్టు జిలుఁగు గంటలు మ్రోయ వచ్చి
తెలిగన్ను లఱమూప కిల కిల నవ్వి
వలిపంపు పైఁక చన్నుల గదిమించి
కులుకు గద్దువహస్త జలజంబుఁ జేర్చి

నిలచి నా వగకాఁడ! నీకుఁ జిక్కితిర
నిలిపికొమ్మనుచు బొమ్మల వింత నవ్వ—
జడదీర్చి విప్ప క్రొమ్ముడి గయిసేసి
యడిగెదు నిది మేలొ! యది మేలొ! యంచు
సరిగ షైక నడల్చి చనుకట్టు గట్టి
యరసెదు నిది మేలొ! యది మేలొ యంచుఁ
దిలకంబు దుడిచి యిమ్ములఁ జుక్క బొన్చి
యలరించు నిదిసొంపొ! యదిసొంపొ! యనుచు
విరిదండలను బాణిసరులనుఁ బట్టి
యరికట్టు నివివల్తొ! యవి వల్తొ! యనుచు
నుదుట గంధమ్ముల వదిమి ముద్దిడుచు
నదిగొప్పొ! యిదిగొప్పొ! యనుచుఁ బ్రశ్నించు
నెద బిట్టు గ్రుమ్మి పయ్యెద దీసి కమలు
గదిసి ముద్దిడి మోవి కసివోవ నదుగు
నది యోగొ! యిది బాగొ! యని లతాతన్వి
గొదలేక చెక్కుఁ జెక్కునఁ జేర్చి కమల
నట మూసి తల యూచి యటితి బాహువులఁ
బరిరంభణము సేసి ప్రశ్నించుఁ దరుణి
యది బాగొ! యిది బాగొ! యంచు నీ రీతి
మదన సామ్రాజ్య సమ్మదమునఁ జిక్కి
జహ్నునిసుతుఁడుండ జనులలో విరిసె
జహ్నుకుమారు నిచ్ఛా ప్రవర్తనము—
నా చెవి కీ చెవి కంటి తంద్రికిని
జూచాయఁగాఁ దెల్సె సుతువర్తనమ్ము
దలమీదఁ బిడుగు చిటిలినట్లైన
వలితశిరస్కుండు పావిత్ర్యమూర్తి
యలపరించుచును సాత్వికిఁజూచి—' వరము
ఫలియించెఁ గాంచితే! వారకాంతలను

మఱఁగినవాఁడు కుమారుండు కందు
నెఱఁపె కులంబున నిష్ఠురువలన
పీనాటి కని పల్కి యిలపైనిఁ గూలఁ
దా నమ్మనేరక దాన కోడలిని
లక్షింప బాష్పజాల మ్ముబికంగ
వక్షీణ పతిభక్తి యమరిన వనిత
యిది కాద గిట్టక యెవ్వరే బలికి
నది గాక నా ప్రాణనాథుండు సుగుణ
శేవధి యనుచు వచించె నాలోన
భావజమదమత్త భద్రగజంబు
వడతెంచెఁ బుండరీకుఁడు-దిక్కులందు
నడరిన సంజ చాయల విలోకించి___
వానిఁ గాంచినయంత మానస మధిక
దూనమై దీనమై తోయజనేత్రి
చూచితే! నాయన్న! చూచితే తండ్రి!
జూచితే! యతివేల సుగుణమందార!
గిట్టనివారు ని న్నిట్టట్టు బలికి
రట్టు దెచ్చిరి-ప్రేమరాశి యైనట్టి
మీ తండ్రి యిలఁ గూలి మిడుకుచున్నాఁడు
నా తండ్రి! నిజమని నమ్మి యా వాదు___
వాదంబులందు నిజ భేదింపలేక
సాధింపఁ జొచ్చి రీవడులా గల్పించి
త్రిమ్మటకాండ్రేమి దేబినో! వీటి
గుమ్మమ్ము వదలకు-కోట్యపవాద
ములకు నే బదులిత్తుఁ దలనెత్తి నిలిచి___
కలదు ధనమ్ము పుష్కలముగా-విద్య
గలదు సురాచార్యుఁ గలవంగనైన
గలదు రాజ్యమ్ము-గలదు విలాస

ములకెల్ల నెల్ల-ముద్దులగుమ్మ-బోలఁతి—
కలరింటఁ దల్లిదండ్రులు-గాపురంబు
నిలుప బాగోగులు నిర్ణయింపంగఁ
గలుగ విదేమి ఏ కిలపైని గాదుక!
పరదేశముల నుండి పండితుల్వచ్చి
పరికించి నీ ప్రజ్ఞ బ్రస్తుతింపంగ
నా రాజా నీ రాజా యంఎన కాన్క-
లారప ఏ తండ్రి యతి మోదమంద—
యఖిల శాస్త్రమ్ముల నభ్యాసమునకు
సుఖితులై నినుఁ గొల్చు చుండ శిష్యులును—
బందుగు లెల్లరుఁ బరితోషమంది
యందంద నినుఁ గూర్చి యంకింపుచుండ—
నరుదొంద నొక్క మహారాజు వోలె
వరపుత్ర! గొల్వు దీర్పఁగవలెఁ గాక
యాయింటి కీయింటి కరుగంగఁ బోలు
నా! యెల్లవారు ని న్ననదుగాఁ జూడఁ
బోయితి బో! యింత బ్రొద్దుండఁ దగున!
నాయన! దిన మిదే నడవడి దగున!!
జూడుమా! నీ తండ్రి గోడంచుఁ గనుల
నోడికల్గొన్న బాష్పోదకములను
బలికిన తల్లి విభ్రాంతుఁడై జూచి
తల వంచి లజ్జ చిత్తము నాచికొనఁగఁ
జరణంబులకుఁ జక్క సాగిలి మ్రొక్కి
పరితాపమున నిట్లు వచియించె సుతుఁడు
బోనులే తల్లి! యెప్పుడుఁగూడ నింక
రానివ్వలే! యిట్టి రట్టు లొక్కటియుఁ
గనుల బాష్పమ్ములు గ్రమ్మ నేడువకు

ననుఁ నలంపకు మంచు నాతి, సంతుష్ట
యయ్యె సుతుని గాంచి యనియె జహ్నుండు
న య్యవసరమందు నలమటఁ జిక్కి
కొడుక! లోకపు నడవడి జాల దుడుకు
గడు నేర్చి యొడలెల్లఁ గన్నులు గలిగి
నడచినఁ దప్పవు నలుమ లెన్నుటలు—
వదుచుఁ బ్రాయంబు తోఁపదు మేలుఁ గీడు
నవనవగాఁగఁ బ్రచారమైనదిర!
వవిగాని మాట వత్స! పురంబునందు
నినుఁ గూర్చి-నే వింటి నిన్ననే దాని
మనపెల్ల మంది-ఘుమ్మలు జూటైనయ్య!
సామాన్యమమజా నాచారంబునందు
నేమి గన్పట్టిన నెవ్వరుఁ గూడఁ
గన్నువేయరుర! యోగ్యత గలవాని
కున్న లోపంబెంత చిన్నదే గాని
పదిమంది గుమిగూడి, వ్యాకృతులల్లి
యది సత్యమంచు సిద్ధాంతించి దాని
చాటించెదరు బహుజనుల వాక్యమ్ము
పాటికెక్కును దండ్రి! ప్రతియొక్కరుండుఁ
బ్రతి దాన సత్యనిర్ణయము సేయంగఁ
బ్రతినఁ బూనఁడు-దానఁ బని గూడ లేదు
నదిగో! పులి యటన్న నిదె తోఁక యనెదు
చదురులు లోకంపు జను లెరచికొమ్ము—
బుండరీకుఁడు దొడ్డ బిండఁడై-సావి
ముండల మరఁగెనటో యంచుఁ బలుకు
చున్నారు వారిపైఁ గొన్న రోషంబు
కున్న! రవయు వొడఁగూడదు లాభ
మది లోకపథము గార్యం బాత్మశిక్ష—

మది నుంచికొనర! యీ మాట లటంచు
జనకుమాటలకుఁ బశ్చాత్తాపమంది
తననింక వెలయాలిఁ గనులెత్తియనుచు—
నెడదఁలోఁ దా నిశ్చయించి ప్రేమంపు
మడుఁగైన దన సతీమణి గుత్తరించి
తొలినాళ్ళఁ బోలెఁ గోర్కెలు గెడఁ గూడ
వలెవేయ దొడఁగె విద్యల నెల్ల నతఁడు
ఇటు రెండు మూఁడునాళ్లేగినయంతఁ
గుటిల విదార నిష్కుటమున నుండి
యెగిరి పోయి ఫలల నేతెంచనట్టి
ఖగమునకై పొంచి-కడువెతలొందు
ప్రబల గృధ్రంబు కరణి వెలయాలు
నిబిడ నిరాశచే నిలువునఁ గూలి
మఱల నెత్తిన భూసురకుమారకుని
మరగింపఁదలచి తా మాతతోఁ గూడఁ
దలపోసె మఱునాఁడు తగులంబు గూర్చ
కెలనంబులందు నిగ్గులు దేరినట్టి
తనమాటపట్టు కుంచెనకత్తెఁ జీరి
కొనకొని యా యింటి గుఱుతులు చెప్పి
చానతో-సంగమచ్ఛము లెఱింగించి
వానితో భాషించువగలెల్లఁ దెలిపి
తరుణి మాడను వంచకరునిచ్చి-కార్య
సరయుము బహుమాన మఱపేయ ననుచు
మఱి యాస గొల్పి ముమ్మరముగా వాడి
శిరసు వంచిన యొక్క యరవింద పుష్ప
మును జేతి కొసఁగి పంపిన నది పోయి
మును ఎంటి గుఱుతులు పోల వీక్షించి
తల యూచి-మానవ తనువు పేకొన్న

వలరాజుఖోల్కి భోగులు చలియింప
వట యొంటిఁ గూర్చుండి-జట సెప్పుచున్న
వటుధిషణు మహానుభావు వీక్షించి
కనులతోఁ బిల్చి-క్రీఁగండ్లతోఁడుతనె
వనజాక్షి వెలయాలి వాలకంబెల్ల
నెఱిఁగించి గుఱుతుగా నరవింద మొసఁగి
సరసర నేఁగె నెవ్వరు గానకుండ
నిదురవోయిన యాస కెదికించి మరుఁడు
మదమెత్తి-విరివింట మధిగాడనేయ
నయ్యవపీసురుం డదరుచుఁ బువ్వు
మొయ్యన గ్రహియించి యువితఁ దలంచి
మెలమెల్లఁ దమ్మిరేకులు విడదీయ
చలువగాఁ గడచ కలలెల్ల రేగ
పీనాఁడ బో యి యూ యింతి కైదార్చి
సూనాస్త్రునకుఁ జిక్కి- శోకాకుల యుండ
గరఁగించి కరఁగి సౌఖ్యరవంపు నిట్ట
నరుదెంతునని నిశ్చయము సేఁకొనియె
కుటిలకుంతల నిల్పికొంచుఁ జిత్తమున
వటు యిటు వార్చి మాధ్యాహ్నిక సంధ్య
సరగఁగా సేసి భోజనము బాగాలు
గరమున యందె వెల్గఁగ-వలిపంబు
జంగాళముగఁ గప్పి సకియ వీక్షించి
యంగన యొక గడె యటు బోయి వత్తు
నమ్మతోఁ జెప్పవే యని పడఁబాఱె
నమ్ముగ్ధుఁ డింతల వంతల మన్న
కోడెకాండ్రెల్లరి జాడ బోలించి
వాఁడె! పోవుచున్న వాఁడు-బ్రోయాలి
నిలువీడి వెలయాలి తళుకులకోడి

తలవంపులనుచును దచ్చనలాడ
నంతకుమున్న మిథ్యామధ్య జేతు
లంతలు పాలిండ్ల నానించ యొత్తి
తలుపువారమునకు నిలచి యాత్రోవె
దిలకించుచున్నది వెలయంగఁ జూచి
కినుసైగఁ బెదవినవ్వునఁ దల్లిఁ దెలిపి
ఘనవియోగభరంబు గప్పనవోలె
నిట్టూర్చుచున్నంత నెట్టన వచ్చె
దట్టుఁ దయ్యెడ వసుధామరసుతుఁడు
కటివంక బొమలు చక్కఁగ ముడివడఁగ
సరసీజముఖి నాని చాయ వీక్షించి
కృతకబాష్పమ్ములు గ్రేటుకొనంగఁ
గృతకకోపమ్ము గ్రిక్కిఱియంగ లోని
కేగిన ననురాగమినుమడింపంగ
నాగు మాగు మటంచు నతఁడు వెన్దవిలె
పలుకదు చెలి నవ్వు జిలుకదు మరులు
గొలుపదు సేవలు సలుపదు చూపు
నిలుపదు దనపైని నిలువెల్లఁ గోప
మొలుకు సొంపులే గళ గదలినవి
గన్నుల బాష్పము ల్గదలాడ వాఁడు
కన్నియ నిద్దంపు గద్దువ బట్టి
బ్రతిమాలె దానికిఁ బలుకలేదాపె
యతి మనోహరములౌ నత్తన్వి గండ
ఫలకముల్ నివిరి-యొత్తిలి ముద్దు పెట్టి
పలుకరించెను దానఁ బలుకలే దాపె
యదరుఁబెదవితోడఁ బెదవి గదించి
మదిరాక్షి కన్నుల మధువును గ్రోలి
యెలనవ్వె-దానికిఁ బలుకలే దాపె

యలకల నొత్తి కుంతలములు దీర్చి
తలపైని నుదుట ముద్దుం బెట్టిపెట్టి
గిలిగింత లిడెడానఁ బలుకలే దాపె
మొగమెత్తి కూర్చున్న ముద్దుజక్కవల
జగడించు చనులు వక్షమ్మున దూయఁ
బరిరంభణము పేపెఁ బలుకలే దాపె
గరము భరంబయ్యెఁ గాంతకోపమ్ము
పుండరీకున, కంతఁ బొగిలి తచ్చరణ
పుండరీకమ్ములఁ బొరయించి శిరము
చండి! దండింపవే క్షమియింపకున్న
మందన భూతముల్ మాటలు పలికి
పలుకకుండిన నాయువులు నిల్వ వనుచుఁ
బలవరించిన వారభామయుఁ బ్రణయ
కోపంబు నొందిన కోమలి తీవ్ర
తాపతప్తుండు బదంబులం బడిన
నగకాఁడు క్షమియింపవలయు లేకున్న
నగల నుదాసీన భావంబు నందు
నతఁడ న్న కూచిమారాదిక గ్రంథ
మత మెంచి మతిలేని మమత జొప్పించి
తగ లేవనెత్తిలేఁ జిగురుల కావి
జిగి దొలంకెడు కండ్ల నగలించి మనసు
బలికె వామాక్షి- నేర్పుల కేమిలేర!
పలికెడు పాండిత్యవాసన ల్గ్రిమ్మ
యేవిక్షమింతు నే నింతకుముందు
గావించినవా! గ్రొత్త గావించునవియొ
దొసఁగులు చెప్పరా! యొసపరివాఁడ!
గసు మసు బడెద వాతక్షణంబునకె
విరహంబునకు నన్ను వేలించుకొఱకుఁ

చిర విరహంబు నోర్చితివి గాదోటు!
నీకేమిలే! యింట నిడివి కన్నులది
బోఁక చన్నుదిల సొంపులగు నన్నులది
గలదుగా! కన్నియ గౌగిలింపంగఁ
గలుగరుగాక మా కిల నెవ్వరైన
కలిగినవారెల్ల గానివారట్లు
దొలఁగిన మతి యెట్లు గలుగుదుకోయి!
పైపైని వలపుల భ్రమం—మోహంబు
జూపుదురే గాక! శుద్ధమ్ము గాఁగ
మనసులు దూఁచెడు మగవాఁడెవండు
గనుపడలేదు—నిక్కము—గాకయున్న
మఱచి యుందువె! నిన్ను మఱువంగలేని
తరుణిని—నీ వొక్క పెరవానిఁ బోలె
వనమున జంకించిన యతివ వీక్షించి
కనులార—వెరవార—మనమూరఁ దిగిచి
కవుగిటఁ జేర్చిన—కామిని కన్ను
గవ నవ్వె—వాని యంకంబునఁ బండి
నెమలి కన్నుల రంగు లమరిన దృష్టి
నముదయ మతని వక్త్రమునఁ దుల్కాడ
నిడివి కన్నులబొమ ల్మడుచుచుఁ—గీలు
జడకొనవాని యచ్చవుఁ గవోలమ్ము
లలనల్ల వ్రేయుచు ననియె లోకమున
వలపనుకే పెద్ద వస్తువు సుమ్ము!
గడు నిర్దయుఁడు బ్రహ్మ—కడలేని యడలు
నడరించు వలపు నిప్పడమి సృష్టించె—
నదిగాక! కామినీ హృదయంబులందెఁ
గదియించె మితిలేని కన్నీటివఱద
అక్కఱగంధ! యంచామీదఁ బెదవి

నొక్కించి నొక్కి కై పెక్కి యిట్లనియె
వెలుఁగు సంజలను ఱెక్కల నార్చి యేగు
చిలుకపదుపుతోడఁ జెప్ప పంపితిని—
సారె సారెకుఁ గోర్కెలూఱ నర్థించి
గోరంకలను నిన్ను గుఱిఁచి పంపితిని—
మలయసుందర లతావలి రసజ్ఞుండు
వలిగాలితో నాదు వలపు చెప్పితిని—
గగనాన నీ యింటి కడకయిపోవు
మొగులు కన్నెకు నాదు మొఱ చెప్పుకొంటి
రాలేదొ! యొకరైన రమణీయమూర్తి!
రాలేదు! రాలేదు! రామ! యెవ్వారు—
అని యుత్తరం బిచ్చె నతఁ డంతఁ—గొమ్మ
దన వాలుజడ నుంచికొనిన పూ వొకటిఁ
గయికొని—ముడివెట్టి కఱి వంకబొమలు
దయమున వాని యురమ్మున ప్రేసె—
ప్రేమన తన యెదఁ జెనఁచె బాహువుల
నానాబగుఁడు—మేఖలాలంకృతంబు
వలిపంబు జాఱె నవ్వొంతికి జాఱె
నెలవగ్గు చూపుల నీలపంబు జాఱె
కల కలరుతి జాఱె—కలకలాపంబు
లిల జాఱె—బర్హి మంజుల కలాపంబు
దలపించి—కేశసంతతి విడఁజాఱెఁ
లలిత మనోజకలాపంబుతోడఁ
బురుడించు తొడలు నదరె—ముత్తియముల
సరులను జెరలాడెఁ—శయనించె నపుడు
గనుదోయి—యలసన తమవుతోఁ దూఁగె
వనితపక్షమునందె పగకాఁడు—ప్రియుఁడు
కలకల పక్షిగుంపులు వల్కె—సాంధ్య

జలజాక్షి దాల్చిన మొలకట్టు వోలె—
ఇంటఁ బ్రత్యక్షమయ్యెనుఁ బుండరీకుఁ
డంటిన యలఁతతో—నలమటతోడఁ
దన తండ్రియెదుటఁ బడను భయం బంది
తనయుఁ డుండెను—నాఁడు దప్పించికొనియె
మఱునాఁడు భుక్త్యనంతరమునఁ దండ్రి
యరసె సుతుండేడ యరిగెనో యంచు
నెక్కఁడున్నాఁడు వాఁ డక్కమలాక్షి
నక్కునఁ గదియించి యలరుచున్నాఁడు—
బలికె జలజనేత్రి— పండితులందు
నిలిచికొంటివి నీవు విశదవిఖ్యాతి
గడుముదమున నలంకారశాస్త్రముల
కడగంటి వెందైనఁ గానవోగాక!
భావజ భావనివాసంబు రతుల!
సేవనీయంబేది జెప్పు మటంచు
బదులిచ్చె వాఁడు నీపెదవి వామాక్షి
పదిలంబు సురతసర్వస్వంబు మోవి—
యదిగని దొకటి నిన్నడుగుచున్నాను
బదువుల దొర! పల్కు సరిగాఁగఁ జూచి—
సొగసై—ప్రేమంపుఁ దీగెలై—మరుని
తూఁగులౌ—నీ చూపు తూపుల తీవ—
యదిగాని దొకటి నిన్నడిగితివోయి!
మది మఱిఁ జేర్చి—నెమ్మదిగ యోచింపు—
సారమై నవసుధాఽఽసారమై భోగ
సారమైనట్టి నీ పరిరంభణంబు—
అదిగానిదొకటి నాయాకాంక్షితంబు
చదురుగాఁ బదరక—సరిగాఁగఁ బలుకు—
యందాల దీవి—యానందాల క్రోవి

సుందరీ! నీ నీవి! సొబఁగులదీవి—
యదిగానిదొకటి ని న్నడిగినానోయి
బదులిమ్ము—చదువులోఁ జవులెల్లఁ జూప—
కడిమీఱు పూవులపడవయై—మరలు
మడువైన—నీదవు తడిముద్దుతన్వి!
యదిగాని దొకటి—సొంపలరు నీనవ్వు
యదిగానిదొకటి—నీ యమృతంపుమాట
యదిగానిదొకటి—నీయక్షివిభ్రమము
యదిగాని దొకటి—నెయ్యఁపుదిమ్మె నీవె
కాదోయి! కాదోయి! కైలాటకాఁడ!
వాదింప నిది శాస్త్రవాదమ్ము గాదు!
యొప్పుకొమ్మోయి నీయోటమి నిపుడఁ
జెప్పెదఁ జి త్తరువప్పుకొనంగ—
వోడిమి యడివోయి—పుండరీకుండు
యోడితి నేనన్న నువిద పల్కినది
యదిమద్య మానంద సదనంబు సుమ్ము—
గదురదయ్యదిలేని కలయికఁ దీవ
మదిరమూచూడని మంకు—లోకమున
బ్రదుకనివాఁడు—సురతవంచితుండు—
నవకిసలయఖండ కువలయఖండ
నివహామండితమౌచు నీరేజనేత్రి
కనుచూపు బ్రతిఫలించిన పాత్రఁగల్లు
ననువుగానపుడప్పుడతివకెమ్మోవి
నొక్కి నంజుచుఁద్రావనోపనివాని
కక్కఱయున్నదే! యాస్వర్గభూమి!
మాయింటిలోనున్న మదిరకు దీటు
నేయుగంబులయందునేయింటలేదు—
పదరుటగాదు—నా పెదవికిచెప్పు

మదిరలోరసము నామరులు మన్నించి
చవిచూడుమింత! యాచవిచూచునట్టి
యవసరమునఁ గ్రొత్తలై నీకునెక్కు-
నావిభ్రమంబులు నానావిధములు
భావజనిధి! యేలవర్ణింపనిప్పు
డనుమతించితివా! దెత్తున! రతిసుఖముఁ
దనివి దీరఁగఁగ్రోలు తమకంబుగలదొ!
యనినంత దానివచనమాలకించి
తనచిత్తమందు మద్యమురుచి జూడ
వావరేత్తిన నక్షిచాలనము
తో నకియకఁదెల్పెఁదోడ నమ్మతిని—
' చిక్కొరావీఁడు నాచేతుల 'కన్న
నిక్కు, గతికిఁ గ్రొత్తదెక్కుగల్పింప
మదనుని తరవారి-మానినివోయి
పదమలంబులయిన చషకంబులందు
నానావిచిత్ర గంధద్రవ్యవాస
నానిచితముఁ బురాణంబైన మధువు
నిండించికొని—హేమనిబిడితవజ్ర
తండమండితమైన తట్టలోనుంచి
కొని—క్రొత్తయొయ్యారమునఁ గొనువడఁకఁ
గమదోయి బెళుకులు గడలప్పళింప
గిలుకుమెట్టెలుగిల్కు- గిలుకనిమ్రోయ
తెళుకుకంఠమునబొక్కులు బొంపుదీర
నలవల్లి వచ్చి—చేతులమన్నతట్టఁ
దలిమంబుపైఁబెట్టి తనబాహాయుగము
పెనపై చివానికిఁ గనులలోఁబూని
తనువందునట్టియాకాంక్షలఁబదివి—
చిఱునవ్వి—చషకంబుబెఱచేతఁబూని

మరులునకువజీర! మదపురస్కార!
నాఱేఁడ నాసామి! నావగకాఁడ!
రే పేనికి నిజోడ! నారంతునీడ!
చవిచూడరార! రసంబులమూల
భవనంబు—హృద్యంబు భావజాకార!
యనిచీరి-మదభరేక్షణములవీడ
లెనఁప చిత్రితమౌటు నింపతమైఁప
మదురవు మదిరాక్షి బెదవికందించి
చదురొల్కఁగమ్నల సైగ పేయంగ—
నొకగ్రుక్కఁగ్రోలుచు మొకముఁజిట్లింప
నకియ వాతెఱగొంత చవిచూప మరల
నొకగ్రుక్కద్రావించి చకచకలాడు
వికచగండ తలంబు పేడ్కఁజుంబించి
యొకగ్రుక్కద్రావించి యుదుటుగుబ్బలనుఁ
గికురించి యొదగ్రుమ్మి కిలకిలనవ్వి
యొకగ్రుక్క ద్రావించి యువిదయీరీతి
ముకముల సొక్కించి సురనుఁగ్రోలింపఁ
గనులెఱ్ఱవాఱ సంగములుదూగాఁడ
మనసుబారాడ-నే యమవుమఁగాక
శయ్యపైఁదూఁగినఁజయ్యన నవ్వు
దయ్యబ్జముఖి మద్యమదియుమఁగ్రోలి—
మదభరాఽలస హానమంజులమూర్తి
యదలించి ప్రియుని సమ్మదముప్రేరేప
మగవని కెలసి సంభ్రమముఁగర్ష
యుగళతాటంకంబులుయ్యాలలూఁగఁ
గదలఁగనెఱికురుల్, వదలంగ విరులు
చెదరంగఁ దిలకంబు, ద్రిదుల హారములు
నటింప పలుకలు చిటులమైఁబూఁత

గటకముల్ ద్రాయ-నుత్క-టముగాశ్వాస
ములు గదురంగ-గన్నులమెఱుఁగార
జిలుఁగుసూడిగములు ఘలుఘల్లుమనఁగ
రమియించునలఁత నంగములు దూఁలంగఁ
గమలాక్షి వాని వక్షమునసేబందె—
గడచెను కాలంబు గన్నులు గప్పి
పడమటసీరేఖ బంధుండువ్రాలెఁ
గలికిపాలిండ్లయొత్తులతోడ ఖివుల
నలఁగినయెద-క్రొత్తతళుకులసీన
బొలఁతినొక్క-లవిగుమ్మెలు-కావిమోవిఁ
దలపూవు నగవుఁ ద్రస్తరికిఁ దన్నంగ—
నానకి మైపూఁతలంటనబ్బైర
వానమ్ము—ఘమ్మని వాననల్లిమ్మ
లలితాంగివంటినొక్కు-లు-జెక్కి-లివయి
మలయు వోగులకాంతిఁ దళతళలీనఁ
జిఱుమత్తుతోడుతఁ జరణక్రమములు
చిఱుచలియింప-భూసురకుమారకుఁడు
పడతెంచె నింటికి-నప్పుడువెంటఁ
బడిరాఁగ—దారిఁబోయెడుకోడెకాండ్రు—
చూచెను జనకుండు సుతుని వాలకము
గ్రాఁచదేహమ్ము గక్కనముదాహమ్ము—
బలుకరింపఁదలంచెఁ—బలుకుగొంతుకనె
నలనలఁగ్రాఁగెనసహ్యమ్ముచేత—
నంతలోఁ దల్లిసాత్యకి వచ్చి యేదా!
యెంతజెప్పనఁగాని సుంతయు వినవు!
గట్టినకడపెల్లఁజాటి వచ్చితివి
దట్టుఁడవైతివి! తండ్రి! యిప్పటికిఁ
బదపద' యింటిలోపలికని పలు (

బదుపుగా నాయింటిపై ట నిల్చున్న
కొమరులెల్లరుఁ దుడ్చికొనర! నీమేన
గమగమలాడు నాగందంపుఁబూఁత
నని కేరుచునుఁబోవ, నాహాస్యమునకు
మనసునఁబాములు మలఁప నట్లైనఁ
బితృ కంఠగర్తంబుబెకలించి కొనుచు
నతికఠోరములు వాక్యములిట్లువెడలెఁ
గులనాశనుఁడ! యేలగలిగితి వీవు!
కులగౌరవమునకు గుద్దలిఁగొంటి!
తపమొనర్చిన దానఁ దనయుండుగల్గి
తపనయైనది జీవితంబెల్ల మాకు—
మాపూర్వజన్మకర్మములు—బల్లిదము
లై పుత్రరూపంబులై గాఁపేపెఁ
బరమేశ్వరుఁడు దాను వరమిచ్చినట్లు
గరమిచ్చినాఁడు—దుష్కరప్రతీకార—
మల్పబుద్ధులయట్టు లఖిలశాస్త్రార్థ
కల్పితసువివేక కలితులైనట్టి
వారు—మారవికారవశవర్తులైన
వారిపాండిత్య మేపాటికి నెక్కు?
నాసుతుండు వివేకభూషితుండగుచు
భూసురావళికెల్ల భూషణం బగుచు
వివిధయజ్ఞమ్ములువేల్చి—లోకేశు
నవిగతగతి—ఁదృప్తుఁడవునట్లుజేఁ
జ్ఞానప్రకాశుఁడై-సవితకు దీటు
గా-నిలుచునటంచుఁ గరము నమ్మితిని
గాని పణ్యాంగనా కలుషకటాక్ష
దూనవివేకుఁడై దూరితలోకుఁ
డై యిట్లువగదెచ్చు ననియెంచనైతి

నాయుల్లమిట్టులనంతదుఃఖంబు
బొందదీదుష్టుండు-పుట్టిననాఁడ
బొందిబాలననైనఁ బురుషోత్తముండు
మననిచ్చి నాకైన మరణంబునీక
మననిచ్చి నరకయాతన లిచ్చినాఁడు
నని యిట్లు విలపించు జనకునిఁగాంచి
తనయుఁడాపానరక్త విలోచనుండు
గలకలవగుచు నవ్వులతూఁగులందుఁ
జెలి-దానుఁగోటికియిచ్చిన తెలనాకు
మడుపులతమ్మముమ్మరమైనకావి
గడలుకొవంగ నీ కరణిగద్దించె
నెవ్వరోఁబలికిన చివ్వమాటలకు
నివ్విధంబునపల్కి-యేలయేడ్చెదవు?
నాలయధ్వజఘంట లట్లులోకమునఁ
గూళలనోళులు గోలమాలివలుకు
ననవరతంబువానినిఁ బాటిగాఁగ
విని-ప్రజ్ఞగలవారు వెలగట్టికొంద్రె
యింటినుండినఁ జెడు, నిలమగవాఁడు
నింటనుండకచెడు నింతియటన్న
పలుకు నేనైనృష్ట నలిపినానేమి!
బలుకుదునోరికి వచ్చినయట్టు
లని నరనరజన్న వంతకుమునుపు
దనయుఁడెన్నఁడుఁ గూడఁ దన్నునారీతి
గద్దించియెఱుఁగని కారణంబునను
దద్దయుఁ గోపంబు దాపంబు బొదల
నొకమాటఁ బలుకకయుండె జహ్నుండు
అకలంకమతి భూషణాఽఽభూషితాంగి
పుండరీకునినతి-పూవప్రాయమున

నిండినకుండలై పీటు దుల్కాడు
కుచయుగమ్ములు సారెకునుబుటమెగయ
నచలిత ప్రేమపూజ్యంబై నహృదయ
మున భుజియించి శయ్యానుబంధి వార
వనితావిలాస విభ్రమములతెఱఁగు
భావించుచున్నట్టి ప్రాణేశుఁదరిఁ
భావజు మదదంతి పాటిగానిలువ
తలనెత్తిచూచి కన్నులఁజీదరించి
తలమల్పి వండినఁ దరుణాయతాక్షి
వినయక్రమముగాఁగ విభునకిట్లనియెఁ
కనులెత్తిచూడరు గానంతగాని
నాపై ఎదేమి యన్యాయంబు నాథ!
భావానుగుణమైన వర్తనలేదొ!
నాయందు! గాక దిన్నఁగలేదొ హృదయ
మీయెడ మీఁకటులేమైన నాకుఁ
జెప్పంగఁబోలదొ చింతయెయ్యదియొ?
దప్పొ వాక్రువ్వ? నర్ధాంగిని గానొ?
వంచికొనఁగరాదొ? వంచన దగునొ?
పంచాస్త్రనిభ! యేమి పల్క వటన్న
మదిరానిపాన ప్రమత్తుండు వార
సుదతీనిశ్శృంఖలానుబద్ధవిలాస
మదిరాప్రమత్తుండు మదకలిలుండు
గెదికింపఁబడిన యగ్గియుఁబోలె లేచి
తలముడి వీడి శిఖివోలె వెంద్రు
కలు వాల్గు దిక్కులఁ గంపించుచుండఁ
గలకలమని పెట్టిగా నవ్వి కోప
కలిల వీక్షణములు గన్నులఁ బొదలఁ
బలికెఁ జాలుమలేపె! పాండిత్యమెల్ల

యలుక వోయితివి నీయోరంత ప్రొద్దు
నర్ధాంగినట! మోనమట! ధర్మపథ మ
పార్థకమట! నీవె యఖిల ధర్మములు
నేర్చితివో? మేము నేర్వఁగాలేదొ?
జర్చింతువో, యూడ, శాస్త్రవాదమ్ము!
దినదినంబునుఁ జూచినదియెగాదోటు!
కనులార నీదుముఖమ్ము? నేడేమి
గ్రొత్తవింతలు వచ్చి హత్తికొన్నవియొ?
గుత్తులై మాకను ల్గోరగింపంగ!
నీకఁ జాలు ప్రొద్దు వోయినది-మానిదుర
సుకమాచికొనకుము బోదెలు వలికి
పండుకొమ్మనినంత రెండుగన్నులను
నిండిబాష్పమ్ములు నిగనిగ మెఱుఁ
లలిత గండస్థలంబుల దిగజాఱి
బొలుపారుఁ గుచములఁ బట మెగయంగ
లలితాంగి భూమితలమునఁ గూర్చుండి
విలపించుచుండెఁ గన్నులమూపె మగఁడు
గడచెను రేయి యుత్కటశోకమునను
పడఁతికి జక్కవపడతికిఁ బోలెఁ
దెలవాఱెఁ దారకావళి మింట జాఱెఁ
గలకల రుతిమీఱె ఖగగణంబులకుఁ
గమలబాంధవుఁడు లోకంబునేత్రంబు
గ్రమముగాఁ బూర్వధరంబును దాఁటె-
వానాఁడు జహ్నుండు నాత్మజాచొప్పు
దాన బరీక్షింపఁ దలఁచి యుండంగ
భోజనానంతరంబునఁ బుండరీకుఁ
డాజవరాలు మనోంతరంబందు
నిలువంగ గామపంకిల మానసుండు

దళతళలాడంగఁ దలిరాకుమోవిఁ
తమ్ములపుందావి దమ్మంట్లు మెఱయ
నమ్మదమునిఁబోలి యటు ప్రయాణింప
జనకుండు వెనుకనే చనె గమనింపఁ
దనయుండు దనయుండు నాతండ్రి తెఱఁగుఁ
అని చని వాఁడు వేశ్యావాటిఁ జొచ్చె
జనకునిమదిలోని సంశయం బిపుడు
సిద్ధాంతితంబయ్యెఁ జిత్తంబు మిగులఁ
క్రుద్ధమై నిశ్వాసబద్ధమై మోము—
రుద్ధమై గతి యసంబద్ధుండు సుతుఁడు
సిద్ధించెఁ గలకీర్తి జీర్ణింపఁజేయ
దైవమా! యనుచు బాధావివశుండు
నావసుధామరుం డఘశంకి పైని
సుతుతోడఁ బోవక శుద్ధమానసుఁడు
నతమస్తకమునఁ దిన్నఁగఁ జేరె గృహము
నటఁ బుండరీకుని పక్షాక్షి గాంచి
తటుకున నేఁగి కైదండ యొసంగి
కెంపుముక్కుల నింపు నింపు రాచిల్క
గుంపులు తెక్కిన కోళ్ళతోఁ జాణ
గల ముత్తియముల మేల్కట్టుతో వజ్ర
ములజాలరులతోడఁ జెలువంబు గులుకు
రవలమంచమున విభ్రమము దొల్కాడ
మవిద, వన్నెల రాజు నుపవిష్టఁజేసి
రంగుల చిలుక, వౌరంగుగాఁ దాను
చెంగట నిలుచుండి చిఱునవ్వు బొదల
జిలువాలు చెక్కిటఁ జెయి చేర్చి మత్త
కలహంసకూజితంబులను బోధించు
పలుకుల మధ్య సేవనముఁ గావింపఁ

దలతుఁరో! యన్నంతఁ దరళాయతాక్షి
కలికిచూపుల కోడి కల వివేకంబు
దొలఁగి కానిమ్మ నె నెలనవ్వి వాఁడు—
చిగురుల బిగి గేలి సేయు హస్తముల
వగలాఁడి యందివ్వ వసమతి మనసు
దానిలోఁ బ్రతిఫలితంబైన యట్టి
మీనాక్షి కన్నుల మెఱుఁగులు ద్రావు
కరణిఁ దమకమెత్తి గడుద్రావె మరుఁడు
విరివిల్లు సారించి వేడఁజెత్తింప—
బలుకులు గపురంపుఁ బలుకులు మోవి
తళుకులఁ బంటి నొక్కులు జుంబనములు—
దెలియనేలేదు ప్రొద్దులు వారి కంత
నిలచెఁ బక్ష్మధర వీరేశమిత్రుఁ
డటు దనయుని మదోత్కటవృత్తిఁ జూచి
చిటిలిన మనసుతోఁ జింతాఽవధూత
భావసంతతితోడఁ బరమ పవిత్రుఁ
డా విగతవికారుఁడైన జహ్నుండు
గృహమటు సొచ్చి దుస్సహదుఃఖబాష్ప
ప్రహతనేత్రుఁడు-సముద్విగ్నమానసుఁడు
దన ధర్మగృహిణి సాత్యకిఁ జూచి పొల్తి!
మనకుమారుఁడు ధర్మమండితుం డనుచుఁ
బొరపడితిమి కాము చెఱఁ బడినాఁడు
మరగినాఁడే వారమదిరాక్షిసేవ
కులము బొలిసెఁ గీర్తి యలసె ధర్మంబు
తొలఁగె-పెద్దఱికంబు దలఁగె-నాకింక
వలదంటి సుతుఁగోరవలదంటి వరము
వలదంటి యీ లోకవాసనావళత
వినవుగా కద్దాక్షి! గనుము నేఁ డాత్మ

జానిఁ బొంది నీవు చెందిన మహా సౌఖ్య
మిది కలగాదు గా కెవ్వరే చెప్ప
నదిగాదు గల్పించినదిగాదు నాదు
సేఁవఁ గాదు నేనే సతి! నేఁడు
నాసుతు వెన్వెంట నంటి పోయితిని—
కాంచితి నీనాడు కన్నులతోనెఁ
బంచాప్రుశతఖల్ల భగ్నుండు వాఁడు
వెలయాలియింటికై వెడలిన తెఱఁగు
కలికి! వికారంబు గన్నులఁ గప్ప
యట నెన్నిరీతుల నార్జించికొనునొ
చటులపాపము వాఁడు సద్గతి దలఁగి
యేమిసేయుదు! వాని నెట్లు మరల్ప
గా మనకగు! మనకవుఁ బాముకాటు
దాకినఁ బుడమి మంత్రమ్ములు గలవు
గాక వేశ్యావిషకలిత కటాక్ష
పాతమ్మునకు సేయఁ బ్రతిలేదు సుమ్మ!
నాతి! యాత్మజుఁడు మనకు దక్కఁ డింక—
తొనకు లేఁ బ్రాయమ్ము తొంగలిరెప్ప
లను దొంగిచూచెడు లలితప్రేమమ్మ
గలిగి పీయూష నిస్తులభాండమట్టు
లరరు నీ కోడలి యలమటకేడ్తు
వా? యవ్వయము చెడెనంచు శోకింతు
వా? యశముడివోవు నంచని వగతు
వా? పండితుం డయ్యు నతి హీన కామ
కాపితుఁడై వాఁడు ధర్మంబు దప్పె
నని యీసడింతువా? యాతనః ఫలము
వనజాక్షుఁ డిటులు సూపునె! యందు గాఁ
నొందుదువా? యేమియునుఁ దోచ కిటులఁ

గందిలి నీదైన కందువ దోపఁ
గందించుగ వగలు జిక్కఁగ దీర్పునట్టి
చందంబు నెఱిగింపు మిందీవరాక్షి!
యని విలపింప సాత్యకి గుండె లదరఁ
దన మాతృగర్వంబు దలఁగంగఁ గమలఁ
జెనఁగొన వీరు గంపనమొందఁ దనువు
గనులెత్తి పుల్కఁ పుల్కనఁజూచి యపుడు
బతికి భాషించె సంభ్రమమున గంటి
రా! తగునా మన కితరులటోలెఁ గల్ల
నిజమని యెంచక నీతిఁ దొఱంగఁ
గుణనుఁడంచును గన్నకొడుకు దూఱంగ?
యే నమ్మ నేరనయ్యెద నేను గన్న
సూనుండు సుగుణనిధానుండు బుణ్య
ఖానుండు మన్మధరూపుఁడై ధర్మ
దీనుఁడై గతసద్విధానుఁడై సాని
పంచజేరునా! లోకపతి విష్ణుఁడిట్లు
వంచన పేయునో! వర మొక్కటిచ్చి!
యనుచునె దోడ నా యజ్ఞాక్షి గోడ
లినిఁ గాంచి ప్రేమలాలితరీతిఁ బలికె
వినకువే యీ వాదు! వినయైకమాన్య!
కనకు వే, కొఱత యొక్కటి ధవునందు
ధీరుండు సుగుణమందారుండు వాఁడ
పార విద్యానిధి పరిణతబుద్ధి
నీపుణ్య ఫలము బండించినరూపు
నీపతి వేరొక్క నెలఁత గోరెడునె!
దెలియదే నీకు! నుజ్జ్వలమైన వాని
తలఁపులీ రే బూని తెలుపంగవలెనో!
చందరునందైన గందొక్క టుండు

సుందరి! నా పుత్రు శుద్ధ మానసము
నందొక్క కొఱంత యెన్నటికైన లేదు
బందెంబు సఖుడు విశ్రాంతిలో మున్గి
తలిరుబోఁడిరో! తప్పు దలఁచకుమమ్మ!
తలిరుఁ బ్రాయపుఁ బొంగు దలఁగింపకమ్మ!
యని సర్దుచుండంగ నంతలో వచ్చె
ఘనుఁడు వారాంగనా కఠినకుచాత్త
గంధబంధురితోపఘనుఁడు మైరేయ
మంధరగతి—సమున్మదుడు సుతుండు—
వాని నిరీక్షించి వనితామతల్లి
మానంబు మరి యభిమానంబు దుఃఖ
తాపంబు పాపసంతాపంబు—తీవ్ర
కోపంబు మరి యనుతాపంబుఁ గన్న
కూరిమి—బీరామి—నేరిమి—దాప
నేరమి యొండొండ నిబిడంబు లగుచుఁ
జిత్తంబుహత్త యుద్వృత్తి బాష్పంబు
లొత్తికొనంగఁ బెల్లొదరుచుఁ దండ్రి!
వచ్చితివా! మెచ్చువచ్చెరా! బిరుదు
దెచ్చితిలే దల్లి తచ్చిరాఁ గొడుక!
దయసేయు 'మన్న నాతఁడు వెఱ్ఱినవ్వు
గయిపేయుచుండ వక్త్రమ్మున—ధనువు
వలెఁ దూఁగ దేహ మస్పష్టభాషలను
బలుకుచు డగ్గరింపఁగ—వాని వాల
తము గాంచి—వహ్నిశిఖాకృతి యగుచు
ధుమధుమలాడుచుఁ దోడ్తోడఁ గటము
లగలంగ—హృదయమ్ము బొగులంగఁ గనలు
మిగులంగ జిహ్వాండు తెగడుచుఁ బలికె
ఓరి కామాంధుండ! యో యభాగ్యుండ!

యోరి దురాచారపూరిత బుద్ధి!
యోరి లజ్జాహీన! యోరి పాండిత్య
ఖారగర్వగ్రంథి! పరమ పాపుండ!
వెలయాలి మరగి యెంగిలిఁ గ్రింగి దుష్ట
పలలంబు భుజియించి—పరమ నికృష్ట
సురఁ ద్రావి యింటఁ జొచ్చెదవెట్లు? సుంత
యరగలి లేక మిథ్యాజల్పనుండ!
పుట్టక పుట్టక పుట్టినా వొకఁడ
విట్టలమగు బాపమెత్తిన కొడవు
కులము పెద్దతికంబు గూలంగఁ ద్రోఁచి
నలుగురిలో నన్ను నగుబాటు కీడ్చి
నా యెద దహాయించినావురా! చాలు
లే! యింక బుత్రుని లీలావిలాస
ములు నాకు నీ ముఖమ్మును జూపవలదు—
వెలయాలియింటనే వెలయుము పోయి
పరమపతివ్రతాఽఽభరణంబు శాంతి
శరణంబు, మత్ప్రియతరణంబు బుట్టి
నింటికి మెట్టినయింటికిఁ గొఱఁత
యంటనివ్వక—దొడ్డ యశము గూర్చినది
శిపురాణికెనయైన యువిద మీ తల్లి
యవగుణగ్రంధి! తత్ప్రియవిమలోదరము
చిచ్చుఁగుంపటిగఁ జేసితివి నీ మేలు
వచ్చెఁ జదువుకొన్న దిచ్చరి గొట్టు!
కడపద్రొక్కకుము మాకడుపు ద్రొక్కకుము
వెడఁగ! పెట్టును పోర వెలయాలె నీకు!
అటు జూడరా? యౌవనాఽఽదృతదేహఁ
గుటిలకుంతల నీదు కోమలినైనఁ
బలుకరా యేమిలోపమొ! గొఱయైన

యిలుపడియో! గుణమెనయదో! ప్రేమఁ
బలుకదో! వన్నెలు జిలుకదో! మనసు
పలరింపదో! సేవ సలుపదో! నీకుఁ
బరులు గన్నమ్మ నిప్పగిడిఁ గారించి
దురసున, దిచ్చరి మరగితి నీవు
మఱచితి గాదేమి మఱివచ్చి ధర్మ
పరుఁడవై నాయింటఁ దిరుగనేర్చెదవా!
గదలు మిచ్చటినుండి గదలని మాయ
పదలము బొంకంగ పలను లేదోరి!
నేనఁ జూచితిఁ గండ్ల నీనాఁడు నిగత
మానుండవై నీవు మధ్యాహ్నమందు
దానింటఁ జొరఁబాఱ తరుణంబునందుఁ
గానరటంచు బొంకకుము వేతొక్క
పాపంబు సేయ కీ పాపంబె చాలు
నీ పరసౌఖ్యంబు నిలుపునఁ గూల్ప —
నని పల్కుచునె రోష మగ్గలింపంగఁ
దనయుని దరిపెడు ధవుని వీక్షించి
కన్నని సుంగుపైఁ గనికరంబుంచి
యన్నవ సాత్యకి యడ్డంబు నిలిచి—
తఱుము బలింపంగఁ గరము శోకంబు
బరిగొనఁ గన్నుల గిఱికొన జలము—
లన్నవ నదుము దూఁగాఁడఁ, జెమ్మటలు
గ్రన్ననఁ గ్రమ్మవ త్రిమ్మనఁ బలుకు
లదుకులై వెడలంగఁ బదములు దూఁగ
నదవదపడి యిట్టులనె నాథుఁ జూచి—
క్షమియింపు బతిదేవ! నదపులభావ!
దమియింపు గడిది క్రోధమ్ము చిత్తమున
నమరేంద్రవంద్యుఁడౌ యాదిపూరుషునిఁ

గ్రమమునఁ బూజించి కన్నాను లేక
లేకొక్క కొడుకు నా యాకాంక్షద్రుంగ
నీ కరణిని నెరియింపకు వానిఁ
జేయరో యాత్మజు లేయెడ దొసఁగు?
లీయిలఁ దలిదండ్రు లెందైన నయము
భయముమఁ గొల్పి సత్పథముఁ జూపంచి
కయికొనరో వారి! గవలెత్తి, వోవఁ
ద్రోతురో! గూటమినే తునఁ ద్రుంచి?
నీతి దప్పనవాఁడు నా తనూజాతుఁ
డొక్కఁడే గనుఎంచె మారికంతటికి
నక్కటా! యిదియేమి యార్భాటమయ్యో!
బొలఁతి యీ రీతి ధవుని నొత్తిపలికి
యలుకమాయించి యేకాంతంబునందుఁ
దనయుని దృష్టించి యనె నెన్నిసార్లు
బనవిన మామాటఁ బాటిగాఁగొనవు
వలదురా! వెలయాలి చెలిమి! సర్పంబు
ములుచలై యెవరైన ముద్దువెట్టెదరె!
మారితో సరసంబుఁ గోరి చూడెదరె!
మూరిబోవఁగ నగ్గి బొమ్మను గౌగి
లింతురే! విషవరిప్తపుష్పంబు
నెంతవి మూర్కొందురే! మతి దలఁగి!
వెడఁగవే! యుడుగవే! వడుచవె! నీవు!
మిడుకుచున్నాఁడురా మీ తండ్రి! ధర్మ
పథ మటరా! సౌఖ్యపద్ధతి యటర!
ఖ్యాతమటరా! గీర్తి యోఁడబాయదటర!
జదువున కీర్తి సత్ఫలమటర!
చదురటరా! క్షేమసంగతియటర!
మరియాద యటర! ప్రేమవుఁదెర్వులటర!

భరమైన వయసు కావరమదిగాక!
నీవంటివాఁడు సంభావిత వృత్తి
గావించునదియె యిక్కడిది కార్యంబు!
నాకొమరుండు విజ్ఞానశూరుండు
నా కొమరుండు గీర్త్యకల్పమండి
తుఁడు వినీతుండు సక్తుఁడు ధర్మమందుఁ
గడుఁగూర్పువాఁడు మాకని చెప్పుకొందు
నటనట నవియెల్ల నణఁగి పొల్లయ్యెఁ
గుటల విచార! నీ కొఱగామినిపుడు
చదివితివే! యెట్టి శాస్త్రమందైన
నదురుమిడుక! దండ్రినొప్పరికించి
తల్లిఁ గలంచి సుదతి గాసిపెట్టి
యిల్లు గుల్లయిపోవ నెక్కడే నొక్క
పంచఁ బడునట్టి పద్ధతి ధర్మ
మంచుఁ జెప్పర! జాత మాశాస్త్రమైన!
బంగారువంటి దా పడఁతి నీకేల
భంగింప దాని తీవ్రంబైన ప్రేమ!
వలదురా! వెలయాలిపలుకులు నమ్మి
కులసతి నలగింపకుము దాని కార్చు
కన్నీరు నీ పరిగదలించు నీదు
యెన్నిక నగలించు నెడఁగుదియించు
నగవులు బిగువులు వగలు బెందగులు
జగిబిగి మురిపెంపు సరసంపుమాట
మురకంబు తరకంబు మురువును హరువు
విరితూపు నెఱిదూపు వీఁగును బాగు—
తిరము కొనకు దిచ్చరిదాని మనసు
వఱదఁ బోయెడునట్టి విరిసుమ్ము కొడుక!
వినుము నామాట! బో విడువుము చెనటి

మనసువట్టినయట్టి మరులు, నిర్మాల్య
మును బోలె జగతిపైఁ గొనుము యశమ్ము
గనుము ధార్మికము సౌఖ్యము చవిగూడ
నని యిట్లుఁ దల్లి బల్కిన వెడవెడగ
విని యూకొనియె మనంబున కంటనీడు—
యా రాత్రి భుజియించి యా వేళఁ పైనిఁ
దీరని తమకంబు గూరి చిత్తమునఁ
దమలంబు నమలుచే దడవుగాఁ దనదు
కమలాక్షి తమక మెక్కింతయుఁ దలఁప
కయ జాఱుకొనె మోహగంధిల బుద్ధి
భయము నయము వీడి పండిత బ్రువుఁడు—
సాక్షాత్కరించె వేశ్యాగృహంబందు—
నక్షీణ కైతవ హాస నిర్మోక
చెనటి వేశ్యాపర్ణి నెనరుగల్గు
దాని బోలిక సురఁ ద్రావించి రతులఁ
దేలించెఁ జాతుర్యధీయుక్తి బొదల—
బాల కుటిల కేశజాల సంత్యక్త
మాల గన్నులు వీటఁ దేల హస్తమునఁ
గీలించి తనదు చెక్కిలి పుండరీకు
నతి గాచికొనె ప్రతీక్షత్ప్రియాఽఽగమన
పతనిహాళా ప్రభాతంబువఱకు—
మఱుదినమ్మున వేశ్యమాత వెచ్చంబు
భరమయ్యె రొక్కంబు దొరకదదయ్యె
నని గొణ్గఁ బుండరీకుని దారసించి—
కని—తన వ్రేలియుంగరము నాతండు
నిచ్చె మనంబందుఁ బొచ్చెంబు లేక
యచ్చిన నేమి లేదింతయు నెవరు—
మరి రెండు మూఁడు నాళ్ళరిగిన యంతఁ

గరిము దాచెను వేశ్యకాంత నొకొక్క
చీర గావలె నాదు కోరిక దీర్ప
వేర[1] యటంచు గతించెనే యొక్క
యంగుళీయక మంత—నా వేశ్యమాత
హంగునఁ గైకొనె నడిగి చౌకటులు—
యింటఁ దండిరి బల్కఁ దెచ్చరింపఁడును
గంటగించును దల్లి—కమలాక్షి భార్య
గన్నీరు కావేరి కాలువై—చింత
నున్నది బలితఁ దయ్యువిధతోఁ దాను—
దిన దినం బది యిది యని వేశ్యమాత
దనచేయిఁ జాఁచుఁ గ్రొత్తఁగ నెళపయ్యెఁ
గితవులతోఁ దన కతి చతురముగ
మతి యాడ్పు—నతమర్మము దెలియంగ—
మదురువు లేకున్న మది మదినుండ
దది లభింపదు—ధనై కాయత్తమగుట
బిలావరుఁ దన్ను నఖల కెందు—వార
జలజాక్షి మరగెన న్పడివిక్క విరిపెఁ—
గనుఁదోయి నంటనిచ్చిన యొక మాడ
దవతోడఁ బల్కు వల్కిన యొక మాడ
యనుచు నారంభించె నా వారకాంత
దనతోడ, గ్రొత్త దండనలేమి సేయ
ననువు ఎక్కక దొంగతనమభ్యంచెఁ
బొనుగువడ గుణంబు బుండరీకుండు—
గాళ్ళు వచ్చినయట్లుఁ గ్రమముగాఁ గదలె
నెల్లభూషణములు—నెల్ల వస్తువులు
వెలయింతి యింటికిఁ బిత్రుపాదుఁడై వ
యలజహ్నుఁ దేమియు ననఁడు—గర్మంబ
వశ్యతో త్తవ్యమున్వాక్యంబు దలఁచి

వశ్యచిత్తుఁడు బరబ్రహ్మంబునందుఁ
దలఁపులు జక్కొల్పి—కలిలసంసార
ఫలములెంచక దుఃఖబాహ్యుఁడై యుండె—
దల్లి సాత్యకి—శోకదళిత—గుమారు
నల్లన బోధింతు నని యెంచుచుండెఁ
గోడలు—విరహ విఘూర్ణితహృదయ
ప్రోది దప్పఁగఁ బొట్టుపారలగుచుండె—
నిటులుండ నొకనాఁడు—గుటిలవిచార
ఘటితకూటవిలాస గణిక యా పుండ
రీకుని ధనమెల్లఁ గ్రిస్సన విధము
నాకళించి—యెట్టైన వల వాని పొందు
విడువ నూహించి—దుర్విధఁ దన తల్లి
నడచి పాటున నెల్ల యాట లాడంగ
నెసకొల్పి—తానేమి యెఱుఁగనియట్లె
విసువక యుండ—నవ్వేకలి బ్రాహ్మణుఁడు
దినమునుఁ జనుదెంచు తెఱఁగున వార
వనితాస్వయంగ్రాహ పరమ సుఖంబు
నూహించికొనుచు నా యూహలతోను
పాహాతమగు నవ్వు బరిఢవిల్లంగ-
వలెవాటు గాలి కల్లలనాఁడఁ గదలఁ
బొలయఁ గర్పూర తాంబూల వాసనలు
ఖరమైన యుద్ధాల ఘొరపంబు వింత
యొఱపు గల్పింప న య్యొరటు గృహంబు
సొచ్చునంతటిలోన ప్రముచ్చును గఱవ
వచ్చు తేచునఁబోలి-వడిఁ బైకి దూకి
కనులు పేతులు ద్రిప్పకొనుచును వదరు
లనఁ బోలు నిడుదలౌ జనులు ప్రేలాడఁ
బిఱుదులు గంపింప నఱపొఱడైన

గొఱదుపండులు దోఁప బరిశ వెండ్రుకలు
తుఱుము నీడంగ వంకరటింకరైన
చరణముల్గదల నిచ్చలును జొల్లుబుకు
బుగ్గలౌ పెదవుల బుడిబుడి విఱచి
యగ్గణికామాత యదలించి పలికె___
బాగాయె లేవయ్య! బడబావనయ్య!
బాగంబు గుప్పించి సాని నేలితివి!
నీవొకండవె యేలితావింక నొరులు
లావుగలరె యేల నీవంటివారు___
దిన దినంబును గ్రొత్త తీరుగా-బూమె
లనువు పడంగ-నచ్చినవాఁడు వోలె
వచ్చి-తీపారెడు పలుకుల బేలు
పుచ్చి-మాచినదాని పచ్చిప్రాయంబు
నదవదపేఁ-యే యయ్య గగ్గౌనిన
నదలునో! యిఱపడి యంచును జంకి
బెదరుఁజూపుల నిల్లు వీడుచే గాని
పదియాకలిచ్చిన పాపమేలేదు___
విరులు ముడ్చిన వింతయొఱపులు జిమ్ము
వరపీణముఖి కీలుజడ-వల్ల నల్లఁ
దడవి చూచుటెగాని-దయగల్గి యొక్క-
తడవైనఁ దెచ్చితో దావిపూవులను?
గులుకు గుబ్బలఁ గీలుకొలిపనముత్తె
ముల సరులనుఁ జూచి మురియుచే గాని
కొనితెచ్చితివా! దాని కోర్కి- దీరంగఁ
జవరి! నీవొక్క-పరమైనఁగాని___
చెఱువుగుబ్బ- బవంతి చీరఁగై సేఁ
తలిరాకుబోఁడి నీదండనిల్చినఁ
జొక్కి-చూపుల నిల్పి చూచుచే గాని

యక్కటా! యొక్క గోకై నదెచ్చితివా?
ఎరిగందమును బూసి-చెలఁగుచు నవ్వఁ
గరమూర్చి యూర్చి-యక్కటఁ దార్చికొనుచె
గాని-యేవాఁడైన గాని వెచ్చించి
దానికిఁ దెచ్చితో! దావిగందవాడ!
గటియించితివి లేని కలకేతవిద్య
యెటు దాపురించితో యిన్నాళ్ళపోక
కఱటి! మా యిల్లెల్లఁ గొఱిగితివింక
దొరకఁబోదుర! పీకు దొల్లింటి చూఱ—
నడు నడు! నీ కల్లనగవుల బేలు
పడములే! ముందటి భంగి నటంచుఁ
దఱిమిన గుండెలో ధైర్యంబు దఱిగి
పురపురఁ బొక్కుచుఁ బుండరీకుండు
దలవంచికొనుచు-మన్మథశతభల్ల
దళితచిత్తుఁడు పానితల్లినిఁ గాంచి
ఒకసారి బిలువుమా! యొఱపులదీవి
మకరకేతను రీవి-మరులు లేమావి
తలఁపుల కావి-గోర్కెలకెల్ల పీవిఁ
దిలకించి మా నేత్రములు సార్థకముగఁ
బలికి పల్కించి-కెంపులు జిల్కనట్లుఁ
బులకించి-నెనరైన మ్రొక్కుఁ జెల్లించి
పోదుమటంచు నా భూసురుండన్న—
నాదికొనఁగఁ గోవ మావేశ్యమాత
వికటంబుగా నవ్వి-వెకలి కన్బొమలు
మొకము జిట్లించి-పో పోవయ్య పోద!
చెల్లించితివి లెమ్ము-జెల్లింపనియవి
జెల్లించెదము-నీవు జెల్లించినప్డె—
దలయేరు గదిరినఁ దలకట్టు గట్టి

చెలువ పండినది భావలయమే మఱచి—
నిముసమోలు దౌర్భాగ్యనేత్రంబుతోడ
వనితకే ముద్దుపెల్లుమ! దలయేరు
గాకంచుఁ గసరింపఁ—గరినాఽవమాన
శోకదగ్ధీకృత శోభుఁడై—యేమి
పలుక నోరాడక—బాష్పముల్గములఁ
పోలయ గృహము పేరెఁ బుండరీకుండు—
చేరి—దుర్వారుఁడై మారుండు—కలిత
సారంబులగు శరజాతముల్దోడిగి
కోయంచు నెలుగించి—క్రొవ్విచేపిచి
పాయక చిత్తంబు పటియలు పేయ—
నంగనవెనువెంట నంటిన భావ
భంగులెవ్వరుసనఁ బట్టున బరువఁ
బోలక—వానిచొప్పుననె పోవుచును
బేలయై, యా యింతి పెక్కువమెచ్చు
తపులంబు నూహించుఁ, దలఁపుఁ దలంచుఁ
బవడంపు మోవి జుబ్బవ జూఱవలచు—
మాటతీరం దూహించు—మరులు యోచించు
పీటు గోటు దలంచు—నేర్పులు దలఁచుఁ
గటివంక బోమల చక్కఁదనము మెచ్చుఁ
దటిప వెన్నెలఁ జిల్క దరహాసమెంచు
విరిసిన నేత్రమ్ముఁ దొరయు మే నెంచుఁ
గరయుగ కంకణస్ఫురితము ల్మెచ్చుఁ
గరములు మెచ్చు శ్రీకరము లటంచు
మరము మెచ్చునుఁ బ్రభాకరమంచుఁ దావి
వలచెడు జడ మెచ్చు—వగలను మెచ్చుఁ
గులుకుఁ జన్నుల మెచ్చు—వలిపెంబులోనఁ
బటువయి శోభాప్రవాహమ్ము జిమ్ము

కుటిలాక్షి జఘనంబు గొమరు దలంచు
మొలకట్టు రవళిసొంపుల నూహసేయుఁ
గలిగి లేనటులున్న కౌను దలంచు—
రతిమెచ్చు—భావ సంగతి మెచ్చుఁ—మధుర
గతిమెచ్చుఁ గురులసంతతి మెచ్చుఁ—చతుర
మతిమెచ్చు—బంధసమ్మతిమెచ్చు గుసుమ
హతిమెచ్చు—భావసంహతిఁ మెచ్చు జాంబ
వాదృతిమెచ్చుఁ త్రపాఽఽదృతిమెచ్చు
నాదరంబున మెచ్చు వలపత మెచ్చు
నీరీతి భావనావ్యాపారంబునందు
మూరిబోవఁగ లజ్జ—మునుకలు వేసి
కనునీరు నించి—వెక్కన మూర్పునించి
మోనగు పడఁగఁ గాంచి—పుండరీకుండు
విలపించుచుండంగ వినువీధియందు
జలజబంధుఁడు గ్రుంకె జిలిబిలి యిరులు
గవిసె వివేకసంగతి వీడినంతఁ
గవిసెడు కామాంధకారంబు వోలె-
నిఁక నిల్వలేఁడు గాముకుఁడు మరుండు
గికురించి ధైర్యంపుఁ గీలెల్లఁ దొలఁచెఁ
కవకంబు లేదింటఁ గాసైనఁ గాని-
వనజాక్షి తన ధర్మపత్ని హస్తములఁ
జెలువొందు గంకణంబులుగాక వీఁకఁ
గిలుబాడవలె వానిఁ జెలువను దువ్వి
యని చిత్తమందు యోచనసేసి యెన్న
డును లేని గ్రొంగ్రొత్త నెనరు పంధిల్ల
దరిసి తలిరుబోఁడి తన కలికొప్పు
మురిపెంబు దొలుకంగ మునివ్రేళ్ళఁ దడవి
యటు నిటు గొంతసే వలరించి హస్త

కటకంబు లడిగినఁ గంజాక్షి వాని
యిచ్చకంబుల నెల్ల నెఱిఁగి చిత్తమ్ము
వెమ్మగవలవంత ప్రీలిపోవంగ
నాథ! నా హృదయాధినాథ! మద్భాగ్య
పోతంబ! యేటి కీ మునిమ్రుచ్చు విద్య
వెలయాలి కివ్వఁగాఁ దలఁచి వచ్చితివి
తెలుగు కంకణములఁ జేకొనుమిపుడ
వలదందునే! ధర్మపత్నికి మగని
తలఁపువ కన్నను దలఁపు వేఱున్నె?
యని నవ్వి గంభీరమైన చిత్తమునఁ
దన కంకణమ్ములు దడయక దీసి
యర్పింపఁ దక్కెరా! యని చిట్టమిడిచి
దర్పంబుగదురఁ గందర్పుని నింకఁ
తెంగించినట్టులే! చింతాతిశయము
భంగించినట్టులే! భామ! పే పోదు
పోయి వలఁపుఁ జిల్కు పువ్వారుబోఁడి
మాయలపెంటిఁ బ్రేమమ్మువఁ గదిసి
దాక్షిణ్య మనురక్తి దయయు, విశ్వాస
మక్షీణ బాంధవ్య మమరినభక్తి
నేస్తమ్ము, పోరామి నెనరుఁ బ్రేమమ్ముఁ
గుస్తరింపును కల్పకోలుదనమ్ము
తెలివి. సత్యంబు మంచితనము మైత్రి
యలరింపు సల్లాప మంతఃకరణము
చల్లదనంబు-వాత్సల్యంపుమాట
దెల్లంబు తెయ్యాల తీపుఁ జుట్టఱిక
మిచ్చకమోలాకు నెచ్చినబాళి
మచ్చిగ దాత్పర్యమమతలు జూపి
యలరించి యలరి సొంపులు గుల్కు రతుల

సొలయించి సొలసి కోర్కెల నిట్టఁదేల్తు
నీ రాత్రి రతిపుణ్యమెల్ల నీయదియ
టో! రమణీ! యంచుఁ బుండరీకుండు
నతివ ఖదులాకైన నాగక దృష్టి
గతి శంబరమువోలె గంతి కన్మాపె
మఱలవచ్చిన భూమిసురకుమారకునిఁ
బరికించి జటిలకోపగ్రంధి వేశ్య
తల్లి వెలికివచ్చి తరుమంగఁజూడ
నల్లనఁజూపించె నా పుండరీకుఁ
డపుడు దాఁదెచ్చిన యాభరణమ్ము
గపటంబులకుఁ దొలిగని వానిఁ గనుచుఁ
గనుచూపు మార్చి కక్కసములొ బొమలఁ
జెవకిన వళపు మార్చి గళస్వనమ్ము
మార్చి యన్నువ నవ్వు జేర్చుచుఁ బ్రేమ
గూర్చు మాటల నల్లికొని వచియించె
నాలుగుఁ జెఱఁగులు నే లెల్లఁ జుట్టి
గాలించినను నింకొకఁడు నినుఁబోటి
బేల గన్పడునె! యందాల వెన్నెలమ!
యేలాగు బ్రదికెదో! యీ భువిపైని!
యావిధగూఢ యమాయకురాలు
నేవిషయము సుంత యెఱుఁగ నేరదను
యిట్టి యిద్దఱ నొక్కయెడఁజేర్చె బ్రహ్మ
చట్టనఁ బ్రేమపాశములతోఁ బెనఁచి -
యెటుబ్రదికెదరో! మీ యిద్దఱు వట్టి
యటమటకాండ్రున్న యవనిపై నింక
గలకాలము మనఁగలన నే నిల్లె!
నిలుచుచున్నది చావుకెలనఁ గూర్చుండి
సతతమియ్యదియె యోచన జేసి చేసి

మతిగుందినది నాకు మరులుకు పేఁడ!
బరిహాసమన్నదే యెఱుఁగవో! యెపుడొ
బరువెత్తితివి నోటఁ బలుకుండఁగానె!
యని దన్ను గుత్తరించిన వేశ్యమాతఁ
గని కృతార్థుండై నకరణిగా నవ్వి
పుండరీకుఁడు వెలపొలఁతి చన్గవల
దండ నానంద సాధన జేయఁదొడఁగె
నిటులుండ నొక్కనాఁడేతరి వాఁడు
జటిల పాపగ్రంధి సానింటియందుఁ
దల మొల మఱవంగఁ ద్రావి మద్యంబు 35
వళుకింతయును లేక యంగంబులెల్లఁ
దూలఁ గన్నులఁ గావి దొసకంగ వచ్చి
మ్రోలనిల్చిన పంకమూలంబు తెఱవ
గుద్దలిఁ గొన్నట్టి కొడుకునీక్షించి
తద్దయువేగి చిత్తమ్మునఁ గ్రుమ్మఁ
బలికె జహ్నుండోరి! పాపఫలంబు!
కులకులీశమ! నిన్ను గుఱిచి మాకెల్లఁ
దలవంపులయ్యె నీధారుణియందు
ఫలియించె నేమితపంబు! వినంపుఁ
బండుపుట్టినది దౌర్భాగ్యమ్ము వలనఁ
బుండరీకుఁడు జ్ఞాన పుండరీకమ్ము
కులమోము వసకొంటిఁ గులవృత్తి విడచి
కులమెల్ల బూడిదఁ గలిపివేసితివి!
చదివిన చదువెల్లఁ జవిటిలో విత్తి
నదియయ్యె నేమియున్నది యనకొనఁగఁ!
గానిమాటికి నీముఖమ్ము జూపించి
మానసంబెరియింపఁగా నీతి గాదు–
తోరి! సానింటనే ప్రొద్దుఁగడపు

నోరారఁ జప్పరింపుము దానిమోవి
నని కసరించిన నా తండ్రిపల్కు-
విని మధుపాన సంవిస్మృతచిత్తుఁ
డనురాగమున బ త్తి యళుకును జళుకుఁ
దనయుని ధర్మంబు దలఁగి శోమఱచి
మదమె త్తి ఎత్రుదేవు నదలించి పలికె
వదరెద వే లిట్లు ముది వెఱ్ఱి యె త్తి
రజ్ఞినంతనఁ బెద్ద యొజ్జవై తేమి!
మజ్ఞారె! గ్రొ త్త ధర్మములు సెప్పితివి!
చదివితిలెమ్ము మాచదువవి క్రొ త్త
చదువులెవ్వియు లేవు జగములయందు—
చదురుఁడవై నన్నుఁ జిక్కుదిద్దెదవా!
వదరు మీమాట దేవతలను గుఱిచి—
ముప్పూట మీచేతఁ మ్రొక్కులు గొనెడు
గొప్ప దేవతపెల్లఁ గుతిలురై యచ్చ
రల మధురాఽధరంబులకుఁ గావుండు
కలుచలుగారొ! నిక్కమ్ముగాఁ బలుకు
మనియిట్లు వచియించు తనయునిఁగాంచి
కనుఁగవ మిణుఁగుఱు గ్గుఱుడులు గట్ట
జనకుండదల్చె దుష్టాత్మ! దుర్గర్వ
ఫణిదంతదష్ట! దుష్పాండిత్య బధిరి
తశ్రుతి! కారుణ్య దళితవివేక!
విశ్రుతులైనట్టి వేల్పులనెల్ల
నాక్షేపణము సేయునంతవాఁడవుర!
దక్షులు విబుధులు ధర్మైకజీవు
లేవిధిఁ బోయరయేని—నన్నుతల
గావు సెఱుంగవే కలిమలార్దితుఁడ!—
యట మిన్నుదాకిన యాతనిమేర

యెటువంటి దనుచుఁ బ్రశ్నించివరీతి
యల్పబుద్ధులు మనమావిబుధాఽఽ!
సల్పిన కార్యముల్ జర్చలుసేఁత—
పాంసులుఁడా! వారు వనజనాభునకు
నంశావతారంబులని యెఱుంగవుర!
చదివిన చదువులీసరణిఁ బండినవి
గదర! యటంచునే గన్నులనిండ
నా గుబ్బ గొన జలం బా బ్రాహ్మణుండు
దీగెదీఁవగతి దీనంబు గాఁగ
నేడువఁ దొడఁగిన నింతి పాత్యకియుఁ
బాడిదొఱంగిన పాపాత్ముఁ జూచి
పచియించె నోరి! దుర్భావపాంసులుఁడ!
బ్రచురమయ్యెను నేఁడు పాండిత్యమెల్ల
నింటిలోఁ దిరిగెడు నీశ్వరుం డితఁడు
దంటపై, తంద్రివదత్తువే! చిన్న
పెద్దయు లేదె! నా చేసిన నోము
వద్దు వద్దన నిట్లుఁ బాపమై వెలసెఁ
గపటాత్మ! జిచ్ఛెడిం గట్టినయట్లు
నిపుణత నీ యవినీతినే దెలిస
నమఁ దెలియనియట్లు నటియించి తంద్రి
కినిఁ దెలుపక దాచితిని దానిఫలము
గొమ్మలై రెమ్మలై కొవకిట్లుమమ్మె
హుమ్మని యదలింప నుక్కురంబయ్యెఁ—
బో వీర! యిలుదాటి పురులు దూలంగ
నాపె వంచనె బడి యా మహాసాధ్వి
యడుగులె శ్రీరంగమై దాని వెకలి
మడుగులె గావేరి మడుగుపై—యాదు
మిక భార్యయని తల్లియని తంద్రి యనుచు

మొకము జూపింపకు ప్రముచ్చులగోర!
నాపుడు వారకాంతాదుర్విలోప
భావనోపాసనా పరిభూత సకల
మర్యాదుఁడగు వాఁడు మదిరాప్రపాన
ధుర్యుండు కపకప దురుసుగా నవ్వి
గణికా పదాబ్జలాక్షారాగములకు
ననుపైన క్రొత్తనెక్కొనిన కన్నులను
ద్రిప్పుచు-నెడ నెడ రొప్పుచున్పలికెఁ
జెప్పితి వే ధర్మశీర్షంబులెల్లఁ
జాలింపుమిక నాల్గుజాలు వాగకుము—
వీరిల ధర్మముల్ నేర్వలే దొరులు—
దానట! యింటిలోఁ దూరాడు దైవ
మానట! య్యాస్తైన నేమగానేమి!
నాకేమిదక్కువైనది! విద్య లేదా!
శోకడలేదా! యపూర్వంబు రూప
సంపదలేదా! యుజ్జ్వలమైన వయసు
పొంపిరివోవదో! పువుబోంట్లుకారె
వలచివచ్చిన నెట్టివాఁడైనగాని
తలదాచికొని-లేని ధర్మముల్ ద్రవ్వి
యింటఁ గూర్చుండునో! యీ పల్కువారు
గంటి కింపైనట్టి కలికి తా వలచి
వచ్చిన వలదంచు నెచ్చరించెదరో!
స్వచ్ఛంబుగా ధర్మపథము జేపట్టి—
యందనిమ్రాని పండ్లకై, పులుపన్న
చందమ్ము సామాన్యజనముల వాక్కు-
లీ తండ్రి వయసులో నెన్నడేగాని
చేతమ్ము జలియింపఁదో! తథ్యముగను?
చలియింపకున్న నాతలఁపు లీగతిగ

వలవనివలల లోపలఁ జిక్కికొనునె!
తండ్రియే పుత్త్రుఁడై ధరఁగల్గుననుట
గంద్రలో! వైదికాక్షరములుగాక!
యనియిట్లు తుచ్ఛభాషణము లొనర్చు
తనయుని ధార్ష్ట్యంబు తల్లడంబున—
పలుకలేకా మాత బాష్పము ల్గ్రమ్మ
వలగులియై యేడ్వ—నాథు వీక్షించి
వనజాక్షి యొకమాట పలికెనో లేదొ
గనలెత్తికొని వాఁడు గవిసి కొప్పువిసి
నేలపైఁ బొరలించి పాలసుండగుచుఁ
దాలిమి దిగఁద్రావి—తన్నె నిల్లాలి—
నప్పుడు సాత్యకి యవమానభరము
ముప్పిరిగొన వక్త్రమును వంచి-చాల
వాఁకాడు కొమున వాలిక కనులఁ
దొఱఁకు బాష్పమ్ములతో నొప్పుదాని
వన్నెదక్కిన యట్టి పాలిండ్లపైని
గన్నీరు బూరించు చున్నట్టి దాని—
వినయువోలిన మనోవేదనతోడఁ
గుములి కుములి యేడ్చుకొనుచున్న దాని
ధూళీ పరిప్లుత ధూసరాంగములఁ
బోలింపరాక—యొప్పులు దగ్గినట్టి
దాని రూక్షలతతిఁగూడి—చూడ
రాని నిటాలంబు దాని—నిట్టూర్పు
లానివదాని—మ్రోడైన వల్లికనుఁ
బోని దాని—విచంద్రయైనట్టి రేయిఁ
బోనిదాని—వితంత్రియైన వల్లకిని
బోనిదాని—గళితమైనట్టి భావ
మను దావులేదిన పూల నరమ్ము

ఘనమైన యపకీర్తిఁ గలఁగిన కీర్తిఁ
బోలినదాని నపూర్వావమాన
బాలికమ్మగు నాభిజాత్యమ్ము వోలె—
వరవికటన మహాహంకారభార
చరణ తాడితమైన సత్కృతి వోలె—
దీనయై నిలచినదానిఁ గోడలినిఁ
దా నిరీక్షణ పేసి—తనయత్న మేమి
సాగ దీ యింట నిశ్చప్రచంబంచు
లోఁగలంగియు—నంతలో ధైర్యమూచి
మఱచుఱమని చూచి సుతుని సుందరిని
గరమూచి—కనుచాటు గైకొనిపోయె
ప్రతి దినమింట సొండుటయేగాని
ప్రతిన బూనెనో! వాఁడు వలుకనటంచు
సతితోడఁ దార్చి సమ్మతిగూడ—దాని
మతి సుమింపఁగ నొక్కమాటైన లేదు—
తెలిగంటి—దా బ్రొద్దు తిరుగుడు పూవు
వలె—ధవుముఖమందె వాల్గాపులుంచి
యెటఁబోవ ననుసరించుచెగాని—కనుల
నటు జూడఁడా పొత్తి గటకటఁ బడుచుఁ
గన్నీరు కావేరి కాలువై పార
నన్నంబు గుడుపదుఁ గన్నార నిదుర
వోవదు—నొక తావి పూవుమూరొక్కనదు
రేవగలును శోకమై—వాడుబట్టి
నది జపహ్నఁడేమి యనఁడు మనవెల్లఁ
జెదరి లోలో నేమొ జింతించు చుండు—
నెప్పుడు వచ్చునో! యెవ్వార లెఱుఁగ
రప్పురుషుం డెవ్వు డన్నంబు దినునో!
నతతంబు గామ శాస్త్రాభ్యాస పరత

పతినాచి—సర్వంబు మఱచెఁ బాలసుఁడు
మాయల గని—వేశ్యమాత—యా వాఁడు
చేయి సాచినది పసిండికై—వాఁడు
రొక్క మెక్కడఁ దెచ్చు! మ్రొక్కినఁగాని
చిక్కని యొక కాసు జిక్క దా యూర—
జను లెల్లరకును నసహ్యమే—బసిడి
గనులఁజూడక యింటి కడప ద్రొక్కింప
దాగణికామాత—యత్యంత కుటిల
యాగని కోపంబుతోఁ గఱ్ఱ వచ్చు—
నెటు బాలుబోవక యింటి కేతెంచెఁ
బటపుటగాఁ జింత—పుండరీకుండు—
దిన్న యన్నంబును దెలియనేలేదు
గన్నమూసిన నిద్రగాఁ బట్టలేదు—
వెక్కి వెక్కిడ్చు యా వెలది—యిల్లాలు
ప్రక్కన నేలపైఁ బవళించినదియు—
హతచిత్తవృత్తి సాహిత్యకి—దలపోసి
సుతుఁగూర్చి—యొక మూల శోషిల్లినదియు
జ్ఞానకూపారంబు జహ్నుండు—గన్నుఁ
గోవల నఱమూసి—కుండు టోఁ ద్రోసి
వేయి తేకులతమ్మి విరియంగఁజేసి
పాయక పవనంపుఁ బట్టుబంధించి
వృత్తులగదిమి—యుద్వృత్తిఁబోనదిమి
చిత్తమేకాగ్రమై—చిత్తరువెనయ
ధ్యానించు చున్నాఁడు—దళితేంద్రనీల
మానితాకారు, రమాహృదాధారుఁ
గృపతుఁ గూడలి—దేవకీ తర్ణకంబు—
చవలుండు—నిద్దుర సాళించిలేచి
వంగికె యిలెలఁబారాడి—పడికి

కలమలబడి—యేమి గతిఁగానకుండఁ
జేతికందిన నాల్గు చెంబులు గొనుచు
పీతమర్యాదుండు వెలికిఁగుప్పించె—
భళిభళి యని మెచ్చెఁ బాపనిష్కుటము
సలినవనికి—వేశ్యాజనయాత్రి—
కొఱనెలతోసాటి—యఱనవ్వుదనికి
మెఱుఁగైన దనమోవి మెలఁత యందివ్వ
మదిరాఽమ సంధాన మదదిగ్ధుఁడగుచు
మదహస్తివలె వాఁడు మదవతిఁ బెనఁగె—
తెల తెలవాఱె—రోవెలఁది చిత్తరము
దులకింప మేల్కొల్పెఁ దొడలెచ్చరించి—
గణికాన ఖంపద స్తన పరీరంభ
మపవైభవాఽఽక్రాంత కనదురస్కుండ
వచ్చెనింటికి వాఁడు—వచ్చవనేమి!
రచ్చకెక్కినవాఁడు—రాకున్ననేమి!
ముగిసె భోజనమింక ముగియనిదేమి!
వగకాఁడు మఱిరెండు బాత్రముల్గొనుచుఁ
బయనమైనాఁడు—దుర్భరశోకదగ్ధ
భయపడి యొచ్చరింపఁగ—మాతృదేవి
యాపేఁత గమనింప నశ్లైయుండినది—
బోసరంబెక్కిన పుండరీకునకు
దివ దినంబును నిదే పనియయ్యె—వార
వనితయింటిని గూర్చి వలసగట్టినది—
సంసార—మీబాధ సైరింపలేక
మాంపలితమ్మహంమానమ్ముతోడఁ
దలమొల మెఱుఁగని తపయుని గుఱించి
పలికె నాతల్లి—యోభ్రష్ట, నాకడుపు
పుండుగాఁ బుట్టితి! పోనిమ్ము! పట్టి

దండుగ సీటుగాఁ దత్తఱపడుట—
గలధనంబుల నెల్లఁగాఁజేసెవాఁడ
వలయరుంధతి సాటియైన యాబేల
నగలన్నియును దుల్చి—తెగనమ్మినావు
తగవరి! యాసాని తడిముద్దు కొఱకుఁ—
గడుపునిండెనొ లేదొ గణికకు! నెత్తు
వడినవాఁడన్యుండు వరవుడమోఁ
ఱతపడలేదొ! సిరనితొల్గలేదొ!
పతిపత్ని పుణ్యంబు వందనే లేదొ!
తల్లిద్రొక్కియున్నట్టి యిరుగురువులకు
నరఁ యేయుపచారమందింపలేదు
తొనఁకనికుంద యీతోయలి—దాని
మనసేమి యౌవన్నమాటయేలేదు—
పరివారు—చెడినసీనరణిఁదర్కించి
పరిహాస మొనరింపబండవై సాని
ముండయాయెంగిలి మోవికై లజ్జ
ఖండించి జీవింపఁగాఁబాలుపడితి
వాసానికొంపనే యల్లాడరాదొ!
యాపు ఖోలికమాటికక్కడికిక్క-
డికిఁ జుట్టనేల!గానుకుఁగలపైన
వెకలివై మావంచవెదకి వచ్చెదవు—
మది మదిలో లేక మల్లాడు చెడిపె!
యదిగూడ సానినేయదుగఁగారాదొ!
కొంపలపై నిప్పుగూర్చుట దెలియు
సంపాదన మొనర్చుజాడలు దెలియు
మతిమాల్చువింతలొపందులు దెలియు
పతిసతుల కెడల్చు భంగులు దెలియు
బూకరింపులు—వింతబోకలు—మూతి

నాకుటలలవోక నాగరికతలు—
జీదరింపులు—వింతఎగ్గులునెగ్గు
లాదరింపులు ద్రోపులన్నవనవ్వ—
జళికింపు నెయ్యంబుతులకింపుఁ—గల్ల
తలకింపుఁ—గౌగిలింతలనింపుఁ దెలియఁ
దనజొల్లు విరజ గాఁదలఁచికాపున్న
తనవానికొక కానుదయ బెట్టి యొఁగు
మెలపెఱుంగదొ! మొఱనొచ్చులదీవి
వెలపొత్తి! యిఁకనేలవేకారపీకు!
ప్రతిదినంబొక్కొక్కపాత్రగా—దాని
వాతఁబెట్టిన నింకప్రదుకేదిమాకు!
నావుఁడు కనులెఱ్ఱనై గోపభరము
గావఁగలేక చిక్కఁగనవ్వి—చేత
నదలించి పుతుఁడిట్లు బెదరించె—మేలు!
పదరనిమ్మ నియోర్పుబాటింపనింత
వఱకువచ్చితివా! యెవ్వరిపొత్తులివ్వి?
నెఱిగాఁగఁబల్కుము—నేబుట్టలేదొ
మీయింటపుతుఁడుగా—నేక్రియనైన
జేయుదు, నేవాఁడుపెప్ప వలంతి?
వినుచుండె జహ్నుండు విగతవివేకుఁ
డనయుండు—దవయుండు జననితోనాడు
బెడిదంబు, లాతనియెడఁదటిలినది
యడజడి భరమైన దామహాయోగి
యొకనిముసంబైన నూరటనొంది
యిఁకనిల్వఁ జాలఁడాయింట—పాత్యకిని?
గాంచివచించె నెక్కడిప్పిపీకు!
పంచాస్త్రసర్పదుర్భర విషాగ్నులకు
మందున్నదే? పట్టిమమకారమునకుఁ

ఱందిలపడిచెప్పు చెప్పు—యేఫలము
మూటగట్టితి? రమ్ము బోదము! వయసు
దాటిననేటి బంధమ్ములు మనకు!
కొడుకుగొడుకటంచాఁగుమిలెదవేటి
కొడుకు! దుష్టుండు నీ కడుపునే దఱిగె—
నేనింకగడెయైన నిల్వఁగాలేను
మానంబుదఱికిన మనణమీయంట
గాక—మోక్షమృతరాశి—సంకటవి
నాశనంబులకెల్ల నదుముగట్టినది—
యాశ్వాసమూర్తియా విశ్వనాథుండు
విశ్వసించినవారి వెన్నుబలంబు
నేఁబోవ నిశ్చయించితి—వచ్చితేని
నా బుద్ధివిని రమ్ము—నగుబాటుగాక
నీవు రాకున్న నేనేబయనింతుఁ
ద్రోవబట్టిన సర్వమావిశ్వనాథు
భారమే—యాకొంపఁబట్టెదుకూడు
నేరను భుజియింప—నీరంబునైన నేఁ
ద్రావనుసుమ్ము దధ్యంబు తధ్యంబు
నావినిసుతుఁడు దిన్నఁగనవ్వి—లగ్న
మెప్పుడుంచితివనె—నింకేమియెడఁద
నిప్పులుగ్రుమ్మరించిన యట్టులయ్యె
జనకున కిప్పుడే యని యల్లుదాకెఁ
గనుఁగవ దడిగాఁగ మనసెల్ల మండి
నుఁసుఁగా ఉష్ణ దపమెత్తికొనుచు
బుసకొట్టె వేడిగాఁ బుండరీకుండు—
దనతండ్రి విడిపోవు తలఁపును గూడ
మనసున కంటించికొనక హాస్యంబు
వలపు సూమని గాంచి, జల జల రాల

నలిలంబు రెండు గన్నులమందు-హృదయ
మున వేయి భావముల్ ముప్పిరి గొనఁగ
జనని సాత్యకి యిల్లు బనవె సర్పంబుఁ
బెంచినట్లయ్యె నీ పెంపక మింత
వంచించునే నన్నుఁ బరమేశ్వరుండు!
తెలుపార నెత్తిన దీపమై కులము
వెలిగించుఁ గొడుకంచుఁ దలఁపులు బూచి
నేలపై నడువంగనీక రేవగలు
నాలరి! యీ వత్సమందె బెంచితిని
ఫలితవృక్షముఁ గూల్పఁ బాలవు పాం
వలెఁగద పాని నా భావవృక్షమ్ము
నిలువునఁ గూల్చిన దలఁత లే దింక!
వెలయాలిపంచనే పే యేండ్లు సేవ
పలుపుమ చదివిన చదువుఁ బండించి—
తొలఁగెద మీ నాటితో మేము కొడుక!
యని కోడలిని జూచి యాయూస మొదవి
కనుదోయిఁదుడిచి చిక్కని ముద్దుపెట్టి
చెక్కిలిపై నేమి చెప్పంగరాక
వెక్కి వెక్కేడ్చి యోవెలఁది నన్నెంత
దిట్టికొందువొ! యిట్టి కట్టడి మగనిఁ
గట్టిపోయినది రాత్రయంచు దీన
నలినాక్షి! దోసమ్ము వాది లేదమ్మ!
గలనైన నీసమ్మ కళఁ గల్గువాఁడు
జదివినవాఁడు వంశపు వెల్గనిలుపు
నెదగలవాఁడు దూపది కెడురూప
సంపదగలఁ, దనూదానమాచార
సంపదఁజెడనీని చతురుండటంచుఁ
దలపోసి వాఁడ మ దామోదరునకుఁ

గలికి! నీవాక లక్ష్మివలె నుండఁదగుదు
వని చేసితిమి నేటికైన నిక్కముగ
వనిత! నీవేమొ మా పాలి శ్రీదేవి—
తనయుండుగాలేదు దామోదరుండు—
కొవరేది నా మోము పుచ్చిపోయినది
యింక నిల్వఁగాదువే! యెలనాఁగ నాకు
సుఖ దుఃఖములకైన సుకృతంబుకైనఁ
చిత్తశాంతికినైనఁ జెలిమికినైన
హత్తిన దైవమైనట్టి మగండె
పోవుచున్నాఁడట! పూబోఁడి! యెట్టి
వానితో నీయింట నే వసియింతు?
పదెదూడు నీ మగండావంతయైనఁ
గొదయున్నదే! వాని, కెదురేగి తండ్రి!
దుడుకు మన్నింపు మీతోయంబు ముందు
వడవడిలో సంతనయము దగ్గింప
వని పల్కఁగారాదొ! యరవిందములకు
వసఁగులై వట్టి యాతని పాదములకుఁ
బ్రణమిల్లఁగారాదొ! పాపమో! బాష్ప
కణములఁ జరణముల్గడుగఁగారాదొ!
తండ్రికి వందింపఁ దనయుండు దోస
మండ్రె! యెవ్వారైన వసిపీతలావ!
వసీసురుండుగా భువిఁబుట్టి-వెల్గు
లవహరించిన యట్టిఁడై —చదువెల్లఁ
జవిటిలోవి త్తిన చంధమైపోవఁ
బవలునరేలు—రూపాణివ పాద
జలజమ్ములందు న త్తమొనర్చి మ త్త
మలినీమీఁటిన దోసమందురే గాని!
లలితాంగి! వాని వాలకము జూడమ్మ!

కలువోలె మొకయద్దుఁ గదలకున్నాఁడు—
వాఁడేలఁ గదలులే! వానిఁ బెంచినది
కోడల! యీ యిరు గురువులు గారు—
పాలఁబడ్డట్టిదే పరమాన్న మమ్మ!
పాలవంటివి రెండు వంశమ్ములమ్మ!
పుట్టినింటికిఁబోలె మెట్టినింటికిని
జెట్టరానివ్వత సేవింపు మమ్మ!
యాడుజన్మముకన్న నడవిలోఁ బుట్టఁ
గూడును జెట్టుగాఁ గొదలేదటంచుఁ
బలుకుదురే గాని—కలకంఠి లక్ష్మి
యిలుదీర్ప నడినార్ప నిఁగ వేఱులేదు—
మగవాఁడు మగువతో మనుజుఁడై తిరుగు
మగువ వోలనిదైన మగనిదే బ్రదుకు?
చలిది నేఁతనుబోలు సౌఖ్యముల్నమ్మి
కలవంటి యీ పుట్టుకల నమ్మి—మగని
నాఱు దూఱును సేయునట్టి వారలకుఁ
దీఱునే! పాపంబు! తీపారుబోఁడి!
వాఁడు పాలసుఁడంచు వానిపైఁ గిన్క
గూడి నీ ధర్మంబు గోల్పోకుమమ్మ!
ధర్మంబు—పుణ్యసాధనము—జీవితపు
మర్మంబు—దీని నేమార కేయమ్మ!
యిచ్చి పుచ్చుకొనంగ నింతి! బేహరువా!
యచ్చంపు ధర్మమాధ్యాత్మికంబమ్మ!
యెన్నాళ్ళిటు నటియించులే వాఁడు!
తిన్ననఁబడు—నోర్పుదింప కేయమ్మ!
యొక రెగ్గు సేసిన నొకరైనఁ గాని
కొఱకింపకే—నద్దుకోవలెనమ్మ!
యెదారి యన్నచోఁ గోదారియంచు

సాధింపనింక సంసారమేమమ్మ!
బ్రదుకఁ జూపదుగాని—పాదైన—జగతి
'యదె! యదె!' యని నవ్వులాడునో యమ్మ!
మంచిదానివి! నీవు—మమత పుట్టించి
పెంచి—భర్తయెడంద నొంచికోవమ్మ!
యనుచున్నదింక సాత్వికి—జహ్నుఁడపుడె
యనువుగాదంచు దేహళి దాటినాఁడు—
దడవేమిలేదు సాత్వికికి—వేయార్లు
నుడువులు—మదిలోనె యడఁగించికొన్న
దంతమామకు ప్రొక్కె-నతివ—బాష్పాపు
దంతురితములు నేత్రములతోఁ జూచి—
గంగాతరంగ రింఖజ్జటా జూట
సంగతుండైన యీశ్వరుఁబోలు జహ్ను
వనె నిట్లుఁ గోడలా! యారాటమేల!
వనద్రవణంబులు వఱుగొని కురియుఁ
గురియునే! యేప్రొద్దు! గుదికిలఁబడక
మఱునాటి కాకాశమార్గ మచ్ఛమ్మ
గాదో! లేయెండదారాదో! శైత్యమ్మ
బోదో! కాలానమార్పులు సాజమమ్మ!
యొక కంచుకముపీడ—నొకటిఁ జేకొను
కకుదమైనట్టి యీ కాల నాగమ్ము—
వచ్చునెన్నడో మేలు—వనరకు మింక
వచ్చెదనేఁ బోయి—వంశ గౌరవము
ప్రాణంబుగా నెంచి—పద్మయుఁబోలె
మా నోము ఫలియించి—మగువలకెల్లఁ
దలకట్టుగా నిల్చి యిలుఁదీర్పవమ్మ!
కలిమిలేముల మదిఁ గలఁగకుమమ్మ!
అత్తగారికి ప్రొక్కె-నతివ—యుప్పొంగి

యుత్తలపా టామె—యువిదకై వట్టి
శిరము మూర్కొని యంకపీఠి గదించి
కరమర్థి వాలారుఁ గనులలోఁ జూచి
తన దుఃఖమును మ్రింగికొని—చిబుకంబు
మనసారఁ దడవి—చెంపల ముద్దువెట్టి
రణములో వెన్కఁకు రాఁకుమమ్మందె
తమగల్గిపోవు పీరునిపోలె—రాజ
దండనంబునకింత తత్తఱపడక
దండి ధైర్యముతోడఁ దడయక యేగు
ధీరునిఁబోల్కి సంసార గౌరవము
వీరనారిగ నిల్పి వెలయింపవమ్మ
యని పల్కి నడచె సాత్యకి, జహ్నుఁ దగ్ర
మునఁ బోవ నందీశ్వరుని తోడులేని
హరుఁడుగా—నా కోడ లావు విధావ
నఱచిన దవళమై—యవనిపైఁ ద్రెళ్ళి—
యే శోకమునఁ బ్రేమలేచెనో! బుండ
రీకుని కన్నుల నాఁకట్టె జలము
మలచిన ఱాతిలోఁ బొలసెనో! యూర్పు!
వెఱచమొగము దన్నె వేడి నిట్టూర్పు—
గాని యుద్ధమువోయి కాదంచు వారిఁ
దానయి గొనివచ్చు ధైర్యమ్ము లేదు—
మనసులో నిలు గట్టికొనిన రోవెలఁది
తొణకునవ్వుల నావు త్రోవమే లేదు
కరుణ మిక్కుటమయ్యెఁ గాంతపై—గాని
యరుదార నోదార్చు నర్మిలి లేదు—
యఱకొఱగాఁ బుట్టె వలకేమొ గాని
యఱలేక దుర్వృత్తు లణఁగింపలేఁడు
గవముఁ బడుచు నేకాంతంబుఁజేరెఁ

పోవ పోవ మతి దప్పి పుండరీకుండు—
మగఁడు పోయినతోనె మగనాలు గనుల
నెగచిన బాష్పమ్ము లెగఁజిమ్మికొనుచు
వారు పోయినయట్టి దారులే చూచు
దారని శోకాన నసురుసు రనుచుఁ
దలపోయుచుండెఁ గన్నులమీద దూగు
నలకల మఱి మఱి యవలఁబోఁ ద్రోచి—
ముందేగె జహ్నుండు—ముక్కన్ను లేని—
నందీశ్వరుఁడు లేని—నానా ప్రమథులు
లేని—జటా జూట లీలావిభూతి
లేని గిరీశుండు—మౌనాఽతి దీన
వదనుఁడై-చలనంబు లదుకక—గుఱుతు
వదలక—కీసంత ప్రదులక—జాఱు-
వడక—కీడ్పడక—తప్పక—తాఱువోక
వడు వడు వగ్గక—వలి వలి గాక
పులుగడిగిన ముత్తెములు నిట్టచూపు
లొలయంగఁ బొదవు తెప్పలమండి బొంగి
భ్రూమధ్యమున యందుఁ బొలఁతి సాత్యకియు
నా మహనీయుని యండనే నడచె
నడవకేలుండు? నామ్నాయ మాతండు
నడలని యాచార సరణి యాదేవి—
క్రతుమూర్తి యాతండు—గ్రతువునకైన
తత ధర్మవర్తిత దక్షిణ యాపె—
జగదలంకారంబు చంద్రుఁ డాతండు
జగదేకసుందరి చంద్రిక యాపె—
హరుఁబాప్ప ననపైన యరవిరి యాతఁ
దరికట్టు వచ్చంపు నడితావి యాపె
యింద్రాదులనుగూడ నెకసక్కె మాడు

నింద్రియంబులు వాహానీశ్వరు లెగ్గిరల
విషయంబుల జ్ఞానముష్ఠతముల్ గర్వ
రచితంబుతో సైన్య మెవరేగి రాఁగఁ
గందర్పుఁ దమ పెద్దగాఁ జేసికొనుచు
మందులై యార్వురు మానవాధిపులు
తనపైని కెత్తినఁ దనివోని శౌర్య
మున వీర కేదారమును గట్టి యెఱుక
యను ఖడ్గమును బట్టి మునుము జేపట్టి
వినతుల విదళించు విమలవైరాగ్య
దివ్యసింహాసనాధీశ్వరుం డాతఁ
డవ్యయమోక్ష మహానందమాపె
యూరిలో నున్నట్టివారు దిగ్భ్రాంతు
లైరి దామేమని యనఁగఁ వలారు!
పుండరీకునితోడఁ జండించి వీది
దుండగమ్మని పల్కు దొర యెవ్వఁడుండు!
వాఁడు సామాన్యుఁడా! వనజాక్షు కరుణ
గూడి జన్మం బెత్తికొన్న మర్త్యుండు
యాతని చదువేమి యలఁతియా? శాస్త్ర
జాతమ్ము వానిచే సాఁగు బొంగరము—
వాని కళాప్రీతి వాని వైదగ్ధ్య
మూనిన నైపుణ్య మానిన రసిక
తాగుణం బెవ్వారు దవ మొవరించి
యే గాని పొందఁగా నిల నశక్యంబు—
కలిగిన ఫలమేమి కడసాని మఱఁగి
యెలమిన గుణమెల్ల నిల్లిగ్గులింకె—
నరగదష్టుని మేన నున్న శోణితము
నరియయ్యెఁ బదివిన చదువెల్ల గూడ—
తీగెలు పోగలై సాఁగిన దృష్టి

పూగముల్ కడకెల్లొ బోరినజ్జగించి—
మనసునఁ బెనఁగొన్న మమతను గోఁ
కొనకొని పుండరీకుని ధర్మపత్ని—
తఱుమ—వెన్నున దూలి తుంపుఱ్ఱు లాఁద
నటుగొను చలియింప—నటు నిటు దూఁగఁ
బయ్యెద—చెక్కిళ్ళపై జాలువాఱు
మయ్యేఱులై బాష్పములు—చూర్ణకుంత
లములు నెన్నుదుటిపై లాస్యమ్ము లాఁడఁ
గొనరొందుచున్న కుంకుమము జలింపఁ
బన్నీరు చిలికిన పద్మమ్ముపోలెఁ
జిన్నారి వదనంబు జెమరించు చుండ—
వరగవు పెనయాడ్చినట్టి యద్దములఁ
దొరయఁగ బోలముల్—ధూళిప్లుతములు—
కళలనేదినదొక్క కళగాఁగ—మంచు
నెలకొన్న కమలమ్ము వలెఁ దోఁచి—లేచి—
తలచుటూర్పులు మోవి దందడింపంగ
కరరుహంబులు మోడ్చి కలికి మ్రొక్కినది
యుత్తమాపలు చన్న యట్టి దిక్కునకుఁ—
జిత్తంబు బాయి పేఁకొని—వెద్దిరిఁగి
జవ్వాది యుడివిన జవ్వాదిపిల్లి
మువ్వంబు దఱికిన మాధవీవ్రతతి
శృతిలేని గానమ్ము మతిలేని రక్తి
తతి గూడు త్యాగమ్ము తలఁగైన భక్తి
కడిలేని సుమము చక్కని చాయ లేని
గడితంపు వలువ ధిక్కారవిమ్లాన
మైన వడంత పై యాత్మసౌభాగ్య
మానని కృతి దీనమై పుండరీకు
పతి-జీవరత్నము చలియించినట్లు

పతి నెద్దు నింటిలోపలికిఁ బోయినది
నడచుచున్నాఁడు జహ్నుఁడు నీడవోలె
నడచుచున్నది యాత్మనాథుని బడిని
ధర్మంబువట్టి సాత్యకి హృదయంపు
మర్మముల్దన్నిన మమతఁ బోఁ ద్రోసి
తరము గావట్టి తుత్తులెల్ల విడచి
పరమాత్ము వెనువెంటఁ బడఁ బాయుభక్తి
భావమూర్ఛితుఁడైన జనుఁడట్లు మంత
దోపక తన చేయు దుడుకుతనంబు-
కడ పాని చూపు చక్కానిగా సుతుఁడు
పడిఁ బోవుచుండె నీ భవవార్ధిఁ బడుచు
తల్లిదండ్రుల పీడ దలఁగిన కతలు
చల్లఁగా విని వార జలజాక్షి దాని
యుల్లాసమున కింత యెల్లయే లేదు
కొల్ల దక్కె నటంచుఁ గులుకులు చెలుకు
లల్లికొనఁగ మాయలబూమెలాచి
కల్లనవ్వులు నవ్వి కరిగొన్న వినము
కపటమోహము గుప్ప కనులు దేలించి
నిపుణంబు గాఁగ వాని వసంది యెల్లఁ
గరగించి యొక సాకు గనిపెట్టి వాని
బరిభవింపఁగ నుండెఁ బాపంబు పొడవు
సాత్యకి జహ్నులు శమదమయుతులు
మత్యుపహాత చంద్రమఃకోటిభూష
ణులు నిర్గతాశులు నలలితభక్తి
ఫలిత వివేకసంపత్ప్రీణితాత్రి
తులు దమ మెట్టిన యిలయెల్లఁ బంట
లొలయించి పున్నెంబు-లొలికించి కరుణ-
వార వాణిభవద్భవాంల వృకౌఘ

దూరిత లోక సంచారముల్ ఘూర్ణ
రతోప్రత్రి నేత్ర నిర్యద్వహ్ని చిటచి
ట త్పాదపములు హరాదుచ్చలత్త
రఝుఝుభితముల్ తరసదృప్తవంచ
కాక్షీణరవసమాహారముల్ ఎంహ
ఖరనఖరాగ్ర విక్షత జరద్దంతి
శిర ఆత్తమౌక్తి కాభరణముల్ ప్రస్త
రప్రసవాటి సౌరభ భరాకృష్ట
విప్రయాళ్యద్విషద్విపులవిషాణ
నిగ్రహోద్భిన్న ధ్వనిస్యూతముల్, స
మగ్రజాగ్రన్మదోన్మత్తమాతంగ
తుండ ఖండిత చండ కాండ శాఖాప్ర
కాండ ద్రుతండ ప్రకల్పితోత్తుంగ
శైలభ్రమమ్ములు చకచకన్మహవ
పీలాటివేల దృగ్జాలజాలక వి
హాయన చంక్రమద్ధరిణముల్, భీక
రాయత తమలేలిహానముల్ గహన
ముల దాటి జలచండిలనదుల్దాటి
మల లుత్తరించి పల్లెలనుదరించి
జగదద్భుతాఖండ శర్మైకగేహ
నగరముల్వీక్షించి నానావిధములు
పొలవంబు గల బేడి వలపీటు—దాటు
లలిత కటాక్షజాలంబునై పొదల—
జలపక్షికల కల కల నినాదములు
కలహంట లులియు మేఖలలీరు గాఁగ—
వాగుబ్బు గొప్ప కల్హారముల్—కమల
ప్రేగైన కుచములరీతి వటింప
కవియ మూఁగిన బలాకావళుల్—తెల్వి

తవరైన నవ్వులకరదులై వెలయ—
మధుదిగ్ధ మత్తబంభర వినాదములు
మదనాజ్ఞాతికయ లసన్మణితముల్గాఁగ—
పాలు పీరమ్ములు పట్టున పఱువ
మాటొడ్డి స్రవియించు మదధార గాఁగ—
నెలతాల్పు కంట వెన్నెల ఉదయింపఁ
దలఁపు దువాళించు తరళాయతాక్షి
రేవాతరంగిణి సేవించి—యాపై
పావనంబులగు నంతస్సుల నాఁడి—
సంధ్యాకషాయఖాస్వన్మందహాస
వింధ్యవాసిని భక్తి వెలయ నుతించి
వెయినామములవాఁడు ప్రేఁతలతోడ
మెయికొని చిట్టంట్లు మెఱయించినట్టి
నేలలు జూచి—గోపాలబాలకుని
కొలించికొనుచు—నేవో యూహ లల్లి
కొనుచుఁ, బాలిక పాఱు—తూర్ణ చెలువ
దిననాథ తనుజాత దీవెన లంది—
తక్కినక్షేత్రముల్దరిసించికొనుచు
నక్కమలాక్షు మాహాత్మ్యముల్—పులక
లొలయింప—నతము కతలు చెప్పుకొనుచుఁ
దలఁపుల మఱచి యధ్వశ్రమంబెల్ల—
యన్నపూర్ణాదేవి—యఖిలైకమాత
గన్నని సుంగులుగాఁ జూచి—తాప
సులకుఁ బీయూషభిక్షలు పెట్టు నెచట—
వల భగీరథుని పుణ్యమ్ముల పంట
మధుసూదమని పాద మధుపైన దేవి
విధుశేఖరుని శిరోవీధియ నింట
వెలయు రాయంచ—పాపులకెల్ల రక్ష

నలినాక్షి దివిజ గంగ నిరంతరమ్ము
గలిగెఁ బుణ్యంబని కాపుండు నెచట—
కలిమలసంత్రాసకరమైన యట్టి
గౌరీమనోహరు గాదిలిసాని
వారణాసీపురిఁ జేరిరి వారు—
పుండరీకుఁడు దినంబును దప్పకుండ
గండఁడై—యా వారకాంతాకటాక్ష
ములకు జీవము లమ్మి ములుచయై తిరిగె—
చెలువపదమ్ములు జేతితో నెత్తి
యంకాన ధరియించి యలసాలసముగ
బంక కొనర్చు లాక్షారసమ్ము—
లలిత కపోలతలమ్ముపై తూలి
కలఁగొని చిత్రకమ్ములు లిఖియించు—
నా నెత్తి కుంకుమ కర్దంబు నిలుపు
వానిన కలు ద్రావు నాహా! యటంచుఁ—
గలికి కన్నులయందుఁ గాటుక నలఁదు
జిలుఁగుఁగ్రొవ్వెదకుఁ గంపుల పూలు ముడుచుఁ
గనుబొమ్మలందుఁ జిక్కని నవ్వు జూచి
మన ముబ్బి మేలు జన్మంబంచుఁ దలఁచు—
దానిమొగంపు విస్తరమె సూయాలు
మైనది వాని మహానందమునకు—
వాని నెలంత యొవ్వలవము కాంతి
గావదు—జన్మంబె కన్నీటిజాలు—
అడవిఁ గాచిన వెన్నెలయ్యె జవ్వనము
ముదికాఁడు వలకందు పుండరీకుండు—
అన్నంబు వడ్డించునప్పుడే గాని
కన్నారఁ జూడండు—కసిగాటు గుడుచు—
[illegible]వ్వైన నవ్వండు నవ్వినన్నైన

తవ్విన తల పూన్చి తఎదిగా నవ్వె—
పలుకరించిన ప్రతి పలుకందు—బాల
యలంతమై యొకసారి యుఎమాట పలుకు
తరళాక్షి యూర్పుల పఱవయ్యె—తుఱుము
విరుల క్రొత్తావికి వీడుకోలయ్యె—
ఎలనాఁగ పొరాడు కలయయ్యె—కనులు
కలఁత నిద్దురకైన నలవడవయ్యె—
పెలుకుఱు బొమ్మంచు పెదవులపైన
కలికినవ్వులు సుద్దె గండవడంబు—
అలరు తంత్రుల వీణె మఱచిన పోన్ను
జలపోసనపు వీణెదాయగా—మగని
కరపద్మముల వాడఁగానైన పగలు
కఱతయాటరిచేతఁ గరకరలయ్యె—
కారాకుఁబోలిన కడసానిదైన
యారజంబే తలిరాకుగా నయ్యె—
తలిరాకుఁ బోలిన తనదు ప్రాయంబు
కళలేని కారాకుగానయ్యె మగని—
కింక నెన్నాళ్ళు వేయించునో బ్రహ్మ
పంకేజముఖిఁ దీవ్రబాధానలమున!—
ఇటుఁ గొన్ని మాసంబు లేగిన—పావ
కుటిలాశయంబుల గూడు రోవెలఁది
పుండరీకునిధనమ్ములుగ్రిచ్చనంత
బండతనమ్మున బరులఁ గాంకించి
యుడి దేనె యుఱు పఎయదరని పూవుఁ
దొడరు తత్సంగతి తుదిత్రాలు వ్రాయ
పగచి తల్లికిఁ జెప్ప తెగఁబాడు మనుచు
పగపులు మలఁగించి—సొగసులు డించి
వానితో వర్తింప పలవనితంగి

తోన నింగితములఁ దోఁపఁ జేయుచును—
యింపులేపట్టి బిగింపుల—పట్టి
అంపుల—వెలిపొళగింపులతోడఁ
గాలంబు గడవన—బోలించి చూచి
జాలి బిట్టేర్చిన—బూలమ్మినట్టి
తావులనే కాష్ఠ త తివమ్ము వేళ
లే వచ్చునా! యంచు నింతలింతలుగ
కడిదప్పెఁ బుండరీకుఁడు—వారకాంత
మడివిన నుడువడు—ముడిపెట్టి నాలి
కనుబొమల్ వీక్షించుఁ గడు కఠోరముగ—
తనతోడ గడెయైన తానుఎంపదును—
వృకముఁ బోలిన యట్టి వేశ్యాసవిత్రి
యొకనాఁడు బాపని యొద్దిక యింక
చాలయ్యె' నని యోరి! పావానగాడ!
బోలింప నినువంటి పుణ్యుండు లేడు—
అడిగిన రొక్కమియ్యవుగాని—వలపు
ముదివడ నిరతంబు మూతి నాకెదవు!
పండిలేనిదె పేల్చు పడఁతిని బోలు
మిఎమిగుబ్బలది నీ వనపడు నేమి!
పామాడి! యిన్నాళ్ళు బ్రదికిపోయితివి
కామిని నీమీద కైపెక్కియుండి—
పో పొమ్ము! చాలు నీ పుణ్యంబు పండె
రేపటినుండి మా ప్రాపుఁ గోరకుము—
వచ్చినత్తెతివా! బాపడ నీవు
పెచ్చుకుండైన నీదె దోవ మంచుఁ
గనరి మాకిన—గుండె గడగడ వడకి
యనమింకి—నిట్టూర్పు లలమి—ధైర్యంబు
గిటగిటనై—వంత పుట పుట నగుచు

కటికగుండెది వారకాంత యా వైపు
తల చూపకుండిన—దన గోడు సుంత
దెలుపంగలేక—యుదీర్ణావమాన
దళితుఁడై—యిలు చేరి—దాని పల్వంత
నలజడి పడి—రాత్రి యటువచ్చి—మలయు
మలయ వాయువులకు మతి దప్పి—వేగు
బొలఁగనంతన రోయి వెలఁది గృహమ్ము
దరి జేర—వాకిటఁ దల నాన్చినట్టి
సరసీజముఖి—వాని జాడఁ బోలించి
మెఱుఁగు బోలిక యింటఁ జొరఁబాఱి తల్లి
నరసి కన్గొనిన—నది దయ్యమట్లు
దాపురించిన—ముఖద్వారంబునందె
యాపెదర్శనము ధైర్యము దూలపుచ్చ
గ్రుక్కిళుల్మ్రింగుచు—నక్కి త్తికొనుచు
నాక్కొక యడుగె వేయుచు వచ్చు—పుండ
రీకుని నది జూచి చీకొట్టనైన
నీకు ఎగ్గున్నదే! ని న్నటఁ జెప్ప
నో! రాకుమంచు! నేమో యిచ్చినట్టి
గారాబుదాశపై కడప ద్రొక్కెదవు
ఓ ఓయమ్మ! వచ్చితివా! పుట్టుబ్రుంగ
నా వద్దు జెల్లించి—నా నోటఁ బుక్కి-
లించిన కల్లు జిందించి నీ తలను
పంచల నున్నట్టి పెఱచలు నవ్వ
సాఁగనంపెదవంచుఁ జిందించి పలుక
మూగయై వాఁడూర్పు ముమ్మరమగుచు
వచ్చినత్రోవనే బట్టి గేహమ్ము
జొచ్చి—కోష్ణాశ్రువుల్ జొప్పిలు కండ్ల
నన్నంబు ముట్టక—కన్ను మూయకయు

వన్నువ తలపోఁత నా రాత్రి గడపె—
మఱునాఁడు వంత దెప్పరమయి—దాని
చరణంబులకు నమస్కారణం బొనర్చి
యైన నొక్కింతసే పాత్మసుఖమ్ము
బూనంగఁ దలఁచి దబ్బున గెంటి వచ్చు
నది చూచి గణిక యే యనుకంప దాకి
నదియొ చిత్తము—వాని యదవద గాంచి
తలవాకిటనె నిల్వఁ—దన తపస్సులకు
నెలవైన యా యింతి నెలమి వీక్షించి
యడుగులతోడ దురక్షరంబులను
దుడువుమన్నట్లుగాఁ దోయజనేత్రి
పదములఫాలంబు గదియించి మ్రొక్కి
గుదిగొను కన్నీరు గుప్ప—వెక్కెడ్చి
కై వట్టి దీనంబుగాఁ జూచి యూర్పు
లావటించి వచించె నల సాంగి! నేటి
కలరింపు లేవి పూవైతినో యేమ!
యొలికి బూడిద యయ్యెనా! వలపెల్ల
కలలెల్ల గడచెనో! కనకంబుఁ గమ్మ
వలచినట్లున్న నీ వాలకంబెల్ల
మన్నయ్యెనో నేఁడు మాయెద! పుడి
యున్న నే మనసో! యీ జన్నియ గొన్న
రాఁక్యమున కెన్ని రత్నమ్ములైన
పీసమ్ము సరివచ్చునా! వదికోర్చి
కులమమ్మి—యింట తోకులు తెక్కలించి
వెలకమ్మి—తల్లిదండ్రుల విసర్జించి—
యింక పేయని దేమి యింతి! నీ కొఱకు!
అంకించు నీ తెప్ప లవ్యయానంద
హై యున్న వాకు—నీ యతిపేల విరహ

మే యుర్వి పాదైన బాయ దోఁచె
వదలింపకే నన్ను వలఁతిగాఁ జూచి
మదిరాక్షి! నీ మృదుపదములకైన
లలిత లాక్షారసంబులు పేర్చుకొఱకుఁ
కొలువుకాఁడుగ నన్ను గూర్చుకో! యడన
మున బట్టమంచికో! పూవుబెత్తులను
తనికంపు పీడక—తనకలికొప్పు
నను గూర్చ నుంచికో! నవ్య లావణ్య
మునకు నేడుగడైన మొగమున బొట్టు
దీరిచికొనువేళ—నేరుగా ముకుర
మారజంబుగఁ బట్టు నట్టి నా సేవ
దిలకింపవే! రోయి వెలఁది! నిరాశఁ
గలుచైన నా యూర్పు గావంతగాని
తోపనివ్వను లెమ్మ'—తోడ్తోడఁ బలుకు
నా పుండరీకుని యుపదతనమ్ము
భావించి వేశ్యయు ఫక్కున నవ్వి
తావి తమ్మలమున దళుకారు పెదవి
విఱచి— శాస్త్రమ్ములు కడముట్ట నీది
మెఱుగాఱుబోడి చిత్తరపు మనస్సు
చదుపై తివిగాక—సానికి నొక్క-
మది యుండునా? యున్న మనికి సాఁగెడును!
వడి బాఱు జలమున కొడలెల్ల నోళ్ళు
కడిదిరూపాటీవ కొడలెల్ల మనసు
లొకమదితోఁ జూడ—నొక మదిఁ జూడ
దొక కంట జూచిన నొక కంటఁ జూడ
దది సర్వతోముఖమైనట్టి రక్తి
యది సర్వతోముఖమైన విరక్తి—
తళుకుఁ తన్నులఁ బట్టి తాళించు నవ్వు

పొలపంబు వలదు చూపులు—లేని మరులు
కన్నీరు విరహంబు కల్ల కోపంబు
సన్నిదంబులు—తాల్మి—ప్రతిమాటలాను
పడియపెట్టును మాకు భావసంతతులు—
విడి ముడి లేకున్న ప్రేమమ్ము లేదు—
వడిలేకున్నచోఁ బ్రద్యుమ్నునైన
గండిమాలయుఁ బోలెఁ గాల దన్నెదము—
 వీడింతవాఁడని—వీని ధనమ్ము
తోడ మనితిమని—కూడదు విడువ
నని —ధర్మశాస్త్రముల్ మనమున్న యితర
జనములకే మాకు మనసులున్న—
శిలలకుఁ బోలునే గిలిగింత లిడఁగఁ
దలయేరు గాక మీ ధర్మశాస్త్రములు
జాలిమాటలు గృతజ్ఞతలు మాయెడలఁ
దాకునే? మా జార ధర్మానపంపుఁ
బోక లే వేఱు—బో బొమ్ము వే రాకఁడు
నాకుఁ గైవసమయ్యె—నీకింక నిచటఁ
జోటు లే దింట నాటోటి—యెన్నాళ్ళ
శాటుక దిగజాఱు కన్నీటితోడ
కంకటిపై యిందు కళవోలెఁ బండి
యంకిలి గుడిచెనో! యా ధవళాక్షి
కై పట్టితివె గాని—కడ కొక్కసారి
భావించి సుకముల పట్టులంటితివా!
మవనరి! నీవు నా మనసు లెంచెదవు!
మనికితపాఁచేల మణులము—పండి
దొంటకెనా రమ్ము! చక్కెరమోవి నొసఁగి
యరసెద నొక్క మహారాజు బోలె!'
నావుడు దీన దీనంబులై—నీటి

ప్రోవులా కమలతోఁ బుండరీకుండు
తనవైపు జూచిన—దగదింక పీతి
యనునయ మందుఁ దా నాత్మలోఁ దలఁచి
పడుపుకత్తియ గొప్ప పనియున్న వారె
పడి జన్న—వెంటనే వచ్చెను వేశ్య
మాత సురాపానమదకలితాంగి—
యాలింప యింకేమి-యాడునో! వయము
భయమెఱుంగక యందుఁ బాముసు గన్న
తయివడి పడఁ బాతి కాముకుం దపట
జాతి-యింటికి వచ్చి-బోరన నేడ్చు
యూరార్పు లేక నిట్టూరుపుల్ గ్రుమ్మ
తను నమ్మి చెడితి నం చను మాయ మనసు
తనకను, నైన నద్దాని కూటమ్ము
రసకూటమను మదిరకు వాచె మోవి
వసపడు నెట్లని వవరు వవ్వాని
దురవస్థ జూచి-దుర్భరదుఃఖ మాచి
ధరణికి నెనయైన తరుణి యా భార్య
దరిఁ మాటాడించు ధైర్యమ్ము లేక
తెఱఁ గేది దోపక పొఱపుగాఁ దాల్చి
యల్లంత దూరంబువందుండి చూచు—
వల్లఁగాఁ బలుకరించఁగ నెంచు సేవ
వలుపంగ నెంచు నా జాల్మండు దాని
వల నొక్క-సారైన బఱపండు దృష్టి—
తనలోనె వాదించికొనునేమొ వాఁడు
తనలోనె భావించికొనునేమొ వాఁడు
తనలోనె యూరార్చికొనునేమొ వాఁడు
తనలోకమే ఖిన్నమయి-యున్న మన్న
కనులెత్తి వీక్షించి గందరువట్లు

కనులు దింపను గాని-కరము సాచండు
సలిలంబటన్న వెచ్చని యూర్పు గ్రమ్మి
చలియింపఁ గెమ్మోవి బాలు బా లం' చ
నిరసించు నగ వీడి నిర్నిమేషముగఁ
బరికించు రో హొత్రి బ్రదికియేగాని
దయ్యమై పట్టి సంతతము నవ్వాని
డయ్యించుచున్నది-డగరంపు గొంటు
గడచెను రెన్నాళ్ళు కడి యంటలేదు
తడగండ్ల పుండరీకుఁడు దాని వలను
బోవంగఁ దలఁచుఁ దాఁ బోయినన్నైన
కావరించినయట్టి గణికాపవిత్రి
పైఁబడునే యందుఁ బ్రాల్మాలు దాని
యాదలలో వింత యంజనంబున్న
దలపంబు పలుకు వేశ్య పురాకృతంబు
చెలిమి గతించిన కలయయ్యె పూత
పీరయ్యెఁ బండి తిండికిఁగూడ నింట
భారమైనది యెంత వనికత్తె గణిక!
ధనమూడ్చి తిన్నని తమపూడ్చి తనదు
మనికార్చి తెగడె నిర్మాల్యమ్ము వోలె—
కప్పురంబనదాడియుప్పు చేకొన్న
చొప్పున-ధర్మైకశోభిని గృహిణి
తనకుఁగానిది గాఁగ-తానేమొ వార
వనితాన్వయంగ్రాహబద్ధుఁడై గడపె—
అడిదప్పు దాయింతి యాత్మ ధర్మంబు
నెడఁదలో నీ భావ మెనసి చలించెఁ
బుండరీకుఁడు దన హొత్రి భాషింప
వందఁజేరిన శాల్మి వల్లటుఁ జూచె
తనయింటఁ బారాడు తరుణేందుధరుఁడు

జనకుండు గౌరికి నెనయైన తల్లి
యున్నదమని పోయి రోగ్గైన తాను
దిస్సవారఁగ నవ్వు దీర్చి మొగాన
బరిహసించుచె గాని-పాప! మందనుఁడు
పరమాత్ముఁడగు తండ్రి పాదముద్రలకు
నవఁగని యిల్లు-త్రెవ్వన హోరమట్టు
లమవు దవ్వనది యీ యనరు గవ్వనది
వాని మొగంబుపై వరి వరి విధుల
నాన బశ్చాత్తావ మాతఁడున్మాది—
నంజకెంజాయ పుష్కరమవ్వనట్లు
కంజాక్షి యా వారకాంత చిర్నగవు
భాసించు వాని భావనయందు వెంట
నీనడించి మరల్చ నెదవాఁడు మెఱుఁగు
నవ యున్న నేమి! పాషాణాన బండి—
మిప మిపలాడు నమ్మేని క్రొంబూఁత
లెసలారుఁదలఁపులో నెంతైన నేమి
వినమంటిన మధూళి యసువులు బాచు—
నా కొర్తి నయ్యాట లల దాని పలుకు
లాపెనఁకువలు స్వయంగ్రాహసుఖము
లెలగాలిపోలిక నలనల్లనంటుఁ
దలఁపుల లోన నాతఁడు దెప్పరిల్లు—
చూడలే దీ బాధ సుదతి నిట్టూర్పు
గూడఁగఁ బుల్క పుల్కన జూచు వాఁడు
బలుకరించునో యంచు వరితప్తచిత్తుఁ
దల వాఁడు నిడుదకన్నులనెత్తి పలుకఁ
దలఁపఁడు-ముందటి తన వికారములు
దలఁచి లజ్జానమాకలితుఁడై యుడువు
దాక్షిణ్యపూర్తి సదాచారమూర్తి

శ్రీక్షణునకు బోడు తెలివికి వీడు
తన తండ్రి యుస్సురుమని పోయినాఁడు
దనపుణ్యములు కావదగ్గం బొవర్చి
నెనరునఁ జెమటయే నెత్తురగా తల్లి
తన దౌష్ట్యగాథ-చూచిన చూడనట్లు
మూరిపోయెదు నది ముగ్ధచిత్తమున
మూరిపోవాత్సల్యము-నితాంతదుఃఖ
సలిలావగాహ కళ్మలమూర్తి దాన
వలపవోయినది-పూవులతోటవంటి
యిల్లు పాడిల్లుగా నిజుగురువులకుఁ
దల్లడంబునుగూర్చి తానేమొ మంచు
కుంచంబులకుఁ దెచ్చి కొల్వంగఁ బూను
కొంచెగాఁడునుబోలె కొమరుఁ బ్రాయంపు
వెలయాలి వలపేలఁ దలఁచె వీడెల్లఁ
గలతల నవ్వంగఁ గట్టెలు మోపెఁ
బూవు లమ్మినచోటనే-వాఁ దలఁగి
యావిద్య లన్నియు నారకూటమున
మాటిన మణులయ్యె మాటయు మనవు
నేటి పాలయ్యె నిం కెక్కడి బ్రదుకు!
తలపోత బెదరి కన్నులు మూయు వాఁడు
వలవలఁ దొరఁగు బాష్పములతో గౌరి
కెనయైన దన తల్లి యనువుగా నిలచి
ననవినట్టులు దోచు భ్రమల కన్దెఱచు——
ఖండేందుధరు నమగలమైన తండ్రి
యందను నిల్చి నీవా! యిట్లు చెడిపె
వైతివన్నట్లాను నా భావభరము
వాతలఁ ద్రోవ భార్యము జూచు వాఁడు
ఆమెకన్నులు ధర్మమా! యిది నీకు

పాహేను గద భార్య దర్చింపఁ బురుషు
వంగంబులో నట్టి నాకుఁ గన్గప్ప
భంగించి కామున్నపణచలకెల్ల
ఘంటాపథంబైన కడసానివెంట
నంటి ధర్మేతరంబైనట్టి సుఖము
ననుభవింపఁగ నన్న యటౌను వగలు
గొనసాఁగి పుండరీకుఁడు మోము హస్త
తలఫలకంబున నిలిపి పీరారు
తెలికన్నుగవలతో-తెక తెక నుదుకు
దినదినమ్మును గ్రొత్త తీరుగా నంత
మన మెరియించె చిక్కని వెలసాని
పైనున్న వలపెల్ల వలవల నయ్యె
దాని దుర్భావంబు దాని పేరాస
దాని టక్కులు దాని తతిగొన్న వగలు
కాని వాపులు దోచెఁ గవరఁగా-నపుడు
దనయాలి మేనియందము చందమెడఁదఁ
గనుపట్టఁ దొడఁగె నిక్కపు రూపుతోడ
గనుపెన యూడ్చి ప్రక్షాళితంబైన
నవరని ముకురంబున వలె—నా వెలఁది
పలికిన జాలు దెప్పరమైన తావి
కులుకు కస్తురిపిల్లె గోవ కరణి—
కెరలి యావిడ గటాక్షించిన జాలు
విరవాది కొట్లంబు విడిఁబమాడ్కి
యాపెక్షైదుటఁ బారాడిన జాలు
కైపెక్కి కార్మొగుల్ గదలాడినట్టు
లాపుండరీకున కాత్మనిష్ఠమ్ము
లేపున దులకించె నెల్ల భావములు—
తల్లిదండ్రులు లేక తన మనుగడకె

యొల్లఁబోయెను కాంతు లార్పులు పెదవి
పదను దలంగించెఁ బ్రతినిమేషమ్ము
ముదమేది పోరాడు పుండరీకునకు—
కోరి ముప్పదిమూఁడు కోట్ల దేవతలు
తారల్లి యఖండ దయఁబూని యంట
నిలచినగాని కన్నులనిండ దీవె
వలతోడ నడుగడ్డునను సుధా ధార
గురియించి వాత్సల్యభరము గుప్పించి
వెరవాఱఁ దనోన్నము ఎత్పదైవమునకు
సరియౌదురే! పూజ సలుపనేగాని
కరుణ జూపింపరు కలుగు నిర్జరులు—
పూజాదికమ్ముల బోరామి లేక
పాజంబుగా, దయాఽఽచరణుండు దండ్రి—
యరకాసు పేయని యట్టి నాకమ్ము
కరమర్థితో నిచ్చఁ గలరేమొ గాని—
మలినంబుగాని బ్రహ్మనందసుఖము
కొలఁదులే యివ్వంగఁ గోటి దేవతలు!
వారె వోచనియట్టి పరమ సుఖమ్ము
వేరుతురే! భక్తనివహంబు కిదగ!
జనకపాదుఁడు దన చరణపీఠేజ
జనిత ధరాధూళి చమరిన యంత
వదె వత్తు విదెవత్తు వమచఁ బేరెముగ
మది గణియించి బ్రహ్మానంద లక్ష్మి
ఎత్పభక్తుఁ డై వట్టి సుతుని గన్గొదుట
వతిపేఁ నిరతంబు పట్టువల్ ద్రొక్కు—
పదివేల యేడులు దాటిగాఁ బూని
మదిని గామాదుల మద మణఁగించి
యా త్రిమూర్తుల మెప్పులందుగా వంది

ధాత్రిని జరియించు ధర్మదేవతలు
పరమర్షు లశ్రాంతభావుఁడై తండ్రి
చరణముల్గడుగు నిశ్చల ధర్మమూర్తి
యగునట్టి సుతుఁడొక్కఁ డవనిపై గలుగ
నగుబాటు లేదంచు నా తపోమయుని
పరవుడ యొనరింత్రు బ్రహ్మదులెల్లఁ
గురియింత్రు వానపై గోటి వరమ్ము—
లేయుపాయమ్మున నేమి కోపమ్ము
బాయగిల్లగఁ జేసి పరదైవతముల
తాతపాదులఁదెచ్చి-దత్తావధాన
చేతస్కుడై సేవ జేసి తరింప
వలెనంచుఁ గాంక్షించె భావంబునందుఁ
బొలుపారఁ బుణ్యుండు పుండరీకుండు—
తనపత్ని వీక్షించి తరుణానురాగ
వినివాత చిత్తుఁడై విగళితాజ్ఞానుఁ
డా పుండరీకుఁ డిట్లనియె పొలంతి!
చేవడు మోక్షమ్ము సిద్ధాన్నమట్టి
తల్లిదండ్రుల సేవ నొల్లమి సేసి
యుల్లంబులోన విద్యుల్లతాచపల
మైనట్టి వెలయాలి యరులు చేపట్టి
ప్రాణమై నను గొల్చు పరమ పవిత్ర
మైన నీహృదయంబు నచ్చునవుచ్చి
కావనివాఁడనై కడగండ్లువోయి
తిని నేఁడు కడకు విచ్చినది యీ యెఱుక—
తనుమధ్య! యెటులైనఁ దలిదండ్రులింట
మఱివచ్చి-దేవిదేవరపోలెఁ దృప్తి
పలుపులైఁ బారాడవలె నంతవఱకు
నన్నమిందదు నాకుఁ గన్నెర్గి వారి

మన్నన గొనివత్తు మఱలి నే వత్తు
వారాణసీపురి వారుందు రంచు
ధీరహృదయ నీకుఁ దెలియునే గదవె
పోయివత్తునె! తాల్మి బూని యొకంత
పాయక యీ గృహవ్యవహార మెల్ల
పరిదిద్దుకొని-నాదు విరహంబు పైచి
పరమార్థ మెంచి-దెవ్వర మనకొనక
యుండుము ఎలుగుల నోర్చినా పెన్నొ
ఖండేందుఫాల! యీ కాపంత తాల్మి
ధరియించి వను దేర్చు వఱపేయ కనిన
నరవిరి బాగులై దరహాసభరము
పెదవి దొల్కాడ నవ్వేలఁది వచించె
సదమలభావ! నా సర్వంబు నీవు
నీయాన బాలింప నేర్చుటకన్న
నాయాన పుణ్యంబు నాకు వే తొద్ది!
యత్తమామల చరణాంబుజములకు
నత్తమిల్లెడుపుణ్యమదినాకుఁగలుగ
వలదందునే! భక్తివశుఁడౌచుఁగోర్కె-
లలరింపుగా నిచ్చు నబ్జ కోటీరు
మలిరూపుగాదె! మా మామయ్యగారు!
చలిమలకూతురే జగతికి దిగిన
చందంబు మీ తల్లి సందేహమేల!
ొందరగాఁ బోయి తోకొనిరండు
రల-నీయింట వారుందనైష్ఠ
'రికతోఁ బదికోట్ల దేవతలు
నతోడ మన్నారె-మమగడ సఫల
మతెందినట్లె సత్యంబుగాఁ జూడ
ఏవ వాతన్వంగి వలవదఁ జూచి

కమల సమ్మోదమ్ము గాలువ ల్గాఁగఁ
బుండరీకుఁడు దన రెండు బాహువుల
నిండుగా జాచి పెన్నిధిని గన్నట్లు
లిఱి కౌగిలించినఁ దరుణి మేనెల్ల
గిరికొన్న పులకలై గిలకిల నవ్వె—
నాపుండరీకుని యంగంబులెల్ల
నాబోయె నమృతంబువం దోలలాడి
తెలతెల్లవాఱె చీకటులెల్ల జాఱె
మలయమారుతయాన మధురిమల్ మీఱె
దెసలఁ దెల్వులు పేరె ననమెత్తి యొదలు
విస విస జాడించి బిరుసుగా వీల్గి
చాలింక మాన్మథ సంగరంబనుచుఁ
దాలిమివో ధర్మదారలు వట్టెఁ
కొక్కొరో కో! యని కుక్కుటవ్రజము—
దిక్కుడుంగమ్ములు దిగ్గురు మనఁగఁ
గంచు గీఁసగతి ఖగగణంబులును
మించి యెలుంగించె మింటిపై నేగ
దొరకొన్న దివరాజు వరదంబునందుఁ
గరదులు గొని వంటికలు మ్రోఁవట్లు—
కమ్మతావులు విచ్చెఁ దమకంబు హెచ్చెఁ
గ్రమ్మ తుమ్మెదలకుఁ' గడసారి గాఁగ
జీఁధాతు తాత్పర్య మొసగించి పంపఁ
గుఁగుంపులుగఁ గాముకులు మోవి సొబగు
గరువంబు పెడఁ గండ్లు గాటుక ల్పెదర
విరులు వీడంగఁ గ్రొవ్విదజాఱ నదియు
వందమై నడపాడె నవ్వరోగణము
చందమై వణ్యయోషాకదంబమ్ము—
బుద్ధి మఱ్పవయట్టి పుండరీకుండు

దద్దయు భక్తి సంధ్యావందనాది
క్రియలెల్లఁ దీర్చి పర్విన నిష్ఠ నింట
నయముగా వేదమంత్రములు వల్లించె—
శారదాకంకణస్వనములే-పదుపు
గూరెను బుండరీకుని గాత్రవీణ—
పుండరీకునిభార్య మోదబాష్పములు
నిండిన కనులతో నిజవిభుఁ జూచు
నా వొ_ల్తి వీక్షింపు నతఁడు ధర్మమ్ము
రూపె_త్తినట్లు నిరూపించి మార్పు—
లోహదండపురంబులోని జనమ్ము
దోహలితాశ్చర్యధూతమానసులు—
మాఱినాఁడీవంశమండనుండింకఁ
బూరించుఁ దపము సర్వజగమ్మునందు
నితనికోసము వేదవితతి కోటీర
వితతాంఘ్రియుగుఁడైన విష్ఠరశ్రవుఁడు
దమి మీఱ నూత్నవేషము దాల్చి భువన
కమనీయములు గ్రొత్త గాథలు గూర్చి
నిలుచుఁటో వైకుంఠనిలయంబు విడచి
తలడింప నఘము మధ్యమలోకమందు
నను దేవవాక్యంబు లభ్రంబునందు
ననుపమంబగు రీతి నా గుబ్బు గొనియె—
తండిరి విజ్ఞానధనదుని దేగఁ
బుండరీకుం డంతఁ బోవంగ నెంచి
చెలువకు బుద్ధులు చెప్పి-సాయంబు
పలుపంగఁ దగువారిఁ బిల్పించి నిలిపి
వేగవత్తు నటంచు వెలఁది మారార్చి
తాఁ గడుకొని, కొని, దారిబత్తెంబు—
నముతూలదివమున నటు ప్రయాణించె

జనకదర్శనభాగ్యసమ్మోదితమ్ము
మన మనుక్షణము పేరణము సూపంగ—
వనజాయతాక్షి-పావనవృత్తి మగని
తెన్నులే చూచుచుఁ గన్నుల విందఁ
గొన్నట్టి కోర్కెలై కోమలి యుండె—
పుణ్యంబు వండిన పుండరీకుండు
గణ్యతైర్థిక జనగ్రామంబుతోడ
దినమున కొక కొంత తెరువ నడచు
చును దారివెంటల శోభిల్లు సత్ర
ముల సేదదేరుచు-ముచ్చటించుచును
గొలఁది మాసములకుఁ గొఱ నెలతాల్పు
కైవల్య ధామంబు-భావనాతీత
మావిష్కృతానంద మస్తమితాత్మ
భవగర్వభారంబు ప్రమథమండితము
శివరూపమైనట్టి చిత్కళ వెలుఁగు
వారణాసీపుర ప్రాంతమ్ము చేరె—
నూరివెల్పల నున్న యొక సత్రమున
విడిసి దైవికకార్యవిధులెల్లఁ దీర్చి
కడుకొని యా రేయి గడపి యప్పటనె
బోదమటంచును బుద్ధి జనింప
సాదమొందఁగ శ్రమ-శయనించి యుండె
శయనించుచే గాని నరనకు రాదు
దయలేనిచ్ఛిద్ర నిశాంతమ్ముఁ గుపిత
మైన నాయక వలె సహరహ స్తప్త
మానసునకు నిద్ర కేనాటి వాఛ
యటనిసి దరిపె ఘూకావళీకంఠ
పరుషహుంకార విస్వానము ల్వెలుఁగె
బ్రహ్మరాక్షస వేదపారవ తరవ

జిహ్మగధ్వనులు చెచ్చెఱ పెచ్చు పెరిగె—
ప్రమథనాయక వీరభద్రాట్టహాస
ఘుమ ఘుమితము లయ్యెఁ గూలంకషములు-
చండీశతాండవోద్దండ వేతాళ
తండు తమ్మట వాద్యధంధణ ల్విరిసె
నాయవసరమున నల్లంత ఘోర
ప్రాయంబు వలిగిన పడఁతులు మూవు
రరుదెంచి రతి వికలాంగము లగ్గి—
కలుకుచూపులు కంఠకన్నులు కళలు
దళికిన పెదవులు తప్పెట మొగము
లిటిపన చెవులు గ్రిక్కిటిపన కురులు—
యల మృత్యుదేవి వాహ్యాళికై వెడలఁ
బెళపెళ నినదించు బిగువు నవ్వులను
పలఖండపూగవిభావితంబైన
ఫలితకీకస సుధాబంధురంబైన
కా శంఖధరియించు కలకలధ్వాన
చాలితాళలు నయనస్యలవంటి వారు
బండిచక్రమ్ములఁ బగటించు వారి
దండిచన్నులు-చిందు దంష్ట్రలు-కాల
పూరుషశంఖముల్ బోలు కంఠములు
దారుణ హాసముల్ ధైర్యమ్ము గలఁచు
జఘనకూటమ్ములు-నంతవాకిటల
విఘటించు నెదలు దా వీక్షించి పుండ
రీకుఁడు ధైర్యంబు ప్రదిలిన-వీఁక
వాకట్టి పూర్వపుణ్యములు గల్గినను
బ్రదుకు క ద్దీనాఁడు బాపన బాయు
వద వద లేటికంచెద నిశ్చయించి
గమనించు చుండె నా కాంతలు మూగు

రమిత మాలిన్యపీడాఽశక్యమైన
యాననంబులతోడ నల్లంత మున్న
మానితంబగు నొక్క మౌనియాశ్రమము
సేరుచు వినయసంశ్రితరీతిఁ మ్రొక్కి
దీరిచి రటమన్న దివ్యతాపసున
కాతఁడు మందహాసమ్ముతోడ
నాతతంబగు దయ నాశీర్వదించె
అంతట నా మూవు రత్యంత మోద
దంతురితాశయల్ దడయక యచటఁ
బరిచర్య లొనరింప దొరకొని రొకతె
పరక పేపట్టి యూడ్వఁ దొడంగె నొకతె
కడివల్చగందంపుఁ గలయంపిఁ జల్లె
నడుగక మూఁడవ యువిద యందంబు
లత్తమిల్లఁగ ముగ్గు లందందఁ దీర్చెఁ
జిత్తరువెనయంపఁ జేతిలో మెలఁపు
వారివికారముల్ వారింపఁబడియె
దారున నొక్క మంత్రముచేతఁ బోలె
నంతట నామూవు రతివ నవ్వులను
దంతురితములు బెదవులు గర్ణములఁ
జొరఁబాఱు గన్నులు బోగ చూపులను
గరమరుదైన మొగంబులు బటువు
లైనట్టి జఘనంబు లన్నువ నడుము
లా పీలమృదులకైశ్యములు సర్వాంగ
విస్తారి లావణ్య విభవంబు కాంతి
నిస్తులకుచముల పీరేజములకు
నన్నదమ్ములు వోనియట్టి పాదమ్ము
లన్ను గ్రమ్మించెడు నంచలఁ నడలు
నైదోప నెడఁద మహాశ్చర్యమునను

బూదోట వోలికఁ బులకింప వెంట
మొల్లమై భక్తి పట్రిల్లఁగా నొడలు
జల్లన బాష్పముల్ జల జల రాల
బుడ బుడ బరువెత్తి పుండరీకుండు
కడు వేగమున వారి యడుగుల శిరము
మోఁ-తాత్పర్యమ్ము సూఁ యాశ్చర్య
మో పుణ్యవతులార! యోరంత ప్రొద్దు
నుండి మీవృత్తంబు నల్లంబు పేర్చి
గండారపుం బొమ్మ కరణినై కంటి
నతి వికారములైన యాకృతు లిగ్గి
యతివలు వచ్చు టె ట్లింతలోపలనె
సురుచిరరూప సుందరు లగు టెట్టు!
లరుదయ్యె నమ్మ! మీ దైవవృత్తమ్ము
ధరణిపై నెవ్వాఱు జరియింపవచ్చు
తెఱఁగైన తెఱగంటి తెఱవలా! మీరు!
పరమేష్ఠి దివ్యభావన రూపమెత్తి
పరితృప్తి నడపాడు భంగులా! మీరు!
మదనుండు శాంబరీమంత్రమ్ముచేతఁ
బదను గూర్చినయట్టి ప్రమదలా! మీరు!
రతిదేవి మదనసంభ్రమహాసమునకుఁ
ప్రతికృతులైనట్టి పడుపులా! మీరు
శ్రీ విశ్వనాథుని చెంగట వెలఁగు
దీవియ లలవోక దివ్యరూపములు
ధరియించి మెలపాడు కరణులా! మీరు!
శరణులారా! నాకుఁ దగఁజెప్పరమ్మ!
యీ యాశ్రమంబేది! యిందుండునట్టి
యాయతకేశి దివ్యాఽభిధానంబు
దెలుపంగఁ గూడునో! దివ్యలా మీర

ళల మౌనిసేవ సేయఁగ హేతువేమి?
దేవతాప్రమదలౌ మీ వికారములు
ద్రోవంగఁ దా నెట్టి దొడ్డ తపమ్ము
వలిపెనో! యా యోగి తెలుపరేమమ్మ!
కలుముల చెలికి పెగ్గడిక త్తెలార!
యనవుడు నవ్వాని నఱగంట జూచి
తనుపారు దరహాసధాళధళ్యములు
క్రొమ్మరువులకాంతి గుస్తరింపంగఁ—
బ్రన్ననౌ చూపులు, పారాడు వాలు
గలజాలు బురుడింప కమ్రకపోల
తల కాంతి పగడాల తళుకులు చిమ్మ—
నెత్తమ్మి మొగడల పొత్తులౌ కుదురు
గుత్తంపుఁ జన్నులు గున గున లాడ
మూపురయం దొక్క ముద్దియ పలికె
కావరమాచి చిక్కని వంశగౌర
వము ద్రోచి యిల్లాలివలపుల రోసి
క్రమహీనమైనట్టి గణికావిలాస
ముల నాచి తల్లిదండ్రులఁ దెగఁ ద్రోసి
వలగాకిపై వట్టి బ్రాహ్మణబ్రువుఁడు!
యడగితిగాక మా యాత్మవృత్తంబు
నుడివెద వినుమిఁకనందియే గాని
తలఁగుము పావవర్తన మటు సూడు
మలసాలసాలోల చలితకటాక్ష
పరమ సుందరమూర్తి, ప్రణవల్లభునకు
నెరవాఱు నెచ్చెలి తరుణార్కదుహిత
శమనుసోదరి యాపె సరసాంగయష్టి
యమునా తరంగిణి యటువైపు గనుము
లలిత లజ్జాభంగదుఃఖితాపాంగి

వలనుగా బంగారువన్నె పుట్టంబు
గట్టిన యది హేమగర్భునికైన
పట్టంపురాణి భావాంబరాలోల
రసకళామూర్తి సరస్వతి యాపె—
తనుకు లే లింక సత్యము నేను గంగ—
మూఁడు లోకమ్ముల మ్రొక్కు లందంగఁ
గూడిన పావిత్ర్యగుణ మగ్గలించి
మా ముప్పరకునైన మాన్యుడౌ సమ్ము
ధీమహాత్ముం డిందుఁ దీరిన మౌని
ప్రతిదినమ్మును దమ పాపముల్దలఁగు
మతిబూని వేలాది మర్త్యులు మమ్ము
దరిసి తానములాడి తరలెదుదాన
భరియింప బరువైన వారిపాపములఁ
గూరుచు మా కిట్టి ఘోర రూపమ్ము—
లారూపముల బాఁచి యచ్చంబులైన
మారూపములఁ జెంద మౌనియాశ్రమము
సేరి యీ సేవలు సేతుము మేము—
పోయావత్తుము నీదు పూర్వపుణ్యమున
గాయత మాదు రూపమ్ములు జూడఁ
గంటి వటంచు నా కాంతలు కమరు
గంటలు మ్రోయంగ కరకుశేశయము
లందుఁ గంకణము లానందలాస్యంబు
జిందింపఁ బెదవులఁ జిఱునవ్వు లొలుక
యులవోక నేగు రాయంచలదైన
చెలువంబు గులుకఁ, బుష్పితము లైవట్టి
జంగమలతలట్లు సాఁగిపోయినను—
పొంగులుపో భక్తి పుండరీకుండు
కరములు మోడ్చి యా కాంతలు చన్న

హరిదంతరంబుల కటు నంజలించి
కన్నుల నానంద కమలంబు లుబుక
దిన్నఁగా నరుదెంచి తెలవాఱువెనుక
నా మౌని దరిసించి-యాతని వృత్త
మేమొ! యెఱుంగ నూహించుచు తల్ప
మున మేను పేర్చి యుండిన నంతలోన
మనములు జిగురింప మాలేయ గంధ
వాహముల్ వెదచల్లె-పరితస్సుగంధ
దోహలై లా రణోధూళిచయంబు
చూడఁ జూడఁగఁ దోచె సూర్యుండు జగతి
చూడంబుపై నొక్క పూవకంబట్లు
ప్రొద్దువోవక మున్నఁ బుండరీకుండు
దద్దయునాసక్తిఁ దల్పంబువిడచి
కాలకృత్యంబులు గడువడిదీర్చి
వేగాను గుణసాంధ్య విధియొనరించి
శరదిందు కోటీరచంద్రికాస్తబక
పరిహృతభక్త తాపమహాగదునకు
గౌరీ ధవునకు-నిష్కలుషమౌభక్తి
పేరెముల్వారంగ వినతు లొనర్చి
మునియాశ్రమముపేరి-ముక్తిసుఖమ్ము
గానకాని కరిగట్టు కొన్నట్టులున్న
యా మహాతుని గాంచి యఞ్జలియందు
తామరతంపరై తనువునయందు
వినయంబుదట్టాడ విధియుతంబుగను
దనగోత్ర మెఱిఁగించి తలవంచిమ్రొక్కి
నిలచిన నామౌని యెలనవ్వుగనుల
నిలువంగవీక్షించి వెలయాలి వలపు
గడచెనా? ఎఱుఁగఁగడగంటఁజూడఁ

కాడమె నాచిత్తంబు? పుణ్యంపుఁ ద్రోవ
పతితోడి సంగతి సహ్యమయ్యెనా? వి
తతవిద్యల ఫలంబు దక్కెనో మదికి!
రారమ్మటంచుఁ గరమ్ములుదాచి
యేరాళముగ వాని నిఱిగౌఁగిలించి
యొకయాసనమ్మున నుపవిష్టుఁజేసి
మొకమున నాదరంబులు తొంగలింప—
నుండిన గరుపాటి పుండరీకుండు
నిండినభక్తిఁ దానిత్యంబు గొలుచు
శశిశేఖరుఁడు దయసన్నిధి సేసి
పశుఁడౌచుఁ గూర్చున్న పడువున నున్న
పరమర్షిఁజూచి యాపగిది భాషించె—
నరుల పాపమ్ములు నాశమ్మొనర్చ
దివ్యస్రవంతులు దినమును వచ్చి
యవ్యయమంగళాఽఽయతనమైనట్టి
మీ పదంబులుగొల్చి-మెయికొన్నభక్తి
పాపంపు రూపుల ప్రాచిఁబోఁద్రోచి
తమరూపములు దాల్చి తరలుచే గంటి
శమనిధి! మీ తపస్యావరివస్య
కై-దేవతలు పడిగాపులుగాయ
నాదేమిభ్రాంతి! విజ్ఞానహీనునిది
మీరన్నయట్టులే మితిమీఱుకామ
కారంబుగను గప్పు-కంపలఁబడ్డ
కాకినై నేటికిఁ గన్నులు దెఱచి
శ్రీకరులై నట్టి శివరూపులైన
పితరులంగానిపోవ వెతలివచ్చితిని
తతితోడ మీదగు దరిసెనంబబ్బె
నాయఘమ్ములునేఁడు పాయంగఁ గలిగ

మాయని యజ్ఞానమాలిన్యమత్త
మిల్లె ధన్యుఁడనైతి నుల్లంబునందు
నల్లన నొక కోర్కెయావిర్భవించె
మనవిసేతున యన్న మౌనివతంసుఁ
డను వమంబగు కూర్మియాగుబ్బుగొనఁగ
సందేహమేల స్వేచ్ఛగఁ జెప్పుమన్న!
విందును వీనుల విందుగా నన్నఁ
గరములు జోడించి కన్నులయందుఁ
దొరలంగ బాష్పముల్ పుండరీకుండు—
పలికె తాపస నామ భాగ్యంబు నోచి
ఫలిత జన్ములైన వర్షమ్ములేవి?
ఏకాలముననైన నేమహాపుణ్య
లేకృత్యముననైన నెవగంగఁబొంద
గారాని యేత్తైఱ గలిగె మీకెట్లు!
కారుణ్యమునఁ జెప్పఁగాఁ దగు నన్న
నామౌని శిరమల్ల నంకించి కనులఁ
గామితంబులు చల్లు కల్పశాఖికలు—
దల్లని చూపులు త్రుళ్ళింతలాఁడ
మెల్లన వచియించె మేదినీసురుఁడుఁ
పేరేమి పెట్టిన పేర్మిదానేమి!
తీరొక్కటేగాక తెలివికి గుఱుతు—
కుక్కుటుండంచు వాకొందురు నన్ను
నెక్కారణంబున నీయభిధాన
మొనరెనో! యే నెఱుంగను నాయొనర్చు
ఘనతపంబేమని గలదువర్ణింప!
యన్ని వేదంబులు నన్ని శాస్త్రంబు
లెన్నినయాదైవ మేలోకమందు
మన్నాఁడొ వానికేనొక్కపారైన

కన్నడించుటెగాని కై మోడ్చియెఱుఁగ—
కాశి, కైవల్యవారాశి యటంచుఁ
గాశి ధిక్కృత పాపరాశియటంచుఁ—
గాశి ముక్త్యంగనా కర్ణపూరంబు
కాశి విశ్వేశుని గాదిలియనుచు
బహుపురాణంబులు వర్ణింపనైన
విహితధర్మలు వేనవేలకు యాత్రి
కులు-దినంబును గోరి కోరి దర్శనము
సలుపంగ నీ త్రోవఁ జనుచునేయున్న
నొక్కసారైన నాయుల్లంబునందుఁ
దక్కెనియాకాశి దరిసింపఁ దలపఁ
విశ్వనాథుండెట్టి విధమునవాఁడొ!—
విశ్వేశ్వరి భవాని వెలసినవదువు
దానెట్టిదో! లేశమైన నేనెఱుఁగ—
నానెమ్మనంబు నిత్యానందమందుఁ
దేలించి-పాలించు దివ్యదైవములు
ప్రోలనే గలరట! ముక్కోటిదేవ
తలతోడ నాకేమి కెలనంబు! నరుఁడు
జలజంబు విడచి నత్తల నేఱికొమనె!
యన్నంతహృదయంబునందు వచ్చెరువు
వెన్నడింపగ, మౌని విభుతోడఁబలికెఁ
బుండరీకుఁడు - మీరు ముప్పొద్దుఁ గొలుచు
దండిదైవతములు దామెట్టివారో!
యరయంగవచ్చునే! యంచు, నాతఁడను
యరమర లేటికి! యవసరంబిపుడ
రమ్మంచుఁ జివ్వున నమ్మునిలేవ
నమ్ముని వెనువెంటనరిగెనువుండ
రీకుఁడు మోదంబు ప్రదులనుల్లంబు

నాకట్టి వాశ్రమాభ్యంతరమ్మునకు—
నటవోవనొక్కటనతి వృద్ధులగుట
గిట గిట నై చూపు క్రిప్ప బలమ్ము
కేవలమాత్మజా సేవలతోన
భావంబు తనుసంగ్రబదుకుచున్న
వారి పంచాక్షరీ పరనైక పరుల
దారితాఘులఁ దల్లిదండ్రులఁజూచి—
యనియెఁగుక్కుట మహాముని వీరెచూడు
మనఘ! నాచేయు సత్యమసమతపము
వీరెనాదైవంబు వీరెకైవల్య
సారంబు సకలశాస్త్రజ్ఞత విశ్వ
నాథునిరూప మ్మనంతపుణ్యమ్ము
చైతన్యమును దాల్చిచరియించువరువు—
వీరిసేవలతోన, విశ్వంబుమఱచి
యోరంత ప్రొద్దు శరీరంబుమఱచి
యుందునఁగాని వేఱొక్క మంత్రంబు
పందెంబునకు నై నబరియింపనేర!
వీరి వల్కులె నాకువిమలవేదములు
వీరిచూపులు సముద్వేలకైవల్య
వారాశి భంగముల్ వీరిసాన్నిధ్య
మారాజకోటీర సంకంబు వీరి
చరణపద్మమ్ము లేసకలమ్మునాకు"
భరమైన భక్తితోవలగొంచువారి
కాకుక్కుటుండనె నమరాఽఽపగాఽధి
లోకదుర్లభ, దేవలోకంబు నన్నుఁ
గొలుచుట నాతపస్సులమెచ్చికాదు—
తలపైని నీదేవతలరణో భరము
ధరియించుదానవేఁతల్లిదండ్రులకు

వరవుడ యొనరించువానిక ప్రాప్య
మైనట్టిసుఖమేది! యఖిల దేవతలు
వానిడాకాలిసేవకులు కై వల్య
మవ్వాని కింటిలోనావు విజ్ఞాన
మవ్వానికడఁగంట నాడెడుచెలువ
పుండరీకా! భూమిఁబుట్టి తానేమి!
చండించివెల యాలిసరసమ్ము నమ్మి—
కులదైవములు ఎతరులవెళ్ళమాకి
వలపల విజ్ఞాన వాదమొనర్తు,
ఖోఖామ్మ! పీతంద్రిపుణ్య లోకముల
దీపంబు తను పెత్తిదీఎంచు శివుఁడు
కమనీయమణికర్ణి కాఘట్టమందు
శ్రమమేదునొక్కయశ్వత్థంపునీడఁ
బొదవు తెప్పలతోడి పెడఁదలౌకముల
గడుపూన్కి బొమ్మలనదుమఁ గిలొ్కల్పి—
పెలవులయందుఁ గ్రొన్నెల వెన్నెలలను
గిలుబాడు చిఱునవ్వువెలఁది గాఁగాయ—
తాను గూర్చున్నాఁడు దవములోమునిఁగి
ధీనిధి! యామౌనియానిన దీక్ష
తనకొఱకై గాదు తనయుఁడై పుట్టి
వినయంబుదొలిఁచి వేవేలబోకలను
మరగిన నీబుద్ధిమాన్పెదుకొఱకు—
పరమేశ్వరునితోన బాపల్లిగౌరి
నీమాత యతని సాన్నిధ్యమందునను
శ్రీమహాతంబుగాఁ జెలఁగుచున్నదియు—
విడచితివేగాక పెదదారిఁదట్టి
విడచునే! వారలవిశ్వనాథుండు '—
కుక్కుటబుఃయెన్నయొక్కొక్కమాట

యొక్కొక్క కూలమైయుల్లంబుకుదుప
నాతని ఎతరుల కాతతభక్తి
పాతత్యమనుపొంద సాష్టాంగ మెఱఁగి
కుక్కుటునకువలగొని పదఁబాఱెఁ
బొక్కుచు మదిలోనఁ బుండరీకుండు
వారాణసీమార్గవర్తియై తండ్రిఁ
జేరెదు వఱింక దీరునేవెతలు!
కాశి బ్రవేశించి-కనపడ్డదారి
నానతోఁ బ్రశ్నించి యటునిటుదిరిగి
మణికర్ణి కాఘట్టమునుజేరి-కుక్కు
టుని వల్కుబడిఁగనుగొనెతాతపాదు
నాతనినవిధంబునందె గూర్చున్న
పతిఁదనతల్లి విశ్రాంతిధామమ్ము—
పులకలుదనువెల్లఁ దిలకంబులొత్త
జలజలగనుల బాష్పములురాలంగ
కడువడి నెదయెల్లఁ గంపనంబొందఁ
దడఁబడుచుండఁ బాదమ్ములు పుండ
రీకుఁడు పెనగొన్న శోకంబు వటుకు
నాకట్టుజంకు నాహ్లాదంబు—లజ్జ
పదివేల భావముల్ ప్రాముకొనంగ
మదినెల్ల—పేయనే మార్గంబుదోప
కటునిటు దిరుగ—పాత్యకిగమనించి
పుట పుటనై యున్న బొలికలాచి
తవసుతుండే' యన్నతలఁపులోఁగలిగి
చనవునఁ జేరఁబిల్చిన—పరువెత్తి
శిరమంటమ్రొక్కి నాదురుసుతనమ్ము
మఱచి—నాపేమమ్ము మదినిచ్చగించి
తిరిగి రావలెమీరు—దేవి, దేశ్వరయు

విదుల పాన్పునఁ బెట్టివరవుడిదీర్త—
గడచిన కతలెల్లఁగదువఁబోకమ్మ!
యెద చెఱుపై బోవు నింతలోఁగనలు
దెఱచె జహ్నుఁడు తపోదీక్షచాలించి
ధరణిపై దేహంబుదాల్చినయొుక—
కనులు విప్పనతోన గడువడినేగి
జనకుపాదమ్ములు జడిగొనదడిఁ
బొదివి యాలోనసఁబుండరీకుండు
మదిఁగూడఁ దెచ్చి యీమాడ్కి ప్రార్థించె—
జనకరూపంబెత్తి సాక్షాత్కరించి
నను దనియించెడి నాగకోటీర!
యాకాశమున కన్ననతి విపులమ్ము
వీకై పడిగ్రహింపలేక సామాన్య
మానవబుద్ధితో మదితీరుదలఁగి
కావని కన్నులఁ గామమ్ము గప్పి
వెడఁగనై వేవేల విధులఁబోయితిని
విడిముడి కొఱకునై వెలయాలుఁజిలుఁగు
నవ్వులునవ్వ మానంబుడివుచ్చి
యవ్వెలంది మెఱుంగులామతించుచును
శిరసుండమో కాలసేసలు వెట్టు
బరవిడి మిమ్ముఁనొప్పరికించి దాని
చరణ లాక్షారాగ భరితమై బ్రదుకు
పఱచనై తిని-వేఁడుభావమ్ముమాత్ర
ఎతరుల కన్నను శేషద్ధిలేదు
బ్రతుకు దీర్పఁగ మోక్షపదబిడివ్వంగ
నాచేసినట్టి యన్యాయముల్మఱచి
నాచేత సేవలఁగొందికో దలఁచి
రండు! దేవతలారా! తపోగుణ్యాజితు

పుండరీకుండింత పుట్టువుమాట
నదియొకజన్మ, మాయాఽధీనమలివ
మిదియొక్క జన్మ, నమీవాత ధర్మ
మనియేడ్చికొని చెప్పనా పుండరీకుఁ
గనులారఁజూచి కౌఁగిననదయాభావ
మునసవ్విజహ్నానిట్లనె మార్గమధ్య
మున—కుక్కుటుని దవీయోమూర్తిజూచితివా!
యామహాతునియట్టులని తరసాధ్య
మౌ—మహత్త్వము నీవునందంగ వలయు
పదము! వేదమునేఁడ భవ్యమైనట్టి
పదముఁజెందఁగనీకుఁ బ్రాతియేమన్న!
యని పల్కవాతండ్రి కంజలించుచును
జనని పాదములకు నమ్మతిమ్రొక్కి—
శ్రీవిశ్వనాథునిఁ జేరివందించి
యావిధుశేఖరు ననుగులంబైన
శ్రీవిశాలాక్షికిఁ జేయెత్తిఁ మొక్కి
భావజాంతకు జటావాటికినెక్కు
వగలు గల్గినదేవవాహిని కెఱఁగి
బిగువు నవ్వులతోన వృథు పాపములను
గడగడనడకించు కటికంటవాని
పడిగావు—శ్రీవీరభద్రుని గొలిచి
తక్కదేవతలకు దండంబువెట్టి
నెక్కొన్న భక్తితోనిలువెల్లవడఁక
నందలంబునయందు వాతల్లిఁదండ్రి
వందంబుగామంచియతివినయమున
నడచెను పుండరీకుఁడు వారితోన
యొడలు దాల్చినయార్తి వడచినయట్లు—
ఆకలిదప్పుల నరఁయవ్వారి

నేకాంత నిష్ఠతో నెలమి గొల్చుచును
దినమునకామడతీరుగానడచి
జనకుల కాయాసమును దోపనీక
దండితేంద్రియవృత్తి తతళమధనుఁడు
పుండరీకుండాత్మ పురమును దటిపె—
తలవాలమునయందె దర్శించి కొంద
రలఘువేగమ్మున నా యూరఁ జొచ్చి
పుండరీకుఁడు వచ్చెఁ బుండరీకుండు
రండు రండో! చూడరండంచుఁ బిలువ
తరుణులు-మగలును దండడిగాఁగ
బరిగట్టి యెదురుగాఁ బరతెంచు చుండ
దననాథుఁ డరుదెంచె నను వార్త చెవులఁ
దనికిన మధురసుధా ధారయగుచు
నెన్నఁ డెన్నఁడు వచ్చు నీఁకనంచు వాని
తెన్నులే సూచుచు దినములు గడపు
చున్నది-విధియుక్త శోభనా-ఉదార
సన్నయ సన్నుతచాతుర్యమూర్తి
బుండరీకునిసతి బొంగారుచుండ
రెండుకన్నులు బుల్కరింపులు దనువు
దనియింపఁ, బై పెచ్చుదట్టాడు కుతుక
మునకుఁ దాలిమి యను బెనుకట్ట వెట్టి—
తలవాకిటనె నిల్చి తరళితాపాంగ
ములతోన నాథుని ముందెర్వునందుఁ
గలువదండలు గట్టి యొలవప్పు ముత్తె
ములఁజల్లదయపేరెఁ బుండరీకుండు
దల్లిదండ్రులతోడ మొల్లమై గముల
జల్లించుకొన్న బాష్పమ్ములతోడ-
బొలఁతి నమ్మఁగలేదు బుణ్యంబులిట్లు

ఫలియించునే యందు నలినాక్షి నమ్మ
కుండనులేదు నాకొన్నట్టి కనులు
రెండును దీర్ఘ దీర్ఘీకృతమ్ములుగ
మొకమెల్లఁగాఁ జూచె మోక్షఫలమ్మ
లకలంక మతివచ్చినట్లున్న వారి—
సకలదేవతలయంశము లొక్క యిర్వు
ర కుటిలమానసులైనట్టి వారి
సత్తమామల నంతరానందమునకుఁ
జిత్తంబుదుఁకిల్ల శీఘ్రంబుగాఁగ
నెదురేగుదెంచి తా నిలఁ జాగి మ్రొక్కెఁ
గుదురు గుబ్బలు భూమిఁ గునిసి యాడంగ
మ్రొక్కిన కోడలి ముదమారఁ గాంచి
యక్కమలాక్షి సాత్యకి మనసార
దీవించెఁ గులమేలు దేవుండు జహ్ను
నా విశాలాక్షినీపై బుండరీకు
నభవుఁగావింపు మంచాడె నకీయ
విభవమ్ము దగము దీవెన గ్రుమ్మరించి
యంత నా ప్రియపత్నియనురాగభార
దంతురితాపాంగి దన మనోనాథు
చరణంబులకు మ్రొక్కె సరసంబులైన
జిఋనవ్వుతుంపురుల్ చిందులాడంగఁ
సత్తమామలదైన యడుగులదోయి
సత్తమిల్లంగ భక్తి యర్మిలిఁ గడిగి
తత్తీర్థమును శిరస్థలముపైఁ దాల్చి
చిత్తమ్ము చిగురింపఁ జిగురాకుఁబోఁడి
త్రోవఁ జూపించిసఁ దోడ్తోడ నడచెఁ
కైవల్యకామినీ కర్త కల్హార
కమనీయ తరకటాక్షములతో జహ్నుఁ

దనమలిన చిత్తసాత్వికి వెంట నడువ
తల్లిదండ్రుల వెన్కఁ దా వచ్చె వారి
నల్లలితాంఘ్రు నిశ్చలదృష్టి యగుచుఁ
వొడవైన వినయంబు బుండరీకుండు
పుడమిలో నింక నా పుత్రున కెట్టి
దలఁపును లేదు, శ్రద్ధాబంధురముగఁ
గలకాల మాఁ తరులఁ గొల్చి వారి
పాదమూలములఁ గైవల్యసుఖమ్ము
సాధింతుచే దక్క శమదమనిధికి
దినములు గతియించె దివ్య విజ్ఞాన
ధనుఁడైన గొమరుండు దాను సాధించె
బడిబడిఁ గ్రొత్తతపమ్ము దేవతలు
గడు వెఱఁగందఁ జొక్కపుభక్తి నిలుప
జనకుని మొగముపైఁ జక్షువు ల్నిలిపి
తనలో నెగరఁగు శ్రద్ధామూర్తి సుతుఁడు
పితృపాదముల నిష్ఠ వీక్షించి బాష్ప
కలితవజ్జనమ్ము సంధానించుఁ గొడుకు,
జనకుండు భాషింప సరవితో నమృత
ముసఁ దోగినట్లైన మోద సర్వాంక
షంబైన హృదయంబు జలజలఁ బాఱ
నిండుగా వీక్షించు, చాతమెంచి సుతుఁడు
దల్లియంఘ్రుల చెంతఁ దలవాల్చి ముఖము
మొల్లమై రోమాంచములఁ దోగుఁ గొడుకు,
తెలతెలవాఱు నెత్తురు వోవ భక్తి
తలిదండ్రులకు మ్రొక్కి తత్పరత్వమునఁ
దానంబు లాడించు, దనినీట వారి
మానసంబులు మోదమత్తమ్ములాఁగఁ
బ్రమ్మని శుశ్రూషణమ్ము సాధించుఁ

గ్రన్ననఁ దనికంపు గలిగిన పూలు
ముడుచు,నాయాసంబు గడమగా వినరఁ
దడయక తాళవృంతమ్మును బూని
గడచెఁ గాలంబిట్లు ఘనతపోగరిమ
బొడవైన తనయుండు పుండరీకునకు
ఎతరుల సేవయే గతియయిపోయెఁ
బితరుల నామమే విధిమంత్రమయ్యెఁ
దల్లిదండ్రుల పూజ దపబ్రదుకయ్యె
నెల్లసౌఖ్యంబుల కెల్లఁగా నయ్యె
నేమి వచించునో! యేదిక్కుఁ జూచు
నో! మానసంబున నేమి యూహించు
నో! యెట్టిసేవఁదా నొగి నిర్వహింప
నై యున్నదో! యెంచ ననిమేషదృష్టి
వఱలఁ జహ్నువుపైని బ్రమథేశ్వరునకు
సరియైన దండ్రిపై సర్వకాలమ్ము
లతిజాగరూకుఁడై యాయాసమనక
మతిసేవగింపక మాంద్యమ్ము లేక
గండరువునటోలెఁ గాపుండు సుతుఁడు,
దిండితీర్థమ్ములు దినిఎంచుఁ ద్రాపు
నేర్పేఱ రుచులెల్ల వివరించి జలము
వార్పఁగా విశ్రమింపఁగఁ జేసి యల్ల
వల్లఁ బాదములొత్తు నానందబాష్ప
పుల్లవక్త్రుఁడై పుండరీకుండు
నిదురగూర్కిన తండ్రి నెలమి వీక్షించి
మది బొంగి యంఘ్రుల మస్తమ్ము వంచి
తల్లిదగ్గఱి భక్తి దట్టాడుచుండ
నెల్లసేవలు దీర్చు బుణ్యమూర్తి సూనుఁ
డాకొమరుని గాంచి యద్భుతానంద

శికరాఽఽపారఁబచ్చిలమూర్తి మాతృ
దేవి లోలోపనే దీవించుఁ గోటి
దీవెనల్ ప్రేమంబు దీగెలు సాఁగ—
మతిఁ జొక్కి రతి దక్కి, మధులిహం బున్న
శతపత్రములు పోలెఁ జక్షువుల్మొగిచి—
యనుకూలపతిప్రేమ కాత్మలోఁ గరఁగు
వనిత పోలికబాహ్యవర్తనల్మఱచి—
గురుదిష్ట మంత్రంబు పరశిష్యుఁ డట్లు
హరు మూర్తిఁ దనలోన నైక్యం బొనర్చి
పరమ భక్తుఁడు దన ప్రాణలింగమ్ము
విరిపోటు లేకుండ వీక్షించునట్లు—
జహ్నుమూర్తినిఁ దన పరపాఁర్ద్రచిత్త
నిష్ణాతం బొనరించి నిట్టక నిలుచు
పులకలై ముద్బాష్పకణికలై గనుల—
నలయిడిందినయట్టి జలనిధి పోలె
జలదార్తిలేని సత్సరణియు బోలె
చలనంబు నేదిన పలిగాడ్పు పోలె
మూతి విచ్చనియట్టి ముకుళంబు పోలెఁ
జేత మివ్వనియట్టి నాతియుఁ బోలెఁ
వల్లలాడని యట్టితిల్లికపోలె
వల్లనిమదియింద్రియాఽఽసక్తిదలఁగి
గురుపాదములయందెగుఱుకుగానిలువ
దరముగావట్టి యీధరగల్గుపూలు
వదటికేయని భూమినొదవవిచెల్ల
వెదిగి, సాయుజ్యసంపదయమతావు
లదరు సహస్రదళాఽబ్జంబువూన్చి—
యొదఁగూడు ధూపధూమోద్గమంబులకు—
తాత పాదులపాదతలముబగంధి

చేతంబు నొచ్చు నన్నింత విజ్ఞాన
ధూపంబులెసకొల్పి, తోడ్తోడ ధనము
భ్రావించునట్టి నీరాజనజ్యోతు
లనఁగ వేడిమియంటి యదవ దలఁగువా!
యమవంత వెన్నెల కనుగులంబగుచు
నలరు నాత్మజ్యోతి నళినివాళించి—
ఇలఁగల్గురుచులలో నేమున్నదంచు
నిరసించి యెన్నండుఁ దఱుఁగ నిరుచులు
పరిఢవిల్లెడు ప్రాణపదమునర్పించి—
యదరించు ప్రతిదృష్టి యాత్మదేశికుల
యడుగులకొక దీపమై మదిఁదలఁచు
ప్రతిభావనయు నొక్క పద్మరాగముల
ప్రతిసరమై సేయు ప్రత్యుపచార
మతుల మాత్మార్పణంబై భక్తి సురభి
యతిమాత్రరక్తిఁజన్నవిఁచేవంగ
నీరేడు లోకంబు లెలమి నంకింప
నారజం బొల్కంగ నర్చించు సుతుఁడు
ప్రమదేశభక్తుండు బాహ్యలింగంబు
నేమంబు నిష్ఠించి నిఖిలసద్వస్తు
తతిఁగూర్చుకొని నిహిత్రంబుగాఁ గొలుచు
గతిఁ దంద్రి పాదముల్ గాంక్షతోఁ గొలుచు
సకలోపచారముల్ సంఘటిల్లంగ,
పశుపతి భక్తిభావాఽఽవేశదివ్య
రసకుండు లోకతంత్రమ్ము వోవాడి
యడుగడుగున రక్తి యావహిల్లంగ
మదురాజకోటీర! యూర్జితాచార!
కైవల్యసుఖసార! కంధిగంభీర!
దేవాఽఽదిదేవ! భూతేశ! నమో న

హో యంచు హస్తాబ్జములు దట్టిపాడు
ఛాయగా విష్ణురూపాయ దయైక
ఎంధవే! మన్మనోబంధవే! జ్ఞాన
సంధుక్షణాయవిశ్వాత్మనే! జహ్ను
రూపాయ! నిత్యాత్మనే! ఎత్మరూపి
ణే! ఎనాకధరాయ! నిభృతం నమో న
మో! యంచు నెలుగెత్తి యోరంత బాడి
చేయెత్తి నర్తించుఁ జెలువొల్క సుతుఁడు—
గనుమోడ్చినపుడుఁ గాంచు లోలోన
జనకునిరూపు మోక్షానందజలధి
గనుదెర్చినప్పుడుఁ గాంచుగన్నెదుట
జనకునిరూపు నిల్చిన మోక్షఫలము—
గనుఱెప్పలార్పక తను జిఱునవ్వు
దనుకంగఁ జూచు ముగ్ధముగాఁగఁ జూచు
వలఁతఁగాఁ జూచు మిన్కులు గ్రమ్మఁ జూచు
నలవల్ల జూచు నోరఁలజూచు, దేహ
మంతయుఁ గన్నులై యటునూచు భక్తి
దంతురితుఁడు గొడ్కు దండ్రి పాదములు—
జనకుండు భాషించు సమయంబులందుఁ
దనయున కొడలెల్లఁ దమపారుఁ చెవులు—
పితృపాదములను సేవించెడునప్డు
వాతబుద్ధి కొడలెల్లనెనయు హస్తములు—
మతపడ, జనకు సన్నుతిసేయునపుడు
మితిపెట్టరాకుండ మేనెల్లనోళ్ళు—
దలిదండ్రులకు సేవ దలకొల్పునపుడు
మెలయుఁ దో, గిటికొని మేనెల్లఁ గాళ్ళు—
వరరూపుఁడైన దండిరిఁ జూచునపుడు
మెఱయునేత్రమ్ములై మేనెల్లఁ గనులు—

దలిదంద్రుల వ్వానితాత్పర్యమతుల
ఫలమైన సాయుజ్యభాగ్యపారమ్ము—
దొలిదిక్కు జవరాలు వలిపెంబు దీస
కలికి నవ్వుల భూమిఁగాంచకమున్న—
తొలికోడికంఠంబు నిలవంచి వీగరు
గులికించి ముమ్మాఱు గూయకమున్న—
తొలికొండచఱులపైఁదోతెంచి సూర్యుఁ
డలరార రాగంబు నిలుపకమున్న—
తొడలెచ్చరించి నేస్తులఁగూడు సతుల
ముడివడు హుంకృతుల్ ముగియకమున్న—
వెలుఁగుల గనికరంబులు సోకి తమ్మి
చెలువ గ్రొన్న గవులు చిలుకకమున్న—
వొరలేని భక్తితోఁ బుండరీకుండు
పరమార్థ తత్వరూపభావనామధుర
మధుదిగ్ధనేత్ర పద్మమ్ములు విప్ప
తదుపరి వేగంబుదానంబు దీర్చి—
బుడి బుడి యారామముల కేగి, తావు
లడుగు వట్టగఁదేటు లంటనిబూవు
లందంబు దుఎకిలమందవాయువుల
గ్రందున తేటులు గదలని పూలు—
మదఁతిచెక్కులపైని మదరేఖవోలు
గడుతియ్యనగు తేనెలెడలనిపూలు—
వృంతబంధమునుండి విడివోని పూవు
లింతైన చందంబులిడివోనిపూలు
శోధించితెచ్చి విస్ఫూర్జితాఽఽనంద
బోధరూపుఁడు పార్వతీధవుఁబోలు
జనకునకుపచార సరణిపేఁదీర్చి
జననికూడిగములునల్పి యుర్వరమ

మనవిఠ్ఠలనుజేసియు త్తాలభక్తి
సఫలంబుగాఁగఁ బూజలొనర్పఁదనదు
పదఁతితోఁగూడి శాశ్వతమోక్షసుఖము
బడివోక ఎద్ధించె వో జగానంచు—
జనక పాదములందు సరిక్రొత్తపూలు
మనసారనుంచుచో మాధుర్య భరము
లత్త మిల్లనిపూవులై యుండు మనసు—
హత్తుకోనుద్వేగ, మావలి వలను
దీపార్చన మొనర్చి తీపారఁజూపు
లేపారవీక్షించి యిచ్చలోఁగరఁగు
నావేళలందుఁజీమంతై నగందు
లావహాల్లని దీపమైయుండుమనసు—
వాసనాద్రవ్య సర్వస్వముల్ జలము
లాపదులాక్కడఁగాఁబోసి తానమ్ము
లాడించునపుడుఁ దీవ్రాఽనురాగమ్ము
గూడంగ జలములై గొనురొందుమనసు,
యిది స్వాదువిదివోలునిది శేషజంబు
నిది కోరికను దెచ్చినది, యంచురుచులు
వలికి నైవేద్యపూజలొనర్చునప్పు
డలరారభోజ్యంబులై యుండు మనసు—
గనులు చిత్తడిగ, శిఖాగ్రంబునందుఁ
దనిపూలుముడుచుచోఁ దావులవోని
యలరుల బంతిగానై యుండు మనసు—
యిలపై వి సర్వాంగ మిరవొంద శిరసు
వంచి మత్పుణ్య త పః ఫలాయ! జగ
దంచితమూర్తి మహాయ! సర్వాత్మ
నే నమోమహాపేయనింద్యరూపాయ
దీవాఽవనవ్రతాఽధీశాయ వేద

పురుషాయ, సాత్యకీపరమార్థహంహ్నా
వరతనుధారిణే వాసుదేవాయ
శోమాయ-రాజీవశోభినే! దివ్య
సామోదితాయ! యంచా౽౽పేశఖరము
గిరికొనఁ బ్రణమిల్లుతరుణంబులందు
పరిదిప్రణామంబునై యుండు మనసు
యీరీతిసద్భక్తి తోరహత్తులుగ
దూరితాఘుఁడౌనర్చు దొడ్డతపమ్ము
సర్వమానవుల కాశ్చర్యదంబగుచుఁ
బర్వెఁ దత్కీర్తి సువర్వలోకమున—
సమఁబిల్వ లేదంచుసణిగెఁ బోవహ్నా,
సమఁగొల్వ లేదంచుఁదనికెఁగుబేరుఁ,
డసమాక్షు వంకమై నట్టి యీశానుఁ
డసమంజసమ్ము, నన్నర్థింపకుండ
నాపోవుటనియుండె నాపోనియనము
రూపుకట్టినవాఁడు తీపైనవింటి
తీపులతోఁబువ్వుఁ దూపులతోనె
యేపుసఁదనముల నింకించువాఁడు—
వలరాజు దనకేమివచ్చునో, లేని
యలజడి' యనినవయౌవనా౽౽భోగ
మధురిమ పీమ లున్మదకటీభార
విధుతమౌపీంద్ర నంవిచ్చిత్తులింద్ర
ఘనసార్వభౌమతుక్షారములఁ కాంత
తనువలగ్నులు మన్మథా౽౽గమాఖ్యాన
మధురిమా౽౽కయలు సుధామందహాస
నిధులు చాతుర్య సన్నిధులైన వార
మదవతీచయముతో మాంతవంబాఁడె—
పదముల వేదార్థ చర్చామచర్చి

శావాఎతానసమండా విధాతయును
భావించి-తనుఁగూర్చికావించుసేఁత
గాదనితలపోసెఁ, గాలకంఠుండు
గాదిలిసానితోఁ గలిసియోచించి
ననుఁగూర్చి ఎలుపుగాద నిశ్చయించి
తనుషనఁబులకసంతతులు దట్టాడఁ
దలవంచి మ్రొక్కె-నిస్తులవనమాల
దులకించునెదతోడి తో యజాక్షునకు
దేవతలెల్లఁ బ్రత్యేకా-ఖిమాన
భావరూపతులు విశ్వాత్మకత్వంబు
వారితరం బౌనె! వామనుం డెట్లు
బారసాచిన నభః పటమంటుకొమనె!
జలము తలమ్ము, దిగ్వలయమ్ము మేఘ
నిలయమ్ము, మారుతమ్ములు, ఇంద్రసూర్య
లఖిల నక్షత్రమ్ములఖిలలోకమ్ము
లఖిల భూతమ్ములేయాత్మ స్వరూపు
నకుశరీరమ్ము, లానందైకధాము
నకుఁ, గూలముద్రుణ నవ్య సౌరభ్య
ఘనతరకల్యాణ గుణపరీతునకు
వినమిత వేదాత్మ విహగా-ధినాథ
వితత శిరస్స్ఫృత విమల పాదునకు
మతికెక్క-నారాయణునకునుగాక—
బిలబిలి నేర్పులు చిలికించిపేయుఁ
జలువాయనప్పుఁధపస్సులతోడఁ గరుణఁ
దొలయునే! దక్కు-నిర్జరులట్లు, లివ్వఁ
గొణకొలిచ్చునే! వరము విష్ణుండు!
సకలజీవముల హృత్సరసిజములను
నికరంబుగా నిండినిల్చిన వెలుఁగు

దానౌటఁ బుండరీకా పీఠమైన
మానిత ఎత్రృవేవమదిని దాకినది
పుండరీకుని భాగ్యపుండరీకమ్ము
ఖండసౌరభములు గమియ విచ్చినది—
వేంచేసెవిష్ణుండు—వేంచేసెమౌని
నంచయానందంబు సర్వగీర్వాణ
భావనా౽విషయంబు పద్మాకటాక్ష
పావనా౽౽ం మశోభా వసంతమ్ము—
వేంచేసె వన కాది విబుధహృధబ్జ
చంచరీకము-భక్తచంద్రికామంద
హాన సాభోగమాయా పరిష్కార
భాసురంబాదృత భూసురంబై న
వెలుఁగు సాయుజ్య శీతలము-మాధుర్య
ములసీమ యమకంపదొలఁకెదుపెంకి—
శశవిభూషణ జటాళాలా౽భిరామ
విసృమరపాటల్య విభవంబులకును
నమబలంబగు జొత్తులదరించి కై ల
తనయాప్మతా౽౽సారతారళ్యములకు
నొరవడులై యొనవరులై వగోవ
తరుణులవీఁగుచిత్తరపుఁ జమ్నలకుఁ
దొడవులై యందాలమడుగులై నట్టి
యడుగులతో వచ్చెనంబుజాక్షుండు—
కాంబవోద్యచ్ఛ్రీవిడంబికంరాగ్ర
లంబమానాంశుమాలా కీర్ణవై జ
యంతితో మాలియయుట్టిట్టుదూఁగ—
దంతుర కారుణ్యతరళితాపాంగ
చకచక ద్రోచియత్నవములు, చదల
వికసంపఁజేయఁ గ్రొవ్విరుల దామములు—

లలిత పీతాంబరోజ్జ్వలచారుకాంతి
కళికలు దిక్కుడుంగములఁగ్రై సేయ
జలధిజా చరణలాక్షారేఖవోలి
గలికి వన్నెలతోడి కౌస్తుభంబమర—
జగజంపు గడితంపుజలతారుచేల
నిగనిగల్మిట్టింపవిండై న యెడఁద
తీరై నకస్తూరి గీఱునామమ్ము
జాటిబొమ్మలతోడ సొళగింపంగ—
భ్రమరక వ్రాతంబు ఫాలంబుపైని
గుమిగూడి ప్రెక్కణంబులుహవణింప—
పులుగడిగిన ముత్తెములువోలెమేన
దులకించి స్వేదబిందువులు వట్రిల్ల—
నెమ్మిదొలంకెడు గెమ్మోవిపైనిఁ
గ్రమ్మిన చిఱునవ్వు గలకలలాఁడ
మకరకుండల విభాని కరంబుమలఁ
ప్రకటింప గండముల్ బలియుబిరెండ—
పుంజితశింజాన మంజిమాఽనూన
మంజీరములు సూర్యమకమకపేయ
బహిరబహాః పూర్ణుఁ, దహాపవర్యంకుఁ
దహరహారుదితుఁ, ద హస్కరచంద్ర
నేత్రుండు ధవలతాదాత్రుండు వినుతి
పాత్రుండు,ప్రజలోకభాగ్యభండార
మేలించెఁబటపుట నై తుందపుటము
దొంతరల్గాముద్దు దుంపెనలాఁడ
వేదాత్ముఁడై వట్టి విహగాఽధినాథుఁ
డేదిడోవకయడుగెంటపేటాటు—
పనియేమిగల్గెనో! స్వామిపేంచేశా
వనిసుదర్శనమూర్తి వెనువెంటనంట—

ధీరతో దారదుర్వారఝాంకార
దారురూపము బాంచజన్యంబునదువ—
వననివయ్యెదదూఁ గన వదునెన్నడుము
వినవివగాలక్ష్మిఎరుపీ కులాఁడ—
సైన్యాధి నేత విష్వక్సేనమూర్తి
యన్యదుర్దముఁడు దోర్దైసందడింప—
కంకణహుంకారఘన పరిష్కార
సంకుల సంఖ్యవి శంకటవిక్ర
మాటో పమైనగదాగ్ర్యశ్రీమేపాటు
వాటిల్లెనో! యంచుదూటికొనంగ—
నగ్రణాగ్రజ్వాలికోగ్రమై విక్ర
మాగ్రియంబగునందకాఖ్యంబుగొలువ—
కనకకంకణ సముత్కట ఝణత్కార
ఘనఘనాఘనరవాఽఽకర్ణ వోద్భ్రాంత
వివతదైత్యాంగనావేతాళ మగుచుఁ
బవివిమశార్ఙమ్ము బలఁగమైయంట—
వైకుంరవాస సౌభాగ్య సుశ్రీకు
లాకులంపడ వైష్ణవాఽఽధారయుతులు—
పంచమంగళమైన భద్రగణమ్ము
వంచించుగమున సౌభాగ్యంబుతోడఁ
బరతెంచె వేదాంత పరమ సిద్ధాంత
మరుదైవ నారాయణాఽఽభిధామందు—
అనమయమ్మునపత్యంతభక్తి
భూషితుండై వద్దిపుండరీకుండు
దవకోటి గోమయమ్మున శుద్ధిచేసి
కొనసాఁగురక్తి ప్రముగ్గుల దీర్చివట్టి
నెలవున కోడుపీటలుచేషిఁగుకులఁ
తెలవారఁగానుమర్ఘ్యతల్పగేహముని

కనులందుఁ, దమ నందు, మనమందు, వినయ
మనుగతికంబు గానల్లనమ్రొక్కి—
ఘనసార వాసనా కలిత పీరములఁ
బనుపడభావంబు పాదముల్గడిగి—
యాజలంబమరులకైన దుష్ప్రాప్య
మీజన్మమునఁ దక్కెనింకేటిముక్తి
యను భావమశ్రాంత మాక్రమింపంగఁ
గనుదోయి జలము లాకట్టగాఁ గ్రోలి,
యలరారఁగా శిరస్థ్సలిఁదాల్చి కావి
దొలఁకు చందనము నిగ్గులు వారఁబూన్చి
యక్షీణ పాపసంఘక్షణా కార్య
దక్షంబ్రములకు పక్షతలువేఁ మ్రొక్కి—
మొలతేర రాగంబు మొనలావులించి
యెలదేటిగములెంగిలింపనిపూలు—
గరువలిసుడిఁ దెప్పరముగాఁగవియఁ
బరిగొన్న పువ్పొదుల్వ్రాలివోనిపూలు—
తరణికూటమున మేయెరలి దళోష్ఠ
మొరపెడు మధుమదంబొలుకని పూవు
లావటించుచును సహస్రనామార్చ
నావ హాతుండునై యటు సొక్కుచుండి—
ఘలు ఘల్లు మనుపాదకటకనినాద
ములు రెండు చెవులలో బోరుకలంగఁ
దలమల్పుచూచినఁ దనయెట్ట యెదుట
జలజనాభుఁడు భక్తకులమనోధనము
మొలకట్టు గజ్జెలు జలధిజాస్మేర
కలగీతముల కమక్వణనముల్గాఁగఁ
గరకంకణమ్ములు ఘలుఘల్లుమనుచుఁ
బొరలేని సాయుజ్యముక్తిఁ గీర్తింప,

శిఖిపింఛదళ పరిష్కృతములౌ కురులు
ముఖమండలమ్మున ముగ్గినలాడ
నరుదైన రతనాల సరులచే వెలుఁగు
బురుసా రుమాలు చూపఱబొగియింప,
నొప్పైనసుగమీగపోయలు గూడంగ
గొప్పముత్తియముల కుచ్చులాడంగ,
మాంజిష్ఠ వర్ణంపు మగఱాలచేత
రంజిల్లుగలికి తురాయి దూగంగ
గరువంపుఁగడినింపు గరువుపై, మురువు
మెఱయింపులగుఁ గ్రొత్తమురువులు వెలఁగఁ
బలుగడిగినముత్తెముల జిగాజిగలు
ఝళిపించు మదికించు చౌకట్లుమీఱఁ,
జాఱకుఁ గెంపులతోడ జోడైనగంట
సరికంఠము నయందు సరిగాఁగనొప్పఁ,—
గట్టాణిముత్యాలు గట్టవందాలు
మిట్టించునఱచట్ట మేలిల్లుగాఁగ
బుగబుగమనితావు తెగమించి యింపు
పగటు వీరాజిదుప్పటి దుఎకిల్ల
వలనొప్పు వజ్రాలవంకి, యుత్తరిగె
లలిమీఱుజాతిపచ్చల చిల్కతాళి
మెఱుఁగైన గెంపులమేల్పతకములు
గరమొప్పు నక్షత్రకంఠమాలికయుఁ
బంచరత్నమ్ముల బాహుపురులు
పంచాణములమేలి వజ్రాంగుళీయ
కమ్ములఁ నొసవరికడియముల్ కావి
జిమ్మెడిజీవరత్నమ్ముల చేప
రమ్ములు బిరుదుపెండెమ్ము గ్రొత్తావి
ముమ్మరించెడు కట్టుకొందుకోమ్మాళి

ధరియించి-నడుముపైఁ గరములనుంచి
కరుణాకటాక్ష ముల్గడలసారించి
ప్రత్యక్ష మైనయప్పరమపూరుషుని
సత్యాదరంబుననభివీక్షసేసి
తల్లిదండ్రులసేవఁ దవియంగఁదీర్చి
యల్లననరుదెంతు నంతకాలమ్ము
చెలువార నీశిలాఫలకంబుపై ని
నిలిచియుండు మటంచుఁబలికిన, బుండ
రీకునిధర్మాతిరేకత మెచ్చి
శ్రీకాంతుఁడాశిలపై నెక్కి-నిలువ—
నాదినారాయణా! యనుపమానంద
బోధైకరూప! సంపూత మౌనీడ్య
నడుగు సోకినదానవడఁగె నాయఘము
లౌరఁగూడె నారూపమో! నిర్వికల్ప!'
యనుప్రార్థనముతోడ నమరనాయకుఁడు
గమలింపముందు నిల్చినఁగటాక్షించి—
'రమ్ము! దేవేంద్ర! నీపుణ్యంబువండె
నిమ్మగానాకమ్ము నేలికొమ్మింకఁ
బాతాళమునఁదవఁ పతముపేకొన్న
పీతచాపల్యుఁ దౌవృత్రాసురేంద్రు
వజ్రాయుధమ్మున వ్రచ్చినదాన
వజ్రకల్పమ్ము శాపమ్ము ప్రాప్తించి
శిలగాఁగఁబడియుంటి శిలపై నినేటి
కలఁదురుదీరె భక్తాగ్ర గణ్యుండు
పుండరీకుని దపమ్ములతోడ ముక్తి
మండపంబయ్యె నీడిండీరభూమి'
యనియా నతిచ్చిత్రస్మృతాభిషేక
వినమితుఁడై మ్రొక్కి విబుధులతోడ్త

గొండాడఁదగినట్టి పుండరీకునక
ఖండితంబగు భక్తిఁగై మోడ్చియేఁగెఁ—
గులమౌళి పుండరీకుఁడు ఎత్పదైవ
ములకు సంతృప్తిగాఁబూజలిడిచ్చి
విశ్రమింపఁగఁజేసి వినయంబుదొలుక
నశ్రాంతయోగ విద్యానిషద్యలకు
దొలుకనివస్తువై, యటులేనిభక్తిఁ
గరగించువారికిగడి కొమ్మటంచు
గడనకెక్కిన యట్టి కమలాక్షుఁజేరి
యడుగులంటినవాని సత్యనురాగ
భాసురంబుగఁజూచి వడిలేపనెత్తి
హాసపేశలము గావనియెవిష్ణుండు
యిలమీదఁ దొలివెల్గు మొలచినదాది
కలగొన్నయింతటి కాలంబునటుకుఁ
బిత్పదైవతమ్ములకతిభక్తినిట్లు
సతతసేవలతోడ, సంతృప్తసలిప
నట్టివారలులేరు దిట్టమౌ తపము
వట్టినసీయోర్మిఁబండెను నేటి
కటమట లేవికుక్కుటుబోధ దివ్య
పటహమై దెసలెల్లఁ బ్రాఁకెసీయశము,
మేలువచ్చెనుసుమ్ము మేలిల్లుపైతి
కాలమ్ములో, బ్రహ్మకల్పమ్ము లెన్ని
గడచినఁగడివోని గడవనార్జించి—
పుడమిపైఁగల సర్వభూతమ్ములందు
సఖరూపమునమన్న యాత్మనేనగుట
గుణివాచు శివుఁడుగుధువులఁ గొలుచు
కొలువు నాకెత్తిన గొలువు గోనయ్యెఁ
దలఁపూన్చి సలుకుమీ చలయుపోదేది

వరమున్నదో! భక్తవరులకప్రాప్య
మిరవొందఁ గాన, మీరేఁడు లోకముల
ననియన్న విష్ణునియభిభాషణంబు
విని పుండరీకుండు వీనులయందు
నమృతంబు వట్టోడి, హస్తముల్మోగిచి
కమనీయరూప! నాకన్నులయందు
సతతంబువర్తించు బ్రహ్మస్వరూప
మతిమాత్రమాత్మఁ జిదాకారమగుచు,
భాసించు నట్టులే ప్రకృతియైసాత్య
కీపతి, పురుషుఁడై గీర్తింపఁదగిన
బ్రహ్మవు సగుణపక్షమునఁదోఁపంత్రు
నిహ్నవింపఁగనేల నిగమస్వరూప!
యామూర్తి నాకంటనాడినయపుడుఁ
గామధేనువుపాలు గార్చినయట్లు—
ఆనామమీవదినంటిన యపుడు
పోనలై యమృతంబు చూఱగొన్నట్లు—
నాతండ్రిసేవకైఁ బ్రీతిగొన్నప్పు
డీతనువునయం, దహీన సాయుజ్య
మోక్ష సుఖమ్ముల మూఁగినయట్లుఁ—
చక్షుశ్శ్రీవాఽధిపశయన! నాకింకఁ
గోరనేమున్నది! గోరుకొమ్మన్న
నేరకుండుటయన్న నిన్నెన్నకుండు
టగునో! యిప్పట్టునననుకంప దొలక
యగపడినిల్చినహంగుతో సతము
నిలిచి సద్భక్తులఁ గొలుపులు మెచ్చి
కలకాలమునుఁగామ్యములఁ జిల్కనలయు
పుండరీకుని భక్తిపుష్పించినట్టి
డిండీర వనమింకఁ బౌండరీకాఖ్య

పేకొనవలె, నన్నుఁ జేకొని ప్రోచి
వాకులకందనివాఁడ! రక్షించి
వందుకుఁ, బుండరీకారమండపముఁ
గ్రందున నీకు సార్థకమైనపేరు
పాండురంగఁడటంచుఁ బ్రథయొక్కఁటబ్బుఁ
బండరిపురి లోన శాశ్వల్లుదాన,
నొకతీర్థమిచ్చోట నొదికంబుగాఁగఁ
బ్రకటింప వలయునర్వాఽఘనిబర్హ
ణమ్ముగా నివి నాకు నెమ్మదిఁదోఁపఁ
గమ్మనికోరికల్ గమలాక్ష! యన్న
వినిసంతసంబి యావెన్నుండు నట్ల
యనిబహ్నుసాత్యకులనుఁ గటాక్షించి
పుండరీకుని పత్నిఁబోలఁగాఁజూచి
యందకుఁబిల్చి యాయమ మనంబలరఁ
బలికి యాశీర్వాదములునించి చెంత
నిలుచున్నలక్ష్మితో నెలమినంకించి
తమిమీఱఁ గృష్ణావతారమ్మునందుఁ
గ్రమముగాఁ దాల్చినకళలనుబూని
కమలోదరుఁడు దక్కఁకళలుబ్జగించి
యమలాత్మకుఁడు దైవమానాటినుండి
పాండురంగండన్న ప్రథఁబూవి సొగసు
గండరించిన రూపుగానిల్చివాఁడు
కటితటీ విన్యస్తకరుఁడౌఁచుగరుణ
బటమెగయఁగనున్న బురుషోత్తమునకు
ననుగుణంబుగ లక్ష్మి, యాదివై దర్పి
యమకంపదొలుక రుక్మిణిగాఁగనిలిచె
శ్రీకాంతకృత పుండరీక తీర్థమున
లోకమ్ములో నఘాఽనీకవిస్తార

చెణములై వెలసిన సకలతీర్థములు
గనుకని బఱితెంచికలిసె నప్పాట—
పాండురంగఁడు భక్తఫలకల్పకంబు
పాండురంగండు రూపంబుపేకొన్న
వరతత్త్వమీ వాదుభావనయందు
గిఱికొన్నమూర్తి యోగిరి రాజపుత్రి!
ద్వైపెనేగద! భక్తకులమనోధనము
ఫలితాఽవతారుండు పాండురంగండు
వెలసిన విధము దక్షలకాఽక్షుచేత
వెలయింపఁబడినట్టి విమలతీర్థమ్ము
జనితాఽఘములవారి నమరెడుచొప్పు,
యనియిట్లు శంకరుండానందపులక
పరిమిళిత తనుండు భాషించినట్టి
పరుసన సూతుండు పరమవిజ్ఞాన
యుతులైన మునులకు నొడికంబుగాఁగ
మతపడఁ జెప్పిన, వితతసంతోష
వికసిత నేత్రులై యకలంకమూర్తు
లకుటిల భావార్ద్రిమగురీతి వంద
నందనువకుఁ జిదానందరూపునకు
బృందావనాఽఽధీరబృందాఽవనునకుఁ
దలవంచి మ్రొక్కి యమ్ములసూతుఁజూచి
పలికిరీ విధమునవలఁతు తౌమునులు
మాయందఁగరుణించి మానాథుఁజరిత
దీయని పలుకులఁ దెలిపితివీవు
మామనంబులలరె మఱియొక్కకోర్కె
ధీమహాత్మ! సూత! దీర్ఘపుమయ్యదియు
చంద్రరేఖామనోజ్ఞంబుగాఁబాఱు
చంద్రభాగానది సతతంబుఁబండ

రీపురమందు, వయ్యావగయెట్లు
బ్రాసంచెవచట నిరూపింపు" మనగ
మునులయా నతిఁదలఁబూన్చిసూతుండు
వినయసుందరముగా వినిపించెనిట్లు—
త్రిపురంబులందున దీపించితొల్లి
యపకర్తలగు రాక్షసావళదుల్ మ
దించి నాకంబుమర్దించి వేలుపులఁ
బంచారముగ విఖాళించి గుబ్బెతల
గబ్బిగుబ్బలఁగ్రుమ్మి, ఘనముగాఁగ్రమ్మి
ఎబ్బెతులెగఁజిమ్మి చెలువుదొలంతు
కట్టడంబులు గూల్చి యట్టడుల్ దుల్చి
కట్టుగ్రముగరేఁగి కాఱియల్గూర్పఁ
ద్రిదశులందఱుఁగడు దీనులై యెపుడు
మదనాంతకునిఁ బ్రోవు మంచుఁ బ్రార్థింప
నలికాక్షుఁడెవరేగి, యాదైత్యవీర
కులములఁగూల్పంగఁ దలఁపునఁదలఁచి
ధరణీత లంబెల్ల నరదంబుగాఁగ
నరుణచంద్రములు చక్రాకృతుల్గాఁగఁ
దొలివల్కు లనికిఁ గోత్రలపేయదాటి
ఖళికించు ఘోట్టాణములుగాఁగ విమల
ప్రణవంబుగనగోల బ్రహ్మసూతుండు
ననుచతుస్స్వరములు జానువగ్గంబు
లగవతివిల్లు పన్నగపతిగుణము
జగదేకగతియైన శౌరిబాణమ్ము
గా నడచి కరోరకహాకహారావ
దూనదైత్యాంగనా మాన సుందగుచుఁ
గల్పాంత కాలవిక్రమమూర్తి పోరు
సల్పి యాదైత్యులఁబడిం పురమ్ము

లఱగాల్చి యమరులయాదవదల్మాల్చి
హరుఁడుద్రిలోక శంకరుఁడౌచువెలసెఁ—
డెంపరియైనిల్చి త్రిపురదానవులఁ
జంపినదాన దోషము సంక్రమించి—
దానిఁబాపికొనంగఁ దపముమఁబట్టి
మానితంబుగను శ్రీమాశంకరి యను
తలమున నిల్చిన, నెలఁదాల్పుమేన
వెలలిన చెమట నిర్వేలమైపొంగి
యాపగయై శీకరా౽౽రావమెసఁగ
నాపన్నఖగమృగమై యాపులించి
పుండరీకుని గృహమ్మును మ్రింగరాఁగఁ
బాండురంగనియానఁబట్టి, తత్క్షేత్ర
పాలకుండై యున్న భయదహుంకార
శీలుండు మొగి భీమసేన భైరవుఁడు
గనుబొమ్మలార్చి యుత్కటముగానార్చి
వణఁకదిక్కరు, లేచి బాహుప్పళించి
గదఁబూన్చినంతవ గడగడ వడుకి
బెదరియానదిరసాపేశంబు వదలి
మొరయుటమాని-సుందరచంద్రరేఖ
వరుసవ నిత్యయౌవనమూర్తియైన
నందనందనునింటిముందట భక్తి
కందళితానంద కలికలధ్వములఁ
బాఱుచున్నది, పాపపంకనిష్కాన
నారూఢయైనరెండవ గంగవోలి,
దానిచెంగటనున్నదాన తీర్థమ్ము
దానమాడిన నఘదాన ధనమ్ము
హరిఁజూచి శాపంబుదొలఁగినయట్టి
హరిహయుఁడచ్చోటఁ బురము నిర్మింప

మనిపంప, మయుఁడు దదాజ్ఞ భావించి
కనులకుఁ జిలుకలు గ్రమ్మించుశిల్ప
మెసలార నిర్మించె నించుమించులను
బసరింపఁగాజేయుపండరీపురము
ననియిట్లు సూతుఁడభ్యర్థితుడైన
మునులకు వినిచినశౌనకచాప్పార
వైష్ణవభక్త నిర్వ్యాజసంస్తవన
నిష్ఠాతుచేత సన్నిహితశబ్దార్థ
భావనామయుచేతఁ బరిడరీనాథ
జీవనౌషధుచేత జిరకాలజప్త
భాసురాష్టాక్షరీ పరమంత్రవర్ణ
భాసిత జ్ఞానవిభాతృప్తుచేత—
శ్రీపతిప్రతిరూప శ్రీనివాసార్య
పావనుకొండమాంబాపుత్రుపాద
వందనామోద సంభవుచేత భక్తి
తుందిలుచేత నిర్ధూతాంధకార
పండరినాథది వ్యాంఘ్రముని పేరఁ
బండువుగాఁ గళావరిణాహమునకు—
శారదాకింకిణీఝుణఝుణత్కార
పూరపూరిత శబ్దవారంబులెసఁగఁ
బలికిన పండరీభాగవతమునఁ
గులమౌళిపుండరీకుని చరితమ్ము
చెలువాఱఁగాఁత భక్తులకుబండరువు
కలిమలాపహంమానకుల శోపమమ్ము

(పుండరీక చరితము సమాప్తము)

చొక్కాముళునికధ

పండరీభాగవతము
(చొక్కామేళుని కథ)

ఆతని పంచముండందురే గాని
పాతిత్యరహితుండు బ్రాహ్మణుండతఁడు—
ఆతఁడజ్ఞానియంచందురే గాని
యాతతబ్రహ్మవిద్యావేత్త యతఁడు—
ఆతఁడనాచారియందురే గాని
వీతకాంక్షుఁడు యోగవిత్తముండతఁడు—
ఆతఁడు మలినుఁడంచందురే గాని
పూత మానసుఁడైన పుణ్యుండతండు—
ఆతఁడు దరిద్రుఁడంచందు రేగాని
యతనుకైవల్య రాజ్యాఽధీశుఁడతఁడు—
అతఁడు సామాన్యుఁడంచందురే గాని
యతిశయగుణుఁడు భక్తాఽగ్రేసరుండు—
వెలివాడ కడవీధి నిలచిన గాని
యిల సకలంబును వెలిఁగించునతఁడు—
సంసార బంధసంసక్తుఁడే గాని
కంసారి పదయుగాఽఽకల్పుండతండు—
పాండురంగని ప్రాణపదమైనవాఁడు
పాండురంగనిసేవ ప్రాణమౌవాఁడు—
భక్తాగ్రగణ్యుండు భక్తిజీవనుఁడు—
భక్తిప్రకాశుండు, భక్తైకతనుఁడు—
పరిహాసమునకైన బలుకఁడుమృషలు
పరకాంతలన్న తెప్పలనెత్తి కనఁడు—
పరుషభాషణములు పలుకఁడెన్నండు
పరుషవర్తనుల సంపర్కమేయండు—

ఉపకారపరుఁడు ప్రత్యుపకృతిఁగోరఁ
దపచారములు సేయఁ డార్యులయెడల—
శాంతి భూషణుఁడు విసర్జితేషణుఁడు
దాంతిసంయుక్తుఁడేకాంత రక్తుండు
కరుణైకరిష్ఠుండు పరతత్త్వవిదుఁడు
పరమభాగవతుండు పరమవైష్ణవుఁడు
పావిత్ర్యపరివేష భాసురముఖుఁడు
దేవవిప్రార్చనాధీనమానసుఁడు
దండితాక్షోద్వృత్తి, దర్పవర్జితుఁడు
పండరిపురమున వసియించువాఁడు
మెచ్చనర్హుఁడు. చోఖామేళ నాముండు—
మచ్చరేనట్టి సన్మాన్య చరిత్ర—
యర్ణవగంభీర యార్ద్రవాక్పూర
పర్ణసీయ విచార వానియిల్లాలు—
పలుకదెవ్వరితోఁ బలికెనయేని
కలుషసంహార భక్తగాథలవలుకు—
చూడదెవ్వరివైపు చూచెనయేని
చూడాశిఖండుని స్నూడ్కులఁజూచు—
తలపదెయ్యదిగూడ తలచెనయేని
తలచునురాధికాధవుని వైభవము—
నవ్వదెన్నఁడు గూడ నవ్వెనయేని
నవ్వు సంకీర్తనానందైకవశత—
మనసునందంతట మాధవు భక్తి
కనుదమ్ములంతట గాంభీర్య భరము—
చేఁతలన్నిట రంగసేవాఽభిరతియుఁ
బ్రాఁతిగవెలుఁగ నప్పద్మాయతాక్షి—
దారిద్ర్య మొకయలంకారమైయదుక
య్యోరిమి రూపెత్తియున్నదో యనఁగ

విలువడిదీర్చు నిజేశునిదేర్చు
కలహాసములనె ఎల్లలబొజ్జనింపు
వారికెన్నఁడు మనోభారమేలేదు
వారికెన్నఁడు వేడియూరుపే లేదు—
కలదు లేదనుచింతకలనైన లేదు
కలుగని దాని, కాకాంక్షయే లేదు
సుకములమత్తెక్కి సొక్కుట లేదు—
వికటాపదలఁగ్రుంగివ్రేగుట లేదు—
మఱువఁ గూడని భక్తిమఱచుట లేదు—
మఱువంగఁదగువాని దఱచుట లేదు—
పాండురంగఁడువారి పరమదైవమ్ము
పాండురంగఁడువారి భాగ్యైకఫలము—
వారిసంసారమ్ము పండరినాథ
కారుణ్యపూర్ణ కేదారతలమ్ము—
వారితలంపులు పండరినాథ
చారుకాంచనమయా స్థానసౌధములు—
వారిచిత్తమ్ములు పాండురంగఁడు వి
హారమ్ముసేయునుద్యాన వాటికలు—
వారిజీవితములు వరుఁదనసూత్ర
కారుఁడాడించు గంభీరఘట్టములు -
భక్తియేజనకుండు భక్తియేజనని
భక్తియేచెలికాఁడు భక్తిసద్గురుఁడు—
భక్తియేదైవమ్ము భక్తియేరక్తి
భక్తియే ప్రాణమ్ము ప్రాణబాంధవుఁడు
భక్తిపీడిన వారిబ్రదుకులేలేవు—
భక్తి గాకున్న బ్రపంచమేలేదు—
వారిదాంతత్యచాపల్యమ్ము భక్తి
వారిలక్ష్యమెభక్తి భక్తియేసిద్ధి—

పాండురంగని కన్నవరుఁడంచులేఁడు
పండరిపురికన్న వాసమే లేదు—
తావి పూవియుఁబోలె తాళమ్ముగాన
మై విశ్వనాథసేవాభిరక్తియును
గైవల్యమట్లు నిష్కళుషమ్ము వినయ
భావమ్ము గీర్తియువలె తత్త్వచింత
వైరాగ్యమునుబోలె పరిణతంబగుచు
ధీరమౌ యనురాగ పూరంబు బొదలఁ
జరియించుచుందురు శాంత్యైకపరులు
పరమభక్త్యావేశ భరితమానసులు—
విషమాక్ష వనజాక్ష భేదవాదంపుఁ
గసటు సోఁకనియట్టి ఘనభక్తివోలె—
వారిదాంపత్యమ్ముదురితాఘమ్ము
సారవన్నిశ్రేయసైకఫలమ్ము—
పులకలు మల్లికా కలికలువోలె
నిలువెల్లఁదలలెత్తి నెట్టికొనంగ—
వర్షస్నాతము శాద్వలభూమివోలె
హర్షాశ్రువులను దేహముదొప్పదోఁగ—
స్వేదబిందువులు, విచ్చిన తుమ్మిపూల
మూదలించుచు, ఫాలమున బారుగట్ట
నెలుఁగురాపడఁగఁ గన్నులుమూతపడఁగ
లలితహాసంబు చెక్కుటనీడఁజూడ
ప్రేమ మఱచి చొక్కామేళ భక్తుండు
దానుగానముగాఁగఁదన్మయంబంది—
కండోలవీణపై గరములు చేర్చి
పాండురంగనిగూర్చి పాడెడువేళ—
అతనిభార్య భక్త్యావేశవశతఁ
జేతంబు జల్లనఁ, జిగురింపఁదనువు

కుచ్చెళ్ళకువిఁగుప్ప గూరమై పడగ
వచ్చెరువుగఁగాలియందెలుమ్రోయ—
పారవశ్యంబున బైటదొలంగి
కోరంపుఁగుచములుగ్రుళ్ళింతలాఁడ
నడుగులుబుడిబుడి తడఁబడుచుండ
మెడను గమ్మనిసోగమెలికెలుదీర
నుదులయందున వింతనొక్కులుగూర
నడుగడుగందు నెన్నడుమువడంక—
కొప్పులో దురిమిన కుసుమప్రజంబు
గుప్పళ్లలిడఁగఁ, జెక్కులు పూతబూయ
తలకొనిమూర్ధకుంతలములు ఫాల
తలమును గమిచి నృత్యమ్ముసేయంగ—
నంకురిత స్వేదపంకిలంబైన
కుంకుమరేఖ చెక్కుల జాలువాఱ
సుకుమార యగు నదీసుందరి వోలె
ప్రకృతిమనోజ్ఞ దివ్యపురంధ్రివోలె
నాడును మధురభావావేశవశతఁ
బాడును పాటలోఁ బాటను గలిపి
పాండురంగనిపాదభజనంబు విడచి
యొండుకార్యము వారి కున్నదిలేదు
వారి సంసారనిర్వాహంబు భక్త
భారవాహకుఁడైన పాండురంగనిది
ఈరీతి నవసుధాధరాఽనుకారి
వారిజాక్షుని భక్తిపారతంత్ర్యమున
దినములానందసందీప్తముల్ గడియ
లను బోలెఁ జిటికెలోఁ, గనుమూయునంత
గతియించుచుండె నేకాంత భక్తులకు
మతి లగియించునే! మాయాఽనురక్తి!

లలిత వీణారాగవలితమౌ నెడఁద
బలిపుష్టరావంబు భావించునేమి!
రసపూర్ణకిసలయగ్రాహి కోకిలము
విసపుటాకులు గొన్ని మెసవునా యేమి!
తరుణ కల్హారగంధాకర్షితాళి
బురదగుంటలయందుఁ బొరలాడునేమి!
చాతుర్యవతిఁ బొందు చవిచూచి నతఁడు
మూతి విప్పని ముగ్ధఁ బొందునా యేమి!
లలితేందుఖండకలాపని ధ్యాన
కలితుండు చిటివేల్పు కొలము గొల్చెడునా!
పంచాక్షరీమంత్రపరనపరుండు
వంచితుండగునొ శాబరమంత్రములకు!
గరుడవాహనభక్తిగాథాపరుండు
పరికించునేమి నశ్వరచరిత్రములు
ఆర్తరక్షకకీర్తి కీర్తనారతుఁడు
ధూర్తమానవుల సంస్తుతు లొనర్చెడునా!
శౌరి సద్గుణగణశ్రవణతత్పరుఁడు
సారహీనులకతఁ జర్చించునేమి!
మఱవఁ డెన్నఁడు భక్తవరుఁడు గోవిందు
మఱువండు భక్తులఁ బరమకారుణ్యుఁ
డా చొక్కామేళున కండగా నిలిచి-
కాచికొన్నాఁడు లోకైకప్రభుండు
తన భక్తచిత్తము త్తలపడెనేని
తన దొరతనము రిత్తకు రిత్త గాదె!
యిటులుండ నొక్కనాఁ డేకాంతమందుఁ
గటితట విన్యస్తకరుఁడైన వాని
రంగని దనచిత్తరంగంబునందు
ఎంగారముగఁ బ్రతిష్ఠించికొన్నపుడు

మెఱుగారు తొలకరి మెఱపును బోలి
పరువెత్తె వాక్కు భావమ్ము చిత్తమునఁ
దినదినంబునుగూడ దేవాలయంబు
గనులు జల్లఁగఁ గాంచఁగంటినే గాని
గుఱుతైన బంగారు గోపురంబునకుఁ
గరపుటంబులు మోడ్వఁగంటినే గాని
యిష్టదైవమ్ము దర్శించు ధన్యులకు
సాష్టాంగపడు నదృష్టము గంటిగాని
పరమభాగవతుల చరణరజంబు
గర మర్థి ధరియింపఁ గంటినే గాని
తారకమనువు సంసారబంధన ని
వారంబు, భజియింపఁగంటినే గాని
తారకనామ గంభీరకాసార
వారితరంగవిహారి హంసమ్ము
తారకమంత్ర దివ్యాంగనాహృదయ
పారమ్య నవనవప్రణయవర్ధనుఁడు
తారకమంత్ర నిత్యానందదాయి
శారదీకమనసీహారకరుండు
తారకమంత్రదుగ్ధార్ణవశాయి
తారకమంత్ర ముక్తాహారహారి
తారకాద్యాక్షరోంకారపంజరుఁడు
తారకమనువనీతరుణమాధవుఁడు
తారకైందవకలాఽఽదరశివశాలి
తారక దివ్య భాగీరథీజలధి
తారక పుష్పగంధమ్ము పవిత్ర
తారకమృదుహాసతారకితుండు
తొలివల్కు మొదవుల వలపించువాఁడు
చిలిప నవ్వుల సుగంధిలమైనవాఁడు

పాలబుగ్గలఁ గళల్పిండినవాఁడు
ఫాలాక్షునకు వేఱువడరానివాఁడు
వల్లవీమానై కవశ్యతోహరుఁడు.
కల్లరి, చిక్కిచిక్కని మాయలాఁడు.
అర్చావతారుఁడై యమరినవాఁడు
చర్చింప దేవతాసార్వభౌముండు
వాని మూర్తిని జూచు భాగ్యంబు నాకు
ఏనాటికిని గల్గ దేనాఁడు గలదో!
గోపురద్వారంబు దాపున జేరఁ
గోపగించెద రర్చకులు పొమ్మటంచు
నాపూర్వజన్మ పుణ్యములెప్డు బండి
గోపాలదేవుండు గొలిపించికొనునో!
కన్నులు జల్లఁగాఁ గనుగొను నియతి
యున్నదో! లేదో! నాకొక్కసారైన
యెన్నాళ్ళ కిటు బరీక్షించునో గాని
కన్నులు కాయలు గాచె నిప్పటికె
కారుణ్యమెన్నఁడు గలుగునో గాని
తీరని విరహంబు భారమై తోచె
నేమిసేయుదు నింక యెట్లు వేగింతుఁ
గామితంబొడఁ గూర్పఁగలుగువారెవరు!
పాలపొంగులువోలెఁ బైపైనెత్తివచ్చు
నేలీల వీయానలింకింపఁగలను!
పాయక సద్భక్తవరుల రక్షించు
తోయజాక్షుఁడె నాకు దూరమైనాఁడు
హరి హరీ! యెంతటి యపచారమయ్యెఁ
దరుణార్కనేత్రు నిందయొనర్పవగునె!
తోయజాక్షుండేమి సేయునా విధికి!
చేయంగ లేదేమి చిత్తమే యున్న—

చేయునో! చేయఁడో! చేతుఁ బరీక్ష
పాయునో! డాయునో! భక్తవత్సలుఁడు—
వందునో! యెందునో! నిందుభాగ్యములు!
పాండురంగుఁడు గృపావరుఁడౌనొ! కాదొ!
కనుగొనవలె నేఁడు కచ్చితంబుగను—
నను భావములు హృదయంబున దోఁచి—
శివమెత్తినట్టులు చెంగున లేచి—
యవయవంబులు తూల-నడుగులు బోల
గనుగవ బ్రాల్మాల-గన్నీరు జాల
దొనకంగ నెలుఁగును వణకంగ దనుకు
దనుకంగ మోదమ్ము బెణకంగ నెడదఁ
బెనఁగొన్న వలఁపులు విరుపీకొనర్ప—
ఎగముడి పీడి విచ్చిన కల్వపూలు
మొగముపై వెంద్రుకల్ మొనవయాడంగ—
దీనదీనములైన దృక్కులు మునవ
దానమాడినయట్లు ధారలుగాఁగ
స్వేదంబు గురియంగఁ జేతులనెత్తి
యాదిపూరుషుని నాహ్వానమ్ము సేయు
వదువున-భావంబు వొడవైనయట్లు
నడచుచుఁ దనవెంటఁ గదువడివచ్చు
జవరాలితోనైన చర్చింపలేక
యవశుఁడై రంగదేవాఽఽయతనంపు
చరమ మహాద్వార సవిధమ్ము జేరి
వరధూళి ఫాలంబుపై ఘటియించి
తోరంపు భక్తి చేతోవీధి వెలుఁగ
ద్వారపాలకులకు దండంబువెట్టి—
భవరోగహరునకుఁ బాండురంగనికి
భవభావితుండైన పాండురంగనికి—

భక్తి జీవనుఁడైన పాండురంగనికి
భక్తసత్త్వుండైన పాండురంగనికి——
శ్రుతి వధూసీమంత శోభాయితునకు-
శ్రుతి వతంసిత చరిత్రోదారునకును——
ధరఁజాగి మ్రొక్కి సాదర భక్తి యుక్తి
కరములఁ గన్నీటి కరడులుబట్టి
నిలఁబడి రుద్ధమై యెలుఁగు వణంక
పలుకులా వస మతి వలవలగాఁగ
పెదవులు చలియింప పదముడువణక
వదనంబువాడ సమ్మదముతూగాడ
నెదనాన్చికొనియున్న యిల్లాలికండ్ల
నుదయించి స్రవియించు నుష్ణబాష్పములు
దలపైని బడి తారకలఁ బురుడింప——
నిలకు వాల్చిన హృదయేశ్వరిమాపు
దనపదంబుల దోయిఁబెనఁగ నిశ్చలత
బొమవడినట్టి చూపులపూలు సల్లి
తనదైవమైన రంగని కర్పణముగ——
మనసులోపలి నెగుల్మాన్పంగలేక
పలుకఁగలేక పల్కక యుండలేక
పలవించె నీగతిఁ బరమ వైష్ణవుఁడు
యేమిరా రంగయ్య! యేమిరాజియ్య!
యేమిరా! నాభాగ్య భూమిగోవింద!
లోకంబు చీఁకటిఁబో కార్చు నీవు
చీకటి కోవలోఁ జేరినావేమి?
సకలంబు నీవుగాఁ జరియించు విభుఁడ
నాకమూర్తిలో నిల్చియున్నాడవేమి?
కొలచు భక్తుల మనంబులు రెచ్చగొట్టి
కులుకు తావుల గర్భగుడిలోఁజేరి

దాఁగినావేమిరా! దయలేనివాఁడ!
యోగిపుంగవ మానసోర్ములలేవా!
కమలామనోజ్ఞ వక్షస్థ్సలి లేదో!
తమకింపనునుదాప తలిమంబులేదా
విహగ నాయకపక్ష వీధీవిహార!
గుహవంటియొక చిన్ని గుడియేమి నీకు!
మడుగు గోపురముల మధ్యలోఁజేరి
మడిగట్టికొన్నావా! మాతండ్రి! నీవు!
ఉడుకు వేదన తూగిపడు భక్తికన్న
మడుగెక్కువేమిరా! మాధవా! నీకు!
అతి పవిత్రము హృదయార్పణ కన్న
వితయైన ఎలుపిచ విద్దెలే ప్రియమొ!
యెదజీల్చికొనివచ్చు నేడ్పులకన్న
వదరెడు కైతవ వాక్యంబులితవా!
మానంస్తుతులు నీకు మనసునకెక్కె
వో! సర్వ భూతదయార్ద్రిక్త హృదయ!
నా భక్తిలోనె యున్నదొ లోపమొకటి!
నా భాగ్యమందెయున్నదొ లోపమొకటి!
కోపమ్ము లేదు నాకు మునీంద్రవంద్య!
లోపమేమిటికి నిరూపింపవోయి!
యేభక్తిఁ జూపెనోయి! కుబ్జ తొల్లి!
యేభక్తి జూపెనోయి యుద్ధవుండు!
నేభక్తి జూపెనోయి! గజేంద్రంబు!
ప్రేతల మనసులు వెలిఁగించినావె!
నాతండ్రి యేలరా! నన్ను గన్గొనవు!
యెన్ని రీతులుగాఁగ నిన్ను నొప్పించి
యున్నానొ! దయజూపవోయి! రంగయ్య!
నీవు గోపము పేయ నిల్చునా! లోక

జీవ కోటుల దయాసింధు! రంగయ్య!
మావంతు దోషసమాచరణంబు
నీవంతు సైరణ నిజము రంగయ్య!
తప్పులన్నిటిఁగూడ దయనక్షమించి
యొప్పులుగాఁ జూడవోయి రంగయ్య!
శరణాగతులనేలు దొరవీవుగాక
మఱి యెవ్వరున్నారు మహిని రంగయ్య!
శరణాఽఽగతత్రాణ బిరుదంబుగట్టి
పరికింపవేమి నీభక్తు రంగయ్య!
కనుపింపరా! కండ్లకఱవులుదీరఁ
గనుగొందు నిందిరాకాంత! రంగయ్య!
కనుపింపకున్న నీక్షణమందేటోయి
పనిబూని నీభక్త పక్షపాతంబు
మెఱమెచ్చులంచును మేదినియెల్లఁ
దిరిగి చాటింతు నుద్ధురత రంగయ్య!
కనుపింపరా! భక్త కల్పవృక్షంబ!
కనుపింపవోయి! లోకైక ప్రభుండ!
కనుపింపరావోయి! కజ్జల నీల!
కనుపింపవోయి! శ్రీకామినీ కమన!
వినబడలేదా! నా వేదనాధ్వనులు!
వెనుకాడు చున్నావా? విచ్చేయుటకును!
గరుడదేవుఁడులోన గాచికొన్నాఁడా!
గరుడసాహ్యములేక కదలవో! స్వామి!
కరిమొఱవిన్నప్డు గరుడుడేమాయె!
త్వరపడి నీ యాయుధమ్ములు మఱచి
పరుగెత్తినావు కావుర! పాండురంగ!
యరమరలేల చేతుర! నాకుఁగాఁగ!
అలఁత గూరిచదా! నీయంగ కంబులకు

నలకాలమూర్తి! కినలఁత మెక్కుడిది!
మఖమూర్తి నిద్రనే మఱితివోయేమొ!
నిఖిలసాక్షికి నీకు నిద్రయెక్కడిది!
శరణాఽఽగతుల మమ్ము మఱచితివేమొ!
పరమ చిన్మూర్తికి మఱపులెక్కడివి!
మాన సమన్యచింతానిమ్నమేమొ!
యానందమూర్తి దుఃఖాంశసంగతుఁడె!
కనుపడనేవలెఁ గన్నులముందఁ
గనుపడకున్న నే గదలనో స్వామి!
రార! దీనాఽవనాఽఽచార భండార!
రార! శ్రుత్యంగనారసకర్ణపూర!
రార! దుర్వారసంసార నిస్తార!
రార! నిష్పారకూపార గంభీర!
రార! ధారా ధర రమణీయదేహ!
రార! నాయూర్పు! రారా! పాండురంగ!
పసిడి గజ్జెలు కలక్వణనంబులీన
రసమయంబగు వంశిరాగముల్వాడ
నెమలికన్నులగుత్తి నెత్తిపైగులుక
కమనీయ దృక్కులఁ గాటుకలొలుక
పదములు బద్మసంపదలు జూరాడ
బెదవిపై జిఱునవ్వు వెన్నెలేగాయ
కలవోలె కలలోని కలిమబ్బువోలె
నెలవోలె నెలలోని తెలినవ్వువోలె
నిలువరా! నా ముందు నీరేజనేత్ర!
కలకలనవ్వరా! కఱి గొల్లవాఁడ!
వత్తువో రావో! యావన్నులయెదలఁ
జిత్తమున్నదొ! లేదొ! జెప్పరా! స్వామి!
పలుకరా! నా తండ్రి! పండరినాథ!

పలుకరా! నాభాగ్యఫలము! గోవింద!
పలుకరా! నాకంటిపాప! నావెలుఁగ!
పలుకరా! నాపాలి పారిజాతంబ!
తలకొనినవసుధాధార జిందెడునో!
మదిలోని బిగువెల్ల మాయమయ్యెడునో!
యెదలోని కడితెరలింకిపోయెడునో!
దాచియుంచిన లిచ్చతఱిగి పోయెడునో!
పూచిన చిఱునవ్వు పొల్లువోయెడునో!
యేమి నా ప్రాణంబ! యేర! కన్నయ్య!
కామితార్థములిచ్చు ఘనుఁడీవుగావా!
పలుకనే వలెనీవు బలుకకయున్న
పలికించు వఱకు నా పంతంబుసుమ్ము!
పాండురంగని నమ్ము భక్తునికోర్కె-
బండనేవలయు నెప్పటికైన సత్య
మనుచు నీగతి వివిధాఽద్భుతరీతు
లను మేనుమఱచుచుఁబనవెడువాని
నెఱిజూచి విస్మయభరితమానసులు
పురివారలెల్ల గుంపులు గాఁగఁగట్టి
యవునవు నద్భుతంబని యెడువార
లవనిలో నిట్టిదు లఱుదనువారు-
ఔర! మహాత్యాగమనియెడువారు
దూరంబు నుండియే దొఁగెడువారు
పాండురంగని నమ్మి బ్రదికినవార
లుండిరే! యని నెచ్చుమూర్చెడువారు
పాండురంగఁడు భక్తపరుఁడేనివచ్చి
యుండఁ దేమనిగ్రుడ్లనుఱిమెడువారు
పాముకాళ్ళను గూర్చి పామేయెఱుంగు
భామపాతివ్రత్యమామెయే యెఱుఁగు

నిలకున్నయోరుపు నిలయే యెఱుంగు
జలధిగాంభీర్యంబు జలధియే యెఱుఁగు
గగనపై శాల్యమ్ము గగనమేయెఱుఁగు
నగజాతలోశక్తి నామెయే యెఱుఁగు
రంగనిదైన యభంగురచరిత
రంగఁడే యెఱుఁగు నిర్భాగ్యమానవులు
దెలియుదురే! యని పలికెదువార
తెలిసితి మని కలకల నవ్వువార
లగుచునాడుచునుండ నంతకంతకును
నెగచిన నవ్వడి నింగిఁదట్టాడ
ఇంతలో దేవాలయాంతర్నివిష్టు
లంతర్గతజ్ఞాను లతి వక్రగతులు
క్రోధ ధూమ్రాక్షులు-కుటిలకటాక్ష
బాధిత సద్భక్తవరులు జల్పకులు
శాంతిహీనులు లోభసంకీర్ణమతులు
దాంతివర్జితులు నితాంతాఘయుతులు
రంగపదధ్యాన పంగుమానసులు
భంగురసౌఖ్యచాపల్యరూషితులు
హరివినిందకులు బాహ్యాచారరతులు
పరమార్థ మూర్ఖులు పరనుతిపరులు
దేవాలయార్చకుల్దెలిసి యపహాస
భావంబు వినమట్లుఁ బ్రాఁకనిల్వెల్లి
బలువిడి పరుగెత్తి బయటికివచ్చి
యలజడిఁ జేయెత్తి యదలించి నిలిపి
పలుకు పల్కుచునఁ గ్రోధభరధూమ భామ
దలకొన వివశులై-తరటిరీగతిగ
యోరి! దురాచార! యోరి! చండాల!
యోరి! దుర్వాద గర్వ ద్రిక్రహృదయ!

ఓరియున్మాది! యోరోరి! బాలిశుఁడ!
యోరికపటవేష! యోరి యజ్ఞాని!
తలకొని కన్నులు దలకెక్క నేమి!
చిలుకావరము గన్నులు గప్పనేమి!
మద్యంబు చేసేను మత్తెక్కనేమి!
యాద్యుని సేవ నీ కబ్బునా! యేమి!
నిత్య స్వరూపుండు నీయింటికావో!
సత్యంబు వలుకు మసత్యవర్తనుఁడ!
నక్కచేరునయేమి నాగలోకంబు!
ముక్కిడిగనునె యామోదసౌష్ఠవము!
కుక్క కాశికిఁబోవఁ గూడునా యేమి?
కొక్కరనేర్చునే గుప్తధర్మములు!
బధిరుండు గాన మాస్వాదింపఁగలఁడో!
యధ మాధములు ముక్తి నందంగఁగలరో!
ఖండదుర్భాషా ప్రపంచదూషితుఁడు
చండాలునకు నేటి సన్మార్గవృత్తి!
యతినింద్యమృగపలాఽఽహారదృష్టులకు
మతిఁగల్గనేర్చునే మాధవభక్తి!
యానవజటిలదుర్వాసనా గ్రంధి
యావరోజాక్షునాహ్వానింపఁ గలఁడో!
మలజుష్టదేహాఽభిమానకష్టుండు
మలహరునామ సంస్మరణ కర్హుండో!
యంగణారికి దృష్టి కందనివాఁడు
దొంగప్రెముక్కలతోడ దొరకునా! యేమి!
శ్రుతివధూస్తనముల జొక్కెడువాఁడు
పతితులమనసులఁ బవళించునేమి!
వేదాంతవాక్య సంవేద్యుఁడౌవాఁడు
వీధిజోగులఁ గూడి నెలకొందునేమి!

నిత్యసూరులయెద నిల్చినవాఁడ
సత్యవాదుల వంటి చరియించునేమి!
యోగీంద్రహృదయాఽనురాగియౌవాడు
భోగులకంటికిఁ బొడసూపునేమి!
నారదగానసానందుఁడౌనాఁడు
పీఁఅడిపాటకు వేకారునేమి
భళి భళీ! నేటికి పాండురంగండు
వలచినాఁడయ్యా! వలలఖాదిభక్తి!
వాఁడెట్టులో భ్రమవడినాఁడ నుండు
చూడనేర్చితిరెట్లు నుండు మీరెల్ల!
వచ్చునప్పుడె మీరువానితోఁగూడ
మెచ్చి వచ్చనిపులు మేఁనారేమి?
యెద్దినె నన్నచో నిదియును కద్దు
కద్దని గాటికిఁ గట్టుండనెదరా!
వీనితో నిప్పుడు నిర్ధలేశ్వరుఁడు
బూని యాభాషణములు వేయునేమి!
వాలినరతివెంట వచ్చునా! యేమి!
చాలు చాలిక యుపచారవాక్యములు
తరలుండు లేకున్నదరలింతు మిమ్ము
పరభయంకరుఁడైన పాండురంగండు
ఓరి చొకామీళ! యోరంత ప్రౌద్ధు
పారంబు లేనట్టి వాదముల్ద్రవ్వఁ
దిరికెగా లేము నారమేయంబు
సేరనర్హంబౌ యజ్ఞీయస్థలమ్ము!
పూతంబు రంగగోపురమును దాకి
బ్రాఁతె! బండాలుండు బనివడి నిలువ
రంగదెచ్చట! సీదువంగడం బెవట!
సంగతి యేరీతి సరిపడునోయి!

వెలివాడలోపలఁ బలికినయేని
వెలవచ్చు నీపాటి వెలఁతిమాటలకు-
వెట్టిభక్తుల వెట్టిమొట్టియాటలకు
గుట్టఁదే మావాఁడు గోరిక పడఁగ?
నంతఁగానీ వాఁడెయైనప్పుడూర
కింతకుఁ బలుకకు మిట్టిమాటలను
గదలు మిచ్చటినుండి కదలలేవేని
గదలింతుమిపుడ నీకాళ్ళు బంధించి
యని యిట్లు బూజారులాగ్రహాయత్త
మనముల బెదరింప విని చొకామేళుఁ
డంత దిక్కుల నేత్రకాంతులు నిమ్మ
మంత శీర్షంబెత్తి యంతకాంతకున
కాదిపూరుషునకు యజ్ఞమూర్తికిని
వేదవేద్యునకు సం విత్స్వరూపునకు,
నంధకాంతక భావనాంబర మణికి,
నంధకారైక సంహర్తకు, నిఖిల
కర్తకు యోగవిహర్తకు మఱి య
కర్తకు, విష్టప భర్తకు మ్రొక్కి-
తనకట్టెదుట నిల్చి తఱుముచు నున్న
వనరుహాభవసంశయముల నర్చకులఁ
గరమర్థి గనుగొని-కరములు మోగిచి
శరణార్థినని నమస్కారంబుసేఁ
పరమార్థగంధబంధురములు వినయ
వరణీయపీయూష పరిపూరితములు
శాంతిశీతలములు, సరసస్ఫుటములు
దాంతిపూతములు, ముక్తాప్రతిమములు
వేదాంత రాహస్యవీథిదీపికలు
బోధవారణ కర్ణమూల ఘంటికలు

తుందిలరసము లానందకందములు
సౌందర్య సౌధశిల్పమ్ములు ముక్తి
కాంతామనోహర కర్ణతాటంక
కాంతమ్ములైన వాక్యమ్ములు గూర్చి
పలికె సాయుజ్యభావానందభరము
వలువొప్పననుభవించిన పుణ్యులార!
దేవతాంశజులు, భూదేవులు మీరు
భావింప మీకన్న భగవంతుఁడున్నె?
యాదిపూరుష ముఖంబందుద్భవించి
వేదముల్ నేరిచి విపులవిజ్ఞాన
బోధకులై లోకములఁ గడ తేర్చు
సాధులు కారణ జన్మలు మీరు
మీకట్టెదుట నాయమే మాకుఁబల్క-
లౌకిక సౌఖ్యసమాకర్షితులకుఁ
దావయుక్తులకు నిర్వ్యాంతదీప
కోపమజ్ఞానుల కురుపాపరూష
తులకు బద్ధులకు మూర్ఖులకు మదాంధ్య
భులిత వర్తనులకుఁ, గలిసేవకులకు
బహుజన్మవాసనా పరిదూషితులకు
కహ కహ నినదహంకార బద్ధులకుఁ
జకణరజంబుల శిరసావహించి
యరిగెద మఱలుట కన్నముందుగను
నాదొక్కమనవి విన్నవ మాచరింతుఁ
బాదస్థలివి బ్రహ్మవాదులు మీరు
వహియించి దయ యనుగ్రహము సేయుండు
దహతహ మదుపు నుత్తరమొందు నాకు
మాలనంటిరి నన్ను మాలనే యౌదు
మాలవానికి రక్తమాంసముల్లేవొ?

మాలఁదన్నంతనే మనుజుఁడుగాఁడొ!
మాలవానికిఁ బరమాత్ముఁడు లేఁడొ!
మాలని హృదయంబు మడిగట్టలేదొ?
మాలని చూపులు మాలలే యౌనొ?
వెలివాని కన్నీరు వెలలేనిదౌనొ?
వెలివాని భక్తియుఁ గుణహీనమౌనొ?
సర్వభూతములందు సమముగా వెలుఁగు
సర్వేశునకు నివాసము సేయ యోగ్య
మౌనొ! కాదొ! యేమి మాలని మనసు
దీనావనవ్రతాధీన మానసుఁడు
దీనులందఱఁగావ దివురునే గాని
మానునే యార్తుని మాలవాఁడనుచుఁ
గడలినెల్ల జలంబు గలియునో లేదొ?
గడలికి నంటునే గశ్మలమింత?
పావకుండన్నిటి భక్షింపఁడోటు
పావిత్ర్యమునలోటు వాటిల్లెనేమి?
యక్షరోచ్చారణం బండరౌ వర్తు
రక్షరం బంతట క్షరమాయెనేమి?
యిలపైని మలినంబు నిలిచినయంత
నలవసుధకుఁ బూజ లడుగంటెనేమి?
గాలి సర్వంబును గప్పు బతములఁ
గూలెనే దానితోఁ గులగౌరవంబు
సకలంబుపై ప్రభాచయముగుప్పించి
వికలమైనదియొ సవిత్రుని బ్రదుకు
సత్యైకవశునకు సర్వేశ్వరునకు
నిత్యరూపునకు నీ నియమ మెక్కడిది?
కాదు కాద న్న వాక్యమ్ములు గూడఁ
గాదన్నవానికి భేదమెక్కడిది?

ధరణి సర్వంబును దాసుగా వెలుఁగు
పరమూర్తికి యేల తొందర మేమి?
తాకుటయేదొడ్డ తప్పుగానౌనో?
తాకకయే మమ్ముఁదామున్న సృష్టి
జేసినాఁడా? యేమి? జీవేశ్వరుండు?
యానకు పాదుదివ్యస్వరూపుండు
నామహా మహాదల్ప నైతిమయేని
యీమూర్తి వీక్షింప హక్కులేదేని
వానిపూజకు మేము బాహ్యులమేని
వానిపాదమ్ములు బట్టరాదేని
వానిప్రసాదనం పాదమునకు
దీన మర్త్యులు ప్రయత్నింపరాదేని
మమ్మేల సృజియించె మహాపైనిదానఁ
జన్మలు చుట్టు దుఃఖమ్మున నలిగి
కాలునెడందల కన్నీట దడిసి
సోలియార్పుల చింతగూరి నశింప
వలెనంచునో! భక్త వత్సలత్వంబు
ఫలియించునో భేదభావమేయున్న
నేకస్వరూపుఁ డనేక రూపుండు
శ్రీకాంతునకు నిట్టి చిన్న తలంపు
యుండునా? కరుణకు భండారమైన
పాండురంగఁడు భక్త పరతంత్రుఁడెపుడు
సారంగని యెడంద మలినంబు గాదు
సారంగమూర్తికి మడుగు లేసున్న
మావాని ప్రేమకు మచ్చయే లేదు!
మావాని లీలకు మరియాదె లేదు!
యలనాఁడు శబరియెంగిలి దినలేదా?
వలనొప్పు రంగఁడు వానిలోమైల

వెలి పులికాపులు దొలుచునాయేమి?
యాల బుట్టినట్టి భక్తుల నోళ్ళయందు
నానిన రంగని నామమంత్రంబు
ధ్యానంబొనర్పంగఁ దగునయ్య! మీకు—
మలినంబుగాలేదా? మైలగాలేదా?
గులము నుచ్ఛేదింపఁగోరిన ద్రౌణి
శరమును దొడిగి రోషంబున విడువ
పఱచి యా యభిమన్యుపడతి గర్భంబు
నరిది యస్త్రంబు శఫరమ్మువోలె
దఱిగనుద్యోగించు తఱుణంబునందు
నుదరస్థుఁడగు బిడ్డఁడో కృష్ణ! కృష్ణ!
సదయాత నన్ను రక్షణ సేయుమయ్య!
శరణాగతుఁడనంచుఁ బొరిబొరినేడ్వ
మఱువక యంగుష్ఠ మాత్రశరీర
మునుదాల్చివెసఁదూరి జననిగర్భంబు
చనవుదొలంక రక్షణముసేయండె?
రంగఁడాపొత్తిగర్భంబున నెంత
యొంగిలి యంటెనో యెవ్వరి కెఱుక!
మనవలె నేక్రోధమాత్సర్యలోభ
గుణములఁ జిక్కస్రుక్కునె ప్రేమమూర్తి!
యగధారి కౌక త్రోవ యన్నదేలేదు
పగబట్టి మీరేల పట్టి కట్టెదరు?
భక్తుల భృకుటి సేవకుఁడు రంగండు
భక్తుల కరిగాపు పాండురంగండు
భక్త సదృక్త్యేక వశుఁడురంగండు
భక్తులతీరని బలము రంగండు
భక్తులహృదయమే భగవంతు గృహము
భక్తుల భావమే పరుని భావమ్ము

భక్త సంతోషమే పరుని సమ్మదము
భక్తునిదుఃఖమేపరుని దుఃఖంబు
భక్తుల యెదలనే భగవంతుఁడుండు
భక్తులవఎయింత్రు భగవంతునందు—
నిరుపరకును భేద మిసుమంతగాన
మెఱి పెట్టియేరీతి పరికింపనైన—
చిక్కఁడు వ్రతముల చిక్కండుక్రతుల
జిక్కఁడు మఖముల నొక్కభక్తునకు
నిరతంబు ప్రభువు సన్నిహితుఁడై యుండు—
మెఱమెప్పులకులోగి మరగఁడుకొరి
భగవంతుపై భావ బంధమ్ములేక
వెగడువేషమ్ములు వేఁనయంత
దొరకదునిజముగా, దుర్లభమైన
వరముక్తి సామ్రాజ్య భద్ర వైభవము
భక్తియోగము పావ వనకురారమ్ము
భక్తివక్తుల కెందు బాధలేలేవు
పాండురంగఁడు వేఁడునలుకునోలేదొ
పాండురంగఁడుగాన వచ్చునోలేదొ
జూడనిందొకసారి జూతును గాని
చూడాకలాప విస్ఫురితుఁడౌ వాని
చంద్రభాగా మనస్స్వామియౌవాని
చంద్రికామధురహాసము జిల్కువాని
గోధూళి ధూళిత కుంతలశాలి
రాధాస్తనాశ్లేష రతుఁడైనవాని
ఫల్గునరథజయ ధ్వజుఁడైనవాని
వల్గునేత్రముల చాపలముల వాని
ప్రేవల్లెవాడల విహరించువాని
గోపగోపీ మనోగప్తుఁడౌవాని

కారుణ్య మంజులకాంతియౌవాని
తారుణ్య వలిత మంధరశైశవాఢ్యు
బంధు జీవక బంధుపాటలాధరుని
ఎంధుకవ్యాపతి ఎంధురయాను
నదె! వచ్చుచున్నవాఁడద్దంబు దొలఁగుఁ
దధరబింబపుఁగాంతి యదిగో! ముందటను
బదముల గలకలక్వణవంబుఁవిగో
వదన బింబము నందు వలఁతి నవ్వదిగో
భోవనిత్తురుమీరు భోసీకుఁడయ్య
భావవాగురులచేఁ బట్టంగ నిందు
శ్రుతులకందనివాఁడు చోద్యమౌవాఁడు
పతిత పావనుఁడైన పాండురంగడు
వచ్చుచున్నాఁడు నాపాలిదేవుండు
మెచ్చికొన్నాఁడు నేనిచ్చుపూజలకు
ననిముగ్ధుఁడగుచు దేహంబును మఱచి
పనవుచుండెడి వాని భక్తాగ్రగణ్యు
గనుకొని యర్చకుల్ కలకల నవ్వి
కనుఎంచినాఁడయ్య కన్నులలోనె
రంగధాముఁడు వెఱ్ఱివెంగళయ్యలకు
సంగంబులో భక్తిబొంగి బోయినది
ఏమవారలున్న చెప్పెడి వారిలేమి?
వననిధి మోకాలి బంటిదేయంద్రు
నడునడురా! మాం! నవ్వులచేటు
నడువీధిలో నిల్చి నాట్యమాడెదవు
ముచ్చటేమిది పీని మొనపు త్రోయుండు
రచ్చకెక్కిన నింక హెచ్చు కుండేమిఁ
యని పల్కి పదుముల నంగవస్త్రములు
బెవ వైచి బిగియించి వీరులై నిలిచి

మొదట నా యిల్లాలిఁ బున్నెంపుఁబ్రోవు
సదమలభక్తి కాసార యరుంధ
తినిబోలు సాధ్విని, దేవసంభవను
దనికిన కన్చి, ముందలపట్టి యీడ్చి
మెయిగ్రుద్దియాచోఖామేళుని దరిఁ
వయిపయిఁబడఁదన్ని బరబర పీడ్చి
యెక్కడున్నాఁడో నీ నిక్కంపుదేవుఁ
డిక్కడలేడు చూపుమీ యంచుఁద్రోవఁ
గాయంబు బేపెత్తి కమిలిపోవంగ
గాయంబు లందుండి కారెడురక్త
పూరంబు జాల్గట్టి పాఱ నుచ్చ్వాస
పారావతాంగుళీ పాటలనేత్ర
పరిసరంబులనిండి బాష్పముల్ దొరఁగ
శిరమున కుంతల భరమువ్రేలాడ
నంగముల్సోలఁ యుయ్యాలలూగంగ
భంగంబునొంది కోపంబింత లేక
బలవంతముగ నగ వెలయించి, వారి
కిల జాగ్రమొక్కి యంఘ్రిధూళిగొంచు
శిరమున ధరియించి షుటలమఱించి
మఱలని చరణముల్ మఱలింప లేక
యక్కడె నిల్చి ధైర్యమ్మును లేక
యొక్కడే సారిగ నోరంగ! రంగ!
కనిపించె నీ ప్రేమ కపటమే నోయి!
పనిచేటు నీ భక్తి పనికిరాదోయి!
నగధారి! ' యనిగొంతు బగులంగనార్చి
నగనిండు కొవ తన మగువపై నొఱఁగి
యవశుఁడై పేరెగ్గృహంబు భక్తుండు
నవమానమున జిక్కియలమట బొందు

శారిభక్తుని జూచ నేరక యస్త
ధారుణీ ధరమందు జేరెను సవిత—
యర్చక తతి హృద యమ్ములఁ దమము
బేర్చెనో యన బర్వె మింటఁ జీకటులు
అక్షమ పరమభక్తావజ్ఞఁజూచి
పక్షులు గూండ్లలోఁ బారాడ కుదిగె
నీరపూవులకాంతి దారాడి మింటఁ
దారకానికరంబు దండడి వెలిఁగె
విదిత భక్తుయెద వికసింపలేదు
నదవద యైన దేహంబున నుండి
దొరఁగు శోణిత ధార దరుగనే లేదు
ధరణి ధూళిపాళి దనికిన కన్ను
గవనిండికొని, వానకాళులు గట్టు
నవమాన బాష్పంబు లాగనే లేదు
పరమార్థ భక్తిసేవలుసేయఁబూను
తరుణి చేతలు మదిదాకనే లేదు
బడి బడి నడలఁబైఁ బడునాసబలుచు
బడుతల ముంగురుల్ దడవనే లేదు
ఖండితమ్మైన వృక్షమ్మును బోలెఁ
బాండురంగా! యంచు బడినాఁడు బడమి
నెంతజేసితివోయి! యిందిరారమణ!
పంతంబు నాపైనె పట్టినావేర!
నేనుతాళుదునేమి నీ పరీక్షలకు
హీనుఁడ జడుఁడ దుర్జ్ఞాన దూషితుఁడఁ
విచ్చుక పైనన విధువజ్రము! సుమ
గుచ్ఛంబుపైనన గ్రూరాగ్ని శిఖలు!
వనశాఖిపైనన వజ్రాయుధమ్ము!
గొనబు తీగెకునైన గొడ్డలిపెట్టు!

ముదలమ్మతోడనా బుకీలజోడు!
పసవంటివారిపై బ్రబలపరీక్ష!
యవునోయి! నీవు మున్నార్జించినట్టి
ప్రవిమలకీర్తిసార్థక మయ్యె నేఁడు!
సలలితమ్ములు తంతు సంతతుల్నేయ
తళ తళలకు లోఁగి తిటియు కీటములఁ
జలపట్టి భక్షించు సాలీడువోలె
చిలిప చేతల మెఱుంగులఁ జూపు భక్త
కులముల మొగ్గ కన్నులు మోసపుచ్చి
వలపు లేవట్టి చేతల వలయించి
పారమ్ములేని విభ్రాంతిలో ముంచి
ఘోరదుఃఖమ్ముల గ్రుంగ దీసెదవు!
నిన్నునమ్మి యెవండు నిర్వాణసుఖము
గన్నాఁడు గన్నార? గన్నార లేదు
నీవుబూనిన రమణీయ హారములు
పావనపదభక్త బాష్పప్రణంబు
నీవేణురంధ్రవి నిర్గతరవము
దావక భక్త సంతతి పెట్టుమూల్గు
నీపదంబులను క్వణించు గజ్జియలు
దావదూషిత భక్త తతిమానసములు
నినునమ్మువారల నిఖిలంబు నాదె
యని కొందు వెన్నఁడో యొప్పిచ్చినట్లు
యెన్ని జీవులు నిన్ను నెదల ప్రేమించి
కన్నీట నీపాద కంజాతములను
గొలిచి నీకయి సుఖంబులు బలిపెట్టి
ఫలియింపనట్టి యాశల గూరి, మిడికి
మట్టిలో నైక్యమై మాయయున్నారో?
నెట్టన లెక్కింప నేర్తురెవ్వారు?

కరుణావిదూర! నీచరితంబులందుఁ
బరమాణువంత ప్రేమరసంబెలేదుఁ
నిన్నునమ్మిగృహంబు నిజపతిసుతుల
నన్నల దమ్ముల, నందఱవిడచి,
మానుగా నీయెడ మానంబునకును
ప్రాణమానములు నీరాజనమిచ్చి
యున్నారె! ఇద! గోప యువతులు మున్ను
గన్నారె! సౌఖ్యంబు గన్నీరుగాక!
కడవచంకను బూని గాళింది జేరి
కడుమరులేర్చి నీకయి కాచికాచి
తడఁబడినట్టి రాధా సతీమణికి
నొదగూడెనే సౌఖ్య మూర్ఛలుగాక
ధర్మవిహీన! నీ కర్మంబులందు
ధర్మలేశంబు తథ్యంబుగాలేదు—
బనులన్ని దీర్చి సంబంధమ్ములేని
మనుజుని బోల్కి భాషణములాడెదవు
హితులహితులని లేకెవ్వరికేని
సతతంబు న వకృతి సల్పు చుండెదవు
భీభత్సమొగము దప్పించిదంభమున
సౌభద్రుఁగల నిలోఁ జంపింపలేదా?
ధరలోన గర్ణురథమ్ముగ్రుంగించి
శరముల నరునిచే సురిగింపలేదా?
తఱిని శిఖండి ముందరనిల్పి ధర్మ
వరుఁడు గవ్వడికి నుపాయంబుసెప్పి
[illegible]మరవదీసూను నడిగింపలేదా?
సమ[illegible]ంబులో గర్ణుశక్తి వద్దు
వారలె[illegible]రు లేరు బార్థుభ్రమింగెదునో?
గౌరవుల[illegible]దీర్పఁ గలుగువారెవ్వ

రనుభయంబున భీమ తనయునిరేఁ
కొనికొని శక్తిచే గూల్పింపలేదొ?
పాండవులను మాత్రమొండుచోఁ జేర్చి
పాండవేయులను నశ్వత్థామచేత
గొఱమాలి గొంతులు గోయింప లేదొ?
యఱకాలిలోఁగన్ను నదుమగాలేదొ?
భృగుమౌని చరణముల్ బిఱకెడువల్లె
తగవరి! నీకింక ధర్మమేదోయి!
నిన్నవ నేఁటికి నీప్రేమ నమ్మి
కొన్నవారినిఁ బట్టఁ గూడునుగాక!
దినమురాత్రియు నేక దీక్షతో నాదు
మనమున నమ్మి కొల్చిన గాని, నీకు
కరుణగల్గకపోవఁ గారణమేమి?
పరమాతాచరణ సంఫలితావతార!
ఈనాఁడు దర్శనం బీకున్ననాదు
మేనుదొఱంగనే మిక్కిలి ప్రతిన!
యని కృతనిశ్చయుఁడైనట్టి వాని
కనుగవయెదుట రంగఁడు కాంతిపూర
పూరితసకల కుటీర భాగుండు
ధీరమందస్మితహారి నేత్రుండు
మధుకరకుల వశంకర కాకపక్ష
మధురిమసీమ సమ్మాన్యవశంగ
వాసుఁడు భువనైక కోశోదరుండు—
శాంతదేవతా సార్వభౌముండు—
వల్లవీహృదయదీపమ్ము! కటాక్ష
వల్లవోల్లాస సంపాదిత మురళి
మురళీ సుధాభవ్య సరస వేదోండ
ఖురళికామల్లుఁ, దక్రూర విధ్యాన

వనభూమ్యనల్ప కల్పక పాదపమ్ము
వనమాలికాదామ వాసనాయుతుఁడు—
తిరచిరాజన్నట్టి దేవుండు మౌని
వరతపఃఫలదివ్య పాదపద్ముండు—
ఝణఝణక్వణన సంకుల రత్నరోచి
రనుబద్ధ మంజీరు, డవ్యయానంద
ధామాంగుళీధామ దామ ప్రకల్పి
తామేయ కృతక సౌంధ్యస్ఫూర్తి దేవ
కీర్ణకము, రాధికాతనూవల్లి
కాతంద్రసురత రేఖాబద్ధమూర్తి
రాసవండితుఁడు—దిగ్వాసుఁడై నట్టి
వాసుకి భూషణు పాలిదైవమ్ము
పరతత్త్వమెదుట సంభ్రమముననిల్చి
కరములుదట్టి చౌకామీటుబిఁడవ
నిలువెల్ల పులకల పొలములురేగ
తలఁపెల్ల నానంద తరళంబుగాగ
మొగమెల్ల నగవులు మొనసికొనంగ
వగవెల్ల గరువంపు వగలుగారంగ
గన్నులు నిలువెల్లఁగప్పు కొనంగఁ
గన్నులఁ గన్నీరు కాల్వలుగట్టి
శ్రవణముల్ మెయినిండ జనియించి నిక్క—
శ్రవణంబులను సుధా స్వనములు మ్రోయఁ
బదములు నిలువెల్లఁ బరిధవిల్లంగఁ
బదములలోఁ దొట్రు పాటుసంధిల్లఁ
గరములు నిలువెల్లఁ గవిసికొనంగఁ
గరతలంబులు సముత్కలిత చలియింపఁ
జలితాంగములు క్రమవలితముల్ గాగ
వలపంబులో మాత్మభావముల్ రేఁగ

గాలిలోఁ దిరిగెడు కరణిగాయంబు
లీలవమ్మదమున దేలియాడంగ
పరిపుల్లనేత్రముల్ గిరగిర దిరుగఁ
దిరుగు కన్నులవెంటఁ బ చుట్టఁ గాంతి
మదియెల్ల సంతోష మదమునఁదూగి
కదలి కదలకపై ని గడ్డకట్టంగ
వవనియంతటను బ్రహ్మానందవార్ధి
కవిఎ నృత్యముపేయు కరణిదోపంగ
ధరణి సర్వంబును దానయైనట్లు
ధరణిసర్వముగూడఁ దామగానట్లు
దనదన్నభావమే దఱఁగినయట్లు
దనదన్నభావమే బెనగొన్నయట్లు
దానెరంగనియందు లీనమైనట్లు
బూనిరంగఁడు దనలోనె యున్నట్లు
దఱఁపులంతంతకు మెలికెలు దిరిగి
తలమేది పేగ తంద్రములౌచు నడుగ
దనచుట్టునొకవేయి తరళ తారకలు
గమగొనలందు నవ్వెవయించి చూడ
తనమేన పేయి సౌదామనీ లతలు
గనకన వెలుగుఁలఁ గదగి ప్రాకంగ
తనయెద కత ఘనాఘనములు విరిఎ
కొనకొని యమృతంబు గుండలగురియ
చూచి కాంతుల దారి చూడగాలేక
పూచిన భావముల్ దాచుకోలేక
పలుకఁగఁటోయి పల్కులు గొంతులోనె
గలకలనది యించి గడ్డకు రాక
నిలువెల్లవణక చేతులు దాచి యాళ
ఫలియింప నాథ కృపారిజాతంబు

పదములు గమిచి పేరెదహత్తికొంచు
వదలించుకొనరాక బాహాలబిగిచి
పడియున్నవానిని భక్తాగ్రగణ్యు
గడకాల్కి మొగమునఁగళలీనుచుండఁ
గనులందుదొరఁగు శుభ్రాశ్రుల తెప్ప
లనువప్పళించుచు లసమానపులక
కంటకి తాంగియైకాంతుని యడుగు
లంటిఎల్లఁగ వంక ముందున దాల్చి
కనులుగూర్కిన కసుగందులపైపు
గనుద్రిప్పయెడనెడఁగను చున్నదాని
నిజనాథచరణ పీరణపు తమైన
రజము ఖాలించు శిరస్థలిదాని
మనసు మాయనిదాని, మానసకైశ్య
మును జీర్ణ చీరయుఁ బూనినదాని
పతిసేవసేయుటే వ్రతమైనదానిఁ
పతిజీవలకు మేలు బంతియౌదాని
దరుణి, చొకామేలు ధర్మపురంధ్రిఁ
గరమర్థిగనుగొని పురుషోత్తముండు
చిలిం నవ్వుల నిగ్గుచెలఁగియాడంగఁ
బలికె సీగతి భావబంధురంబుగను
మెలఁత! నీభక్తికి మెచ్చినావమ్మ!
వలయుకోర్కులు బిండవచ్చినావమ్మ!
వరణీయమగు బ్రహ్మపదవి గోరెదరా?
పరసుఖాకరమింద్ర పదవిచేకొంద్రా?
ధనదునకున్నంత ధనముగావలెనా?
వననిధికున్నంత వసుమతీరాజ్య
భరముగోరెదరా? వేగిరము వచింపు
మరమర లేక మీయావదీర్చెదమ?

పరమ భక్తులుగోరు వరము చెల్లించు
పరిపాటి మాప్రాణ పదమైన దబల!
యని పల్క వదనంబు నడ్డంబుద్రిప్పి
మనసులోపలియనస్మృతి యాం భక్తి
పరిమళభారబంధురములు తృప్తి
సురుచిరములు ప్రేమ సుఖశీతలములు
వైరాగ్యవాటికాప్రసవగుచ్ఛములు
ధీరతాగుణ పరిపోషకంబులగు
పలుకుల సిరితి పచియించెఁ బడఁతి!
తొలి మినుకులుగూడ వెలకట్టలేని
నీచేతలకు టీక నిర్మించుటకును
నాచేతనౌనా? నానాచిత్రవృత్తి
వెలయింతువెన్నియో వింతవేసములు
చిలికింతు వెన్నియో చిన్నెలు వన్నె
లలరింతువెందరో యార్త భక్తులను
పలికింతువెన్నియో భాషణంబులను
నీమాయలకు జిక్కెనెగడులోకములు
నీమాయలను దాట నేరరు సురలు
నాకథయే భ్రాంతినాశావతార!
లోకమ్ములందు నాలోకమ్ముడింది
చీకటియాక్రమించినవేళలందు
నేకమై వెలుఁగు నీకిచ్ఛ జనించి
సృష్టించితివి లోక చిత్రనాటకము
నష్టస్వభావంబు విష్టపాధార!
చెడును విరౌజంబు చెడుపరమేష్ఠి
చెడును లోకములు గీర్వదు గుబేరుండు
చెడనివారొక్కరే జీవేశ! నిన్ను
విడువ నేరని భక్తవీరలోకమ్ము!

పారదరసపరి ప్లవమైన సుఖము
గోరదు నీభక్తకోటియెన్నటికి
నీపదపంకజ నిర్మలధ్యాన
భూపారభంగడోలాపారవశ్య
నరసౌఖ్యమ్ములేక మునోలునెట్లు
ధరణి వైభవములు దత్త్వస్వరూప!
వన్నేటిజాళలు బన్నిలోభింప
మన్నావు ఫలమేమి? యోపాండురంగ!
నాతుల కిల ప్రాణ నాథుఁడేసర్వ
మాతని భావమేనా తలఁపోయి!
మెచ్చిభర్తకు శాంతి నిచ్చిన నాకు
వచ్చినట్లే సర్వవరములు తండ్రి!"
తదనంతరంబ భక్తావన పరుఁడు
సుదతి పల్కెడి ధీరసూక్తులకలరి
తలపోసి తలపోసి తడవకు మెచ్చి
కలగనుచున్న చొకామేళు జూచి
లేవవోయీ! దివ్య భావైకసంగ!
లేవవోయీ! భక్తిలీలానుషంగ!
పరమభాగవత శేఖర! యంచునొడివి
కరములదట్టి లేపె రమాధవుండు
తొలిజాతు గురిసిన తొలకరివానఁ
పులకించు నిలువు గన్నులై మొగమెల్ల
మైగనుంగొని యంతరానందమునకుఁ
బ్రాఁకిడనేరని బాలకత్వంబు
దలకొన నెట్టులో దొలఁగించి నిలిచి
సలలితమగురీతి సాష్టాంగ మెఱఁగి
నేనునేనని ముందు నిలిచి దూకంగ
బూనెదు దనతలంపులువిగ్గ బట్టి

వినయంబు, నయమున వేకారితనము
దనవాఁడనె స్వతంత్రతనిష్ఠురతయు
భక్తియు ప్రేమ సంబంధంబు నిండు
రక్తి సంభాషణా సక్తియుగూడి
పదపదంబున యందుఁ బరువుపెట్టంగ
పెదవులే నవ్వులై వికసింప సాధు
వరుఁడు చొకామేళ భక్తుండు పలికె
కరుణగల్గినదేవ! కంజాతనేత్ర!
వెలవచ్చెనేమిరా వెఱ్ఱి పాటలకు
ఫలమిచ్చె నీనాఁడు గుణహీనభక్తి
కడజాతివాని యీ కాంక్షగుర్తించి
గడపద్రొక్కితి వేర కమనీయదేహ!
యరుణాంబుజముల కొయ్యారమ్ము దిద్దు
చరణముల్గందెనో! నమవెనో స్వామి!
కరుణకై సర్వంబు మఱచెదునిన్ను
పరమపూరుషునింతపనికి రప్పించి
కొన్నాను నేనెంత క్రూరుఁడనోయి!
యన్న! నాయఘమున కవధిలేదోయి!
తరసదుర్గంధ బంధురమైనదాన
నరుణశోణిత రక్త ధరణియౌదాన
విశసితమృగ చర్మ వితతమౌదాన
బహుకరోటివ్యూహ భరితమౌదాన
మైరేయపాన దుర్మత్తచండాల
ఘోరపరస్పరాక్రోశమౌదాన
కలుషపిశాచి కాకరమైనదాన
వెలివాడలోనెట్లు వెడలివచ్చితివి
శ్రుతిపతి హృదయసంస్తుతుఁడైననీవు
పతితుల ప్రేమకు వలచినావేర!

శ్రుతిశిరః కోటీర శోభియౌ నీవు
గతిలేనియింటికిఁ గడలినావేర!
భవమనశ్శయ్యలఁ బవళించు నీవు
భవబంధితునిఁ జూడవచ్చినావేర!
కలిమి యొలంతి చూపులఁదేలు తేఁడ!
గులకరానేలను నిలిచినావేర!
తలఁపులతోట కావలికేవెలుంగ!
తలపోఁతలకుఁ జిక్కి దక్కినావేర!
నానావికస్వరనాదాఽవతార!
నావోటి పాటకు మానసించితివా!
కామితపూర్తి! సత్కారుణ్యమూర్తి!
నామూఁగ నోములు ప్రేమించినావా!
జలధికై ననుఁ జెలియలికట్టగలదు
కలుషమారకము నీకరుణకు లేదు
స్వామి! నీదైన దర్శనమబ్బెఁగాని
యేమి నీకాతిథ్యమే నివ్వఁగలను!
బడుగు వచ్చడమైనఁ బరువంగలేదు
గుడిసెలో నిన్నెట్లుఁ గూర్చుండఁజేతు!
వర్చింప నొక పుష్పమైనను గాన
మర్చి స్స్వరూపున నర్చింతు నెట్టు!
అని దీనవదనుఁడై యలజడినొందు
దనభక్తుఁగనుఁ గొని దామోదరుండు
భక్తాగ్రగణ్య! సద్భక్తిపై నున్న
రక్తి నా కితరమార్గములందులేదు—
పరమభక్తికి నేను వశుఁడౌదుఁగాని
బరికింపఁదద్భిన్నవర్తనంబులను
రమ్మ యొదము దేవళమ్మున కనిన
నమ్మోదమున నేను చమకితముమగ

మెలఁతఁగన్గొనెఁ జొకామీళభక్తుండు—
దెలిగన్నుగవయందుఁ దులకింపకాంతి
వనజసంభవుని బొడ్డునఁగన్నవాఁడు
కమలాకుచస్థలాఽఽశిల్పమౌవాఁడు
శమదమయుతులైన సంయమీశ్వరుల
భావపుష్పమ్ములపైఁ బ్రాలుదేఁటి—
భావజహరమస్త భాసురంబైన
జలముగన్నట్టి యంఘ్రులవాఁడు గొల్ల
చెలువలఁబ్రోచు వంఘ్రులవాఁడు దివ్య
మురళీనినాద భాసురుఁడు శ్రుత్యంత
తరుణీవిదగ్ధతాతాత్పర్యపాద
ధూళిరక్షితలోకపాళి దుర్జ్ఞేయ
కేళి నందవ్రజకీర్తి సౌరభము—
దేవర్షి విమలవీణావాద్యగీతి
భావార్థితయనింపు గంభీరమూర్తి—
శాస్త్రాఽనుగత సదాచార దుర్వార
నిశ్శంక విదళిత నిఖిలదావల్క
దివ్యవైష్ణవ భక్తి దీక్షాఽధ్వనీనుఁ
డవ్యయప్రేమభరాపూర్ణాఽవతారమ్ము—
వరభావధన పరాశరపుండరీక
కరిరాజ మునిరాజ ఖగరాజ, రాజ
రాజితప్రముఖ వీరాజితచరణ
రాజీవుఁ దతి శిరోదళితమఖాఽగ్ర
ఖండితదశకంఠ కంఠఘంటాప
థుండు—దుర్లంఘ్యపాథోధి గర్వాంధ
కారతిరస్కార కరిసహంకారుఁ
డారబ్ధమాన సేవాఽఽసక్తహనుమ
దాదివానరతోషకైకనిరాకు

లాదివ్యదక్షిణాఽపాంగరోచి
యలివిరి చూపులు విరియఁబూఁదేనె
పెరవోని నగవులు పెదవిపై జేర
నిరువురకునుఁ జుట్టుదిరిగి మొగిడ్చి
కరయుగమ్ములు నమస్కారంబుసేసెఁ
బ్రమదాశిరోమణి భక్తువిల్లాలు—
యమృత నిర్వాణాఽఽప్తరక్త నిదివె
నలపూలు గురిపెడి నాఽవనశీలి—
యలపాండురంగనిఁ గొలుచుభక్తులకుఁ
బడయంగ రానట్టి వరములు గలవె!
వడఁతి! నాజన్మకుఁ దొడవునీవందుఁ
బలికెఁ జొకామేళ భక్తుఁడిల్లాలిఁ
దెలివవ్వు బోలసె బొమ్మలయందునతికి—
వైశమరమ్ము! బోవలె ననుచున్న
శ్రీలాలితాకారు చిత్తమ్ము దెలిసి
కనుసన్న సేసెఁ జొకామేళు మడఁతి
గనుసన్నతోడనే గదలెభక్తుండు—
భక్తునివెంటనే పాండురంగండు—
ముక్తిలీలావతి మోహంకరుండు—
సీరాడఁ గన్నుల నిలచినతరుణి
వారిబాయలగనంబడు నంతమేలు
దెలిచూపుమల్లె పూవులఁ బూలసేసి
పులకరించెదు చిత్తమున పెన్కమలి
యానందమే లోకమై పాదుచుండె
దీనాఽవనాఽఽధారుదివ్యగీతములు—
పరమ భాగవతుండు పరమేశ్వరుండు
పరిగిరి చీఁకటు లల్లినదారి—
సనకాదులకు మనోధనమైనవాఁడు

ఈరేడు లోకంబు లేలెడువాఁడు
వారిజాక్షుఁడు వెలివాడలో లలిత
చరణముద్రలువైచి చనియెడువేళఁ
దళితోదలేచి యొక్కరుఁగాని బూజ
సేయవోపర మోహజీర్ణబుద్ధులకు
సాయుజ్యసక్తియేదాడ్పునఁగలుగు!
పులకించె భక్తుండు చలివెల్లువెన్న
లలపోనయుగుఁగమలాధవున్పర్శఁ
దలిరించెహరియు భక్తస్పర్శచేత
నిలవులంించె సీయఃర్వరి చరణ
రాజీవములు శోకఁబ్రతిని మేషమ్ము
తేజస్స్వరూపముల్ దివినున్నతార
కలు నేత్రములు విచ్చి కనియెనంత
ఫలదమవ్వటి భగవంతుఁలీల
పీఠితి నాలయద్వారమ్ము సేరె
వారిజాక్షుఁడు భక్తవరునితోఁగూడి
విరిసెడుఁబువులట్లు విచ్చెవాకిళులు
పరమేశ్వరునకు దెప్పరమైనదేది!
యమలవిజ్ఞానదివ్యప్రభానిచయ
తము ఘోరసరసారతారకమగుచుఁ
గొమరొందు నాగర్పుగుడిలోనఁజేరి
యమరంగఁ బ్రతిమలోనైక్యమైనిలచి
భాసించె నీగతిఁ బండరినాథుఁ
డీషల్లఎతహాసభూషణాఽ ధరుఁడు
ఫలియించె నేఁటిగోర్కులవంట! భక్త
కులదీప! చూడరా కులదైవతమ్మ—
పాండురంగఁడెనీకు వరపుదమోపెఁ
బాండురంగఁడు భక్తభావైకవర్తి"

యనియెచ్చరించిన నణులసీరు
దమవున కమృతసేచనముఘటింపఁ
బాండురంగా! యంచుఁబడియెఁబాదముల
యండ నవ్వాఁడు, దేహమువిస్మరించి—
కలలఁ బోలిన భావములు చిత్తభూమి
నొలుకంగఁగడిచిన దోరంతప్రొద్దు—
ప్రమదా మదోల్లాసపాణింధమంబు
రమణీయ రతిరాజరథసతచ్ఛత్ర
మమరనాథాంతః పురాంగనా లలిత
సుమరజః పరిపూర్ణ శుద్ధమంజూష
వాసవాశాకైశ్యభరపారితథ్య
ప్రాశాంధంతమోవార్ధి తంద్రికినిఁ
గన్నుల ఫలమైనగాదిలిసుతుఁడు
మిన్నను గొలఁనిలో మించురాయంచ
కించిదారుణ్య సమంచితపాండ్య
చంచలాక్షి దంతసమకాంత కాంతి—
దళీవెన్నెలఁబంచి ధరణిపాలించి
యపునపునితఁడంబు జాసనుండనఁగ
సరియైన సన్మార్గ సరణిచేమించి—
భువిగీర్తి వించి విస్ఫూర్జితుండగుచుఁ
బ్రాయంబుగై వ్రాలి పడమటిచఱలఁ
గాయంబు జార్చెదాక్షియణీధవుఁడు—
చందనాచలసముజ్జ్వల పుష్పవల్లి
కాందోళికాతల్ప హర్షాతివేల
రతిమల్ల సుఖసుప్తరాజత్కిరాత
వితతవక్షః కూట విభ్రుతాఽఽమోత
తతిచేత ఘుమఘుమాయితమౌచ శబర
శతపత్రదృక్పరిష్వంగ సమ్మోద

మదభరవిహ్వలత్పదమౌచు వీవె
మదిగగుర్పుఁగఁ జేయుమలయమారుతము
దెలతెలవాఱె దిక్కులఁ గాంతిపేరెఁ
దలఁగెరిక్కలు పొదల్దాచి త్రిభంగి
నెఱఁగించెఁగుక్కుటంబులు తెక్కలార్చి—
కొలఁకులలోని కల్వలుమూతిముడిచెఁ
గలకల నదియించెఁ బులుఁగుల గములు
నెలకొనెఁదమ్ముల నిండుగౌతుకము
ముగురుమూర్తులకునుమూలమౌవాఁడు
జగతీ సతికిఁదెల్వి సవరించువాఁడు
మొగుడుఁ దమ్ములఁజిక్కుమగతేఁటిగముల
వగమాన్చి ఝంకార పరిపాటిఁబూన్చి
శార్వరమగ్నవాసరరమాశ్రీల
సర్వతోవ్యాప్తిఁబిసాళింపఁజేసి
చక్రవాకాంగనాసంచయమ్ములక
వక్రసమ్మోదమ్ము వరదానమొసఁగి—
కాంతిదారిద్ర్యదుఃఖాక్రాంత హరిదు
పాంతంబులకునెల్లవసువులగురిసి—
జరఠహర్యక్ష కేసరకాంతికాంత
వరమయూఖమ్ములవాఁడు కృత్యంత
కామినీ కంక్రమమేఖలవోలు మేని
గోములవాఁడు దన్గొలుచు భక్తులకు
దివ్యమౌహేయి దుర్దినభేది హవ్య
కవ్యాత్మకుఁడు జగత్కారణంబు గర్మ
సాక్షి మందేహాదిరాక్షసవ్యూహ
విక్షేపణుండక్షి శాక్షేయమూర్తి
జగతీ సుపర్వనిష్ఠాపూర్తి పూత
నిగమతమండు సన్నిహాతధామైక

ధాముండు గర్వాణతతివంద్యమాన
ధాముండు గమలాక్షు దాక్షిణ్యదృష్టి—
తొలి చదువుల మేనవలచినవాడు
వెలుఁగులగని—ప్రొద్దు వెంచినవాఁడు
గలనిలోఁ బొలియు పీనులతొలిచెంకి
తొలికొండచఱియఁ దోచెను పవిత—
షదషడివంచవాఎరులైనవారు
మధునిషూదన భక్తిమార్గవర్తులు
చలమునడిందున ప్రకటాతి పీటు
దళుకొత్తువేషమ్ము వలపఁబూని
పులుగడిగిన ముత్తెములవోలెవచ్చి
తలుపులు దీఎలోపలఁ బ్రవేశించి
హొర గాంచిరచ్చటఁబడియున్నవానిఁ
గడలేనివాని శోకడఁగన్నవాని—
భవబంధములకెడబాఎనవానిఁ
బ్రవిమల భక్త్యేక భాగ్యమౌవాని—
ధరణికి శ్రవణావతంసమౌవానిఁ
సురలకునైనఁ బూజ్యుండైనవానిఁ—
జండాలుఁడైనను సనకాదిభక్త
మండలికెల్ల నమ్మాన్యుఁడౌవానిఁ—
బండరినాథుఁడే ప్రాణమౌవానిఁ
బాండురంగని ప్రాణపదమైనవానిఁ—
గని విస్మయాఽఽకృష్టముఖములఁ గలఁగి
క్షణములోనన యహంకారము ప్రొంగఁ
కటములుచిట్ల భ్రూకుటి సంచలింప
నిటలతటంబున నెరయఁ జెమ్మటలు
గమ్ములలోఁ బొగల్గప్పుకొనంగ
బిమ్మంత కోపంబు మిడిగాళ్ళవిడువ

బెదరించి ధరణిపైఁ బదములుగొట్టి
రదములు గొఱికి గర్జలు వెలిఁగించి—
తమలోన నందఱు దండుగాఁగూడి
కమిచివెండ్రుకలీడ్చి కాళ్ళతోఁదన్ని
రంగని గుడిలోకి దొంగవై వచ్చి
భంగంబునొందిన భ్రష్టుఁడ! లెమ్ము!
కడజాతివానికిఁ గావరమద్దు
పడినదండును వాని బయటికీడ్చి
దారిఁ బోయెడువారిఁ జీరిరప్పించి
చేరిచి యవ్వారిఁ జెప్పంగఁ దొడఁగి
రవునవు నిపుడు భక్త్యావేశమెల్ల
సువిదితంబైనది జూడుండుమీరె—
జగతి కన్నులు మూఁ వంతమనంబు
మగులుగా నిల్చిన మాపటివేళ
గుడిలోనికెట్లుఁ దిమ్ముఁడుదూకినాఁడొ!
యడుగుండు మీరె నాయంబు చర్చించి—
యనిపల్కు విప్రులయా భాషణములు
విని చోకామేళుండు వినమితుఁడగుచుఁ
బరమపూరుష దయాపవనముల్వీచి
భరమైనయాఘాత బాధ దొలంగ
నలఁత దీరిన హృదయంబునఁ బల్కు
పలుకునఁ గ్రొత్త కావులు వెలయించి
పలికె నీగతి భక్తి భావబంధురుఁడు—
కలిమాయలకుఁ జిక్కి కానరుగాక
గలదె! సర్వేశు చేఁతలకుఁ బారంబు!
కలహాసములను దిక్కులు వెలిఁగించు
మెఱుపులు దీర్పనేర్పరియైనవాఁడు
చిఱుచీఁకటులను నిర్జింప లేదేమి!

యెవ్వని వెలుఁగూని నవ్వును జంద్రుఁ
డెవ్వని కుడికంట నెసఁగుఁ సూర్యుండు—
యెవ్వని దయ నింగిఁబువ్వులు వెలుఁగు
నెవ్వని తెలివిచే నెనయు లోకమ్ము
లెవ్వని కనుమూయ నింకు సర్వమ్ము
నెవ్వని కరుణచే నింద్రాదిసురలు
నివ్వటిల్లఁ దలంతు రెవ్వఁడనంతు
డవ్వాని తలఁపుల కాటంకమేది?
చీఁకటికావల నేకమై వెలుగు
లోక పాలకున కాలోకంబు గొఱయొ!
కాలుష్యమునఁ గన్నుగావరుగాక
కాలమొక్కటి పేఱుగలదె తలంప!
కాలస్వరూపంబు గాదె రంగండు!
నీల నీరద రమణీయ దేహుండు
మాయాపతికిఁ గన్నుమఱఁగించువాఁడు
నాయింటికేవచ్చి, నాపూజమెచ్చి
కోవెలకుమనన్నుఁ గొనివచ్చినాఁడు
గావలివారడ్డఁగలరె దైవమును!
నీరీతివచియింపఁజేరినవారు
దారు రంగని కథల్దలపోప భక్త
వరుఁడౌట జర్చించి భక్తులక్షణము
లరిది చోకామేళునందుంట గాంచి—
పాఱులకెదురొడ్డి భాషించుధైర్య
పారంబు గొఱవడి సామవయముగ
బలికి రీగతి విప్రవరులార! యేల
గులహీనుతో వాదములు సేయమీకు
శాంతిభూషణులకు నందడిమేలె!
బంతంబుతో భక్తిబరికింపఁబడునె!

విడచుట లగ్గగు నీకనటన్నఁ
జడిముడి వడుచు-వచ్చినవారిభావ
ముద్రలు గమనించి పొమ్మురా! మూఢ!
భద్రమెప్పటికి రావలదిందుసుమ్ము
పండరి నాథ దైవము నీకులేఁడు
పండరి పురిలోన వాసమ్ము లేదు
పరమ పూతము చంద్రభాగకావైపు
జరియింప వలెనిది సమయంబటన్న
నందఱు వల్లె యంచనిరి విజ్ఞాన
మందులకీ భక్తు కుందేమియెఱుక!
సదసది యంతిమ స్పర్శదోషమ్ము
వదలించికొనయుక్త వర్తనల్సలుపఁ
అనిరి బ్రాహ్మణు లెల్ల జనములుగూడ
వినమిత శిరుఁడైన విష్ణుభక్తుండు
తలయెత్తిరంగనిఁదలపోసియార్చి——
వలవలఁగన్నుల బాష్పముల్గారియ
సాష్టాంగముగ నమస్కారంబొనర్చి
యిష్టదైవంబ! నీవింతచేసితివి
కానిమ్మటం చానబూనిగోవింద
దీనవ్రతాధారు దివ్యలీలలను
స్మరియించికొను చవశాత్ముడువోలె
సరగఁ బ్రవేశించెఁ జండాలవాటి——
వల్లంత దూరంబునందె వీక్షించి
యుల్లాస వశమున నుప్పొంగమేను
బిల్లలుదన వీడవెంటనే బిలువ
నిల్లాలు లక్ష్మియైయెదురేగుదెంచి
క్షతజపూరితగాత్రుఁగని యంఘ్రులంటి
వెతగూరిజరిగిన వృత్తాంతమేమి

యని మాటికినిఁ గ్రుచ్చి యడుగవచించెఁ
దననతికెల్ల గాథయువిస్తృతముగఁ—
దరుణియు నాయుదంతము నాలకించి
సురలకునైన భూసురులకునైన
నియతి దాటంగరానిదని గ్రహించి
భయనివారకుఁడైన పాండురంగండు
గతిగల్గ నాపదల్గలుగనటంచు
మతినమ్మి వారెట్టిమానిసులైన
పాఱులు మాన్యులౌ భావంబుఁజూడ
వారిజాక్షుఁడు భక్తిపరులందెగాక
పెఱచోట వెలయునేవింగడంబుగను
దెఱపేదియనియెంచి దేవుని సేవ
వఱఁగిన ఫలమేమొ! యంచునూహించి
వఱఁతిపైవమొవర్ప భర్తకుఁజెప్ప
వనితవమ్మతిగొని దివములోపలనె
జమవద నా చంద్రభాగకాపైపు
గుడిపె నేర్పుఱచె వక్రూరవన్నిభుఁడు—
కడఁగంటికొలుకులఁ గారుబాష్పములఁ
దననిసుంగులఁబూని తరళాయతాక్షి
వెనువెంట వడువంగ విదితభక్తుండు
చండాల వల్లకి సారెసారించి
పాండురంగనిఁగూర్చి పాడంగఁబోయి
యొలుఁగు చలింపంగ నెదపట్టుకొనఁగ
నిలువెల్ల వణకంగ నిలువంగలేక
పాండురంగాయంచుఁ బడిలేచియూర్చి
పంఢరిఁ పురికోర వాసంబు దీక్ష
భాగ్యహీనుడనంచు బావురుమనఁగ
యోగ్యవాక్యమ్ముల నూఱార్చెఁబత్ని

తరువాత రంగ గోపురమును గాంచి
ధర ఫాలములు సోకదండముల్వెట్టి
ప్రమదామణియుఁదానుఁదన ని సుంగులను
క్రమముగా నొసట ధరా ధూళిదాల్చి
పలుమరుఁగన్నులు పలఎ చూచుచును
దలఁపులు వెనుకకుపరలంగఁ బాద
ములముందు కీడ్చుచుఁబురివై భవంబె
వలనవోయెడునట్లు భక్తరత్నమ్ము
పురిసాధు జనులయూర్పులె దోడుగాఁగ
నరిగె సాయుజ్యభాగ్యమ్ము నుబోలె—
జరిగెను గొన్నివాసరములు చింత
మఱచెను భక్తుండు మానసంబందు
వీరజాషుండు సన్నిధిపేఎ వాని
కూఱట గలిగించియున్న విధంబో!
చెలఁగె భక్తుని గీతములు ముందటివలె
వలినాక్షిరసముగ్ధనాట్యముల్వెలసె
నొక్కనాఁడాతండు నిక్కంపు భక్తి
నెక్కొనమనమందు నేత్రముల్మొగిచి
తనకుటియెదుట శీతలశాఖిపీఠ
నొవరఁగూర్చుండి లోకోత్తరుగుణిచి
ప్రణుతి గీతములను బాడెడువేళ
వినమితమత్త దేవేంద్రకోటీర
మణికాంతి దంతురమంజులపదుఁడు
దనమోరమూపుచేతనె జగంబులను
కలిగించి వెలయించి పొలియించువాఁడు
తలఁపులుగుపియించి తనవోఁకలెంచి
తనువుపీడించి నెద్దినవివ్యమునులు
వనములఁ దపముఽ పట్టిన దొఽకి

దొఱకక యనద భక్తులవెంటఁబడుచు
దొఱకెడు వాఁడు చిత్తరువైనవాఁడు—
నారాయణాఖ్యఁ జెన్నారిదేవతల
తీఱని కోరికల్ దీర్చెడువాఁడు—
తొలిమిన్కువీణె తంత్రులనదియించు
మొలకనవ్వుల రాగముల నిగ్గువాఁడు—
గలిమలంబులనెల్లఁ దొలఁగించువాఁడు
తెలుగుముద్వంక నేర్పులయాటపాపి—
కటి తట విన్యస్తకరముతో లలిత
కుటిలంబులగుఁ జూపుకొనలతో ఘల్లు
ఘలుమంచుఁ బలుకు గజ్జెలతో నెసంగి
పెలవులఁ దొడుగు నవ్వులతో నటించు
నెఱిగొన్న ముగుద ముంగురులతో కాంత
కరవేణుదండ సంగంబుతో వడకు
నడుముతో చెన్నారు తెడగుతో నెమ్మి
తొడవుతో మదరేఖతొణికిసలాడు
నడుగులఁజెన గొన్నతడబాటుతోడఁ
గడుముచ్చటగ నిల్వఁగనుదోయితార
తలువిచ్చికొనఁగఁబుల్కలు గ్రమ్మఁదేరఁ
దలఁపులుగముచు సుడులఁ జిక్కి హృదయ
వనజంబు దిరుగుడువడగ సంతోష
మునఁ దోగితమపు కంపనమొంద బాష్ప
జలపాద్యమునఁజేసి చరణముల్గడిగి
తలవంచి మ్రొక్కి ముగ్ధమనోహరములు
బలుకులుగొంతులోఁ బారాడఁదిగిచి
పలికె నీగతి భక్తిపండినదేవా
' యేమిరా! రంగయ్య! యేమిరా! తండ్రి!
యేమిరా! నాభాగ్యమింత పండినది!

తరుణారుణాబ్జసుందరములు ముక్తి
పరిమళభరబంధురములు భక్తి
స్రోతో వికస్వర శుక్తిపేటికలు
చేతస్సమాధానజీవనౌషధులు—
పరమ భాగవత జీవంజీవ జీవ
ధరత్త్రైకపటువులార్ద్రజ్యోత్స్నలు శ్రుతి
లీలావతీ శక్రనీలబోధములు
ఫాలాక్ష చిరతపఃఫలములు భాగ్య
కూలముద్రణములు ఘోరసంసార
కీలితమాదృశ కృపణ జీవులకు
దొఱకనియవి భవచ్చరణముల్ నేటి
కెఱుకలేనట్టి నాకొఱకయిపూని
యెంతదూరమురాఁగ నిచ్చగించినవి!
సంతతభక్త్యేకసంగ! నారంగ!
యిన్నాళ్ళు నను వీడియెట్టులుండితివి!
కన్నులఁ గపురంపుఁగాల్వలుపాఱఁ
జేయు నీదర్శనంబాయె నీనాటి
కాయాసమెల్ల మాయంబైనదోయి!
పరమ పవిత్ర! నీచరణరజంబు
శిరముపై విరివోలెఁదుఱుముకోఁ గలిగి
పురుగైనమదికిఁ దొందరలేదు శాంత
నిరవధికానంద నీరధి! స్వామి!
నీవులేకున్నచో నిఖిలంబులేదు
నీవున్న లేనివి లేవురా! రంగ!
దీపప్రకాశంబు దివిరి వీక్షించి
త్రోపడిశలభంబుమాడి నశించు—
కలుషముల్ లౌకికాశలు వానివెంట
నలిగి విజ్ఞానంబుమలచునుజీవి—

నామదియెప్పుడా నందకందంబు
శ్రీమానినీవాహచిహ్న చిహ్నితము
పతితైక శరణమ్ము పతితపావనము
నతమౌనిమస్తమందార దామమ్ము
శ్రుతికామినీముగ్ధచుంబ నాశ్రయము
శతధృతి కల్పనాసంధ్యాంబరమ్ము
నీయడుగులదోయి నిలుచునగాఁత
నీయడుగులయందెమాయును గాఁత
యని పల్కి కనుదోయిఁగొనకొని పొంగు
వినయ బాష్పములర్ఘ్యవిధి దీర్చుచుండ
లలిత దృష్టిక్షేపములు రత్నదీప
ములనిల్ప నగవుల బొండుతోమాల
లలరించి ఫాలంబు నిలవంచి మ్రొక్కి
చెలువెల్లదనయందె నిలుపనవాని
చెలువు కందోయి నానలు దీఁగ్రోలి
పులకలుదనువెల్లఁ బొలయుచుమండ
లాలితా కారవిల్లాలివిఁజేరె
కాలుష్యవ్రాతచౌకామీశుడపుడు——
చూడవె, నవనీత చోరుఁడౌవాఁడు
నీఁడెదర్శన మివ్వవేంచేసెనిప్పు
డనివల్క నమృతార్ద్రమైనట్టిమాటఁ
దనువెల్ల శ్రవణముల్ దలకొవనిమచుఁ
దనశరీరంబెల్ల మనములుగాయ
మనముల యందెల్ల మమతకొంగారఁ
దనదేహమెల్లఁబాదంబులై నట్లు
వనజాక్షియవశయై బరుగిడివచ్చి
మొగమెల్లఁగన్నులై మొనసికొనంగ
మగనెల్ల భక్తియే నాట్యమాడంగఁ

పులకసస్యంబులు ఫలించియున్న
యిలవోలి యోర్పెరూపెత్తినయట్లు
నిలిచి-రంగనిపాదతలములయందు
తలవంచి మ్రొక్కిన తలనూచి క్రమ
భక్తిజీవనుఁడైన పాండురంగడు
రక్తిదొల్కాడ శారదచంద్రికలను
బురుడించు చూపులు బొంపిరివోవఁ
బరమవైష్ణవుల దంపతులను జూచి
తాను భక్త్యేకనందాని తుండగుట
తానువిచిత్ర వర్తనుఁడునగుట
భక్తి పరీక్షణాసక్తుంఁడునగుట
భక్తమనోరథ ప్రదుఁడగుటయునుఁ
బ్రకటింపఁ దలఁచియిప్పగిదివచించె
వికసింపనాదర విస్మేరమైన
మొగముపై నొకవింతముగుద తనమ్ము
ముగుద తనమ్ములో మొనయ గ్రొత్తావి
పరమ భాగవతుఁడ! పరతత్త్వవిదుఁడ!
పరమ పాతివ్రత్య భాగ్యైకపేటి!
సంతసించితిని మీసచ్చరిత్రము ది
గంత విశ్రాంతమై కమలినీనాథ
యామినీనాథులున్నంతకు వెలుఁగుఁ
బో! మహాకవి భావపూజావిధాన
ధామమై కృతజగత్క్షేమమై సుజన
కామమై త్రిగుణనిష్కాసకంబగుచు—
సత్కలితత్యాగ లక్ష్మికమగుచు
లక్షణంబగుమీకులాగ్రియ చరిత
నరులెల్ల విని భక్తిసురభితులగుచు
విరసమ్ము సంసారవిధముదలంగి

పరమార్థ మౌ నిష్ఠ భక్తిసాధించి
పరమపదంబును బడయంగఁగలరు
తనుగవల్మికుశించి తనువుబుష్పించి
మనసురసావేశ మాంద్యమ్ముదాల్చి
మహతిపై మీగాథమధురగానముగ
రహానేర్పరించ నారదుఁడు గీర్తించు
చిరకాలముగఁదానుజేసిన తపము
గరకట్టి వచ్చినకై వడి మీరు
బుట్టినదావపీభూమినాకమ్ము
ధట్టించు ధన్యతఁదాల్చెనత్యముగఁ—
బరమ భక్తులు నాకుఁబ్రాణమ్ములోయి!
పరమభక్తులయింటి వరవుదనేను—
నను మఱువకమనంబున నెంచువానిఁ
గనులఁజూడక పూటగడువదునాకుఁ
బదునాల్గులోకములు బాలింతునేను
విదిత భక్తుఁడునన్ను వేడ్కఁబాలించు—
వాని కాపదవచ్చుపట్టుననేను
బూవిరక్షింతును మోనలనిలిచి
పండరిపురిఁబాల వచ్చినయంతఁ
బాండురంగఁడునిన్ను వదలలేదోయి!
నీవేడనుండిన నీవెనువెంట
నేవచ్చి నిల్చెదనిక్క మీవలుకు—
పాండురంగశేదనుండెడునదియె
పండరి యిప్పుడిదే పండరియయ్యెఁ
బాండురంగఁడులేకఁ బండరిలేదు
దండిభక్తుఁడనీవు ధన్యుండవోయి!
పాండురంగనియంత వానిని నిలిచి
యుండఁజేసితివొక్కయుట కంబుపిడ—

నీవు ధన్యాత్మవనిర్భిన్నకాంతి
దేవతపైనిందు దీవెనలొసఁగి
వడ్డించినా వాత్మనాథుని మనసు
చెడకుండ మోక్ష లక్ష్మి భద్రవరికి
నీకఁబోవచ్చునేయింతి! మఱచితి
నకనకలాఁడుచున్నది యుదరమ్ము
గడువడివడచిన కతననో కలికి!
ఎడికెడన్నము దెచ్చిపెట్టుమా! జాత
మనిపల్క వనజాయతాక్షి శిరమ్ము
వినయావనతముగావించి మొగమ్ము
ముసిముసినగవులమురిపెమ్ముగులుకఁ
బుధపతి వందితపాదపీఠునకుఁ
చలిదియన్నములోనఁ జల్లనుఁజేర్చి
తలఁపులలోని శైత్యమ్ము బూరించి
తెచ్చి-లజ్జాభరాధీన మానసము
వచ్చియావలెడందవాడు లాడంగ
నిలిచినరంగండు పొలఁతిపీమగఁడు
పలనొప్ప భుజియింపవలె నుమ్ము ముందు
భుక్తశేషము నేను భుజియింతునన్న
భక్తుని కనులలోఁ బలపలగారె
వారి ధారలు దీనవత్సలుండైన
వారిజాక్షుండొక్క ప్రక్కఁ గూర్చుండె
బలవంతమునఁజేయిబట్టి భక్తుండు
లలనయర్పించెనుఁ దొలుతటిముద్ద
పదపడి సకలజీవవ్రాతములకు
మదిలోని కోర్కెలు విడికెడువాఁడు—
నానాజగన్నేత నారాయణుండు
దానప్పు డరుణహస్తతలమ్ముదాచెఁ

జలిదికై భక్తవాత్సల్యమెంతటిదో!
యిల బులకించె వీక్షించి దృశ్యమ్ము
చంద్రభాగాభంగచయములు మధుర
మంద్రధ్వనులఁ బాడె మంగళగీతి—
తరుబారుల కంలిప్తములౌచుదవిలి
బూవిచ్చినవి జలధరములాఁడినవి—
సకలదిక్కులయందునొక క్రొత్తతెలివి
సకల తీర్థములందునొక క్రొత్తచవులు
సకల పుష్పములందునొక క్రొత్తతావి
సకలజీవులయందునొక క్రొత్తభావ
మావరించినది మాయాబ్రహ్మచారి
భావనాతీతుండు పాండురంగండు
మాలనియుచ్ఛిష్ట మధురాన్నమునకు
మాలెత తల్లిప్రేమకు నిచ్చగించి
చవులెంచి భుజియించు సమయంబునందు
దివినుండి వీక్షించి దేవతలెల్ల
రానంద బాష్ప పుష్పావళులిచ్చి
యానంద వందనునరిగొన్నవానిఁ
బరమ భాగవతశేఖరుఁడైనవానిఁ
గరమర్థితోడఁ జొక్కామీళుఁబూజ
గావించిరంతట గంజాక్షదర్శ
నావేశమునఁజేయఖ్ఖులుపాఁచి
కనుదోయి చెమరింప గళులుసుమింప
మనసులుగాఝ్వెక్క మాంద్యము విక్క
లలితకషాయకీవలవంక్తిరక్తి
మలుగూడ దీర్ఘ సాంద్రమ్ముగాఁ బాడఁ
దొడఁగెను బక్షిసందోహమ్ము స్వామి
మదులు స్పష్టముగ విన్పడకుండునట్లు

అంతఁ జోకామేళుఁ డంతరంగమున
శాంతి దొల్కాడ శీర్షంబెత్తిపలికె
సనకాదిమునిమనస్సంచారియైన
వనజాక్షు దర్శించు పరమభాగ్యంబు
నడిగికొన్నట్టి మహామహులార!
పుడమిపై నిదికడపుట్టువుగాఁగ
మోక్షంబుగైకొను పుణ్యాత్ములార!
వృక్ష సంస్థులైన విహగమ్ములార!
పలుకుచున్నాఁడేమొ పరమాత్ముఁడిపుడు
పలుకు పల్కిన సుధాభరమును చేసి
వినినిందు భాషలు వినుఁడు మీరెల్ల
మనములానందైకమగ్నముల్గాఁగ
నను పల్కితోన విహంగమ్ములెల్ల
ననుమతించినవి భక్తుని దైన యాజ్ఞ
వానమయంబున నర్చకుండొకఁడు
పావనమతి చంద్రభాగలోమునిఁగి
మడిదోవతులుగట్టి వడిఁబోవుచుండఁ
బడినవి చెవుల నీ పలుకులు శూల
ములువోలె హామ్మని మొనసిగర్జించి
కలకలనగి కండకావరమెంత
మాలవాని కటంచు మదిలోనఁ గలఁగి
ఫాలంబు ప్రస్వేదభరమునఁదోఁగఁ
దనువుగంపన మొందఁగమదోయినిండి
మునుకొని నిప్పులుమునరంగ-ఎగయు
మడివీడ భీషణమూర్తియై వేగ
నడుగడుగున భూమి వడకంగఁజాతి
కలికాలమలబద్ధకం కాళుతోడ
నిలిచిమాటాడునో! నీరజాక్షుండు!

చూపింపరా! ముగ్ధచూడా శిఖండుఁ
జూపింపకున్న నిశాశూలమెక్కింతు
నని పల్కియుత్తరంబువక్త్రైవ నిలువ
కనయుండు రోషధూమ్రాక్షుండు మీది
కుఱుకుచుఁబోరిఁ బోరిఁదఱుచు వామ
చరణంబుతోడ వక్షస్స్థలంబునను
వడచిన హరి! హరీ! యనియిలమ్రొగ్గి
వడియెఁ బౌండరీక భక్తవర్యుండు
భాగవతునియెదఁ బడినయావ్రేటు
శ్రీగణనీయంబు చిత్సుఖాకరము
గోపాంగనాకుచకుంభశోభితామృ
తాపాన మత్తమధ్య ప్రదేశంబు
సురసుందరీరసోచ్ఛ్వాన కటాక్ష
వరపుష్పమాలికా వరణాంచితంబు
ముక్తికవాటంబు మునిజననివహా
సక్తంబు దోషవిరక్తంబు పద్మ
వాసినీ లాక్షిక పదముద్రికా వి
శేషక తారకా చిత్రిత నభము
కలుముల చెలిచన్నుగవ యమకరుల
పెలపెడికోట, మిన్కులపూవగుబ్బె
తలకడగంటి చూపులు విచ్చుతోట
వలపులకెల్లఁ దావలమగుచోట
వరఁ జాతివియురస్స్థలమునఁ దగిలి
పరమ భక్తునిబాధ బ్రతిఫలించినది.
గనుపడలేదు పాణినికంటికప్పుడు
ప్రణుత పాలకుడైన పాండురంగండు
కలిమలదూరుండు గర్వాభిమాన
మలిన మానసులను మన్నించునేమి!

సంచితపాపసంచయరుద్ధులైన
వంచకులకుఁ గానఁబడునొ! రంగండు!
ధరణిపైన వకుఁడై మొరఁగినవాఁడు
ధరణీరజోబద్ధతనుఁడైన వాఁడు
గళమున నడఁగు పీరెలుఁగుగలాఁడు
బోలునక్రొవ్వేడిమూలుగువాఁడు
చీలిన యెదనుండి జిమ్మురక్తంపు
జాలుతో వికలలోచనములనిండి
పారు గన్నీటితో భక్త వర్యుండు
పీరసుండయిలేచి నిలిచి హస్తములు
నిటలతటంబునవిలిఁచ మ్రొక్కినను
గుటిలవర్తనుఁ దర్పకుఁడు పెద్దనవ్వి
మఱలేఁబండరికి ధర్మంబునునిలిం
బిరుదుగట్టిన యట్టి నెఱవాదివోలె
మాలెత శాంతిసమంచితమూర్తి
మాలెత యఘ లేశమంటని బోలఁతి
మాలెత విరిగుత్తి మచ్చయంటనిది
మాలెత మాలనిమనపు పుణ్యంబు
మాలెత యానంద మహాత సౌధమ్ము
మాలెత, పతి జీవమహాశాఽగ్రగణ్య
మాలెతమాలని మనసులోఁ దలఁపు
మాలెత మాలని మనుగడమెలఁవు
మాలని తలఁపుల మలపెడు తావి
మాలని ప్రాణంబు మాలనిక్రోవి
మాలని మనసు పంటల యూటబావి
మాలని బ్రదుకులో మలయుతొల్దీవి
మాలెత, విప్రుదుర్మదముచెద్దమ్ము
బోలవీక్షించియు మొనఎతితిక్ష

బూని పాలువిఁదిట్టిపోయెద మేన
మానని కోపంబునరిగించికొన్న
దెంత పండినదోర! యింతి జీవితము!
అంతట భర్తృసేవాయత్తచిత్త
మానినీతిలకంబు మఱిదూలవగచి
పూనిచేసినది బాధావివారణము
పాలుఁడాపయినిల్లుజేరి ఫాలమున
గీరునామమ్ములఁదీరిచి తెల్ల
మడుగు ధోవతులు సంభ్రమమునఁగట్టి
నడుమునఁబైపంచెకొడవుగఁజుట్టి
యడుగులఁ బొగరుట్టిపడఁ జిఱునవ్వు
దడఁబడవాతెఱపైనిఁ జెక్కులమ
మకరకుండల కాంతిమలయఁ, గండోయి
పెకచూపులుమియఁబిచ్చినపూలఁబోలు
తెలిజందెముల్రోవ తెగమెఱయంగ-
కలిమల ప్రబలాంధకారజుష్టుండు
దేవాలయముచేరి దేవునియెదుటఁ
గావరంబులుగూడుగట్టిన యట్లు
బిడిబడిమ్రొక్కిబావఁడు నిల్చియుండ
నదురాజకోటీరునాదయఁదౌవాఁడు
తొలివల్కుమొదవులవలఁపించువాఁడు
కలుముల చెలితపః ఫలమైనవాఁడు
ముగురు మూర్తులకును మూలమౌవాఁడు
జగములన్నియును బొజ్జనుగలవాఁడు
బొడగానరానట్టి నడవడివాఁడు
బొడనూపిసూపక యడఁగెడువాఁడు
వలచిన యట్టులై వలపించువాఁడు
తలఁచిన యటులుండి తలఁపనివాడు

నియతికి లోఁబడి నెగడెడువాఁడు
నియతిదానయి సృష్టి నియమించువాఁడు
పరదైవతం బైన పాండురంగండు
పరముక్తిదుండైన పండరీశ్వరుఁడు
భవమూర్తియైనట్టి పాండురంగండు
పవిధారికాయుస్సు పండరీశ్వరుఁడు
భాగవతులవేల్పు పండరీశ్వరుఁడు
వాగతీతుండైన పాండురంగండు—
పాపతాలువుపంట పండరీశ్వరుఁడు
పాపాటవీవహ్ని పాండురంగండు—
పాణుని గర్వంబు భంగింపఁదలఁచి
వీరభక్తునికీర్తి వెలయింపనెంచి—
తడయక యొక యద్భుతము సేసెనపుడు—
బడి బడి రంగని వక్షంబునుండి
ధారలుగట్టి రక్తాశోకపుష్ప
ధోరణి రక్తమ్ము బాఱె నేత్రములఁ
గాఱెఁ బాష్పములు ముక్తాప్రతిమములు
బేరెదయందుఁ బూజారి పాదంబు
తన్ను గుర్తులను నద్దంబునబోలె
గన్నులఁ బడియె ముష్కరుడైన యర్చ
కుని యంతరక్షియుఁ గొనకొని విరిసె
వనజంబు ప్రాభాతమునయందుఁబోలె
నిందిరాపతియాన కెదురేది జగతి!
తుందిలదర్పుండు-మంద వర్తనుఁడు
దివిరి వీక్షించెనా దృశ్యంబు తోడఁ
గవిసె భయమ్ము దుఃఖమ్మాక్రమింపఁ
గనుల చీఁకటివిచ్చెఁ గావర మణఁగె
మనసులో నుడికె వెచ్చనివంత-తనువు

గంపించెఁ గంఠంబు గద్గదమయ్యె
కంపాలకా సహస్రమ్ములవోలి
నిలిచి కొనంగను దలముగాకుండఁ
దలలోన మెదలెఁ జింతలు దీసఁగుచు
నికిరిచూపులు జూచి తెకతెక సుడికి
మొకమునఁగళలేని భూమీసురుండు
చేయంగనేమి యుపాయంబులేక
చేయెత్తి యెగ్గెత్తి చీఱెనందరను—
అంతలింతలనున్న యర్చకశ్రేణి
స్వాంతముల్ సంభ్రమాసక్తముల్గాఁగఁ
బఱుగిడివచ్చి చూచిరి శోణరక్త
ధరపరిపూరిత వక్షుఁడౌవాని—
రెండు గన్నుల నీరునిండినవానిఁ
బాండురంగని భక్తపారిజాతమ్ము—
పరికించి వదనంబు వఱువట్లువార
తరతర కాయమ్ము తల్లడమంద
కనులు మబ్బులుగ్రమ్మ మనసులభయము
బెనఁగొన వెరవేది పీఁడులగుచు
నిలవ్రాయుచును వ్రేళ్ళఁదలగోకి కొనుచుఁ
బలవలనై యర్చకులు నిల్చియుండఁ
దాను భక్తుని యెదఁదన్నిన దుడుకు
మానసంబుననిల్చి-మదముడిందివది
యతిదురాగ్రహబద్ధుఁడాయర్చకునకు—
నతశీర్షుఁడగుచు రంగని పాదములకు
నిలువెల్ల దుఃఖమై నిలచినవానిఁ
దలరి పశ్చాత్తాప దగ్ధుఁడౌవాని
మొగమెల్ల నశ్రులు మూఁగినవాని
పగపుటూర్పులఁగందు వాతెఱవాని—

గళమెల్లఁజుట్టు గాద్గదికంబువాని
నిలువెల్లఁ జెమ్మట లొలుకువాని—
దీన దీనమ్ము లౌదృక్కులు వఱల
యానతికై ఁ గాచినట్టి పూజారి
గుఱిచి పల్కెనుసుధా గుణబంధురంబు
పరతత్త్వమైనట్టి పండరీశ్వరుఁడు
పలుకు రతిక్రాంత లలనా దృగంత
ములఁబోలి కనులలో నెలయరక్తిమము—

ఓరి గర్వగ్రంథి! యోరివితండ!
కారుణ్య నిస్స్వంద! కర్మచండాల!
పరమ భాగవత శేఖరుడైనవానిఁ
బరమసాత్త్వికుని శాంతిరసాధిరూపుఁ
గడజాతివాఁడని కావరమూని
యడుగునఁదన్నిన యపరాధఫలము
ననుభవించెదవు నీవక్షరక్షరము—
మనుపంగ నేర రమర్త్యులు నిన్ను
నాకపరాధ మొనర్చిన నైన
సోఁకదు హృదయంబు వీఁకమద్భక్తు
బాధించు నెవ్వండు ఫాలాక్షుఁడైన
ఛేదింతువానిని భీకరలీల—

పూనిభక్తావనమున కునై దీక్ష
బూనిన నాదైనయొక్క నిట్టూర్పు
ప్రళయ కాలానల జ్వాలలఁబోలి
యిలసర్వమును గాల్చునిది నిక్కవంబు
వినలేదొ! దుర్వాసముని పరిభవము!
వినలేదొ! కరినిఁగాచిన యట్టిగాధ
పొమ్ము! చోఖామేళపుణ్యుని పద ర
జమ్మునుదీర్చి ఫాలమ్మున వాని

కుంపార్చి కడతేర్చికొమ్ము జన్మమ్ము
మందుఁడై యిచ్చోట మఱచెదవేల!
యనియల్ల వ్రేటుదిన్నటుల విట్టలికి
మాఱుగన్నకుందమై మసలంగఁ దనవు
పుటలు చేదుయు గొన్నమాడ్కి దయ్యంబు
శిరమునఁ దాండవించెడు పోల్కిఁ గనులఁ
జీకటుల్గ్రమ్మిన చెలువునఁ బెద్ద
యాలిగొన్నట్టు లాబ్రాహ్మణుండు
దారి దోఁచనిలేక దడయక యుఱుక
పాఱులెల్లరును సంభ్రమున కురులు
వీడ భయమ్ము ద్రోపాడఁగ వాని
తోడఁ బాఱిరి వాని వీడి వేగమున —

ఆ యచ్చకుండట్టు లతిరయంబునను
బోయి బాధకు దప్ప మూర్ఛమునన్న
వాని-ధరారేణు పరిమాపరంబు
మేను దాల్చినవాని-దీనంబులైన
కష్టమ్ములందునఁ గళలేని వానిఁ
దనదైన సతిమంక తలమున శీర్ష
ముంచి వందినవాని నూర్చెడు వానిఁ
పంచమజాతి నుద్భవ మొందనైన
నిత్యముక్తుల తల నిలచిన వానిఁ
నిత్యరూపుని మెచ్చనిందారు వానిఁ
గల మొగ్గలను తోలు కమచూపు లెసఁగి
మునరంగ రంగ గోపురమునఁ జూచు
వాని రంగని వామ భజనంబు తోడఁ
బ్రాణముల్వట్టిన వాని సద్వృత్తి
వీక్షించి సద్గురవే నమో యంచు
సాక్షాంబునఁ జరణాంతికంబందు

పొంగి యెఱఁగిన నర్చకులెల్లఁ దోడ
మూఁగి మ్రొక్కుడులోన ముందుగాలేచి
పరమ భక్తుఁడు దండపడి తలవంచి
హరిహరీ! యెంతట యపచారమయ్యె!
ధరణిఁబుట్టిన త్రయీతనులైనయట్టి
పరతత్త్వ విదులు భూసురులు దండంబు
పెట్టంగఁ జెల్లునే అట్టు మానిలకి!
నెట్టన శిరము ఖండింపఁ గారాదొ!
నాపయిఁ బగయెయున్న! మహాదురంత
పాపంబు నాతలపై నెత్తనేల?
నరిగించి కొనఁగందు హాలాహలంబు
నరిగించుకొనలేన యవని దేవులది
యవమానభరము బ్రహ్మాస్త్రమై గాల్చుఁ
బవిఁబోలె వంశగర్భంబులు జెఱచు
నని పలవించెడు నంత్యజుఁజూచి
వినమితముఖులైన విప్రులు పలికి
రవరుద్ధ చాపల్య! యపవర్గకైశ్య
నవమల్లికాదామ! నాట్యసంరంభ
పరిజాహా భక్తి భావావేశపూర
భరిత జీవిత! పూత భాగవతాగ్ర
పర! రంగనాథ చంచత్పాద పద్మ
పరిమళవాసిత శిర! మాలవాఁడ
వన నపచారంబు ననకాదిమౌని
జనగణనీయుండవనెదము నిన్ను!
నవనీ సురలయేల! యఖిల దేవతలు
తవిలి యర్చింపగఁ దగినవిమమ్ము
భవదీయపాదముల్ పాండురంగండె
యవశుఁడై నీభక్తి కాకలిగొనియె

నెంతపుణ్యుఁడవోయి! యిందిరాజాని
స్వాంతమ్ములో నిల్చి పండివోయితివి
అఖిల శాస్త్రార్థ సిద్ధాంతముల్దెలిసి
యఖిల వేదమ్ముల నంగడికెక్కి
మతిమందులై తిమి మదముగన్గప్పు
గతిదప్పి జ్ఞానంబు కడగానలేక
గడుపులోవలజల్ల గదలకుండగనె
బొడగంటివీవు నాపూర్ణ పురుషుని
నెంత ధన్యుఁడవోయి! యెంత ధన్యుఁడవు!
యెంతకట్టడిరోఁగ మీ యభిమాన
మవనీ సురులమన్న యాగ్రహమూని
యవమాన మొనరించి యలయించినాము
నిన్నుభక్త్యావేశ నిబిడమానసుని
నిన్ను మానవ వర్ణనీయచారిత్రు
నిన్ను బ్రహ్మేంద్రాది నిఖిలసంసేవ్యు
నిన్నుఁ బండరి పురీనిటల కుంకుమము
నిన్ను సాత్త్విక భావ నిబిడజీవితుని
నిన్ను రంగఁడు ప్రేమ నించినదరణి—
నెంత పాపులమోయి! యెంతపాపులము!
యంతమ్ము లేని మాయఘముదవాంచు
నేమొ జీవితమెల్ల నిందిరారమణు
ప్రేమకుబాహ్యులై నామభాగ్యులము—
క్షమియింప వలెమమ్ము శాస్త్రదుర్గర్వ
తిమిర వస్తులము తుందిల పాపవృత్తు
లము జ్ఞానలవహీనులము జాతిదంభ
మునలోఁగి యపరాధమునఁ గ్రుంగినాము—
చెప్పనే వలె నీవు శ్రీపతితోడ
నొప్పింపవలె మమ్ము నొకకంటఁ జూడ—

నిలుచు చున్నాఁడయ్య విఠ్ఠలేశ్వరుఁడు
గొలిపించి కొనుకోర్కె గూరియున్నాఁడు
నిన్ను దన్నినతన్ను నిఖిలేశ్వరుండు
గొన్నాడుఁ నీపైనిఁ గూర్మియెంతటిదొ!
చిమ్మనగ్రోవితోఁ జిమ్మినయట్లు
గ్రమ్ముకొన్నది రుధిరమ్ము వక్షమున
గమలలో జలములుగాలువగట్టె
మనసులో వాడెంత మథనమ్మువడెనో!
రావయ్య! తీర్తువు రంగని యలఁత
పావన విఠ్ఠలేశ్వర పాదభక్తి!
పరమ భాగవత శాశ్వత భాగ్యబంధు
ధరణీ పతిహార తరళంబ! రమ్ము
రమ్మంచుఁ జీరు నర్చకులవాక్యంబు
లిమ్ముగా నాలించి యిద్ధతేజుండు
దనతాఁకుఁగొన్న రంగనికూర్మివెంచి
మనము నిస్సీమ సమ్మదమునఁదోఁగఁ
దనతాఁకుఁ గొన్న రంగని బాధ దలఁచి
మనసులో దుఃఖమ్ముత్తమైరేఁగఁ
గనులఁగప్పట్టువఖండచబాష్ప
గణముల సుఖము దుఃఖమ్మునగలియ
శరముపోలిక వరానరిఁబోవ భక్తు
ఎఱుఁగనఁ బారిరి భీతులర్చకులు
శాంతిదేవత భర్తృచరణరాజీవ
చింతనాఖ్యాన నిర్జిత బాహ్యవృత్తి
యాచోకామేళుని యర్ధాంగ లక్ష్మి
చూచెనాథుని తెమ్మఁజూపులకందు
మేరకు విరిమల్లె బారులుదీర్చి
కోరికలేవట్టి ధీరచిత్తమునఁ

పాండురంగని గుడిఁబసతి వీక్షించి
దండంబు పెట్టినఁ దడయక గురిపెఁ
గోటివేల్పుల శతకోట దీవెనలు—
గాటంపు వేదన గదలింప హృదయ
మామెయిఁ బాఱిన యార్తభక్తుండు
ప్రేమైకనిధి రంగవిభువిగ్రహెదుట
నిలచినఁ బెదవిపై మొలచెను నవ్వు
ఫలితాన తారుఁడౌ పాండురంగనికి—
మొనసి యీగలవోలె ముసరిరి జనము
గనులున్న పున్నెంబు గాంచుట కొఱకు
అంత భాగవతుండు హస్తముల్మోడ్చి
వంతలోఁగూరినఁ బలుకుచలింపఁ
బలికె నీగతి భక్తిభావ బంధురుఁడు
 జలనిధికైన నమేరలు గలవోయి!
రంగ! నీదయకు మేరలు లేవుసుమ్ము!
చెంగలించును సర్వజీవులపైన—
నాయూర్పువేడిలో నలిగినదెబ్బ
నీ యెద నాచిగొంటివిగదా! దేవ!
యెంత నిర్హేతుకమెంత చల్లనిది!
యెంత గంభీరమోయీ! భవత్కరుణ!
యేలగల్గినదోయి! యిందిరారమణ!
మాలవానికి వింతమమత! నాపైని
నేల నింపెదవోయి! యింత మిక్కుటము
తాలి లజ్జాభరాచ్ఛాదితమౌచు
భూమిలోనికిఁ గ్రుంగిపోవునాశరము
స్వామి! భరియింపలే నీ మహానంద
మీయెడ ప్రేలునేమో! యనిపించు
నా యెదలోఁజోర్కి! నాయంటివేల్పు!

నాకంటిపాపా! నామనోధనమా!
ఏకిలసోనియున్నత భూశిఖరి!
నాకోరికలపేమ! నాపరంధామ!
నాకుఁగాఁ బుట్టిన నారాయణుండ!
నానోటిలోమాట! నాచేయుచేఁత!
నానామధురవృత్తి! నానావతార!
యేలఁ జేసెదవోయి! యింతయాగడము
లేలఁజూపెదవోయి! యిన్ని వింతలను!
గనులలోఁగన్నీరు గార్చుటయేమి!
వననిధివృష్టిపేనవానిబాష్ప
ములనిల్పఁగలుగువారలు గలరోయి!
జలజాసనాదినిర్జరకోటికెవఁడు
గన్నీరుదుడుచు నావన్న శరణ్యుఁ
డెన్ననాఁడె గంటఁ గన్నీరుపెట్ట
నెవ్వరు తగువారలింకనోదార్ప!
నెవ్విధమ్మున నిల్చు నీ సృష్టి తండ్రి!
నిలుపరా రక్తమ్ము నీరేజనేత్ర!
నిలుపరా జగములఁగళలకాకరమ!
పాలింపరా! మమ్ము పండరినాథ
యాలింపరా! పల్కులఖిలలోకేశ!
దీనావనవ్రతాధీన చారిత్ర!
మౌనిమానసగుహాసమాతహర్యక్ష!
సనకాది భక్త మండన దివ్యనామ!
వినతాతనయ పక్షపీఠీసకామ!
గోపగోపీమనః కుట్మలసురభి!
తాపింఛ మధుర పింఛాఽఽపీతకేశ!
యనిపల్కు భక్తుని వినయమాలించి
కనులలో వెన్నెల కాంతులువిచ్చి—

ప్రత్యక్షదైవంబు పాండురంగండు
ప్రీత్యతిశయమ్ము జొప్పిలఁ బల్కినాఁడు
వినవోయి! కారణజని! చొక్కామీళ!
ఘనమైన నీభక్తికిని లోఁగియిపుడు
పలుకుచున్నాను నాపలుకులువిన్న
తులువలైనను మోక్షఫలమొందు భంగి
నినుము పరుసవేది నెనయ సువర్ణ
తనుజెందువట్లు-సజ్జనబాంధవమునఁ
దరియింత్రు ఘోరాపదశిఖ్యలను—
పరమ భాగవత శేఖరుడైన నిన్ను
గారించుకతన దుష్కరమైన ముక్తి
వీరికిఁగలిగెఁ బూజారులకెల్ల
సమతాసపరిపూతులై నట్టిదాన—
సనకసనందనాద్యనిమిషమౌని
సద్వృతుఁడౌ నీకు మోక్షము నందియుంటె!
పదమలత్వత్కటాక్షము ప్రసరించి
పాపయైనను భక్తిసంతనుబట్టి
యోపును సంసారమాద్వితరింప—
వారిలలామ గంభీరవాగ్వృత్తి—
ధీరతాస్పద మోక్షసారమూర్తి మతి—
కైవల్యమునుగూడఁగంటఁజూడనిది
పావకచరణ విద్యావార్ధి హృదయ
మావపుశేమి! యమభృత్యులు దలలఁ
బూనెంగఁ దగినయద్భుతచిత్ర తెలుఁగు
పీతపత్నునఁ బంట పీకుఁబ్రెనక
పీతాల్మ-దీముక్తి పీవకలమ్ము
భవదర్థ తనువు జీవన్ముక్త నిజము—
భవదీయసుతులు నిష్పాపులువారు

దరియింత్రు క్రమముగాఁదవిలిమద్భక్తి—
పరమపూజ్యంబై నభావత్కభక్తి!
ప్రకటమొనర్ప నే, నన్నితీవిధము—
సుకముండు మనినంత చోద్యంబుగాఁగఁ
బేరెదలోనుండి గాఱెడు రక్త
పూరంబు నిలిచిన, భూసురులెల్లఁ
గలగని నటులొకక్షణమునిల్చుండి
కలకలలాడఁ మోముల వింతగాంచి
జయజయా కారముల్ సలిపిరి భక్త
భయనివారకుఁడైన పాండు రంగనికి—
పురజనమెల్ల నందరమునఁగూడి
పరమ భాగవత శేఖరుఁడైనయట్టి
యాచోఖామేళునియంఘ్రుల కెఱఁగి
ప్రాచీన సనకాది భక్తసంఘాత
గణనీయుఁడని వాని గుణములుపొగడి
పడఁతుల మేల్బంతి పతిజీవయైన
వానియిల్లాలి నభ్యర్చించి ప్రీతి
పూని తోడ్తెచ్చిరి పురమునకపుడు—
పండరి పురిలోన వాసంబుగూరె
పాండురంగనియందె భావమొప్పారె
భక్తిజీవనుఁడైన భక్తవర్యునకు—
రక్తితో భర్తనారాధించుచుండె
నాచోఖామేళుని యర్ధాంగలక్ష్మి
యాచరణంబె నెయ్యపుఁ జెలిగాఁగ—
పాపులెల్లరను గర్వంబు బోద్రోలి
వారిజాక్షుఁడు భక్తివశుఁడన్న యెఱుక
గమనించి విజ్ఞానకల్పవృక్షంబు
నమల చరిత్రుఁడౌనాచోఖామేళు

సేవించి కల్యాణసిద్ధిఁ బొంది
ఏవానికడఁగంట నెసఁగు లోకమ్ము
ఏవానిపాదమ్ము లింద్రాది సురలు
భావింత్రు హృదయదీపమ్మును బోలి
యావిఠ్ఠలుని కన్న నన్యమౌ దైవ
మీవసుమతిఁ జూడ నెందును లేదు—
పాండురంగా! యంచుఁ బల్కినఁజాలు
ఖండితమజ్ఞానగాఢకాననము—
పాండురంగనినామభజనంబు పాప
షండనిర్మూలనజ్వాలానిభమ్ము—
పాండురంగని నామ భజనంబు ముక్తి
భండార మానందవారిధి వానిఁ
దలఁచెడువాని కోర్కెలు దీఱు నేమి!
గలుగునద్వైతమోక్షానందసిద్ధి—
పరమభాగవతమీతుచరితంబు నెవ్వ
రరుదారఁ బఠియింతు రట్టిపుణ్యులకు
నావిఠ్ఠలేశ్వరుం డఖిలసంత్రాత
పావననాముండు భవరోగహరుఁడు
పాండురంగండు దివ్యానందవార్ధి
యండగా నిలిచి నిత్యమ్ము రక్షించు—
శ్రీకరం బఖిలవశీకరం బమృత
శీకరభరితంబు చిత్తజవైరి
భావనాంబరపరిభ్రాజమానేందు
పావన జ్యోత్స్న యా పండరినాథ
నామంబు జగముల నలువుగా మెఱయు
కామితములు దీర్పఁగాత భక్తులకు
ననియాట్లు వైష్ణవజనవదాన్యత
వినయభూషణుచేత, విజ్ఞానిచేత

తరినతపోవాటికా కల్పవృక్ష
శరమరణర్షిశాశ్వతగోత్రుచేత—
పాత్రమాపస్తంబసూత్రునిచేత
మిత్రవాతునిచేత, మివులయత్నమున
లలితశీషపే శలమైనధారఁ
తెలువమరంగ రచింపంగఁబడిన
వరమంబు పండరీ భాగవతమున
గరముచెన్నారు చొఖామేళుచరిత
భావబంధురమౌచు శ్రీవత్సధారి
సేవానుసక్తుల జీవనంబగుచు—

(చోఖామేళుని కథ సమాప్తము)

నామదేవ చరిత్రము

పండరీభాగవతము

(నామదేవ చరిత్రము)

తనమీఁద బ్రహ్మాదులును గానరాక
తనయంతవాఁడు తానున్నవాఁడు—
తానందఱికినైనఁ దనకెవ్వరేని
యేవాఁడు నేరీతి లేనట్టివాఁడు—
తనయందు నఖిలంబు దానఖిలమునఁ
బెనగొన్న, నెందున్న విధిలేనివాఁడు—
రూపనామక్రియాదివితుండైన
రూపనామక్రియారోపబాహ్యుండు—
అట్టిదిట్ట దటంచు నెట్టువచించ
దిట్టలులేనట్టి తీరుగలాఁడు—
భక్తి కవశుఁడౌట భవబంధములను
రక్తిఁజేకొన్న యర్చావతారుండు—
విదితగోపాంగనా ప్రేమవాఙ్మయము
విధుశేఖరధ్యాన విశ్రుతమహము—
పుండరీకుని భాగ్యమండపంబందుఁ
గొండగా నిలిచిన గోపాలమూర్తి—
కలికియశోదకుఁ గతకారిబిడ్డ
తొలిపల్కు- తొట్లలో పలి వింతశిశువు—
పాండురంగఁడు లీల పండినరూపు
పండువై నెలకొన్న పండరి యందు—
సరసిజోదరదయా శరణచిత్తుండు
పరధర్మవరధర్మ పాతితానేక

చాపల్యదక్రాంత సాత్త్వికదృష్టి—
కాపట్యరహితుండు కామినీకనక
వంచనాతిగమతి వైష్ణవోత్తముఁడు—
చాంచల్యవిముఖుండు - సత్పుణ్యఫలిత
శివకేశవాద్వైతశీలకలాపుఁ
డివతరించిన దయనీకుండుదనకు
దయచేసినట్టి శూద్రత్వమేచాలు
భయనివారకుఁడైన పండరీశ్వరుని
యడుగులు గొలువంగనని తృప్తిపడుచు
పెదబోఁకలుడివిన వినయగంధిలుఁడు—
శాంతంబుదనకుఁ బువ్వునిబందుగగుట
మంతులాడెదు జాతిమాత్రోపజీవు
లైన విప్రులకన్న సత్యోత్తముండు—
తానన్న వాసుదేవాత్మ భావంబు
నెఱపు 'గుణాబాయి' నిండుటిల్లాలు
తరముగా సయించు దామాజియనెడు
పరమభక్తుఁడు నిరంతరము గోవింద
పరమనామము దనప్రాణమ్ముగాఁగ—
గడచెను కాలమ్ము గలుగలేదొక్క
కొడుకైనవారికిఁ గోర్కెల మొదవు—
దామాజి యెదకిది తగనికొఱంత
యై మానసంబును నలమటపఱప—
పలుమాఱు సనపె విర్ధలుచెంతఁగోర్కె
ఫలియించు కాలంబువచ్చెఁ జెంగటికి—
కలలోనఁ బాండురంగఁడు చిప్పకూక
టులవాఁడు వెయినామములవాఁడు - పెడఁద
కన్నులవాఁడు చిక్కని నవ్వులాఁడు—
మిన్నంతవాఁడైన మిక్కిలిభక్తిఁ

దనుపువారలయెడ దర్పణంబందు
నణఁగెడు నిభమట్టులణకమౌవాఁడు—
నిరుకళంబుగమ్రోయని గమఁనూపురము
లరుదెంచి దామాజి నభివీక్షసేఁ
పలికెనోయీ! నీకుఁ గలిగిన కొఱఁత
ఫలియించుకాలమ్ము వచ్చెనీనాఁడు—
కులదీపకుండైన కొడుకుఁగోరితివి
కులమునకేగాదు కుతలంబుకెల్ల
వెలుఁగునిచ్చెడువాని వేలదేవతలు
గొలిచెడునట్టి వీకలుగలవాని—
నిచ్చితివో సూనునింతైనవెనుక
ఎచ్చుపాటిగ తొలువిటిచేరమేమి!
ప్రత్యూషమున చంద్రభాగ కుఁ బొమ్ము
మత్యవహాతమై నమరులు ఎద్దించు—
కమలంబుపై నూత్నకమలంబనంగ
రమణీయమొకటి యార్ద్రంబైనశుక్తి
దేలియాడుచువచ్చుఁ దీరైనదానఁ
బాలపాపఁడొకండు పవళించియుండు
నిదురకన్నులు యోగనిద్రమేగాని
యది లోకసహజమైనట్టిదిగాదు
వాఁడుద్ధవాంశ సంభవుఁడు లోకంపుఁ
గీడులు యోగుల క్రీగాలినంట
నేర్చునే! కోరికల్ దీర్చునే వారి!
నర్చిస్స్వరూపులకంటునే! కనటు!
నామామృతము వాని ధామంబు దివ్య
సామోదితంబుల సవరణీవాని
పలుకులచే పురాభాగ్యంబు బలిసి
పలుకులచెలి క్రొత్త భంగిమల్ నేర్చు—

పట్టిన తాళముల్వదలక పలుకఁ
బట్టిన కవితలెప్పాటనిల్పకయ—
పదిఁ జేర్చియున్న నా పదములు - కీన
ప్రదులక భావంబుల దవదగాక
పదబంధములు దామె పదఁబాటియదుక
మృదులార్థములు గండ్లమెదలఁ మరాఁగఁ
బలుకఁబోవాఁడు రిక్కలఁ బోలుపాట
తెలమించి భక్తులకులము పాలించి
నామదేవుఁడువాఁడు నామనన్నిష్ఠ
శ్రీమహితంబుగాఁ జింతించి పడప
నట్టి భాగ్యమ్ము వేయాబ్రోవలను
బట్టి చిక్కులఁబడి భంగమ్ము నొందు
సాధకాళికి నామసరణి బోధించి
బాధదొలంచెదు వ్రతమూనుదాన
నామదేవుండు మన్నామంబువాల్చి
యీ మహాజనముల హితమునూహించి
యరయ నిరాకారుఁడైన దైవమ్ము
కరుణసాకారుఁడై తిరిగెడు దాన
నామదేవుండు మన్నామ నిధ్యాన
సీమాతిగంబైన చిక్కులతోడఁ
దనసీద పోఁకిన తావులనెల్లఁ
బ్రణవంబు పండించి భావల్లుదాన
నామదేవుఁడటంచుఁ బ్రేమతోఁ బిలిచి
యాముద్దులాని భాగ్యముగాఁగఁ దలఁచి
పెంచుము పుణ్యముల్ నించి కొమ్మోయి!
పంచాప్త గురునొక్క పావనిఁజేయ
యని పల్కి పోయిన పక్షులువిప్పి
తనువెల్ల గరుపాఱ దామాజి లేచి

తనబోటి నెచ్చరించి - నితాంతకరుణ
వసుపడ రంగండు పలికినయట్టి
తెఱఁగెల్లఁజెప్పి - చెచ్చెఱరమ్ముపోద
మరుదారవీచె గంధాంధ వేదండ
యానసుందరముగా నలపమారుతము
వాన! యనుచుఁబల్కి- సతితోడనడువ
బరమపూతము చంద్రభాగమచేరి
వెఱవాఱు కన్నుల వీక్షింపుచుండ—
నల్లంత దూరంబు నందుండివచ్చె
నల్ల నల్లనఁ బక్వమై తన పూర్వ
పుణ్యముల్ గరకట్టి పొడకట్టినట్లు
గణ్యమైనట్టి ముక్తాస్ఫోటమొకటి
యాశుక్తి లోపల నఱమూతకనుల
పేశల దృగ్విభావిసరంబుతోడ
వెడవెడ నలఁతిగాఁ బొడము చిర్నగవు
తొడవైన తొగరు ముద్దులమోవితోడ
ఫాలస్థలమ్ముపైఁబడివింత యొఱపు
పాలించు భ్రమరక వ్రాతంబుతోడ
బంధుజీవకరాగ బాంధవ్యములను
సంధించి కొనుగండ చకచకద్యుతుల
మహాయంతయును మాటుమణఁగినవేళ
గ్రహతారకలు దేవగణము బ్రహ్మాదు
లదపొడగనరాక యాఱినవేళఁ
గడలిలోఁ దానొక్కకసుగందువోలెఁ
బవళించి యుండెడి పరమాత్మురేక
నవహాతుండై వత్త్రిమందుల్లసిల్లు
కొటవ్రేలితోఁగూర్కి- పొలుపొందుశిశువు
నటుగాంచి యానందమై హృదయమ్ము

కనుదోయముద్బాష్పక ణయుమగుచు
తనువెల్లఁ బులకదుర్దినమౌచు జీవ
నంబు కార్తార్థ్య సాన్నాయ్యమై కంటి
నంబు జోదరుడై నయనుకంప వొడవు
నదెవచ్చె నిదెవచ్చె నవ్యయానంద
పదము మానుషమైన భంగిదాననుచు
దామాజి సంతోష తరళితాపాంగ
దానుసుందరుఁడౌచుఁ దత్తరం పడఁగ
వటుతూఁగు చిటుతూఁగు చలలపై వచ్చెఁ
గటకీకృతక్రుతి కంజాక్షకరుణ—
దగ్గరించిన భక్తి దామాజి వెలఁతి
దిగ్గునలేచి మాతృప్రేమయుబికి
దనుబిడ్డలను పాలుజిల్లింపఁ, గనులు
దనుపార మెఱుపులై ఘనముగామొదము
కరములుదాచి - యాకసుగందునాచి
యురమున హత్తించి యూర్పులునించి
చనుమొనవక్త్రమ్మువనుజేర్చ కందు
కనుదోయిదెఱచి చిక్కఁగఁజూచి యాంద్ర
పీలముల్ జిల్లించి లోలాక్షియెడఁద
పాలు ద్రావఁగఁజొచ్చె భక్తసంతాన
పరిపాలనాచార పండరీనాథ
పరమ కృపాదత్త భక్తిపీయూష
పానంబుచే క్షుత్తుపాయనియట్లు
దానెంత దొడ్డదో తల్లిప్రేమమ్ము!
ఆకలిదీరిన యట్టైన - చంద్రు
రేకల కమగలంచౌ కన్నుగవలు
మూఁపబడుచుండు ముప్పేటలగుచు
దూఁపనప్రేమతోఁ దోయజాక్షి

యాచెంప యీచెంప నంటుచునారఁ
జూచుచు చుంబించుచు నెడందహత్తి
కొనుచుఁ బాడుచునున్న కోమలిఁజూచి
తననోము ధన్యమై దామాశి నామ
దేవా! యటంచును దీయఁగాబిల్చి
భావమ్ము సమ్మోదపరవశంబగుచుఁ
బాండురంగనిగూర్చి భక్తి నందించి
తండిరిసుతు కొక్కతని ముద్దుపెట్టె—
ననఘపుణ్యములు చన్నవిఎచేవంగఁ అలఘు
జనవునసుతుఁడైనవ సాయుజ్యసుఖము
బొనఁగనింటికిఁదెచ్చి పుణ్యులౌనతరు
లెనకమెక్కఁగనున్న యొడఁగుమారుండు—
తనతండ్రి శ్రీరంగధాముఁడేకాక
తనకు నెక్కుడి తండ్రియనుమాడ్కినవ్వ—
కమలోదరునిమూర్తి కన్నులఁగట్టి
యిబిడినగతి యూరకేవిలోకించు—
శ్రీనభక్త్యమృతమ్ము చేగ్రుమ్మరించి
సాపడు కరణిహస్తములారగించు—
శ్రీకాంతభజన నిశ్చేష్టితావస్థ
దాకివెందావ దావెలంగందు—
కలగనియజ్ఞాన కలిలంబుద్రోస
చెలఁగియాడెడుగఁతి జేతులాడించు—
మాయానుబంధంబు మఱిమఱిదన్ను
చాయఁగా లీలఁగా - చరణంబులార్చు—
వనజనేత్రునిఁబాఎవచ్చిన తనకు
దినమెట్లు గడచునంచను భంగిమలుకు
పరమకృపామూర్తి పండరీశ్వరుఁడు
పరువడి భాషించు పగిదినాలించు—

తగని మాయలలోఁగి పొగియులోకమ్ము
మొగిఁజూచి దుఃఖించు పొలుపుననేర్పు—
అడియంద ననివంగి హరిపాదములను
బడుగతిధరణిపైఁబడి బొరగిల్లు—
నిలపైని మఱుఁగైన నలినాక్షభక్తి
తలయెత్తువడువునఁ దాఁదలయెత్తు—
సనకాదులకునైన సర్వేశుఁడౌర
కననిట్టిదని తెల్పుగతిదోఁగియాడు—
హరిభక్తు పద్మాసనాసీనవృత్తి
నెఱినిట్టిదని తెల్పునియతిఁగూర్చుండు
పరమ వైష్ణవతతి ప్రౌఢమార్గమ్ము
గరకట్టినట్లుగాఁ గడఁగి నిల్చుండు
శరణాగతిని వీడిపెఱ త్రోవలెల్ల
పరయనిట్లని తప్పటడుగులువెట్టు
వాక్కుల కందని వానివర్ణించు
శక్కి యిదని తొక్కుపలుకుల పలుకు
మాయలోఁ గ్రీడించుమా నాథుచెయిది
పాయక సూచించు భంగిఁజెరాడు
నంతవినోదంపు టాటప్రాయమ్ము
పంతరింపఁగ పేవ సమకూడిరాఁగ
తనతోడివారి నందఱఁజేరి కనుల
మొనయంగ బాష్పముల్మద్దుగాఁ బాడి—
తాళముల్దట్టించి తైతయ్యనుచు
లీలతో నర్తించు బాలోద్ధవుండు
ఒకసారి కన్నుల నొనరఁగూర్చున్న
సకలేశ్వరుని రూపుఁగాఁఱునో! యంచు
పడిగ తెవ్వలుమూపి బంధముల్ద్రోఁప
కడువిషఁ గూర్చుండి కరఁగులోలోన

నొకసారి దవ్వుగా నున్నట్లు శౌరి
చికమకలనుగూరి చేయెత్తిపిలు
నొకసారి ధవుఁడంట నొయ్యారమొలుకు
చికిలినవ్వులతోడ, ఎగ్గిల్లు రమణి
వడువున, నేవేవొ భావంబులాచి
యెడయెల్లఁ దనలోనె బిడిబిడివడుకు
నొకసారి బుడుతని నోదార్చుతల్లి
ప్రకటించు భావముల్ పదిలంపడంగ
రార! పండరినాథ! రార! నాతండ్రి!
రార! నాయార్చ! యందారాటమొందు
నామదేవుఁడు నాడు, కామతంబిట్లు
కామధేనువుగాఁగఁగడపద్రొక్కినది
రంగనాథుని దయాభంగిచేనంతఁ
జెంగలింపఁగభక్తి చేయెత్తి మ్రొక్కి
జనకుండు శ్రీకులయశమ్ము గీర్తింపఁ
గనులారఁ దానాఁడుఁ గరముఱదట్టి
తనతండ్రి చేతుదట్టి నర్తింపఁ—
దనువు పెన్నెలఁ బోలుతానమ్ములార్చి
పలికెడు నాకుప్రబంధముల్ పలుకు
పలుకెల్ల విరవాది పగిడిగా విరియ
జనకుండు విష్ణుపూజలొనర్చునపుడు
దేవునఁ గూర్చుండి దేవుల భావించు
విధుశేఖర ధ్యాన నిధియైనయట్టి
మధుసూదనునిముందు మలయుదీపముల
తోడుగా నానందతుందిల దృమ
జోడించి యొకవేయి జ్యోతులునిల్పు
జమిలి హస్తమ్ముల శంఖచక్రములు
రమణీయమైవెల్గ రంగధామునకుఁ

కొనఁగఁ దావమ్ములు విసరించునపుడ
వశమైన హృదయమ్ము పలపలబాఱి
సకలతరంగిణీ జలములుప్పొంగి
యొకటిగాఁ గురిసిన యొరిమదోఁపించు
కాంచగుచ్ఛ సుందరకుంతలునకు
పాపావనోదవ ద్రవణ పాదునకు
పండరీశ్వరునకు భక్తి వత్తొడ్డి
తండిరి కుసుమముల్ దలకొల్పునపుడు
తనకరంబుల కాంతిదట్టాడి పూవు
లొనర నబ్జంబుల యోజఁబొల్పార
వందింపఁ బుష్పంబు లానందబాష్ప
సందోహములు తేనెజాలయిపాఱ
వందింపఁ బ్రేమమ్ము నందడింపంగ
నందనందనునకు, నారాయణునకు
నామదేవుఁడు - తండ్రి దామాజి కాంతి
సీమలై కనులు వీక్షించి యుప్పొంగ
నరిగెఁగాలంబిట్టులా కుటుంబమున
కరమరలేవట్టి యానందముననె
పదియగునేఁడు సంప్రాప్తించె భక్తి
పదిమున కలుగొట్టు నామదేవునకు
నొక్కనాఁడొక కార్యమొదవి దామాజి
ప్రక్క పల్లియ కేగవలిసి వచ్చుటయు
నాటి పూజా విధానమ్ములో లోటు
వాటిల్లునో! యేమొ! పండరీశ్వరున
కనితోచి నామదేవునిఁ జేరఁబిలిచి
నెనరుసముద్దాడి వినవోయి కొడుక!
పనిగల్గెపీనాఁడు - పల్లెకుఁబోదు
పనజోదరుని పూజవరున దప్పెదునో!

నాయన్న! నామదేవా! యింటిదైవ
మాయెరా! పండరీరాయండు వాని
పూజదప్పననాఁడు పుణ్యంబువోలయు
నేఁడానైన నీవీ ప్రౌఢపూజ
సవరింపవలయు నీసలిపెడుపూజ
భవబంధ హరునకుఁ బాండురంగనికి
మాచేయుమతికన్నమన్ననకెక్కు
నీ చిత్తమందున నిలిచియున్నాఁడు
కడలేని బంగారుగనిగాఁగవాఁడు
కొడుక! మాపితరుల కోటిపుణ్యంబు
లొడఁగూడి యీయింట బుడుతవై నాఁడ
వాడికంబు నీ చేతియొక్క పుష్పమ్ము
తలపైనిఁబడినంత కిలకిల నవ్వి
వెలయఁబారాఁడు విర్ఠలుని విగ్రహము
పోయివచ్చెదనందు ముంగురుల్దడవి
యోయన నిల్లాలి కొకమాట చెప్ప
పోయిన నేటికా పురుషోత్తమునకు
నాయిచ్చుపూజలకై యెదనేమి
బ్రమపుట్టెనో! యంచుఁ బట్టంగరాని
ప్రమదంబు నిండార భక్తి భాగ్యమ్ము
నామదేవుండు తానమ్మువేదీర్చి
తా మాతృదేవికిఁ దమిదీఱ మ్రొక్కి
జనకుపాదములు నిశ్చలుఁడౌచుఁదలఁచి
యెనలేని సద్భక్తి యేఱువై పాఱ
పడతెంచె శ్రీ జగన్నాథునిదరికి
బుడిబుడినడలతోఁ బుడమినంతటను
స్థలపద్మములచాలు జల్లించికొనుచు—
జలజలమనిరాలఁ జఱువులందు

నానందపరతఁ గట్టాణిముత్తెములు—
మానసంబనురాగమత్తమై తూఁగ—
తెరువుఁజూచెడు దేవసురభి చెంగటికిఁ
దటితోఁడ వత్సంబు దరుగిడునట్లు—
కాచియుండిన ప్రాణకాంతునిదరికి
నేఁచినతమి - వచ్చునెలనాఁగకరణి—
ఆసక్తిగొని యింద్రియమ్ములు విషయ
వాసనలకులోఁగి పఱచెడునట్లు—
ఉడుగక తెరలెత్తు నుత్సాహశక్తి
బడి - కార్యవిజయంబు వడిఁబోవునట్లు—
తన చెన్నుపైఁగన్ను మనమును నిలిప
చనుదెంచు నామదేవుని జూచి కోర్కి-
వదె వచ్చె నిదె వచ్చెనని శీర్షమెత్తి
యెదురు పొంగులు వోయెనిందిరాజాని—
నామదేవుఁడు భక్తిసీమ సాయుజ్య
సీమంతినీదారు సీమంతభూష
పులకప్రతానికా పూర్ణతనుండు—
దళితాఘపై కృతు ధ్యానంబొనర్చి
యంతుపట్టఁగరాకయలరుచిన్మూర్తి
నంతలోన ప్రతీకమందావహించి—
సకలంబు దానుగాఁ జరియించునట్టి
యకలంకరూపున కానసంబొసఁగి
క్షీరవారాశి వీచీశయ్యఁబండు
నారవినేత్రున కర్ఘ్యంబులిచ్చి—
ద్యునదీజనన హేతు ఘనపదాబ్జునకు
ప్రణయశీతలముగాఁ బాద్యంబుఁజరప—
మౌనీంద్రచిరతపోమయశరీరునకు
మేనవల్పున్నట్లుఁ దానమ్ములార్చి—

కాలాధ్వములకుఁ జిక్కనిదైవమునకుఁ
బాలసూర్యులవంటి చేలముల్ గట్టి!
తనసేవ మనుజమందనమైనహరికిఁ
బనుపడఁదీరు లాభరణముల్ గూర్చి
జలధిజాచరణ లాక్షాబిందుశోభ
దులకించునట్టి కౌస్తుభమున్నవాని
కనురూపధవునిపై నబ్జాక్షికున్న
యనురాగమట్టి చందనములలంది—
కలుముల చెలిమాచకములపై వాఁడు
లలితాంఘ్రులకు నక్షతలు సమర్పించి
ఘనవైజయంతికా కలితవక్షునకుఁ—
దనుపారువిరుల పూజనములొనర్చి—
వరమర్షి దివ్యహవ్యద్రవ్యగంధ
భరితదేహునకు ధూపమ్ము లర్పించి—
పరమపూరుషునిభువలఁకులఁగాంతి
పరిశుద్ధములగు దీపమ్ములు గూర్చి—
నామదేవుఁడు ముందు నైవేద్యముంచి
శ్రీమహాకారా! ఎంధుగంభీర!
రావోయి! సనకాదిభావనామూర్తి!
పావనతరకీర్తి! పండరీనాథ!
యెదుటనుంచిన పాలుముదముతోఁగ్రోలి
యెదపుల్కరింపుల నింపుమాటాడి
నైవేద్యమునఁజవి నాకు వర్ణించి
తీఁనచ్చుఁగాని సొంపులు జిల్కరించి
యని చీరి పిల్చిన నబ్జనాభుండు
దనకెంత మదిలోనఁ దత్తరంబున్న
వాని సుధాపేశలామానవాక్కు-
లానెడు తమకంబులగ్గలించినను

గదలిరాకున్న నాకలిలేదా! నీకు
మధురంబుగాలేవా! మాయింటిపాలు
మీగడల్ జాలవో! మ్రింగుడు వడవా!
త్రాగుటబోలదో! కండచక్కెరలు
దక్కవో! వాసన దక్కవో! నేటి
కక్కట! మాసేవ లదుకఁగాలేదా!
యేల మేలంబు నాపాలి దైవతమ!
జాలమ్ము సేయంగ సమయమా! దివ్య
గోకులవాసినీ గోపికరాబ్జ
కాకలీకలనిన దాకీర్ణ కనక
కంకణ హస్త సంగతిలేక దుగ్ధ
మంకిలివడునా! కృష్ణా! నాదునేత్ర
మింతమన్నింపరా! యింతకే మఱవో!
వంతగించిన గోపకాంతలు వారి
స్వాంతమ్ములిగురింపఁ బలుకాడి నీదు
చెంతఁజేర్చిననాటి చేఁతలు మఱచి
తివా! రూపుమాఱిన తీరుమారెడినా!
యవికృతమైనట్టి యానందభరము
తిరముగా నీతోన దివ్యమై ఖుంర
పరిసరమ్ములమన్న వానినీభువికిఁ
బంతివాక్క సేవంబుతో స్వామి!
సంపునొదలఁ దాల్చి వచ్చినానిటకు
వచ్చిన నాపైని వర్షించుటుఱవా!
యెచ్చైనదయ కాక యెదబాటుగూర్చి
క్రుంగించుటుఱవా! నీకో! నాకొ! నింద
శృంగారజలధి! యోచింపుసుమ్మింత
పాలుద్రావెడులోన పై కుంరవాన
లాలిత భక్తకులమ్ము నీచింతఁ

దూలెడు నంచురావో! చెన్నయదియు
శ్రీలాలితాకార! చిత్స్వభావార!
యిటులైన నాకథయేమిరా! యెట్టి
కటికి డెందముతోడఁ గాలమ్ము నీడ్తు
నేదియెట్లైన నీవిప్పుడు వచ్చి
యాదరముంచి పడుచ్చునమ్రోలి
వోపెలెనా పూజపుణ్యంబుపెంద
రావోయి! మన్మనోరాజ్యభండార!
యనిమతిచీరిన నరవిందనేత్రుఁ
డను పమంబను రాగమాగుబ్బుగావఁగ
హృదయంబులో విస్తరించిన కరుణ
కదలాడఁ దెగమీఱు కన్నులయందుఁ
గమలజాకజ్జలా కల్పమాపెదవి
రమణీయ మందహాసము ఎసాళింప
నిటలస్థలంబుపై నీలాలకములు
నటియింపఁ గ్రొంగ్రొత్త నాట్యభంగిమలు
ఆలచంద్రులోని ఒహ్నఁకష్మవోలెఁ
గర మొప్పఁ బదనైన కస్తూరిబొట్టు
చఱుకుఁ గెంపులతోడ దొరయు వల్వరున
పరగింపవీరేజ పత్రసంతతులు
బటువుతా బ్రహ్మాండ ఖాండముల్దాల్చి
పుటపుటనై యున్న బొజ్జదొనంక
పెడఁదవొక్కిలివాఁడు వేకారి, లచ్చి
పడుచు గుబ్బలపైని పవళించువాఁడు
గడుసుపోఁకలవాఁడు కడుమించుపురుల
తొడవుతోఁ జూడమెప్పెడు మోమువాఁడు
కలికి రేకలవాఁడు హాళదిపుట్టంబు
గలిగి కన్దన్నెడు కానుగలాఁడు

నెఱమించునొక యింద్రనీలమ్మువోలి
పరిణతంబైన శ్రీవత్సంబువాఁడు
యాణానలంబి యాహా! పుట్టఁజేఁ
తేజుగానటియించుతో మాలవాఁడు
కపులకు ప్రేగైన ఘనవక్షమందుఁ
దనుకు కౌస్తుభకాంతి తతిగల్గువాఁడు
నీలమేఘంబొండు నిల్చికొన్నట్లు
లీలగా విష్ణుండు మ్రోలనిల్చుండి
చిక్కనిపాలు గుటుక్కునఁద్రావి
యక్కటికంబునవా భక్తుశిరము
నిమిరిపోయిన సుధానిష్యందియైన
కమలేక్షణునితాకు కలయంతతనువు
పులకలు మొలిపింపఁ దెలిగన్నులందు
జలజలరాలంగ పమ్మోదబాష్ప
ములు ప్రియస్పర్శచేఁ బులకించు చెలియ
పొలుపున నామదేవుఁడు గొంతతడవు
లలితలజ్జాభంగములఁ దొప్పదోఁగి
గరుపారుమేనునఁ గరములు మోడ్చి
సరఁ జోదరునకు సాష్టాంగ మెఱఁగి
లేవ గుణాబాయి దావచ్చి, చూచి
నైవేద్యమేమయ్యెరా! వత్స! యన్న
త్రావిన వాఁడమ్మ! దామోదరుండు
మోవిపైనదె చూడు మునరుకొన్నట్టి
మనమీగడలజాడి, కనవె యాతొజ్ఞ
కనువిందులొనరించె గారవంబూని!
యాకలిదీఱినదమ్మ! నాస్వామి!
కేకట నింక వర్తింపు, దైధయ్య
[illegible]య్య యనుచు సౌందర్యంబులుబుక

వేధాది సురతతుల్ వేశారివినఁగ—
వనిపల్కె నా తల్లి యబ్బురంబంది
మనమున నమ్మకయును నమ్మకుండ
లేకయు మరియాది సాకారభక్తి
యాకుమారుని పూజ యాత్మనాథునకు
వినిపింప, మోదమ్ము వేదురెత్తింప
వనువది కోర్కెలు పరవళ్ళుద్రొక్క,—
నా జియ్య! నా స్వామి! నా వంగడంబు
తేజంబ! నా నోము దీర్చిన తోట!
నిత్య సూరులలోన నిలిచినవాఁడ!
ప్రీత్యతిశయ తృప్త వేధోండకుండ!
నా భావనాచంద్ర! నా భక్తిఫలమ!
నా భద్రములపేటి! నా నామదేవ!
ఆ పాండురంగని జూపరా! మాకు
నీ పుట్టువునమాల్చి నిఖిలపాపమ్ము
లటులుండు, నిటులుండు నా విభుండుండు
కటకీకృతశ్రుతి, కలితకాంచ
గుచ్ఛవిచ్ఛురితాలకుఁడు, రూపుగొన్న
స్వచ్ఛందశృంగార మచ్ఛమౌపీంద్ర
చిరతపస్సలిలాంబుధర దివ్యమూర్తి
పరభాగ్యమైనట్టి పండరీనాథుఁ
డని తలపోఁతగా కచ్చంపురూపు
కనుదోయి పండఁగాంచిన యదిలేదు
జనకుమాటకు నీయకొనియె పుత్రుండు
వనజోదరుని దైవదర్శనంబు
నిప్పింతువని శ్రీకుఁడెంతగాఁదనకు
గుప్పట నొదిగెనో! తప్పనిభక్తిఁ
బట్టిన భక్తుల పాలిడింగరుఁడు,

కట్టిన వెల్లావు కమలనేత్రుండు
మఱుదినమున యందు మధుసూదనునకు
సరసంబుఔనఁగొన నర్ఘ్యమ్ముదీర్చి
సనకాదిదివిజనమస్కారిశిరోభూష
లనుపమాంఘ్రులకు పాద్యంబులందించి
ఆ వైపు నీ వైపు నార్ద్రమౌ మనసు
భావమ్మునంట దీపములు వెల్గించి
జన్మజన్మమునకు సర్వేశ! నీవె
మన్మనఃపతియని మలరులు పూన్చి
ఇదె నాదుజీవనమిదె తపమ్మంచు
మది చెమ్మగిల్లతోమాలియసాతి,
సర్వేశ సద్వృత్తచరితములోవ్వలు
సర్వవాసనల ధూపమ్ములర్పించి
నైవేద్యముంచి, యా నామదేవుండు
భావించి చీఱిన పండరీశ్వరుఁడు
నడుమున చేతులు నలువైన మోవిఁ
తొడిఁబడు నవ్వులు విడుదకన్దోయి
మెరయన సత్కృపా భరమౌచునిలచి
వరపుడనైతి నీ భక్తికిఁ, దెమ్ము
నైవేద్యమన్నంత, నామదేవుండు
సేవించికొమ్ము, తండ్రీ! విశ్వవిశ్వ
సమ్మోహనాకారు! సాత్వికాచార
సమ్మితసాత్వత సాన్నిధ్యమూర్తి!
సనిపల్క, దామాజీ యరఎ యేమేని
కనుపడకుండిన కళవళపడుచు
నే మాయజేసితి విందిరాజాని
నామాంసపుంగండ్ల కీమాడ్కినసుచు,
నావఱచిన యట్టులఱచిన, తండ్రి

కీవంత టోకార్పనేవలెనంచు
నామదేవుఁడు హరిమోముపై చూడ్కి
సోమించి నిలువంగ స్రుక్కుచులికె
శ్రుతి పతికమన! విశ్రుతవైరిదమన!
ప్రతిలోక భండార! వాక్పరిష్కార!
నా తండ్రి కనుదోయి చేతమ్ముగూడ
శీతలంబొనరింపరా! తావకీన
మగు దరిపెనమిడ్చి - నిగమగంధముల
వగటించు చిన్నారి నగవులు చిలికి
యని వేడ వభయహస్తాభిరాముండు
కనుగవమెఱుగులు కడలనె త్తఱులు
గామృదుహాస సంకలితమైమోవి
కామనీయమ్ముల కరవోలె వెలుఁగ
వచియించె నీ గతి వాగ్దేవి పుణ్య
నిచయంబు ముక్కారు నింపన యట్లు
నామదేవా! భక్తినందనారామ!
నామదేవా! ముక్తి నీమంతదామ!
యీనాటివా! మన యిద్దరి పొత్తు
లేనాటివో! కలియేచి ధర్మంబు
ముసుగుదువడ, నిన్ను పుడమి కంపితిని
ప్రవృమరభావ దూర్వహములైనట్టి
పదకవితలుగట్టి ప్రజల నాకట్టి
యదయ మ్మధర్మమ్ము నడగించుటకు
నో యుద్ధవా! నీకు నొనరినపున్నె
మే యెల్లలకును బ్రాప్తించునా! యేమి
దామాశికిపుడు మద్దర్శనప్రాప్తి
ప్రాపించ యంతఁ దొవ్వడునె! యింతెంతొ
తడవున్నదోయి! యేతరమునఁ జూడ

నెడనూది కొల్చి సాధించుఁగాకేమి
పండరీశ్వరుని యాభాషణంబులకు
నిండు గన్నులయందు నినిచి కన్నీరు
నామదేవుఁడువల్కె నా స్వామి! కరుణ
యే మేనుదాల్చి యీ భూమికి దిగిన
దని, భక్తవరులెల్ల రగ్గింపఁ, దెలిసి
మనముననొకసారి మఱచియే కాని
పాండురంగా! యన్న పరమపాపులకు
నండపై నిలిచి తాపాపనోదనము
నొనరించు నీవు, నా జనకుపై నిపుడు
కనికర ముజ్జగించిన విధంబేమొ!
గరుడవాహన! నేడు గఱచితివేమొ!
వరవినాయకునుండి పక్షపాతమ్ము
నా తండ్రి కనుగప్ప నాకు గొల్వడిన
చేతమ్మురంజిల్లనా! తాత తాత!
నీమదికెక్కిన నిక్కంపుభక్తి
సామూహికంబుగ సాధింతునేని
భాగవత వ్యూహపాదరేణువులు
భాగధేయంబుగా భావింతునేని
పర భక్తపదసక్త పాదజలమ్ము
సురసరిత్తుగఁగ్రోలి మ్రొక్కెదనేని
భగవంతుకంటెను భాగవతులను
ద్విగుణిత భక్తి సేవింతునయేని
పలుమాటలేటికి పండరీనాథ!
తలచుట్టు వలుకయుద్ధవుఁడనయేని
నీవు నాగురులకు నెమ్మితో కరుణ
గావించిపోవలె కటకటం పడక '
యిక తాళలేదయ్య యిందిరాజాని!

ప్రకటకారుణ్యంబు పండరీశ్వరుఁడు
చాలింపు మ.ద్ధవా! పైరణవిరిసె!
కొలనిపంతమ్ము లేల! భక్తులకు
వరవుడమోయును పండరీశ్వరుఁడు
ఎఱికింపనిమ్ము నీ గురువులు వన్ను
నన్నంత, మనపెల్ల నానందమగుచు
కన్నులు బాష్ప ముత్తాతతుల్ గురియు
రావమ్ము నాతల్లి! రమ్ము నాతండ్రి!
దేవాదిదేవుండు భావనామయుఁడు
భవ బంధముల మాల్చు ప్రభుఁడురంగండు
భవభావనాకాశ దివనకరుండు
నిలిచికొన్నాడు కాఁగొలువిచ్చి తడవు
నిలువంగలేడమ్మ లలితపాదములు
కందును నావాని కందంవుగనులు
గందురుగాత! మీకాంక్షలు దీర!
ననిచీరె నాభక్తుఁ డవ్వుడుగనిరి
జననియు జనకుండు సర్వవేదముల
కాధారమగువాని - నమరపై యాత్య
నాథమ్ములగు చరణమ్ములవాని
కటువలికంబైన వడుమునయందు
నిడికొన్న చేతులయింపులవాని
చేకట్లవాని విచ్చిన తమ్మిదోయి
రాకొట్టు విపుల నేత్రమ్ములవాని
నేత్ర పాత్రములందు నిండిఖాల్వారు
ధాత్రాదులను గోరు దయగలవాని
గీఋనామము వాని నీరేదుజగము
లాఁటిది వెలయించు తీరులవాని-
కటివంక బొమ్మల యొఱపులవాని

పురదైవ మొనలి రాశీగులవాని
నెఱులగగ్గుచు నిగనిగలు చిట్లించి
గరువుపైఁబడు సలకలగుంపువాని
నెమలిపించెము వాని, నీటువొలంకు
కమలారతుద్రవా కల్పంబువాని
కని పులకాంకూర కలితులై యేమి
యనలేక చిత్రమ్ములై నిల్చినంతఁ
దెమ్మోయి! యుద్ధవా! తీయనిపాలు
నమ్ముదంపడనీవు చవులెంచి గ్రోలి
తోయెదవని పల్కి పుండరీకాక్షుఁ
డాయత్తపడి వలహస్తమ్ముసాచ
నామదేవుండు దుగ్ధామృతంబొసఁగె
రామావతారమ్ములో మచ్చలేని
సాత్త్విక భక్తితో శబరి వేదాంత
తత్త్వమ్మునకు ఫలతతి నిచ్చినట్లు
చతుర్యుగంబు వాత్సల్యంపు భక్తి
పక్షమైన యశోద పాలిచ్చినట్లు
తమ నాథుఁగోరి తరుణివై దర్ప
తనయ యచ్చంబైన మనసిచ్చినట్లు
తాఁదప్ప లోకమ్ము తలఁపనలేని
రాధ సర్వస్వమర్పణ చేసినట్లు
తాదుగ్ధమున్గ్రోలి - యాదిదేవుండు
సాధువాదముచేసి చల్లగానవ్వి
యిక తోయివత్తువా? యిత్తువా! పెలవు
సకల జీవవ్రాత సంజీవకరణి!
యనిపల్కి మఱుగైన, నపుడు దామాజి
తనయునక్కున జేర్చి తనువునే మఱచి
నీవు దిక్కనదాన నానంతమెల్లఁ

పావనమైనదో భక్తిభండార!
యొక యన్వయంబునం దొక వైష్ణవుండు
సకల పుణ్యమువంటి జన్మించినప్పు
డటునేఁడు తరములు నిటు నేఁడుతరము
లటమటదొలఁగి మోక్షనందమొంద
తండిరినేగాను తండ్రి నీకెవఁడు
పాండురంగనిదైన ప్రకటరూపమ్ము
వసుధ నగ్గించిన నౌదలవంచి
వినయంబుచేసె నద్వినుతుఁడౌ సుతుఁడు
నామదేవుఁడు భక్తి సీమంతభూష
శ్రీమనోధాముని చింతించిపాడు
పదములు వేలకు, భారతీ మంద
మృదుహాసములవంటి పదములుగూర్చి
అక్రూరు ననురాగమాత్మలో మెలఁగి
శక్రవందితు బాడు సఖ్యభావమున
నాభీష్మ భక్తి హృదంతరం బాచి
శోభిల్లగాఁ దత్త్వసూక్తులు పలుకు
హరిమాను బాంధవ్య మార్ద్రమైతోఁచి
పరమేశ్వరునితోడి వావివర్ణించు
ఆకృష్ణతానైన యట్లు భావించి
యాకులపడి ఎల్చు నాక్రోశమంది
సాత్రాజితీప్రేమ చవులెంచి కోప
పాత్రమ్ముచేయు సౌభాగ్యమ్ములాచి
వల్లవీభావంబు పారాడి విరహ
వల్లకి మ్రోయించు బాష్పరుద్ధమ్ము
వేలలక్షలుగాగ వినిపించె భక్తు
డా లీనమతి సుధాస్యంది గీతమ్ము
లా పాటలకుఁజిక్కి హరి, నామదేవు

నోపండు నిముసమ్ము నుజ్జగింపటకు
వారిపేవ నజ్ఞానమది యత్తమిల్లు
పరుసున, దిన్నఁగా బాల్యమ్ము జాతె
దనుజారి నామామృతమ్ముచే శాంతి
దనికెడువటు కండ్ల తళతళల్దోచె
వైరాగ్యమున ముక్తిపాలంచునట్లు
తీరైన నవ్వులఁజేరె క్రొత్తళుకు
హరి రక్షయున్నట్టి నరుమదివోలె
యురము నానాటికి విరివియైతోచె,
శరణాగతుని నిత్యసంతోషమట్లు
గరువులపై క్రొత్తకాంతి భాసించె
పరభక్తు నిత్యసౌభాగ్యమ్మువోలె
కరమొఱవుల మోవికావిదోతెంచె,
పనిసేయవచ్చిన పడిగాపువోలె
నవవిత్తుదంబిక నక్కుచు వచ్చె
నామదేవుని భావనది క్రొత్తహంస
యై, మృదుశృంగార మావిర్భవించె
వరరూపదై నమ్మ నామదేవునకు
పరువమేతెంచెనం చెఱిఁగెను తండ్రి
యనుకూల బాంధవ్యమరఁ దామాజి
తనయు బెండ్లిచేసె తని పూపుబోలు
భార్య రాధాబాయి' భర్తతోఁ జెందె
నార్య నమ్మతమైన యట్టి సౌఖ్యమ్ము
లానమ్మదములొక్క యర్పకుండఁగుచు
వాసించె భూమిపై, వంశపావనుఁడు
మనుమందు గలుగ దామాజిమిన్నంటె
నవకాయబోలె గుణాబాయి మనసు
అచ్చుకట్టిన యట్టు లలరునే తండ్రి

కష్టంబుగానని, రా తాతగారు
కాదు రాధాదేవి కన్నులు ముక్కు
నాదర్శమునయట్టులనె గుణావాయి
పొలఁతి భర్తను జూచెఁదెలిగన్నులందు
తలపూవు చిఱునవ్వు తని సొమ్ముగాఁగ
నాదేవదేవునే యడిగి చెప్పెదను
వాదేల యని పల్కె భక్తుండు తండ్రి
పదిదినములు వానిపైని రెన్నాళ్ళు
లదెయిదెయనఁ జెల్లెవఱగదెవోతె
కరముపేశుకనాసు కరబోత్సవమ్ము
జరిగింప దామాజి సంబరపడియె
నిప్పచ్చరపుదేవి నిచ్చలు నిలిచి
ముచ్చటలాడెడి నచ్చోటికెవరు
వత్తురు బందుగుల్? భక్తులన్నంత
తత్తఱపడు మోక్షధాముండుగాక
దామాజి తులసికా దామశోభాఢ్యు
రాముఁడౌ శ్రీ పాండురంగనిఁజేరి
సాష్టాంగపడి దీనజన కృపావార్ధి
కష్టత్రితాఽఽవన! కలిలాఽఽతిదూర!
మరుదధీశ్వర! నాదుమనుమని నామ
కరణమీనాఁడు సాక్షాత్కారమొసఁగి
నాయింటి నివ్వేమన్నంబు భుజించి
మాయి సుంగునుమచుల్ మలయదీపించి
రావలెననియన్నఁ గ్రాల్గమల్లగవు
క్రోవులుగా నియ్యకొనియె రంగండు
పడిప్రొద్దుదాపైన నామదేవాదు
లడిబత్తి కన్నుల నార్మల నిలువ
నెదురు సూచుచునుండ నెదుటను నిల్చె

సదమలముని తపస్సామ్రాజ్యమూర్తి
శరణాగతులయింట బరగు బందరువు
తెఱగంట్ల నేమంబుతీరిన కరువు
గోపీజనమ్ముల కూర్మిగందరువు
శాపథదూర మోక్షదకల్పతరువు
లలిత పీతాంబరోల్లసిత దేహుండు
వలయిత మంజులాప్యాన బాహుండు
ఘుమఘుమాయిత దివ్యకుసుమ సంగ్రథిత
కమనీయమాలికా కలితవక్షుండు
జలధిజానేత్రకజ్జల చారుగండ
తలగళచ్ఛృంగారతరుణ హాసుండు
కరుణాపరిష్కార కల్యాణపార
వరకటాక్షరస భరిత దిక్కుండు
మదకలాం కలాపమందనాత్యంత
మధురాలక కలాప మహనీయమూర్తి
యప్పుడు శ్రీరంగఁడను రాగమొసర
గుప్పున వాసనల్ గుప్పఁజిర్నగవు
నామదేవుని జూచి నామనోధనమ!
యేమి? నీ తలఁపు నా కెఱిఁగింపు మన్న
మనసెల్ల వెన్నయై తనువెల్ల భక్తి
తీనరార నామదేవుఁడువల్కె దేవ!
నీపట్టి వర్మిలి నేపేరఁ బిలువఁ
జేసదునో! మేలు చెప్పుమటంచు
నారాయణుండ ' నెనంది వర్ధనపు
జారులుగా నవ్వె పాండురంగండు
నారాయణుండను నామాక్షరములు
చేరలహర్షమ్ము చెవులలోఁదోయ
నామదేవుఁడు గళ నీమరుద్ధమ్ము

గా, మఱిమఱి పల్కఁ గఱుపొఱమేను
ప్రాముసుల్ సేయు ప్రవర్గ్య హోమమ్ము
లామోదమునఁజేరి యానెదునట్లు
పాండురంగండు పాపడియై నన్నంబు
వండిన వితములు వర్ణించి కొనుచు
తమ్ములంటొవగెఁ జిత్తమ్మునరాగ
మిమ్మార్కిఁ గ్రమ్మెనా నెలమి భక్తుండు
తోయివత్తునె? యంచుఁ బుండరీకాక్షుఁ
డాయెఁడ చిఱువవ్వ నానవ్వుతోన
కుప్పలువడె చంద్రగోళి గట్టించి
నప్పరుసునవెల్ల నైనవి కొన్ని,
నంజకెంజాయ నిచ్చలమైన యట్లు
రంజించు చీనాంబరంబులు కొన్ని
కనుబాటుఁ బొరయు చిక్కని యపరంజి
పనితనంబున్నట్టి వస్త్రముల్ కొన్ని
పులుగడిగిన ముత్తెముల వంచలములు
తలతలమని మించు జిలుగులుకొన్ని,
మాయూరపింఛ సచ్ఛాయముల్గొన్ని,
కాయజశుక తుండకాంతముల్గొన్ని
కోశాభ్ర వర్ణముల్గొన్ని వార్వాహ
పేశలరుచితతి పీతముల్గొన్ని,
యీ కరణిని వారి నెలమి మన్నించి
యాకులిత స్వాంతుఁడైనట్టి నామ
దేవుని కయివట్టి దీవించి, దేవ
దేవుండు మఱుగైన, తేజమ్ము దరిగి
గృహమెల్ల దీపమార్పిన యట్టులైన
మహమున కేతెంచి మధుసూదనుండు
తనపాదభక్తి తద్దయుపీక యేల

మనసును మఱగించు మాయదా నొసఁగె
కలుష సంహారు భక్తి గావలెఁగాక
వలువలి పేటికిఁ బదటికే యనుచు
వారి వారినిఁ బిల్చి వననంబు లొసఁగె
నారాయణ పరుండు నామదేవుండు
కోకలిచ్చెడినట్టి కొడుకునుబట్టి
యాకట్టినది తల్లి యతఁడు దావినునా?
కోకలుగావమ్మ కూర్మినాతల్లి!
శోకంబులివి, నందసూనుపై తలఁపు
మాలిచి యొఱుకలు గూలిచి భక్తిఁ
దూలిచి సంసార మాలిన్యమందు
దేలించు, నిచ్చలు దెప్పయై నిలిచి
పాలితామరమూర్తి - పాండురంగండు
మనపాల నెలకొన, మంఎల్లి యేల
వనటకు మూలమ్ము భాగ్యముల్ గోర
బొదబొదమనివల్కి - సదనంబుఁజేరి
కదలని దయ్యంబు గదలించినట్లు
వలువలు కడజేసి పండరీనాధ!
తలఁపుగన్గొన నొక్క తటవటపేసి
పోయితివో! పీడు మోపమేగంటి
నాయుల్లమున పీడు నలుపైన రూపు
దక్క - నే కోర్కెయు నెక్కొనలేదు
నిక్కంపుఁ బంతంబు నీతోడు ననుచు
పదములు బెడగార - భావముల్గార
మృదురాగములు దీర మేల్మిగాఁ బాడె,
నారాయణా!' యన నామదేవుండు
చారునేత్రమ్ములు పారించి చూచు,
నారాయణా' యన నామదేవుండు

కేరింతలాడుచు గిలకించు నవ్వు
నారాయణా యన నామదేవుండు
బోరుబెట్టిన పాప, బోరుసాలించు
నారాయణా యన నామదేవుండు
చీరిన యట్టులై చెంతదాఁ జేరు
నారాయణా యన నామదేవుండు
నారాయణా యను నవకంపు శిశువు
నారాయణుని దయఁగూరిన బిడ్డ
నారాయణుగ నెంచె నామదేవుండు,
నవరసంబులు గుప్ప నామదేవుండు
ప్రవణుండుగా పదబంధంబులల్లి
వింతవింతగ స్వామి బిల్చెడు నపుడు,
కాంతముఖుండైన కందునుజూచి
పాఱఁగా వ్రోడి, భక్తి గమ్యాల
నారాయణా! యంచుఁ జీరెడునపుడు,
తన సతియైన రాధాబాయి తమలఁ
దనికిన శృంగార తల్పరతలము
జేరి పరీక్షించి - చిద్రూపమెంచి
నారాయణా యంచు ననిచిన యపుడు,
గృహదైవతమ్మున యెదుటఁ గూర్చుండి
యిహసుఖమ్ములనెల్లఁ దృణముగాఁ జూచి
పూరేకులై యెదపూజలు దీర్చి
నారాయణా యంచునను పూనినపుడు
నారదాదులు భక్తిధీరులు మింట
బారులుగానిల్చి ప్రస్తుతింపుదురు
నామదేవుఁడు భక్తివందన వనము
నామదేవుఁడు హరి నమ్మినబంటు
గడచెఁ గాలమ్ము, నిష్కారణమ్ము ముదిమి

యెదతాకి దామాజి కెక్కివచ్చినది
కహకహమను నవ్వు కన్నులం దొలుక
విహరించినది - యింత పిదటికమ్మ
నామదేవుఁడు దివ్యనామ పారాయ
ణా మిత సక్తుఁడెయ్యది విచారింపఁ
దాకోద లీయింటి కాయింటికేగి
వాకొనుచున్నది వనట బెన్నైతలు,
పెఱచోటఁ బుట్టక కలువైన వేమొ?
పొరపడి యిచ్చటఁ బుట్టినవాఁడు
వీఁడు వెంగలిబిడ్డ! కూడెందుఁ గలదు!
జాడగా నొకనాఁడు చప్పగా కంచు
నపుడు గుణాబాయి, యాత్మజుఁజూచి
యపురూపముగ బుట్టినట్టి యో కొడుక!
కలరు భక్తులు భూమి కంజాక్షుఁ గొలుతు
రలవి యెఱింగి నీయట్లు రేపగలు
తాలిగట్టిన భార్య తలఁపులు మాల్చి
బాలచంద్రునిఁ బోలు పట్టి బోవిడిచి
యిట్టు గురువులచెంత దొలఁగి యున్మాద
పరవశులై నట్టి భక్తులులేరు
ఇటు నిహం బటుపరం బెంచి సాధింప
పటు బుద్ధులగువారు ప్రాతిగారేమి?
పండరీశ్వరునకుఁ బరముద్ధరింప
పండబాఱిన చేను, నిండు సంసార
మెవ్వరికించుకే? తప్పవదేమి!!
యిప్పుడమికి పేవు, గొప్ప భక్తుఁడవు
పరధర్మ మొక్కటిఁ బట్టిన యంత
పెఱధర్మములనెల్ల విడువంగ నగునా!
ప్రమదలఁ పుత్రులు, బాంధవుల్ చెలులు

తమతమ కర్మంబు దగిలించి కొన్న
వదలని బంధమ్ము లదవదం పడిన
వీరలదురే రిత్త వలుకులేగాక
ఎచ్చివాడా! జన్మమిచ్చినవాడె
యచ్చంపు కాపురంబిచ్చినవాఁడు
దీని సాధించిన దేవదేవుండు.
యేనాటికోరాక! యేడకుఁబోవు!
నన్నవస్త్రములకు వలఁజడి పడుచు,
కన్నులఁ దడివెట్టు కాపురం బగుచు
నారాయణా! యేమి గోరాయణుండు
పీఁడి! చాలింపు వెఱ్ఱివేసమ్ము
అని - మందలించిన - యాత్మను గొఱవి
గాని చూడినటులైనఁ గోకొల్ల లగుచు
కనుల నీళులు గార కంఎకంబైన
తమవుతో పాండురంగని యాలయంబు
జేరుచు వలగొని చెలుపైన పాగ
గిఱువామము కటిజేరిన హస్త
ములు మేల్మిబుగ్గలు వలకల సొగసు
అలవడగట్టిన యట్టి వఁండి
చేలమ్ము నెమలింఎంచెము వక్షమందు
వ్రేలాడు పూమాల, విరవాది నగవు
చకచకలాడెడి మకరకుండలము,
లోకయందముల దీవి యుర్విపై నిలచి
నటులున్న విభుజూచి, యౌదలమోఎ
కటకీ కృతశ్రుతి కాంత పాదముల
దివిజగంగకు త్రచ్చు దీర్చు బాష్పముల
నవఘటింపఁగఁజేసి యభిషేకమార్చి
వలచి కోరినయట్టి వారికి నీక

వలదన్న వానికా! వసుధపై బ్రమకు!!
కనకమూలములై యా కమ్మలు నిన్నుఁ
గనుకంట, ధనమెట్లు గందునో! స్వామి?
ఆపాత మధురమ్ములైన సుఖమ్ము
లా! పుట్టువొందినయట్టి ఫలమ్ము
లా సౌఖ్యముల చవిచాత్మలో మఱఁగి
నానవిత్రి యజ్ఞ్ర మీసుదొల్కాడ
వనిలేని భౌతిక వాదమ్ము సేయు
జనవీ జనకులెవ్వరని నాకు! నిచ్చ
లము నీకు నాకున్న లంకెయేగాక!
ప్రమితి స్వరూప! వైరాగ్య ప్రదీప!
ఒక కీర్తి నాకిచ్చి యొకపుత్రు నిచ్చి
వికట బంధమ్ముల బిగియించి - నీవు
కనుమఱుఁగై పోవు కైలాటమాడి
నమవేల వేగింప నారాయణుండ!
నాతల్లి పలికిన నీతి కానౌనా?!
ట్రాఁతి యత్నిపచోఁ బలుకక, యేల
వలవని పాలగింపులు! తెల్పిచెప్పు
మల, యాపె వాదమ్ము లంపర్చికొందు
కాదేని సంసార కాలుష్యమార్చి
నీ దాసునిగఁజూచి నిక్కమ్ముఁ బ్రోవు
మని నిష్ఠురోక్తులనాడిన - కనలఁ
దనపారు కరుణ చిత్తడిఁబోలఁజూచి
పలికె నీ విధమున పాండురంగండు—
కులదీప! వసుమతీ ఫలితతపంబ!
భక్తి కల్మాషకానత్స! కామాది
సక్తంతరాఞప్రాప్య! నా నామదేవ!
యీ వొక బగుతుండ, వేమ నీ స్వామి

నీ వాదములు క్రొత్త లెవట నేర్చితివి
నామదేవునకును నారాయణునకు—
ఏమి దూరెడు నందులేమి నిక్కమ్ము,
తాను నిర్గుణుఁడైన దామోదరుండు
నామరూపాకృతి నామదేవుండు
తానగుణుండైన శ్రీశుండు నాన
నా బాహ్యతత్త్వంబు నామదేవుండు—
జల్లిమాటల నెవ్వరల్లిరోగాని—
చెల్ల! నీకును నాకుఁజెల్లునే! కొరవు
నామదేవా! నీవు నన్ను నీడకుర!
యేమైన తానంత యెడబాటు నేను
తాళలేనురా! భక్తతతిలేక - బ్రదుకఁ
జాలదు నాకు గానాలీనమూర్తి!
యని పల్కి రంగని యాననంబందు—
ననువదుదైన్య భావమ్ము వీక్షించి
యనుమడియైవగ,' పెన్ని జన్మమ్ము
లనుభవించిన యెంతపనట బైకొనిన
నరకమ్మునందున్న నఱనిమునమ్ము
పరరూప! నిన్ను నేమఱువగలేను
మోక్షసౌఖ్యంబైన మూఁడు కాసులకు
లక్షింప నీ భక్తి లాభంబు.ముందు—
నిది నాకు సత్తవం బిది నాకు నెలవు
యిది నా ప్రతిజ్ఞ యయ్యదియె నా యునుర
కౌగిలించెను స్వామి కరికరాకార
భాగంసములఁజేర్చి భక్తకోటీరు
నా రుక్మిణీదేవి, నేరనివాని
నీ రీతి వంచింప నేలంచు నవ్వ—
యిట, నామదేవుని యనుగు నాకలిక

కటకటంపడి తల్లిగాఱియఁబెట్టఁ
తాలిమినేది రాధాబాయి యత్తఁ
బోల వీక్షించి నీ పుత్రుని గట్టి
కొన్న దానికిఁ జూడు! కూడైన లేక
పన్నలవలె మేము బ్రదుకంగవలసె
పుత్రులఁగననేమి పుణ్యంబు వారిఁ
బాత్రులఁ జేయంగవలెగాక, సుకము
లకు, దేవుఁడంచు ప్రేలాడుచు బ్రదుకు
వెకలికి పుత్రులు పెండ్లాము నేల?
నా గొంతు గోసిరి నా తల్లిదండ్రు
లీ గండకత్తెర నిఱికించి మెడకు,
పరమ పాతివ్రత్య పద్ధతులెల్ల
జరగెడువారికి జరగునేకాని—
మావంటివారికే కైవడిఁజెల్లు!!
వావదూకులు తాము పరులకు బోధ
సేతురు ధర్మముల్ నేతులుట్టంగ
నా తెన్నులనుదామ యనుసరించెదరొ!
పాండురంగా! యంచు బనవినఁ గూడు
దండకు వచ్చునా! తనివిదీఱంగ
తాల న్నమును బెట్టఁ దేలంగవచ్చు
వాలాయముగ నీటిపైని వింధ్యమ్ము
లీ వఱ్ఱ, ల తుల భక్తాపాయనోద
నోపాయ లీలావినోదుఁడై వట్టి
శ్రీ పాండురంగని చెవులలోఁ బడియె—
నానన్న రక్షకుండల్లన వగియె—
గరుఁడుని దానొక్క తురగమ్ము జేసి
యరిది ప్రాసుతులఁ గళ్యములుగాఁజేసి
బత్తి యొఱకలంక వన్నెలు చేసి

హత్తిన వైరాగ్యమది జీవజేవ
ధీరభాగవత సత్కార పుణ్యంబు
తారవజ్రమ్ముల తలకుచ్చుఁజేవ
పరమసాత్వత హృదాభరణమౌళాంతి
పురత స్స్రవద్రుచి, మొగముట్టుఁ జేవ
నెమలి కన్నులపాగ నెత్తిపై వెలుఁగ
కమనీయమైన చిక్కంటి నామమున
మూలగోచి చెఱంగు పుడమిని జాఱ
కోలని పైపంచె నేల జీరాడ
శ్రీకుండు కేశవశెట్టి దానగుచు—
నా సైంధవ పురళ్ళులమరంగఁబట్టి
కరపంకజమ్మున కనపడ్డవారి
కెఱఁగుచు వినయంబు పొరిబర్వ, నామ
దేవుఁడన్ భక్తుండు దీక్షితుండతిధి
సేవలనని వీందు మా విశాలాక్ష
యుని గేహ మెక్కడో! యొకసారి చూపుఁ
డనిసారె యడుగుచు వల్లల్ల రాఁగ
వారు వక్కున నవ్వి నేరఁడో కాక—
కోరిక నరుదెంచె కోమటిసెట్టి
యిది యొక లాభమంచెద నెంచెనేమొ?
యదవదలయ్యెనో యయ్యమసీష
వామదేవుని యింట నా కూడు! వాఁడు
కోమారియై, గుడిఁ బట్టుచునుండు
చేతిలో చిటికెలు, ప్రాతకంబూర
యే తడిఁజూచిన నేల పదాలు
భళిరె! చక్కని గేస్తు - బ్రాత్తంచె నేఁడు
తలమున్క దినములే! దానూరుణాండు,
యీ పెట్టియును నేదురెక్కించినాఁడు

ప్రాసంగు విత్తులవంటి నామాలు—
యిరువురు బిగ తులే! యింకేమి కొదువ?
కలువుదీరఁగ నేఁడు కలదు భోజనము
వాడకెల్ల నటంచు పరిహాసమాడి—
కూడిన పంతోడి కోమటిసెట్టి
ఆ కనంబడుచున్నయదె! నామదేవు
శ్రీకరంబగు గృహసీమ! బొమ్మన్న
ఆయతంబగు కన్నుదోయింకఁ దొడవు
నై యుల్లంబు నవ్వ నంతలో మలఁ
శ్రీకరంబగు గృహసీమ బొమ్మంచు
వారు దప్పని యట్టివారు పల్కితిరి
మీ మాట వితయౌనె? నామదేవునకు
లేమియన్నది గల్గునే! మధుద్విషుని
యనుగులమనివింటి మాతని కింక
పనుపడకుండెడి భాగ్యమ్ము లేవి?
యని పల్కుచునె యల్ల నా యిల్లు దరిఁ
యనిమిష నాథులగు మనస్వులకు—
పఱగడె చిక్కని యంఘ్రులు మోఁ—
కరుణాపరిష్కార శాంత గంభీర
ములు చూపుల్లన బొలయించి లోని
కలనటపై కొన్న యతిథులమయ్యా!
దూరదేశమునుండి తోతెంచినాము—
మా రాఁక గమనించి పదికించు భంగి
యాదరింతువటన్న యాశతో నిపుడు—
శ్రీధామచరణ పీఠేజ భృంగంబ!
పండరీశ్వర బిహాఃప్రాణ! వైరాగ్య
దండితవిషయ! నితాంత సద్భక్తి
దీపదీప్తమువక్క! పాపాపహార!

కాపథదూర! మోక్షరసావతార!
కవికుల కలహంస! గాయకోత్తంస!
నవనీతమానస! నా నామదేవ!
రమ్మంచుఁ జీఁకిన ప్రావల్వ యింట
గ్రమ్మిన పేదరికమ్ము సూచింప
తన కలికొప్పు రాధాదేవి వచ్చి
మనమనుత్సాహమై మంద్రకంఠమున
మగవారు లేరింట యా యత్తగార
లగవుపై నెచటికో యరిగినారయ్య!
కోయిరందర వంతఁ బోవక పెట్టి
యోయమ్మ! నడవలో నొక్కింత ప్రొద్దు
గూరుచుందుము మేము వారింతలోనఁ
దారరుదెంచిన తీఱుమాయాన
లని విశ్రమించిన నా యింటి కోడ
లనుపుడప్పె నటంచునట నిల్వకేగె,
నారద వీణానినాద పీయూష
ధారుధారా పరిష్వక్త పాదుండు—
శివజటామండలీ శేఖరీభూత
పవితలోకత్రయ పాదనదుండు—
ప్రరుచిర క్షేమార్థి రాహాళాయమాణ
ఖరనిశాచర వంశ గహనదావాగ్ని
నిరతిశయధ్యాన నిష్ఠితవేద
పురుష భావగ్రాహ, పురువిలాసుండు
వాగంగనాతపః ఫలసాధుశబ్ది
భాగంధ్రువలయ నిక్వాణరమ్యుండు
పండరీశ్వరుఁడు రవ్వంతపేపుండి
యెండవారినదమ్మ! యంతి! మా గొంతు
పరప కృపామూర్తి! జలమిన్ని యొసఁగి

యరవ రక్షింపవమ్మా! యంచు నార్చె
నా యార్పులను విని యండజయాన
తోయంబు గొనితెచ్చి తొరగఁగ నిలువ
జలమందికొనుచు నా సర్వేశ్వరుండు
ఫలితావతారుండు పలికె నీ రీతి——
నామదేవునివంటి నాథుని బడసి
భూమి మూర్తంబైన పున్నెంపుఁబ్రోవ!
నామదేవుఁడనంగ నేమనుకొంటి?
వామనస్యందుద్ధ వాంశజుండమ్మ!
కలియుగమ్మున రమాకాంతుని లీల
వెలయింప నేతెంచె నిలువియ్యానేఁ
మాతను వారికి మనసులు తనువు
లేకమై యున్నంత - హితము సవిత్రి!
పేరు కేశవసెట్టి పెద్ద బేహార——
మారవిభోదమీ యనుఁగు వటంచు
వరుగు దెంచితిమి, దెప్పరమైనలేమి——
యతిమెను కాపురంబంచు విన్నార,
మందుకే గొంత ద్రవ్యంబు దెచ్చితిమి,
పందియవడకమ్మ! సదమలాచార!
కైకొనవమ్మ! నీ కాంతునింకైన
వాకొనకమ్మ! దెప్పరములుగాఁగ
వెంవెలి యొదమికి వెల యేమితల్లి!
జలజనాభుని భక్తి పత్యమౌధనము
లని పల్కు చేటంతయై వక్త్రసీమ
వనజాక్షి యా సొమ్ము భద్రంబుసేఁ
వవ్వును బియ్యంబు నిప్పుడఁ దెత్తు
గొప్పవారరుదేర కొఱపేయరాదు,
దయసేఁ యొక గడె తామసింపుండు

అయిపోవు కను గిటినంతలో పంట
యనిపోవఁబోఁ దల్లి! యన్నియు వచ్చె
పనివి నెదమటంచు బలికి కేశవుఁడు
తిరిగిపోయిన భక్త పరివార దుఃఖ
పరిహారకుండైన పండరీశ్వరుఁడె
తావచ్చెనని యెంచి తరుణి యుప్పొంగి
భావించి మ్రొక్కి- విపణికేగి వలయు
నెల్ల సంభారమ్ము లింటిలోఁ జేర్చి—
యుల్లమ్ము హర్ష సంఫుల్లమైయుండ—
సవట గుణాబాయి యటనిట దిరిగి—
ప్రచుర నిశ్వాసధూమ్రమ్వాన్నమూర్తి,
పరుష వాక్యాదాన విరసంబులైన
యొరవు బియ్యము గొంచు - నింటికేతెంచు
చున్నది, దారిలో శోభితంబైన
పన్నగ తల్పుండు పండరీనాథుఁ
కోవెల దిలకించి - కొడు కిటమందు
దేవదేవుని యిలు దీర్చెడు కొడుకు—
వానిఁ దోకొనిపోవవలెనంచు వచ్చి—
మానిని, యా గరుత్మద్వాహం నెదుట
నిలచి తంబుర మీటు చలఘు గీతముల
నిలుపైని వాగ్దేవి నేయించుచున్న
వామదేవుని గాంచి నారాయణుండ
స్వామియన్ చింతతో సకలమ్ము మఱచి
యున్నట్టి వాని, రాగోన్నద్ధమతుల
కెన్నండు దెలియంగ నింద్ర మౌవాని
పెదద కన్నులతోడ విశ్వైక జనకు
నొడలు పానము సేయుచున్నట్టివాని
నాయమృతాపార మాళలి దీర్పఁ

గాయంబు కాంతమై కనుపట్టువాని
నలనల్ల నాట్యమ్ము లాడెడువాని
కలుద్రావినట్టులు కాంత భావార్ద్రి
మగు పరిష్వంగంబు లబ్బిన ముగుద
మగువ వోలిక నఱమఱచిన మనసు
నయి, తనలోఁ దాన, హర్ష హర్షముగ
నెయిది, యేమేమొ భావించెదు వాని
నామదేవుని గాంచి యీ మత్తుజూంప
మా మీది మనసును మఱలించినట్టి
మాయలపుట్ట రమానాధుఁడనుచు
నా యింటి రంగని నభివీక్షసేం
దూఱెనిట్టులు, కండ్లగారు నీరమ్ము
లారంగ విభుని పాద్యమ్మును దీర్చ
నవనీతచోర! ఆమ్నాయ విదూర!
భవవైరి! యవిదిత భావనా చార!
వంక నిశ్శంకుండ! పారదారికుఁడ!
వంచకుఁడ! భిక్షావల్క వర్తి!
మా కుమారుని మాకుఁ గాకుండఁజేసి
నీకుఁదాసునిఁగాఁగ నిలిపి కొన్నావు
పెంచితివో! నీవు పెద్దజేసితివా!
వంచక! యెట్టులీ పౌరుషత్తెమ్ము!
నీతియున్నదె నీకు? నీ భక్తులెల్ల
నీతిమంతుఁడవంచు నింగి కెత్తెదరు!!
అంకింతురెప్పు డుదారుఁ డీవనుచు
బింకంబుగా, లంచ మంకింపకుండ
నెవరికే మిచ్చితి? యిందిరాజాని!
యవకుఁడై వచ్చిన యాచచేలునకుఁ
గరుణించి తందువు, కమ్మని యటుకు

లరిపెట్ట కుండంగ నాదరించి తివ్వా?
భ్రాతృవంచన జేఁ వచ్చినవాని
దాతవోలిక దువ్వి దగ్గరదీఁ
వైరివీరులబలా బలములు దెలిఁ
యారావణుని హత మార్చి మోసమున
నన్నజంపించిన యందుకై, బిచ్చె
మన్నట్లు తమ్మున కవని నిచ్చితివి
ధ్రువునిఁ గజేంద్రుని - ద్రౌపది గాచి
తివా! వారి నిష్ఠురాధ్యవసాయమహామ
పరతంత్రునిగఁజేయ, వంచింపలేక
కరుణ జూపించుకే గాక నిర్హృదయు'
రక్షకుండను కీర్తి రజ్జులేకాని
శిక్షించుటయె కాని రక్షింపలేవు
నినునమ్మి గృహములు నియతులు వదలి
గుణహీన! వచ్చిన గోపకాంతలకు
నిచ్చిన దవమానంబె కాక వారి
ముచ్చట దీర్చితో! ములు చిలమేటి!
పరదార ధనముల భంగించుటలును -
కటికి చూపులతోడఁ గల్లలాడుటలు
పరతులఁ జంపుట - తోడుకు వధించు
టడుగడుగున మాటలటమరించుటలు
నీపుట్టుకోఁబుట్టి నిలచిన గుణము
లో పండరీశ్వర! యో నిరాకార!
యని యిట్లు దూషెడు నాతల్లిఁ జూచి
వనజాక్షుఁడనె యేల వరుసంబుగాఁగ
వనుచెట్ట చేసెదు! నామదేవునకు
వనిత! నీపై ప్రేమ బంధమ్ములున్నఁ
దాడుకొని పోవమ్మ! మరువఁ బెక్కేల!

వడఁతి! నిశ్చయముగా భాషింతు,వినుము
వాఁడు నా పుత్రుండు, వాఁడు మీ సుతుఁడు
గాఁడు బాల్యంబిట గడచెనే! కాని
మద్భక్తి సుమదామ మహాతపక్షిండు
మద్భక్త వరనామ మనన దక్షుండు
మన్ముఖోల్లాస భూమస్థేమవృత్తి
చిన్మయ రూపుండు, చిలువాయనంపు
కోరికలకుఁ జిక్కి కొఱఁకల స్రుక్కి
పోరుకాడెడు కాలు బందెలై బోవు
వారికి వాఁడొక్క పీఁడికాని
ధీరుండువాఁడు - సాకారంబు ముక్తి
సారంబు! విజ్ఞాన సార, మాచార
తీరంబు కంటి కర్పూరంబు నాకు
పరిపక్వమైనట్టి ఫలము వృంతమ్ము
దొఱఁగెడునట్లు చేతో హారియైన
నా భక్తిచే బండినది వాని హృదయ
మీ భవచింతలనెల్ల మాల్పినది—
నామదేవునకును నాకున్నయంటు
నేమింప నాటిది నేఁటిది గాదు—
అది నిరుపాధికం బది సనాతనము—
అది వేల తపములనైన యంటనిది—
సోపాధికము మీది మా! బాంధవంబు—
యీ పూట వర్తిల్లి రేపు బోవునది,—
యటు లౌట! వానికై యటమటం బడుట
కటకట! కొఱ గాని కార్యంబుతల్లి!
ఫలికె గుణాబాయి" కలబుద్ధి యెల్ల
నొలుక బోసితివయ్య! యోవిఠలయ్య!
రాజు ధర్మము దప్పి రక్కసుం డగుచు

తేజాన జనములఁ దివిరి వెంటాడి—
వారి సర్వస్వం బవారణ దోచి—
కాటియల్ బెట్టెడి కై వడి మాకు
నేడు గడ్డై నట్టి యిసుగు గన్గంట
పాడి దొంగుప బంటుగాఁ దోచి—
తివి, తలి దండ్రుల నవళులఁ జేసి
తివి యింట దారిద్ర్య దేవి నెక్కొల్పి
తివి, చిఱునవ్వుతో జవ జవలాడు
నవిదిఁ దానెక్కి రావలింప వాని—
మనుమని బ్రదుకెల్ల మాల్చితి వాఁడు
కనులలోఁ బ్రాణంబులను నిల్పికొనియె,
నీతి యేది! నీ కనీతియే గాక,
చాతుర్యములు పల్కి జనము ముంచెదవు
వానవేదిన వాఁడ! దీనరక్షకుఁడ
వై న నిక్కమ్ముగా మానుండి వాని
వేఱు సేయవ దాన, వీధులఁ బడితి—
మేరీతి రక్షించి తివ్పుదు మమ్ము
మేముదీనులు గామె! మామేని యుసురు
బ్రాము, నాకటి మంట వబ్బెమో! నీకు
నావేశమునఁ జిక్కి యాడెద వమ్మ!
పావని! యని నవ్వె పాండురంగండు
నామదేవుని వంటి నందను బడసి
కామిని! నీకిట్లుఁ బలుకఁగ రాదు—
శత జన్మపుణ్య సంచయముల వంది
యతిలోక నైర్మల్య వతివైన దాన
దామాజివంటి భర్తను బెట్టవట్టి
భూమికిఁ దొడవుగాఁ దొలఁగొందు దాన!
నా మానవపుఁ దావి నా యూర్పుగ్రోవి

నామదేవుని వంటి నందను నొసఁగి
యాశీర్వదించినావమ్మ కష్టమ్ము
నీవమ్మ దోచిన పేదరందెదవు!
గడచుచున్నదియెట్లో కాపురం, బేమి
తొడబడినది బండి దొరగిల్లినదె?
సంపదలభ్రంబుఁ జంచలలమ్మ
నింపాదిగా నిల్చునే! నిచ్చేలములె?
ఓడమి గల్గుటలెల్ల నుపకృతి గాదు—
యెడఁద పటుత్వమ్ము లెనఁగించు గాని—
నేయిద్రావను ద్రావ నాయతంబగుచు
నాయగ్నిమటి నాల్కలార్చెడు భంగి
ననుభవించుకొలం దినం గడలెత్తి
మనసు భోగములకై మల్లడి గొను—
దేవతాంతరములు త్రైవర్గికములు
నావితమే వేఁయి నవనీత హృదయ!
సతత లక్ష్మీ సమాశ్రితుఁడైన నేను
పతితులై బోదురో! భక్తులటంచు—
ధన ధాన్యముల నివ్వ దాసులకెపుడు
వనిత! కైవల్య సంపదలిత్తు గాని—
ననుశరణంబుగా నమ్మి తక్కొటల
మనసున నమ్మని - మద్భక్త వరులు
సుకపు మత్తాసోలఁ జూతువ యేని
యిక నాదుయశమేమి హితబుద్ధియేమి!
శాకాయ లవణాయ! సర్వ దేవతలు
నేఁకటఁగైవల్య మివ్వంగ గలరె?
అపునరావృత్తియై నట్టి మోక్షమ్ము
కృపసేయు నన్ను బ్రముక్కడిభోగములకు
'డుకొందురె? ఫలభరిత వృక్షమ్ము

వాడుకొందురె తల్లి! వంట కత్తెలకు!
నైకజన్మముల పుణ్యంబులఁ జేసి
యాకళించిన యట్టి యనితర భక్తి
మప్పు భోగములకై మార్పఁబాలిదియె?
కప్పురమ్మును బెట్టి యుప్పు చేకొనుటె!
అని యాడు నాపల్కులఱమవి వినుచు—
వన జాతగేహాని వద్ద కేతెంచి
నీవైన చెప్పవె నిజనాధుతోడఁ
గావించినది పాడి గాదంచుఁ దల్లి!
ముల్లోకములనేలు మొదటి దాంపత్య
మల్లవో? యిటు ధర్మమటమరించుటలె?
అఖిల కల్యాణ గుణాశ్రయుండనుచు
ముఖసుఖమ్ముగఁ బల్కు మునినికాయములు,
మావట్టి హృదయమ్ము మార్చి యీ చేయు
కాపట్య చతురత కల్యాణ గుణమొ?
హరిదంతయౌవతాభరణమైనట్టి
చిరకీర్తి గల్గిన చెలువునిగన్న
గేస్తురాలా! యిట్టి కస్తిగూర్చుట ప్ర
శస్తిగాదని కండ్ల జంకింపఁగదవె!
యని మొఱవెట్టిన నా జగన్మాత
కనుదోయి విప్పదు గందరు వనఁగ
మఱల గుణాలాయి మాధవు చెంత
కరుదెంచి కంటినీ రలఁగులు వాఱ
నిట్టూర్పు సెగవెగల్నింప ధమ్మిల్ల
మట్టులై, తీనె తుట్టె గదల్చి
వట్లుగా వందను హస్తమ్మువట్టి
చేట్లకొఱవి! యేమి చిక్కునటంచు
నీ కొయ్య చెంత వేగింతువు బ్రదుకు,

నీ కిల్లు వాకిలి గాకపోయినదా?
పెంచిన గురువులు పెఱవారలై రో?
కొంచెమయ్యెనో? కట్టి కొన్నట్టి పొలంతి
కొడుకు గాబట్టడో! జడుఁడవో! జోగి
వో! డిగద్రావ నీ పూర్వబంధములు
చాలుచాలిక నింద్ర జాలమ్ములందు
మేలిమివాఁడు సుమీ! విఠ్ఠలుండు—
తెలిగన్నుగవల పైగలతోనె జగము
లలయించి యొలయించి కలిగించువాఁడు
ఆకండ్ల యొఱపుల కగ్గమై గాదె?
యాకలి దప్పుల నణచుట మునులు!
కరుణలేనట్టి యా కనుల బాగునకె
పలుపుడ మోఎరి పాండునందనులు—
ఆ జగన్మోహనమైన యాకార
మా జగా చిఱునవ్వు, లాకటి హస్త
ములసొంపు, వంచన ల్దెలియనివారి
తలఁపులాకట్టి యూర్పుల నేర్చుకొఱకో!
కమలనాభుండు మర్కటకంబు వాని
మమత లేటికి! బుద్ధిమాలినవాఁడ!
పుండరీకుఁడు తెల్వి పొరిపోయె తపము
పండించి వైకుంఠ భవనంబునుండి
తెచ్చి నెక్కొల్పె బీచిప్పు సజ్జనుల
కిచ్చు నిల్కడలుపోయెను నాఁటిగోలె
పంచు నేర్చుచు - భక్తవంచక! కాంతి
కంచుక! యొకసారి కనికరంబుంచి
పంపరా! మా వాని - పట్టిని, వడఁతిఁ
బంపివచ్చుదుగాని - సాన్నిధ్యమునకు!
పరమబాంధవుఁడైన పండరీశ్వరుఁడు

వరుసంబులైనట్టి భాషణంబులకుఁ
గలఁగి యానామదేవుల తయ్యవట్టి
యొలయపీరము తల్లి కొవ్వనపేం
ఖొమ్మ్క నీ సుతునకు బుద్ధులు గఱపి
నెమ్మది జీవింప నిమ్మఁటఁ బలుక
నామె యాడ్చుక పోవ - నరిగె గీమునకు
నామదేవుఁడు రంగనాథైక ధనుఁడు.
యింటికోడలు తాన మెలమినిదీర్చి-
కంటలే నగవు రేకలు గుప్తరించి
కూనిరాగములతో గోవిందఁబాడు
చానన మెల్ల నానందమై వంట
సేయుచున్నది - వచ్చు జీవితేశ్వరుని
నాయక - దనయత్త నల్లంతఁ గాంచి
యెదురేగి తొడితెచ్చి యెన్నండులేని
మధురోపచార సంభ్రమములు నెఱప
క్రొత్తలు పుట్టెనే! కోడలిదైన
చిత్తమందని యత్త చిత్తరువంది
ధామంబుఁజొచ్చి పదార్థంబులెల్లఁ
దామతామైపుట్టి తడవాడునట్టు
లేపట్టుఁగాంచిన నెక్కు తొక్కుడుగ
నేపార, రంగనిదిది దయయంచు
ఊరటపడిన హర్షోద్రిక్తకోడ
లారడంబున వంటలన్నియుఁదీర్చి
యత్తమామలఁ బిల్చి యాత్మజుఁబిల్చి
మత్తింపునగవు మోముపఁ జిందులాడ
నామదేవులఁ బిల్వ, నామనిధ్యాన
సీమాతిగా మోద చిద్రూపుఁ డతఁడు
యెన్నండు లేని యీ యింపు, తప్పాద

నన్నాతికిని గల్గినట్టి కారణము
తలఁపునఁ దట్టక తాను భుజించి
పలుపలు విధముల భావించు, యింట
పరిచారికావృత్తిఁ బరఁగెడునట్టి
పరమపూరుషుఁడైన పండరీశ్వరుని
ప్రియ జనాబాయి నివృచ్ఛింప, నామె
క్రియగాఁగ రంగండు కేశవ శెట్టి
గా వచ్చి జలమాని కనకంబులిచ్చి
ధావంతముడిపిన కైవడిజెప్ప
నామదేవుఁడు రంగనాథుని దయకుఁ
గై మోడ్చి- నాకేల కనకముల్ స్వామి!
గ్రుడ్డికి దీపమ్ము కొఱయౌనె! చెవిటి
వడ్డకు సంగీత భంగులర్థంబె!
నిన్నొకనిని దప్ప నిఖిల విశ్వంబు
మన్నింప వలకాదు మాత్రమ్ము దేవ!
యంచు రాధా దేవిగాంచి, యో పడఁతి!
వంచితవైతివే! భాగ్యమ్మువలన
యేవి! యా కనకమ్ము లిక్కడఁ దెమ్ము!!
త్రోవఁద్రాలివిగాక! త్రోవ బాలివియె?
యని పల్కి నాయక యాత్మనాయకుఁడు
కనక మెల్లను దాన మొనరించుమంచు
గుఱుతించి కొంతదాపరికమ్ము పేఁ
కఱకుఁ జూపులఁ గొంత కనకంబు నివ్వ
వారివీరినిఁ బిల్చి వీరేణవాకుఁ
డీ రూపమున వచ్చె నింకేమియనుచు
హేమమ్ములనుబంచి గామిడియొడమి
యేమాడ్కిఁ జూచిన నిద్దియే యనుచు
పాండురంగని రూపు భావంబునందు

నిందించికొని భక్తి నినుపొరఁబాడె
దినములు చనె నామదేవునిపాట
లనుదినంబును వేలకై ప్రచరించె
నంత నొక్కదినాన నవటికేతెంచె
శాంతికూపారంబు జ్ఞానదేవుండు
గుణమణీనిచయ రోహణ ధరాధరము
పణితవ్య చరితుండు ప్రబల మాయాంధ
కారనిర్మూలన క్షమ చరణుండు
సారసోదరునియం శస్వరూపుండు
యెఱుక యాకారమై పరతెంచునట్టి
తెఱఁగైన యాజ్ఞాన దేవులఁజూచి
యెదురేగుదెంచి దుర్విధి దలంగించు
పదసరోరుహములఁ బాద్యంబు లొసఁగి
యా నీరములు గంగ కనుగులంబనుచు
దానాని వారి శిరస్థలమునఁ దాల్చి
పాదయుగంబులఁ బడి సేవకున్న
సాదరమ్ముగనెత్తి జ్ఞానదేవుండు
పరిరంభణముసేసి భక్తకోటీర!
పరమసాత్త్వికమూర్తి! పండరీనాథ
చరణాబ్జనిగడితాశయ! నామదేవ!
పరిమితియేది! నీ భాగ్యంబునకును
పరిచరించెను నీకు భక్తి సుఖమ్ము
నిరవద్య చరితుండ! నీ పితామహులు
నీవు పుట్టిన దాన నిఖిల పావమ్ము
లావురువ వి యార్చి యత్తమింప గను
ప్రణుత సాయుజ్య సౌభాగ్యంబులంది
మనుకొని, నిమఁగూర్చి పొగడుచున్నారు—
ఒక వైష్ణవుఁడు పుట్ట నొక యన్వభాయ

మకలుషమై ముక్తినందుచే క్రాంతి—
యదియుండనిమ్ము నేకాంతమ్మునందు
మది మదిగదియించు మాటలు కొన్ని
నాడంగవలెఁ నాయాగమనంబు
కూడునే సమయంబు గూడిమాటాడ
వసఁగ ధన్యోఽస్మి మిమ్మాప దీఱంగ
పెనగొను భక్తి సేవించుటకంటె
మాదృశులకు నింక - మహమన్య మేమి?
ఖేదమటన్ననా పుణ్యుని కరము—
పట్టి పుల్కలు మేన నెట్టికొనంగ
కొట్టు హర్షంబున దూరమ్ముపోయి—
యొక శీతల చ్ఛాయ నొనరఁగూర్చుండి—
వికసిల్ల కనులు - కొంపిల్లు హాసమున
జ్ఞానదేవుఁడు పల్కె, మేను చేకొన్న
శ్రీనాథ భక్తి భావా! నామదేవ!
యెన్నాళ్ళనుండియో యెదఁద నీకోర్కె
యున్న దీనాటికి నొనరె లగ్నమ్ము
నీవు నేమనుగూడి నిఖిల తీర్థములు
సేవించి యటనట చెలువుగాఁ గొలువ
దీరిన యర్చావతారముల్ కనుల
కోరిక దీరంగ కొల్చిరావలయు—
విదియాశమా కోర్కె ప్రదులంగనీక
మదిగూర్పవలెనన్న మనసెల్లఁగ్రుంగి
కటకటం పడి! దేవ! కాదిది నాకు
నెటుఁబాద పండరి యే నాదుపాలి
కఖిల తీర్థమ్ములకాశ్రయ భూమి
ముఖచంద్ర చంద్రికా పూరిత భక్త—
నికరుఁడై దాక్షిణ్య నిలయుఁడై నేత్ర

వికసిత కారుణ్య విభ్రమ్ముండగుచు
కటిమండలంబునఁ గరములు చేర్చి—
యిటుకపై నిలచిన యీ పుండరీక
వరదుఁడే యెల్ల దైవతములు నాకు—
నరయభూపై కుంఠమైన యీ పండ
రీ నివాసము మాని శ్రీరంగనాథ
మానిత పాదపద్మమ్ములు మాని
యొక నిమేషంబైన యుర్విపైబ్రదుక
నకుటిలమూర్తి నాకగ్గలం బయ్యె!
శయపద్మములనున్న జలముఁబోఁద్రోపి
వియతిమేఘమ్ముకై వేకారినటులు
పెరటనుండిన కల్ప వృక్షమ్ముఁ ద్రోచి—
పెఱవృక్షములఁ జూడ మురిసిన యట్లు
తనపారుసమ వసంతముఁబోవవిడిచి—
తనితావులకు పేఱు దలచినయట్లు
వరశరచ్చంద్రికా స్ఫురితంబు వదలి
తిరిసిన యటు, రిత్త దీవియ కొఱకు—
పండరీశ్వరుఁడు నా పాలిటనుండ
నొండు దేవతలకై యొగ్గుట యుఱవె!
స్వామి! నా సర్వంబు పాండురంగండు
నా మేను, నా యాత్మ నా జీవనమ్ము
లాసర్వ మూర్తికే శేషంబుగాని
పీసంబు నితరుల శేషంబుగాదు—
జ్ఞానదెవా! సర్వ శక్త! యజ్ఞాని
దీను, ననుగ్రహించి తికమక లెంచి—
తైలధారయుఁబోలెఁ దఱుగక నొకట
పాల బుగ్గలవాని పండరీశ్వరుని
నిరతంబు దరిసించు నిరధికమైన

పరముక్తై కల్యాణభవము గల్గంగ
దీవింపవలెనంచు దిగ్గనలేచి
భావార్ద్రిముగఁ బాద వనజంబులంట
జ్ఞానదేవుండు విజ్ఞాన కల్పమ్ము
పాణియుగంబుల పండరీనాథు
ననుఁగ్గైన నామదేవుని నెత్తి కనులఁ
గనికరమే పొరఁగనులలోఁ జూచి—
యో నామదేవ! నిత్యోన్నత భావ!
యో నామదేవ! భక్త్యానంద పావ
నాకార! తెలిసెనే! మాకు నీకొదలు,
శ్రీకాంతుఁడే నిల్చి చెప్పంగనైన
నమ్మితింతువా? మాదు సహవాసమునకు—
రమ్మురమ్మం చుత్తరమునకునై వ—
నాగక - యవ్వాని హస్తంబు పట్టి
వేగంబ శ్రీకుకోవెలఁజేరి యందు
వలగొని కైమోడ్చి బలిపీఠమునకు
ఫలితావతారంబు పండరీశ్వరుఁడు
కటి తటమ్మున సొంపు గట్టహస్తమ్ము
లిటుకపై నిలచి యక్కటి కంపు కప్పు
రము జార్చుపెడఁద నేత్రమ్ములతోడ
కమనీయతకుఁబరాకాష్ఠగా వెలయ
నట్టి సన్నిధిఁజేరి నిట్టు వాయంగ
గట్టిన రూపమ్ముఁ గన్నులఁ ద్రావి
జ్ఞాన దేవుండు విజ్ఞాన దీపమ్ము
జ్ఞాన దేవుండు నిష్కామ్యతాబుద్ధి
జ్ఞాన దేవుండు భాషా పరభోగి
జ్ఞాన దేవుఁడు విష్ణు సాకార మూర్తి
విధివిహితమ్ముగా విభునిఁ బూజించి

ప్రథితవేదములకు వాఙ్గాఁ బొగడి —
స్వమనోరథమ్ము విజ్ఞాపన సేయ
నఖిలాదరమ్మున నాలించి సమిత
పరమేశుఁడైన శ్రీవాసుండు పలికె
నరుదయ్యె జ్ఞానదేవా! నీవుగూడ
తీర్థయాత్రలకునై తీవరం పడుట
తీర్థమ్ములెల్ల నిన్ దిరియు గారవము
నీవు వైకుంఠమ్ము - నీవు కైవల్య
మీవు మా రూపంబు నీవు ప్రాముసల
కెల్లను తలకట్టు నెల్ల యోగముల
కెల్ల సాధనలకు - శృంగాటకమ్ము —
విధుఁడు గైవల్యమ్ము వెదకుచుఁబోవు
విధమున సూర్యుండు విపుల తేజమున
కంగవించెడువట్ల భంగురజ్ఞాన
మంగళమూర్తి నీ మదికి నీ కోర్కె
యన జ్ఞానదేవుండు హస్తముల్మోడ్చి —
కమలందు మనమందు వినయంబు దోలక
శ్రీవాస! మీరన్న శ్రీ సూక్తి నిజము
గావచ్చు నైన భక్త్యమృత కూపార
మీ నామదేవుండు హృదయంగమంబు
లైన యీతని పాటలనవరతంబు
వినుచు నాయాచోట్లఁ గనుచు మీ మూర్తి
ననుభవించెద భక్తి, నాచవి యెట్టి
దో! యెఱుగఁగఁబోలదో!! మాకుఁదీర్పు
డీ! యింత కోర్కెయం చెంతయో వేడ
పండరీనాథుండు బంధు సంతతికి
పండిన పెరటి కల్పకమోట - మాఱు
పలుకంగ నేరక కలఁకయంతయును —

తెలగంగఁ ద్రోచి - తాదవ్వ వేఁబగతి
దనియకింపను దీనదీనమ్ము
గా నమస్కార్హమ్ములై నట్టి తనదు —
చరణపంకజములే బరికించువాని—
దరిచేర్చి భక్తి సుందరుని శ్రీనామ
దేవుని ప్రేమ సుధాపరిఘముగఁ
దాపికపేఁ నిద్దంబుగాఁగౌగి
లించి లే నగవుల మంచి తోమాల
లంచితమ్ముగ వక్షమందుఁగీలించి—
ఈ జ్ఞానదేవుల నెవరను కొంటి?
వజ్ఞానమున, వత్స! యవనికి దిగిన
యొఱక యాతఁడు పీడు పరిచయంబునకు
పరితాపపడుట పీ భాగధేయంబు
బోమ్ము సుమ్మతనితో - బోవుచే గాదు
నెమ్మది కెక్కంగ నియతితోఁ గొలిచి—
యాతః పరిమళ మొదలదాల్చి—
మా ఎద్ది సామాన్యమని యెంచరాదు
సర్వదేశమ్ముల సర్వకాలముల
సర్వజ్ఞమమ్ము! సన్మానసాధార!
నిను పీడియుండుట - నిజముగా మాకు
దిన దినంబొక యుగమ్మునకు సమమ్ము
యీ యున్న వైభవంబిట్టి మందిరము
నీ యిలా వైకుంఠ మితవు పండరియు
తక్కు భక్తుల భాగవతుల భోజనము
చక్కెర పలుకులు - చవినింపు పీడు
సదకవితలు లేని నగదిర్పులేవు—
మధుర భావావేశ మృదిత నేత్రాబ్జ
నాథాను సంధాన! నా నామదేవ!

నా దైన్యములనెంచి నన్ను మన్నించి
సరగునరమ్మోయి! తిరిగి - నా యూర్పు!
హరి యిట్లు చిరవియోగాఽక్షతప్తుండు
నామదేవునకని జ్ఞానదేవులను
ప్రేమముప్పొంగ నిరీక్షణసేయ
వచియించె నీవు సర్వజ్ఞుఁడవోయి!
ప్రచుర శాంత్యానంద పారదృశ్వుడవు
కలుగుట లేకుంట యలరుట వనట
నలయుట లనెడు భావావేశములకు
నీ హృదయంబున నెలవు శూన్యంబు
నా హృదయగ్రంధి నామదేవుండు
శిశువర్తనుఁడు లోకవిద్ధుండుగాఁడు
వశగాఁడు సర్వభావవిపంచి వాఁడు
తల్లి పోలిక నేవిధంబున నోమి
యుల్లంబు నలఁగక యుండ మా దరికిఁ
దెచ్చి చేర్చెదో! నిన్ను నచ్చిపంపెదము
సచ్చరిత్రుఁడ యంచు జలజలరాల
కనునీరు నామదేవుని కయ్యివట్టి
వెనదున జ్ఞానదేవున కొప్పగించి
చెప్పినమాటయే చెప్పుచు శౌరి
ముప్పిరి గొనుప్రేమ ముగ్ధుఁడైనట్లు
నామదేవుండంత దామాశిఁజేరి
శ్రీ మహితుని యాజ్ఞచెప్ప పవిత్రి
మూరార్చి తన భార్యకూఱట పలికి
మారరూపుండు గుమారుఁ జుంబించి
మఱివత్తునని పల్కి మనమున భక్తి
గరమొప్ప, నానాఁడు జ్ఞానదేవులకు
నాతిథ్యముమదీర్చి, హరిగూర్చి పాడి

ప్రాతస్సమయమందు పండరీభూష
చంద్రభాగను జేరి, జ్ఞానదేవుండ
తంద్రచిత్తుఁడు తాను, తానముల్ దీర్చి
యావిఠ్ఠలేశుని కభివందనంబు
గావించి మంత్రసంకల్పమ్ము జేసి
పయనమ్మొనర్చిరి, వారు విఠ్ఠలుఁడు
జయమౌను మీకని సాఁగనంపంగ
వారు కన్పడునంత మేరకు స్వామి
దారిపైఁ జూపుల తలద్రిప్పలేదు
నామదేవుఁడు లేని దేబిగా బట్ట
దామనస్వకి విఠ్ఠలాధీశ్వరునకు
శ్రీ రుక్మిణీదేవి చెలువొప్పవచ్చె
వారిజాక్షుని చెంతకారాధ్యమూర్తి
వచ్చిన ప్రేయసిఁ బలుకరింపండు
ముచ్చటాడఁడు, నేఁడు మూగయైనాఁడు
కలియుగదైవంబు కఱదలనెల్లఁ
వలనొప్పగావించు పండరీశ్వరుఁడు
చిఱునవ్వు ముత్తెముల్ చెంగావిమోవి
కఱపై నిడుద యూర్పు పఱపులఁగంది
యరయికలేవట్టి యలకలు గాలి
పరిపరిపోకలై పరిమళంబుడిగి,
దిగజారు చెమ్మట సొగపు యందములు
పెగడులై, కమలోమల్పేరణంబుడిగి,
పలుమాఱు నిలజాఱుజిలుఁగు దుప్పటము,
పొలపంబులుడివోయి భువివల్లటిల్లి,
యుఱుగడె కొకవింత యందమ్ము జూపు
పరికిందికింద మణిద్రవోయి
పలికంపునడుముపై వెలయు హస్తములు

నిలచి - నిల్వగలేకవడె బోలియాడి
యందెలైనట్టి భాషాంగనా వీణ
క్రందైవ కుణుకుణు క్వణనముల్ వీగి
కలికి కన్నుల జాలు గట్టిన బాష్ప
ములనువ్వ విర్ధలుఁ బోల వీక్షించి
యచ్చెఱువడి, డెందమలమటగుంది
యచ్చపలాక్షి యాట్లనియె దేవేశ!
యోగీశ్వరేశ్వర! యోగవియోగ
భోగవిహీన! సంపూర్ణ సంవిత్స్వ
రూప! నిత్యానంద! చాపల్య రహిత!
కోపులు మాకిలి క్రొత్తలై తోచె
నలమటలమట బ్రహ్మానందమునకు
తెలియంగ వలనౌనా! దీనికారణము!
కారణ మింకేమి గలదు నీ కెఱుఁగ
నేరని యది యంచు నీరజాక్షుండు
పలికెనిట్టులు నాకు ప్రాణ మిత్రుండు
కలిమియు తలిదండ్రు, లెలనాగ సుతుఁడు
చెలికాండ్రు సర్వంబు వలదని నన్ను
తలఁపున నిడికొన్న ధన్యమానసుఁడు
వామదేవుఁడు లేఁడు వాపాలి కఖిల
మా మన్న్వయె వానిలేమి సర్వంబు
లేనట్టులైనది జ్ఞాన దేవుండు
వానినెట్టులు సూచనో! నవవంటి
యా హృదయము నెట్టులానంద పఱచు
నో! హితములు వల్కునో! నంచులెఱిఁగి,
వాని విశ్లేషంబు భావంబు నాచి
యానఁగరాని యార్తి, వేధ గుదుపు
పరమ భక్తుండైనవాఁడు మున్నెవ్వ

తెఱుఁగదు నాతోడి విరహంబు చేదు
మ్రింగెడు పటులెట్లు మ్రింగుదునో! దీని
నంగన! దుర్లంఘ్యమై వచ్చె నెడరు
అకాల మీకాల మనిలేని, నిత్య
లోకాళికెల్ల నాలోకింప తల్లి
వేఱనునేవ, మద్విమల భక్త్యౌఘ
మారుచుదప్ప ప్రేమామృతంబులను
నామదేవుండు నా కామని కంటి
కామెత, వాని భక్త్యార్ద్రింబుచూవ
మన నంబుజాక్షి రుక్మిణి రంగనాథ!
విన కన వింత నీవేఁడుకల్ మాకు
నఖిల భూతమ్ముల యాత్మల నిలచి
సకల వేళలఁ బ్రచోదన సేయునట్టి
యాత్మ స్వరూపుండవైన నీకెవ్వ
రాత్మభిన్నులు వట్టి యక్కలిగాక!
కలఁడులేఁడని నీదు కడగాన లేక
వెలవెలఁబోవును విపుల శాస్త్రములు
దేవేశ! యా జ్ఞానదేవునియందు
భావింపఁగా నామదేవునియందు
నాయందు దేవసంతానమ్ములందు
నీయునికియె దప్ప నిజమన్యమేది?
యటులుండ యెడబాటులంటిన వోలె
కటకటం బడుట, యేకై వడి?" యన్న
ప్రమదను వీక్షించి పండరీనాఁథు
డమర సంప్రార్థ్య కల్యాణ పాదుండు
వచియించె నిజము! నీ పలుకు వామాక్షి!
యచలితజ్ఞాన లాఞ్ఛంఛివి నీవు
సేవరూపుఁడనైన - నిత్యభక్తులకు

మానసోల్లాసంబుమది నిచ్చగించి
చెలఁగు నానావిధ క్షేత్రంబులందు
కొలుదువు దీర్థను గుణంబుల బూని - దివ్య
మంగళ గాత్రంబు మన్నించి కమలఁ
దొంగలించెదు దయతో నందమూని
ఆదివ్య తిరుపతులందున్న భక్తు
లాదరువులు నాకు నట్లనే వారి
కెడలేక యుండు, నీ హృదయ బంధంబు
కడుకొను పూవున గంపునంబోలె,
అట్టి భక్తులలోన నగ్రగణ్యుండు
నట్టిఱు భక్తికి నామదేవుండు —
వాని వియోగమే పగిది సహింతు!!
దీనదీనంబులు దృక్కులు బఱప
నావైపు వత్సంబు గోవును వదలు
కైవడి కన్నీళులై వణకాడు
నొదలయి వెనుదిర్గి కడగి చూచుచును —
యెదగ్రుమ్ముకొనుచును నేగిన వాని
కాయంబు నారెండు కన్నులబ్రేలు
పోయెదు యిక నేమి బట్టు నామదికి!
రెండు కన్నుల నీరు నిండించె భక్త
భండారమైనట్టి పాండురంగుండు
పడతి రుక్మిణి యప్పుడదరదగించె
కడుశీతలములైన మడువులు పలికి
యటజ్ఞాన దేవుతో నరుగుచున్నట్టి
నటదుష్ణ బాష్పుండు నామదేవుండు
పలుమాఱు తలమల్చి పండరి వరయు
జలజాక్షుఁదరుదెంచు జాడకై వలచి,
యడియాసలైన మగ్గదువు నిట్టూర్చి -

గొడగుసు దనలోనె కోఎమ్మబూని —
వచ్చునంచని ఎల్కు వచ్చువాఁడేని
వచ్చియుండదె యంచు వడిబమ్మరించు
నీవె నాతల్లియు నీవె నా తండ్రి
నీవె నా కఖిలమం బావంతయేని
యమ్మల వమ్మనియట్టివన్ వదలి
తన్యాయమిదియంచు నా క్రోశవడును
పలుమాఱు భూమిపైఁ బడుచునులేచుఁ
బలవరించును గతంబులు - ప్రేమ తెర్వ
తో యంబుజోదర! యో కృపాజలధి!
యో యవిదిత వృత్తి! యో పాండురంగ
కటితటీ హస్త! భక్తక్రీత! నేటి
కిటులై తివేమని యెంతయే నఱచు
తల్లిని విడిచిన ఎల్లనివోలె
నల్లవో! మది దప్ప నామదేవుండు
జ్ఞానదేవుండు నిష్కలుషవర్తనుఁడు
జ్ఞానదేవుఁడు యోగ గాంభీర్యవార్ధి
జ్ఞానదేవుఁడు శుభం కరభరణుండు
జ్ఞానదేవుఁడు విష్ణు సాకారమూర్తి
నామదేవుని జూచి నాయనా! యేల
నీమాద్కి వెతగుంద నీవిశ్వమెల్ల
పాండురంగఁడుగాని వస్తువున్నదియా!!
పండరీపురిలోన వాసుదేవుండు
వంయింతు వనెడు నీ భ్రాంతి దొలంచి
ప్రశమిత పాపుండు పండరీశ్వరుఁడు
సకలంబునందుండు సాక్షాత్కరించి
యకరువు పద్మంబు వందుమఁ దోలె
నను - యనుభవము నీ కబ్బుటకొఱకె

వనిగట్టుకొని వచ్చితిని నామదేవ!
కన్నులుగాక లోఁగన్నులు దెఱచి
యన్న! చూడుము! హృదయంబున - బాండు
రంగఁడున్నాఁడు, చిద్రంగఁడై - లోక
భంగులఁ జిక్కక భద్రం కరుండు
తననాభియందె చిక్కని తావినుంచి
కొని - శంబరము తావికని - పాఱినట్లు
తన మేన యవ్వనంబను దొడ్డ తొడవు
మొనయ క్రాల్గంటి బొమ్మల కేగినట్లు
పెరటి కల్పనగంబు కరుణించి బయటి
పెఱపెఱ యావుల వేడినయట్లు
యెదలోని రంగని వదలి బాహ్యముల
కదవదపదుట మోహాంధకారంబు
లనిన యొదలమోడ్చి హస్తయుగమ్ము
మనవి చేసెను భక్త మందారమాల!
తమవంటివారికిఁ దగిన మార్గములు
మముబోంట్ల కెట్లు సంప్రాప్తించు దేవ!
మీరు యోగారూఢు లీరు భావింతు
రారంగనాథుని నీ రూపుగాఁగ
నాతఁడంతర్యామియై యుండు మీకు
నాతఁ డర్చావతారాంగుండు మాకు
నాతండు ద్వంద్వాతి గాఢుండు మీకు
నాతండు ప్రేమానపేతుండు మాకు
నా పాలికా పండరీ పట్టణమున
కోవుల నెలవైన కోవెలయందు
దివ్యమంగళగాత్ర దీధితికోడ
నవ్యయానందంబు లావటింపుచును
అఖిల కల్యాణ గుణాకరుండగుచు

నిఖిలాశలను దీర్చి నెఱివేడు వారి,
కావంక నీవంక సేవింపమంద
నావేతులు సనకాదికమునులు,
శ్రీ రుక్మిణీదేవి సీమంతమందు
జేరిచి లాలింపఁ జివురుపాదములా,
నారదమౌని వీణారవకుండు
'నారాయణా!' యంచు నలువుగాఁ బాడ,
పుండరీకాది సత్పుణ్యపేటిక య
ఖండమోక్షవితీర్ణి కారుణికుండు—
భీమరథీతీర పృథుమండపమున
కోమలికములకుఁ గొనదివ్వెయగుచు
కటితటంబున హస్తకమలముల్ జేర్చి—
కుటిలాలకల ముద్దు గురియు వక్త్రమున
తొంగలిఱెప్పల దొంగ చూపులను
దొంగలింపఁగఁజూని కోద్తోద నఖిల
చేతనమ్ముల యెదల్ చిరకాలముగను
బ్రాతియౌ వైకుంఠపదమును వదలి
కాచికొన్నట్టి తెక్కలి కర్రివాఁడు
వాచవియగునట్టి వలపులవాఁడు
వాఁడెనా పాలిటి వలకారి, నన్ను
నాడించు దైవ మర్చావతారుండు
ఆ వరదైవ దివ్యాంఘ్రి పద్మమ్ము
లే బ్రొద్దుమానక యీ హృదయమున
నిలుచునట్లుగ సేయవలె సమగ్రహము
కలుగదు బ్రదుకట్లు గానట్టినాఁడు
తద్దర్శనమ్మును, తత్కీర్తనమ్ము
తద్దివ్య నిధ్యాన తత్పరతయును
నాకు ధారకమును, నాకు పోషకము

నాకు భోగ్యంబు నే బోకఁ జూచినను
జ్ఞానదేవునకు నీ సహజ ముగ్ధములు
పీమల కమృతంపు వితమయ్యె నదులు,
వారు తీర్థములాడి రారూఢమతులు
వారు దర్శించిరి వరదైవతములు
వారు తీర్థములాడ వారి పవిత్ర
మై రిక్తపాపమ్ము లయ్యె బో! నదులు
వారు దర్శించిన వరదైవతము ల
వారి భాగ్యంబంచు ప్రమదమందినవి
శివతాతి భావుంద జిహ్మాగవృత్తి
యవగణితేంద్రియుం దచ్చంప్పఁ దెలివి
యోగనిష్ఠతుఁడు సద్యోముక్తిదాత!
భాగవతులలోనఁ బ్రథమగణ్యుండు
పండరీశ్వర భాగ్యఫలము ధరిత్రి
బండిన తపము, వాగ్వనితాపవిత్ర
తాపాది, రసభరవ్యాఖ్యాతృమూర్తి
యావన్న బాంధవుం డాజ్ఞానదేవు
డెడనెడబోధించె వాతమితంబుగను
తడవు మాటలనె, యధ్యాత్మ తత్త్వంబు,
లొక్కనాఁ డిమ్ముల నెక్కటిగాఁగ
నక్కమలోదరు నత్యంతరక్తి
బాడుచు నెడనెడ వాడుచు, నూర్పు
వీడుచు, బాష్పముల్ గూడ నేత్రముల
నొత్తిలి చీరుచు, నొల్లబోవుచును
మత్తిలియుండిన మాడ్కి, నున్మత్తు
కైవడి, మధురభక్త్యావేశమునకుఁ
దావలమగు నామదేవు వీక్షించి
యల్లన నడతెంచి, యతిగోళముల

మెల్లమై వాత్సల్యముల్లంబు దనియ
గరపద్మమునఁదాకి పరసకుఁ జేర్చి
శిరమునిమిరి తల్లి శిశుభాషణములు
విన వలచిన భంగి విశ్రుత జ్ఞాన
వన నిధి నామదేవుని జూచి వత్స,
పరమాద్భుతము నీదు భక్తి భావమ్ము
ధారా ప్రపాతమ్ము తన్మయత్వమ్ము,
దక్కనేలితి నీవు దక్కని వాని,
నెక్కటి మునులకుఁ జిక్కని వాని——
నే మంత్రమునఁ, గొల్చితింది రాజాని
నే మార్గమున భక్తి యిట్లు ప్రాప్తించె
నుపవాసములనా? నిత్యోదక స్నాన
జప నిరతులనా! పూజా పద్ధతులనా?
పారాయణలమునా! బహుశ్రుతంబులనా?
పరుసంబులైన తపంబులతోనా?
భూరి ప్రదక్షిణంబులతోనా! దీప
వారముంచుటతోనా! పాయసాన్నములు
సాపడనిడుటనా! చర్చలతోనా!
చేపద్ద వితములు చెప్పు మటన్న
కలకల మని నవ్వి కరములు మోడ్చి——
తలవంచి యతని పాదమ్ములచెంత
వెలివెలి పూజల విష్ణుండు చిక్కు
నె!! లఘుద్వైపతముల నేమంబులవ్వి——
యమరాగమమనది యాత్మలో లేక
వనిత పాతివ్రత్య పద్ధతి బయల
నెఱపిన యంతన గరఁగునే ధవుఁడు?
మఱువంగ భరమైన మగని రూపమ్ము
తమగవ ప్రేలాడ మనమున ప్రేల

తనుదాన మఱచిన తరుణి క్రొత్తది త
నమ్ము నాశంకించునా! మనోధవుఁడు
నెమ్మి పైపై నమల్ నెఱపకయున్న
నారీతి హృదయమ్ము ననవరతమ్ము
శ్రీరంగనికి నిచ్చి జీవించువాని
కిలయుపాసమ్ము శీల దానములు
కేలెఱుంగని వారి కోరికలాక!
మనసిచ్చుటననేమి మనసు వీనిదియొ
వనజనాభునకు నర్పణము చేయుటకు
మనసు వానిదిగాన జనిగల్గినపుడె
తనవానితోఁ జేరెఁ దానిచ్చుటేమి!
అంబుజోదరుని పాదాబ్జంబులందు
నింబుగా హృదయమర్పించు కోఱకు
జతనంబువలయునో! శ్వాస పీల్చుటకు
తతితోడ నన్నంబు తినియనాముటకు
నిదురించుటకు మతమొదవిన వేళ
ముదమందుటకు దుఃఖమునను గుందుటకు
వనియె యత్నమ్ము స్వభావమ్ముగాక!
తన జీవనమునింద దామోదరుండు
ప్రేమ సంపాదన స్ఫీతరూపుండు
దీపమ్ముగాఁ గొల్వ దీర్చియుండంగ
పెఱచింతలకు నింక దెఱపియుండెడినా!
పెఱమాటలకు మది స్ఫురణంబుగలదా!!
కలవింక విహగమ్ము గాత్రమ్ము మఱచి
నలువైన పాటలీనంబైన యట్లు
మనువును తనువును మఱచి భక్తుండు
తన ప్రాణనాథు చేతలఁ జిక్కి పొగయు
కాముకుఁ డెచ్చోటఁ గలయ దిర్గినను

కామినీ రూపచింతామత్తుఁడైన
పొలుపున లోభియే నెలవున మన్న
మొలమన్న ధనమునే దలఁచెడురీతి
చెలువంపు పొలిమేర లలఘువుల్ తిరము
లల శ్రీనివాసు దివ్యాంఘ్రి యుగ్మములు
మఱువంగ నేరఁడు పరమ భక్తుండు,
తఱి, జీవనంబిడి కరుణింపనైన
తరిమికొట్టిననైన ధారాధరంబు
గుఱిచి ప్రేగెడు వానకోయిల భంగి
పరుసమాడిననైన వంచింపనైన
కసుమఱఁగైన నిక్కట్టు లుంచినను
తనుగా దటంచు నూకొనకున్న గదిరి
నను, అట్టుచేసిన, ధనములుగొన్న
తనువడిగిన మానమణచిననైన
పరమాత్మఁ దొక్కఁడే పరబంధువనుచు
తిరమైన భక్తి సాధించు భక్తుండు.
ఛదమడిగిన పుష్పసమితి నర్పించు
పదురున, పుష్పసంపదలు గాంక్షింప
ఫలసముదయమిచ్చు నవిది వాఁడదుగు
ఫలమున కిసుమడి పలచి యర్పింప
మఱియేమిసేయు దెప్పరమైన భక్తి
పరవశుండై యింటి వత్సంబుగాక!
పరమాత్మపై భక్తిఁ బట్టంగ నొకరు
పరికించి, బోధించి తెలుఁగివ్వవలెనొ?
నవవసంతము వచ్చినది యంచు, రసము
లివతరింపఁగఁ బాడు మిఁకనంచు నెవరు
గానకొని బోధింత్రు కోకిలాంగనకు
తన మనోవిభుఁడు, కోటను గొట్టుబాని

కోటతల్పులఁబోలు కుఱుమడిరైక
మీటినంతన యుల్లమూటాడి క్రొత్త
చదురులు నేఱపెడి ముదిత కెవ్వారు
మదిలోనఁ గూర్చుండి మరులు నేర్పెదరు?
అల్లంత దవ్వులనంట గన్పడిన
త్రుళ్ళింతలిడి ముందు దూటుచు బఱచు
తర్ణకంబెవరిచేతను బోధితమ్ము!
వర్ణింపరావట్టి బంధమ్ముగాక!!
యిను, మంటు రాతికి నెగసన భంగి
వనయంబు హరియందు నావిష్టమైన
మనసు నెవ్వారలు మఱలింపఁ గలరు!!!
వనితలో! సుతులో! త్రోవగరాని బందు
గులో! నెచ్చెలులో! జనకులో! తల్లులో! స
కల భాగ్యములో! పెంపు గల్గిన యశమో!
కావాడ లేక మార్దంగికు పైని
పానలు వెలయించు భంగి, నెడంద
గట్టలే, కితరుల అట్టుచేపెదరు
కట్టిన హృదయంబు కలఁగునే! యెపుడు?
వారేమి చేతురు! వారి ఋజాను
సారంబు వచ్చిరి తీరిన యంత!
చెప్పకయేబోదు, రెప్పుడో కోర
కిప్పుడు ప్రాప్తించిరే! యేటిమాట
భక్తి భావన కొక్క పద్ధతియేమి!
భక్తియే పద్ధతి భక్తియే ఫలము!
ఈతనేర్వఁగబూన నీదుట యొకటె
రీతియైనట్లు, సర్వేశ్వరు భక్తి
ప్రాప్తింపవలెనన్న భక్తిచేయుటయె
యుత్తమౌ మార్గంబు నుల్లంబెగుదువు,

తనకుఁదోఁచిన యట్లు దానులాలించు
తన హృదయము ప్రముచ్చిలినవాని గాదు
కూడదంచని పల్కు కోమలి విమనా!
దూరఁజూచినయంత ద్రొక్కుళ్ళు లాడి
తనువెల్ల ప్రేమయై తాఁదూట నిచ్చు
తనులు దీనమ్ములై క్రమ్మిన ప్రేమ
వు యొక్క నియమంబు పాటించి కొమనా!
తనరెత్తు సమరతి గలదొ! తాక్రింద
మీదన్న భావమ్ము, మాధవు భక్తి
లేదులేశంబేని మీదు క్రిందవుట!
తలరష్టవిధ నాయికలు వారి భావ
ములు పలు తెఱగులఁ బొగడును జగము
వారి భావములెల్ల భక్తుండు క్షణము
పరమేశ్వరునిఁ గూర్చి పడెడు నవస్థ
పేయింటఁ బోలవు! విదితమ్ములగునె!
యా యవస్థలు చవు, లమ భూతిలేక!
తనవాని ననుసరించినను తావాని
ననుసరింపఁగఁ జేవను, వభిసారి
కాభిఖ్యయింతికి, నామెయేయగుది
వాఽభిసారిక, దివంబందువర్తింప
బారాదివితముల, ప్రతి నిమేషాఽభి
సారిక భక్తుండు చర్చింపభేద
మొక్కఁటే, తావానికుయుకునే గాని
యక్కమలాంబకు వభిసరింపంగ
జేయందు శ్రుతిసతీ సీమంత భూష
లాయడుగులు నొచ్చునెడు తాపమున,
నిది భక్తివంత దాకిదియ మాత్రమ్ము
కుదిరిన జీవనం బదికినయుసుదు

గంగాది సకల తరంగిణీ చయము
ప్రాంగణమున చంద్రభాగయే నాకు,
సకల పుణ్యక్షేత్ర సంచారతపము
ప్రకటమౌ పండరీ వాసమే నాకు
సకల శాస్త్రపురాణ సంచయాఖ్యాన
మకలుష హరికీర్తనాఽఽసక్తి నాకు
తెరలని యుపవాస దీక్షలు చక్ర
ధరనివేదిత ప్రసాదమ్ములే నాకు
న్యాసముల్ కవచముల్ వాంయౌ జపము
లా సర్వరూపు పాదాంబువే నాకు
నచటి వృక్షమ్ములే యవ్యయానంద
ప్రచుర భాగవతులు, నచటి విహంగ
కలకలములె పుణ్యకథలు నా స్వామి
లలితరూపముజూచి పులకలుబూచి
మనువున తనువున మఱచుటే ముక్తి
కనుగవ జలమూర - గాద్గద్యమూర
నాకటివేళల వలపైన వేళ
దీకొని పెఱవారు దిట్టినవేళ
కులముచెడినవేళ కొఱమాలువేళ
చేలపాదులకుఁ జిక్కి జెంకినవేళ
వాఱడి పడువేళ సంకిలివేళ
ఘోరపాపములకు గురియైనవేళ
సంకెలఁ బడువేళ - చంపుటకొఱకు
వంకకాంద్రొకటియై యడ్డినవేళ
వాని నామామృత మూనుచు మరణ—
మైనను - వరియించుటదియ నా భక్తి
జ్ఞానదేవుఁడు రసాస్వాదపయోధి
ప్రాణ పదంబైన నామదేవుని ని

సర్గసుందరమైన సత్యామృత ముని
వర్గకమ్ముగ భుజార్గళములన్ బొదివె
ప్రతిదినం బీరీతి భగవంతుగుఱిచి
ప్రతిలేని వితముల భావించి కొనుచు
సాధు సమ్మతమైన జ్ఞానవాదముల
మాధురీ సురభిళ మహనీయ భక్తి
వాదమ్ములను వేదప్రమదమ్ము నొందు
చాదరమ్మున నచ్చటచ్చట నున్న
యోగుల భక్త్యైకభోగుల వీత
రాగుల కర్మనిష్ఠాగుణోత్తరుల
త్యాగుల, వేదవిద్యా గరిష్ఠుల, స
దాగతుల, బుధుల, శతమన్యుల పుర
షోత్తములను శాస్త్ర విత్తముల - ను
పాత్త్ర ఎద్దులఁజేరి వల్కులాడుచును
తీర్థమ్ములాడుచు దివ్యరూపముల
నర్థి దర్శించుచు నటనటఁ దిరిగి
కరినగరంబున కరుదేర జనులు
పరువమై భక్తికి పడగెత్తినట్లు
నామదేవుని దివ్య నాదామృతమ్ము
చే మదివేడుకై - చేరి కొల్చినను
యమునలో నాడి దివ్యావేశముతో
తములైన కమలలో దారలు గురియ
మోద బాష్పమ్ము, లా పురిని కొల్వైన
శ్రీధరమూర్తిఁ గీర్తించెను నామ
దేవుండు, తోర్తోద భావముల్ పొరల
భావాను గుణముగా భాషభింగార
యుతు, లలంకారమ్ము లతిమాత్ర రక్తి
నతుకంగ, దాళ విన్యాసముల్ పొదల

శుద్ధి, ప్రయోగ ప్రసిద్ధి రసాను
విద్ధత నక్షర ప్రకర రమ్యతయు
పొదలంగ విచ్చిన బాగుత్తులట్లు
పొదిగొన్నవిరవాది పొట్లంబు లటులు
కులుకు కస్తురిపీఱ గోనవగిది
తెలికప్పురపు గ్రోవి తెరచిన భంగి
జవ్వాది పక్కఱ నడలించినట్లు
మవ్వంపు నవ్వుల ఱువ్వినయట్లు
పులుగడిగిన ముత్తెములవోలె - తాము
గలిసి మాటాడిన కరణి సమమ్ము
లైన సమాసమ్ము లంతలంతలను —
దేనె తెట్టెలువోలె దేఁగానదుక
ప్రతి దినమ్మునుగూడ పండరీనాథు —
నతులిత కీర్తనానందంబు చెల్లె—
నా బాలగోపాల మా కీర్తనోత్స
వాబద్ధ హృదయులై యనుసరింపంగ,
నారాజ్యమేలెడు నతఁడు తురుష్కుఁ
డేరూపమునఁ గొల్వ నీకుఁదొక్కండె,
యనెడు సుజ్ఞానంబు నఱయనివాఁడు —
తనులు గప్పిన యహంకారంబువాఁడు
మాయ బొమ్మలుచేసి మడుగులు గట్టి
తీయతీయని నివేదితములు దించ
దైతక్కలాడుచు కూతలువెట్టు
నేతరిత్రోవలే! యీ భక్తియంచు
పరియాచక మొనర్చు పాటిగలాడు
పురిని కోలాహలంబును విచారించి
యెవ్వరో క్రొత్తగానే తెంచి రిద్వ
రవ్వారి నొక్కని హంపాలియందు—

విని, రోషతామ్రాక్ష విస్ఫృతముఖుండు
గనియెద దీనిలోఁగల్ల నిజంబు
లని, నామదేవుఁడార్ద్రాక్షుఁడై తద్ది
వనజాతములతోడ వాసుదేవునకు
కైంకర్య మొనరించు కడకేగుదెంచి —
హుంకరించి జనంబు కింకిరిపాటు
నిలువెల్ల నగుచు ముక్కులు వాంగ నాన
దలఁగి పాటలు వాడి, తైతక్కలాఁడ
చూతురేమం చు చిచ్చుఁ జూపుఁ జూచి—
చేతులు జాచి ఎచ్చివి చెయ్యవెల్ల
చాలింపుమ ని తర్కశముగాగ భక్తి
దేలెడు నానామదేవు గద్దించి —
వలికెనీకై వడి పాదుషా! యోరి!
చలిచేతలు పాలు చెవిగోయనట్టి
మేక తెఱంగున మిక్కిలి మిడుక —
నాకలి దప్పులుగాక దైవంబు
వచ్చునా! గిచ్చునా! ప్రజలను మోన
పుచ్చగా, చక్కని బూమె గట్టితివి
కన్నయ్య' - చెన్నయ్య పన్నయ్య'యనుచు
తిన్నని పదములు తీర్చిపాడెదవు
పదముల కొంకమే భగవంతు మనసు
గదలించునేమి! పైగంబరు మాట
యల్లాకు నొకరూప మనిలేదు మాకు
తెల్లంబు, గాదేని ముల్లాల నడుగు
మన్న, పరమశాంతుఁడైన భక్తుండు
కన్నుల మ్రొక్కి శ్రీకాంతు కీర్తనము
సర్వశక్తము ప్రకాశమయము నాకట్టి
నిర్వహించుటగాదు నిక్క నాకలికి

మెదుకులు గడియింప నొదిగించి కొన్న
పదకంబుగాదు! మా పండరీశ్వరుని
పదము పట్టిన నవనిధులు ముంగిటనె
పడిలంబుగా నిల్చి పడిగాపు గాచు —
నక్షరాక్షరమున నక్షీణముక్తి
పక్షమ్మొనర్చుచు పని దీర్చుచుండు
నమృతవార్ధులు మేన నామ్రేడితములు
తమిదీర నాకలి దప్పులు మాల్చు
పాండు రంగా! యన్నవాని భాగ్యములు
కొండిక ధవదుండు గొల్చునా యేమి?
పండరీశ్వరులెంక భవ్య వైభవము
పండునే! రాజన్య భవనంబులందు—
రారాజులైన తరాజులుగాక
నీరజాక్షు నెదిర్చి నిలువంగ గలరె!
పందెంబు సరుమిదే! పండరీశ్వరుని -
యందెల సాక్షిగా నాస్వామి భజన
దీర్వరానిదియైన దీర్చువటంచు —
నేర్పడనావేళ మేచి భాషింప
పాదుషా, రోషసంభ్రమితాక్షుఁ డగుచు
వాదివ్వగించి నీ పందె మొప్పితిమి
తీర్వరానిదియైన దీర్చునటంచు
నేర్పడ నీవె భాషించితి గాదె!
ఇదె! తీర్పు మనమంచు నెక్కడే నొక్క-
మొదవును దెప్పించి - గదుముచుబట్టి
తలగొట్టి కీర్తనా స్థలమెల్ల నరుణ
వలదూషితముగాగ ప్రత్యక్షమైన
శార్వరుపలెఁ, గళావము నొలిపించి
యుర్విపై బఱపించి 'యోరి భక్తుండ!

యీ పశువును బ్రదికించితివేని
నీపాట లాటల నిక్కమున్నట్లు
తప్పన నీ గోవు తలగొట్టినట్లె
తప్పక నినుబట్టి తల గొట్టువాఁడ
నెంతసేపటిలోన నీ కార్య మొనరు
పంతంబు గట్టిన బరిణోగి! చెప్పు —
మనుడు గోహత్యకు నాత్మవదంకి
కనుదోయి కన్నీటి కాలువలగుచు
పంతంబు గట్టిన పాదుసా। భక్త
సంతారకుండైన స్వామి శ్రీ పాండు
రంగఁ డీ మొదవును బ్రదికించు నుమ్ము
భంగిగా, నాలుగు పగళులలోన
నిది తప్ప దీవార్థులింకిన మొదలి
కుధరముల్ క్రుంగిన గోపతి యలకు
రాలిన, దిక్కుంజరములు వ్రాలిన ని
ఫాలాక్షుఁడగుచు నీశ్వరుఁడు సోలినను
నిక్క మీమాట న్నఁ వెక్కువ నవ్వి
యుక్కు శరీరంబు, లుల్లముల్ శిలలు
నైనట్టి బంటుల వటఁ నాపు పెట్టి
భూనాధుఁడాగారమునకుఁ బోవుడును
నామదేవుఁడు భక్తిసీమ, వైరాగ్య
భూమ, పండరినాథు పున్నెంపు ప్రోవు—
జ్ఞానదేవుల పాదకంజాతములకు
మానిత శాలీనతా నతంబుగను
మస్తమ్ము నర్చి, విన్యస్త సమస్త
శస్తమంగళమైన శయుశశయము
పై మంచి దీవించ బ్రమదంబు నెంచి-
తనకింక రంగండు దక్కెనటంచు

నన్నుంబనక జలంబనక రవంత
కన్నుమూయక ప్రతిక్షణ విజృంభితమ
హా భక్తి భరుఁడౌచు నలకామధేను
పీ భువిపాలు పారించిన యట్లు
కూలంబుదెగి సుధాకూపారమూర్మి
జాలంబుతో ధరాస్థలిదిగ్గినట్లు
నూఱు వసంతము లొక్కచోపారి
బారుగా ధరణిపైఁ బ్రసరించినట్లు
ఆ మూఁడు మూర్తుల యతి వలనైన
కామతస్స్ఫురితసూ గంధముల్ భువికి
దిగజారినట్టులు దీప్త భావములు
నెగడంగ మదులు వెన్నెలలు బారింప
పండరీశ్వరుపైన బాడఁదొడంగ
నండజవాహనుండా మహాభక్తు
ఎలుపులు చెవులలోఁ జిలుక తేనియలు
నిలువంగనేరక పలుమారు పయన
మై నాల్గుదినముల యవధి బీడింప
మానసంబెట్టులో మఱలించి కొనఁగ,
నిట నామదేవుఁడుత్కటమైన భక్తి
ఘటియింప మృదుల రాగమ్ములతోడ
పదకవితలు జెల్లె ప్రజలు మోదమున
పదమదమై - మదులదికిన బొమ్మ
లటులు - తామును గూడ హస్తముల్గట్టి
కటికరసుందరుఁగంజాక్షుబాడ
నర్యముండుదయించి యస్తంబునందె
పర్యస్తమయ్యెను వాసరం బొకటి—
పలువు బ్రదుకలేదు - పండరీశ్వరుఁడు
ప్రపన్నమరకరుణతో భాషింపలేదు—

నామదేవుఁడు భక్తిధాముండు, కీర్త
నామోదములు వంచె హాళిదంగనలకు
జనులెల్ల మదులు నిశ్చలములై పాడి
రనవధికమ్ముగా నా కీర్తనములు
నామదేవుని ఎల్పుతో మాధవునకు
నేమరిల్లగఁగాదు, హృదయంబుపాల
పొంగులై యున్నది పోవుదమన్న
భంగించుచున్న దీప్రతివ, తానొక్క-
కడనిలువఁగలేక కటకటంపడుచు
పెడఁద కన్నుల నీరువెట్టికొన్నాఁడు—
కడచె రెండవదినంబుదువీధి దినక
రుఁడు కెంపులను బోలు రోచులఁజల్లె—
మూఁడవదినమును ముగియంగవచ్చె—
మూఁడుటో నీరేయి ముగియున మృత్యు
వని ప్రజలెల్లరు వమకంప బూని
కొవకొని తమలోన గుసగుసలోవ—
సారవిచారుండు సాత్వికాకారుఁ
డారూఢ వైష్ణవాభ్యర్హిత తత్త్వుఁ
డతివేల శాంతిదాంత్యాది సద్గుణని
రతిశయశేతోవిదితమురభున్మ
రవశశభక్తి సంభ్రముఁడు నేత్రాంత
రవిరళానంద బాష్పాధీనమూర్తి
కమనీయ మగుప్రేమ కరగట్టినట్లు
విమలనిష్ఠకు రూపు నమకూరినట్లు
దృఢనిశ్చయము గండరించినయట్లు
కడిదితనము ముద్ద గట్టికొన్నట్లు
తొడరి గంధపుగాలి వడి వీచినట్లు
దడబడు వదములఁ దఠిగొన్నమల్లె

గుత్తులవోలు కొంగ్రొత్త భావమ్ము
లత్తు కొనంగ భాషాంగ నా తనము——
లవఘళించిన యట్టు లాత్మకు గుఱిచి——
యువతరిం పులప్రేమ నెంతేని బిలువ——
తొలి దిక్కు జవరాలు తలిసుంబు విడిచి——
తలిగించి ముసుఁగు దిక్కులు సూచినంత
వలగొన్న కాంతులై వాసరాధిపుఁడు
ఝళ ఝళద్ఘంటికా కలితమై సప్త
ఘోట్టాణ హేషావి ఘూర్ణ దాశాంత
హట్టమై వరమణీ ధట్ట రుక్పట్ట
పర్యాప్త గగనమై బరగుళతాంగ
పర్యంబునెక్కి దీప్రమ్ము రాజనము
కనుదోయి వలరింపఁ గంఠమ్ము జాచి——
వనజ భవాండంబుఁ బాఱవీక్షించు
వేళను గళవనమాలికా గంధ
జాలమ్ము దిశల నాసారమై ముంచ
హరినీల రుచి జాలకానుబద్ధములు
నెఱులుదీరిన కురుల్ పరవళ్ళు లాడ
హరిత శార్వలదుకూల్ హరిదంతరములఁ
బరగించి - శిఖింఛ భరము వర్తింప——
మొనలి వాగడబోగు లెసఁగించు రుచుల
వవలనలై బోవ, నక్షత్రమండలము——
పాఱులెంచిన యట్టి పాండురంగండు
దారున బాహాదండమ్ములు సాచి——
యుపగూహన మొనర్చి యో నాదదేవ!
యపసాడి గానొక్క యవధి నేర్పఱిచి——
నెంతనల్పితివి - నన్నెంత నల్గితివి——
చింతలోనే నేను చిక్కిపోయినది——

ఒక్క జీవమునకు నుసురు లిచ్చుటకు
నక్కఱముగ నాలు గహములువలెనా!
యొకమాట చాలదో? యుస్సురమనుచు
తికమక గుడిచితి దినములన్నియును —
అనిజ్ఞాన దేవుల నభివీక్షసేం—
కొనకొని ప్రశ్నించె కుశలమ్ము స్వామి!
ప్రణయాధినేతయౌ పండరీనాధు
ననుపమం, బారూప, మచ్చటనున్న
జనులకుఁ దోపలే దనఘుఁడౌనతనిఁ
గనుగొనుటన్న పైకపుఁ బున్నేమి!
అంతటిలో వచ్చెనా తురుష్కుండు—
చెంత మల్లగణంబు చేరిసేవింప
కరమున కరవాఁడి ఖడ్గంబు మెఱయ
నఱుకుదుగాక యీనాడు నీమ్రుచ్చు
దొరకెనటంచు, వాతెఱ నుఱ్ఱుగొనఁగ
పరభయంకరమైన విరసహాసంబు,
వాఁడు చూచుచునుండ వసుధపైనున్న
కొడుకులోఁ బ్రాణముల్ తోడ్తోడగూడ
వలలమ్ము రక్తమ్ము వలుప్రేవుగములు
బలుబొమికెలు - నాంత్రములు సరిగాగ
తొలినున్న రీతిన నెలకొని యంద
ముల గనులైనట్టి తెలిగండ్ల తోడ
ముచ్చటయైనట్టి మూపుతో, నరిగ
నచ్చుదీర్చిన యట్టు లటువందురునకు
కలకలలాడు శృంగములతో ముక్తి
చెలువ వేదికలోలె వలికంబుతోడ
చతురుదధులఁబోలు చరణమ్ము లమర
ప్రతిలేని వాల్గ్రప్పా బటుకలఁ బోలు

వలుదచన్నులతోడ వలకొప్ప ధరణి
ఫాలపంబు నెఱివట్టులు ధేనువగుచు—
ముందట నెలకొన్న మొదవును జూచి
క్రందుగాఁబెరయు నక్కజమున సారె
సారె బరీక్షించి సందియం బెడలి
తీఱిగర్వము డెందమాఱటం బఱవ
నికనేమిసేయునో! యీ భక్తుడనేఁడు
వికటంపు వెఱపు నిల్వెల్లను గ్రమ్మ—
నాలుక తడియార నా తప్పుసైచు
డీలల మిమ్ముగారించిన తులువ
నని శాపమివ్వక యమకంపఁజూడుఁ
డనుచు నా యిర్వుర యంఘ్రులఁబొరల
నగి, నామదేవుండు నారాయణుండు
విగత రాగద్వేషుఁ డగణిత శాంతి
పరిధి యీచేసిన పాపంబు దలఁపఁ
దరికట్టి యికనైన నాశాదికమ్ము
లల్లాను ఖణియింపుమని మందలించి—
చల్లగా మఱియొక్కసారి యక్కునను
జేరిచికొని భక్త, శృంగార ధామ
మారంగపతిఁ సెలవనిచెప్పి పోవ
వరుసనై నిరతంబు ప్రజలు సేవింప
మురహరు బాడుచు మొనయు భక్తులకు—
తెరువులు సూపుచు తీర్థంబులాడు
చరువంబుతోడుత నటఁగొన్ని నాళ్ళు
గడపి యాపైఁ గాశికాపురిఁజేరి
మృడునకు గాదిలి - యుడు రాజనేత్ర
చరణ పంకేరుహ జాతమ్ము మాధ్వి
యరుదారు దివసకరాన్వయనృపుం

యశమైన యట్టి దివ్యా పగనాడి
యవమ బాణుని మదం బణచిన వాని
త్రిపురనారీరతిశ్రీ భంగ తుంగ
కుఎత హుంకార సంక్షుభిత దిక్చక్రు,
దారుకాజారు విహారి శైలేంద్రు
కూరిమియల్లుని గోరినవరము
లిచ్చకెక్కుడుగాఁగ నిచ్చెడు వాని
నచ్చంపు వైష్ణవు హరి తత్త్వవేత్త
తారక బ్రహ్మ విద్యా రహస్యజ్ఞు
తారకాకమన, సుందర జటాజూటు
కాశికా విశ్వేశుఁగరమర్థి మ్రొక్కి
యానర్వ మంగళ, నా విశాలాక్షి
వినుతించి - యటుడుంఠి విఘ్నేశుఁగొలిచి
వినత దేవవ్రాతు విశ్వవిఖ్యాతు
దరచక్రధరు ధరాధర ఫణాపటల
వరచంద్రశాలికా పర్యంక భోగి
వక్షోమనాక్షల దైవ్యజయంతివి
లక్షణ సౌందర్య చక్షుః ప్రసన్ను
లక్ష్మీపదాబ్జాతలాక్షారసాంక
పక్ష్మలితద్యుతి ప్రచయాంసపీరు
బిందు మాధవుని సేవించి పీయూష
తుందిల శబ్దముల్ దొ్రలఁగాడి
యాతీర్థ మీతీర్థమనుచుఁ గొన్నాళ్ళు
నాతలంబునయందె యధివసించినను
కాశికాపురిలోనఁ గలఁడొక్కరుండు
వాసనా దూరుండు భక్తినిష్యంది
తారక బ్రహ్మ విద్యారసికుండు
ధీర రామానంద దేశిక చరణ

ధూళీ పరిష్కృత మౌళి, భాగవత
పాళీపదాయత్త భవ్యజీవనుఁడు
పేరు కబీరు దోహా రసోన్మాది
శ్రీరఘుచంద్ర మాశ్రిత కుటీకలుఁడు
ననువార్త చెవిఁబడ నా మహామహుని
కనిఎంచికొని వాని ఘననిష్ఠఁజూచి —
పోవలెనను బుద్ధి వొడము - యావీధి
నీవీధి గాలించి - యెల్లరనడిగి
కొనపేటలో నొక్కగొందిలో మినుకు
మినుకు మంచను నిల్వమని కితంపడెదు
కొఱదివ్వె వెల్గెడి కుటినొండుఁజూచి—
యరఎ తారకనామ పరిమళ భరిత
మగుటయు, లేమిచే నవళమైనట్టి
దగుటయుఁ దలపోఎ యతవి నివాస
మిందెకాఁదగునని యెవ్వరో! యయ్యా!
నందిత సుగుణుండు నామావతారుఁ
డాకబీరులఁ జూచి యానంద భరము
నాకంర పరిపూర్తి నందవచ్చితిమి
యతని యిల్లిదియౌనె, యన్నంత - భాగ
వతులెవ్వరోవచ్చి వాకిట నిలిచి —
రని పల్కినది భార్య ధ్యాననిష్ఠుండు
కనుగవ దెఱచి - వేగమ్మున వచ్చి —
వారి పాదములకు వలగొని దార
నీరమ్ములం దివ్యనిష్ఠతోఁ గడిగి
పైనున్న చీరచీవరమునఁ దుడిచి
యానివ భక్తితో నొదలవంచి
దయచేయుఁడని పల్కి-తా తెర్వుచూపి —
శయగతమ్ములు! సిద్ధశక్తులయ్యుమ వ

నాదరించిన యట్టి బోధైక పూర్ణ
డాదాశరథి చిత్రాలోచనాని
రంతర దంతురి తాంతరుండగుట
చింతా విరహితుండు జీవులఁద్రోవ
నవనికే తెంచిన యాతుకాంశంబు
భవనితారుండొక్క ప్రాఁజాపవణది
యఘవసంపఁగఁజేసి యంఘ్రులఁబట్టు
చిది భాగ్యసాకల్య మిది నాకు ముక్తి
యిది రామసేవ యియ్యది ధ్యానమనుచు
మదిమది నుబ్బొంగి మగువనుఁ జూచి
పరమేశ్వరుఁడు బంపె భాగవతులను
పరమేశ్వరుఁడెవచ్చె భాగవతులుగ
నేమైన నున్నదే యింటిలో"నన్న
నామె, యనుంగులకంబువు లోనఁగి
వడుకొనఁ బెట్టిన దదలుచున్నారు
బిడుతలు కడుపులఁ బొగరాజుచుండ
నేమియుండును వింట! నేమి లేదన్న
దామాత, తనుగవ యార్ద్రింబుగాఁగ
సరిలెమ్ము జిటికెలోఁ దిరిగి వచ్చెదను
శరముపోలిక పాదసంవాహనమ్ము
సలుపు చుండు మటన్న - జాయ యేమంచు
దలఁచెనో! తన భర్త! యలజడిఁ జిక్క
వనియెంచెనో! నేన యంగడికేగి
కొనితెత్తు ననిపోయె కోమలహృదయ,
యేగినదేగాని యెవ్వరిచ్చెదరు?
త్యాగమ్ముగా పదార్థములు! భాగవతు
లై నవారికివేమి? హరిఘైననేమి!
ప్రాణపదము సువర్ణము భూజనులకు,

నదిరేయియవుట జే పారమ్ము నిలిచి
నది యన్నియంగడు లప్పుడే మూయ
రొక్క కోమటి మాత్ర మున్నరొక్కంబు
లెక్కించుచుండె దా నిక్క సేరుటకు
నతని యంగడిసేరి - యడిగిన దతిన
ప్రతికిరి మీనాఁడు భాగ్యవంతుండ!
మూఎరంగడులెల్ల మూయకుంచితివి
మాఎల్గదప్పంచు కోసమైనట్లు
పెట్టి! పేకువతోనఁ జెల్లింతు పైక
మెట్టైన - బియ్యంబువిమ్ము, భాగవతు
లటఁగాచి కొన్నారలా కటమ్రగ్గి
కటకటం పడకు, వీ కాసు బోనివ్వ
నమదును గన్నెత్తి యతిన వీక్షించి
మనసున మదమందు మరలా బ్రేరేప
దుర్భర దారిద్ర్య దూషితంబగుచు,
నిర్భర దారిద్ర్య నిగడితనేత్ర
మన్నాతి గాత్రంబు నందున, నంద
మన్నది గనిఎంచి, యా కన్ను గనకు
నావా తెలుకు పొక్కి, యల్లన నగుచు
భావంబు దెలుపుచు బలికెనా శ్రేష్ఠి
వేళగావట్టి యీ వేళలో వచ్చి
చాల చాతురితోడ జాలమల్లెదవు
అడుగువారికి నెల్ల నవ్వులనివ్వ
గుడినెత్తుకొనిపోక, గుదురునా! బేర
మదికానిమాట యేజాక్షి! మాసాయ
మదియొకటైన - వీయది మరియొక్క
టైన నొప్పెదు మాటయవుగాని - మమ్మిఁ
బూనఁద్రోయగ, వెఱ్ఱివొక్కెలా? మేము

యింతకు - నెవ్వతె వీవు! కాదారి
యంతలింతలఁజేరి యందంబులాడె
దన్న , నీయూరరా మార్పితబుద్ధి
సన్నుతగుణుఁడు శాశ్వతకీర్తి, నిత్య
భాగవతార్చనా పరుఁడు కబీరు
భాగధేయంబు శ్రీ వారణాసికిని-
యెఱుఁగరే మీరలా పరమపవిత్రు
నెఱుఁగకుండిననేమి! యెల్లరునెల్ల
వారిని దెలియంగ వశమౌనా! ధర్మ
దార నేవారికి, తడవు సేయకుఁడు
ప్రాలిందు, పేకుపపైకి మొప్పంతు
తాలిఁబడుచునుంద్రు, సర్వేశుభక్తు
లన్నంత, పకపకమనినవ్వి - మేలె!
యన్నువకాను దానా! తెలివల్వ
కన్నులదాన! నీకాంతుండు బగుతు
డెన్న భక్తులుగాని దెవ్వరీ ధరణి
బ్రదుకంగ నేరని ప్రతియొక్కవాడు
కొదదీర్చికొనుటకు - గోచినిగట్టి
పంగనామముపెట్టి, చెంగుమంచాడ
పంగులేనట్టి మావంటి వారెల్ల
వీరిని బ్రదికింపఁ గూడుచున్నారా!
కూడునే! యిట్టి పల్కులకోడఁ బనులు
అరమరలేల! నాయాత్మ దెల్పెదను
నెరవేర్తు వందువా! మఱుమాట పలికి,
మఱుమాట లేకున్న విరవాదిపూలు
విరిసిన యటులొకపరి కన్నులార్చి
సమ్మతిఁ దెల్పినఁ జాలు వియ్యంబు
తమ్ముని బేడలు - కాయగూరలును -

యొకటేమి! యక్కఱయున్న వన్నియును
నికరంబుగా వ్రాలు వీయింట నిపుడు-
కోమటిమది బెవగొన్న దుశ్చింత
యా మానినీమణి కర్థమై-కనులు
చెమ్మలై దిగ్భ్రమింగి యుమ్మలికమ్ము
వమ్మిన దుష్కాంతు, వాఁడచెప్పంగ
విందునుగా కని - వందియంబేల
డెందంబు నందున్న తీరెదో పలుకు!
మనినంత! వికవికలై మొగంబెల్ల
మనసులో నున్నట్టి మాట నాలుకకు
దెబ్బంచు వెఱవు - గా దేని యోయింతి
యిప్పాటి వెఱఁగరే! యెవరైన బుదమి!
చల్లకువచ్చి దాచఁగనేల ముంత
వల్లవాధరి! వినుమ! భ్రమచెందినాము
నీపైని మా కోర్కె నీవు తీర్చితివి!
యాపైని, రిత్తబియ్యంబేమి! ప్రాణ
ములె నీవి యన్నంత వెలవెలఁబోయి—
తలఁకి, నలందురి తలరి, శ్రీజాన
కీ నాథ! యిదియేమి కీడు దెచ్చితివి!
మానమునా! లేక - పూనమునా! యి
కెందుకు మమ్ముఁ బరీక్షింతువోయి!
మందెమేలము మేలో! మా స్వామి! యంచు,
దలబోఁచ భాగవతుల యాకలెంచి —
మలమూత్రములకుంద - మయి, దీనిదుష్టఁ
దావంచె! భాగవతార్పితంబుగను—
వాళ్లగాకన్న, యీను జనించి—
ధన్యుఁడుగేహానికిబిద్దైనమ్ము - వాని
శ్రవిమలమైనట్టి వంతమ్ము దీర్చు

ఛీ! పతివ్రతలకు హెచ్చైన ధర్మ
మీపట్ల జెంకుట లేలంచు, దోచి —
ధర్మస్వరూపుండు ధర్మనిస్త్రితిత
దుర్మద రాక్షసస్తోమ కంఠుండు
పరసతీ హృదయతాప గ్రంథి శౌర్య
పరిణాహారావణ ప్రాణనిహంత
శరణాగతత్రాణ చణుఁడు దుర్గర్వ
భరిత కాకాసుర ప్రాణాపహార
చటులభ్రుకుటి యేకజాయావ్రతుండు
పటుధనుష్కరుఁడయి పగలును రేల
ముంగల వెనుకల పౌరుషులఁ దనకు!
జెంగట నిలిచి రక్షింప, భ్రుక్కిడులు
దన్నేమిసేయుదురన్న నిశ్చయము
పెన్నిధివోలె హృద్వీధి భావించి—
'పల్లె 'యన్నది దానవైశ్య శేఖరుని—
యొళ్లెల్ల పులకల యుద్యావమయ్యె
నంతవావడఁతి యీనయ్య! పదార్థ
మింతలోఁ జమదెంతు నేకటఁదీర్థ
నముడును బోయినవనితదా మరల
జనుదెంచునే? యను సంశయం బొదవి—
వచ్చుట గిచ్చుట వాంగా దబల!
వచ్చుగిట్టదు మాకు నగదు బేహార!
యిప్పుడే మాయెద దప్పఁబోకార్చి
తెప్పునఁ బొమ్మన్న - దీనదీనముగ
వాని వీక్షించుచు భక్తశేఖరులు
ప్రాణపదమ్ములు భగవంతునకును—
వారట నాకలి చపటలఁ జిక్క
గా రమియించుచో వారిదలంచి—

యురియాడి నాచిత్త ముత్తలంపడఁగ
దొరకునే! చవులు! తొందరకాడ! మనసు
జెతలేని రతము పాషాణ చుంబనము
వ్రతము చెడెనె బొమ్మ! వలదె సుకమ్ము!
తెలికన్ను గవలలోఁ దొలపంబు మెఱయు—
నలఁతి నవ్వులతోడ నల్లన డాఁ—
యారణంబులతోడి యఱగంట వలపు
దేరఁగ వరనంపు తీరులఁ బలికి
యెదమేని నెత్తావి సుడియంగఁబైట
నెదవ్రాల్చి యంతలో నెయ్యుచుపోలి
నెలమిచెల్వముల బొమ్మలుగాఁగ కోర్కె
తలపోల మెయ్దంగ - దా నమ్మతించి
పశమైన వనితతో రపకేళిగాఁక
పోనఁగునే! పెఱరతంబుల మనస్సుఖము
మాట తప్పమనేను మాయింటి దైవ
మోటువల్కఁ నయింపఁ దొక తదపైన
నొకమాట యొకపొత్తి యొకబాణమతని
కకలంకమూర్తి ధర్మావతారుండు
మా దాశరధితోడు మరివత్తు లేదు
శేదమ్ము మమ్ము బంపింపుఁ దనంగ—
పెద్ద పెవంగిన విరసంబెగాక
సిద్ధించునే కోర్కె, చెలువుల మనసు
కరగించి కలయుటే కామతత్వంబు
తొరయేటి కనితోచి, తొయ్యలి నేఁడు
దప్పిపోయిన రేపు దప్పిపోయెదునా!!
యెప్పుడో యొకసారి - మీపంతు దీర
కయపోవునా! యన్న గట్టిధైర్యమున
స్మయమానుఁడై పొర్తి! నరగరా, బొమ్మ"

బంచుప్రాలోఁనగిన నతివ నేత్రాంత
రంచితబాష్పయై, హరిపదాంభోజ
విన్యస్త చిత్తయై, వేగంబ వచ్చి
ధన్యులమైతిమి తావకార్చనకు
దైవంబుకృపసేసె - తడవయ్యెనేమొ!
సేవకింకిట తడసేయ నటంచు
జలమాడి వంటకంబులు దీర్చి - మేన
నలదుతారకమంత్రమైన కబీరు
గాంభీర్యశరధికి కంధి గాంభీర్య
సంభేదనోత్తుంగ శరధికి, భక్త
నిరవధి - కారుణ్య - నిచితాంబునకు
సురరాజభీతిదాఽసురరాజకంఠ
ఘంటాపథవ్రాత లుంటాకధమర
ఘుంరితరాంకృతి క్షుభితదిక్కునకు
ధర్మైకరతునకు ధర్మరూపునకు—
ధర్మవిద్రోహసంతానదావాగ్ని
శ్రీరామచంద్రున కర్పణసేసి—
పారవశ్యమునొంద భక్తితో మనసు
హరిరూపులై నట్టి యతిథుల కతివ
నరగున వడ్డింప నరసఁ గూర్చుండి—
వ్యజనంబు వీచుచు - బ్రహ్మరూపులరు
నిజమిది, దాసుని - నిర్వృతికొఱకు
నెంతదూరముగాఁగ నిచ్చగించితిరో!
సంతోషమేగాని జన్మదరిద్రుఁ
డీదేహ మీకు సంతృప్తిగా సేవ
లాదటఁ జెల్లింప నవకుఁడై వాఁడు
వండిన వానిలోపల జంకుఁదొలఁచి
దండిగా భుజియించి దయఁ బ్రోచవలయు

నని యుపచారంబు లాడుచునుండె
వనిత పద్ధనసేయ వలుమాఱులడిగి—
వారు భుజించిన పదుకలుపఱచి—
వారిపాదము లొత్తు చూరును, బేరు
అడుగ పండరిలోని యా రంగనాథుఁ
నడవడి వర్ణించె నామదేవుండు
అతిథులు నిద్రింప నాకలి నవయు
సుతుల కన్నముపెట్టె, శోభనాచార!
అప్పుడు దెలిపిన దతివ నాథునకు
నప్పాలసుఁడు వైశ్యుఁ డడిగిన విత్తము
తన ప్రతిజ్ఞయు విని, తడవేలయువిద!
మన గృహంబునకు వచ్చిన భాగవతుల
యాకలి దీర్చిన యనఘుండు వాఁడు
వీకున్న దోసంబు - వీవసేవలయు
మానావమానముల్ మంచిపెబ్బరలు
మానిని! మనుజుల మనసులు కల్ప
నలు చేసుకొన్నవి, నరుఁడు శ్రీహరిని
దెలియుట తలచుట - తులలేని ధర్మ
మఖిల ధర్మములకు నా హరిప్రీతి
నికరమౌఫలము! తన్నియతి దప్పినను
సకియ! ధర్మము గణస్నానమ్ము తెల్వి
పీకటాటవీ జ్యోత్స్న! విన్కియు రిత్త
జలధి, తరంగిణుల్ గలిసిన నవియు
జలధియైనట్టు లీశ్వరుగూర్చి సలుపు
కర్మంబులందు, నధర్మంబులైన
ధర్మంబులయగు - ఏ తత్త్వంబు కడది
కలికి! ధర్మములుగా గనపడి కొన్ని
యలమున ధర్మమ్ములై తుదిపోయి —

బయలి ధర్మమ్ములై ప్రస్ఫుటాఽధర్మ
మయములౌ గొన్ని సమ్యగ్వీక్షచేత —
ఏది ధర్మమొ! భువి నేది యధర్మ
మో! దెప్పరము దెల్ప వేదులకైన
కాన శ్రీరాముఁడొక్కండె సత్యమ్ము
వానికి సెఱయెల్ల, పరికింపకల్ల
యితరమ్ము, వైశ్యుని యిచ్ఛ బండించి
సుతముగ మతిరమ్మ శోభనాకార!
యనుచుండ మేఘమ్ములా కాశమందు
పనికి, గర్జాభీల వైయాత్యమమర
పఱుగొని గురియంగ పథములందెల్ల
బురదయై పోయిన పోవంగలేదు
పొలఁతి యొంటిగఁ దాను పోయిననైన
వలమిన జంబాల మంఘ్రులకంటి
తలయెల్లఁ దడిసి, భోక్తకు సుఖభోగ
మలవడునే! యన్నయనుమానమెసఁగి
తాన భార్యనుగొని తరలంగఁ దలఁచి
మానిని శిరముపై మాపుడు పుట్ట
మొక్కటిగప్పి తా, నుద్వహించుచును —
చిక్కని చీకటి చిటిలినవాడ
లందు సీతాజాని ముందు జనంగ
క్రందుగా రేగిన కమ్మలకావి
తరలెఁగబీరు, సుందరరామచంద్ర
చరణవిష్టర మనస్సాత్త్వికమూర్తి,
తరలెగబీరు సీతానాథపాద
పరవశనేత్రప్రవర్ధాష్పవారి,
తరలెఁగబీరయోధ్యాపతిధ్యాన
భరితరోమాంచ విస్ఫురితదేహుండు,

తరలెఁగబీరు పై ధాత్రిస్తుత్యంత
పరిమళిత కవిత్వపాటవశాలి,
పయనించి, పయనించి వాడలు గడిచి
రయమున గృహిణి మార్గంబు సూచింప
నాయంగడికివచ్చి, యల్లనమ్రొక్కి-
యోయి! మహాపుణ్య! యొక్కింత తడవు
జరగె మాదోసమ్ము పైపఁగా వలయు,
పరమ భాగవతులు వారు నిద్రించు
పటుకును రావల్ల వదలేదు మాకు!
పరమూర్తి! మాదైవ వ్రతము దీర్చితివి
ఇదె నాదుభార్య! నీ యిచ్ఛ దీరంగ
మదనకేళినిదేలు మదవదం పదకు
తనువులు, ధనములు మనుగడలెల్ల
తనుపారు తృప్తి సౌందర్య ధామునకు
రామచంద్రునకు సర్పణ సేయుకంచె
నే మార్గమునఁ జూడ నేదిపుణ్యంబు!
యేనిందయుండి మీ యిర్వుర కేళి
కేనెవ్వ లేకుండ, నీక్షించుచుందు
పరమ భాగవత సేవాపుణ్యమూర్తి
కరుణింపు మనుడును - కాపురుషునకుఁ
గన్నులఁ గప్పిన కామంబు విరిసె
సున్నతమతి యట్టె, నోచెల్ల! యనఁగ
నే పూర్వజనికృతం బింత యుండినదో!
పాపంబు వెన్వెంట భంగంబునొంది
ప్రబల పశ్చాత్తాప వహ్నిగాల్పంగ
పతియు మీవలె నాకు, సతియం బటంచు
తలమోది కొమయ నాతల్లి పాదముల
కిలజాగ్రమ్రొక్కి, కన్నుల గర్వమప్పి

పరమ పాతివ్రత్య పాకపేవధిక
దురిత మెంచితినమ్మ! ధరణీపవిత్రి!
నావంశమెల్లను నరకకూపమునఁ
ద్రోవంగబూనితి, ద్రోహామన్నించి
యీ శిరస్థలమున నిడుము నీపాద
మాసాదితంబగు నఖిలమంగళము
నిన్నట్లు బలికిన చెన్నటి నోరు
చెన్నతి యింతింతఁజీలునో యేమొ!
నిన్నట్లు చూచిన చెన్నటికండ్లు
వ్రన్నతి గుంతలు వడిపోవునేమొ!
నిన్నట్లు తెంచిన చెన్నటి మనసు
క్రన్నన వెలిబుడిగాఁబోవునేమొ!
నన్ను రక్షింపవే! నా తల్లి! యనుచు
కన్నీటితోడన గడిగి పాదమ్ము
లా కబీరునివైన యడుగుల కెఱఁగి
మీ కులంబున బంట మీ యింటి లెంగి
మీ పీడ సోకిన బానిసకొడుక
మీనెగుల్నను గాల్చి, మీ కృపాదృష్టి
నా పాపములు గూల్చి, నన్ను రక్షించి—
నా పరువపుఁబల్కులోపి మన్నించి
కడకేర్పవలె శిష్యుఁగా జేకొంచు
వడవడుతెంచక నాయన్నలనుచు
వినయంబుపేంచ విని కబీరుండు
కమదోయి దొనకంగఁ గారుణ్యదృష్టి
సకలగురుండు దాశరథియేగాఁక
యొకని కొక్కఁడు గురుండుర్వరగలఁడె!
యతఁడు దయాపూర్ణుఁడతని కొక్కనికి
పతితపావనుఁడన్న ప్రథగల్గెనోయి!

వానికంటెను దయావాఎతంబైన
దానామదైవతం బానుడియందు
శతకోటియమృతంపు జలధులుగలవు
శతకోటి కైవల్య సౌఖ్యముల్ గలవు
ఒక పాపమేమిటి? యుర్వినిగలుగు
సకలపాపంబుల నొకప్రక్కపెట్టి—
మరియొకవైపునా మంబును దూచ
భరమౌను నామంపుబలము, శ్రీరామ
శ్రీరామ! యనువాని మేరలెన్నుటకు
నేరండువలువైన నిటలాక్షుఁడైన
వెలకు పశ్చాత్తాప మెరగలివోలె
కరుసుపాపమ్మును గాల్చివేసినది
యని వానిలేవనెత్తి నితాంతమైన
యనుకంప దోపంగ, వక్కునఁజేర్చి—
యిఁక బోయివచ్చెద మేమారకోయి!
యకలంకమైన రామా! యన్న ధనము'
అనిపల్కె, నా పల్కులం దత్తమిల్లె
ఘనయోగి వరులసాధనలోని తెలివి
యా కబీరుని యమృతాలింగనమ్ము
యాకృపానిధి బోధయందలి తీపి
యానాటిలోఁ దెగినట్టి ప్రాక్కర్మ
మానసంబును రామమయము గావింప
వంగడివిడిచి, భార్యాదికబంధ
భంగంబుసేసి, తీవ్రంబైన భక్తి
సాధించి యాశ్రేష్ఠ బాధావిముక్తి
మై ధర్మవమ్మిత మపవర్గమందె,
పరమసాత్త్వతుల దీవవలన్న నిజము
మఱుగైన చిల్లరమాటలా! యేమి?
మఱునాటి వేకువగురుసేవసేయ

నరుదెంచివట్టి యా యంగడిపెట్టి
తనకత చెప్పన త్యాగపాథోధి
పెనఁగొన్న యెఱుక, కబీరందు నామ
దేవుండునున్ జ్ఞాన దేవుఁడగ్గించి
భావార్ద్రిముగ బాహుబంధమ్ము జేర్చి
యా పతివ్రత సద్గుణావళినెన్ని
మీపాల రఘువరుండే ప్రౌఢ్ఢుగలఁడు
యొకనాటి దేమని యాదివచింప
వికసితముఖుఁడై, కబీరు మస్తమ్ము
వంచి వందించె, సద్భాగవత ప్ర
పంచ పాదార్చనా బలమంచు బలికి,
యాదివ మేకాంతమందు మువ్వురను
శ్రీధవు గూర్చి చర్చించెదు వేళ
వారిరువురి పూర్వభవములు వారు
నారాయణుని దైవ కోరికతోవ
పుడమి బుట్టివ విధంబును వారుపైని
వదువంగవలిసిన వదువును జ్ఞాన
దేవుండు దలపింప, దిగ్గనలేచి
యావిష్ణు పాదంబులంటి - రిత్వరుస,
మఱునాడు తామిక దరలెదమనుచు
వెరవుదోపంగఁ గబీరుతోఁ జెప్ప
యాతని భార్యతు, నవదాతమతికి
సతివేల మగుదయ నాశిస్సు లొసఁగి
బనతు వీలిత - జగంబున కీర్తిగానెదు
తనయు తమాలు ముద్దాడి - దీవించి
పోవుచు జ్ఞానదేవుఁడు - నామదేవు
దైవతంబైన చిద్ఘనమూర్తి 'చంద్ర
భాగామనోహరు పార్థితాంగ

భాగధేయము భక్తభండారమైన
పండరీనాథుని వర్ణించి చెప్ప
దండిభక్తుఁడ! నీవు తద్దర్శనంబు
నొనరింపరమ్మట నున్నారు, భక్తు
లనుపమవర్తను' లన్నఁ గబీరు
ధన్యోక్తు పూతమంత్రంబట్లు మాకు
మాన్యంబు మీయాన మఱువకే తెంతు
నరఁగ యీ కార్తికమందు నుత్థాన
హరివాసరమునకు - హరిగొల్వనుచు
నొడఁబడి దారయు బడిరాగ దవ్వు
నరచి యాయిర్వురి యడుగులకెఱఁగి
పోఁగనంపఁగ బోయి రాగణోత్తరుబు
సాగు చూపులతోడ చఱులకందు
మేరకు నవ్వారిదారులే చూచి
కారు కప్పిన కబీరు గిమునకు
దావచ్చె గృహమెల్ల భావుకనామ
దేవసత్పద కవితా వాసితమ్ము,
జ్ఞానదేవుండును నామదేవుండు
వీనెక్కినట్టి త్రివేణిలో నాడి
ధర్మావతర వికర్తన వంశకీర్తి
శర్మదంబు, నయోధ్య సరయువ్వనాడి,
నిత్యయౌవన కృష్ణ నిభృత విలాస
చైత్యమ్ముయమునలో జలములగ్రుంగి
ద్వారక దరిసించి పదునాఱువేల
నీరజాక్షుల నిత్యజారున కెఱఁగి
తక్కుతీర్థమ్ములఁ దానమ్ములాడి
యక్కడి మూర్తుల నగ్గించి పాడి
పయనించుచుండ మార్వారుదేశమున

భయమొదవించెడు వనములో నొకట
నడచుచునుండిన నామదేవునకు
బెడిదంపు దాహమై, ఎడుచలుగట్టి
నాలుక తమచూపు నేలలో నెదటఁ
గ్రోలనీరమ్ము చేకూరకయున్న
హరిహరీ! యనుచుఁ దూగాడు పాదముల
నతిముతి చీకటులైన నేత్రముల
తటమటలైన గాత్రమ్ముతో, నిట్టు
కటకటంపడి యొక్కకడఁ గూరుచుండి
పండరీశ్వర! యిట్టి వనమున కిడ్చి
చండ భాస్కర కరచయమునఁ జూడి
నన్ను జంపింతువో! నాతండ్రి యనుచుఁ
గన్నులనీ రోడఁగలవరించుడును
నల్లంతమేరలో నగములనుండి
పల్లంబులోనికిఁ బడుచును లేచు
చున్నట్టి పక్షులఁజూచి టిట్టిభము-
లన్నట్టి తలఁపున నాజ్ఞానదేవుఁ
డన్న! దూరమ్మున నదె! సరోవరము
దిన్నఁగ రమ్మన్న మున్నటలేని,
కాసార మదియెట్లు గలిగె నటంచు
వాఁయయొ పండరీశ్వరు దయయంచు
నటకేగి చూచిన, నంబువుల్ నర్వ
కటకంబునందున్న కైవడిఁదోప
నీరు ద్రావెదు నాన నిలువఁగూల
కోరన నేర్చుచుఁ బుండరీకాక్ష!
కరుణాదరిద్ర! నిష్కపటులై నర్వ
భరములనీకు నర్పణ చేసి బ్రదుకు
భక్తుల నేడ్పించి, భ్రమసి తిర్గెదవు

ప్రాక్తన కర్మాను భవమన్న మునుఁగు
దగిలింతు నీచేయు దారుణంబులకు
తగవరి! జీవి స్వతంత్రుండుగాఁడు-
పరతంత్రుఁడగువాని ప్రాక్తన కర్మ
మరయనే విధమున నంటంగవలెఁతి!
సర్వేంద్రియంబుల సాక్షత్కరించి
సర్వభోగముల రసంబులు గుడుతు
నని నీవె పల్కితి, వట్టిదో జీవి
తన కర్మములకును దానెట్లు బాధ్యుఁ
డని వితర్కించినంబుజోదరున
కనుకంపముమ్మగ్గునై తోన, తోన
నరవలో నీరు దెప్పరముగ నుబికి
దొరలంగఁజేసెవ, పరమ హర్షమున
దోయిటఁద్రావి యేతులఁ బల్కెనామ
నాశుత్వమ్ములు నారాయణుండ!
తలఁపకుమని చాల తల్లడించినను
కలకలమని నవ్వి జ్ఞానదేవుండు
నామదేవా! నీకు దామోదరుండు
కామితంబులఁ గూర్చు కల్పవృక్షంబు
వరవుడమోపె నీ భక్తికి వాఁడు
తిరముగానని నామదేవు వగ్గించె
నానరం బివ్వటికట్టులే పాఱు
వాఁగా నామదేవయశంబనంగ,
నటమండి కదలి మహాదేవ మస్త
తటవర్త సత్క్రియా ధన్యకారుణ్య
వతియైన గంగలో మతపడ మునిగి
ప్రతిపదమ్ముసు తపోధరమైన తుహిన
గోత్రంబునకు నేటి కోర్కు చెల్లించి-

దాశృతాయత్తు కేదారేశుఁ గొలిచి
నైమిశాదులు చూచి - నడచుచు నాంధ్ర
భూమి బ్రవేశింపఁ బొదిగొనిపిచె,
పావనోదార గోదావరీసలిల
శైవాగ మామోద జటిలవాయువుల
ఆయా స్థలమ్ముల, హరు, మహాజాటుఁ
బాయని భక్తితో బ్రణుతించి నడచి—
మదిరారబోత్తాల మల్లికార్జునుఁడు
మదదిగ్ధశబరసీమంతినీహృదయ
పశ్యతోహరుఁడు భావస్నిగ్ధభక్తి
వశ్యుండు, శ్రుతివరామృశ్యవర్తనుఁడు
శ్రీశైలవనములఁ జిందుక్రొత్తేనె
నా నదిరగలేదా! యౌపశంబోలయు
నామదేవుని కవితామాధ్వీగ్రోలె
పేమారుఁబొగడుచు పేవేలరుచుల,
అటమందిచని గరుడాసనాసీను
కటు దృష్టి, కహాకహత్కర్కరాకారు
ప్రబలదైత్యేయ దుర్దర్పాంధకార
కబళనవ్యగ్ర జాగ్రత్ప్రత్యగ్రహాసు
నరకేసరిమతించి మఱియునుగల్గు
పరమస్థలంబుల భక్తినందించి
వేదమ్ములేశిలలై, దెవదెవల
గాదిలిప్రాముమల్, శాల్వాలై నట్టి
శేషాచలమునకు శిరముబవంచి,
యానతో వరద హస్తాభిరాముసకుఁ
దరహైన పదకవితామాలశేవ
మఱపులై పులకలు కఱగుచు మ్రొక్కి
యచ్చట భక్తుల కనుగులంబుగను

ముచ్చటలాడి మెప్పులు గొని దివ్య
వైకుంఠమైనఁ దద్వానతమనసు
లేక తానములుగా నిద్ధమౌ భక్తి
కటనుండి కదలి దివ్యావగ ముక్తి
కటకమైనట్టి యా కావేరిగ్రుంకి
శివరాత్రిదగ్గఱ భవుఁడు వేంచేసి
నవతమొప్పెడు నాగనాథ పురంబు
నకు వచ్చి యచ్చట నాగభూషణుని
వికసత్కనీనికా వీక్షణంబులను
బూజించి - కీర్తనమ్ములు సేయుచున్న
నోజగా నీవార్త యూరెల్లఁ బ్రాకి
పదులు వందలుగాగఁ బ్రజచుట్టుకొనుచు
పదటునఁ బ్రమదంబు వట్టుగాఁద్రావ
నా యూరి విప్రులకది కన్నులెఱ్ఱ
నై, యుడుకుచునుండి, రవసరంబునకు
నానాఁడు శివరాత్రి యాపురియెల్ల
బోనమ్ము ఎక్కినఁ బోయెడునట్లు
తరుణులు ముదుసళ్ళు తరుణులు కూన
లఱువృళ్ళవోయన యంగమ్మువార
లందఱు నామదేవానీతమగుచు
క్రందైనసుధఁగ్రోలఁ గాచుకొనంగ
ప్రారంభమయ్యె కీర్తన పాండురంగ
దేరాళముగనాడె నెదుటనేనిలచి—
ప్రతిపదంబునయందు దరవళ్ళుద్రొక్క
ప్రతిలేనిభక్తి మువర్వులగ్గింప
తలఁపు తామరనుండి చిలికినతేనె
లలరభావములు దేవాంగనల్గరఁగ
నామదేవునినోట వర్తించెవాణి
పావిత్ర్యనిధికిఁ గైవసమైన యట్లు

ఆ పద కవితలయందముల్సాచి—
యాపసోపములాడి రచ్చరల్ దివిని—
నగువారు తూగువారగునమువారు
నెగిరెడువారు, బిట్టుగ నేడ్చువారు,
కరతాళములు దట్టి కరగెడువారు—
ధరఁబడి పొర్లువారరుసంబుపట్టి
స్థిరమయి కడిదిగా నఱచెడువారు
కరడులై పులకలు కాయంబులందు,
నోరామ! యో కృష్ణ! యో ప్రావృషేణ్య
ధారాధరాకార! మేరుగంభీర!
యని పలవించువారైరి జనమ్ము
వెనుకొని కీర్తనల్ పేదురెత్తింప,
పడమటికొండపై వ్రాలె సూర్యుండు
పుడమిపైనెల్లఁ గెంపులుపాఱఁజల్లి
యపుడు దర్చకులు సంధ్యాకాలపూజ
నప్పుడుపతికిసేయంగ నేతెంచి—
ఆలయంబెల్ల మర్త్యమయంబు కీర్త
నాలాపమయమౌచు నందఱినడుమ
చుక్కలలోన నబ్జునిఁబోలి కాంత
దృక్కుల భువిఁ బవిత్రీకరించుచును—
చేతఁ దండముఁబట్టి చిఱుతల మ్రోత
లూతలై పదముల, కొక్కొక్కమాట
యదుపు కట్టిన పరమానందమట్టు
లచ్చంపుసుధపోలె నాత్మలఁ దనుప
నవరసములు జగన్నాథు సంసేవ
జ పరమ్మగాఁ దీర్చసమయమ్ముగలిగె
నిది జాఱవిడిచిన నెటులందు, దాస
సదమదంబుగ దూకుచాయగా నడుక

సంకీర్తనముసేయు సాత్త్వికభక్తి
సంకేత, మాశ్రితు సర్వస్వమైన
నామదేవుని వెన్క జ్ఞానమార్గమ్ము
భూమికి వచ్చిన పొలుపున నదరు
జ్ఞానదేవుని జూచి కక్కసించుచును
మానసమీర్ష్యా సమావిష్టమగుచు
కన్నుంగవలు మేడికాయలై పొంగఁ
గ్రన్నన దర్పించి, గద్దించిరిట్లు
చాలులెండోయి! మీ చపటపదాలు
వేలుపుగాణలు విచ్చేసినారు
కొఱమాలు రాగముల్ కూతలు, వెఱ్ఱి
కరము త్రిప్పుడులును, కన్నులార్పుటలు
సొళగింపులు మూతిదాపులు, ఎచ్చి
తాళమ్ము లీవ్రణాశతి బేలుపుచ్చు
టలు, రిత్తరిత్త కేకలతోనె ముక్తి
గలిగెడు నష్టైన కైలాసమందు
సూదిమోపెడు నంతచోటైన దొరకు
నా! దినమున ముక్తులౌ వారికోడ!
నా పండరిని నేర్చినట్టి విద్దెలనుఁ
జూపించి యిచ్చటఁ జొక్కింపుబత్తి
వలదగట్టినయట్లు బయలుసేసినను
మొఱటులై వీరు నమ్మిరయేని! మేము
నెఱివప్పు, మెచ్చంగనేర్తుమే! యిచట
పరికరింపనియట్టివన్నలే! చొప్పు
దప్పన దేశిఛందమ్ములు కర్వుఁ
దొప్పునా! యజ్ఞమయుండు శంకరుఁడు,
మదిగట్టినాము మా మార్గమ్ము విడచి
యొడయుండు, మైలయు మడుగుకోవదలి

భజనపేరిటి వెఱ్ఱిపాటల భక్తి
రుజలకిచ్చోటఁజేరునె గౌరవమ్ము
అనినను పాండురంగాధీనమైన
మనసుతో లోకమ్ము మఱచినయట్టి
నామదేవుండు తన్నామసంకీర్త
నామత్తులైన జనమ్ములుగదల
కుండిన విప్రులు కొఱకొఱలాడి
రండాసుతులు! భక్తి రసికులువోలె
ఎలివిలి నాట్యముల్ సేయుచున్నారు
తలముగా, దిప్పుడుద్ధతి యూరిప్రజలు
వారిపాటలకుబ్బి చేరినారిందు
దారుననెదురింప దక్షులల్ తగ్గు
నని గొణుగుచు, సామమునన - కార్యమ్ము
వనుపడ సాధింపవలెనంచు నెంచి
యో నామదేవుండ! యో జ్ఞానదేవ!
వీనుల విందయ్యెలే! నాగనాథు
నకును మీ పాటలు వికసిల్ల వక్త్ర
మొక తొట్టనానంద, మిదె భాగ్యమనుచు
వెన్నెల కన్నులు విశ్వేశ్వరుండు
గ్రన్నన మీపైపై గాంచుచున్నాడు
మీ నాట్యములకును మీ పాటలకును
నానలు లోఁద్రోపి మేనులు మఱచి
మీవెంటఁ బడినట్టి మావారి వనిత
తీవరమ్ముగ మిమ్ము దిట్టుట మేలా!
కానిందు మీ భాగ్య కాలమ్ము, గాని-
యానిన ప్రేమ సంధ్యాకాలపూజ
సేయించు కోర్కెతోఁ జేరెడు భక్త
లీయుఱు కటమున నిడుముడిఁ బడుదు

లావఱుందికిఁబోయి! యాడుఁడు పాఁడు
డాఎ నాకిఁ బాటలభిమతంబేని
యాపొగింబగునంచు నక్కునంపడుచు
నామదేవునకును నడివఁ జూపంప,
నటులకాకంచు బ్రాహ్మణులకు మ్రొక్కి
యఎనుండి గదలి భక్త్యావేశ యూల
యంపువశ్చాద్భాగ మందునఁజేరి
యింపులేతరువులై యిగిరించినట్లు
శ్రుతితోడఁజేర్చి ప్రస్ఫుటముగా తాళ
గతులు మద్దెలమ్రోత లతులితంబులుగ
నజ్జలు మీరంగ నంఘ్రియుగ్మముల
నజ్జగా గజ్జియల్ హవణిల్లి పలుక
పరిరంభణము సేయుపవిది, శబ్దమ్ము
లఱుదార, మఱపెత్తి, హరిఁగూర్చి పాడ
నా పాటలకు సొక్కి యమ్మొగంబగుచు
పాపావనోదుండు, భవుఁడు సంతోష
పులకితుండై పురే! పురె యంచుఁ బి గడి
తలనూపఁ దొడఁగిన తారుమ్మలించి
యొప్పరికించిన నప్పాఱులకును
తెప్పున విన్పించె నిప్పలుక్కలపుడు
కులహీనులార! ఎచ్చిల మదులార!
మలయుక్త మతులార! మత్స్వరూపులకు
నెగ్గొనరించిన నేటికిపూజ!!
ఎగ్గొల బాటునఁ జేయుచేగాక
కాలుసేతులు గల్గి లీలఁబారాడు
ఫాలాక్షుడే హరిభక్తులటంచుఁ
జెబివి యెఱుంగరో! వజ్జమలలుక
మదివెట్టరో! కండ్లమాంద్యమ్ము గ్రమ్మె

నో! జాతియన్నది యొదలికిలంకె
యో! జడమతులార! యుల్లంపుగుణమొ!!
జనన మైశ్వర్యంబు, ధనమును, విద్య
యనునవహంకారమునకు పాలములు
హరి యటించిన కృతాదురుఁడు సర్వేశు
దరిసింప నర్హులో! దార, ట్టివారు!
కడిదిమచ్చరులార! కానరో! కాఁక
యెదఁదశుద్ధముగాక, బుడిబుడిపూజ
లొనరింప-తిలమాత్ర మున్నదే గుణము!
కనుఁగవవిప్ప చక్కనఁజూడుఁ దతఁడు
నరమాత్రుఁడేయౌనొ! నామదేవుండు
ధరణికిఁ దిగిన యుద్ధవురూపు వాఁడు,
జ్ఞానదేవుండు నిక్కంబుగా విష్ణు
పీనేల తపమునఁ దాను జన్మించె
వీండు! ప్రల్లదులార! భూసురవ్యాజ
ఖండులారా! వారి పాదముల్గడిగి
జలమాని - ప్రార్థించి కాంతులఁజేం
కొలువుండు మీయఘంబులు వీవకున్న
మిమ్ము మీసుతులను మీ బంధుగులను
చిమ్ముటగ్గికి బూది చేయించువనిన
వడవడ వడకుచు తడియారినోట
కడుఁ జీకటులు గ్రమ్మ కన్నులయందుఁ
బదరంగగుండె, లెంపలు వేఁకొనుచు
వదఁడు వదండని పఱుఁగులు పెట్టి
యా నామదేవుని యంఘ్రులు దాకి
జ్ఞానదేవుని పాదకమలమ్ములంటి
యో నామదేవ! భక్త్యున్నతభావ!
జానదేవా! నిరుపానందరూప!

పశువులమైతిమి భ్రమఁ జిక్కితిమి
పశుపతి కోపంబు ప్రళయాగ్ని పోల్కి
మమ్ము ముట్టిన, దింక మమ్ముద్ధరించి
నెమ్మిఁ జూడకయున్న నిల్వ లేమన్న
వారికి వందించి పార్వతీ విభు న
వారిగాఁ బ్రార్థించి బ్రహ్మకులంబు
నిలిచిరి భక్తులు, నింగిపై నుండి
జలజలమని రాలె తెలిపూలవాన,
ఆనాటినుండి భక్తావనపరుఁడు
గాన వినోదుండు కాలకంధరుఁడు
నాగభూషణుఁడైన నాగనాథుండు
తీగె సాఁగఁగ నామదేవుల కీర్తి
యరయఁ బశ్చిమ ముఖుండై నిల్చి భక్త
వరులకంకిలి మాల్చి మెఱయుచున్నాఁడు
మఱికొన్ని దినము లా తరుణేందుధరుని
సరస సంకీర్తనా చారంబు సలిపి
యతుల పశ్చాత్తప్త మతులైన విప్ర
తతులకు జ్ఞాననేత్రమ్ములు దెఱచి
ఆయూరనున్న భక్తార్థుల కదలు
బాయంగ సంసార పారమ్ము జేర్చి
మహిత భాగవతధర్మమ్ము బోధించి
యహాతసంశయమున హితులైనవారి
నీతతర్కమ్మున పశులుగాఁ జేసి
నందప్పునెడ నద్ధభక్తులు సూఁప
నాగనాధునిపాద నలినమ్ములంటి
యాగుణ్బగొనుభక్తి నానతికడఁ
పండరిపురికినై పయనంబుగట్టి
పాండురంగనిఁజూడఁ బడయుదునంచు

నామదేవునిమేము నందనరామ
మామని పొగడు సాంద్రానందపరత
నటు చూచునాస్వామి యిటు పల్కఁదేను
పొటమరింపఁగ వేడ్క బూన్చుకౌగిటను
రంగఁడు నేను పత్రింబు ద్రిప్పనను
పొంగెనో పొలయల్క పోలఁటంచు
నాకపోలముదాకి నన్నేలయించు
నాకప్పులోకమే వైకుంఠమగుచు
తరుగనియట్టి చింతాతంతువులను
పరవశమై మేను పరుగిడుచున్న
నామదేవునిఁజూచి జ్ఞానదేవుండు
యేమోయి! పట్టితివింటితెర్వులను
జింకపైతివి మేము జీర్ణవృద్ధులము
సంకటమౌను మీ సరిగాఁగ నడవ
తొందర లేదులే! తోయజనాథుఁ
డందయుండును నీకునై యగ్రసాచి
మెల్లనఁజనుమని మేలంబులాడు
మల్లెలపూయ కప్పని మోవిపైని
నామదేవుఁడు పాడు నలినాక్షుఁగురిచి
సామోదితములతో సరియైన కవిత
లెండెట్టులుండిన క్రందుగాఁదేనె
జిందుకవిత వాని జీవనంబయ్యె
నా కవితాశాలిశాపని ప్రేమ
పాకవరాశాఘ్న పాండురంగండు,
తెరువులఁ దగిలెడు పురులందు దివ్య
హరినామకీర్తన, లరవిరుల్ చల్లి
యచ్చటచ్చటనున్న యనఘుల - సాత్వి
కచ్చపులను భక్తగణములఁ జూచి

నడువంగ నడువంగఁ బొడకట్టె నెదుట
పడికట్టు ముక్తికి ఎందరీపు ము
పండరీపురములో భాసిల్లు భక్త
మందరీప్రాణమ్ము మహాతగోపురము
పండరిపురమన్న - భక్తులకెల్ల
గండరించిన యట్టి కైవల్యపదము
ఘనులు మహర్షులు కందేర్చికూర్చి
పనివడనిల్పిన భవ్యతపమ్ము—
సనకాదిమునుల వాంఛాభూమి నార
దునిమహాతికి, గొంతుకనివోవుచోటు
సౌనకాయనివలో సప్తర్షివరుల
వైఖరీవాక్స్వర వర్ధితనగము
వాసుదేవుండనువారమ్ము భక్తి
భాసురులకు వెంట బడివచ్చుచోటు
పండరిపురము గన్పడినంత మేన
బొందు మల్లెలుపూచి, పొలపంబు మెఱయు
కనులలో నానంద కమలముల్ విరిఁ
తన ప్రాణనాధునిదరికి నేకించు
వనిత చిత్తములోని, వగలువకంపె
నినుమడిగానయ్యె నెనుననగలు
నామదేవునకు వెన్నఁగదరమాయె!
కామవికార సంకలితచిత్తునకు
జీవేశ్వరులకున్న పావనప్రేమ—
లేవితంబులనెప్పు డిగిరించుననుచు
కరములు ముకుళించి గండముల్ పూచి—
ధరణిపైఁబడి పరాత్పర! నమోవాక
మని సారెసారె సాష్టాంగమ్ముచేసె—
ననిచినప్రేమల నామదేవుండు

కాన, శ్రీపండరీధాముఁడై నట్టి
జ్ఞానైక వనధికి జ్ఞానదేవునకు
తనకన్న వేఱుగా వనజాక్షుఁదలఁప
దనియేమి! లోకశిక్షణకుఁగా, నేమ
మును, నడపుటెగాక మొనయ యాతండు
తనువు భూమినిపోక దండమ్ము వెట్టె—
నిప్పుడు గాదప్పు డిందిరానాధు
తెప్పలుగా హర్షముప్పతిలంగ
దరిసింపవలెనని - కారుణ్యదర్ప
భరితబంభరమల్ల సరసఝుంకార
సారంగరాగమై, సారసారావ
పూరితంబై, సారసౌరభాసార
సారసవిసర కింజల్క కర్దమిత
వారియౌ వర చంద్రభాగలో నాడి
హరికీర్తనము సేయుచాత్మఁ జొక్కుచును
పౌరిగోపురద్వారమునకు వందించి
బలిపీఠమున కర్థిఁ దలవంచి పీల
జలదమ్ము కాలుసేతులు దాల్చినట్లు
కొమరారు ప్రాబల్య కౌనల క్రొత్తావి
గమగమల్ నించు చిక్కని యూర్పులగుచు
అదె వచ్చె నిదెవచ్చె ననుచు తన్గూర్చి
యెదురుతెమ్మెలు సూచు నిందిరారమణు
గని, మూర్ఛవచ్చిన కరణిపై వ్రాల
కమలలో నీరముల్ గార్చుచుఁ బాదు
రంగఁడు, కౌగిట వ్రాలిన వాని
ముంగురుల్ నిమిరి, క్రమ్ము కదుష్ణ బాష్ప
ములు మీటి, కండ్లకన్నులు పేర్చి చూచి
పలుమారు, ఁగౌగిలింతలఁ గరఁగించి

యెన్నండు ననువీడి యెఱుఁగని వాఁడ!
విన్నాళ్ళు లెట్లు వేగించితివోయి!
నీవు లేనిది నాకు నిలుకడలేని
భావమై కన్నులఁ బట్టదు నిదుర
జ్ఞానదేవుల మైత్రి సామాన్యమైన
దా! నీదుభాగ ధేయంబు ఫలంబు!
ననుడును స్వామి! నీ యానతి యంచు
పని వినుకేగాని పవలును రేయి
నీ రూపమే కండ్ల నిలిచిన దోయి!
నీ రూపమయ్యెను నిఖిలంబు జగతి
నీ విరహపుఁ జిచ్చు నిలువున గాల్చ
ప్రోవులై వాగులై పొంగి వచ్చినవి
పదకవితలు, భవద్భక్తి సౌరభము
వెదజల్లు మొల్లలు, విశ్వేశ! కాని
యమృతమ్ము గుడిగట్టినట్లున్న - దుఃఖ
శమమైన నీదు సర్వస్వరూపమ్ము
కనుల ముందుటలేక కలఁగుటలేమి
యని యందు! క్షణమొక్క యగ్నికుండమ్ము
బరతయై నామదేవుఁడు బమ్మరించె
నిడువాలు గన్నుల నీరమ్ము నించి,
నామదేవుని, భక్తి సీమంతినీని
కామకాంతులు కర్వుగట్టిన రూపు
నామదేవుని దివ్యనాదావతారు
నామదేవుని ముక్తి నగరివీక్షింప
మొలక నవ్వు ముత్తెములతోడఁగాని
పలుకులు మురిపింపఁ బలికె విష్ణుండు
నామదేవా! గ్రొత్తవా! మనకున్న
ప్రేమబంధమ్ములు విశ్వ విశ్రుతము

పెడఁబాటు లందున్న కడిఁది ప్రేమమ్ము
లొదగూడియుండిన నుండవునుమ్ము
భక్తిజాల్యమునాకు బహుళమ్ముగాన
భక్తి విరహభావవర్ధితం బగుట,
భ్రమర గీతమ్ములు, రసపరాయణము
అమృతవేణి కలంచి చన్నావొ కావొ!
పరమభక్తులకెట్లు భరమొ మాధవుని
విరహంబు, భక్త విరహంబునట్ల
భగవంతునకు నిచ్చఁబడ్డిన మనసు
మగతఁజిక్కిన నొక్కమాటైన నాడి
యొఱఁగ రుక్మిణితోడ, పెరవరిపలుకొ!
సరసనేయుండె, విచారింపవోయి! —
యనని జ్ఞానదేవుల సఖివీక్షసేఁ
తనపారనవ్వె చిద్ఘనుఁడైనమూర్తి
నామదేవుఁడు భక్తితో మౌళివంచె
నా మధుసూదను నర్ధాంగి, రుక్మి
ణీదేవి, కామాత బోధింపదేని
శ్రీచరణకుఁగల్గునే దయాస్ఫూర్తి!
హరివల్కె నామదేవా! బోయిరమ్ము!
సరసవతంసమ్ము జ్ఞానదేవులకు
దీర్ఘమాతిథ్యమ్ము తెలుపకు నెగులు
దేర్పుము సుతుని ముద్దిడికొమ్ము, తల్లి
పీఁపైనె ప్రాణముల్ నిలిపికొన్నదియు
నాపెనునితముగా నాడుమునలుకు,
ధరణి ప్రేమములు, రిక్తకు రిక్తగావు
బరగు బ్రహ్మానంద పబ్రహ్మచారు
లవిలౌల్యములుగాని యంతకు జీవి
తవి మహాసంస్కార మావహించెదును

పోయిరమ్మంచు విన్నగల వక్షమున
తోయజనాభుఁ దొత్తుగ నొత్తికొనుచు
గళసీమనున్నట్టి తులసికాదామ
మలరుచు నవ్వాని గళమున వేయ
శ్రీ రుక్మిణీదేవి, చిఱునవ్వు లొలయ
వారిజాక్షినిలీలఁ బరికింపుచుండె
వారువోయినతోన వారిజాంబకుఁడు
ధీరమంథరముగాదారతో ననియె
చెలువ! తీర్థమ్ములు సేవించివచ్చె
నలువుగా మనవాఁడు నామదేవుండు
దానికుద్యాపన దీర్పకయున్న
వానియావ్రతము సత్ఫలవంతమగునె!
వాఁడు నిస్స్వుఁడు, వాఁడు బట్టనదేవుఁ
డారకాడకుఁగల్గు యాదవాన్వయుఁడ.
మాకింక తెరువేది మనికి తం బలమె,
మాకన్న పద్దిరా! మాయలవాఁడ!
కల్పకల్పమ్ములు కాపురించినను
సల్పెదు మాపైనె జాజులింక
పెఱవారివిడుతువే! విడిముడిలేని
దొరకయివట్టిన తెఱవలొ మాకు
మాత్రమెక్కడ వచ్చు మణులు ధర్మములు
సాత్రాజితులవేడ సమకూరునేమొ
యని కావికన్నుల నలమంగనగవు
వనజనాభుని పదద్వయమంటి స్వామి!
వింతలాడెదవు నీవితములు జ్ఞాన
వంతులనైనను, భ్రమియింపఁజేయు
సురరాజ్యరమ భవచ్చరణంపుదూళి
సురరాజు నీయింటి పరిచారకుండు

గొడుగు వట్టెడువాఁడు గుహ్యకేశ్వరుఁడు
మృడుఁడు నీమొగసాలఁబడినచారణుఁడు
నీవునిన్నువ్వఁడవౌట నిక్కమేయైన
భావింపనిక భాగ్యవంతులెవ్వారు
మాగువాఅనియోగ మాయావృతుండ
పై గణుతింపంగ నఖిలభూతముల
యంతరాత్మల నిల్చి యఖిలభోగముల
నంతరానుభవంబు సలిపెదుదావ
నీవు నిన్నువ్వండవు నీవయాధ్యుఁడవు
నీవుగానిదియేమి? నిఖిలకర్తుడవు!
కానిమ్ము! నీ కిచ్ఛగలుగుట యేమి!
పూనిక యది దప్పబోవుట యేమి?
యనుడును కన్నుల వల్లార్చి నగవు
మొనవవాతెఅ ముత్తెముల్ పూచి
పండరీశ్వరుఁడనె పడఁతి! యాయుద్ధ
పుండెగా నామదేవుండౌచు వాడమె
వానిమహాత్వంబు వనజాసనాదు
లేనైననెఱుఁగ, నింకేటికివాదు
గగనంబు కడవల గగవమెఱుంగ
దగణితమ్మాత్మ మాయాశక్తినేన
యెఱుఁగమ భక్తిలో నెంతటిబలమొ
యెఱుఁగఁడు భక్తుఁడింకొరులెఱుఁగుదురె!
నిరపేక్షుఁడై - నిత్యనిర్మలుండగుచు
పరమశాంతుండు - నిర్వైరుండునగుచు
సమదర్శమండునై, సతతంబునన్న
తమిమీఱ, నెదలోనఁదాల్చి జీవించు
వానియంఘ్రుల ధూళిబడునన్నయాన
వానిసేవలొనర్చి, బ్రదికెడునాన

యనుసరింతుమవాని! నన్నుహాంబు విద'
కనుగూర్క్కలేక నా మనమునవేఱు
తలఁపులులేక శ్రీ ధామపై కుంర
మలవాని కలుపుల కల్పంబుసాటి,
పరమభక్తులకన్న పండరీశునకుఁ
బరికింప ప్రియమైన వస్తువులేదు
నామదేవుండింతలో మఱివచ్చి
స్వామి చెంతకు భక్తి భరనిత్యశువు
వానివీక్షించి నీవ్రతము ముగించి
పూని యుద్యాపనమ్మునుఁజేయవలదె
ధనములు కొఱయైనఁ దమకున్నకొలఁది
నొనరింపఁదగుఁగాక నొల్లఁటో ధర్మ
మనుటుచితంబె! నీకంత లేవడియె!
కనకని నీమూపుగాచెదు తల్లి!
తమ్మివిహారంపు కొమ్మగాదోయి!
రెమ్మ! పండరిలోన లీలార్థమూర్వి
దిరుగు వేదమ్ములు తరుగనినిష్ఠ
వెలుఁగుగా వహ్నులు ప్రేల్చెడువారు
నాఱుశాస్త్రమ్ముల నాకళించిన గ
భీరబుద్ధులు సోమపీథులు, వాజ
పేయం బొనర్చిన విశ్రుతశ్లోకు
లాయతి బ్రహ్మల నడకించువారు
పరమకర్మ శతపోభర జీర్ణదేహు
లరుదారు మంత్రమయాత్ములు కడిమి
బహుపురశ్చరణ తత్పరులు, స్వధర్మ
నిహితబుద్ధులు ధరణీసురుల్ గలరు
వారి నాహ్వానించి బహుభోజనముల
భూరిదక్షిణలఁ దృప్తులఁజేసి కాక

వ్రతము సఫలమాయె! భక్తుండవోయి!
యితకరిగాఁ దక్కనేలినబంటు
పరమభక్తులకును పాండురంగండు
వేరమాటలేటికి? వీడము నేవత్తు
నీవెంట విప్రుండనై వేదరాసు
లావిప్రవరుల నాహ్వానించుకొఱకు
నని పూని పలికి లీలావతారుండు
క్షణములోఁదానొక్క జగతీసురుండు
గానయి నుదుటిపైఁ గమ్మనితావు
లీను శ్రీగంధముల్ పీనులఁగుండ
లమ్ములు నిడుపుజందెమ్ములు చంద
నమ్ము వక్షమునను సమ్ములయందు,
గళమునఁ దులసి మాలలు వానితోడ
వలముత్యాల సోగలైన గొజ్జగుల
దామముల్ చకచకద్ధవళ చంద్రికల
చేమించు నైదుకచ్చెలకట్టు హాను
యొనపరిజరియిద్ద యుత్తరీయంపు
వనలు పెన్నెఱిగుంపు నెఁసగెడు కప్పు—
కరమునఁ బూవుల సురటి యొప్పార
నిరుకళంబగ నవ్వు - నెఱిముందు నిలిచి
పొందయ్యె వేసమ్ము పోదమేయన్న
కందమ్ములానంద తుందిలమ్ములుగఁ
బొదగని నామదేవుం డాన యన్న
పడఁబారి వచ్చెను భక్తచయమ్ము
భవునంశభవుఁడు నివృత్తి దేవుండు
తపులలాటాక్షమ్ము దాచినవాఁడు
వనజాసనుండు సోపాన దేవుండు
తమపునొక్కమొగంబు దాల్చినవాఁడు

యోగ మాయాంశతో సర్వరంజకుఁడగు
త్యాగైకసన్నిధి ముక్తాబాయి చాంగ
దేవుండు యోగసం దీక్ష బుద్ధి
భావకుండా వర్య భాగవతుండు
హరదేశవాద్వైతి నరహరిభక్తుఁ
డరిదిమానిస్సైన యాకూర్మదాసు
కుమ్మరి బగుతుండు గోరా మనస్వ
క్రమ్మిన యర్మిలి రాకాభిదుండు
పరమవిశ్వాసమ్ము నరసింహ మేధ
మెఱయు భక్తుఁడు చొకామేళ పంచముఁడు
అంబుజోదరుని ప్రేయసి జనాబాయి
నంబి జగన్మిత్రనాగ నాథుండు
లలిత ప్రసూన మాలా సేవతోన
జలజాక్షు సేవిన సావంతమాలి
మఱియుఁ దక్కిన భక్తులరిది శ్రీధరుఁడు
పరగున విప్ర వేషము గట్టెనసుచుఁ,
జేరిన తనవారిఁ జెంతకుఁ బిలిచి
వారివారికిఁదగు భంగి లాలించి
తాను భూమీసురుండైన కారణము
ప్రాణప్రియులు వారి కాహరి దెల్పె
అపుడు నివృత్తిదేవాదులౌ పెద్ద
లవరాజితుని వెంట నవరంజి పడగ
లను బూనినడువంగ నమఁగులౌ భక్తు
లను పరింపఁగ కీర్తనానందవశులు
నామదేవుఁడునట్ట నడుమ శ్రీధామ
నామామృతము బంచ, నలుగడలందు
పొంగె నాయుత్సవం, బాగతదేవ
తాగణ వ్యాకులి తాంబరం బగుచు

పాఱుఁడై వడచెడు పాండురంగండు
వాడిక ప్రతి గృహంతిఁజేగఁటోయి
తిలవంచి భక్తి సంకలితుఁడై యెల్లి
ఫలితావతారుండు పండరీశ్వరుని
సన్నిధిలో నుండు సంతర్పణమ్ము
మన్నించి వమ్ము - భామా పుత్ర మిత్ర
సహితంబుగావ ్చ సన్నిధిపేఁ
బహుమతి పేయంగవలె నంచుఁ బలుకు
 వారణమే మన్న, గాదిలి తనకు
నారాయణు నిరెంక నామదేవుండు
తీర్థయాత్రలుపేఁ తిరిగి వచ్చుటను
సార్థకమ్ముగ వ్రతా చరణముద్యాప
నము సేయనెంచితి మమరులు మీరు
వము గృహార్థులపేఁ మమపుడం చనును
ప్రధితాను భావుండు పండరీశ్వరుఁడు
క్రతురూపులగు విప్రగణము వీక్షించి
తనపేరనంతుండు తాను విప్రుండ
ననె, జాతి ధర్మ పేలాజీవ వృత్తి
యారీతి విప్రుల నెల్లరఁ బిలిచి
వారిజాక్షుఁడు - భక్తవంశ వర్ధనుఁడు
కోపెలఁజేరి యా కొంటిరి మీర
లావసథములకు నఱుగుండటంచు
సెలవిచ్చి, వప్పుడుఁజెలువకు విప్ర
కులములతోనన్న పలుకులు చెప్పె
నామదేవుని యింట నామసంకీర్త
నామోదములు గుప్పుమనె నాటికేయి
కిలకిలనాతె దిక్కులఁ దెల్విపేర
పులుగులు, నుడికేనియల వింద పేసె,

ముత్తెఱంగులఁగూసె మత్తకుక్కుటము
ఎత్తిన మెడలతో పీండ్లపైనుండి
మలయ మారుతములు మానిసీ గంధ
కలపులు ఎంచించె దాక్షిణ్యవృత్తి
కుటుముల నున్న ప్రావిరులఁజ్జగించి
కిరదర్పణములలో కాలివాతెఎల
మొలకఎందోయి తెంవులఁ జూచికొనుచు
కుఱుఁలువోయిరి క్రొత్త కోడండ్రు,
విరిసిన నెత్తమ్మి తెలువల చుట్టు
తిరిగి యళుల్వింత యొఱవులు సూపె
పరమ రసికుఁడైన పండరీశ్వరుఁడు
తిఱుగనితమి భోజతనయ వాకట్టి
కురుకొత్తిగించుచుఁ, గొనరి చుంబించి
విరవాది పూసెజ్జ విడలేక విడిచె,
లోకబాంధవుఁడు త్రిలోకనేత్రంబు
కోకముత్సంధాయి గొజ్జగుల్ జల్లె
గగనమాణిక్యమ్ము నిగమభూరుహము
జగదగదంకార వరణప్రచారి
నామదేవాదులు నారాయణునకుఁ
బ్రేమంపుఁ జుట్టముల్ పీమలవిందు
పేయురాగములతో చెలువుఁదాళముల,
తో, యతులదుక చేతోహారులగుచు
పదకవిత్వమ్ములు పాడుచున్నారు
పదనెక్కగోపురద్వారమ్మునందు
నింతలో నర్చకు లెలమినేతెంచి
యంతర్ముఖులు భక్తులందఱుకెఱఁగి
తలపులు దెఱచిన మొలకనవ్వులను
జిలుకుచూపులఁ గటాక్షించె శ్రీధరుఁడు,

తలయంటె నామదేవులకు జవ్వాది
గలిపిన నూనెతోఁగలికి రుక్మిణియు,
సత్యభామాదేవి జలములువోసె
సత్యన్నతము తపంబగునిదియనుచు
నారతుల్వట్టి రజ్జాస్యలు దక్కు-
వార, లాపండరీశ్వరుఁగూర్మిసతులు
పురుషోత్తముఁడు స్వయమ్ముగ వస్త్రమాల్య
పరికరములనిచ్చె - భక్తశేఖరున
కీ నామదేవున కెవ్వరీడంచు
మౌనులు, సురలు వేమారుఁ గీర్తింప
పాండురంగని పాదభజనలో భక్త
మండలియుండంగ మధ్యాహ్నమయ్యె!
వచ్చిరివిప్రులు పందలు వేలు
మచ్చిక భుజియింప మాకబ్బ నాల్క-
ద్రుప్పుదుల్లెదువంచు దోరతై యాన
విప్పగిల్లినబొట్ట లప్పళించుచును,
అలోన బ్రాహ్మణుండై యున్న చక్రి
పాలమ్ముపంచి తత్పాదముల్పట్టి
జలములఁగడిగి యమ్ములఁ దడియొత్తి
తెలిచి, బంతులుగాఁగఁ దీర్చించి రుక్మి
ణీదేవి వీక్షింప - నిడుదఁగన్నులను
బ్రోదిగా వప్పులు పువుబోడి ముత్తె
ములద్రుగ్గుదీర్చిన నెలవులయందు
తలిమముల్ మోదాచ్ఛదములు వేయించి
యాఁకరందు వడ్డన కింతులటన్న
వికచాంబురుహనేత్రవీక్షణతోన
నచ్చరలెల్లరు, నాపాల కడలి
వచ్చిన బాంధవ్య బంధంబు గుఱిచి

పోలె సాక్షణమున నాలోక జాల
జాలి కమ్మల విప్రచయము బాలించి
వెలయు మధ్యమలోక లలనల కరణి
చెలువ నవ్వులతోడ సాక్షాత్కరించి
జలజవాసిని తలంపులతోన తెట్టు
వలుగాగ బెరిగిన బహుపదార్థములు
వడ్డింపఁదొడఁగిరి వాఙకోరస్థ
లోడ్డిన మృదుగతులొయ్యారములుగ,
పునుఁగుఁదావుల యన్నములు నూఱుగాయ,
లనువైన పచ్చళ్లు, లంబళుల్ చారు
పులుసులు గమగమల్ వలచు క్రొన్నెయి
బలవ వంకలు గట్ట ప్రతివారి ముందు
సరిపెలు గారెలు వపుగులు, లడ్లు
కరిజికాయలు దొడ్డ ఖండమండెగలు
కుడుములు పూర్ణపు కుడుము, ఆడ్డెనలు
మడిగొను నప్పాలు పోడి బెల్లమందు
బొరటిన యవుగులు పరమాన్నములును
పరిపరి విధముల భక్ష్యసంతతులు
నోడికఁపుఁగూరలు, నొఱపు పప్పులును
గడు మధురమ్ము చొక్కమ్మైన పెరుగు
వారి కటాక్షముల్ వారివ యమృత
ధారలు మందాక్ష దంతుర మంద
హాసముల్ వల్గునృత్యత్కుదా భోగ
మాఎర దర్పముల్ మాంసల జఘన
మండల జల్పాక మణిమేఖలా ప్ర
చండ విభ్రమములు సాభోగ కటివి
తర్దికల్ గమచు, చి, త్తజ శరాసార
మర్దిత హృదయులై మఱచి నేత్రమ్ము

లాభోవఁ ద్రావుచు నా కంఠ పూర్తి
సాపడ విప్రులు పారెసారెకును
వనజదళాక్షుండు బ్రతివారిఁజేరి
మనమున కించిన మధుర భోజ్యములు
పరితృప్తిగాఁదిని, కరుణింప వలయు
శరణంటిమని యుప చారముల్వలుకు
నావరాత్పరునకు నాజ్ఞానమూర్తి
కపాటులకు నెక్కుడెక్కుడి సాటి!
లోక శిక్షార్థమై యాకమలాక్షుఁ
దీక్షై వదుల నటి యించుచేగాక
భూసురులుత్తరా పోశనం బంది
యాసనంబులువిడ, వంఘ్రులు గడిగి
తజ్జలమ్ములు శిరస్థ్సలమువఁజల్లె
వజ్జల నిలుచున్న - భక్తులందఱకు
హరి, పురుషోత్తముండా సలిలములు
శిరమునఁదాల్చె నుద్వరవోవసురలు
చందనమును పూలు సరస తాంబూల
మందర కొసఁగి మంత్రాక్షతలిచ్చి
నామదేవాదులతో ముందు నిలిచి
యామధు సూదనుండౌ దలవంచి
వారు దీవించిన వరమ భాగ్యమ్ము
మీరరుదెంచుట మిక్కిలి వెలిగె
నామదేవుని పుట్టు వమి వదద్వ
యామృతసేవచే నంచు వగ్గించి
భూరి దక్షిణలచేఁ బొందించి తృప్తి
వారట విశ్రమింపఁగ నామదేవ
సోపాన దేవ, పీసోబా నివర్తు
లాపుణ్యులైన గోరాది కుంభారు

లాహొరామీరాను లంత్యజార్ భక్తి
వాచవిగ్రోలిన వనితలై పట్టి
యూజనాబాయి మున్నుగువారు దమకు
పాఠమైనట్టుగా సరసిజనేత్రు
కెలనఁ గూర్చుండిన శ్రీగండ్ల నగవు
వెలఁది వెన్నెలఁగాయ వేల్పుటచ్చరలు
వడ్డింప పరమూర్తి పండరీనాథుఁ
డడ్డపాళలుగాఁగ నఖిలలోకములు
రమతోడఁ గ్రీడించు రాంక్యమూర్తి
ప్రమదముప్పొత్తుగా భక్తులనోట
నిడుఁదన యెంగిలి గుడుచు నుచ్ఛిష్ట
మొదగూడెనేఁడు మహోత్సవంబనుచు
 నామదేవా! భక్తినందనారామ!
నామదేవా! రచనా సార్వభౌమ!
యేది! నీనోటిలో నిడుకొన్న కబళ
మాదరమార నాకం దివ్వవోయి
జ్ఞానదేవా! నీకు నాకును భేద
మేనాడులేదు యేదీ నీదు కబళ
మారగించెద నధ్వరాగ్నిహుతంబు
పారమితమ్మువ పాద్రవ్యమట్టు
లోయి! నివర్తివాథ! యూరకుంటి
వా! యిదె! కొమ్మోయి' యన్నంబు పేల్మి
వలకాడవేమి తుంభార! గైకొమ్ము
వలదోయిఁ గ్రుచ్చిన భక్ష్యంబు దీని
నన్న చౌకా మేళ! యెన్నకున్నావు?
తిన్నదందిమ్ము సంతృప్తిగాఁ గుడుతు
నోఁప జనాబాయి! మూఁపన ముత్య
మైంగ్గుతోడుత నట్లుంటివేమొ?

కెంపుల పలుగాటు లింపైన ఎదుట
నంపవే! ఘటియింతు నాకలిగొంటి
ననిసారె బలుకుచు నారగించుచును
మునివంటఁ గొటికిన భోజ్యముల్ భక్త
కులముల కిడుచు పెక్కువల నవ్వుచును
జలజాక్షుడుండిన చావకూడైన
యావిందుఁజూచి బ్రాహ్మణులు, కట్టెట్టి
గావించి కన్నులు కటకటం పడుచు
మాదిగ యొకఁడు కుమ్మరియొక్క డొక్క
డేదికులమొ చెప్పగాదనువాఁడు
పరువెత్తి వచ్చిన పడతి యొకర్తు
పరువు పీడిన, వీరి భక్తులటంచు
వారి యెంగిలిదామ, వారు తనెంగి
లారగించుచుఁ గులాచారముల్ గూలఁ
ద్రోసెనా, రేటి విప్రుఁడు వీఁడు, నిగ్గు
దీసిన యట్టి మాదింగుడుగాక
వీని మాటలు నమ్మి వేద గంధిలము
లైన మాకులముల నాలి బుచ్చితిమి
చవియైన తిండి యాశలు చూపి, కులము
లవియించి, మాతెల్వి లాలంబుపేసె
వీడు దుర్మార్గుండు వీని గృహంబు
కూడు, వీడిచ్చిన మాడలు కలుష
ములు, పాప దైవంబు నిలిచి మాపాల
నిలువున గూల్చె నన్నిష్ట లన్నియును
పేరవంతుండంచుఁ బెద్దగాఁ బనవి
మేరమానిసి పోలె మెలమెల్ల డాసి
మాకొంపలను గూల్చె మాయలపుట్ట
యీ కర్మలముపోవనేది తెర్వంచు

తిపలోనఁ దాము విశ్రమించుచున్న
గమలోదరుఁడు వారికై వడి జూచి
తన్మయంబుల నున్న తలఁపులూహించి
చిన్మయుండానంద శిఖర స్థితుండు
విమల భక్తులదైన పెద్దఱికమ్ము
తమిదీరఁ జాటంగఁ దామగాఁ బూని
చేసిన తెఱఁగొట చిఱునవ్వు పెదవి
కోపలఁ దొలుక విప్రులఁ జేరిపలికె
దాసుని యెడ నేమి తప్పు దోచినదొ?
భూసుర వరులకు, పుల్ల పద్మముల
వలెఁగలకలలాడు వదన బింబములు
జిలుగు నవ్వులనేది చిన్నవోయినవి!
అనుమానమేల మాయందు! లాతులమె
వనుకంగ! మీలోని వారమే కాక!
మనసులో నున్నది మాటతోఁ జెప్ప
మనుపుడమ్మ మీ మన్ననల్ గురిం
యను హరి వాక్యంబు లాలించి యాదు
కొననేమి యున్నది? కులమున కెల్ల
గద్దరి గొంటివి! కద్దా! విప్రుండు
పద్దుగా శూద్రుల పంక్తి భుజించు
టలు, వారి యెంగిలి కలయుచు గుడుచు
టలు తన యుచ్ఛిష్టములు వారి కొసఁగు
టలు చాపకూడయ్యె తలపంగ విందు,
తెలవారినంత కుండలు గొట్టుకొనుచు
బ్రదుకునీ కుమ్మరి పరమ భక్తుండె!
పదరినంతనె వెర్రి పాటలు ఎగ్గు
దొఱఁగి, యాడిన యంత, తొట్రిల్లి కన్ను
లఱమూసు వంతన యయ్యెనా, నామ

దేవుండు శుకునితో దీక్షైన వాడు!
శావరంబున వాఁడు గఱచిన కూటి
వందివ్వ గుడిచితి వా చౌకామీఁకుఁ
డెందలివాఁడొ గాఁడీ యూరి వాడె!
కడజాతి కొయ్య వీక్షణమునవైన
వడిగఁ దానము సేయవ త్తివాఁడద్ది
రా! వాని యెంగిలి? నీ వాయి డెూచి
పావన మనిదింటి నీవ ర్తనములు
పాఱులవే? నీవు బ్రాహ్మణుం డనుచు
నేరిమి మాటాడి - నీ యింట మమ్ము
గుడిఎంచి, మానిష్ఠ గూల్చితి వేల?
యెడిగట్టి తీయఘంబడుగక సేయ
నీరీతి జూచిన నీకులంబేమొ?
యారని యరగలి యైయున్నదోయి!
పలికెదు శాస్త్రార్థ వాఎతంబుగను
నలిపెదు సేవలా చార పూతముగ
నిన్నియుండియు నీకు నియమంబు లేక
యున్నట్టి దాన నాయున్న వన్నియును
వెలిబిడిలో సేయు వేల్మిగావయ్యె,
కలిమిగలిగినంతఁగావలమూని
యిచ్చవచ్చినయట్లు వచ్చిగాఁదిరుగ
మెచ్చు నా ధర్మంబు! మీదదైవంబు!
వేదానుసరణంబు విప్రధర్మంబు
కాదందువో! మరి - కల్లలే యౌనొ
ప్రామినుకులు సెప్పు వర్ణధర్మమ్ము
లామేర నడపుట యదిగాదొ తగవు!
అనుడు నప్పరమేశుఁడంకించి శిరము
కనులార్చి, వాకిఁగరములు మొగిచి

గాంచె నో విప్రవరులార! ధర్మ
దూషితులార! మీ బుద్ధుల తప్ప
దలఁతురే! యొక్కొక్కింతులే వేద
ముల నాకళించిన యట్టివారమును
వీల్ల చెప్పగ వేదశాస్త్రం బర్థ
ముల్లంతమ్ముగా నొవరించుటందు
బుద్ధుల పెడత్రోవఁ బొరలుచేగాక!
ఎద్దంబుగా మీరు చెప్పిన ధర్మ
మఱియు ధర్మంబె కాదన్నచెవ్వారు
మదిఁ గెంచిచూడ సామాన్య విశేష
ధర్మంబులని రెంట తప్పకగలిగె
మర్మజ్ఞుఁడైన యామ్నాయపూరుషుఁడు
సామాన్యధర్మంబు సామాన్యులందుఁ
దామాన్యమౌను శ్రద్ధాగుంభితమ్ము
మరి విశేషమ్ము ధర్మము విశిష్ట
నరులందుఁజెల్లు నిబ్బరముగాఁజూడ
వెలయు సంస్కారమ్ము భేదకధర్మ
మెలమి వీఁడు విశిష్టుఁడితఁడు సామాన్యుఁ
డని నిర్ణయించుట కా నిర్ణయమ్ము
వినికియు జదువును, వృద్ధోపసేవ
నమ్ము, తపోబుద్ధి నెమ్మది శుద్ధి
నెమ్మి సాత్త్వికవర్తనమ్మునఁగలుగు
వలఁతు లొనర్తురు వలవనిభంగి
పలుకుదు రొరులహంభావదూషితులు—
నామదేవుఁడు భక్తిసీమ సామాన్య
గామతినెంచుట కడిదిపాపంబు
కులము దేహమునకుఁ గుణహీనుఁడైన
జలజాక్షు భక్తుండు, కులమునమేటి

యహరహమాత్మనిధ్యాన ప్రీత్యంత
నిహితచిత్తుఁడు శాంతపీరధి నామ
దేవుఁడే హీనుండుగావుటయేని
యీ వసుమతి పూజ్యులింక నెవ్వారు?
వైష్ణవాగ్రణి, భక్తివాల్లభ్యనుతుఁడు
ముష్టద్విషయ శిరోమోటనవృత్తి
సహసంక్తికినివాఁడు సరిపోవదేని
యిహమున సరిపోవుటింక నెవ్వాడు?
వనజాక్షు భక్తులవాఁ మీ కెఱుఁగ
నమవౌనె? దెలిపెద నాలకింపుండు
అధమకుర్కుర సలలాశియౌగాక
మధువైరి భక్తుండు మతి భక్తిలేని
విప్రునికన్నను వేయిరెట్లధికుఁ
డప్రియంబైన నియ్యది మౌనిమతము,
పరమభక్తులయందు వాత్సల్యభరము
పురుషోత్తముని పూజఁబూర్ణమౌరతియు
నొరులొనర్చెడు పూజ నొనరుముచ్చటయు
దరధరుకొఱకునై దంభ, రాహిత్య
మా హరికథలయం దత్యంతరక్తి
శ్రీహరిపేరితో చెలరేగి మేన
మొలకలై నిలిచిన పులకచయంబు,
వలువుగానిచ్చలు నామజపంబు
కామసంకలితమ్ముగాని సద్భక్తి
యీమాడ్కి నెనిమిది హితపద్ధతులను
నెగడెడుమ్లేచ్ఛుఁడే యగుగాక! వాఁడు
జగతీసురునికంటె సర్వథాఘనుఁడు,
వాఁడు మౌనీంద్రుండు, వాఁడు పండితుఁడు
వాఁడు శ్రీమంతుండు వాఁడు సన్యాస

ఉచ్ఛిష్టమను నంట నొప్పయేటించి
మచ్చనీచములు దామున్నదేయాత్మ!
కపిలంబునందున సాక్ష్యుఁడై నిలిచి
సుఖదుఃఖములకెందు సోగియకయున్న
వాఁడొక్కఁడేగాక - వందఱు గలరొ?
వాఁడ బాధ్యుఁడు ద్వంద్వభావసంపత్తి
ఆత్మ యుచ్ఛిష్టంబు నాత్మయేడన్న
దాత్మ విదులు మీరలాశంకమేల
భిన్న భిన్న శరీర వేషమ్ముతోన
భిన్నమౌనేయాత్మ! పెదకొయ్యలార!
సరసులు నదులును జలధులు భిన్న
సరణినుండిన దాన జలము భిన్నంబె!
ఊరూర నొక సూర్యుఁడుద్భవించునను
సూరులు పలుపురే! సూరులు మీకుఁ
దెలిసినదేగద! తెలియని భంగి
కులగర్వమునఁజిక్కి కొల్లలాడెదరు
వినయవిద్యాశీల విత్తముండైన
ఘనవిప్రునందున కరియందు గోవు
నందు - కుక్కురమందు నధమచండాలు
నందు భేదంబెంచ నట్టిడుల్ పండి
తులు, మీరలా పండితులరొ? సైతండి
తులొ! నేనవాక్రువ్వ వలయునే చెపుడ!
నేదాన భేదమ్ము లెంచక సర్వ
సాధువులై యున్న సమదృష్టపరులు
సమదర్శనముగానఁ జర్చింపనాత్మ
సమరనిచ్ఛలు వార, లాత్మ సంస్థితులు
ఈ పుట్టువున యంద, సద్గుణుల్ నాక
భూపట్టభద్రులు బొమ్మంచుశ్రుతులు

నఱుకుట తెలియదో! కులహీనుఁడంచు
పలుమేఁ నామదేవుని పల్కినట్టి
యవఁడులు మీరలయ్యాత్మ సంస్థితులో?
యవగుణుల్ మీరలనాత్మ భాషితులో!
అనిపల్క హరిజూచి యాలంబుపేఁ
వినుఁడంచు చదువులు వెలిఁ బెట్టెదవు
మేముగూడను గొన్ని మేర ధర్మములు
నీమాడ్కి నాచరింప నేర్తుమునెమ్మ
శాస్త్ర మన్నదిలోకచక్షువు జీర్ణ
వస్త్రమ్మువలెదాని వదలంగ దగునె!
విధి నిషేధంబులు వింగడించినది
సదమల శాస్త్రమా చక్కటిఁబోని
కామకారునకు సుఖంబె భాగ్యంబు,
ప్రాముమ లందిన పరగతిమేడ!
కావున శాస్త్రంబు గణచి – తద్భావ
భావుకుండయి వృద్ధపథసమ్మతముగ
నడువంగవలెగాక తొడిబడి నేను
నుడివినదే మేల్మి నడయను వాని
ననుసరించునె లోకమంధమైనట్లు
మణిఁబెంకు బొచ్చెయున్మాడ్కి ధర్మంబు
దూషించి పలికితి, వాసుదేవుండె
పోషకుండోయి! తత్ప్రోతధర్మమున
కదికానిదంచన నా హరిగూడ
మడిదప్పెనని యన్నమాడ్కి యోగాదో!
తర్కింపనదిగాదో! దైవమాషణము!
శర్కరిలమ్ము వాచాప్రౌఢియేల,
హీనకులుండైన యీ నామదేవుఁ
డూనిన సద్భక్తి నొక్క విశిష్టుఁ

ద దువు, మాకెట్టు లప్రమాణమ్ము
నందుగొందుల వెంట పండరికాఁగ
ఎదిరేటి వాఁడెల్ల భక్తుఁడే యగుచు
మదిసంచుఁ జుట్టి సామాన్య కృత్యమ్ము
నింక శాస్త్రమ్మేల! యెవఁడాచరించు
జంత కొక్కొక్కఁడే, శవకుండ ననఁడా!
కర్మానుబంధ సంచలితుండుగాని
శర్మమయుఁడు ఫణిశాయి యేసుమ్ము
తాప్రధమాచార్యుఁడీ ప్రశస్తమ్ము
దీప్రధర్మమున కి తిరుగఁజూడ
నాతనికిని ధర్మ మర్థి మన్నించు
సేఁత కర్తము లోక శిక్షణార్థంబు
గావున యుచ్ఛిష్ట కలమ్మువోవ
నావిష్కృతమ్ముగాన, నసు ధర్మమ్ము
పంచగవ్యము నీవు పట్టెడు వఱకు
త్రుంచంగనేరమీ తొదయంచుఁ బలుక
కడగండ్ల జిఱునవ్వ తొడవుగా నడిచె
నడువులఁ దలఁపుల కడమైన వెలుఁగు
తానిందు, మీకోర్కె గాదనఁగలనె!
ప్రాణసములు నాకు భవ్య భూసురులు
యెల్లి గ్రహింతు మీ యుల్లంబు లలరి
ఎల్లవితములఁగాఁ బంచగవ్యంబు
తమరెల్ల నేటివితము.గానె రేపు
మముఁగృపఁ జూచి సమ్మందిరంబుననె
యాతిధ్యమహము పేయఁగవలె నంచు
నా తలంపును మెచ్చి యట్లకా కంచు
దీవెనలిచ్చి భూదేవులు పోవ—
పావనరూపుండు పండరీనాథు

డాదరంబున భక్తులందఱఁ జూచి
వేదముల్ చదివియు వేదార్థ మనన
చేయక, కులకృత చక్కణ గర్వ
మే యెడబాయక యెవ్వరినైన
దూలనాఁడుచు బుద్ధి దూలి యాకాలు
పాలగొట్టెలుగాఁగ బడలి చిక్కెదరు
పరిమళ ద్రవ్యముల్ భరియించు పశువు
పరిమళం బెఱుఁగునే? - పాఱుఁడై పుట్టి
మంత్రముల్ మోచిన మాత్ర నీజన్మ
తంత్రమ్ము దప్పెడు దారిగన్పడునె!
వెలివెలి చదువుల వేదపూరుషుఁడు—
తెలుపునేమర్మంబు దేవపుంగవుఁడు!
భాగవతోచ్ఛిష్ట వరమోత్సవమ్ము
యాగయోగవ్రతా ద్యఖిలసత్పుణ్య
ఫలము తత్ఫలముల బలిమిచేగాదె
బలకొని, యిటు వెల్గు పండరీశ్వరుఁడు!—
పావలేటికి! చేపు పాఱుల కెల్ల
జ్ఞాననేత్రం బిచ్చి సాక్షాత్కరించి
భక్తుల మహామహుఁ బడగెత్తఁబోదు
నత్యంత మాశ్చర్య మందంగ సురలు
పొందు రంగండన్న పారాడుదైవ
మొందేల! మాట లీయుర్వరయందు
బొందవన్నలార! యెప్పుడు నీదవోలె
మందుదు మీవెంట నొవ్వరికింప
కని పల్కి, భక్తి వీరాగ్రణుల్ వాని
యమమతి గొని కాళ్ళ కౌదలల్వంచి
పేరు రమ్మున నెద చేరిచి, గంధ
సార శీతల పరిష్వంగంబు నంది

యుచికి పట్టుల నేగి, యుల్లంఘిలంబు
వనజాతనేత్రుని భావించి కొనుచు
నాలుగుల్లు ఁ నా హరిలీల లెన్ని
యాలోల ఋతులకు, వర్తిలోఁ బలుకు
చంతంత బాడుచు పతిలోక పత్తి
నాంతర్ముఖుడై మోదమందుచునుండ,
నామదేవుని యింట నాట్యమ్ములాడె
పామ్రుశుత్యుక్తి భాషాదేవి ప్రాకృ
తావతారం బూని యడుగడ్గునందు,
శ్రీనామ నెమ్మేను చెమరించుచుండ,
పద కవితారస ప్లావితుల్ మౌను
లది తపం బనిచేరి యంకించుచుండ
మురవైరి మేని కస్తూరివోని తమము
హరిదంతరంబుల నల నల్లవిరిసె
కడలి కన్నియ వాలుగండ్ల చిర్నగవు
తొడరెనోయన, దెల్పు దోచె నల్గడల
శ్రీరంగపతి తులసీ మాల్యగంధ
పూరమ్మువలె, వాయువులఁదోచెఁదాని
పూకక్రతాయాక వోలరాగమ్ము
బాతి తూర్పున నేచెఁబాటల కాంతి
హరి దర్శనంబున వలరెడు భక్త
వరులమోములు వోలె వనజముల్ విరిసె
గడువేడ్కఁ గెందమ్మిఁ దొరటి చుంబించి
సడియుచు నెలుగించె పొక్కి తుమ్మెదలు
దివసవారణ రాజదేహ మాత్రాము
పవిత్రుభా పద్మకోశైన్యస్పృక్తిఁదోచె,
పాండురంగ ద్వారభరిత సద్భక్త
మండలీ కీర్తనా మధురిమల్ చెలఁగె

ద్వారముల్ వెలచిన పండరీశ్వరుఁడు
ధీరవార్షుక మేఘ దీప్తతనుండు
లలితేంద్ర చాపలీలాహారి ఎంఛ
వలయి నర్తన కళా భ్రుకుటులో కుండు
కామాభవర్షి, గుంజామాలికాఽభి
రామ చూడాపాశ రాజత్యమూర్తి
కమలాలయా నేత్ర కజ్జలా కల్ప
రమణీయ బింబాధర స్ఫురద్రూప
మకర కుండల విభానికర చంద్రశీత
విశదగండస్థలీ విస్మేరవర్షి
త్రికమ్ర కిటీరరా రాజత్కరద్వ
యశివార్థ చంద్ర విశ్వావ సుందరుఁడు,
కమలాసనాది వీక్ష పుష్పపుంజ
'మసీయ శ్రుతి శిరం కరపాద తలుఁడు
కొలువివ్వ నానాఁడ తొలినాడు వోలె
తలమొలఁ జూడక దండడిఁబాటి
పరమ భక్తులు నేత్ర పాత్రముల్ నిండ
పరమేశ్వరుని రూపు పానంబుసేయ

రావోయి! నావదేవా! వెలుఁగులకు
తావలంబగు నేటి భావాఽభిరామ
నాటకంబున కీవె నాయకాగ్రణివి
చాటున నున్నావె? సావంత మాలి!
కనుఎంపరా కండ్ల కలువలు దీఱ
వనధి గంభీర! నివర్తి నాధుండ!
యొకరేయి గడచె నిన్నారయ భావించి
మొకమైనఁ జూఎంపవకట! యిదేమి?
ఓయి! సోపాన దేవా యత్యమృతము
గా, యశస్వి! నిగ్గుగాఁ బల్కరాదో!

జ్ఞానదీపా! వేద వర్త్మాను వర్తి
కానిధీ! నాపైని కనము గొన్నావా!
నరహరి! రేయి యెవ్వరిఁ గొల్చితోయి!
గిరిశునో! నన్నో! క్రిక్కిరిసిన భక్తి
కడజాతివాడ! చొక్కామేళ! పాణు
లడిగిన నేజాతి యందువా! యేమొ!
యేకుంద మంచిదో! యేది దూష్యంబొ!!
నీకుఁ దెల్లంబొయి! నిజము కుంభార!
ఆడుగులో నడుగుగా నడచెదవేమొ!
యడుగుదానా! జనా! శ్రోత్రవలపా!
ఏమమ్మ! సక్కుబాయి! రేయి యెల్ల
మామిడి మనమంత మఱలింప వైతి
వనియిట్లు భక్తుల కాదర శీత
లవిభ్రుత దృష్టుల్లాసంబు గూర్చి
ముచ్చటించుచు నుండ, మొగసాలయందు,
వెచ్చెర విప్రులు జేరినిల్చినను
కమగిటినంతలోనన విప్రవేష
మొనరంగ నచ్చిన వనజోదరుండు
వారిదాయఁగ వచ్చి పరునకు వచ్చు
తీరున, కౌతుకా ధీన మానసులు
చేరిన నడువు నీక్షించి, చిర్నగవు
పారాడఁ బెదవిపై, పాలమ్మునందు
గిరపుటమ్మొదిగించి కడువడి మ్రొక్కి
హరి సర్వధర్మ రహస్య రత్నాబ్ధి
పాణులతోఁ జంద్ర భాగకు నేగి
సారస కింజల్క సమ్మర్దితమ్ము
వారి మునింగి, సర్వోపనిబర్హ
ద్వారవతీ గుంభితాఽబ్ధి ధామందు

తనసేవన యఘమ్ము దలఁగించు కొఱకు
రణదఘ నిచయ భారపరాస్తమతులు,
కర్మబంధితులు దుర్గర్వితుల్ జన్మ
మర్మాఽవిదులు, కామ మాంసలితాశ
యులు, ముధావేదార్థ కలన వ్యగ్రు
లలరి భూసురులు పెల్లఱచి సంకల్ప
మును జెప్ప తలవంచి ముగ్ధుండువోలె
వనజోదరుఁడు గొనె పంచ గవ్యంబు
నిఖిలాఽత్మ యాజికి, నిఖిల ప్రమాణ
శిఖరాఽవిదితగుణ శీలికి, మాన
మేది! యవజ్ఞతానేది! యభీష్ట
మేది! దూష్యంబేది, ధృతగర్వు, లవని
సురులు తమకు దృప్తిబొరయుట కొఱకు
బొరవడిరే కాని - పుణ్య దూషితులు
హరి పురుషోత్తముండంతట, నవని
సురులతో గూడ భాసుర నవార్థముగ
భాసించు చెడనెడ నీషద్వికాస
భూషిత నేత్రాంతముగ నవ్వులాడు
చలరి, భక్తులు ముందు నమృత సంపేక
ములు పేయ, తంబూర లెలుగెత్తి పాడ
ప్రతి పదమ్మున యందు ప్రత్యగ్రపులక
తతిఁదాల్చి, పసుపతి తత్తఱంపడఁగ
నవిదిత రూపులై యశ్రంబు వందు
తెవగట్టుకొని నిల్వ - దేవతల్ మునులు
పసిడి గోపురముల పవలు, మిన్నలమి
యనలు గొన్నట్టి దేవాఽవ సథమ్ము
జేరి, కూర్చున్నంతలో, రత్నమాలి
సిరపూవులఁ బొత్తుగూరు మయూఖ

మాలికల్ బఱప దిఙ్మండలం బందు
దా లీల గగన మధ్యంబున నిలువ,
బంతులు దీర్చి రంభా గండపాళి
వంతుకువచ్చు రంభా పత్రములను
శాల్యన్నములువెట్ట సద్యోఘృతంపు
కుల్యలతోఁదాటు కుచలికు చమల
దుడుకిళ్ళతోడ చేతో జాత దిండి
మనతీర్థ్య కంకణ మధుర నాదముల
పలుకు, పొగడపు టంభ్రముల జతుద్రవము
మలవుల, మెట్టదామరల స్పృష్టంప,
తడి నవ్వులను పేల్చు తరుణులు తేనె
మడుపుల వడ్డింప పుడమి వేల్పులు
గళదఘ్నముగఁదిని కరములు గడుగ
జలజోదరుఁడు, దక్షిణలఁ దృప్తపఱచి
మఱల నెప్పటి యట్ల పరమ భాగవతు
లిఱువంక గూర్చుండ - నిచ్చలోఁ గరగి
వారియుచ్ఛిష్టంబు లారగించుచును
వారికిఁ దనచేత వక్త్రదష్టంబు
గుడుపుచు, టక్కరి కొనరు చూపులను
నడదివియలు వోలె నలుగడల్ బఱప
తిలకింప, విప్రులు కలుషింప వదన
ములు, గుసగుసవోయి పొగులుచు కడకు
తెగియాంచి యేమోయి! దిమ్మరి! నీకు
నగవు పాలయ్యె నామ్నాయ ధర్మంబు
పంచగవ్య మ్ముగ్రోలి, వంచించి మమ్ము
ముంచి, యదే పని మొదలు పెట్టితివి'
యనుడుము, కిలకిల యై మొగంబెల్ల
ప్రణత త్రయీ మూర్తి వలికె శ్రీధాముఁ

డున్మాదులార! మీకున్నదేగాని
చిన్మయమూర్తికిఁ జేరువే కపటు!
ధరణి గోరూపంబు ధరియించి యెవని
చరణపీఠేజ సంస్పర్శంబు కొఱకు
చిదిమిడి పడునో! యాకడలేని వెలుఁగు!
కడు కొని నిలిచె చక్కఁగఁజూడుఁ డనిన
నావాక్య బలమేమొ! యందఱి మదుల
నావటిల్లగ భక్తి యావైష్ణవుఁ జూడ
దరిసెనం బిచ్చె, వేదాంత వేద్యుండు
బరమసూరులు గొల్చు పండరీశ్వరుఁడు
క్రందైన యట్టి వైరాగ్య సుఖమ్మొ!
ముందట నిలిచిన ముఖ్యనవద్య
యపురాణ సారమో! యని ఋషి మౌని
విపుల గీతానంద వినుత సౌభాగ్య
మో! సప్తకోటి మహోన్నత మంత్ర
పాఠ తానుష్ఠాన వాల్లభ్యభరమొ!
మేనంది నిలుచుని ధ్యాన రసమ్మొ!
ఆనిగమముల పుణ్యము మూర్తమైన
బోలుపో! యానామదేవుని ప్రేమభక్తి
కలవడ సంగముల్ మొలిచిన వితమొ!
యన, ముందు నిలిచిన యాపరమాత్మ
గనుగొననేరక కకుభంబులెల్ల
నొక్కటై వెలుగుఁగాఁ బిక్కటిల్లినను
దిక్కుదోపక భయా దీన మానసులు
వడవడ వడకుచుఁ దడఁబడ నుడులు
పుడమి వ్రేల్చులు కండ్లఁ దొరిబడు బాష్ప
ములను సబ్రహ్మణ్యము పఠించి - వేద
సలఁ గ్రుంగి, ముందట, నారాయణంబు

నా రుణంబు వంచి యటుపై నృసింహ
దారకమ్ము నృసింహ తాపనీయమ్ము
రామతాపని, షడర్ణకము మహో
సామజ వారి, కలిసంతారణమ్ము
మొదలు గాగల మంత్రముల నుచ్చరించి
పదములంటిన నాపన్న శరణ్యుఁ
డా రూపమున విడి యంతలో విప్రుఁ
డై రదచ్ఛద హాసభాసితుఁడు
తోచిన, వేదవిద్యాసంచిత గర్వ
శోచనీయులు మహా శుష్క నిష్ఠావి
రూపిత హృదయులు తాపంబు నొంది
మా పాపములు వోవు మార్గ మింకేమి!
ఆత్మస్వరూపుని నఖిలదర్శిని చి
దాత్ముని సామాన్యుఁడంచు భావించి,
తారసిడి వెర్రిగా దూషించి పొగరు
తోరపు ప్రాయశ్చిత్తమునకు దార్చితిమి
యనుచుఁ బశ్చాత్తాపమున గ్రుంగు పాఱు
లను గూర్చి కేశవుండను కందఁబలికె
నో విప్రవరులార! యోపదాచార
భావితులార! మీ పాపంబు దొలఁగె
మనసు పశ్చాత్తాపమును బొందు శతవ
ఘన పాపములనైన కనటులనైనఁ
దొలఁగింపఁ జాలిన తోరంపు మందు
నొలయు పశ్చాత్తాప మొక్కటే గాదె!
యని యాడి నామదేవుని జీరి ప్రేమ
దనుపార వీక్షించి తలఁబుడుకుచును
ఓయి నాప్రాణంబ యోయి నిర్వాణ
దాయి దయావేశ! యోయి భక్త్యార్ద్ర

హృదయ! యనారత హృత్పీఠ సంస్థ
తదర రథాంగ ముద్రా భద్రమూర్తి!
కవితా వసంత! కైతవజన్మ! జగతి
నివతిళింపఁగ భక్త హృదయ సౌరభము
వినయసుందరుఁడవై, విప్రులపాద
వనజంబులకు మ్రొక్కుమని యానవెట్టి
యామాటతో నతండవని సాష్టాంగ
మై మోకరిలిన, యాదివిభుండు
ధరణీ సురులఁబల్కె దయబెట్టవలయు
తిరముగానీ నామదేవునిపైని
వీఁడు నా సేవధి వీఁడునా యుసురు,
వీఁడు సద్భక్తికి వీఁ డుద్ధవుండు
వరముండు భక్తి కింకరుఁ డన్నమాట
యెఱుఁగరో! కాక, మీ రెల్ల వేదముల
తొలియాకు గాదొ! యావలాకు, వేదముల
మలచిన సారంబు మనసులఁ బట్టి
యలవోక లోకంబు నందుఁ జరించు
కులపావనులు భక్తి కలితులులేక
పరమేశ్వరుఁడె లేఁడు బ్రాహ్మణులార!
ధరణి యీ భక్తుల చరణ ముద్రికలు
తనువందు సోకిన తావులనెల్ల
కనులార్చి, పులకలఁగ రఁగుచునుండు
భక్తుఁడే జాతిలోఁ బ్రభవింపనేమి
వ్యక్తంబుగా వాడు వాసుదేవుండు
పంకమ్ములోనన పద్మమ్ము పుట్టు
కొంక పుఁబట్టు దా పురుగులఁ బుట్టు
గులకరాలను రత్నములు ప్రభవించు
చిలిప యీగలను దీపులదేనె దేఁటు

గుల్లలో జన్మించు గొప్ప ముత్తెమ్ము
ఎల్లిమై జన్మించు పేర్మి జవ్వాది
కులగర్వ మునద్రుంచి వెలివెలి నిష్ఠ
నలి..న యది గజ స్నానంబుగాక
యెఱుకకు మార్గంబె! యెఱుకలోఁగాక
పెఱత్రోవలను జన్మ మరణముల్ దెగునె!
ఆటు పూడు డెఱుకయే యాకారమైన
పటు బుద్ధియతఁడు సోపాన దేవుండు
వానిప్రక్కనమన్న వాఁడు నివర్తి
జ్ఞాన మార్గము వాని కాలిపెండెరము,
జ్ఞానదేవుఁడు వీఁడు శర్వాది ఘనుల
గావని యెఱుకకు ఖనియైనవాఁడు
ఈ జగన్మిత్రుండు పూజనీయుండు
రాజయోగాంబుధి రవకుందిలుండు
సావంతుఁ డున్నాఁడు, సావంతుఁ డనఁగ
నాపై జయంతమ్ము భావవాంతుఁడు,
కులము మాదిగగాని గుణములజాడ
కలిపావనుండు చొకా మేళుఁడతఁడు
వీఁడు గోరా భక్త విమత సత్కీర్తి
యాదుడు వీనింట నహరహంబేను
పరమ భక్తులు వీరు పండరీశ్వరుఁడు
వరవుఁడు వీరికి వలచున వీరి
చరణరేణువులకై శిరమున బూన్ప
యరయంగ నుచ్ఛిష్ట మనుట యేపాటి
బగుతులదొనఁగెమ్న పాపంబునకున
మిగిలిన పాపంబు మేదిని లేదు
వారునేనొట తత్పరిత వంబన్న
వారి జాతిని నన్నుఁబరిభవించుటయె

యను హరి వచనముల్ విని విప్రవరులు
కనులలో బాష్పముల్ గార మాదోసఁగు
మన్నింపవయ్య! రమానాథ! వేద
వన్నముల్ మోఁచి మెన్నగార్దభము
పరకు మోఁచినయట్లు, జల్పజీవులము
పురుషోత్తమా! వేద పురుషుండుగూడ
పరిభూతుఁడయ్యెమావదనముల్ పెంది
పరమాణు వాదిగా బ్రహ్మ పర్యంత
మరయ సర్వమ్ము మాయామయం బనుచు
పరమాత్ముఁడొకఁడు దప్పక నిత్యుఁడంచు
కలిగిన యీ సృష్టి కనుగల్గి చూడ
పలురూపములనున్న బ్రహ్మంబటంచు
నెన్నిచెప్పును వేదమన్ని టోవిడిచి
యున్నత కులగర్వ మొకటఁ బట్టితిమి,
స్వామి! నిర్హేతుక జాయమానంబు
మామైల దొలఁచె - నీ మహాత్మ్యమను కంప
జ్ఞానదీపం బిచ్చినావు భాగవత
మానసములు దూల మా చేసినట్టి
యవినయములు ముక్తికయ్యె మార్గమ్ము
లవునవు! దము రాచనట్టి వారలకె
తావుల నొసఁగుఁ జందనపుఁ గాష్ఠమ్ము
లీ విమలాత్మల కీర్ష్యలు లేవు,
తాపముల్లేవు చిదానందు నిమ్న
మాపాల గలిగెడు మాదిక్కుగావించి
రీభక్త సంతతి కెన్నఁడే గాని
క్షోభంబు గలిగించు కొఁదయఁటట్లు
నీ నామ నిష్ఠలో నిలువెల్లఁ గరగి
మానసమ్ములు, తక్కు, మఱచెడునట్లు

సంస్కారమ్ముల నర్చ భాసముల
ఎన్నో! పీయాసె, జవకట్టి నట్లు
కులగర్వమును బుద్ధిఁ బోలఁబ మా యొక్క
మలఁచు మాయల తెర్పి వ పని యట్లు
శరణాగతియె మాకు ఎంపున్న పగుచు
మొఱకు ధర్మపు తర్కములఁ లోగనట్లు
భక్తి అన్నంతనే - వారి పాదములు
భక్తితో సేవింప నమకట్టునట్లు
మము గటాక్షింపుము - మన్నించి -యంచు
దమతలల్వంచిన ధరణి దేవులకు
దామోదరుండనె ధన్యులై తిరి మ
దాఱత తమము నేఁదత్త మిల్లి
జ్ఞానదేవునిఁజేరి - సంతత సేవ
బూని - యా మహాసీయు పూర్ణకటాక్ష
మునకుఁ బాత్రులరైన మొనయిన మాయ
తనుదాన విరిఁ - చిత్తముల నారూపు
హత్తి సారూప్యంబు నందంగవచ్చు
యుక్తెరువునఁ దక్క నీఁక లే దటంచు
జ్ఞానదేవుఁడు కరా బ్జమ్ములమోడ్చి
తాను వందించె - వేదాంత వేద్యునకు
కడగంటి చూపులు కడల రత్నంపు
నడదీపములుగాఁగ నారాయణుండు
మఱియొకసారి యా ధరణీ సురులను
బరికించి ఒఱునవ్వు పెఱలను దేల్చి
కనుమఱుఁగైన - చొక్కంబైన భక్తి
తనువుల మనములఁ దట్టాడు చుండ
జ్ఞానదేవుని పాదకమల రజంబు
బూని శిరమ్ములఁ బొరలాడువార

లా మహనీయుని యంఘ్రులు, బాష్ప
దామంబులను జేసి తడిపెడువారు
లామూర్తి కన్నుల నద్దె నెక్కొల్పి
తామేది యెఱుఁగక తనిసెడువారు
నై విప్రులెల్లరు నతనితోఁ బాటు
నావసథములకు నరిగిరి భక్తు
లాపాండురంగని యడుగుల కెఱఁగి
తీపైన తత్కీర్తిఁ దివిరి పాడుచును
గృహముఁ జేరిన నిందిరా జాని
ముహూర్దగతములైన మొలకనవ్వులను
నామదేవునిఁ జేరి, ప్రేమ సౌరభపి
ధామృదులముగాఁ దనిముద్దువెట్టి
యిఁకఁబోయి రమ్మని యింటి కనుప,
వికచ తామరసాక్షి విశ్వైకమాత।
మెచ్చి యాలింప రుక్మిణి, నామదేవు
నచ్చంపు కీర్తిగా నంకింపుచుండె
కడచె దినమ్ములు, కమ్మకస్తూరి
వడువున గుమ్మగాఁ గడలకుఁ బ్రాకె
నామదేవుని కీర్తి నానాట వాని
ప్రామినికుల బోని - పదకవితాప్ర
వాహమ్ము లింటింట వర్రుగాఁ బాతె
శ్రీహరి ధ్యాన సుశ్రీకు, లాత్మాను
సంధానమతు, లజ్ఞానము రాఁదొడగిరి,
బంధముల్ దొలఁచిన బాంధవుల్ పాండు
రంగ సంకీర్తన శ్రవణ తత్పరత
తొంగలించంగ భక్తులు వానిదరికి,
నేమియున్నది వాని! కామధుమధన
నామమొక్కటిదప్ప నామదేవునకు!

నాయె సర్వము దీర్చు నవనిధుల
మొదలఁగై కొనఁ జేయు మొదలిదైవంబు
ప్రతివాసరంబొక్క పండుగయయ్యె
ప్రతిలిప్త రచనాధురా గంగయయ్యె
నిటలాండ సుందర కటలాంఛితపవి
కటహస్తు సర్వలోకైక ప్రశస్తు
పాండురంగని భావభక్తిచే గెలిచి
యందనిల్వఁగఁ జేపట్టి కుంభారుఁ
డొకనాఁడు భక్తులకు ల్లంబు దనియ
వికసంప పున్నెంబు విందుపేయంగఁ
దలఁచి ఎ వినయంబు దలకొనఁ బిలువ
నేఁ మినా సజ్జను లియ్యకొనంగ
నామదేవుండు ఎఁడరినిభావాఽ
రామమైనట్టి యర్చావతారం బె
పాండురంగండన్న భావంబువూని
యందవదలిరాని యట్టివాఁ డగుట
గోరా యచటికేగి కూర్మితోఁ బిలువఁ
బోరాడి భావించి, యూరకా వరుని
యెదబాటునకు నుల్కి యెట్టను బలుక
నొడబడకుండిన నదివె రంగండు
నామదేవా! భక్తిసీమ! కుంభారుఁ
ప్రేమంబుఁ జెల్లింపఁ బ్రియము మా మదికిఁ
బొమ్ము! రావచ్చును లెమ్ము! శీఘ్రముగ
కమ్మని పిదేఎ కవితా ప్రసంగ
ములఁ గళఁ గూర్పుము, మొనసు భక్తులకు
నెలవోలు నీవులేనిది - భక్త బృంద
మదియేమి సొబగు! నాయన! హారవల్లి
మదికించునే! మధ్యమణిలేని దేని?

తెమ్మన్న కనుల నీరమ్మునై యెడఁద
నుమ్మలి కిమ్ములై యున్న సద్భక్తిఁ
గౌగిటఁ దనిసి చొక్కపునవ్వు నవ్వి
నాఁగనంపనఁ బోయె శాంతిఁ దొలంగి,
పరమపూరుషుఁడున్న పండరీపురికి
తరదోకి యనుపల్లె తుటఁగటనుండు
నచ్చోట కుంభారు నావాన మగట
నచ్చలంబునఁజేరి రఖిల భక్తులను
హరిహరాద్వయ వాది వరహరి భక్త
దరిది తెల్పికి నెల్లయైన వీసోబ
వేల్పులు వొగరు నివృత్తి నాథుండు
జల్పచపేటంబు జ్ఞాన బోధుండు
పరమశాంతుండు సోపానదేవుండు
నరరూపమౌ తెల్వి నాగనాథుండు
అతిశయౌ యోగమాయాంశంబు యోగి
తతి తలపూవు, ముక్తాబాయి, మాలి
కాపేవతో లోకకాంతు మెప్పించి
భావంబునేలిన సావంతమాలి
క్రొత్తడితనపు సఖూబాయి వలపు
దత్తయౌ చిత్తమ్ము తోయజాక్షునకు
పావడమిచ్చి తన్మోహ బంధనపు
తావుల నిలువెల్ల తనివినయట్టి
దానముత్తెంబు జనాబాయి, భక్తి
పేనైన యాచారశాలీశుండు తెల్వి
కదలియైనట్టి రాకా సజ్జముండు
పుడమి జన్మముగొన్న పుణ్యుఁడుద్ధవుఁడు
పండరీనాథ పద్మపతి సర్వస్వ
దండమాయని భక్తుఁ డఖిలేశ్వరునకు

నామదేవుఁడు, రమానాథ నామాంకి
రామనంతతవృత్తి నామదేవుండు
మఱియుఁ దక్కిన భక్త వరులెల్లఁగూడి
నరస జోదరు గూర్చి చర్చ సల్పుచును
తమ తమ యనుభవ తతిఁజెప్పుచును, ని
గమనమ్ము, నామదేవమధుర కవిత
లను జొక్కి, భాష్పమాలా రమణీయ
తనువులతోడ నంతంతఁ బొర్లుచును,
ఒక్కరి చేతుల నొక్కరుఁబూని
చిక్కని గతుల రాసంబులాడుచును
పరమేశ్వరునిగూర్చి పాడుచు నవ్వ
చరయుచు లేదని యలతలంబడుచు
నొరంతప్రొద్దు భక్త్యున్మాదమందఁ
దారుచు జన్మసార్థకముగాఁ గడప
యాపైని భుజియించి యలవోక, కాను
శ్రీ పునిలీలఁ జర్చించుచున్నంత
జ్ఞానదేవుఁడు రమానాథుని పాటి,
యానవంబున నాయనఁదివాసంబు
ప్రక్కనమున్న కుంభారు వీక్షించి,
యిక్కరణి వచించె, నెలమి గుల్కంగ
ఓయి! కుంభార! నీ వుద్దించువాఁడ
వాయబ్జభవునకు నతఁడు ఘటమ్ము
లమరించుఁ బంచభూతముల సాయమున
వమరింతువీవునేకైక మృత్సాహ్య
మున, నసువులులేని బొచ్చంబె కాక
పనటాసమునకు నీకును భేదమేమి
వరుసగాఁగూర్చుండి రరుదైన భక్తు
లరస యాఘటములయందు నవక్వ

ఘటమేదొ! చెప్పుము, కచ్చితంబుగను
కటకటంపడకు, నిక్కంబున కెవరి
భయమేమి యనుడు కుంభారుండు నుదుట
కయిగవపేర్చి నిక్కంబు పల్కుటకు
వెఱవ జెందుటగాదు ధరణి సంసార
సరణికి సరిపోవు సామాన్యఘటము
తారతమ్యము చెప్ప నేరుదుగాని
నేరుచునే? భక్త నికరంబు వాఁ
నిదమిత్థమనితెల్ప, నీలెంకయైన
సదమల జ్ఞాన విశ్రాణన కల్ప
కము జ్ఞానదేవులు మము గోరిరట్టె
క్రమమౌనె! ముందువెక్కలుసూడఁ,బాండు
రంగని యానకు ప్రతిగల్గనైన
నంగవింపఁగఁ జెల్లునా! మీదుముదల
ననుచు కుంభారుండు నా భక్తగణము
పనుపడఁదనతట్టు పలకచేఁగొట్టు
చునుఁ బోయిపోయి నెక్కొనిన పుల్కలను
తనవును మఱచి శ్రీధామ నామాను
సంధానమునమున్న సాత్త్వికు జన్మ
బంధారిగుని, తట్టు పలకచేఁ గొట్టి
నామదేవుని నిది నాకుఁ జూడంగ
స్వామి! యిన్నిటిలో, నపక్వఘటంబు
గాఁదోచెనని తెల్చి కడగి చెప్పనను
బోధస్వరూపుండు, ముక్తి శృంగాట
కము, జ్ఞానదేవుండు కలకల నవ్వి
ప్రమదంబుగలిగె కుంభార! నిక్కంబు
పలికితి, నీ యున్నవానిలో నిదియె
పలువాదులేల! యపక్వమౌ ఘటమ

టంచు వెందియున్నప్పు, వాయున్న భక్త
నంచయమతనిని పై పై యటంచు
కరమురదట్టై వెక్కసముగా నవ్వి
ఆలుకంటఁ జూచుచు నా నామదేవు
నంతము క్తాబాయి యవిరళమోగ
తంతన్యమానరు క్తతి కమనీయ
చక్షుః పరిష్కార నరగునలేచి
పక్షంబుసేఁ కుంభారుని, మేలు!
మేలు! నిక్కంబుగాఁ దేలిచితో యు!
నీలాగు చెప్పంగ నెవ్వారునేర
రీనామ దేవుండు, సూనాస్త్ర జనకి
మానిత రాజాస్య మధువెల్లఁ దాన
గ్రోలిన యటులెంతో! నీలిగి నడుమ
నాలింపఁగా నింద రతని నిజమ్ము
నేటికి బయలయ్యె నీరజేక్షణుఁడు
నీటు పాటలతోన - నియమింపఁబడునో!
యనుచుఁ జెలఁగి నవ్వ నక్కడి భక్తు
లనయంబువగిరి - శయంబులు దట్టి
ధరణి సర్వంబు నీశ్వర విభూతిగను
దరిఎంచి, ప్రాణి మాత్రమునకు దొనఁగు
నాచరింపని యట్టి యనఘులు కరుణ
కాచార్య లౌభక్తు లావైష్ణవోత్త
ముడు, నామదేవుని యెడఁదకు నెగులు
బొడమింపఁ జేతురే! పూర్ణాను కంప
వాని వాతమ్మును భావించి, లేని
దైవ నేరము, బూని యనుటయేగాక,
యీ పరిహాసకం బెదగ్రుమ్ము వాడి
తూపుగా, నిట్టూర్పు దొంతరల్ మలయ

కమల పీఠము గ్రమ్మ గంపింపఁ దనువు
మనసెల్ల వడియలై మానాథు దరికి
పడఁబాఱి నామదేవుఁడు సెకలొలుకు
నిడుదలౌ నూర్పులై నిటలంబునందు
గ్రమ్మిన చెమటలై కాయమందెల్లఁ
బిమ్మ పవణకులై పండరినాథు
పాదద్వయంబులఁబడి లేవకున్న
నాదావతారుండు నారాయణుండు
పరమర్షి యజ్ఞవ పాగంధిలమ్ము
పరశివాఽఽత్యంతిక భావ మహమ్ము
ఘోషనారీ నేత్రకోణ భాషావి
శేష తాత్పర్యమ్ము శ్రీరమ్యమైన
పెదవిపైఁ జిఱునవ్వు ప్రదులంగ, ముక్తి
మదవతీ మేఖలా మాణిక్య కాంతి
నాయనా! నామదేవా! యేల యిట్లు
పాయఁబాఱఁగ నోర్పువనటఁ జిక్కెదవు!
నావంటి దైవంబు నీ వెన్నుగావ
సేవగ నీకింత యిడుగడ గూర్చె!
చెప్పరా! నా తండ్రి! దెప్పరమైన
నొప్పరి కింపక నూర్తు నీవగపు!
వనుదుమ, పరులైన నలమటం బేల!
దినదినంబున బడు తీరులే గాదె!
లౌకిక మాయా ప్రలాపముల్ మదికిఁ
దాకునె! నీపాద తాత్పర్యమతికి!
షీవంక వారుగా నెగడుచు నెఱిక
క్రోవలు దఱచిన దొడ్డవారలుగ
యశము చేకొన్న భక్తాగ్రణుల్ మనసు
కఁగాటు పఱచినఁ గలఁగుట గాఁక

యనుచు గుంభారు గృహం బందుభక్త
గణము బరీక్షింపఁగా జ్ఞానదేవు
డడిగినవిధము నయ్యాజ్ఞ బాలింప
నౌడిగట్టి కుమ్మరి యొక్కొక్కరుని, బ
రీక్షించి గుణముల నెన్ని చెప్పుచు, న
రకితుండగు దన్పరీక్షించి యిదియ
యన్ని ఘటంబుల పవరి పక్వంబు
నన్నట్టి జాడయు, నాపైని జ్ఞాన
దేవుండు నవ్వివ రీతియు భక్త
లావరుసన చేతులల్లార్చి గేలి
కొట్టినవడు, వాడ కూతురు, నాన
తట్టు పడంగ ముక్తాబాయిలేచి
పలికిన దరుసులు భక్త బృందమ్ము
తలలార్చి, యంకించి, పలిపిన గేలి
పూనగ్రుచ్చిన రీతి, పొనఁగంగ దెల్పి
మానరంబుగ నేర్వ మదు మదహంత
యతనిలేపఁగనెత్తి యొౌదలఁబడికి
చతుర భాషలను హాసంబు పుట్టించి
మించు నర్మిలిఁ గౌగిలించి క్రాగ్గమల
యంచులతోఁ గటాక్షించి యిట్లనియె,
యున్నట్టి నత్యంబు నొప్పుగాఁ బలికె
నన్నకంబేమి! కుంభార భక్తుండు
జ్ఞానదేవుఁడు దయాకంఠి! నేరంబు
లావంగ నతఁడేమియలఁతులవాఁడె!
కైవల్యవల్లి ముక్తాబాయి కంటు
లావెలంది వఎంచు తావుల మన్నె!
తక్క భాగవతులు, తారు పూతాత్మ
లెక్కటి భక్తి నాకెక్కినవారు

జగమఖిలమ్ము నీశ్వర విభూతిగను
దగఁజూచి మానమ్ము దెగఁజూచి, యెల్ల
ప్రాణుల సుఖమునే వాంఛించువారు!
దీనదయాపరుల్ దేవ సన్నిభులు,
వారి బుద్ధులయందుఁ బంక లేశమ్ము
దూఱునే! సూర్యుని ద్రోవఁదప్పినను
వారు నిన్నవమాన పఱతురే! ఘాతము
గోరి సేసిన యట్టి కుఱుసేఁతగాని
నామదేవా! భక్తిలో మేటివైతి
నామాటకేమి! సదాచార్యసేవ
లేనిది గలుగదు, దానెంతవడిన
జ్ఞానమ్ము, దాని పౌష్కల్యమ్ము లేక
ధారా ప్రవాహ సంస్కార కల్పితము
తీఱదు సుమ్ము! సంసారంపుఁ దగులు
మొదలును తుదలేని - పుట్టువుల్ చావు
లదయంబులివి సుడు, లందు దప్పంచు,
మరకాఁడు గురువను నౌకాఁ దొకండె
యరఁ సదాచార్య నా రహస్యంబు
దెలియంగ వల నీవు వెలితి లేకుండ
తలకొని నిత్య సేవలగురుఁ దన్పి
యీ కొఱ దీర్చుట కీ భక్తగణము
నీకుఁ గల్పించె నీ నెగుల ని యన్న
నామదేవుఁడు వల్కె నా స్వామి! పరుల
చే, మక్కు హృదయమ్ము చేరంగ చెంత
నీవును వారికే నెరవుగా నాడ
నావిధి కేమని - దేవురించెదను!
కావి త్రవ్వఁగఁ దోవఁబడి పట్టులయ్యె
నావిరి బూతముల్ పండరీనాథ!

జ్ఞానదేవాదులకైన వేరైతి
మానాథ! నీకునుఁ గావట్టి వాఁడ
నైతినో! యింక నా కార్యు లెవ్వారు
చేతమ్ము వదదేర్ప శీతల ఫణితి!
నని విలపించిన, నా నామదేవు
తనుగవ దుడిచి శ్రీకాంతుండు పలికె
నాలింపవోయి! పన్నపగత కాంతి
బాలిశుండవు పోలె భాషింపఁ దగదు,
పూవునకును, దాని తావికి భేద
మేవిధి లేనట్టులించుక లేదు.
మనలోన నెడము, ముమ్మాటికి నిజము
మననరి! నీవేల మల్లడి గొనెదు!
కాని, సదాచార్య కరుణచేఁ గలుగు
జ్ఞానమ్ము నేనివ్వఁజాలను సుమ్ము,
పాండురంగఁడు నాకు స్వాధీన మింక
నొండుగురుండేటి కొప్పదటంచు
నలఁతిగాఁ జూడకు, మాచార్య సేవ
ఫలియించునే లనుభవమాత్ర వేద్య
మదియెల్ల యొఱకల కవ్వలిగట్టు,
పదనైన బంగారు పన్నాలో తత్త
మయ్యును, వెలిగార మంటించకున్న
నెయ్యెడఁ గడగని, యీడుగా నీవు
నాకెంత చాతుఁడవై నడచుచున్న
చేకూర దాత్మకు జీవన, మతుల
గురుసేవ లేక - సద్గురుఁడు బ్రహ్మంబు
గురుఁడు త్రిమూర్తులకును తొలి వేల్పు
దైవంబు గోపింప, దయగల్గు గురుఁడు
దైవకోపంబును దప్పింపఁ జాలు,

గురుఁడు కోఎంచిన హరి హరాదులును
గురుదేవుఁ గాదని కొనియాడ లేరు
గురుసేవయే భువి నరిది తపంబు
గురుసేవ ముక్తికి గురుతైన దారి
రవివంశ మందు శ్రీరాముఁడ నగుచు
నవతరించిన యప్పు, డవ్వశిష్ఠులకు,
యదువంశమందుఁ గృష్ణావతారమున
నదమల గుణులైన సాందీపనులకు,
నేసేవ సేయుట యెఱుఁగవే! దాన
నే సముపాస్యత లెసఁగెను నాకు
సంసార బంధ సంసక్తియుఁ గర్మ
సంసరణం బనీశ్వరునకు లేవు—
గాన సద్గురు సేవ - జ్ఞాన స్వరూప
మైనట్టి నాకు ననావశ్యకంబు
ధరణిఁబెద్దలు చేవు తెరువులఁ దక్క-
నరులు వర్తింతు, రీన్యాయంబుఁ దలఁచి
నళినాక్షి లోక శిక్షార్థమై, సద్గు
రుల సేవ, మాయను దొలఁచునంజనము
జ్ఞాన దేవాదులఖండమౌ జ్ఞాన
మూనుట, గురుసేవ నొనరించు కతన-
వదిలేని నాఁడు మోక్షార్థ్యంద వగుట
బధిరుండు వినుట - సద్భక్తి కాసార!
యీ పాట లీ యాట లెన్నియుండినను
నోపవు నిర్వాణ మురవుగ నివ్వ
వాలింపు పలుకు, సదాచార్యుఁ జేరి
పాలింపు కైవల్య భవ్యసుఖంబు
నన, నామదేవుఁ డట్లనియె గోవిందా!
తమధన వైభవ దర్పాంధులైన

పురుషులుగాక యీ పుడమిపై జ్ఞాన
భరితులు సద్గురు వరులు పుట్టుదురె!
పొనఁగఁగుంపటియందు బూదిదగాక
య సదృశంబై నట్టి యగ్నంబు గలుగు
నే! యట్టి సద్గురు లెవ్వరో! వారి
నేయుపాయంబున నే జేరవలెనొ!
కృపని చ్ఛగించి యీవే యానతిమ్ము
కపటంబు లేక, నిక్కము చెప్పు హితుఁడ
నీవె కాకెవ్వర లింక నాకన్న
నావన జోదరుండనియె భక్తునకు
వినవోయి! 'ఖేచోట' యను నొక్కపురుష
దనుపమ జ్ఞాన దుగ్ధాబ్ధి! యీ యూర
నాగనాథస్వామి, నా జను శివుని
యాగార మందుండు నది యూరిటయల
ఘముఁడు! రహస్య వర్తనుఁ డాత, ఁడేల
ముములకుఁగీర్తి భూజనులకుఁ గాక!
కైవల్య మతని చెంగట దాఁ వాని
సేవించి పొందు మాశీస్సిద్ధి యనిన
నామదేవుఁడు రమానాథుని చరణ
పీఠ, నొదల వంచి చిత్తమ్ము గ్రుమ్ము
నెడబాటు నెగులు, దానింటికి వచ్చి
బుదుతని లాలించి పొలఁతి భూషించి –
తల్లినిఁదేర్చి శ్రీధాముని యాన
వల్లనఁ దెలిఁప తానామె నొప్పించి
మఱునాఁడు శ్రీరంగఁ డెతిఁగించినట్టి
తెఱువున బట్టి తత్పురి దాటి నడచి
యొరంత వోయిన, నొక జీర్ణమైన
గొరిక కోవెల గనుఁగొంప నందుఁ

కోలుఁబోరి చూడఁ గ్రిక్కిరిసిన తమము
నెలసిన యొక మూల నిదురించుచుండె
శతవృద్ధుఁ డొక్కండు జడలైన కురులు
పతిత ధూళీ ధురాపహములు గాగ
నెమ్ము తేర్పడిన యమ్ముతో, వెలుఁగుఁ
జిమ్మెడు పెడఁద ఫాలమ్ముతో మేన
నిలువని యట్టి ప్రాణముతో భంగ
ములంచేని సంద్రమ్ము పురషోత్తముండు
ఆజీర్ణ దశమి నిజాంఘ్రులు చెంతఁ
దేజరిల్లెడు చంద్ర దీప్త కిరీటు
కడుపూతమైన లింగమ్ముపై దాచి
యొడలెఱుంగని నిద్రనున్న వీక్షించి
నామదేవుఁడు నాగనాథునిపైన
నీ మంచు సేఁతలి దెక్కడి నీతి!
యాజడ ప్రాయుండు - వాత గురుండంచు
నీడఁగఁ బంపెఁ దానెన్ని కేశవుఁడు
కానిమ్ము! చూచెదఁగా కంచు నోర్మి
బూని యోయయ్య యో పుణ్యాత్మకుండ!
యిదియేమి నిద్దుర! యీశ్వరుపైనె
పదములు జాచి, భూ భాగమ్ము లేదె!
కనుదెర్వుమంచు, బిగ్గరగాఁగ - కర్ణ
మున నోరు పెట్టియార్చినఁ గొంతపడికి
నతఁడు గన్గవవిప్పి యల్లనవ్వి
ప్రతిలేని భక్తుండ! బాగాయెనోయి!
యూరెల్లవదలి యెవ్వరు మాదరికి
రారంచు నీ పాడు ప్రహారిలోఁ గునుక
నిచ్చటికిని వచ్చి రచ్చ చేసెదవు
కచ్చగట్టినయట్లుఁ గావంగ నీతి

మేలువాడా! వయసు దూలి బలమ్ము
మాలి కాటికిఁబోవ వేళయైనట్టి
మాకోడిదేమయ్యా! మాత్సరంభరము!
చేతమ్ము నొప్పంతు వేతులఁబోయి—
పదములు లింగమ్ముపైఁ బెట్టి నతని
కెదుగనికిక్క ఏ కేల? చూడంగ
భరమయ్యెనేని, మా పదములుదీఁ
పెరచోటవెట్టుము! కరుణతో వన్న
నామదేవుఁడు కృపాన్వితచిత్తుండు
ప్రేమమ్ముతోఁదీఁ పెఱచోటఁబెట్టె
నడుగులు, తోడన - బోడమెనందొక్క
యుడు రాజధరమూర్తి యొందుచోఁగుంప
మఱియొక్క లింగమ్ము, వెఱఁగుబూన్పడును
పెఱచోటనుంచిన, వేఱొక్కలింగ
మై, యెచ్చటెచ్చట నంఘ్రులుపెట్ట
పాయకలింగోద్భవం బచ్చటగుచు,
శిలలెల్లలింగమ్ము, లలరువాకిటల్
చెలువైనలింగముల్ లలిమొల్చినట్టి
గడ్డిపోచలును లింగమ్ములు - బయల
నొడ్డిన పుట్టలు నుర్వీజములును—
లింగముల్ తనవైన యంగమ్ములెల్ల
నంగజహరురూపు లింగమ్ములగుచు
విశ్వరూపము సూప వెఱగంది మఱి య
నశ్వర చైతన్య నావృద్ధిఁ జూడ
నతఁడు లింగాకారమైయున్న దుఃఖ
మతివేలమై కందకానినిగండ
వరము తొలంగి, తత్పదముల వంటి
దుడుకుతన మొనర్చి, ద్రోహియైనాను

నా తప్పు సైపుము, నాగనాథా! కృ
పాతరంగిత భావ! పార్వతీరమణ
యనిబిట్టు వాపోవ, నావృద్ధు నవ్వి
కనుగల్గిచూచిన గలవిశ్వమందు
దైవంబు గానిది, తడవినలేదు
భావంబు నన్గాక, ద్వంద్వపరాప్త
మై మతి, భేద మిథ్యా కల్పనమ్ము
తో మనుగడనెల్లఁ దూలఁ బుచ్చెదును
పండరీశ్వరుఁడు నీ భావంపుఁ జెడుగు
ఖండింపఁ దలఁచి యిక్కడికంపె నిన్ను
నీరేజనేత్రుని నియమంబు పూని
చారు భక్తి స్ఫీతు, జ్ఞానిఁగాఁ జేతు
నామదేవా! యన్న నామదేవునకు
దామమ్ములయ్యె ముద్బాష్పసంతతులు
ఆ దినంబున నుండి యతినిష్ఠతోడ
సాధింపఁ జొచ్చె నిచ్చలు గురుసేవ
యనెడు తపస్సు హృదబ్జ సద్భక్తి
తన తోడునీడగా, దళితాఘుఁడైన
నామదేవుఁడు, నాగనాథుని రూపు
కామిత కల్పవృక్షంబు నీ బోడి,
పలుకుల చేతల భావసంవాద
ముల ననుక్షణమును బోధింప నెఱుక
కలుగు నీ జగమెల్ల కంధిగంభీరుఁ
డల పాండురంగని యంశమేగాని-
యన్యంబులేదని - యా సద్గురుండు
మానోత్తముఁడు పెక్కుమాఱులు చెప్పు
చెప్పిన యర్థమ్ము చేతలఁజూపు
విప్పుమోహ గ్రంధి వివశ శిష్యునకు,

నామదేవుఁడుపాడు నారాయణునకుఁ
గా మృదుకవితలు, కనులవీనోఁడి
తలనార్చి గురుఁడు తత్కవితలు దిద్దు
నెలకొల్పి, జ్ఞానవాదల సత్సుగంధ
ములు పాండురంగండు తలమొల నెఱుఁగ
తలవారిముందు నాట్యమ్ములు సేయు,
ప్రతిపదార్థమ్మును పండరీశ్వరుని
యతులిత రూపమై యానందభరము
కంరదమ్మమ్ముగా కళలొత్తగిల్ల
కుంఠీభవన్మాయ గోవిందుగుఱించి
ననువఁబూవులు వాఁడు నామదేవుండు
ప్రణుతభక్తుఁడు, రంగపతి వానివెంట
వెంటనె దిరిగిన వీక్షింపఁదతఁడు
కంటి వీకలు, నిక్కము బొమ్మటంచు
కరములు దట్టి సద్గురుఁడు, ధన్యుంద
వరఎతి మఱువంచు నగ్గించి పలుకు
నవ్వుడవ్వుడు మాయ గప్పన తెరువు
దవ్వవీయక చూచుఁదామ సద్గురుఁడు
వీరీతి దిష్టంబు చేరువగాఁగ
వీరజానన ముఖ నిఖిల మునర్షు
అఱసాచి వేకారునట్టి జ్ఞానమ్ము
గురుదేవు కరుణచే కరబదరంబు
గానైన వీనోఁడి కైవల్య వార్ధి
మానిత తీమ్యని మాశిపై హస్త
ముంచి ప్రేమమున దీవించి, సత్పుణ్య
సంచయంబులు పండి సాధించి కొంటి
వెఱక కృతార్థుండ నింక - కైవల్య
మఱచేతిలోనిది, యాజ్ఞాన దేవు

కరుణ వాకొనఁగె నఖండ మౌజ్ఞాన
మరయ ధరణినున్న వారిపాపుఁ డతఁడు
పరమగురుఁడు నీకు భక్తితో వారి
చరణముల్ సేవించి తరియింపు మింకఁ
తొమ్మం చుఁ బలికిన నెమ్మితో నడుగిఁ
దమ్ముల కెఱఁగి గృహమ్మును జేరె
నానాట నుండియుఁ నఖిల విశ్వమ్ము
ప్రాణ ధనంబైన పండరీశ్వరుని
యాకారముగఁ దోప నఖిల చేతనము
లాకృపామూర్తి దివ్యాంశముల్ గాగ
తోఁచె శ్రీధాముండుఁ, బుడుతండు రంగఁ
డడలతల్లి మా, నాథుఁ డక్కపక్కముల
వారెల్ల పండరీశ్వరులు, జంతువులు
నీరజోదర రూపు పాఱు పక్షులును
విచ్చెడు పూవులు వీచెడు గాలి
యెచ్చోటనేది వీక్షించినొపాండు
రంగమ యంబైన ప్రతి వేళ ముందు
చెంగలింపఁగ రమార్చిత పాదతలఁడు
అర్చావతారంబునందె వేంచేయు
సచ్చిస్స్వరూపుండు హరియన్న మాట
దొలఁగి తద్విరహంబు దలఁగి, యానంద
పులకితమై మేను, పూర్వంబు వట్లు
కోపెలకేగక యేవేళ భక్త
పావన గోష్ఠుల భ్రమఁ పాడుచును
ప్రతిభక్త ముఖమందు పండరీశ్వరుని
ప్రతి లేని రూపు దర్శన మొనర్చుచును
యా యొఱుకకు నెల్ల నిదియె తాకంచు
పాయక జ్ఞానదేవ పదంబు దాకు

ఘను దన్నుమాలిన యమవున నున్న
వనుదెంచి యొకట నర్చావ తారుండు
నామదేవా! గురునాథుల కరుణ
నీమఁ జిల్కరించిన దాఁ యొక
రావై తివేల దర్శనమునకైన
మరి విభవమ్ముల మఱచితి వేమి?
యని ఱువవ్విన యంఘ్రుల నంటి
వనిచిన యెదఁ బల్కె నామదేవుండు
విశ్వస్వరూప! యనశ్వర నంవి
దద్వర మాత్ర వేద్య విలాస! తొల్లి
నరయుడు నిన్ను భీమరథీ తటస్థ
వరగోపురస్ఫుత ధర్మదేవాల
యాంత స్థితునిగాఁగ నర్చావతార
కాంత స్వరూపుగా, కమలాధినాథ!
కటకటమ్మన యందఁ గరముల బూన్చి
యిటుకపై నిల్చిన యీవె సర్వస్వ
మనుతలం పుండుట నచ్చోటు వదలి
క్షణమైనఁ గదలిరా జాలక యుంటి
నీవనుపునఁజేఁ నెవపెను సద్గు
రూపదిష్టంబైన యుత్తమ జ్ఞాన
దీపంబు దలఁగె వేధించు నజ్ఞాన
పాపంబనెడు నొక్క బహుళ తమమ్ము
జీవేశ! చేతనాచేతనంబులను
నీవ గన్పడె బహు, నిత్యతమ్ముగాఁగ
నెన్న నేనెచ్చోట నున్నను నీదు
సన్నిధినే యున్న చందమై తోచె
నేమి వచించిన హృద్య మౌనీదు
నామమే వచియించినట్లు భాసించె

నేఁడి భాసించిన నీ యొదయందు
నాదట పీఠలం పైనట్టు లయ్యె
నరయ విఠోబా న దంఘ్రి పద్మములు
దరి జూపె నాకింకఁ గొఱలేదు స్వామి!
తావక విరహంబు దావానలమ్ము
గా వేధపెట్టుట కడచెనో తేఁడ!
గాని యికొక్కటి గలదు నాకోర్కె
దానిఁ గృపావృత్తి దయసేయవయ్య!
ఆత్మవంతుల లోన నత్యర్చితుఁడు పృ
థాఁత్మజుం డన్నట్టు లతి చపలంబు
హృదయంబు డీనిని గుదియింపఁ గడిది
పెదలు గాలిని గట్టు మెయివడి నింద్రి
యములకు దాసుండనయినట్టి నాకు
క్రమమున నిలుదునే! కపటంపు బుద్ధి
యది నిల్వకున్నచో నమరునే యొఱుక?
పదివేల తెరువులఁ బారాడ నైన
స్వామి! సద్గురు కృపాసంపాదితమ్ము
కామ రోధకమైన జ్ఞాన దీపంబు
నమర భావత్కమౌ నమకంపవేత
నమల కాంతుల వెల్గు నట్లుదీపించి
ననుగృతార్థుని జేయు మని తలవంప
వనజనాథుఁడు నవ్వి, వాతెఱగుని యు
నా నామదేవుని హస్తమ్ము పట్టి
తానిట్లనియె భక్త తతితోడ, పల్కు
డీ నామదేవుని నింక నపక్వ
మైన ఘటంబంచు వనువార లుందు
రా, యంచు సద్భక్తు లాహ్లాదతుంది
లాయత చక్షుష్కులంకింపు చుండ

నామదేవుఁడు భక్తి జ్ఞాన దేవులకుఁ
దా మౌళివంచె బోధగురూత్తమునకు,
కడచెడి నమ్మలు గమశాధి నాథ
వడుగు దమ్ములపైన యందముద్దొలకు
పదరచనలతోడ, భావాభిరామ
వదివోలునెడఁదతో, నామదేవునకు
ఒకనాడు సద్భక్తి నొంటిగఁ బిలిచి
వికసిల్ల నెమ్మోము విశ్వరూపుండు
ఆచార్యకృపఁ బ్రాప్తమైన జ్ఞానమ్ము
శేచాయనున్నవం చిచ్చక మాఢ
తలవంచి, యోదేవ! తలఁగక యున్న
దళసదాచార్యుని యనుకంప నన్ను
మిన్నకుండెను స్వామి, మీదొక్క నాఁడు
వన్నుగాఁదానొక్క భిక్షకమై, వాల
మల్లార్చుచును వీధులందుఁ బట్టుచును
నల్లన భక్తులమకొన్న వారి
యిండుల దూరుచు నేదేనిఁదాక
దండంబు గొనివారు - తఱిమి వచ్చుడును
బాఱుచు నటనటఁ దాఁచుచు, దొంగ
గారు నాలుక తోడ గవణోప కొనుచు
నంతంత మొఱుగుచు నలికిడి యైన
గంతులిడుచు క్రొత్త గాన్పించుఁ దన్ను
వాడకుక్కలు వెంటఁబడి కర్వరాఁగ
మాదని బాదుచు, నొగి వచ్చి వచ్చి
యా నామదేవు గృహమ్మున దూరి
జ్ఞానైక నిధియైన నామదేవుండు
రొట్టెఁదినుచున్న - నెట్టన నెగిరి
తట్టన, నద్దాని దాఁదట్టు కొనుచుఁ

బాటిన గురుకృపా పరిణమగు ను
దారమౌ నెఱుకచేఁ దప్పనకంబు
పండరీశ్వరుని రూపంబుగాఁ దోప
నిండు భక్తుఁడు లేచి నెయిలేని రొట్టె
నేరీతిఁదిందువో? యందిరా జాని!
పాఱకు మయ్య! నాపై నెనరుంచి
యిదె! ఘృతం బంచును ఘృత పాత్రబూని
ప్రదిలిన కుఱంతో వెన్నఁ బాఱుదును
నగుచును జనులెల్ల - నామదేవునకు
వెగటుగా నిడుబత్తి వెట్టికెత్తినది
పరికింపరండంచుఁ, బడఁబారి రాఁగ
బరువడి శునకంబు బడిపాఱుతెంచి
నామదేవుఁడు, పురీ సీమనుదాట
నా మనుజాలు నంతకంత విచ్చినను
ఆలిసిన యదివోలె నాకుక్కరమ్ము
నిలిచిన నద్దాని నెనరువఁదాకి
బుజ్జగించుచు ఘృతమ్మున ముంచిరొట్టె
నజ్జాగిలము నోటి కందించు చిట్టు
లోరంత ప్రొద్దున్న, మన్నట్టులుండి
సారమేయంబింద్ర జాలమ్ము వోలె
మాయమై యెదుట నున్మాదమ్ము పెంచు
నాయతమ్మగు కన్నుదోయి గలాడు
నలికమౌ నడుమున నిలిపిన యట్టి
చెలువమౌ కరములచే కట్లవాఁడు
అలకల సందుల యందుండి గ్రమ్ము
సొలపుల తెక్కల చూపుల వాఁడు
పాండు రంగఁడు నిల్చి, భక్తకోటిర!
యండి తాజ్ఞాన దుర్గమనవ! యెట్టు

ఉంటివో జూడంగ నల్లంబు పుట్టి
వెంటన నీకొక్క వింత సూపితిని
గురుకరుణా పరిస్ఫురితమౌ తెలివి
తిరమయ్యె నీయందు, దీఱెనానెగులు
పోయి వచ్చెదనన్న బురుషోత్తమునకు
నాయెడ వందించె ననఘ భక్తుండు
కడచెను కాలమ్ము గాత్రికి కమ్మ
తొడతెంచె వికచాబ్జ పుంజ పింజరిత
జలము, సప్తచ్ఛద లలిత పరాగ
విలులితమారుతమ్ముల తోడ, జలధ
రాంగనా మణిత విభ్రమముల తోడ
తుంగేణ వనపాలి కాంగ విన్యాస
వాంత కలకంఠ ఘోషిత గాన
మానరమదనమై - మధురంపు వేళ
చేరి శుద్ధైకాదశిని వామదేవుఁ
డారవి నేత్రుని యంద, కీర్తనము
సేయుచు నుండిన, యోయి! యీవాఁడు
మాయింట భుజియింపుఁడని శ్రీశుఁడనిన
హరి వాసరము నేఁడు దురితంబుగాదె!
యరయక భుజియింప - నశ్వత్థమెట్టు
లగముల వక్రంబు లందు శ్రీతులసి
నగయొట్లు, సర్వదేవతల నీవెట్టు
లటుల వ్రతములందు హరి వాసరమ్ము
కటకీ కృతక్రతుతి! కడిదియౌ తపము
ఈవాఁడు భుజియింపనిఁక నెన్ని జన్మ
లైనను నిమతేరు వాపలు గలవె!
క్షమియింపుమన్న శ్రీకాంతుండు పెదవి
గమిచిన నవ్వులై, గారవించినను

మఱికొన్ని నాళ్ళగ, మధుసూదనుండు
పరమ భక్తునియెడ కాత్మ గౌరవము
లేపాటివో! జూడనెంచి, తానొక్క-
బాపఁడై జీర్ణ చీవరములు గట్టి
తలవణకఁగ పాదములు తొట్రిలంగ
నిలువెల్ల చర్మమ్ము వఱువట్లు దూల
వలు తెఱగులులేని వదనమ్ము, మిత్తి
యలఁతి నవ్వులు నవ్వినట్లు భాసింప
వట్టిపోయిన బావులట్టి నేత్రముల
నట్టిటు బారాడ నలఁతి జీవమ్ము
నామదేవుని యింటి వడవలో నిలిచి -
యో మహామతి! పమాశ్యోత్తరా! దీనుఁ
డను, బ్రాహ్మణుండను కనికరంబుంచి,
నమగాచికొనవె యన్నము పెట్టి? యనుచు
నుఱిచిన, వెసవచ్చి యా విప్రుచరణ
సరసిజములు శీత జలములఁ గడిగి
వేంచేపు చేయించి, వీవన వీచి
మంచి మాటలవాడి - మచ్చిగ నానఁగి
కరములు మొగిచి, యేకాదశి నేఁడు
పరకాలవాల మన్నంబును దినుట
జరుగు కాశకాలరయేని పండ్ల
నరిగట్టు దాకలి యన్న - ముకోఁకవ
కాదౌట, విప్రుండు కటకటం పడుచుఁ
బాదైన ధర్మముల్ బచరించి, యన్న
మింత పెట్టఁగలేక యొగుర గొంతెదవు
బంతులు దీర్చి - వేదాంతముల్వలికి,
బ్రదికినగాదె! ధర్మములు, ప్రాణంబు
కదలింపు ధర్మంబు, పదతిక గాదె!

అన్నంబు పెట్టక యాగడించినను
కన్నులు మూతు మీ కడపలో వీడఁ
దప్పదు బ్రహ్మ హత్యా దోషమనుచు
నప్పాఱఁదగ్గి నిల్చైవ కలించినను
రంగందు దలఁచిన భంగిగా నిమ్మ
భంగంబు నొందింప పరధర్మ మనుచు
వామదేవుండనె నా మహీసురుఁడు
పామమ్ము వీడి క్రచ్చర శపించుచును
నై నన్నుతునకు నొప్పంనమున్నట్లు
దావీడె నసువులు ధరణిపై దొఱఁగి
యవకాశమునకునై యాకలి గొన్న
భువిజనుల్ వీఁడటి పుణ్యుండు పాఱఁ
జూడఁజూడఁగఁ జంపె నోదక, వీని
పాడుట లాడుటల్ వగటికే యంచు
క్రంతల నిలిచి, వ్యాఖ్యానముల్ పలువ
దొంతరలుగఁ గండ్లఁ దొలక బాష్పములు
నాపాఱు నెత్తి కొంచభిల భాగవతు
లాపాటఁ దనవెంట నంటుచు రాఁగ
మననమ్ము పేరి రమాజానికేవి
మనటు గల్పించితి మనుగడ కింక
వీవిప్రుతోడన నింకను గాక
జీవమ్ము లనుచును, (జిచ్చు రగిల్చి
తానను మంటలోఁ దదయక పడిన
మానిసీ మణి భర్తృ మరణ ప్రయత్న
మును జూచి, వామదేవుని ధర్మపత్ని
గొనకొని, తానను గూడఁ జిచ్చుఁబడక
యపుడు హాహాకార మంబరంబంటె
కృపఁ జూడవేమి లక్ష్మీనాధ! యంచు

భక్తలార్చిన చలజ్జ్వాలా జటాల
మక్తమౌవన్నా తానపుడ చల్లారి
లలిత పీతాంబర కలిత కటీర
తలవినిహిత కరద్వయ విరాజితుఁడు
సురమౌళి మందార సుందరోదార
తరసుగంధ నిబంధ చరణపద్ముండు
ప్రతి ముహుర్విస్రంస భద్రోత్తరీయ
ప్రతి కర్మసాధన వ్యగ్రమానసుఁడు—
కస్తూరికాపంక కర్దమిత ప్ర
శస్త వక్షోరత్న శబలితమూర్తి
శతశస్సహస్రశస్స్యందిరుగుచ్ఛ
యుతమణి కుండలాన్వితశ్రుతిద్వయుఁడు
లలితకపోలఖురశికాచలన్మృ
దులహాస చంద్రికాకులిత దిక్కుండు,
సారంగనాభికా సమ్మర్దమృదిత
చారుకుంతల భృంగ సంగతాలకుఁడు
చకచక త్పింఛగుచ్ఛ విరాజికేళ
నికరోద్గ్రధితమౌక్తిక కలాపమూర్తి
పాండురంగఁడు దోచి, భక్తుని లలిత
గండముల్ చుంబించి కౌగిటఁ బొదిలి
బాపురే! వైరాగ్య భావకాసార!
బాపురే! ధర్మనిర్వాహకైక ధీర!
భళిభళి! సద్భక్తి ధర్మభండార!
కలిమలహర సంశీలనాధార!
అశాంత యౌవతహారసత్కీర్తి!
పేశలగుణ వాసనాఽనమమూర్తి!
నా యుద్ధవా! యుద్ధవా! యెంతవాఁడ
వోయి! సద్భక్తుల కుత్తంసముగను

చరితంబొనర్చితి, చలియింపకుండ
దిరమానసాతి! సద్గురు కృపాదత్త
మైన యఖండ బ్రహ్మాకార సంవి
దానందమని మౌళినాశిస్సునింపె
భాగవతవ్రాత బహుజయకార
మా గుబ్బుగొనె గగనాంతరంబందు
నామదేవుఁడు కన్నుదామరల్విలిపె
నా మురళీధరు నడుగులయందు
జ్ఞానదేవుఁడుమోవిఁగనుపొందునగవు
లైనగధరుఁజూచె, నానంద జలధి
నామదేవుఁడు సుధానదులు వాఱించె
భూమి సత్కలితల పొందలైన భక్తి
వారియానచే వచ్చినట్టి యుద్ధవుఁడు
హరియానచే నందెనానందపదవి
వని యిట్లు విష్ణుభక్తాధిపపాద
వనజపరాగ సంవాసితమౌళి
కలిచేత, రసనముజ్జ్వల కావ్యస్వజన
ఫలితప్రభవుచేత బహువాఙ్మయప్ర
సిద్ధ మహాకవి శుద్ధసద్గ్రంథ
శుద్ధాంత సంచరద్బుద్ధిచే రసవ
శంవదహృదయుచే శశ్వదాభాస
సంవిత్స్వరూప కృష్ణముఖారవింద
విగళిత వేదాంతరగతిచే భక్తి
నిగడితమతిచేత నిరతసంయుక్త
పావనాష్టాక్షరీ వరమంత్రదత్త
భావనానంద నిష్ప్రత్యూహఫలిత
గురుకృపారసుచేత విరచింపఁబడిన
వరమంబు పండరీభాగవతమున

నిదినామదేవుని సదమలచరిత
మిది భక్తికాసార మిది పాండురంగ
విమలయశోజ్యోతి విస్తరించిన వ
భము భవబంధ సంక్రాంత ముముక్షు
జన శాంతిదము, ముక్తికనపాయమైన
మననంబు, పాండురంగని శరీరమ్ము
ఉక్తుల విష్ణుపాదోద్భవ రిక్థ
రిక్తులాడు త్రివేణి, కృతమహాపాప
ములనెల్ల బోకార్చు వెలలేనిమందు
వెలయును సూర్యచంద్రులతోడిదగుదు

గోరాకుంభారు కథ

పండరీభాగవతము

(గోరాకుంభారు కథ)

శ్రీకామినీ కుచార్చిత పాదకమలుఁ
డాకృతిగొన్న బ్రహ్మానంద భరము—
సనకాది హృదయ కాంచనదీజలధి
ప్రణతామరీనేత్ర పంకజమహము—
కలిమలజ్వలదేకగతిపయోధరము
లలితవంశీరాగలాస్య పీయూష
సరసు—విఠలమూర్తి సాక్షాత్కరించి
భరియించు చుండెడి పండరిపురికిఁ
జరుగు దూరమునందుఁ బల్లియ యొకటి
తరదోకి యనుపేరఁ దనరుచునుండు
నందు "గోరా" యను నభిధాన మొనరఁ
గులజాత వృత్తియౌ కుమ్మరియొక్కఁ
డందున పూర్వభాగ్యములు ఫలించి
బ్రందుకొన్నది చిత్తకంజంబు వాని
కావిఠ్ఠలేశుని యడుగులయందు—
భావింపఁడు పురాణ భావార్థములను
దఱచి చూడఁడు ప్రస్థాన త్రయమ్ము
పరికింపఁడు ప్రమాణ వాక్యమ్ములెల్ల
శోధించి విప్పఁడు శుద్ధమ్ముగాఁగ
బాధాంత తర్క తీవ్రగ్రంథములెల్ల
పదియేమి చిత్రమో! యప్రయత్నముగఁ
జదువుల మర్మంబు చదివినాఁడతఁడు
చదువేల! యాజన్మ సంస్కార భరము
పొదలు కారణజని పుణ్యమూర్తులకు!

వారిమాటలయందె వర్తిల్లు శ్రుతులు
వారి పల్కులఁటొంగి పారుసత్యమ్ము—
వారిచేష్టితములు వరపురాణములు
వారి చూపులు లోక భద్రరూపములు
వారిపుట్టువులు దుర్వారసంసార
నీరసమాన వౌన్నేయ పరములు—
వారి దివ్యకథాసు వాదనంబులను
శౌరియే యెద మెచ్చి స్వయముగాఁ జేయ
నట! యిఁకఁ గొదువేమి యట్టిపుణ్యులకు
కుటిల శాస్త్రార్థముల్ కొల్లలునేర్చి
పనిలేని కుత్సిత వాదముల్ ద్రవ్వి—
మనము శ్మశాన ధూమమ్మునుబోలఁ
గనులలో గర్వంబు కరుడు గట్టంగ
తనపుట్టుకయె వసుధకు మండనంబు
గానెంచి, దైవంబుగాఁ దన్నుఁ దలఁచి—
కానవచ్చినవారి గద్దించి చూచి—
పరనిందయే యొక వ్రతముగాఁబూని—
యణకాను బోలని యట్టి మెప్పులకు
మురిసి మానవుల సంభాషించి - వారి
కరుణచేఁగొన్న సౌఖ్యంబులుగుడిచి—
యేగాలికా దాప నెత్తుచుఁదిరిగి
భోగంబురోగమై పురులు దూలగను
బరదూరులై పోవు పండితమ్మన్య
లరయుదు రెట్లు బ్రహ్మానందపదవి!
అతఁడు గుణాతీతుఁడతఁ డప్రమేయుఁ
డతఁడవనీ తపఃప్రాప్తంబుసిద్ధి
యతఁడు పురాణ వాక్యార్థైక లక్ష్య
మతఁడు నైగమ వీధి కామల జ్యోతి

అతఁడు నిష్ఠాతత్త్వ మతఁడు పావిత్ర్య
మతఁడు పండరినాథు నంశావతారుఁ
డపగతక్రోధుఁ డహంకారశూన్యుఁ
డవికారి భాగవతాచార శీలి—
జ్ఞానాగ్నికుండవషట్కృత భాతి
కానేకచాపల్యుఁ డఖినందనీయ
పండరినాథ దివ్యపదాబ్జభక్తి
మండితుఁ డఖిల సమ్మాన్యవర్తనుఁడు—
దళితాఘుఁ, డుపకార తత్పరబుద్ధి
కలివియుక్తుఁడు కుంభకారభక్తుండు
జ్ఞానస్వరూపుఁడై సంసారమందుఁ
దాను వర్తించు కతన, బంధచయము
లంటలేదతనికి నబ్జపత్రంబు
నంటునే సలిలంబు లబ్జాక్షభక్తి
పూతులింద్రియములఁ గ్రుంగి చిక్కుదురె!
అతని యిల్లాలును సతియన్న శివుని
ప్రతిగాగ నర్చించు భావంబుగలది—
సతతోపవాసకృశాంగి - స్వభర్తృ
చరణధూళ్యంకితార్ద్ర నిటాల - ప్రేమ
పరిణతమూర్తి, బంధురసీల వక్ర
చూర్ణకుంతలశోభి సుందరవక్త్రి
కర్ణమూలాయాత కమనీయనేత్ర—
సంచిత దివ్యవిజ్ఞానాత్మ వినయ
కుంచితాపాంగ, యాకుంభకారునకుఁ
గాఁగ ధరాస్థలి కవతరించినది
భాగ్యలక్ష్మి యనంగఁ దద్దయుఁ బ్రీతిఁ
బతిసేవసేయుటే వ్రతముగా నడపుఁ
బతికన్నులనె దన భావమర్పించుఁ—

బతికొఱకై దాను బ్రతుకు రంగనికిఁ
బతికిని భేదమావనితకు లేదు—
కలదువారలకు సౌఖ్యగ్రంధి యొక్క
కలకల నవ్వులు మొలచెదుఁకుఱవు—
వాని కన్నులయందే భావించుకొందు
రానలినాక్షు దివ్యస్వరూపమ్ము—
వానిచేతలఁజూచి వర్ణించికొందు
రానిగమాత్ము బాల్యచరిత్రములను—
వాఁడన్న వారికిఁ బట్టియేగాదు
వాఁడు పండరిలోని పాండురంగండె—
వాఁడు తారా జాతనగ్నకృష్ణుండు
నేఁడొక్క గుడిసెలో నెలకొన్నవాఁడు
ఈరీతి వాత్సల్య పూరితమతులు
దారచరిత్రులు దారు జంపతులు
చరియించుచున్నారు శాశ్వతానంద
పరిపూర్తికొక్క దివ్యము పావనమ్ము—
చిఱువెన్నెలల చల్వచిందినయట్లు
విరులపై నెలగాలి పఱచినయట్లు
తేనెలు సోనలై దిగజారినట్టు
లానందమే రూపమై నిల్చినట్టు
లందమే పొందుగా నమరినయట్టి
చందమై - పాపని పరవ ముఖాబ్జ
మందు నవ్వులు నాట్య మాడినయపుడు
గందురు ఎతరుల గన్నులవిప్పి
తమలోనఁ దాముగాఁ, దల్లి మనమ్ము
భ్రమియించు వాత్సల్య రసపరిప్లుతము
జనకుని మానసాంచలములదాకి
చనునొక్కపారి యీ షట్ప్రియమైత్రి—

పతఁడు భావించిన నాత్మ భావింపఁ
దతఁడు సూచిన హృదయంబుతోఁ జూడ
దనుభవించిన నైన నాత్మలగింపఁ
డు నియతేంద్రియుఁడువడునె బంధనముల!
మానినిహృదయమమ్లానసుమమ్ము
వానిచేతోవృత్తి వజ్రకర్కశము
మగువ చిత్తమ్ము ప్రేమమునఁ గోమలము
మగని చేతము తర్షమలినంబుగాదు
జగమెల్లఁ బ్రేమింప సాధ్వి చింతించు
మగఁడుదాసీనుఁడై మలయుచునుండు
సంసార చక్రంబు సత్యంబు సతికి
సంసారభరము తుచ్ఛము మిథ్య పతికి
జగదేక రూపుగా సాధ్విపూజించు
నగధారి నిర్గుణుఁడంచుభావించు
ధవుఁడు విభిన్న వర్తనులిరువురును—
గవగూడికొని రొక్క కాపురంబందు
నామెనే ప్రాణేశుఁడనుసరించెడునొ?
కామినిఁబతియె యాకర్షించుకొనునొ?
వారిరువురి భావ బంధమ్ములదుకు
మారరూపుండు గుమారుఁడొక్కరుఁడు—
తరళనేత్రముల మందానిలమట్లు
బరుగిడముగ్ధభావమ్ములు తాన
తనవైపు జూచిన దండ్రిచిత్తమునఁ
గమనించు నగుబాపై కంజాక్షిమూర్తి—
యలకవచ్చినవేళ నతీలుమొగిచి
చిలిపి నవ్వులులేక - చేతులుగట్టి
పలుకకకూర్చున్న బాలుని జూచి
శాంతభావంబులో వలనిర్గుణుఁడుగ

భావించఁబరఁగైన పండరినాథుఁ
డానమయములందు నతఁడు క్షోభించు
నప్పుడు జనని యత్యాశ్చర్యమొందు—
నప్పగిదిని బాలునందగా నిలిచి
యాడించుచున్న వాఁడఖిలైక వృత్తి
కూడికూడని యొక క్రొత్త నాటకము!—
అలకలనొత్తి కుంతలములు దువ్వి
చెలువంబుగాఁగొండె ఎగవేసి విళ్ళ
ముడిచి, గోర్వెచ్చని ముద్దులువెట్టి
జడదీర్చి పచ్చనిసంపెగల్దుజిమి
కందమ్ములందునఁ గాటుకదిద్ది
యందముల్లైఱగెడు నలిక పట్టంబు
నందు చిత్రకమిడి యమరాగ మొనర
నందిక జేర్చుకొక్కుఁబొందుగాఁ దీర్చి—
కలగండ దర్పణంబులనోష్ఠచిబుక
తలములఁజిట్టి చుక్కలుగదియించి—
నందిట కాయతుల్ సవరించికూర్చి
కందమ్ము యడుగుల గజ్జెలుగట్టి
యూచెంప నాచెంప నొత్తిముద్దాడి
యాచపలాక్షి కుచాగ్రంబులనికి
గోరువెచ్చని పాలు గురియుచునుండ
రార! నాకృష్ణమ్మ! రమ్మంచురెండు
గరములు దాచి ముక్కుఅగదలాడ
శిరమార్చి చీరి బొంగరమట్లు ద్రిప్పి
గిలిగింత పెట్టి నవ్వులను దెప్పించి
కలకల నవ్వులోఁ గర్పూరమట్లు
గరగెడునప్పుడు కామిని పైపు
పరవ కటాక్షవీక్షణములఁజూచు

పతి ఎగ్గుతోవింత పరుగులువోయి
సతి ఓపలోననే శాంతించికొనుచు——
కురులు చిక్కువడంగఁ గూకటుల్ చెదర
నరవిరి గన్నులయందుఁ గజ్జలము
మాలి మోమునగాంతిదూలి ఖిన్నదిని
ధూళీ పరిప్లుత ధూసరాంగముల
బూడిద బుస్సన్న పోలికఁబిల్ల
వాఁడు బాజారులోఁ బరుగిడునప్డు
కన్నతల్లి మనమ్మకంది వెంటఁబడి
యన్న! రమ్మంచు నాహ్వానించు వేళ
జనకుండు మధురహాస్యచ్ఛురితంబు
కనుచూపు జల్లిన కామిని యెదను
హత్తించుకొను హృదయాంతర జ్యోతి
దత్తరపాటు మత్తలపాటు గదుర——
నన్న! యక్క! యటంచునందఱుజేరి
యన్నవ ప్రేమమాటాడించుచుండు——
పిలచినఁ బలుకండు - పలికెనయేని
యలవల్ల నాతఁడు నలువల్కు పలుకు——
పతఁడు కూటస్థునకాత్మలో వెదకు
పతిపనగుణరూప కాత్మలోగరఁగు——
చిరిగిన వస్త్రంబు నలుకొలుతిండి
యలుకొలు నిద్రయు నైపనేమాయె
వారు తృష్ణాసంగ వర్జితులగుట
వారు మహారాజ్యపట్టవైభవులు——
కుమ్మరి కులవృత్తిఁగుండలు జేసి
యమ్ముగావెత్తి పైకెత్తికొన్నంత
ముదిత కుమారు పీవునఁగట్టికొనుచు
సదమల పావిత్ర్యనందనవోలె

వడుగులో నడుగులనిడుచు వెన్దవులు
యదజడిలేని తుష్టాంతరంగమున
పతి పాండురంగని భవ్యగీతముల
నుతియింప నతిసముత్కంఠ నదినెనఁ
పదఁతినూడిగములు ధ్వనియింపతుఱము
పదకంగ సాత్త్వికభావముల్గ్రమ్మఁ
దనువుకంపన మొంద తలపులు బూయు
వెనువెంట బాడును విన్నవారెల్ల
నిదువెంద్రు కలువెట్టిఁ లిచెదరింక
నదుగఁగనేమున్న దాయదృష్టంబు!
పండరి పురిఁజేరి వాదల బెట్టి
కుండలన్నియు నమ్మి కొన్నంతఁ గాని
పూవు చెత్తులుగొని పోదురురంగ
దేవాలయమునకు దేవియుఁదాను
సమచరణమ్ముల సౌందర్యముబుక
రమణీయ హస్తతలములు గటీర
మున నిడిపంగ ముగ్ధవిభీల
తనువు లావణ్య పీమనను పదింపఁ
గలికి గన్నులయందుఁ గరుణదొలంకఁ
గళలెల్లదామగా నిలచినవాని
లావణ్యలక్ష్మి విలాసమౌవాని
భావజకోటిరూపముగలవాని
సనకాది ముని మనోధనము విఠలుని
గనులలో గొగిలించిన యంతలోనె
మఱతురు లజ్జ, నే మఱతురుమేను
మఱతురు లోకమ్ము మఱతురుమదులా
కొనితెచ్చినట్టియా కుసుమమాలికలు
వనజనాభుని పాదవనజంబులందు

వైచి క్రొంగ్రొత్తవైభవమావటించి
వాదంయమాశీత భావసౌగంధ్య
భరితరూపుండైన పాండురంగనికి
కరయుగంబులు మోడ్చి కనుగవమోడ్చి
సాగిదండమువెట్టఁ దరుణి గుమారు
చేరంగ మూర్తికిఁజేసి మోడ్పించు
వదపడి నామదేవాదికభక్త
వదవనిర్గతసుధా మధురగీతములు
దలపోసి తలపోసి తడవకుఁబాడి
యిలుపేరికొంద్రు రేయుకిగుటుంబమ్ము
పండరినాథ దివ్యచరణాం బుజము
లండ వారికి నెల్లయవసరంబులను
కలలలో పాండురంగని వైభవమ్ము
దలఁతురు మేల్కాన్న తరుణంబులందు
గొలుతురు వాని సలలితరూపమ్ము
బలుకుదురతని దివ్యమ్మునామమ్ము
కలకంఠ సతిపోలెగామినివాడ
జలధరమును పోలె శబ్దించు నతఁడు
నా పలుకుల గ్రోలి యతివ విల్వెల్ల
నీ పవృక్షముపోలె విమదము బులక
లమ్మది తమగాంచి యార్ద్రాక్షిఁడగుచు
నెమ్మికై వడివాఁడు నృత్యమ్ము సేయు
దనపితరుల గనుంగొని బాలకునకుఁ
గనుల విరమ్మదకాంతులు దూయు
తరదోకిలోని యందఱుయిండ్లు హర్ష
వరవశములు దమవనులను మఱచు
నొకనాఁడు ప్రత్యూష వికచనీరేజ
వితర ధూళిపాళి నీరంధ్రితాంగుఁ

దలన సమీరకుఁ దవనీమృదూరు
తలమునకెగ బ్రాకు తరుణంబునందు
హరినామ చింతనాతురుఁడైనవాఁడు
పరమభక్తులకొజ్జబంతి యౌవాఁడు
భవబంధనము లెడ బాసినవాఁడు
కవచితశాంతి నిష్కలుష మానసుఁడు
స్థండిలశాయి మితాహారభోక్త
పాండురంగ వియోగబాధాఽసహిష్ణు
డాకుంభకారకుఁ దళిలు విప్ప
శ్రీకాంతు రూపంబు చిత్తంబునందు
నిలుపుచుఁ దనయెద నలినమృణాల
వలయంబువలెనున్న వనిత హస్తంబు
దెమలించునంతలోఁ దెలివి నొందినది
కమలదళాక్షి చిక్కనిక నుల్విప్ప
పరమము నీంద్ర శాపవశంబుచేత
ధరణికి దిగిన యచ్చరలేమవోలె
నిలువెల్లనందమే నెలవుకొనంగఁ
దెలినవ్వుల ధరకుత్తిక నల్లలాడఁ
గుడిచంటిలోఁబాలు గుడిచెడునట్లె
పడుకొన్నబాలుని వదనంబునందె
యున్నకుచంబు ప్రేమోద్భవమగుచు
వెన్నెలపాలు స్రవించుచునుండ
వచ్చినంపెగల సొబంగుల బిడికి
పుచ్చికొన్నట్టి చూపుల వాధుజూచి
పుక్కర గదలాడ ముగుదరసార్ద్రి
వాక్కులతోవాడెఁబరియాచకమ్మ
కాపట! యొకఁడు భక్తాగ్రేసరుండు
మాదిసీ హృదయసమ్మర్దదూరగుఁడు

యిల్లాలి కనుగప్పియేగెడువంట
గొల్లగొట్టెడు నాన గోవిందభక్తి
దాఁజేయు భక్తి వర్ధమ్ము భాగమ్ము
గాఁజేయునతియని, కానఁడో గాక!
కానట! యొకనాఁడు కరుణి కటాక్ష
దీనుఁడై గోర్కెను దీర్చినాఁడంట
యానంద గర్వుడై యతివగన్నదట
మానాప్త నిభుఁడైన సూను నొక్కనిని
యిన్నియుండినను యోగీశ్వరుఁడంట
గన్నులుగప్పు శిక్కలి మొనగాఁడు
తనత్రోవ తనదట! తరుణునికొడుకు
గనఁడట! వారేమిగావలె సుమ్మ!
పరమాత్ముఁడిట్టి నిష్ఠురభక్తిమెచ్చి
కరుణించునేమి! నిక్కముచెప్పు" డన్న
దాని గ్రహించి మందముగాగనవ్వి
కానవే ప్రత్యూషకాలమ్ము పరమ
పూతమ్ము రంగని పూజనమ్ము నకు
నాతి! లెమ్మన్న మందాలసముగను
ఎల్లనినోట దీపించుచునమ్మ
వల్లనదెమలించి - యలకలనొత్తి
కోకొత్తి - యడిసిగ్గు చూపులకొనల
నాకట్టఁజూడని యట్లుగానాధు
బరికించి యావక పాటలాధరము
వరవిరి తెలినవ్వులా గుబ్బగొనఁగఁ
గుదియించికొను పూన్కి వదవదయైన
మదినొక దాయగా వదువులోనుంచి
మీనకే తనక్రమ మూణిరమట్టి
వేవలి యూరియాడగా నలివేణి

శిరము వంచుచు నమస్కృతిసేసె పుణ్య
పరిణతమూర్తికి ప్రాణనాథునకు,
ఫాలంబునందు నిర్భర మోక్షసౌఖ్య
మూలమ్ము ధరియించెఁ బూతరజమ్ము
పలికెడు కోయిల పాటలోఁ గలిసి
పలుకఁదొడఁగిరి దంపతు లిరువురును
కమనీయ తమము శ్రీకాంతునామమ్ము
చెమరింపఁ దొడఁగెను చిఱుగాలివీరలు
చెమరించి రిర్వురు శ్రీనికేతనుని
రమణీయభజన సాంద్రా నందవశత,
తలలన ల్లార్చె దీపెలు మెలమెల్ల
దలలనల్లార్చి రీ ధ్యానతత్పరులు
కుముదముల్ ముకుళింపఁగోరిననేత్ర
కుముదముల్ మొగిచిరి విమలదంపతులు.
తెలివి పేరివది దిక్కులయందు తూర్పు
మలయేగ్గునకుముఖ మండనంబట్లు
పరత సాయాత వానర రమాచరణ
పరిగళితమ్ము ప్రభాంబాశాంత
రావకాళము పద్మరాగనూపురము
నావెల్గఁగమలినీ నాథ బింబమ్ము
పంకజ కేసర ప్రతిమముల్ సాంద్ర
కుంకుమోపమములు కుంతనితంబి
నీ కటాక్షాంకూర నిభములు చక్ర
వాకరాగోద్రేక వర్ధిష్ణువులు - వ
యోజనీ పరన ముఖోల్లానముల్ ద్వి
జాజిర దత్త సంధ్యార్ఘ్యమాహాత్మ్య
పరిణద్ధకాంతులు బ్రహ్మభూయములు
ధరణి జీవముల చైతన్యరూపములు

ప్రసరించినవి బాలభానుకరమ్ము,
లెనలారు వేడుక నిందీవరాక్షి
ధనపతి యానతి గొని యింటియందు
బనులదీర్పఁగ బూని చనినదిగాని
మనమున రంగని మధురనామంబు
కనులలో భక్తిరేఖయు మాయలేదు
విగళితేంద్రియ వృత్తి విమల సంస్కారుఁ
డగణిత జ్ఞానతపోఢ్యుండు పాండు
రంగవిఘ్నాళుండు - సంగవిదూరుఁ
డంగీకృత తితిక్షుఁ డత్యంతశాంతి
పరిణాహా పరివేషభాసురమూర్తి
కరమరుదగు కుంభకారభక్తుండు
వరమూత వడివట్టి యశ్రులతోడ
బరుగులువెట్టు బాష్పమ్ములతోడఁ
జలియించుచున్న హస్తమ్ములతోడ
మొలకలై నిలిచిన పులకలతోడ
వలపాలసంబుగా నంగంబులూగ
నల్లనల్లలేచి కార్యమ్ములుదీర్చి
యతసీసదృశదేహ ప్రభాంకూరు
నతమౌని మానసానందప్రసారు
బహుపురాణనికాయ భావైకసారు
మహిత శ్రుత్యంగనామణి పరిష్కారు
యాదవీమధురత్రపా దిగ్గగండ
కేదారపులక లక్ష్మీజలధరము
నామదేవాది మహామహచిత్త
తామరసాకర తరుణ బంభరము
జ్ఞానేశ్వరీగ్రంధ సరసకల్హార
సూన పరాగమ్ము, శుద్ధసత్త్వమ్ము

కలియుగ మాలిన్య కతకఫలమ్ము
కళగల్గు పాండురంగని రూపుమదిని
కొలువుదీర్పఁగ, ఖండములుసేయు పొంటె
పులకాకులిత తీర్థభూతదేహుండు
మన్ను ద్రొక్కుచునుండె, మహనీయమూర్తి
మన్నుద్రొక్కుట గూడ వన్నెదెచ్చినది
వానికి మరి యాత్మవంతులకే వి
ధానమ్ము! గౌరవాధానమ్ముగాదు!
సమదృష్టితోడఁ గాంచన లోష్ఠములను
గమనించు బుధుఁడు సుఖమ్ముదుఃఖమ్ము
వేఱువేఱుగను భావించునా! యేమి?
శౌరిధ్యాన నిష్ణాతుండు - గరళ
సదృశంబులైన దుఃఖములు సౌఖ్యములు
మదిగోరునే! విష్ణుమధురగుణాను
వాదనానందలవంబుతో సరియె
సౌదామినీలతా చపలమై భవము!
వారుగోరిన విభవములకుఁగొఱయె
వారికుటీరంబు ద్వారంబులందె
యష్టసిద్ధులు నిల్చి హస్తముల్మోగిచి
సాష్టాంగపడును వాజ్ఞాప్రతీక్షములు
వారుకోరరు, వారు గోరినయేని
కోరుదు రాశౌరిగుణ కీర్తనమ్ము
కుమ్మరియెదలోన గోటిధేనువులు
చిమ్మనవానంద క్షీరదుగ్ధములు
అనుకరించినది సంధ్యాంతరిక్షము
ననురాగతుందిలమౌ వానిమనసు
తారకారత్న సంతానంబునావ
దారభావమ్ములు తరళించినవియు

ప్రతియయ్యెనందనారామమ్ముతోడ
తతపులకాపూరితమువానిమేను
రంగ! రంగా! యన్న ప్రత్యక్షరమున
తెంగలించినది విచ్చిన యెలనవ్వు
గళమెల్ల గద్గదాకలితమై - వెడలు
పలుకెల్ల నచ్ఛభావార్ద్రమై వెడఁద
కనులెల్ల జీవనకలితముల్గాగ
దనువెల్ల మఱపున మనమెల్ల జడత
గవిసికొనంగ హృత్కంజంబులోన
దివిరి ప్రకాశించు దీపంబుగనుచు
వనజాననాది దివ్యాళికాంక్షితము
వనుపమంబైన బ్రహ్మానందసుఖము
ననుభవించుచునుండె నాకులాలుండు
ప్రణుతయౌవత శిఖాలంకారమైన
ధరణికిదిగిన నిర్జరపుణ్యమైన
పరమపావిత్ర్య రూపంబైన, వాని
వనితకినింటిలోఁ బనిదీరలేదు
పడుకొన్నబుడుతండు ప్రాభాతమధుర
శతపత్రములబోలు చక్షులువిప్ప
వితతఫాలస్థలీ విభ్రాజమాన
చూర్ణకుంతల శోభ తొగలై మౌగ్ధ్య
పూర్ణంబులైన చూపులకాంతి యింటి
కొకవింత వెలుఁగివ్వ నోష్ఠవిపంచి
జికిలినవ్వులపాట చిందులాడంగ
దనకట్టెదుటనున్న దండ్రినిజూచి
దనకరంబులజాచి దరియంగవేగె,
నమృతమే రూపెత్తినటులున్నబాలు
కమనీయరూపంబు గనలేదుతండ్రి

కనులుమీలితములుగావించి చిత్త
వనజంబు విఠ్ఠల పాదార్పణంబు
గావించి సర్వలోకంబును మఱచి
భావాతిగమ్ము నవస్థనుబూని
దను దానెఱూచు చాత్మారాముఁడగుచు
ననుభవించుచునుండె నమరదుష్ప్రాప్య
మతిదుర్లభంబు బ్రహ్మానందసుఖము,
బ్రతిదినాఖ్యాన కారణమున బాద
యుగము మన్రొక్కుచు నున్నదేగాని
యగుపడదాతని యత్నమావంత,
బాలుండు దరిఁజమృతాలహస్తములు
లీలదాచుచు గౌగిలించె మారువులు
నమృతశీతలమైన యాస్పర్శగూడ
గమనింపఁ డాతండ్రి గన్నులువిప్పఁ
డాతని సర్వేంద్రియమ్ములు రంగ
పూత నిధ్యాన సంపూర్ణమత్తములు,
గళమెందినది బంకందుకు ఎలిచి
ఎలిచి తల్లికిగూడ వినబడలేదు
తరుణి చిత్తమ్ము మాధవకీర్తిగాన
పరవశమై దన్నుమఱచినయదియు
పంకందునకు చేతిపట్టుజారినది
వనమణిమంటిలోఁ బడినాఁడు తండ్రి
ద్రొక్కుచున్నాఁడు నిస్తులభక్తిపరిధి,
యక్కజపడినారల ఖిలదేవతలు
యెన్నఁడుగంటిమే యీ భక్తిభరము
గన్నారనని దమకరములనెత్తి
జయజయాకారముల్ సలుపుచున్నారు
జయజయాకార సంసక్తగర్వమ్ము

లమల దిశాంగన లతికుతుకమున
గ్రమముగావిచ్చె గగ్రమములు నేత్రములు
జలదాంగనలు నూత్నసౌందర్యరేఖ
లొలికించినవి మింటియోరలయందు—
కల్పవృక్షము శిరఃకంపంబొనర్చి
కల్పించినది సుమకాయమానములు—
సురవీధులన్నియు బురదమైపోవ
సురనైచికియు పయోభరముచేసినది
సురగంగ కంకణ స్ఫురితముల్ రేగ
కరమర్థి తారంగ కరములనెత్తి
యానందనాట్యమ్ము లాచరించినది
ఈనాకమునకన్న నిలయెంత పుణ్య
వతియని దేవతావనిత లభిప్స
మతినిండ వత్సరమంది వీక్షించి
రగణిత పుణ్యభాగ్యమ్ముదృశ్యమ్ము
నిగమవానంత వనీకోకిలమ్ము
పండరినాథుడే బ్రహ్మం యానంద
తాండవమాడె నాతరుణంబునందు
బుడుతని యవయవంబులనుండి దొరఁగి
గడుకొని బాదురక్తమ్ముతో నెవయు
దాన, మృత్తిక హరిద్రాగౌరమయ్యె
వాని పాదమ్ములు బాలవి యాంత్ర
ములజుట్టుకొన లతాప్లుతమైన తరుల
వలెనున్నయవి ఎల్లవాని మేధస్సు—
కరము లంఘ్రులును వక్షమ్ముదరమ్ము
కురువులు కోమల కుంతలంబులును
కన్నులు చెక్కిళ్లు కమనీయ తనువు
మన్నులోఁబడి రూపుమాపిపోయినవి,

పండరి నాథుని పరమభక్తుండు
పండరినాథు రూపాంతరమైన
కుమ్మరి, మీలితాక్షుఁడు బుల్కలెగయ
నెమ్మనమానంద నిభృతమై దూగ
పలుకుచు నున్నాఁడు పండరీశ్వరుని
కలిమలహరము నిష్కలుషనామమ్ము
నాడుచున్నాఁడు భావావేశమెనం
యాడునాట్యమ్మున కలఁతయేలేదు
పలుకు నామము వకుఁబరితుష్టలేదు
కలమోదమున కానకట్టయేలేదు
ఆవంత లేదు బాహ్యజ్ఞానభరము
భావాతిగస్థితి వరిమగుఁ దతఁడు
వానియిల్లాలింటివనులను దీర్చి
సూనుండు లేచెనో చూతముగాక
యనివచ్చినది శయ్యయందునలేఁడు
తనతపస్సిద్ధియో తనపృథుకంబు,
తల్లిమనంబులోఁ దత్తరపాటు
మొల్లమైనది యెందు బోయెనో కాక
నాతండ్రి! నాకందు! నామనోధనము!
నాతనూజాతుండు! నాహృదయాశ!
ఆరనిమునసము గృహమందాడు కానఁడు
పరువెత్తుగన్నులు భ్రమియింపఁజేసె
కాళ్లువచ్చిన పెద్ద కష్టంబునమ్ము
యిల్లిల్లు దిరుగాడ నిప్పుడేనేర్చె
దయచేయరా! యెందుదాగితో కాక
తయిపే య రార! నాకన్నులు బండఁ
నప్పుబెల్లమ్ముసాపడుదువుగాని
చెప్పరా! యెచ్చోటఁజేరితో స్వామి!

రార నాకోరిక! రార నాతండ్రి!
రార నాజీవన రమణీయ దీప!
రార! నామోదసర్వంకష జలధి!
రార! నామానస రత్నభండార!
యని పసవుచు వీధులన్నియు వెదకి
గనుపడ్డ యమ్మలక్కల విచారించ
నందుగొందులఁజూచి జతగాంచనదిగి
యెందుగానక శోకమేరూపుగొన్న
దై పడి దనువెల్లఁగంపంబుపుట్ట
భావమ్ము సుడియంగ బదములు జెదరఁ
గన్నులగన్నీరు గాలువగట్ట
నున్నమితాన్యమై యొక్కచోటి
నోయంచు వార్చుచు నురముదాచించు
దాయత ధూళికా వ్యాకీర్ణఫాల
తలమును స్వేదపంకిలములంగములు
కలిత గద్గదరుద్ధ కంఠరవమ్ము
వదలుచీరయు, వడంకెడు కౌనుగలిగి
పడుచును లేచుచు బావురుమనుచు
దిరిగివచ్చెదుదాని, దీనవిక్లబను
బరికించి పల్లెలో పలిజనులెల్ల
దలరెడునట్టిడెందములతో గార్య
ములనేది బొమ్మలు మూగలు వోలె
వెనువెంటనడచిరి వెలఁదిపూమందు
జనివహేతువున నిశ్చబ్దమై వన్నె
దరిగిన గృహమును దరిఁ బ్రాకెళు
బరికించెలౌకిక భావవిదూరు
సారవిచారు నిష్పంకయాచారు
దూరవికారు - నిర్ధూతాంధకారు

బరికించి - వదనంబు వఱునట్లువారఁ
దరళాక్షి యీగతిఁ దలరుచుఁబలికె
పలుకవో! నాతోడ ప్రాణేశ నీవు
చిలుకవో నాయెదఁ జిక్కనమధువు
బండరినాథుఁడే బగదాయ యగుచు
నిండారు కసుగందు నీడ్చికొన్నాఁడు
మనగూటిలో పిట్టమాయమైపోయె
మనయింటి దీపంబు మలఁగిపోయినది
మన తపో భాగ్యంబుమాసి పోయినది
మనప్రాణ సర్వస్వ మంతరించినది
మనహృదయగ్రంథి మనభక్తిఫలము
మనపాండురంగఁడే మనకింకలేఁడు
యేపొదలో దూరి యెటనున్నవాఁడో
యేపాముపంటికాటేసెనన యవియో
యేబావి పొట్టలో నిడుకొన్నయదియో
నాబాలునెవ్వారు నాకునిచ్చెదరు?
ఆకలికై యెంత యలవరించెదినో
నా కందదెంతగాన వసిపోయెడినో
యాకన్నులను కాంతులంతమాసేమొ?
యాకంఠమున దీప్తి యమరదోయేమొ
బ్రదుకునా నాతండ్రి బంగారుకొండ
పదముల కిణకిణక్వణనమ్ముల్మిర
వచ్చునా? - మరల నా బాహుబంధమున
కచ్చింపు పున్నెంబులమరిన యట్లు
చిక్కునాశ్రుతులకు చిక్కనివాని
నిక్కంపు వరము నాపీడ నాబిడ్డ '
నిలుచున్న జనములు నీరు గాగరగి
పలవించి రెల్లరు బావురుమనుచు

పదయునిపోలిక నటులువిప్ప
సుదతి సూరార్వంతు జూడఁడుగూడ
గోరా , హృదయమెల్లగుమిలిపోయినది
నీరజాక్షికి విధువిదేది సవృళ
పదములు గట్టిగాఁబట్టి బంధించి
కదలించినది - యామె గరములకంటె
కొన్నవి ప్రేవులు గొమరునిశరము
చెన్నెది మంటలోఁ జిక్కినదమువు——
కరములా కాంతకు గట్టివారినవి
యురమెల్ల గుతకుత యుడికిపోయినది
శోగకమ్నల వెఱ్ఱిచూపు నిల్చినది
మూగగొంతుక బాష్పములు గలఁచినవి
తలఁగోటి వజ్రాయుధమ్ములు పగిలి
దలఁపులఁ గోటిమదులు చెక్కువఱచి
చెవులలోఁ గోటిగర్జితములురేగి
యవయవమ్ముల గోటియహితతుల్యోటికి
యంతర్హృదినిగోటి యగ్నిశైలములు
దంతురితాశముల్ ధగ్గనిచిటిలి
హా యని లలితాంగి యాకాశమెల్ల
హో ' యని బదులివ్వ యొకసారియఱచి
పడినది ఋషుల శాపమ్ముచేఁబడమి
బడినట్టి యప్సరః ప్రమదయుబోలె
నక్కడ నిలిచిన యవ్వలుగొంద
రక్కటికంబున నాచవలాక్షి
తుపచారములు సల్పి - రువిదయుదేరె,
నవగత కల్మషుఁడరవిందనాభ
చరణ సంస్మరణైక చందరీకమ్ము
పరమవైష్ణవ శిరో భవ్యరత్నమ్ము

నాకుంఠ కారకుఁడనుచువిప్రె
నాకలకంఠి హాహాకారములకు
బరికించె భక్తుండు బరమ శోకంబు
బరిగొన వెరవేది పలవించువట్టి
దరళాక్షి దుఃఖ సంతప్తయౌదాని
బరిచుట్టినిలిచిన పల్లీజనంబు
చూచినవెంటనే సురతి యెదంద
నాచిన వేదన యతిశయింపంగ
కరయుగమ్ములదాచి గన్నులయందు
బరవళ్ళుద్రొక్కు బాష్పములతోనిలిచి
దనయేక పుత్రసంతాప దుఃఖమున
దనవివేకము మాయ ధైర్యమ్ము దలఁగి
బలికె నీభక్తికై బాలునిగూడ
బలిగొంటి వింక నా ప్రాణంబుగూడ
గొందువో! కొనవోయి క్రూరకర్ముండ
కందును మంటిలోఁ గలిపత్రొక్కితివి
విన్నేమియనగందు నీవెతలెల్ల
మన్నించు గట్టిడి మధుసూదనుండు
వాఁడునిందార్హుండు వాఁడునిర్దయుఁడు
వాఁడెనాబాలుని బలిగోరినాఁడు
కరుణాకరుండంచు గల్లరిబిరుదు
మెరపు దాల్చినయంతమేలేమిగలదు?
కరుణాకరుండు నిక్కంబగునేని
తొరిగొనువేనాడు పుత్రుని, భృంగి
వనితరేచ్ఛలమాచు ననవరతంబు
దననామ భజనంబు దగిలిచేయుటకు
ఫలమిచ్చెనీవాఁడు పాండురంగండు
కులవర్ధనుండగు గొడుకును ద్రుంచి"

యను దారుణం బైనయుక్తివాక్యముల
వినికుంభకారుండు బెదవులు వణఁకఁ
గనులలోఁగరుణ తూగాడఁగాఁ బలికె
వనజాక్షి! మాయా వివశమానసమున
వెలుఁగ నేరదుసుమ్ము విజ్ఞానకళిక
కలదు లేదను వృథాకల్పనంబులకు
మఱఁగి జన్మంబని మరణంబటంచు
నరులు గల్పించుకొన్నదిగాక - యాత్మ
బుట్టునే! చచ్చునే! పూఁబోఁడియేల
పట్టికై యీరీతి భ్రాంతిఁ బొందెదవు
ఆత్మవాదుల మతంబనుసరింపక య
నాత్మవాదులఁబోల్కి నాతి యెందులకు
భావించె దా పట్టి ప్రభవింపలేదు
చావనులేదు నిస్సంశయంబిద్ది
మెలఁత! యాత్మయె నిత్యమేయనుకొమ్ము
నిలుపుదువే నీవు నియతికిఁలోఁగి
చచ్చుచు పుట్టుచుఁ జక్రంబు రీతి
గ్రచ్చరితిరుగు నీ కష్టజీవులను
తన తన కర్మాను గుణముగా జీవి
జనియించు వర్ధిల్లు - నశియునుసుమ్ము
లేదు సంబంధంబు లేశమాత్రమ్ము
వేదవాదుల బల్కు విధమిదియంతి?
యిచ్చిన రంగఁడే బుచ్చుకొన్నాఁడు
త్వచ్చిత్తమునకు సంతాపమింకేల?
పుట్టంగవచ్చును భువి కోటిసార్లు
పుట్టునే విభుపదాంబుజముల భక్తి
మనకర్మనండి సంప్రాప్తించినట్టి
వనజాక్షభక్తిని వనిత యొందులకు

వలఁతిగోర్కెల జిక్కియడ్డగించెదవు
తలఁగకఁజేసెదు దైవదూషణము,
పూని యనేకాబ్దములు జేసినట్టి
మానిత తపమొక్కమారు మాధవుని
నిందింప దగ్ధమై నిలువదు సుమ్ము
తొందరపడి యేలతొయ్యలి! ఘోర
నరకదుఃఖముల కాకరమవయ్యెదవు?
బరిపరి విధముల భ్రమసియాడెదవు
యెవ్వని మహిమ గీర్తింపను బూని
క్రొవ్వితి శ్రుతులు వాక్రువ్వగానుడిగె
నేవానిరూపు బ్రహ్మాదులెల్ల
భావించి భావించి బరితుష్టినొంద
రేవాని చరణంబులిందిరాకాంత
పావన స్తనముల భరియించిపొంగు
నేవాఁడు మత్స్యాద్యనేకావతార
భావియై జగములఁ బరిరక్షసేయు
వాని, యౌవన మత్తవల్లవీ హృదయ
మావవీ రాజిత మహితవిలాసు
వాని శాంభ పవర్గశరీరు
వానియోగీశ్వరేశ్వరుని రంగనిని
మానిని! నామనో మండపంబందు
బూని చొక్కెడునట్టి పుణ్యకాలమున
మామని చావొక్క సుద్దిగాఁబవని
ధ్యానంబు తెలిపితిఁ, దనయుఁడు గలుగ
వచ్చుమగానంత భాగ్యమేయున్న
వచ్చునే మరల గోవర్ధనధారి
చరణనీ రేజ సంస్మరణైక సీధు
వరవశచిత్తమా భవ్యయోగమ్ము?

వనపతిదైవ వాక్యము లాలోంచి
వనితగన్నులనీరు వరద బారినది
కొందరు దమలోన గొండల పడిరి
మందుండనుచు గొంతమంది వాదించి
రన్యాయమని కొందరాక్రోశపడిరి
శూన్యదృక్కులతోడఁ జూచిరి కొంద
రిట్టి చేతలు భూమినెందున గలవె
పుట్టక పుట్టక పుట్టెనే భక్తి
వీనిపుత్త్రునె పట్టి వెంగలిగాక
మానని జంపు తుష్టులకేవి భక్తి
యని కొంద రంకించి రాక్షేపణములు
వినలేదా! రంగని శ్రీశకై యొసఁగ
గరముల జీల్చి దాఁగంగఁ జొచ్చు
పరమ భాగవత సావంతుని భక్తి
త్యాగంబుచే నమృతత్త్వంబు నొందఁ
గాగోర భక్తుల కథలెల్ల నిట్టి
వేగాక మరివేరు విధములఁగలవె!
భోగరూపతులైన పురుషులకివ్వి
మతికంటునేయని మతికొందరనిరి
మతికెక్కనని కొంతమంది గర్జించి
రీతి యటమన్న వారెల్లవారు
వారివారికి దోచు భంగులననిరి
దలకొక్క పుర్రెయుఁ దలకొక్క మాట
తలమె యీ వింత వాదమ్ములు దీర్ప!
సుదతి యొడందను శూలమ్మువోలె
గదలించె భర్త్ర విజ్ఞానబోధనము
పతిజీవయైన యావదతి పవిత్ర
మతి నేల పుత్ర దుర్మరణశోకమ్ము

గ్రుఁయించినది గన్నుల బాష్పవాఱ
ప్రసభ గద్గద భరాక్రాంత మౌనెలుఁగు
చలియింప మృదుపల్లవమ్మునవోలె
కళవళపడి, మోవి కంపనమొంద
పలికె నాకోర్కెలు బంగారుమేడ
లలిత మద్భాగ్య కుల్యాదివ్యసరసి
మజ్జీవన నిశాంత మాణిక్యదీప
మజ్జిగా వెలకొన్నయట్టి నాశక్తి
నాపరమానంద నందనవనము
నాపుణ్యసంచయ నలినగంధమ్ము
నాదువెన్నెల విత్తు నాప్రేమలతిక
నాదుప్రాణంబైన నాయంగమూర్తి
నా పసిపావని నాచికొన్నావు
నా పుణ్యదీపంబు నార్పివేసితివి
యమృతతుందిలమైన యట్టి నాజీవి
తమున శోకాగ్ని దరిగొల్పినావు
పరశ కోమల మదాశాపాత్రయందు
గరళ బిందువులను గలిపివేసితివి
యెటుబుట్టి పోయెనో! యెలదీగెయెడఁద
పొటమరించిన యట్టిపూవంటిదేగాని
కళలేని తీగెయే కడకు నిల్చినది
మలయవాయువు మాయమైనదేగాని
తదుపలాలన సౌఖ్యతరళచిత్తము
మృదుకంటకపలాశ వృతదేహయష్టి
పరమదుఃఖిత చూతవని మిగిలినది
పరమప్రియంబైన పారావతంబు
భ్రమపడి దానెటు వ్రాలెనోగాని
యమిత దీనముగులాయమె మిగిలినది

కమనీయ కరములు గాంతులుగలిగి
క్రమవర్ధితమ్ము చిక్కణము నాభక్తి
నెనయు దీపము గొండనెక్కనేగాని
గుణహీన మీజీర్ణకుటియె దక్కినది
పాండురంగనిపేర భగవంతుపేర
చండించి సూమని జంపుకొన్నావు
కన్నతల్లి యెడందఁగవలు ప్రేమంపు
దెన్నులు నీకెట్లు దెలియునో స్వామి!
యిచ్చినరంగఁడే యేలెవటంచు
బచ్చునీతులు సులభముగ బల్కెదవు?
పుత్రుండు బచ్చెన బొమ్మయో! వాని
గాత్రంబునందున గలుగదో యుసురు
వుంకందు బోకార్చి భజనలోఁ మునిఁగి
యిసుమంతయును మదినెరియకున్నావు
నీయెదరాచట్టొ! నిష్ఠుర వజ్ర
మో! యిదె భక్తికి పూర్ణఫలంబొ
పాండురంగఁడె యింతపని చేసినాఁడు
ఖండించినాఁడు నాకల్పవృక్షమ్ము
తనపైని నా భక్తి దక్కుపైపడియె
బనిబూని నాపాపఁ బలిగొన్నవాఁడు
కరుణాకరుండట! కల్లరిమాట!
కరుణావిదూరుండు గమలావిహారి
జవరాలి దైవదూషణముతో మనసు
వివశమై ప్రేమమ్ము వెనమూరిపోవ
కుంభకారుఁడు గన్నుగోవలయందు
జృంభింపఁగా గోపరేఖ—శరీర
మాపాదమూలంబు నాకంపమొంది
పాపీ! నావాని బండరినాథు

గఱుఎంచి నిందింపఁగడఁగితివేమొ?
దలఁగు మిచ్చటనుండి దౌర్భాగ్యురాల'
హరిదూషణము సేయునట్టి మొగమ్ము
బరికింప గతికి నోర్వఁగఁజాలనంచు
తనచేతిలోఁ జక్రదండమ్ముతోడ
వనితను మర్దింప వచ్చినయంత
నలినాక్షి తనభర్త వడవడిఁజూచి
వెలవెలనయి వేరు వెరవులేకున్న
 నన్ను ముట్టినను నా నలినాక్షునాన
యన్న దా మాటతో నాతఁడు రుద్ధుఁ
డై —మంత్రనష్ట వీర్యంబైన యట్టి
భీమసర్పము భోల్కి- బిట్టుగ రోఁజి
దండమావలవైచి తరుణార్క-నేత్రు
ఖండిత భక్త వికారవిస్తారు
నారదముఖపూత నాదావతారు
ఘోర సంసారసంకుల నిజదాస
బంధవిమోచన ప్రవణవిలాసు
నంధకాంతక భావనాంబర తరణి
శ్రుతి మహావాచిత్త శుక్తిమౌక్తికము
నతమౌని మానసానంద స్వరూపు
నైక సిద్ధాంత లక్ష్యైకమూలమ్ము
శ్రీకామినీ కుచపీఠవినోద
తాండవ నృత్తరాద్ధాంతైకరణు
యోగీశ్వరేశ్వరు నుపనిషద్వ్యాప
తాగృహ్యమాణుఁడౌ దక్షిణనేత
పాండురంగనిమూర్తి భావించికొనుచు
నండెకమ్ములుమూసి యొకమూలయందు
చేరిన జనులెట్లు—చెప్పనులేరు

వారివారికిదోచు భంగిని బలికి
కొన్నారు—నాదెల్ల గుంటనిర్మాత
యన్నివ దుఃఖమ్ము సతనిజాగుండె
జేసిన నడత, విచిత్రమిందేమి
యీసంస్కృతినేబడి యిది బరమార్థ
మనుకొని—తిరిగెడు మలిన జీవులకుఁ
గనరానె—యున్మత్త శరణి—బాలకుని
భంగి—ఎకాచమ్ము బాతివర్తించు
జంగమదైవమ్ము జ్ఞానివర్తనము,
నతివ కడుపుకోత యారనేలేదు
సతని సమాధికి యంతమేలేదు
ప్రతికృతివిధమున బాషాణమట్లు
మతియెల్ల రంగసంస్మరణైకమగ్న
మైమగఁదుండంగ, మానిని విగళి
తామర్షయైక్షణి తాపేశమునను
పతిదైవమును దిట్టుపఱచిన యఘము
పతికై కళరణంబుఁ బందరివాథు
వితగదూరిన యట్టివిధము చింతించి
మతిసమతాపంబుమల్ల డిగొనఁగ
సకలపాపంబుల శాంతింపఁజేయ
నొక హరిస్మరణమే యోపునటంచు
బతియించుచున్నది బరమర్షిహృదయ
మరవిరాజిత రుచి మహాత దీపమ్ము
రంగని నామ మంత్రమ్ము సంసార
భంగుర సౌఖ్యబావల్య రోధకము
మగనికి దింధిపై మమతయేలేదు
మగువకు భుతియింప మడిబుట్టలేదు
అమ్మ! నా శాతలే యన్నంబుపెట్టి

రమ్మని ఎల్చునర్భకుఁడింకలేఁడు
చిటుకనగానొక్క చీమయులేదు
గుటియంతయును గయికొన్నదికాంతి
యరుదెంచె సంధ్య శోణాంబర ముఖర
పరవిహంగమరత్నవలయముల్మీర
తరదోకి భక్తుముష్కరమైనవిష్ఠ
జెరువంగవచ్చు వచ్చరకన్నెఖోశె
సతఁడు జలింపలేదా కుంభకారు
సతిగూడ తనదు నిష్ఠనుమానలేదు
కిరణకేసర ఘటాస్ఫురితముల్మీర
బరతెంచెఁ పూర్వాద్రి భాగమ్మునుండి
హరి దనరాకచేనల్లలనాఁడి
బరువెత్తఁదొడఁగఁ దిమిరగజఘటలు
నడునెత్తిపై నిల్చి నలిపి్రయుఁడు
గడిమిపై జగములఁగాల్చుచున్నాఁడు
నాకుంభకారుహృదంత రమందు
శ్రీకరనిజదయా శీకరంబులను
జిలికి, భావాతీత చిద్విలాసముల
నలయక రంగఁడే యాడుచున్నాఁడు
పరమపాతివ్రత్య భరిత కుమ్మరిత
బరదైవతధ్యాన పరవశోఁమునిఁగి
తనువానదెలియదు దరిపెనురేయి
తమవెలిగించు జక్కలచీరఁగట్టి
కనులువిప్పఁడు కుంభకారుండు వనిత
గనుదోయి శోకపుష్కర నిరుద్ధమ్ము
మఱిదెల్లవారెను - మధ్యాహ్నమయ్యె
బరతెంచినది రాత్రి ప్రత్యూషమయ్యె
మగఁడచలసమాధి మానసేలేదు
మగువకు శాంతికామడ దూరమయ్యె

సూరియవ్వలవల్ప యువిదను టీటి
యూరార్పఁదొలఁకొని యున్నది కాల
మెందుల కీరీతి యిసుఁగునగుఱిచి
గొందలపడెదవే! కోమలి! యేర్పు
బచ్చిన కొమరుండు వచ్చునామెయి?
జచ్చినవారితోఁ జావఁగానౌనె?
యనుచు వాపోయిన యక్కఱపోదె
వనితకు నేఁడుగాఁదిద్దినదేమి?
యున్నమగఁడుగూడ నొక్కచేసారి
దన్నుగాదని మూగతనముగై కొనఁగ
నాపేదవారికి నర్థమేగాదు
నావెలఁదులు నూత నాశ్చర్యవిహాత
హృదయలై పోదురు గృహములగుఱిచి
సుదతి ప్రాణేశ్వరుజూచును చూపు
కానలలో నొక పేయిగోర్కులుదూగ
మనసులో ప్రేమమున్మత్తమైరేగ
బలవంతముగ నైన బలికింపఁదలఁచు
బలికింపఁదలఁచెడు భావమ్ముతోనె
నిలువెల్ల బులకించు పీనవృక్షమ్ము
గళమందె కన్నీరు గడ్డలుగట్టి
పతనిపాదమ్ములవంటఁగానెంచు
నతిపపెట్టిన యొట్టు నాత్మలో నిలుచు
ధవుని గర్కశత్త్రిదనయెద ప్రేలి
చివికినమోవిపైఁ జిట్లునిట్టూర్పు
మగఁడు మాటాడఁడు మగువమాటాడ
దగునెట్లుగాపుర, మంత బాలోడి
దనకు దానయి సమాధానంబుదెచ్చి
కొనిమాట లాడింపఁగోరెనుత్త

వదిరాత్రి వెన్నెలయావరించినది
చదలెల్ల చిఱుగాలి చలువలదాకి
గదలాడినది కోర్కెకాంతయెదంద
వదనంబుపై లేని ముదముమదాల్చి
గనుదోయి నొక నోయగమువాల్చి దనదు
దనువెల్లవింతసౌందర్యమ్ములుబుక
బిత్తరింపఁగ ఎగ్గు దత్తఱంపడుచు
నత్తలోదరి ఎదు నందక వచ్చి
నిలచి నిల్వఁగలేక బల్కఁగబాని
పలుకఁగలేక విభ్రమ వలితంబు
పలుకు గొంతుకలోనె తారాడుచుండ
గలవీణెవాడిన కరణి నాప్రాణ
ధనమ! గన్నులువిచ్చి దమకంబుగురియ
గనుగొనుటకునోమగాలేదొ! నేను
మూఁడునాళ్ళాయె నీమూఁవనకనులు
గూడవిప్పవు! బల్కవేడఁబోదుసుర!
కలికి కోయిలగుంపు కంఠమ్ములెత్తి
బలుకుచున్నదిగాని ప్రాంతవృక్షముల
నీమాటలోఁడీఁ నేరదోస్వామి!
నామీదకోపమా! నామనస్ఫూర్తి!
దండింపరానన్ను దప్పుదోచినను,
ఖండ ఖండములు నాకాయంబొనర్చి
నను వైతుగాని ప్రాణములతోనిలిం
చనవీ యటున్ననే సైపలేనోయి!
మూఁడురాత్రులుగూడ మూఁడుకల్పమ్ము
లై దప్పనామురా! యభయమొసంగి
బలికెదవో! లేదొ! బలుకకయున్న
వలపులజిలుక! నీపాదాంతికమున

వదలెదనోయి! జీవములు స్వతంత్ర
వదనన్నిధినిమేమ వర్జించుటశుభము
గలుగునో! సకలకాంతల కందుఁబట్టు
దలఁచూని యెదురుగా నిలిచినదాని
పరమ పాతివ్రత్య భరము రూపొంది
ధరణికి దిగ్గివట్లరుదారు దాని
గనుల నిండుగ నిండుకొనిన తరావఁ
దన పాదములు దోయిగమదున్నవాని
వక్షత్రవేషదివ్యావతారంబు
వీక్షించెనాతండు ఐజువులెత్తి
ప్రావృడంభోదంబు భంగి విపిల
మై వగలుడిగించు నాతనిచూపు
తొలుఁ వంతటిలోనె తొలఁకిమేనెల్ల
బులకలే పులకలై పొంగిపోయినది
కుమ్మరి యంతటఁగూర్కి దుల్కాడ
వమ్మలంతనుగాంచి యలివేణి! నాకు
పీపైఁ గోపమా! నిదినామరాగ
రూపణి! యేల నిరూపంపుమిపుడు
మనయింటఁ దిరుగుచు మాయమైచన్న
తనయుని కొఱకేడ్చు తల్లి యెదంద
తలఁచికొంతునో! ధ్వని! నేనొక్క
శిలగాను హృదయంబుగల మనుష్యుఁడను
యిచ్చివట్లో యిచ్చియిప్పుడు మరలఁ
బుచ్చికొన్నాఁడు నా పుత్రునటంచుఁ
గమలోదరునిపైనఁ గాకసేయుదునా?
ప్రమద! దగ్గొలిచెడు భక్తులనెపుడు
మాయావిదూరులఁజేయనేజూచు
వాయురు క్రమఁడు భాగ్యమ్ములు, బుత్రు

లను బంధములదగుల్కొనసీడు వాని
బనివడి మెల్లగా వదలించునిజము
కమలాక్షి! యదియనుగ్రహమని గాక
భ్రమపడి కీడుగాఁబరికింపదగునె!
మరణించినట్టి కొమరుపైన మఱవా!
యటి మొఱినలుగంగ నరులు గాలంబు
ననుసరింతురు దప్పదవశులై, మృత్యు
వనునది జెప్పవచ్చునె? యెరికైన!
కావ నేనెవ్వరిపైన కోపంబు
బూనుదునే! యింక బూర్ణేందువదన!
అతివరో గడుపు చిచ్చుగలింపనీవు
బతితపావనుఁడైన బండరినాథు
వెత గదూరినగొంత వెతగల్గె నిజము
మతికి నదెప్పుడో మఱచితిసుమ్ము!
వగగుంద కింక నెప్పటి భంగిశాంత
ముగనిల్లు దీర్చుకొమ్ము పవిత్రహృదయ!
యని పల్కఁగువలయ దళాక్షి గన్గొవలఁ
బెనగొనఁ గోర్కెలు విభుని పదంబు
లంటఁబోయిన వెన్క కల్లంతయొదిగి
దంటవుగదవె! విత్తరి! పాండురంగ
నికి ద్రోహమా! చాలు నీకోడి బొత్తు
నకియరో! నీవు నా నర్వేశుపేర
నొట్టుపెట్టితివివ్వ, దుల్లంఘనంబు
నెట్టులొనర్తువే! యింక నీ జన్మ
మందునన్దాక బేరానలు మాను—
మిందీవరాక్షిని డెందమ్మునందు—
నరిగఁ బ్రతిష్ఠించి నలుపుమీవ్రతము
పరమేశ్వరునిదయా భరమెంతబండి
నదొ? మన కాపుంబు వాళం బొనర్చె

నిదియొకసాటుగా మదిరాక్షి! యనుచు
జిఱునవ్వునవ్విన వత్సపున్నీద్రుఁ
బరమశాంతుని జూడ నెదఁటికి నంత
ధారలై యునికి నిద్దపుఁగన్నులందు
భూరిబాష్పమ్ములు బొరిబొరి కుంచము
లను బుటమెగసె, ప్రమ్లానమైనట్టి
వనిత మొగంబును వాడ్పుసూచి
యతిదురంతములగు నాగమాగమ్యు
వితత మాయలకు నివ్వెఱపడి పలికె
కలికి! తుచ్ఛంబైన కామంబుపైని
నిలిపితి మనము వెన్నెలలకుఁ గఱఁగి—
గరమర్థిఁ బుడమెల్లఁగౌగిలించిన
దరిఁ వెన్నెల పరాత్పరుని విభూతి
వెలఁదివెన్నెల వలె నిలుగల సర్వ
ములను బ్రేమించు మా పూర్ణపూరుషుని
తనువులందుమ సుంత దారతమ్యంబు
గమింపఁ జేయక కల్యాణి! యపుడు
దలకొనులాభ మద్దాని బోవిడిచి
నలువురూరే తుచ్ఛ సంతానకాంక్ష'
వన్నంత మొగమెల్లఁ జిన్నవోయినది
యన్నుల మిన్నకు, నధరంబుగంద
నిట్టూరుపుల వింక నిలచినలాభ
మెట్టులు లేదని యింతి వెన్దిరిగె
గనులు మోడ్చెను భర్తగంజాక్షి భజన,
వనిత దృక్కులు మూతబడలేదు ముందు
నిలిచికొన్నాఁడు చవివయట్టి శిశువు
దలఁపుల మొదలెను దల్లికివాఁడు
చిలికిన నవ్వులు, పలికిన పలుకు

తెలియించినట్టి చేతలు, పట్టువడక
బారిన పరుగులు - బాహాంపుత్పినది
జేరినదాగులు చిత్రంబునందు
వలెఁ గొదుకా! యని బాడియావట్లు
పిలువంచినది కాని, వినలేదు భర్త
వెడలిన పంతట విమలాక్షి నోట
మడువులు మిడుగుబు తెడఁదలోఁబెటిలి
యోరి కృష్ణయ్య! వేకారి పేకారి
మారువిటోలు కుమారునొక్కరుని
గన్నానురా! నాదు గన్నులగప్పి
చిన్నయ్య గొన్నావు శ్రీ పాదములకు
వలినాక్షి! పావని నమనెడఁబావ
వలదురా! నమగూడఁ బైనం బొనర్పు
మనటి కే వాఁడు మాయంబైనయంత
వనల సర్వంబు శూన్యంబైనదోయి!
యెంతవెన్నెలగాయనేమి! మా పావ
సుంత నవ్వినవ దాసికోశ గల్గెదునె?
నా పావ బ్రదికి చిన్నఁగ నవ్వియున్న
పీపాడు జగమెల్ల నింతదురంత
ముగఁజీకటుల గుంపుమూల యుండెడునో?
గగనంబుపై సుధాకరుఁడున్నవాఁడు
గోటి చంద్రుల వెల్గు గూడిన గాని
సాటివచ్చునె పావ దబువ వెన్నెలకు
చందురుఁడా నీకు జతగాఁడు గాడొ?
కందు - వాఁడెట్టి లోకమ్ములయందు
దిరుగాడు చున్నాడొ? తెలువరాసుంత
పరుగెత్తి పరుగెత్తి భారమైన యలఁత
మెయివాల్చెనో? కాకమేలుకొన్నాఁడొ?

యయిన ఫోయనవారి నేఁగి చూడుమురా!
అదియేమి! చంద్రమ్మ! యగుపడుచున్న
దవికందుగాదు యుయ్యాలగట్టితివా?
మాచిట్టి పాఁకు మామవుసీవె
యూచరా! యల్లాని నోదార్చి తండ్రి!
దెలిపెరే నీ గుట్టు చలువలమామ!
యలపావ నీ యింటి యందునలేఁడు,
నీకు మా వానికి నెక్కుడిపోడు.
లాకల్కి వగవు నీ యందు జొప్పదునె!
ఆకురాలనిచోట వలయుల వాఁడు
సోకనిచోట - విశుద్ధ వాసనలు
దరుగనిచోట యే తరుణమందైన
పరభృతంబులపల్కు పారాడుచోట
ప్రతిరేణువున పాటపాడెడుచోట
ప్రతిలత లాస్యముల్ప్రకటించుచోట
సకలసౌందర్యంబు సంఘీభవించి
సకలకాలంబుల సాక్షాత్కరించి
సకలదేశముల యాశల రూపుగట్టి
ప్రకటమైనిలిచిన భవ్యలోకముల
గరుడపచ్చలదాఁ గట్టినయట్టి
సురుచిరంబైన సుందరహర్మ్యమందు
వెండిముత్తియములు వ్రేలాడఁగట్టి
యలరుల కెందూళియనువుగాఁజిలికి
కడుమనోహరములు కలలెల్ల నేఁ
దుడుకుపావని తలగడగానమర్చి
తెలిగంటివానల దెలినగవులనె
గరమర్థితోఁ బొత్తికలుగాఁగఁ బఱచి
యూర్వశిదీర్చిన యుయ్యాలయందు

సర్వలోకేశ్వరి శాంకరీదేవి
బిడుకొనబెట్టి యప్పుడపుడుమరలు
గడుకొవ జెక్కిలి గమ్మగాగిచి
దనగొంతులోని సౌందర్యమునెల్ల
నొనగూర్చికొని పాడియాపుచునుండ
నిదురబోవుచుమండు నిపుడు నాపాప
నిదురబోవుచునుండు నెనరు దోర్ధివి
నిదురలో నాచింత వ్యాదయమ్ముసోకి
కదలియేడ్చునో? యేమొ కందుగన్విప్పి
చూచికోవమ్మ పీసూనునిగాగ
నాచిట్టి, శాంభవీ! నామనోజ్యోతి
బనవుచమన్నదింకను గాంత యపుడె
వనజబంధుఁడు గొండపై నిక్కినాఁడు
వనుపడదోచిన మిమమానికంబు
కనుగాని తెల్లవాఱినదంచు దెలిసె
కువలయదళనేత్రి, కుంభకారుండు
చవిగల్గు పండరీశ్వరపదధ్యాన
మధుళబలితమూర్తి మ్రాగన్నువెట్టి
కదలనేలేదు కాంక్షవివర్జితుడు
పదతియెట్టులొయింటి పనిదీర్చె నామె
కదుగడుగువ బిడ్డడాడినయల్లె
గవిఎంచు విశ్రాంతికలిత చిత్తమున
వనితచేతులుదాచు, వానికౌగిలికి
అన్నమువండనే యబగుబలయ్యో
యన్నులమిన్న, ఛాయామూర్తివోలె
నడలించి పతిదేవునడుగులచెంత
నిడుద యూర్పులతోడ నిలచి, పచించె
తన్మిరేకులువిచ్చి తడవాయె - కన్న

దమ్ములనేమి కతమ్మున దెలుప
పుర! స్వామి పాపండుపోయిన మానె
కలపైన నదేమి నీకనుమానుగాద
పాపఁడులేక దీనంబువేపట్టి
యీపాడుగుడిసెలో నెట్టులోపగు
చున్నాను - ప్రాణముల్గన్నులఁబట్టి
నన్ను బరీక్షింప న్యాయమౌనేర!
నాలుగుదినములన్నంబులేకిట్లు
మూలగూర్చుండుటే పూన్కి-యో స్వామి!
నా నల్లపూసలైనను జూచి యింక
మానిరాపోయి! సమాధి పాపఁడ!
నా యొరుపెల్లి కన్నయ్యతోడుత నె
మాయమైనది యింక మనలేను నేను
కనుదోయి విచ్చివేగమ్ముగాథవుడు
మనసుగరంచి యీమాటతోనపుడు
భాషించెనంతట భక్తవర్యుండు
యోషనీక్షించి యయ్యో! నీరజాక్షి
గడచిపోయిన యట్టి గాథలుద్రవ్వి
యేఁడదమ్ముల జూట్ట నెందులకిట్లు
పరితాపపడెదవే, పరమేశుఁడొకఁడె
యరయ సత్యంబు దదన్యంబుమిథ్య
కలలోనఁ గలిగిన కందుగతించె
గలయందె యెందుకే యలపరించెదవు!
పోయిన పాపండు పూటోతి! వచ్చు
నే! యెంత బవివిన నీ యాత్మకాంతి
కెదురుటయేగాక శ్రీకాంతభజన
మధురరసంబున మరువవే తనవు
వదె సత్యమైనట్టి యనుభవమందుఁ

గదలింప నీపాదు కష్టముల్మనను
నన్నంబు దినకేమి హరమె నాకబల!
యన్న గధరు చింతనామృతపాన
తుందిలోదరుఁడౌచుఁ దోచకన్యంబు
మందుడఁబోలె నీమాడ్కి మండితిని
వదపొడ! మేటికి భ్రమ యంచు నుదువ
మదిరాక్షి తనువు నమ్మద దంతురితము
వయ్యె ధవుండు నీరాడుట కొఱకు
నయ్యువిదయె జల మంది యిచ్చినది
జలమంది కొనియెడి సమయంబునందు
జలజాక్షి దాకందు, తరుఁడు మగండు
కడుపునిండుగ భర్త గుడిచినయంతఁ
జదతుల మిన్నకుఁడుపు నిండినది
తాను భుజించి నట్లే నెనరెంతొ
వానిపై, చేతిపైఁ బడినదో! నీరు
మరల నమాధి నిర్మగ్నుఁడైనాఁడు
కరమరుదగు కుంభకారభక్తుండు
ఓరగంటను జూచె మవిద సంసార
భారమేమియును గాఁబట్టని వాని
దనప్తెపు నింత జూడనివాని భార్య
యనుమాటయే మఱచిన వాని దనకు
నైన వారెవరు లేరనువాఁడై రంగఁ
డేనిఖిలంబని యెంచినవాని
దనమగఁడేగాదో! తలఁపు మారినదా!
వనితకు నీ క్రొత్త వర్తనమేమి
దెలియనేలేదు, వంచులనావరించి
తళతళ మెఱసె నేత్రములఁ గన్నీరు
బలిచిరింతటిలోన నెఱఁగెత్తి యెవరొ

యలివేణి చనులఁ జక్కిలిగింతవొడమి
బరువెత్తె బయటికిఁ బోవందుగాదు
పరభృతమ్మది తీపిపాటబాడినది
ఆ పాట యెదగ్రుమ్మినట్లైన - బహుళ
తాపంబుతోఁద వాత్మకంపితంబు
లతికయువోలె వల్లాడగాఁ దనువు
పతినేలపైఁబడెఁ దాపకట్టుగను
గమనింపనేలేదు గొంతుండు దీని
గమలాక్షి యంతలోఁ గన్నులు దెఱచి—
తనపాటు నొరులు జూచిన భర్తృదైవ
మనునింద పేరెద రనుభయంబునను
నరగునలేచి సుందరిలోని కరిగె
పరమపాతివ్రత్య భావైకజీవ!
కోనంబు జక్కుల కోనపై దీన
దీనయై విలపించె తెఱవ యీ రీతి
మఱచి పోయిన యాస తెఱలించిమూఁ
పరభృతమా! యెంతపని చేసినావె
కూయకే కోయిలా! కూయబోకమ్మ
తీయతేనియ బరువు మోయలేదమ్మ
హృదయమ్ము నీ పుణ్యమే! కలవోలె
బ్రతుకులో విన్నట్టి పావని గొంతు
తలఁపులు కెదికింపవలదె! నీ యాన
సలిపి కొందును నమస్కారమ్ము నీకు
పాడవె యొక క్రొత్తపాట యీ దుఃఖ
పీడిత హృదినెల్ల వెన్నెలతెక్క-
లను విప్పుకొని యుప్పుకొన నవస్మృతులు
వనవిభూషణమ! నా తనయుఁడు లేఁడు
యెవ్వరిఁజూచి నీ వింటపై నిలిచి

మవ్వంపుఁ బాటఁ బ్రేమమున బాడెదవు
కలగందులేఁడు నిక్కంబుగా వాఁడు
వసియించు నందన వనములో నేఁడు
తావి పూవుల వెల్లఁ దరలిపోయినవి
యా వెన్నెలల గుంపులన్ని చేరినవి
వెల కన్నెలందరు చేరికొన్నారు
మలయసమీరంబు నిలువ కేగినది
తలిరుటాకులును సంతన కట్టెనెపుడొ
జిలుగు సంజలకాంతి యిలవీడియేగె
జలదేవతలు వెంటఁ జామరల్వీవ
వలసపోయిరిలేరు వనదేవతలును
గండు వీక్షించు భాగ్యము నోచికొన్న
నందనా రామమ్మునకు ధరాదేవి
కేమి దక్కినదింక యెల్లచెల్వంబు
నామ మాత్రాపు నోచికొన్నాఁడు
మీ కులపెద్దలు మేదినిఁగలుగు
గోకిల లెల్లరుఁ గూడికొన్నారు
తెలియలేదో నీకుఁ దెలివి మాలినదా!
యిలనెందు కున్నావె! యింకను బికమ!
బదుకఁడు లేఁడు పో! పో! వానిగోలు
వడి నిరంతర దుఃఖాకారంబునకును
దక్కినిల్చినయట్టి తల్లిశవమ్ము
దక్క, స్మశానమౌ ధారుణి యందుఁ
బడమటి సంద్రాన బడియె సూర్యుండు
బడతి దుఃఖముమీఁద భరమైనపోలె!
జూచె, దృష్టులు విప్ప శూన్యదృక్కులను
నాచపలాక్షి గాఢాంధకారంబు
గవిసికొన్నది యెల్ల కదలనాత్మయ

మను దుఃఖమే భువి వలముకొన్నట్లు
కుటిలోన చిమ్మచీకటి యంతలేచి
కువిలకుంతల యొకగ్రుడ్డి దీపమ్ము
వెలిగించె మెఱపె చఱలలోన నీరు
చిలిపాపని మోము తలఁపువఁదోచి
తలమల్చి వీక్షించె ధవుపైపు మగువ
మలఁచి నిల్పిన యట్టి ప్రమాదిబొమ్మతఁడు
నా పాపఁ డింటిలోనడయాడుచున్న
నీ పగిదిని భర్త నేకాంతమందు
గనుగవమూఁ కూర్చొవనిచ్చునేమి
దనయుండులేని కతమ్మున నిల్లె
పాడువడ్డదటంచుఁ బడతి నిట్టూర్చె
వేడిగా వగతోడ వేమఱు గొనుచు
నాపతి దైవంబ! పావదవత్తు
వా! పాండురంగని వంపరా! యింక
మన పాండురంగండు మఱగెను వాడె
యనిపది యర్థోక్తి వల్లె భ్రమింగినది
తనలు విప్పె ధవుండు గామిని యన్న
మును బెట్ట నఱతిందిదిని మూపె దృష్టి
తలె దొల్చె తరుణి హృదయములోఁదోచె
దలెదొల్చు నప్పుడు - దన కొంగు పట్టి
బుడి బుడి యేడ్పులు ముద్దులు గురియ
నడుగుల ద్రొక్కుచో నందెలు బలుక
న త్తనయుఁడు వెంటవంటిహాళాన
నెత్తుకొమ్మని చేతు లెత్తువాలకము,
కలికింకేమి యాకలి దోచలేదు
మలపి వేపెమ దీపకలిక నిల్వెల్లఁ
జలియించుచుండ వెన్నెల కైటఁ జేరె

పలుకరించిరి చుట్టుప్రక్కలవార
లేమాటకును బదులివ్వదుగాంత
జాముప్రొద్దెక్కఁగా సంతైన నిద్రఁ
బోవ, దేమోయెంచి మూల్గుచునుండె
నావలనొక్కఁజా మయ్యె దాలోనె
గ్రుళ్ళికొనుచునుండెఁ జెల్లుచునుండె
నల్లన మూఁడవ యామంబు వెక్కి
వెక్కి యేడ్చుచునుండె వెన్నెలమాగె
దిక్కుల భరమయ్యె దీర్ఘ రోదనము
ఆవినిశ్శబ్దరాత్ర్యంగనగూడ
నీవెలంది యెదంద నెగయించునేడ్పు
వినితుషారచ్ఛలంబున నీరుపెట్టి
కవలేకవలె మొఱంగినది ప్రాభాత
మయ్యె నీరజనమూహమ్ములువిచ్చెఁ
గుయ్యాడెమింటఁబక్షులు దానఁదెలిఁ
వాని గాంచిన యంత వనిత వక్త్రమున
వాన కాళులుగట్టె బాష్పజలంబు
మొదలంటనఱికిన ముగ్ధవృక్షమ్ము
ముదిత గుభాలున మూర్ఛ వోయినది
తటుకున లేచెనా తఁడు పతిస్పర్శ
ఘటియించునో యమకాతరత్వమున
నంబరమెల్ల నాహాకారమిచ్చెఁ
నంబినయవ్వాని భక్తిధీరతకు
దేవతలెల్ల లజ్జావికుంచితులు
భావతంత్రులుమీటి పాడుకొన్నారు,
పండరినాథుడే భాష్పమ్ములలమ
గుండెలు చెదరి దిగ్గున వ్రగ్గినాడు
శాపాహతిని ధరాస్థలిఁ బడినట్టి

పావరాకన్నియ పడగెత్తినట్లు
డెంవ మూర్ఛనుదేఱి - యుఱమేమనెత్తి
గరములపైనాని కరుణంబుగాఁగఁ
చిలకించె ధవుని నిశ్చలముగా ఒకలు
బులకించె నామె చూపులగమిఁజూచి
దడియొందినట్టి బెదవులతో మదుటఁ
బడిన ముంగురులతోఁ బాలినచెక్కి
ళులతోడ బాష్పకల్లోలమాలాభి
కలితంబులైన కన్నులఁదేఱిచూడ
నలవిగానట్టి యాయమ మొగమందు
విలిసె నిచ్చలపుఁజూపులు ధవుఁడంతఁ
బ్రేమమేకోశమ్ము పెకలించబడియె
యా మహాసీయుని యక్షియుగంబు
దడియయ్యె గొంతుక గదగద పడక
నుడివెనాతడు బొత్తినావర వీక్షించి
కరుణామయూ! మనోహరి! యిది యేమి
కొఱమాలు దుఃఖమ్ము కొడుకు లేడింక
రాడువెన్కకుఁ బాండురంగని బాహు
పీఠ మందునఁజేరి నిద్రఁగొన్నాఁడు
క్రొత్తదుఃఖము నీకు క్రొత్తది! మదికి
హత్తదు - నేఁజెప్పునట్టి సత్యమ్ము
గదు బెఱుసుగమందుగాని దాపునకు
నెరలేదఁదఱిలేదు - వెంతగుందినను
మరలిరారెవ్వరు మరణ గహ్వరము
దరిఁనవారలు - ధవళాయతాక్షి!
నీకున్న దుఃఖమ్మునాకు లేకుండునే
నేకందు గుఱిచి - కానీ మనయత్న
మేమి చెల్లని దానికేడ్పుటగూడ

కోమలి! వెతగాకఁ గూడునేఫలము
ఇన్నాళ్ళు విలపించితేమి సాధించు
కొన్నావు! మఱిఁ దెచ్చికొన్నావె గొడుకు?
ప్రకృతి నటింపఁ జక్రమ్మునుఁ బోలి
సకలాధినేత యాచ్ఛమఁ దలఁచూని
గనుక ప్రాప్తించు సుఖమ్ము దుఃఖమ్ము
మనమున కంటించుకొనక విజ్ఞాను
లనవరతమ్ముమాయా తీతుఁడైన
వనజాక్షు నిర్మల పాదపద్మములు
దలఁచుచు భవబంధములఁదాటిముక్తిఁ
గలిఁగొందురు భౌతికాశాసహస్ర
శకలిత చిత్తులై - జన్మచక్రమ్ము
వికలులై దాటంగ వెరవేది చుట్టు
చుండుదు - రాశలనెల్ల ప్రమందించి, నంద
నందనుపై నిల్పు డెందమ్మునీవు
పొందితి! లౌకిక జనంబులకు నాచిత్త
మల శిలా కర్కశంబయితోచు నీవు
నావిధంబునదల్ప ననసేమి గలదు!
పాపవక్షాములు భవరోగములకు
భేషజమిదియౌనెప్పరి - తత్త్వమెంచి,
యీషత్తు గోర్కెలకెలమిలొంగినమ
మనము పశంబు దప్పును - వాఁడుచెడును
గనుగొనలేడు నిక్కంబై నరూపు
తరుణిరో! మనపావఁ దలపోఁకొనకు
మఱచి పొమ్మికథ జరుగనియట్లు
మనపాపఁడూడిన మంచిదే యయ్యో
మనకింక సంసారమమతయే దప్పె
నీనాటికిని గింజలింటిలో లేవు

నానాథుదేవానా! నాగతియేమొ
యను తుచ్ఛచింతల నఖిలకాలంబు
మునిఁగిదలంపవు పూర్ణపూరుషుని
రమణీ! నీ సర్వభారంబులేనాఁడు
కమలేశ్వరున కర్పణముసేయఁ గలవొ
యానాటి, కే దుఃఖమంటదు నిన్ను
గాని నేన 'ను నహంకార మున్నంత
నంతకు - దుఃఖములు దప్పవు కమద్దైటచి
పరిపూర్ణ హృదయంబు - పండరినాథు
నడుగులఁ బెట్టవే! యగచాటులేల'
పుడమిఁజూడు మటెన్నిపుట్టియున్నవియొ
ప్రాణులు వానికెల్లనుఁ జూచువాడు
వానియాహారంబు పాండురంగండు
బెట్టించినట్టిదేవుఁడు బూరిమేపఁ
గట్టిడియే! యింతకడి తిక్కఁబోదా
నగదక్కు నేడునవాన వ్రతంబు
నొగిఁజేయ విధియించెనో! ఎరవేకుఁ
దవి, యంత ధవుఁడు మాటాడెను నేఁడు
మనసు విచ్చియటంచు - మానిని దుఃఖ
మంతయు మఱచె నాయమ యమరాగ
మెంతటిదో! రమాధీశ్వరుకెఱుక___
పలికెఁ బతివ్రత భర్తమఁ బల్కు
పులకనఁ గమఁగొని పున్నెంపుబోగి!
తెగఁగోఎ కొన్నావు తెంపుతో నీవు
నగను రెచ్చించు చాపల్యంబులెల్ల
నాకింక గోర్కెలు వశియింపలేదు
నాకందుపై యాశ వలిగిపోలేదు
గలుగు లోకంబెల్లఁ గలవలెఁ గాంచఁ

గలవు నీవేమియు కష్టంబులేక
నాకింక నట్టి జ్ఞానమ్ము రాలేదు
లోకంబు సత్యంబు నాకింకతోఁడ!
పసపాప రూపులోఁ బండరీశ్వరుని
యసదృశమౌ మూర్తి నభివీక్షఁజేసి
కొలుచుచే నావంత కొడుకట్లుబోవ
నలరంగడే బోయినట్లయ్యెనాకుఁ
బుకందు వెన్కకు వచ్చునందాఁక
వసము గాదోయి! భావము భక్తియందుఁ
బ్రళయాగ్నిఁబోలు తపంబైనఁ జేసి
కులదీపమైనట్టి కొడుకునఁదేక
పోదువా! చూడుము - మురళీధరుండు
నాదురవస్థఁ గ్రన్నన మాన్చితీరు
ననయామె మాటల వినలేదు ధవుఁడు
కనుఁగవ మూసి చిక్కగఁ జొక్కినాఁడు
మొదలఁ దోచెను పెలుంగదుకులు గాఁగ
నదె యణువృద్ధమైనది రాఁగ రాఁగఁ
గడకు దిక్కులనెల్లఁ గలయఁ బ్రాకినది
కడు పెక్కనంబయి కనుగొనరాక
నాపెల్లు నడుమన నణువు
భావింపనడియె దీపకళగా మారె
నాదీపమే యయ్యె నంతటిలోనె
వేద పూరుషుడైన విఠలుండుగను
కలకల నవ్వులు కంచుగంటలయి
పలుకంగ మొలనూలు జిలిబిలియాడ
నిలిచిన రంగఁడు నిఖిలగీర్వాణ
కులపారి జాతంబు - కులుకుఁజూపులమఁ
జల్లించి యమృతంపు వెల్లువనించి

యల్లన నీకీశవనెఁ గులాలునకు
పరిపూర్ణ విజ్ఞాన! నరరూపమెత్తి
వరియించు నాదు వంశావతారంబ!
యులమలులేదు నీదైవతవంబు
పరిపూర్ణమైనది భవబంధములను
గెలిచితి వింత నీపొలఁతి బావలపఁ
కొలికిఁ దప్పింపుము - కొడుకుపైఁ జింత
దలకొని మమ్ములఁదడవంగ మఱచె
వలనల్ల బోధింపు మామెకు నెఱక—
నాయమ గూడ నవ్యయమోక్ష పదము
కాయంబు గావందుఁ గాని యొకింత
కాలంబు తడ కొంతకత పెల్లవలయు
నాలిల లవియెల్ల నాగూర్చువాఁడ!
నీయొట్టు విడువకు విశ్వద్రకీర్తి!
శోయజ నేత్రి సంతుష్టని గుఱిచి
రేపటిమండి విల్లిప్తశాఖాతి
మాం ముందటివలె మమ్ముఁ ద్రొక్కుచుమఁ
గాపురంబునఁజేయి గల్గించుకొమ్ము
నావయి నీక్షేమ మరఎ రక్షింతు
నీమాటలెల్లను నెపుడుఁ జెప్పకుము
కోమలితో నని కృష్ణుండు మాయ
మయ్యె గోరా ' యు మహాశ్చర్యమొంది
చయ్యనఁ గనువిచ్చి నకియనీక్షించి
చిఱునవ్వి నవ్వివ జిఱునవ్వులోవ
కలిగిపోయెను - బావగాత్రంబులెల్లఁ
దనకు దుఃఖమ్ము ప్రాప్తముగానియట్లె
వనజాక్షి యొక వింత వాలకంబమర
మొగము వడ్డము ద్రిప్పి - మగనితోఁ బలికె

నగినావు రా నేడు నాకల్పతేఁడ!
మఱియొకసారి నవ్వర! పీదునవ్వు
పెరలలో నావగ గరగిపోవంగ
నావేలుపుల పంట నవ్వినాడిపుడు
జీవితాశయొదావిఁ జిలికినదిపుడు
చూడరండో వనసుందరులార!
నేడు నాయింట వెన్నెలచిందులాడె
మగువ కానందమున్మాదమై పోయె
నగవులే నగవులై మగఁడు దూగాడె,
పడమర యనుకోటి ఫాలభాగమున
కడునొప్పె భానుండు కాంత చిత్రకము
తళుకుల పరసీమ నలరాజుమామ
కలకలనవ్వె - చల్వల చందమామ
పాలవెన్నెలలంచు భర్తృముఖమ్ము
కోలవీక్షించెఁబోఁకోడి వీక్షించె
నావీక్షణమునకు నలసకులేదు
నావెలందికి ప్రేమ కంతమేలేదు
ఎంత సౌందర్యమే! యీనాడు విభుని
సంతోష పులకిత సరస వక్త్రమున
చలువ వెన్నెల మన్న సౌందర్యమెల్ల
నలువొప్పఁ గయిసేసె నావాని మొగమొ
యను భావములతోడ నతివయెడందఁ
బెనఁగొనెముదము దీపెలు సాఁగిసాఁగి
నడురేయి యరుదెంచె నలినాక్షికనుఁ
గొదమిన నిదురమబ్బులు రెక్కలార్చె
రమణిఁ జూచి విరక్తుండు చాల చాల
శ్రమపడినావు కావంతవిశ్రాంతి
నందు గమ్మున నిద్దురానెడివాడు

సుందరి! యన వింతసోయగమూని
పొలతి చూపులు నెమ్మిపురులమఁబోలి
కలయఁజూచెను కాంతు క్రమ ముఖమ్ము
పలుకఁబోయెను బాల తలత్రిప్పెనపుడు.
చిఱుతల కొలికి గన్నుల నిద్రఁదలఁచి
యీ వెన్నెలలవాక నతివ బరుండె
నా పాలకముగాంచ హర్షించె ధవుఁడు
మెలికెలు దిరిగిన పెలయేరువోలెఁ
తెలగె యొయ్యారి వంపుల తోడి మేను——
యున్నమితమ్మైన యువిదకన్నులల
చెన్ను నవ్వెన యట్లుఁ జిత్రమైదోచె
కలలలోన బుపావ గమనించెనేమొ
చెలువ నాతెఱపైనిఁ జిత్తరి దోఁకె
నెల బాలుఁడమృతంబు నిండించెనేమొ
తలనెత్తి నిక్కెఁ జన్నులదోయి నతిక
నాకాంతఁ జూచి కామావేశమింత
పోకదు పతి కెంత శుద్ధమ్ము మనసు!
వందువెన్నెలలోనఁ బలుకంగఁ దొడఁగె
పాండురంగని సుధాభరితవాహంబు
నాకులాలుడు క్రౌదిమ్రాకులలోని
యాకులు వెనువెంట వలరిపాడినవి
తెలతెలనైన వెన్నెల లందె యొప్పొ
దెలతెలవయ్యె దిక్కులగుంపు జిలుగు
మొలగంట ఉలియంగ మొగముఁ జూపనది
తొలికొంద చఱల ప్రత్యూష పురంధ్రి,
చలిగాలివీచెఁ బూవుల చెక్కులంటి
యలరె ముత్తియములు దలిరులపైని
నంతఁగులాలు దత్యమ రాగమమరఁ

చెంతఁబండిన కాంతఁ జేతుయి దట్టి
పిలచిన పిలుపు చక్కిలిగింతలోనె
జలజాక్షి కనువిచ్చి చకితయై లేచె
కాల్యముల్ దీర్చి నిష్కంపు భక్తుండ
తుల్యమ్ము సంసారతోయధినౌక
కమలాక్షు భజన శ్రీకారముఁ జుట్టెఁ
గ్రహముగా మన్నుఁద్రొక్కుచుఁ గులాలుండు,
మహతి బండరినాథు మదినెంచు కొమచు
వడి వడిగా నింటి పనులనుఁ దీర్చె
మహితమైనట్టి గోమయ వాసనల
గృహలక్ష్మినవ్వెఁ దీర్చిన ముగ్గుతోడఁ
చెదరి పోవని ముగ్గుఁజెల్వ చూచినది
మదిలోనఁ బాపండు మలపెనో! యేమొ
కనులయంచులనీరు కదలి యాడినది
తనపాపఁడున్నఁ బెట్టిన ముగ్గుకెదికి
కనులపండువుఁ జేయుగదయన్న చింత
వనిత మొగమ్ము నిశ్వాసధూమ్రమ్ము,
వమ్మిన కన్నీరుఁ జిమ్మివేసినది
యమ్ముగ్ధ, తన మగండరయునో యనుచు
బలవంతముగఁ బెదవుల నవ్వుదేర్చి
తెలి కన్నుగవలఁ జూపుల బాగుగూర్చి
కటి బొమ్మలందు వంకలు దీర్చి నుదుటఁ
బరమ పాతివ్రత్య భద్రచిహ్నంబు
కమనీయమైన కుంకుమరేఖదనర
రమణి నిల్చినది - కులాలుని యెనుట
వతడెచ్చరించె మందాలస దృష్టి
పతి - నెచ్చరింపులోఁ జాయగాఁదోచె
కపగందుచూపు చక్కని బాలకమ్ము

కనుగంటె నామెమ్ముఖమ్ముపై నవ్వు
దళిగిన నగవు మెత్తగఁ జెప్పలేనఁ
బరికించు వేరైన భావిరేఖ
ఘన విషాదాహాయాద్భుతములబనంబొ
యనగ నిట్టూర్పు వీడెను. కుమారుండు
తలవంచి యాయన ధరణి వీక్షించెఁ
దలనెత్తివాడు మిన్నులవంకఁజూచెఁ
బలికె వంతట తన ప్రాణేశుతోడ
నళినాక్షివాడు గింజలులేవ టంచు
వాఁడూరిలోఁబోయి వారిని వీరి
వేడి కుండలనమ్మి వేదీర్తుననుచు
మూఁడు నాళ్ళకు సరిపోవు బత్తెంబు
వేడియ చేతికిచ్చెను దెచ్చి - దాన
మొగమెల్ల విరిసెను మగనికు లచ్చి
వగలునఁ దనయింటి వద్దకే వచ్చి
కొలువు దీర్చినటు - పేదలయానలెంత
లలితమ్ములెంత కోమలమైన కాంతి!
క్రమమునాగెఁ గులాలుని వ్యక్తి
ప్రమదయునింటఁ బారాడఁగాఁదొడఁగె
వాని పుణ్యములు రూపమ్మెత్తినట్లు,
కూన యొక్కటిలేని కొదువయేదక్కఁ
దరళాక్షికెతరంబంతయొలేదు దానిఁ
బరమాత్ముఁడొకఁడె దీర్పఁగఁగలవాఁడు
తలపోయ యత్నింపఁ గలికి శ్రీకాంతు
మలహరమైనట్టి మంత్రంబుగాని
పలికింపనేదియో ప్రబలమౌకాంక్ష
కలదైన యా పసికందువానమ్ము
భావింప నేర్చునభావు యానంద

సేవధి రంగని శ్రీకరమూర్తి
నంతిటిలోనిల్చి నఖిల మెదుటఁ
గాంతరూపమ్మయి కందునెమ్మోము
మఱువంగనెంచును మానివి కొడుకు
మఱచును రంగని నరవింద నేత్ర
యొంకఁ బ్రయత్నింపనంత గాఢముగ
వంతఁగూర్చుచుఁ బిల్లవాఁడెహృద్వీథి
నాక్రమించెను దేవునడుగులయందు
నేత్రమంటున నిల్వనీక చిత్తమ్ము
నొకనాటి మధ్యాహ్నమువిదయ వాఁడు
వికసితముఖుఁడయి పేదుకఁబ్రొద్దు
గడుపుచున్నారప్డుఁ గాంత, యొదంద
ముడివడ్డకోర్కెతో ముట్టికొందునర
నాయొట్టునాసామి నాకు వెన్కకును
నీయరా! నేనోర్వనోయి! నీమదుకు
నాయొట్టుగై కొని నాకీయకుంద
మాయలమారివై మఱుగుచున్నావు
లేదు నాయొట్టుగాలినిఁ జేరిపోయె
పాదముల్ ముట్టుదు భ్రమచంపకోయి!
యనినంతఁ బిలిచినట్లయ్యె భక్తునికి
వినవెయో తన్వంగి! వినుఁడు రంగండు
విన్నఁగూడనుఁ గలఁ జెన్నుగానిలిచి
వన్నెచ్చరించి యీ నా పట్టు విడకఁ
జాలించువట్లుఁ బ్రీవమ్ముగాఁ జెప్పె
జాల! యొందులకుఁ జాపల్యంబునీకు
వలచుము పండరీశ్వరుని యొందేమి
ఫలము 'గోరక మోక్షపదవి సిద్ధించు
వనులోన పందుకొన్నది సుధామూర్తి

కనవదె విన్నవాకలం కృష్ణమూర్తి
ఊకొట్టెదవుఁ డేమి యుచ్చరించెదవొ
యాకల్కియనెడు పేరాన గూడంగఁ
బలికెను గాంత పైపై నేమియందొ
వలపుల చిలుక! చెక్కులవన్నె వాడఁ
గులుకుచు దోగాడు కొనుచు నాయంక
తలమునకేవచ్చెఁ దెలిపెనా! వచ్చి
కలకలనవ్వె నవ్వుల మనవాని
వెలుఁగు వెన్నెలవన్నె వింతలేతోచె
పేదెవ్వఁడమ్మ! యీ విధముగావచ్చెఁ
జూడగా నాపాప సొబఁగు లేవనుచుఁ
దిలకించితిని గళల్వలచినమోము
తలపైని నెమలి కన్నుల గుత్తిలేదు
మనవాని బుగ్గలే మనవాని కనులె
మనవాఁడె దారంగఁదనివచ్చినాఁడు
తరుణికిఁబై మాట దొరలనేలేదు
కరమూరు చున్నది కన్నీటియూట
వరికించెఁ గుమ్మరివాఁడు వామాక్షి
వరునగా వెడలె నిశ్వాస ధూమములు
మనసులో నెన్నియోచనలు రేగినవొ!
వనితఁజూడఁగఁ దివాలున లేచిపోయె
అప్పటినుండియు వాతని యెడఁద
మవ్వతిల్లెను చింత యువిదకుఁగాంతి
గలిఁగెడు వట్టి మార్గంబేమి? యామె
దలపదు రంగని దలపనివ్వఁదును
థరమైన కొడుకుమంవరమేమిజేయ
వెఱపేదిలోలోన నెఱియుచుమందె
వరుదెంచెరాత్రి విహారకరుండు

కురుల మల్లెలబంతి కరణిఁజూపట్టఁ
గూరుచున్నారప్డు కుంభకారుఁడును
వారిజాక్షియు నింటబైట వెన్నెలలు
పాలొల్కఁ బోసిన వసుమతియందు
గాలిపాడుచునుండెఁ బాలపాటలను
తన భావలోకమే తనదిగానుండె
వనిత మౌనమ్మున - వాఁడంత దలఁచి
పలుకవా! నాతోడఁ బడఁతుల మిన్న!
పలుకునఁ జిల్క తెక్కలు విచ్చినట్టు
లని యెచ్చరించిన నబ్జాయతాక్షి
కనులెత్తిచూచెఁగ్రక్కున - నామెకండ్ల
మినుకులఁగాంతలే మెదలి యాఁడినవి
వినువీధిలోనఁ దెల్లని మబ్బులట్లు,
మఱలనని మగండు మహనీయమూర్తి!
తరళ దృష్టులనె యుత్తర మిత్తువేమొ
కలికి చూపులెగాదు కలకంఠమట్లఁ
బలుకంగవలె మది వనటలు దొలఁగ'
వనితంతలోనె వనాంతరంబందుఁ
బనవి పల్కినదొక్క పరిగళంబెత్తి
విరవాణి పికియుఁ దచ్చ్వరముతోఁగూర్చి
యరవింద నయన శ్రియప్పుడూకొట్టె
భాషించెధవుఁడు కలిత చిత్తుండు
యోషల్లలామ! నీకుండిన యలఁత
మఱువనేలేదు సుందరపాండురంగ
చరణపంకజ సమాశ్రయమునుఁగూడఁ
జేయనేలేదు చచ్చిననుతునెందొ
రోయుచున్నావు తిరుగ వచ్చునపుడు
వాఁడింకరాఁడు నీ వదనంబువందుఁ

గూడదు ప్రమదంబు త్రుళ్ళుమనిశ్లై
గతియింతువీవు - శ్రీకాంత నామమ్ము
మతిఁజేర్పకాకందు మమతలోఁజిక్కి
యేకాంతవాసంబు నిచ్చింపుమందు
వో కరుణామయీ! యోగులు మనసు
దశశేంద్ర నీలపాదమ్ములయందఁ
జలియింపకుండ నిమ్ముల నిల్పుకొనకు—
నీకునేకాంతమే నిష్ఠురమైన
శోక మూలంబుగాఁజొచ్చె, ననేక
జననసంచిత పుణ్యచయములు పండి
కొనిన నీజన్మంబు కూనకైఁగుంది
రంగని వదలి వ్యర్థము చేసికొమట
యంగనా! చూడశక్యముగాదు నాకుఁ
బద పుట్టినింటికిఁ బదుగురిలోన
మదిమన్న చింతమున్మరముగాఁదోవ
దటఁగొన్నినాళ్ళుండి యంతటవత్త
మింటకు - నన్నలయాంపకే! చూచి చూచి
యనలేక ననలేక వనుచున్నవాఁడ
వినుము నావల్కన్న విధునిముఖమ్ము
దిలకించెఁ కొమలెత్తిపొలఁతి యాయతకుఁ
దళతళమెఱయు వెన్నెలయందు నృష్ట
ముగఁదోచెఁగాంతుని ముఖమండలమున
నెగడ కప్పనవంత మొగిళుల గుంపు
మఱుమాట పల్కదెప్పరమయ్యెనతికి
నరి యని యాకొక్కఁబరమ పతివ్ర
తలకు - నాథునికన్నదైవమొండెద్ది
తలమన్న బరువుక్రిందఁ బడినట్లయ్యె
'గోరాకుఁ' దృష్టుడై కుమకంగఁదొడఁగె

నీరజాక్షియుఁగూడ నిదుర గూరినది
తొలికోడికూసె దిక్కుల నల్పుమాసెఁ
దులసీసుగంధ బంధురములు చలువ
గాలులువీచె మేల్కాంచెఁగుమ్మరిత
యాలోనఁ గుంభారుఁడక్షులవిప్పె
మన్నుఁద్రొక్కుటతోడ మధురమైసాగె
నన్నలినాక్షనామామృతస్మరణ
పడమటి దెసమొగ్గె భానుండు - నెండ
వడతగ్గె నప్పుడు భాండనిర్మాత
యాదె భార్యనుఁజూచి యతివలమిన్న!
నేఁడె ప్రయాణంబు నీపుట్టినింట
కలచంద్రుఁడంబర స్థలికెక్కనంత
వలుపుదమప్పుడే సాగుఁదైవమ్మ
వడివడినింటిలో వలయు నేర్పాటు
నడుపవే ' యంచును నలినాక్షి వల్లె
యన్నదాయింటనే యున్నదివాచ
మన్నదంతయు భక్తియొక్కచేదక్క!
యున్నకుండలనెల్లనొక్కచోఁజేర్చి
పన్నమూకుడులవి పరిగాఁదీర్చి
కోమలి యింటిలో గుడ్డయు గుడుసు
నేమూల కామూలకే మూల్గకుండ
పేరిచి తమతల్లిగారు తమింటి
పేరనిచ్చిన చెక్కపెట్టెలో దాఁచె
నిరుఁగు పొరుఁగు వారికెల్ల నుఁజెప్పె
వరశీల - తమయింటిపై పొకపారి
చూచుచుండుఁడటంచుఁజూతు మన్నారొ!
యాచేడియలు కన్నులద్దంబు ద్రిప్పఁ,
రేమొ! వారికినెల్ల నీషెపై ద్వేష

మామురహరుని మాయాలంతంబు
లిట్టి వట్టవటంచు నెవ్వరుచెప్ప
దిట్టలు! రంగఁడే తెలియంగవలయు!
వరుణాంశుఁడంతట నస్తమైపోయె
మిణిమిణి చీకటుల్ మెఱసెడి త్రుటుల
నెలబాలుఁడల్లన నింగిపైఁ బ్రాకెఁ
జలువ వెన్నెల దిగాంచలములఁదాకె
నప్పుడు కుంభారుఁడన్నంబు దిన్న
నప్పుడంతియు శిష్టహవ్యంబు గుడిచె
వదవడి యింటిలోఁ బనులనుఁ దీర్చి
మదిరాక్షి - గుడ్డలు మడ్డవంబుగనుఁ
బిఱు మూటగట్టి చెచ్చెరవచ్చి ధవున
కరులు దుల్కాడఁ బ్రయాణంబునెచ్చ
రించిన - వతఁడు వరే' యని సమ్మ
తించి - దుప్పటమునఁదీరుగాఁగప్పి
కొని కఱ్ఱనొకటి చేఁతమఁబూనె దారిఁ
జనువప్పు దోఁచువడుచు నమవాన,
తరుణియు నింటికిఁదాళమ్ము వేసి
పెరవుతోఁ బిఱుమూట వీపున గట్టి
కొన్న దామూట చూడ్కుల పండుగయ్యెఁ
జిన్నట్టి - కన్నయ్య కయనించునట్లు,
నడచెను మధుర శ్రీనాథనామమ్ము
నుడువుచు ముందునాథుఁడు వానివెంట
నమగమించెను బాల - యాభగీరథుని
అనుసరించెడు నమరాపగవోలె
నతఁడు భావించె వేదార్థమ్ము తోల్కి-
సతివ వెలింగె స్మృత్యర్థమ్ము రీతి—
భాండవివిర్మాత వలుకు నామమ్మొ

యండజయాన శ్రీయంబుగాఁబాఁడు
నతని కంఠమునందు నభ్రముల్మోఁటియు
పతిగళమున పికచయములు పలుకు
పదముల లయదట్టు ఖాండనిర్మాత,
సుదతి చేతులఁదట్టి చూపుఁదాళమ్ము
వెన్నెల విరిసినవేళ లోకంబు
కన్నులు మొగిచిన కాలంబునందుఁ
బలుకుచున్నది గాలి తలఎత్తియాఁడి
కలిమల హరణమ్ము కమలాక్షి పేరు
నెక్కడనేర్చెనో! యెపుడు నేర్చినదో!
యక్కలాలని చెంత నపుడె నేర్చినది
యా కుమ్మరికి దృష్టులకు మూత పడియె
నా కల్కికందమ్ము లార్ద్రమ్ములయ్యె
పద పదమ్మునఁ గొంతు పడఁకె నాతనికిఁ
బదపదమ్మునఁ బ్రేమ పండెనా కాంత
కతని పాలిటి రంగఁ డగుణుఁ డనాది
యతివ పాలిటి రంగఁడయ్యె బాలుండు
నడఁచు పండరి వారు గడచినదారి
మెడమల్చి చూడకఁ మిక్కిలి భక్తి
మాగు బారెను చంద్రమండలం బంత
లోగతితయుఁ గులాలుడుచేరినారు
తమయూరి పొలిమేర తమయూరుఁజూచి
ప్రమదంబు తోఁడ నాప్రమదకుఁ గనుల
తెలతెలవాఱ తమ్ముల కోర్కివిచ్చె
గిలకొట్టె మనసులోపల బాల్యకేల—
లప్పుడు దానొక యద్భుతకన్నె
గువ్వలు దివ్వెలా కోర్కులు మదిని,
దెలివచ్చు విడని వాకెలు – పెనుదుఃఖ

ములఁ గుంది కందని ముగ్ధజీవితము
నెలనవ్వులందు వెన్నెల తువ్వలాట
లలితలు వౌనలిపై నదియొక్కకాల
మిపుడు దా, దారిద్ర్యమే గొన్నరూప
మపగత కాంతి వ్యథాక్రాంత చిత్త
మూర్పుల జల్లెడ యోష్ఠంబు శోక
తూర్పానమై కళ గుందిన బ్రదుకు
చవిపోయినట్టి పుత్రునిఁగూర్చి యేడ్పు
బనవి ఎల్బాట చెవుల్వినఁబడనట్టి
మధుసూదమని గూర్చి యిది యొకకాల
మదవద యయ్యెను హృదయంబు పతికి
నింతలోఁ దమయంతి చెంతకే వచ్చి
రింతియు మగఁడును - నెదుట వీక్షించె
నీరజ దళనేత్రి నిర్విచారముగ
నారు వెన్నెల బైట పతి సుఖనిద్ర
మునిగిన తన తల్లి తనసుఖంబులనె
గనుచున్న దానినిఁ గలలందుఁగూడ
వరుల దొలంక నమ్మా యంచునామె
పరువిడె మాతృదేవత సమీపమున
కామె దిగ్గనిలేచి యభివీక్షచేసి
ప్రేమమ్ము మీఱ రావే యంచుఁబొదివెఁ
గవుగిటఁ దనకూతుఁ, గళ్యాణియంత
నవలోకన మొనర్చి యల్లుని వేగఁ
దన పెనిమిటి లేపెఁ దదయక యపుడు
కనుఁగవ పమ్మదా క్రాంతమ్ముగాఁగ
మామ యల్లునిఁజాచి మంచమ్ముమీదఁ
బ్రేమతో నుపవిష్టునిఁజేసి
పలుకఁ బోయెడులోనఁ బరిణయయోగ్య

జలజలోచన చారు చక్రవాకముల
దులకించు పూవ చన్నులు గదలాఁడ
నలనల్ల నటువచ్చె నా కుంభకారు
రెండవ కూతురు లీలామృతంబు
మెందుకొనంగను మృదులోష్ఠమందుఁ
దన యక్క ప్రక్కకుఁ జనుదెంచి చేతు
లనుఁజాచి యేడెల్లఁడు చూత మనియె,
నా మాటతో గుండె నడచినట్లైనఁ
గోమలి తలవంచి గోలుమటంచు
నేడువ దొడఁగె నా యేడుపె చెప్పె
వాఁడెన్నఁడో - విష్ణుపదమందె ననుచు—
తెల్లెలి హృదయంబు శీర్ణమైపోయెఁ
దల్లి మనస్సులోఁ ద్రాచులు మలసె
నందఱు నేడ్వ హాహాకార మెసఁగ
క్రందు కొన్నది ధరాకాశంబులందు
విన్నాఁడు మామ యీ వేదనాగాథ
కన్నుల బాష్ప ముల్గరడులుగట్ట
విలపింపఁ దొడఁగె, వీరలమధ్య నొకఁడె
చలియింప నట్టి సుజ్ఞాని యల్లుండు
చుట్టుప్రక్కలవారు చూచి రీగోడవఁ
జుట్టుముట్టిరి యెంతఁ జూచిననొకటె
మరణంబునకు దయాభర మింతలేదు
పరమేశు నిచ్ఛ మార్పను వీలుగాదు—
తల్లిపక్కినా దెంత దంటవే! నీవు
పిల్లవానికి నింత పెద్దరోగమ్ము
వచ్చినచో నొక్క వార్తయుఁజెప్ప
పుచ్చలేవో! చెప్పి పుచ్చియే యున్న
తెక్కలుగగ్గి వ్రాలెదు వారు లేరో!

యక్కటా! ఎల్లని హతమార్చినట్టి
కౌగిలితోవచ్చి కాయగోల్పడ్డ
తీగ బోలిక విల్చితే బిడ్డ! యెటులఁ
గనుఁగొందునే నిన్న టనుచు కూఁతురునుఁ
దనతల్లి యొడిలోనఁ దలఁజేర్చి యేడ్చు
చున్న దేమంచు నిచ్చును నుత్తరము!
న న్నలినాక్షితో నవ్విధు వనవెఁ
తెలియ లో యక్క! యా చిన్నిపాపండు
నిలపైనిఁ బ్రదుకు వాఁడే గాఁడుతల్లి!
యా నవ్వువొరలేమి! యామాటలేమి!
యానిగారపు చూపులందమేమమ్మ!
మనుజ మాత్రుఁడె వాఁడమర్త్యుఁడే నిజము
మనకు దక్కునె వాఁడు మందభాగ్యులకు
బూచివచ్చె నటన్న బుడిబుడి బరచు
నా చెల్వమే పాపలందున్న దింక—
నాఁడరా చిన్నయ్య! యాఁడరాకృష్ణ
యాఁడరా నావాఁడ! యన్నష్ట ఘల్లు
ఘలుమంచు మొలనూలు పలుక పెన్నెరులు
వలికంబుపై నాట్యమాడుచు నుండ
వనమయూరము వోలె వాఁడాఁడు నవుడు
కన్నులున్న వారెల్లఁ గరగిపోవుదురు
వాఁడు మాయంబయ్యె నేడింక నెవ్వ
రాఁడెద రోర్వగా నతిభరమయ్యెఁ
బాపని తల్లికిఁ బలికె నో చెల్లె!
నా పుణ్యఫలము చిన్నయ్య చేతలనుఁ
గలచి కన్నులయందు నిలువకే నీవు
తలమున్కలయ్యెను - కాళలేనమ్మ!
పోయిన గాథలు పోనిమ్మ మఱల

యూర్పుమంటల యనుభవంబులకుఁ
గెదుకతే! తాపంబు గదురు నాగుండె
చెదరు వసంబేది జీవ పంచకము
బ్రిదులు మఱువనిమ్ము ఎల్లని పోదె
బ్రదుక నిమ్మిక నన్ను బట్టనుఁ గట్టి'
యని యింతలో దిక్కులనుఁ దెల్పుగూరె
దినమణి పొడసూపు దిశఁజొత్తు మీరె
నాదినమంతయు నంగలార్చుటయె
లేదింటిలో శాంతి - లేశమ్ముగూడ
మరుదినమయ్యె నావరకు నొకింత
పరితాప భరము మువ్వురకునుఁ దగ్గె
మఱిరెండు దినముల మఱచిరి చింత
తరళాక్షి చెల్లెలు తల్లియుఁగూడఁ
గన్నతల్లి మొగానఁ గళ గూడలేదు
చిన్న పాపని చింత యున్నట్టి మగఁడు
తనుదాకఁ డనెడు చింత కరుణలేకఁ
దనయునిఁ ద్రొక్కనేయను చింత తనకు
సంతాన మింతనేదాయ యన్నింత
సంతతి లేనట్టి జన్మంబు వ్యర్థ
మనుచింత పోయినఁ దన సుతకందుఁ
గనుఁగొను మార్గమే మనుచింత యన్ని
చింతలే, యెవరితోఁ జెప్పమలేదు
వంత మ్రింగమలేదు భామిని యింత
మంచంబుఁబట్టు మన్మాదమే కొదువ,
చంచలాక్షి మనస్సు చచ్చినపాప
పసటయొక్కటె బాధమఱచెదు వంత
జననియు సోదరి యనుకొన్నవారు
కాని, వారికి - లోని కత యేమి యెఱుక!

దీన దివములైన దృక్కులతోడ
శోకమే యింటఁ గూర్చున్నటులున్న
యాకాంతు వీక్షించి యమ్మ వచించు
నెన్నాళ్ళు చింతింప నేమిలాభమ్ము
ఎన్నపాపం డింక వెనుకకు రాఁడు
రాతల్లి! ప్రబల కర్మము దాట నెవరు
నేతు రన్నంబును నీరును విడిచి
పెద్దప్రాణము నిట్లు వెతఁబెట్టఁ దగునె
వద్దంచు బిడ్డలేవదు - బంగవడును
తళ్ళు దగ్గుత్తికఁ దల్లినిఁ జూచి
క్రుళ్ళియేడ్చును బిడ్డ కూఁతుమఁ గనుచు
బాపురుమని మాతృదేవి శోకించు
నేవారు పరిఁచేతు రీ హృదయములా
దలె ముందుఁగూర్చొను లలన - కన్నీరు
పలవలగారు చెక్కులవంటి యన్న
బిందదు తిన్నట్టులేమో వటించు
సుందరి యంతలేదును చేయికడిగి
మఱల నేకాంతమే మఱుపురావట్టి
సురుచిరాకారుని సూనుని గుఱిచి
తలవోఁతయే బొమ్మవలెఁ, బెనుమూగ
వలెనుండుటయె మార్పు నలానంతలేదు
మగఁడందమా! జ్ఞానమదిరా ప్రమత్తుఁ
డగ పడండెన్నఁడు వగపున నాతఁ
డలిసీలవేణి యూహలగూడు నుంత
వం వంతకుమఁ దీరుబడి చిక్కఁబోదు
రమణికి, నింక పైరణ దక్కవయ్యెఁ
గమలాక్ష నిధ్యాన కల్లోలములను
మునిఁగి యాలోకమే యనుకొనవట్టి

తన ధవునిఁగనంగ మనసయ్యె నెవ్వ
రంతలింతల లేని యట్టి యేకాంత
మింతి చేరెను భర్తనెలమి దోఁకఁ-
బలుకఁడువాఁడు నిప్పులఁ బోర్లినట్టు
లలివేణి మనసు బాధాక్రాంతమయ్యెఁ
బలవింపఁ దొడఁగెఁ, గన్నులనుండి పాఱు
జలములు పతిపాద జలజము లద్దుఁగ
నోటి మాటకుఁగూడ నోచుకోలేదా!
మాటాడ వేమిరా! మన్మథాకార!
కొడుకునుఁ బోఁగొట్టుకొని నరకానఁ
బడిన నాపై నేమి పంతమ్ము నీకుఁ
బాపఁడు లేక నేఁ బ్రదుక లేనోయి
యీపాడు దేహంబు నిపుడెఁ ద్యజింతు
నాకుఁ గైవల్యమీనాఁడు కాఁబట్టు
దాకూవయేష్వామి! యమృతత్వసిద్ధి
మఱల నాకసుగందు చిఱు నవ్వుతోడఁ
బరుగిడనేవలె బంగారుకొండ
మనయింటిలో, నేమి మాటాడవేల!
తనయు నొసంగరా దండి భక్తుండ!
పలుకు పంతకు వరపడెదవీ నాడు
పలుకనేవలెనంచు - బహువిధంబులను
విలపింప వినుచుఁ బటుల విచ్చెవాఁడు
చలనంబులేని పాషాణరూపుండు
పలికెనుమగోల! నీవర్తనంబునకుఁ
దెలుపవే యేర్తునో! చెలగి నవ్వుదునో!
కొమ్మ! నీవాకతి బోఁగొట్టు కొన్నావె
యిమ్మహాఁ బంపావ - నెందఱులేరో
యడిగిచూఁడవె - యెవరైన నీయట్లుఁ

గొడుకునకై ద్రవ్వుకొని యేడ్చినారొ
ఎచ్చిఎల్లా! చచ్చి వెన్కకుఁ దిరిగి
వచ్చినవారలెవ్వరు గాఁచఁగలరొ!
యొక కథఁజెప్పెద నోర్పుతో వినుము
సకల క్షితిని ధర్మసంరక్ష సేయఁ
బరమేశ్వరుఁడు బుద్ధభగవానుఁడగుచు
నరుదారఁ దిరిగెడు నట్టి రోజులవి
యొక్కనాడు సమాధిమంది యాతండు
గ్రక్కునఁ దెఱచెను కందోయి నెదుట
నిలచిన దొక్కతె పేదంటి యబల!
జలధరి పూరిత విఱలితగాత్రి
కరయుగమ్మును మోడ్చి కనకాంగి చెంత
మరణించినట్టి కుమారుని శవము
పడియుండె ధరణిపై - వాఁడును నీదుఁ
గొడుకంతవాఁడె నీ కూర్మివంటిదియె
యాతల్లి యమరాగ మనసతమత్త!
చేతన్సరోజంబు చిందింపఁ గరుణ
పలికె బుద్ధుడు మాత! వచ్చినయట్టి
గెలసమేమి యటంచు, విలజాగి మ్రొక్కి
యాతల్కె దీన దీనాస్యంబుతోఁడ
నీకరుణిని వచియించె నో ప్రభువ!
తొలిచూలి నాకిది వలపులవంట
బలియయ్యెనేఁడు చేర్పడి మృత్యువునకు
నా పసపాప వెన్కకు నిమ్ము తండ్రి!
నీపేరుతోఁబిల్తు నింకనావాని
పరమ తపస్వు లివ్వగలేనియట్టి
వరములు గలవె! నాపాప నిమ్మంచు
కాళ్ళవ్రేళ్ళమఁబడి కడువిలపించుఁ

దల్లిని వీక్షించు ధాన్య బుద్ధునకుఁ
గనుఁదమ్ములను గిరికొనెను జలమ్ము
వనిత! సాత్త్వికులకు మనసులులేవె!
బదులిచ్చె బుద్ధుండు వలదు సంశయము
బ్రదుకింతు నిప్పుడే - పావని తల్లి!
కాని యొక్కటె క్రియ గలదు దానికిని
వీని నిక్కడెయుంచి చాన! నీవేగి
యేయింట నేనాఁడు నెవ్వరుఁ జావ
రాయింటఁ బిడికెడు నావాలుదెమ్ము
మఱియేమి వలదు కుమారుండు బ్రదుకుఁ
ద్వరపడు మన్నంతఁ బరుగిడె నాపె
వెలది! నీవలెనామె వెఱ్ఱిబాగులది,
కలదె! చావన్నదె కలుగని యిల్లు?
కట్టిన కడపెల్ల జుట్టినదామె
చుట్టి చుట్టి పడంతి సొమ్మవోయినది
గాని యావాలు చిక్కనెలేదు నెచటఁ
దావడిగిన నవ్వె తనకు నుత్తరము
మఱలి వచ్చెను వ్యథాభరిత యామాత
చిఱునవ్వు పెదవులఁ జెంగలింపంగఁ
గడువడి నుడివె బుద్ధుడు చెయిఁజాచి
పడఁతి! తెచ్చితివె యావాలంచు నామె
శిరమెత్తనేలేదు ఎగ్గున వలిగి
యరయుచున్నది భూమి నవరాధినివలె
నప్పుడు భగవానుఁడనె 'తల్లి! చావుఁ
దప్పించ కొవనేరి తరముగాదమ్మ
జననంబె యున్నచోఁ జావును గలదు
మనమున నెందుకీ మాడ్కిఁ గుందెదవు
వందఱుఁ జచ్చెదరమ్మ! యేనాఁడొ

యుండె - యూగెడు వారలెవ్వరులేరు
మరణంబునకు లేదు కరుణయొ తల్లి
పరికింపదితఁడు పాపఁడు వృద్ధుటంచు
జననంబు మరణంబుఁ గాన! తప్పించు
కొనగ సత్యంబుగాఁ గోరెదవేని
తెగువ వాసనలెల్లఁ దెగఁగోసికొమ్ము
తగులవు జన్మబంధముల నటంచు—
నామె హృదయకోశమల్ల విచ్చినది
ప్రేమస్వరూపుడౌ విభునిఁ గట్టెదుట
దగ్ధంబొనర్చె నంతన వాసనలను
ముగ్ధ - నాటనుఁగోరె బుద్ధచైత్యమున
భిక్షుకీ వ్రతమును స్వీకరించినది
యక్షయ నిర్వాణ మందినదామె
యరసితివో! దీని యర్థమన్నంతఁ
దరుణి మూకాకృతిఁ దరలిపోయినది
మరునాటి దినమందు దరసినదామె
మరల జీవితనాథు మరియచే గాథన
వినుగెత్తినది ప్రాణవిభున కన్నాడు
వసముగా నింక నావలన నీయింట
నుండు మందువా! లేదా! యొక్కటిఁజెప్పు
మండజయాన యటంచు నావాక్య
మునకామె యెడఁద గ్రుమ్మిన యటులయ్యె
వినయంబుతో శిరంబును వంచి నుడివె
జీవేశ! నన్నేమి చేయుమన్నావు
భావమే నిలువదు పరమేశుపైన
నన్నుఁదాకవునీవు నాయొట్టుచుట్టు
కొన్నది యురిగాగ గొంతుకు, నిన్ను
భంగింప నాకేమి ప్రతినయా! చూఁడు

పొంగి వచ్చెడు వాడు పూపవయస్సు
విరికన్నె యేటికిఁ బరువంబుఁజిమ్ము
నరుదెంచి చుంబించునని మధువ్రతము—
వనలక్ష్మి యుత్సాహముననేల కులుకు
దనువప్పగొనునని తరుణ మాధవుఁడు—
నేల ధుపీసతి యెగురు ద్రుక్కింత
జాలి గొన్నాఁడని సాగరస్వామి
గగనేందిరకు వింత సొగసేల తుంగ
నగశిఖరంబు నెమ్మిగ ముద్దుగొనుట
కతివయేమని కోరు యౌవనంబుననుఁ
బతిదైవ మనుభవింపగ నిమ్మటంచు
ఆటులుండ నాస్వామి! యాశలన్నియునుఁ
దటుకున నెటుఁద్రుంతుఁ గటికతనాన!
మాట సామెత కన్నమాటనుఁబట్టి
యాటలాడింప న్యాయంబేమొ నీకు
నందుఁకొన్నాడు వాఁడంత లోపలనె
సుందరి! యెంతటి సోదెఁజెప్పితివె!
వన్నాతోఁ జెలలాట భగవంతు గుఱిచి
నిష్పావించుట మాట నిలుకడ వేడ్క-
కై వనెవ్వఁడు పరమాత్మ నిందించు
ధానితోఁ దీరును వాని తపస్సు
సర్వేశునకు నపచారం బొనర్చ
ఫౌర్వ, నేమైన, నమ్మారకనేల
దీనపై కెదుక నాలోనేనులేను
వానియిచ్ఛయె - యింతవరకుఁ దెచ్చినది
యెంతకష్టమైనాని యేమైనఁగాని
వంతంబు వదలను భామ! నిన్నాక
వన్నాఁడు వేదరు గొన్నదికాంత

మిన్నవియుచుఁ దలమీదఁ బడ్డట్లు
నదలుచుఁ బరువెత్తి - యటనుండి వచ్చి
పడినది తనతల్లి బాహుబంధమునఁ
నిలచినఁ బలుకదు నిలుపదు నేడ్పుఁ
జిలుకల కొలికి కన్నులు వాచిపోయె
మఱుదినంబందుండి మంచమువట్టెఁ
దరుణి తీవ్రంబైన జ్వరముగాచినది
తనువు నానాటికిఁ దఱుగంగఁజొచ్చెఁ
దినఁగ నన్నమునోదు దీర్ఘదాహంబు
కనుల యందునె జీవకళనిలచినది
వనితకు లేదింక బ్రతుకుపై నాస
గోరాకు నిది ప్రాణ గొడ్డమై పోయె
నేరీతి దోవ దింకేమైనఁగాని
రంగఁడే గతియంచు రమణి మంచంబు
చెంగటఁ దామగాచికొనియె యుండె
నయ్యది నడురేయి—యప్పుడు చెల్లెలికిఁ
దొయ్యలి తల్లికిఁ దూగువట్టినది
కనుతెప్పలెత్తి చూచెను ధవుపైపు
వనజాక్షి యేదియో పలుక నున్నట్లు
అతఁడు ముందుకు వంగె వలివేణి పలికెఁ
బతిదేవ! నేనొక్క పరిణయమైనఁ
జేకోరా! నాదుఁ జిన్నికుమారుఁ
డాసతి కడుపునందైన జనించి
మన యిల్లు పరమపావన మొనరించు
ననుచుఁ దోడనె కన్నులను నీరునిండె
వనితకేడ్చెడు నంత బలమైన లేదు
మనమేమొ బిట్టుగాలినది - తాపమున
నేమంచు నుత్తరమివ్వగా వలెనొ

యామగనికిఁ దోచ కటునిటుకునికె
వంతలో హృదయంబు వందుండి యెవరో
కాంత! కానిమ్మని కదువదిఁబలికి
రతఁడు దిగ్భ్రమఁ జెందె నన్నవారెవరో!
పతిత పావనుఁడైన పాండురంగండె!
మగనికి నిదియెల్ల మాయపై దోచె
వగపా! యాశ్చర్యమో! మొగమున వ్రేలె—
వరధనుర్జ్యానాద పరిభీతయైన
హరిణి విధంబునఁ బరువెత్తినాఁడు—
నెల్ల చింతలు బాపు నేకాంతమునకు—
నల్లనఁ గనుమూసె నపుడు పురంధ్రి
తెలవారెనింటఁ బనులు పాగుచుండెఁ
జెలియలి కన్నన్న జీతె నవ్వొలఁతి—
ఎలచినదే చెలియలికిఁ గొండంత
ఫలము తొందరగాఁగ వచ్చినదామె—
చెయిఁజాచె నక్క - విచ్చిన చూపుతోడఁ
గయికయిఁజేర్చి ప్రక్కనఁ గూరుచుండె
* జ్వరమెంతఁ జేసెనే పాదుదటంచు
పరవాయి గొనదు సోదరి యామెమాట
విని యల్ల నవ్వెను వనిత - యద్దానఁ
గనపడె నూరు భావములు గుత్తులుగ—
నామాట యీమాటయైన దర్వాత
సీమంతినీమణిఁ జెల్లిఁజూచి
పలికె నేనన్నచో మెలఁత నీకెంతఁ
గలదో ప్రేమము నేఁడు గనిపెట్టవలయు
నాదొక కోర్కెయున్నది దానిదీర్తో!
లేదా! తెల్పవె!యంచు, పేమ, యందికొని
నాకు నీకును భేదమే కొల్దిలేదు

నీకోర్కె దీర్చుచే నాకోర్కెయక్కా!
చెప్పవ నీకేమి సిగిలేదేనిఁ
జెప్పుమ దేదియో చెలువారవిందు
వన్నది, వెంటనే యక్క మొగంబు
గొన్నది ముదముచేఁ గ్రొంగ్రొత్తకాంతి
చెవిలోన నాకోర్కెఁ జెప్పెదనందు
ధవళాక్షి తనదు సోదరి మస్తకంబుఁ
గరమొద్ది యల్లదగ్గఱఁ దీసికొనుచుఁ
వెరచేతఁ జెవిపైనిఁ బెరసిన కురులు
వెనుకకు జోపి చెప్పినది యామాట
తననవ్వు పెలలనే దాగిపోయినది—
వినఁబడ లేదక్కా! వినిపింపు మఱల
ననెచెల్లి! తిరుగఁజెప్పనుఁ బూనెనక్క
చెలియ! బావను బెండ్లి చేసికోవమ్మ!
కలకలనవ్వి గట్టిగ మోపె నతికి—
ప్రక్కలుబ్బ గొనంగఁ బడినది నవ్వ
నక్కకుఁ జెల్లెలి కొక్కచే నవ్వ
నవ్వులుగాదె యన్నది యక్క పాప
నివ్వగవలెనీవు నిజముగా ననుచుఁ
జిఱునవ్వుచునె చేతఁజెయివేసి—భగిని
పరువెత్తినది ఎగ్గు తలముకొనంగ
కాంతకు ముదము పెగ్గలమయిపోయె
గంతులు వేత మన్నంత యుత్సాహ
మలము కొన్నది దేహమాద్యంతమపుడు
పులకరంబులుఁగొనె గులకరంబులను—
కనులు మూయగలేదు కనలేదు నిదుర
పెనఁగొన్న నెదుటనే ప్రేమంపుఁగలలు—
నరి క్రొత్త పెండ్లాము పరియాచకంబు

చిఱునవ్వుతో విని చిత్తంబు కరగి
కౌగిలించెను తనకాంతుఁడు చెల్లె
కౌగిలిలోననే కరగిపోయినది—
ముద్దులు వెఱవెత్తి సుద్దులు ప్రేమ
ఒద్దిన బాసలు దీదిరించుటలు
నదెవచ్చె - దిగివచ్చెనంతలో నొకఁడు
త్రిదివమందుండి ధాత్రికిఁ—కమ్రమూర్తి
యెవ్వరయ్యాణియ్యా! యేయూరుమీది
యవ్వనాకముమాది - యమరుండనేను
యెఱుగవే యింతలో మఱపుతాకినదా!
తరుణి! నీ చిన్నారి తనయుండనేను
మఱలివచ్చితినమ్మ! మమతతోనిటకె
యరుదార నీస్వనక్తైనాను కొడుకు
నమ్మవు నాఁడు పెద్దమ్మవునేఁడు
నమ్మవా! నమ్మ నన్నాఁడు నూనందు
రార! నా కన్నయ్య! రతనాల బరణి!
రార! నా ప్రాణమా! రస సాగరంబ!
నాఁడు పోయిన వాఁడు నేఁడు వచ్చితివి
కూడిందలేదురా కొడుక! నిప్పీడి
పాడుఁబొతెను వాడమాడరా! కౌగల
తేఁడు పూయని యట్టితేయ విధాన—
నీవు లేనట్టి దానికి, నింకనూరఁ
గావలెనవయంతఁ గళగల్లు లెమ్మ—
ఓచకంబుల గుంప! ఓయళివాల!
పాపఁడు వెనుకకు వచ్చినాఁడమ్మ!
రండు రండిక సుధారాగముల్వాడి
పొందు - జీవితముఁబున్నెముల్మొలవ
పకపకమని నవ్వెఖామ మొగమ్ము

వికసింప - నానవ్వు విన్నది తల్లి
యెన్నాళ్ల కెన్నాళ్ల కింతనవ్వినది
పున్నెంబు లెల్లనుఁ బొంగినయట్లు
లని యద్భుతానంద జనితవేగమున
జనని - వేగమ్ముగా సాగి వచ్చినది
యెందుకే నవ్వెద వేమియానంద
మందితి వీవాఁడటంచుఁ బ్రశ్నించె
నేమి లేదన్నదా యెలనాగ కాని
యేమి లేకేమి యా కోమలి హృదయ
నందన వనిలోని మందార విటపి
సందోహములను వాసనలు విచ్చినవి——
మఱిరెండు మూఁడు నాళ్ళరిగిన యంత
దరుణి, యొక్కదినానఁ, దల్లి సమీప
మునమండఁ గ్రాలుచూపులనెత్తియామెఁ
గనినదా దృష్టులఁ గనవచ్చెనేమొ
మాటలాడెడుఁ గోర్కె మాతృదేవియునుఁ
బోటి నెమ్మది తలంపును గ్రహియించి
జఱగుచుఁగొంత దగ్గఱియెఁ - బ్రేమమున
గరములఁ దనతల్లి కంఠమ్ముఁ బెనచి
దడిచూపుఁ గలుప ముత్తమ్ముల నామె
యెడఁద భూషించుచు నెలనాఁగ పలికె
వినవమ్మ! నా దగు విన్నపం బొకటి
మనవిఁ జేతును వీతు - మదిదాచలేను
వేమందువో! తీర్పువేమొ! నా హృదయ
కామితమను శంకఁ గలగుండువడుచు
నాలోనె తలపోసి వసయుచున్నాను
తాళఁజాలనె! పంతఁదల్లి! నేనింక
నెట్టులుగాని వీవీదేర్పవలయుఁ

జిట్టికోరిక - నాదు జీవముల్నిలువ
దలపుఁగల్గినయేనిఁ దప్పదుపీకు—
నిలుపుమీ! నాయన్న నిందుకాపురము
నిలిపి కొమ్మలపైని నీకన్నకూఁతుఁ
జెలియలు పమ్మతించినది నాకర్త
యనుమతిఁగొన్నాను నమరెనన్నియును
వనజాక్షి ఊఁ యనవలయు నీ వాకతె—
దాచనేటికి నింక దయతోడనీవు
నా చెలియలినిచ్చి వలువొప్పుచుండఁ—
బరిణయంబొనరింపవలె - నాఁదుధవున
కణమరఁజేసిన యటులైన ధరణి
నిలువ నమ్మాయందు నిబిడ బాష్పంబు
కలిత నేత్రాబ్జయై కడుదైన్యమొంది
విలపించుఁ దనకూఁతు వీక్షించి మదిని
దలముగాకుండఁ జింతలు వేలుబెనఁగ
నేమాటఁ జెప్పకే యా మాతృమూర్తి
ప్రేమార్ద్ర బాష్పముల్ విరిగొన్నఁ గనుఁ
గమఁగొనుదును లేచి కడువడిఁ జనియె
మనమున జికటారి మలపినట్లయ్యెఁ
గలికికా శోకతోఁ గందుమొగమ్ము
దిలకించు నమనాప మలికితమయ్యెఁ
గడచెనా దినమెల్ల గనకాంగి యొక్క
తడియైన పన్నంబు గుడువనేలేదు
తననాథుఁడొకపారి దరిపెనమివ్వఁ
దనయంబు నేకాంతమందు - రమింపఁ
దనతల్లి యేమను కొనినదో గాని
తన మాటకేమి యుత్తరము రాలేదు
తల్లి సమ్మతిలేకఁ దండ్రినిపడుఁగఁ

చెల్లదు తనకోర్కె సిద్ధింపఁబోదు—
చెలియలే మనసు పెద్దల చాటుఎల్ల!
వెలిబుచ్చినది తన వలపు తీరేమొ
పడఁతి కెట్లును పేయఁ బాలుపోలేదు
యెడఁద యేయాశల కెడమీయలేదు
తన తల్లి గనివద్దు తరళ నేత్రముల
నినుచు నీరంబులు నిర్భరప్రేమ
వివశయౌ మాతృదేవియు బిడ్డ కలఁత
నవలోకనమొనర్చి యలమటఁగుందుఁ
గాని చెప్పదు తనకడచూలిఁ గుఱిచి
యేనిత్తు నివ్వ నంచే మాటగాని—
మఱుదినమంతట దరిసె నన్నంబు
నరివడదయ్యెఁ గూఁతురికి నీగతికిఁ
దాళ లేదింక నా తల్లి మనంబు
గోల! యేటికె యిట్లు ప్రస్వేదపూర
కలపెద వలయింతువమ్మ! యందఱను—
ఫలియింపఁజేతు నీ తలఁపింకలెమ్మ—
పచ్చపచ్చగనీవు - ముచ్చటగులుక
పచ్చంపు లక్ష్మివై యలనల్లనింటఁ
బారాడ నేర్చినఁ బదివేలు తల్లి!
తీరెనే యమకొమ్మ తెలుప నీకోర్కె
యికలెమ్మ మాయమ్మ! యిందిన యంత
యొకకడిదినమంచు నుద్విగ్న హృదయ
దఱిఁజేరవచ్చె చందనశీతలమ్ము
కరమెత్తి ప్రేమ సుందరముగా జనని
దాకిన యంతట నా బిడ్డకమృత
శీకరములు పదిఁజిండి నట్లయ్యె—
నలఁత సర్వము మాయమైనది - కనుల

నిలిచె సజీవుడై పిల్గినకందు —
గృహపతిఁ బ్రార్థించె (గేలొగ్గి నెలఁత
దుహిత కోరికఁదెల్పి తోడనె యతఁడు
సమ్మతించెను నెట్లు సమ్మతింపండు
సమ్మాధవుఁడు సర్వమాడించుచుండ!
జరిగె నేర్పాటులు పరిణయంబునకుఁ
దరుణి జ్వరమ్మునఁ దానయితగ్గ
శీతల వైరాగ్యసక్తభావుండు
చేతస్సమాధాన సిద్ధదీక్షుండు
జ్ఞానైకఖని, కుంభకార భక్తుండు
తానేమో, తపమేమొయెగా, నుండెఁగాని
పట్టించికొనఁడు వల్పంబును మదికి
నిట్టలంబుగరేఁగు నింటి సంబరము
పరిణయంబొనరింప వలయు దినమ్ము
చనుదెంచెఁజిరునవ్వులై కుంభకారు
తొలిభార్య వేడుకఁ దొంగలించినది
పొలపంబు వెలయు గన్నులతోడిపోలఁతి
నడుగడుగుననామె కళలయందుఁ
బొడసూపెరాఁబోవు పుణ్యదినంబు
లిఁకఁగొంతసేపులోనీడేరుఁబెండ్లి
వికసింపఁ జిరునవ్వు వెన్నెల చలువ
లడుగ్గు సోదరి - యరుణహస్తములు
తడఁబడ - భర్తకుఁదలఁబ్రాలుపోయు
దలఁబ్రాలు పోవనంతన నఁగుఁ బెండ్లి
దలముగాదెవరికిఁ దప్పింపనైని
బిదప సూనుడు గల్గఁజిన్న చెల్లెలికి
నెదనున్న కోర్కెలే యాకృతినమూర్తి
తులఁగ పిల్లఁడువాఁడు, నిలువఁడెచ్చోటఁ

గలయం(గ్రుమ్మరు నెల్లెడలఁ జిక్కకుండ
పడసాలలో వాఁడె బయటమువాఁడె
నడుపీథివాఁడె, యంగడియింటవాఁడె
యనుకొన్నదీగతి, నంతలోవలనె
కనులముందటనిల్చెఁగందు సమ్మోద
పరవశమైనది పగటివేళలనె
శరముపెనంగొనుఁగలలకు మడఁతి
కనులయంచుల నీలికాటుక దిద్ది
ఘననీలవేణిఁ జక్కగ నావటించి
జడవేసి బొళ్ళెమ్ముగనిడి తావిపూలు
ముడిచి గావిరిబొట్టుముద్దుగాఁదీర్చి
తళుకు నెన్నుదుట బిత్తరిబొట్టువెట్టి
చెలియలిఁగ్గై పేసెఁ జెలువప్రేమమున
నీలిచుక్కల చీర నీటుతో కర్ణ
మూలముల్దాకుచూపులకోడఁ దీగె
వలెనటునిటుఁదూగు బడుగుమధ్యమునఁ
వెలది వెన్నెలడుల్చు వెలఁదినవ్వులను
జెలఁజిక్కరాలేని తెలుగున అవికె
దెలఁజిక్క నక్కబిత్తరపుఁజమ్నలను
గిలుకు గిలుక్కంచు నలుపుగాఁబలుకు
పలుకున వలపుఁబ్రాబలుకులఁజిమ్మి
జలపట్టి యెదఁబట్టి చక్కమెట్టియలఁ
బలుమరునెలగించు బాజుబందులను
నిలువెల్లఁదొడకెడు నెలవగ్గుతోడఁ
గలకలలాడు ముక్కరతోడ సొగసు
లమరినదానిని నతివలమిన్న
భ్రమర మానని నవప్రసవంబు చేతి
తాకు సోకని యటితలిరు సంపేధ

శోక మెఱుంగని శుద్ధరత్నమ్ము
రుచిచూడఁబడనివారుణి భర్తృపుణ్య
నిచయముల్కగుదగా నిలచినరూపు
పరిక్రాంత పెండ్లికూఁతురిని చెల్లెలిని
పరిపరివీక్షించుభామ - యేమంతఁ
బరువమ్ము జిమ్ముసోదరివాలకమ్ము
తరుణి యెరుంగదు తనమదిలోని
యారని యాశలే యరిది కాంతులమఁ
గూరిమి చెల్లికిఁ గూడుచునంచు,
దరిపెను లగ్నమంతట - దేవగణము
పలికించె దివినుండి భక్తుని పెండ్లి
యున్ననల్వురు పెద్దలొక్కచోఁజేరి
పన్నుగాఁదీర్చిరి పరిణయ మహము
మరునాఁడు నింటనందఱుఁజేరి వేడ్క
పరసంబులాడెడి సమయంబునందు -
నొకయవిదితమైన యుద్విగ్న రేఖ
మొకమునఁ గనుపింపఁ బున్నెంపుఁబ్రోవు
నల్లువీక్షించి యన్నాఁడు మామ
చెల్లెను పెండిలి చెలియలినక్క
నొకచెట్టునకె కట్టియుంచితినోయి!
యొకతీరుగా నరయుము భేదభావ
మందక నిరువురి యందున నీవు
ముందున, కింకనేమున్నదిమాకు
నాన, మీకాపురమన్నివిధాల
వాసికెక్కవలదే పదివేల' టంచు
నాపల్కులకుఁ దథాస్తనెనల్లుఁడెవరో
పాపము! తను పట్టి పలికించినట్లు
మామమోదించె సమ్మతికిఁ గొండంత

యామనుష్యనకైన యర్థమే వేఱు
నల్లు కైనట్టి యర్థమే వేఱు
నెల్లవన్నాగంబులిందిరేశునివి,
అమృతంబుచేనిండి నట్టి కుంభంబు
ప్రమదాకృతినిఁదాల్చి పారాడునట్లు
క్రొత్తజవ్వనమూను కొన్నట్టిభార్య
యుత్తమశీల! తన్నుద్వీక్షఁజేసి
ధవుఁడమునాఁ జేతలనల్లఁదిరుగ
నవజిత కాముడైనట్టియాతండు
పరికింపఁడేమియు శిరమెత్తి యామె
పురపురఁబొక్కి సంబరమెల్ల విడచుఁ
జెలియలి యెడఁదలోఁజిందించెధవుఁడు
వలపుఁగ్రొత్తెనెలు వాఁగానవ్వుఁ
దొలిభార్య పుత్రుండు దొలిచూలుగలుగు
నిలునింపుఁగ్రొంజూపు కళికలనంచు'
నవ్వినతనయక్క నాతి వీక్షించి
త్రవ్వినఎగ్గులై, తథ్యమ్ముపలుకఁ
దడమాడి, చివ్వనఁదాటుఁదా వెంటఁ
బడునక్క, సమ్మోదభావాభిరామ
చెప్పవే! సత్యమ్ము ఎగ్గుల గిలక!
కుప్పవోయవె! మదిఁగోటిరత్నాలు
ధవుఁడుదాకెనో! ప్రేమదట్టాడుకొనెనో
జివరనైయుండెనో సంబరములు! మ
దీయ భాగ్యమ్ముదోతెంచెడు నట్టు
లీయింటఁబాపాయెల నవ్వగలదో!
పలుకదే మాట చెల్లెలు, మూఁగవోలి
తలవంచి, బొటవ్రేలిధరణిపై వ్రాయు,
లజ్జాభరమ్మునలలితాంగి, పలుక

సజ్జగించిన దన్నయుల్లమై యక్క
పలుమారువింత నెపమ్ముల నడుగు
తెలిగండ్ల చూపులే తెలుపయుత్తరము
జరిగె నీరీతి వాసరములుగొన్ని
మఱువడ్డ మాటల మనసులతోనె
యరుపుర కొక్కనాఁడే కాంతమందుఁ
దరుణంబు సాధించి, తల్లివీక్షించి
కూరిమితోఁ బెద్దకూతురుపలికె
దీక్షనే కద పెండ్లి తీరెనుకోర్కె
చెల్లనేరని ముద్దుఁజెల్లించి నాదు
మల్లము నమ్మోద పుల్లంబొనర్చి
నావమ్మ! నీ ఋణం బావంతయైనఁ
ద్రోవనేరను తల్లి! పావిత్ర్యవల్లి!
యిన్ని దినంబులు నిచ్చట నెలమి
మన్నార మింక మాయూరు చేరంగ
ననుమతి యియ్యవే యమృతమయాత్మ!
పనిపాటు లేక మీ పైఁబడనెన్ని
దినములు బోషింత్రు! తినుచుఁగూర్చున్న
జనయిత్రి! కొండలైనను నిల్వఁగలవె!
కలిగినవారమో! కైయాడ నోటఁ
గలదు భోజన మింతఁ దెలియనో నేను
తీగెకుఁ గాయలే వ్రేగౌను యందా!
ఆగతి యిపుడేమి యంటివదమ్మ!
కాలుసేతులు మాకు గట్టిగా నున్న
నేలిలనైన జీవించెద మెచట
నుండిన నీకన్నయువిదలె గదవె
యొండాడకుము వంపుముమ్మలికమ్ము
దక్క యాయూరేమి దగ్గఱ కాదా

ప్రక్కనున్న దెగద రాకపోకలకుఁ
గలదో కష్టము! చూడఁదలఁచిననెంత
వలయు యత్నమ్ము రావచ్చునలెమ్మ
మము పాగనంపుము మన్నించి యన్నఁ
గమలసమ్మితవక్త్రి - కరుణార్ద్రహృదయ
జనయిత్రి మహాత్మ భాషణములు తనదు
మనమునఁ దలపోసి మఱిమఱి మెచ్చి
తన భర్తకుఁ జెప్ప యనుమతిఁదీసి
కొని యంత నిశ్చయించెను ప్రయాణమ్ము—
ఒక పుణ్యదినమందువికచనీరేజ
నికర సమ్మర్ద గంధిలశరీరుండు
మలయసమీరుండు, మదమంథరమున
మలసెడువేళ కుమ్మరి బయల్దేరె
దనయూరి గుఱిచి యాతనివెన్కనిజ్యా
రనుగమించిరి పత్నులనక్రమముగ—
నొడిబాలు దాల్చిన యొరవుతో ముగుద
వడలతో మదులఁ బ్రేముడి తొలుకాడ
వనుసరించెడు కూఁతులను వీక్షసేసి
జననియు, జనకుండు, చలువయ్యె యెదలు
తడికండ్ల వెఁక నిల్చెదము తల్లులార!
వడి వడిఁబొండింకఁ దడవగు ననిరి
యంతఁ బితరులకు నవమాన వినయ
దంతురితములు చిత్తమ్ములతోడ
నిరువురు కూతులు శిరములువంచి
యరుదార గావించి రభివందనమ్ము
లిఱువురి శిరముల నెలమి దీవెనల
విరులమఁ బితరులు కురియించి రప్పు
డప్రతిమాన దివ్యజ్ఞాన కాంతి

దీప్రుండు గతభేదదృష్టి నిధ్యాన
మధుమత్తుఁడితర దుర్మానవవాక్య
బధిరుఁడల్లుఁడు భక్తిభరితుఁడై వెట్టి
దండంబు - మామకత్తకు వారి మదినిఁ
బండరినాథు రూపములుగాఁదలఁచి
అల్లు - విజ్ఞాన సంపుల్లుపీక్షించి
యల్లనల్లనఁ బల్కె-నప్పుడు మామ—
సెలవు మాకిక - సాగవలయునుద్రోవ
నిలువదీరదు పొందు నిరతంబు మీను
ఖమ్ములే కాంక్షించి కలగుందువడెదు
మమ్ము మర్వకుమయ్య నెమ్మనంబందు—
నప్పుడప్పుడు పేమమరంగ మాకుఁ
తెప్పుపుచ్చుచునుండు - చెవులపండువుగ
వినఁగందు - మిపుడు మా ప్రేవులదీఁ
పెనవైచితిమి గళంబునవీకు నేమి
చేసనన్నైన నీ చిత్తం బటంచు
భాసురమూర్తి కుంభారుండు కాంతి
దలుకొత్తు చూపులఁ దనరవీక్షించి
పలికె నిర్వ్వరియందుఁ బాటింతునమత
వలరింతు నిజము దివ్యానంద మొసఁగి
దలరకుఁడని యంతఁదారు పంతృప్తి
గని దుహాతలతోఁడఁ గడసారిగాఁగ
వెనుకకు మఱలెదమని చెప్ప సారె
దలమల్పి చూచుచు దైన్యంబు గొన్న
దలిపుల మగిడిరి తల్లియుఁదండ్రి —
నడువఁ దోఁడఁగొనంత నలినాక్షవదని
గడిత చిత్తుఁడు కుంభకారభక్తుండు
వానివెన్క-నుఁ బెద్దభార్య పవిత్ర

మానస యటువెన్క మదనసామ్రాజ్య
వరకేతనంబును బరుడించు వెలఁది
సరసత్రపా విభూషణ చిన్నభార్య
యడుగడుగునయందు నతఁడుచ్చరించుఁ
దడయక నిందిరాధవునినామమ్ము
నామధుదిగ్ధమైనట్టి నామమ్ము
కోమలు లిఱువురు కూర్మితోఁబాడు
దురు వారి పాటకుఁ దరువులనున్న
పరపుష్టములు త్రపా భరితంబులగును—
నీరీతి మధుమస్మరారాధనైక
ధీరచిత్తులు వానిదివ్యస్వరూప
మెదలలోఁ బొదలనమ్మదముఁ బొందుచునుఁ
గడిపిరి - తమ యూరుగలి విరవాతులు
వారిఁజూచిన యంత నూరిలోనున్న
వారిజాక్షులు గుంపుఁ జేరినా రచట—
కనుగిలె నొకతె ప్రక్కనమున్న యట్టి
వనితనుఁగని, యామె కమల నవ్వినది
నవ్వగాదది త్రాచు నంజా ముప్పెలఁతి
నవ్వులలో ఏసవాళి పట్టినది
పరమేశ్వరుఁడు దయా భరితుఁడై సృష్టి
కరుదార నొసఁగిన వరము, హాసంబు
దానిలో రేఖగాఁ దనరుచునుండు
వాని తేజం,బెవ్వఁడేని నిష్కలుష
భావంబుతోనవ్వ - వాఁడెయానగవు
లోవెలసెడుఁ - బరరూపు నర్పించి
నట్టివాఁడటుసేయ నట్టిదులెల్లఁ
గట్టడులై చెడఁగందురు నిజము
పాడులోకంబు తత్త్వంబు మూహాంప

దాడెడు - నున్మత్తమైన తాండవము
కామధేనువుపాలు కలువలతేని
యామని వెన్నెల యమృతంపుసోన
నందనారామ మందార వాసనలు
చిందంగ, కెలఁకులశీతలకాంతి
మలయింపఁదగినట్టి మధురహాసములఁ
జిలికించి కోడెనాగుల దొడ్డవిసము
నవ్విదరేమి యానందమో జనుల
కవ్విధిఁజెలరేగి నవ్వటలందు—
నొకతె గిరెను మరియొక్కతె చేయి
నొకదాని మూతి ముందుకువచ్చె నొకతె
గికురించె నొక్కతె మొకము చిట్లించె
వికట దృష్టులతోడ నొకతె వీక్షించె—
నెందులకో వీరికింత విడ్డూర
మిందరకేమి గావించిరివారు
కొఱగాని దేమి యక్కఱలేదు భక్త
వరులకూరక వచ్చి పడును వైరంబు
వదియెల్లవాని మాయావిలాసంబు
వదిలించఁ గడకు వీశ్వరుడెయాముడుల
దిన్నగా నిలుపేరి కొన్నారువారు
కన్నులఁ దడిగ్రమ్మ కందులేనట్టి
యిలుఁజూచి పెద్దదానిల్లాలి కతఁడు
చలి యింపలేదు వీసంబైన గాని
తొలుతటి వలెనెమరల మన్నుద్రొక్క—
కెలసంబుసాగె లక్ష్మలబాతియింటఁ
దిరుగాడఁ జొచ్చిరి తెలివలిర్వురును
జరిగెఁ గొన్నాళ్లు దెవ్వరమయ్యెఁ జిన్న
భార్యకు మదనతాపమ్ము విజ్ఞాన

ధర్యుండు పతియొక్క తూరి గన్నెత్తి
కనినదిలేదు పల్కినది లే, దరులు
పెనఁగొనఁ గోరించినదిలే దేమి
కర్మమో యనుబాధ కందిపోయినది
నర్మగర్భము గాఁగ నాతికన్నొప్పమలె
యందించె నాయూహ నక్క, కామెతను
గ్రందు కొన్నది చింత కడకొక్కనాఁడు
చెలియలినొంటిగాఁ బిలిచి - లేనగవు
లలనల్లఁగంటి తెప్పల నప్పళించి
కొనుచుఁ జెల్లెలిచెక్కు గొనగోట మీటి
వనిత యల్లఁదఁబల్కె - బ్రాయమే నేర్ప
వలెనమ్మ! యన్ని యూహాలు బేలమాడ్కిఁ
దలకుదురే! యిట్టి చెలువంబు నడవి
పాలుసేయగ నీకు బోలునే! మగలు
జాలిఁగొందురె! చెల్వ! నమయమీకున్న
నగవుల నడపుల నవలోకనముల
బిగువుఁల బ్రియురాండ్రు బ్రియులగరంచి
కరమర్థి సుఖియింత్రుగాని నీమాడ్కి
యటిముటి నుందురే యనుచు నాలోనఁ
జేరిన నగవొక్కపొరిగాఁబొంగి
నీరేజముఖి కండ్లనిండెను నీరు
కరుణాభరితయక్క! కడువడిచీర
చెఱఁగున నాసీటి తఱగలనొత్తి
వచియించె నీరేయి - భావైకనిపుణ
ప్రచుర విలాస సంపదలు దట్టాడ
దరిఁజేరి నీదుచిత్తమ్ముల్లఁగూడఁ
దరళ వివీల నిష్ఠుర కటాక్షములఁ
బూనిచి - చూడుము వానిపై పువతు

చానరో! నీకోర్కె సఫలమౌనసుమీ
గలకంఠి యారాత్రి కమనీయగాత్రి
చెలువుగాదిద్దిన తిలకంబుతోడ
నలతినవ్వులతోడ నపుడప్డునిక్కి
జలదరించెడునట్టి చనుదోయితోడ
పడఁకు నడుముతోడ - వాలారుఁగండ్లఁ
బొడమూపు చూపుతూపులతోడ, నెదుట
నిలచినఁ - దలియెత్తినెలఁత వీక్షించి
తలఁపునెఱింగి కన్నుఁగొనమూసెవాఁడు,
నిదురించె నాయమ నిట్టూర్పుగాడ్పు
పెదజల్లి తనయక్క - వీపునఁగ్రుమ్మి
తెలవాఱె మనసులో నిలువగలేదు
కలఁత యధ్యాత్మకుఁ గాంతుని దరిఁ
నిలచిన దాతండు - మెలఁత యలంత
తెలిసి తెలియనట్లు మెలఁగుచున్నాడు
ఇకఁగాదటంచుఁ బ్రార్థించినదామె
వికసితస్మేరయై - వింతవాలకము
గనుపింప మెఱుఁగు ముక్కెఱగదలాడఁ
గనుచూపులందు నిక్కపురక్తిపొదల
నన్నుముట్టనటంచునానపెట్టితివి
వన్నెకాఁడ! ఋణాను బంధమ్ముదీరి
నది నీకు నాకు నావంతశోకింప
మదిలోన కాని కుమారుండులేని
కొఱఁత చిత్తము గ్రుచ్చుకొనుచున్నదోయి
పరిపూర్ణ యౌవన భరముతో, మధుర
మమృత కుంభము పోలునట్టియామగువ
సుమగాత్రమైన నీచూడ్కికినితవు
గలిగింపదో! దానికర్మంబుగూడ

బలిఎనదో! యింతవరకొక్కసారి
చూడ, వేగతి! యింకఁ జేదియకన్న
వాఁడు మందస్మిత ఫలితవక్త్రిందు -
వలన గంభీరంబులకులనెత్తి
యుండాని మొగమున నిలిప భాషించె
తెలియని దానవే తెలుప! నీకింత
పలుకంగ వలయునే! పరిపరిరీతు
లిలఁబుట్టినట్టి జీవుల కర్మగతులు
నిలుపంగఁదరమగునే! మన శీల
వేలపై యీరీతి విభ్రాంతిమునుఁగ
లోలాక్షి! విన్మనాలోఁ దప్పులేదు
పరిణయంబైన తర్వాత మీతండ్రి
నరిగాఁగఁజూడు మిద్దుబవంచుఁబలికె
నవునంటి నామాటనాత్మలోనున్న
భువనేశ్వరుఁడె చెప్పెఁబూనిక దాని
కిఁకలేదు తిరుగు, వేయివిధాలనైన
పకియ! నీచెల్లెలి సంపూర్ణపేయఁ
దగవానో! నాకు, నిద్దబయుందుభేద
మగపడదెట్లు - నేనంటినదాని!
వఁదుడుగుమటన్న నలివేణితనువు
జలదరించినది - మిన్నులు భూమిగూడఁ
దిరిగినట్లైనది దిరదిరఁదిరిగి
ధరణిపైఁబడినదా తెలవ యాలోవ
చెలియలు వచ్చిచూచె దురంతశోక
దశతయై పన్నగ తరుణియువోలె
నిలఁగ్రుంగి మేనెల్ల మెలికలువోవఁ
బలుమఱు - నూర్పుమంటలు గ్రక్కుదాని
మొకమొల్లఁ గప్పిటిముద్దయై హృదయ

మీఁకఁదాళ లేదంచు నెత్తిబాటంగఁ
దనువెల్లఁజెమట చిత్తడిఁగ్రమ్మ - ధరణిఁ
జనుదెంచినట్టి యా జలదేవతయనఁ
గననగు దాని, నక్కాను దోడనాపె
మనమెల్లఁగుమిలి పోయినది దుఃఖమున—
ననలేదు సముఖవించనులేదు, లలిత
వనజాక్షి పుడమిపైఁ బడినట్టియక్క-
శిరమును గ్రహాయించి కుచువునఁజేర్చి
తుణుముపీడ్వఁడుచుఁ బెన్నొఖులు నటింపఁ
దలవంచి కనులఁజెక్కులఁ బెదవులను
జలములు జాల్గట్టి వలవింపఁ దొడఁగె—
నటనుండి తొలఁగె నిరస్త సమస్త
కటువికారుడు కుంభకారభక్తుండు
వంతలింతల వారలదియేమటంచుఁ
జెంతకుఁజేరి ప్రశ్నింపరు భక్తి
తెల్లమైనదటంచుఁ దీంద్రగాఁబలికి
ప్రశ్నింతతోడఁ జేతుల ద్రిప్పనవ్వి
రాపకువులకెట్టులవ గతంబగును
శ్రీపతి విరచించు చిద్విలాసములు!
గడచె దినంబెల్లఁ గమల నేత్రలకు
నెడఁదలు గదలించు నేడ్పులతోనె—
చనుదెంచెను ప్రదోషసమయంబు - నెఱపె
విమవీథినెల్లెడఁ బెల్లఁజీకటులు
ప్రమదా విలోచన బాష్పసంకులము
సమరంగ భుజియించె పన్నంబుమగఁడు
భుజియించిరోలేదొ! పూఁబోణు లేమి
భుజియింత్రు—దుఃఖమే భక్తివారలకు,
నదియేమి చిత్రమో! యా కుంభకారు

వదనంబు నేటికి వాడుదేఱినది!
కనుగొనలందుఁ జిక్కని ముత్తియమ్ము
లనునట్లు బాష్పమ్ములలమినిల్చినవి
యిఁకఁజూడగాలేదు నిల్లాండ్రతీరు
తికమకలాడుచు దేవురించుచును—
గడువడి నొక్కయేకాంతమౌచోటుఁ
దడవి కూర్చొనియె—బాధా వివశుండు
నిట్టూర్పు గాడ్పులు నిబిడమైరేగ
దట్టపు వగపు చిత్తమ్ము గ్రుమ్మంగ
తలపులు తీగలై మెలికెలు దిరుఁగఁ
దలపోసె నీగతి దళిత చిత్తుండు—
ఇంక దాళలేనోయి యిందిరాజాని!
సకలేశ! తారకాక్షర గుహాహారిత!
యిగఁబరీక్షించిన నిలనాదు బ్రదుకె
యగును శూన్యంబు మాయాతీతవృత్తి!
జనులకునన్నుఁ బాషాణ స్వరూప
మునుఁజేసినావు నా పుణ్యముల్పండి
వచ్చిన భార్యల బ్రదుకెల్ల నడవి
విచ్చిన కెందమ్మి విధులఁజేసితివి—
నాయింటికొక దీపమైయుండినట్టి
యాయిసుంగును గూడ నార్పివేసితివి
యేమి చేయుదునోయి! యింక మారమణ!
నామానసంబెల్ల నలిగి పోయినది
యిగ భరియింపను బ్రదుకెట్టులనైన
నగఁదీర్చి తీసికో! పండరీనాథ!
రాతినాతిగఁజేసి రక్షించినావు
నీతియే! ననుఁజేయ నిలువుఱాబండ,
మనసున్నదే నాకు మగువా! యటంచుఁ

ఇనవి చెప్పితిని నా భార్యకుఁగాని
నమ్మదు, దానిని నమ్మనిచ్చితివా!
నమ్మునెట్టులు! నామనమ్మువ్వదాని
కిని గుఱుతేమిరా! వనజాయతాక్షి
చనినట్టి సుతునికై వనటగుందంగ
నొకసారి గాకున్న నొకసారియైన
నకటా యటంచు నన్ననిచ్చినావా!
తలముక్కలయ్యెనుత్తలపాటు బ్రదుకఁ
దలము గాదింకనెట్టులనైనఁ - జిత్త
శాంతినొసంగు వేదాంత విహార!
పంతంబు నకునిల్చి భరియింప బ్రాఁతి
యనినంత హృదయంబు నందుండి యొకటి
వినవచ్చె వాక్కు 'పండినది నీకర్మ
తడలేదు ధైర్యంబు దలగకు - మొట్టు
విడువకు మని దాని విన్నాఁడొలేదొ!
వనవెల్లనెట్లువోయినదొ! సంతోష
మనమునఁ జెంగించెను తనువునే మఱచి
పండుకొన్నాఁడంతఁ బండరినాథ
మందింత చిత్తుండు, మదినున్నవంత
యంతరించిన నిద్రనందె నాతండు—
చింతాతిరేక నిర్జిత బుద్ధులైన
పడతులేమేమి సంభాషించుకొనిరొ
యొడలెఱుంగక నిద్రనొందినయట్టి
ప్రాణనాథున కిఱుప్రక్కలఁజేరి
వానిపాణి యుగమ్ముఁబట్టి పేరెదల
నదిమికొన్నారు మాయల మన్మథుండు
మదిరాక్షులను మొత్తిమాసరంబుగనుఁ
గనువగలనుఁ బారకలు సుళ్ళుఁబెట్టెఁ

దనువులఁ బులకల దండడిరేగఁ—
జనుమొనలుబ్బఁ బంబిన నవోద్రేక
మున, త్రైకవిడెఁ దటుక్కునఁ గనుల్దెఱచె
మగ డెవ్వరో నిద్రనగపడి దురుసు
మగువల చెయిది సూటిగఁజెప్పినట్లు
తన హస్త తలములు తడయకఁబట్టి
చనులపై నిడికొన్న చానలఁజూచి
తటుకున దెమలించి తన హస్తములను
కట!కటా! మీరెట్టి కట్టడికార్య
మునకొడఁగట్టితిరనుచునె లేచి
మనమున కోపంబు మల్లడి గొనఁగ
బలవంతమున నగ పెలయించి - యింట
నలుమూలలనుఁజుట్టి తళ తళలీను
కొడవలిఁదెచ్చి యాఘోరావదార
మదఁగంగఁ దగిన ప్రాయశ్చిత్తమనుచు
రెండుచేతుల నప్డెఖండించి కొనియెఁ
బండరి నాథుని బాసకై వాఁడు
కుండలతోఁదెచ్చి క్రుమ్మరించినటు
నిండె - గేహమునింద నిబిడమైనల్ల
వానికాబాధగాఁబట్టనేలేదు
మానస విష్టర మధ్యంబునందు
శ్రీ పాండురంగఁని జెలువుగా నిలిప
పాపావనోదనప్రవణ! నాయఘము
ద్రోపరాయనుఁడు చేతులనెత్తి లోక
పావన వాక్కులఁ బ్రార్థించుచుండె
చూచిరిద్దఱుగూడ సుదతులు మదుల
గ్రాచెడు నాకుంభకారుని చెయిది
పకపకమనినవ్వు - పట్టినవ్వు

వెతలినవ్వెదనెల్ల వెతలించునవ్వు
పెద్దయిల్లాలికిఁ బిచ్చివట్టినదొ!
తద్దర్శనంబునఁ దలగనినవ్వు!
నవ్వుతోడనె యేడ్పునారంభమయ్యె
నెవ్వమంచని చావుకేక వేసినది
నిలువలేదింక నానెలఁత కేమేమి
తలఁపులు దోచెనో! తలమోదుకొనుచుఁ
బరువెత్తఁదొడఁగెను పండరిపురికిఁ
దఱుముచున్నట్టులెవ్వరో! వెన్కనిలచి
రమణి వెన్వెంట గోరా బారె వెర్రి
ప్రమదంబుతో రక్తరంజితమూర్తి!
యాయుర్వరి పరుగునందుకోలేకఁ
గాయంబు తూగంగఁ గమలదళాక్షి
వెనువెంట నంటిపాటెను చిన్నభార్య
ఘనతరావేశవికంపితదేహ
దళితసర్వాశ ద్రోజ్జ్వలదగ్నికుండ
తులిత హృదయ నీలజలధరహారి
కచగుచ్ఛకలిత జఘనభాగ బాష్ప
నిచయ పీరంధ్రితనేత్ర యథార్థ
పదయుపల్లంబని పాటింపకొక్క-
యదటువఁబోవుచున్నది తనసుఖము
తుడిచివేయవయట్టి శోయజనేత్రు
వడుగుట కొఱకొన్యాయాన్యాయములను!
తెలతెలవాఱె దిక్కులఁగాంతిగూఱె
కలువలకందు లోకమ్ములవిందు
చక్కవ తపలతాయొక్కెడుమందు
నిక్కెందమ్ములనిబిడకౌతుకము
గగనంబుతోడవు దిక్కులనిరమణుఁ

దగపదెఁగమలాప్తుఁడంతరిక్షమునఁ
దళతళమనివెల్గెఁ దరుణార్కకిరణ
కలితంబులౌచు రంగనిగుడిగోపు
రముల దీపించు హిరణ్యకుంభములు
ప్రమదమ్ము నిండార భక్తులందఱునుఁ
జేరిరి వాకిటఁ జిత్సుఖాధారుఁ
గోరికలూరఁగన్గొనువానతోడ —
నామదేవుఁడు భక్తనలిన బాంధవుఁడు
నామదేవుఁడు దీన సవపీరదమ్ము
నామదేవుఁడు లోక నాయకసఖుఁడు
నామదేవుఁడు మోక్షకామిపీధవుడు
నామదేవుండు విజ్ఞానసాగరము
నామదేవుండు రంగని యరిగాపు
పాండురంగని లెంక పండరీశ్వరుని
గుండె పండరినాథుఁగూరిమికొడుకు
రంగండు జరియించుశృంగారవీధి,
రంగనినవ్వులు సింగారచోటు
నామదేఁడు మహానందపూరితుఁడు
శ్రీమానిసీచిత్త సేవధియైన
గోవిందునకు మేలుకొలుపులు పాడ
భావంబు చిగురింప వచ్చియున్నాడు
పలుకుపల్కను సుధాభరితంబొనర్చి
పలుకుచున్నాఁడు ప్రాఁబలుకులకొవల
మెలఁగు భావములెల్ల మిళితముల్గాఁగ
బలుకులచెలికిఁ జెక్కిలి పుల్కరింప
పరమపూతమ్ములభంగ గీతములు,
పరిపూర్ణ భక్తిభావమున మేన్మఱచి
యాడుచున్నాఁడు లయామపారముగ

పోడిమి తనకరంబులం దట్టితట్టి,
చేరినజనులెల్ల శ్రీకాంతభక్తి
వీరుని సదమలాచారుని నామ
దేవునిఁగనుఁగొని - దేహమ్ములుబుక
భావించి, తదభంగ భవ్యవర్ణమ్ము
లనువాదమొనరించి యాతనితోన
ఘనమోదకలితులై కరములుతట్టి
నర్తించుచున్నారు, నలినాక్షుకీర్తి
కీర్తనారతులు గ్రిక్కిరిసినవారు
నారదాదులగు సన్మునులు దేవ
వారంబు - నభమున బారులుదీరి
యంతటఁజేరిన దాగుంపులోనఁ
జింతాపరాధీన చిక్కణబాష్ప
కర్దమితాంగి శ్రీకామినీరమణ
దుర్దమ మాయావిధూతవివేక—
కడువడిగాఁ గుంభకారునిపత్ని
పడినది చెవులలోఁ బండరినాథు
నుతులు సహింపలేదతివయొడంద
యతనినిష్కారుణతో నంగలార్చినది
యొక్కచేపారిగ హోయంచు సకల
దిక్కులు బదులివ్వఁ దివిరియార్చినది
పరమభాగవతుల భణితులునమ్మి
కరుణావిదూరు రంగనిఁబూజసేసి
చెడినాము మీరింకఁజేయకుండయ్య
దుడుకురంగనినామ దుగ్ధపానమ్ము
నాతన్నుకొడుకును నామనోధనము
నాకోరికలపంట నాదికొన్నాఁడు
నాధైర్యమెల్లను వట్టయిపోవ

నాధవుహస్తముల్నఱికించినాఁడు
నాచెలియలి యౌవనంబెల్ల వీటఁ
గాచిన వెన్నెలగాఁజేసినాఁడు
నాయిల్లుగూలిచి నాసుఖమెల్ల
మాయంబుగావించి మర్మంబులేని
గోలవిధాన యీగుడిలోనఁజేరి
మూలనక్కినవాఁడుమ్రుచ్చు నేవిడుతు
వమకొన్నవాఁడా! యేమయినఁగానిమ్ము
వనజోదరునిగుట్టు బైటికీడ్చెదను
నిటలభాగంబు నాయింతిపీకించి
తటుకునవెల్లరు దలఁగిరంతటనుఁ
గలపెనాతలమునఁ గంజాక్షపాద
కలితచిత్తుఁడు కుంభకారభక్తుండు—
కారుచున్నది రక్తపూరంబు - తెలియ
నేరండుకుమ్మరి నిష్ఠరభక్తి
మునిగి పూజారులు చనుదెంచియపుడు
వనజాక్షమందిర ద్వారంబుదెఱచి
రాగమావేద్య! దివ్యజ్ఞానబోధ్య!
యాగస్వరూపుని - యోగప్రదీపు
సచ్చిదానందు విశంకటభక్తి
మచ్చిత్తభక్తనిర్మలభావసౌధ
శయనైకశీలు శాశ్వతుని - విజ్ఞాన
మయుఁ బాండురంగనిమరులాదొలంకఁ
గనుఁగొనెనో లేదా! ఘనసమ్మదంబు
పెనఁగొన సురలెల్లఁ బిచ్చలింపంగ
గళమెత్తిభజన బిగ్గఱగాఁగఁజేసె
వలతయన్నదెలేని నామదేవుండు
శోదనజనులు చేతులుదట్టికొనుచుఁ

పాడిరి - వెన్క-, స భంగకీర్తనలు,
అప్పుడుకుమ్మరి యానందభరము
కుప్పతెప్పలుగాఁగ గొంతెత్తిపాడి
కరములుదట్టఁబోఁ గరములెక్కడివి!
నఱికికొన్నాఁడు దెప్పరమైనభక్తి—
కరములులేనట్టి కొఱతకన్పడియె
పరమభక్తునకు, నెవ్వగదలకొనియె
కటకటా! నేఁడుశ్రీకాంతునిభజన
నటుసేయరాకుండ - హస్తయుగమ్ము
దొలఁగితి నని - యెంతకరుణాకరుండొ!
పరమేశ్వరుఁడు భక్తుభావంబునందు
తలపోఁత బొడముచే తరవుగానొసఁగె
మొలవంబనట్లుఁజేతులు, వానిఁజూచి
యరుదొందినాఁడుకుమ్మరి గాఢమోద
భరమునవిలావెల్ల విరులుపూయంగ
దడదడఁబరువెత్తి తడఁబార్క-నేత్రు
నడుగులఁబడినాఁడు హస్తముల్మోగిచి
కనుఁగొనెనీవింత కమలదళాక్షి
కనులునమ్మఁగలేదు గమకనిపాటి
ముట్టుకొన్నది శయంబులు గాత్రమందె
పుట్టినవే! యింకఁబువ్వారుఁటోడి
మనసునిల్వఁగలేదు వనజాక్షపాద
వనజంబులందల్లె వ్రాలిపోయినది—
యలవల్లవటఁజేరెఁ జెలువంపుబరణి—
యలవశరీర ఎచ్చిలఁజ్ఞ కుంభ
కారునిరెండవకలికి యాశ్చర్య
పూరితయై పూర్ణపూరుషునెదుట
విలపెనదూరకౌదలవంచి యేమి

నలుపంగఁదోచక చంచలహృదయ—
నలుపుగానప్పుడు నారాయణుండు—
పలికెఁగుమ్మరి పెద్దభార్యను గని
తలనెత్తిచూడుము - తలిరాకుఁబోడి
చలువవెన్నెల నవ్వు సౌరు గుల్కంగ
నిలిచికొన్నాఁడు నీ నెనరులపంట
జిలిబిలిపలుకుల చిన్నిపాపండు
మెచ్చికొన్నాను నీ యచ్చంబుబత్తి
కిచ్చుచున్నాను గతించినశిశువు
కైకొనవమ్మ! నీ కరములసాచి
శోకంబు విడువుము శుద్ధవిచార
సందేహమేటికీ సర్వలోకంబు
లందుఁబ్రసిద్ధమైనట్టి సత్యమ్ము
పండరినాధుని భావించువారి
కుండగారాదెట్టి యుమ్మలికమ్ము
అనిపల్కి శిరమెత్తి యంతగౌరాంగి
వనజనాభునిఁజూడ వానికౌగిటను
ఘలుఘల్లుమని చిఱు గజ్జెలుమ్రోయ
చిలిపినవ్వులతోడఁ జెక్కులపూయఁ
గలకలమనుచు మేఖలనవ్వ పైడి
మొలత్రాడు నడుమున మురువుగుల్కాడ
కరములగోవలు కంకణములు మెరయ
నెఱయఁగుంతలములు నిటలంబుపైనఁ
గనుదోయినెఱిమిక్కి కాటుక వెలుఁగఁ
దనమహానందంబు - తనకోర్కెపంట
తనదుముద్దులగుత్తి - తన భక్తిఫలము
తనపాండురంగడు తనయుండు చేతు
లెత్తి చాచుచు నుండె నెనగిన ప్రేమ

తత్తఱంబున లేచి తల్లి - బాలకుని
గరములఁగొని బిగ్గఁగౌగిలించినది
యరులున నిలుపెల్లఁ గరగిపోయినది
చిప్పకూకటిదువ్వి చిబుకంబుపుడికి
యప్పా! యెన్నిదినంబులయ్యెరా! నిన్ను
నెడఁబాసి నేటికిఁగడకుఁ జిక్కితివి
యెడబడియెల్ల మాయంబయ్యె ననుచు
జలజాక్షి సంతోష పులకిత యగుచుఁ
దలఁపులు మఱచి మిన్నులఁదేలియాడు
కరణి - బొంగురమట్లు గిర గిర దిరిగె
సురలెల్ల సమ్మోద పరవశులగుచు
కరతలమ్ములు మోడ్చి శిరములల్లార్చి
కురియించి రంతటఁ గ్రొవ్విరివాన—
నారదుండు వగతానందుండు బాష్ప
పూర పూరితుఁడౌచుఁ బొగడంగ దొడఁగె
నిఖిల మహర్షులు - నిబిడ ప్రమోద
ముఖరిత ముఖులు - నిమ్ముల జయాకార
ములు సల్పిరధ్యాత్మ బోధరూపునకు
ఫలితావ తారుండు - పాండురంగనికిఁ
జేరిన జనులెల్ల చిక్కఁజాశ్చర్య
నీరధిమగ్నులై నిడుగమల్వెట్టి
కనుచుండిరీవింతఁ గలిమలాపహుఁడు
నమితసుపర్వుండు నామదేవుండుఁ
జలువవెన్నెలలకు సైదోడులైన
యలఁతినవ్వుల ముఖమందగింపంగఁ
జనవుగుల్కఁగవచ్చి - వనజాక్షుపాద
వనజంబులందున వ్రాలినవాని
పరిసరజ్ఞానంబు మఱచినవానిఁ

బరమ భక్తులకొజ్జ బంతియౌవాని
గోరాఁ గమంగొని కూర్మితోల్కాడ
సారస ప్రతిమ హస్తములఁదాకి
లేఎన భక్తి నిర్వేల బాష్పములు
దీఎంచుఁ గన్నుల తీరుతో లేచి
నిలచినంతనే వాఁడె పీసుతుం డనుచు
బలికె మాధవుడు మత్పలగంధి కొమరు
నందింపబోయిన డెందంబుకలఁగి
కందుఁగ్గై కొనక శ్రీకాంతునిఁజూచి
యీరీతి విలఎంచె నారంగరంగ
యేర మానవు దంద్రి! యింకఁబరీక్ష
పీకందునాకేల! యీకార్యమేల!
నా కంఠమునఁ జుట్టినావేల మాయ!
తాళలేనిఁక మహోద్దామ! నాయొర్పు
ప్రీలినదోయి! పీశ్రీధామమునకుఁ
జేరిచి కొమ్ముందుఁ జిన్మయమూర్తి
పీరజ నాభుండు నిరుపమజ్ఞాన
పరిణత చిత్తుని భక్తుపీక్షించి
పరమగుహ్యంబైన వైష్ణవమాయఁ
బరపెడుఁ జిరునవ్వువాతెఱకొనల
నరుదారుచుండంగ ననుపమజ్ఞాన
సేవధి! పీకేలచింత నావనుపుఁ
గావింపు మాపంతఁగలుగదు గొలఁత
నిత్యముక్తులుమీరు - నిత్యపవిత్ర
మత్యుదీర్ఘులు - పాపముల దూషతములు
భువనంబులోమంగఁబూని - వాయిచ్చ
నవతరించెదరు మీకపవర్గ సుఖము
పందిగ్ధమగునె! నిస్సంశయమోయి!

మందబుద్ధుల లోక మర్త్యులనెల్ల
నమృత ధారాపూర్ణమైన నీ బోధఁ
గ్రమముగాఁబూతులగావించి ఎదవ
వస్తువులే నా నివాసంబునకును
నుత్తమశీల యీ యువిద - యీ బాలు
నే, నమ్మ గానెంచె యెలమిఁ బ్రేమించేఁ
గాన - నీమెకుఁగూడఁ గలుఁగును ముక్తి—
నీచిన్న భార్యను నిన్ను జేఁపట్టి
నోచిన భాగ్యంబె బ్రోచును నిమ్ము
వికలితమానము వెలఁది మిన్నలను
నిఁక విఎగింపకు మీ యొట్టుఁబెట్టి
యన్ని యొట్టులు నేటి కంతరించినవి
నన్నుత గుణుల నీ సకియలఁగూడి
యనుభవింపుము ధర్మ్యమైనట్టి సౌఖ్య
మనిపల్క ప్రశ్రయ వినమితుఁడైన
యాకుంభ కారుని యౌదలపైన
శ్రీకామినీ క్రోడసీమ కుంకుమము
దలకొన్నయట్టి హస్తంబుంచె, నంత
నలువొప్పఁగాభక్తనామదేవుండు
కరములు చాచి బిగ్గఁగౌఁగిలించె
ధరణికిఁ దొరవు కుమ్మరిభక్తుఁ బ్రేమ,
దివిదీటుకొన మ్రోసె దివిజ దుందుభులు
దవులొలికించె నచ్చరల నాట్యములు
చేరిన జనులెల్లఁ జిన్మయానంద
పూరితులై —జన్మములఁ దరియించి
రచ్చెరువేల! ప్రత్యక్షదైవంబు
సచ్చరిత్రుల నేల శపథంబుబూని
కొలువిచ్చియున్నాఁడు కలియుగంబందు

బలహీనులకు దిక్కు పండరీశ్వరుఁడు
పాండురంగా యందుఁ బల్కినఁజాలు
సందనేయుండి సర్వాపదల్బాపు
వాని నామము భక్తభాగ్యరూపమ్ము
వాని నామము సర్వపాప మారకము
వాని నామము శ్రుతి ప్రవవగంధమ్ము
వాని నామము సుధావర్ష పూరితము
వాని సేవించెడు భక్తవర్యులకుఁ
గాని కార్యములేదు కల్పవృక్షమ్ము
కామధేనువు భక్తికలితంబులగుమ
నామహాత్ముని నామ మనయంబు దలఁచు
కలియుగంబందు రంగఁడె దిక్కు వాని
సలలిత నామంబె సౌఖ్యంకరంబు

(గోరాకుంభారు కథ సమాప్తము)

నరహరి చరిత్రము

P 36

పండరీ భాగవతము

నరహరి చరిత్రము

తరుణేందు ధరుని పాదంబులు దప్ప
స్మరియింపడెన్నండు సెఱదైవతముల—
నలికనేత్రుని కథాకలనంబు దప్పఁ
దలపండితర దైవతముల గాథలను—
పంచాక్షరీమంత్ర పఠనతత్పరుఁడు
పంచకేంద్రియ దర్పవారణ మల్లుఁ
డనుపమ పుణ్య కర్మాసక్తబుద్ధి
ప్రణుతింపఁ దగువాఁడు భక్తవర్యుండు
వీరమాహేశ్వ రాచారవ్రతుండు
ధీరచిత్తుఁడు సమధీత విద్యుండు
శివభక్తపద రజశ్ఛ్రిత మౌళి
భవిజన సంసర్గపాప దూరగుఁడు
సదమలవృత్తి కంసలబత్తుఁ డొకఁడు
విధిఁజేసి పండరి వీటవసించు—
నరహరి యని వాని నామంబు నైక
పురటభూషణ విధాపరిణతబుద్ధి,
వీక్షింపఁడింతయు, విఠ్ఠలేశ్వరుని
దక్షవిజేతృ భక్తం మన్యుఁడఁతఁడు
పాండురంగని పాదభజనంబు విసఁడు.
పండరినాథు రూపంబు గనండు
తారకమను కుహూకారకోకిలము
తారకప్రాణుండు తరుణేందు ధరుఁడు
కరుణించునేమి? శ్రీకరరామచంద్ర
పరణాంబుజమ్ములు మఱచిన ఘట్టి

దురితుల శివమనస్సరసీజ భృంగ
మరయందు క్రీగంటనై వమ హరుని
నిరసించువారల, నిఖిలవేదాంత
పరిధిస్ఫురన్మూర్తి పాండురంగండు!!
హరిహరాద్వైత భావానందపరులు
దరియింత్రు జన్మబంధమ్ముల వలన—
ప్రతి దినమ్మును చంద్రభాగలో శ్రుతివి
హిత భంగిఁ దానమ్మునిమ్ముగఁ దీర్చి—
యొదలినిండుగ, బూది యొనరంగదిద్ది
మడిగట్టి, రుద్రాక్షమాలలు దాల్చి
చెలువంబుగాఁ గొండె ఎగవైచి కర్ణ
ముల రుదురాక లోగులు చలియింప
మల్లికార్జునదేవ మహాశాలయంబు
వల్లన చేరి బిల్వార్చన చేసి
వచ్చు నింటికిఁ బ్రజ మెచ్చి చూడంగ
సచ్చంపు భక్తితో సంగముల్దాగ
ఆనందవాః పూరితాక్షుండు పులక
లానిన దేహమై, యడుగడ్గునందు
హరహరా! మురహరాభ్యర్చిత చరణ!
తరుణ చంద్రకలాప, ధర్షితపాప
కైవల్య కోటీర! కరుణాపటీర!
భావుక భక్తహృద్వనజకాసార!
గిరిజామనోహర! గిరిశ! యటంచు
పురహరభక్త శేఖరుఁడైనవాఁడు,
వానిఁ జీవేశ్వరి, పతిహృదయజ్ఞ
మానినీతిలకమ్ము, మన్మథవైరి
చరణనిష్ఠావికస్వరవృత్తి, వాని
పరమపుణ్యమ్ములు, పడసినరూప

మిట్టుల శితికంఠునే కాంతభక్తి
పట్టిన పుణ్యదంపతులకుఁ గొన్ని
నమములు గడచె, నిశ్చలమైన నిష్ఠ
క్రమముగాఁ బాండురంగనిఁ జేరె వీరి
కొలిచిన కొలుపు ప్రాఁబలుకుల కొనల
వెలుగు దీపంబైన విఠ్ఠలేశ్వరుని
రూపాంతరంబె హరుండు నిక్కంబు—
ఆపదుద్ధారకుండైన రంగండు
తనభక్తు నజ్ఞాన జనితమై మోక్ష
మునకు బాధకమైన మురపురహరుల
ద్వైతభావము వాపఁదఱి వేచియుండె
నాతని యిచ్ఛకు నన్యథాత్వంబు
గలుగునే! మఱియట్లు గలుగునయేని
నిలుతురే బ్రహ్మాదినిఖిల దేవతలు!
పండరిపురి నొక్కబ్బు ప్రార్థించి
యుండె, పండరినాథు నొడికంబుగాఁగ
దీనావన వ్రతాధీన చారిత్ర!
నానావిధ లీల! నాదావతార!
నిన్నుఁ గొల్చెడు భక్తుడెన్నండుగాని
కన్నుల నీర్వెట్టఁ జన్నెయోచింపు!
పున్నామ నరకంబు పోఁగొట్టుకొనఁగ
నెన్న సూనుఁడుగాడె హేతువు, వాఁడు
లేకున్నచో గతిలేదు జన్మకును
నాకొక్కసుతునిచ్చి నా కోడె దీర్పు
మీ కోర్కె దీర్చి తివేని లోకేశ!
నీకొక్క నవమణిచితమైనట్టి
మొలత్రాడు చేయించి మ్రొక్కుఁ జెల్లింతు
ఫలియింపఁజేయరా! పండరినాథ!"

యనుచు - రంగఁడు తథాస్తని నాఁడు ఇచ్చు
జనకుఁడై నాఁడు చక్కని కుమారునకుఁ—
గనులలోఁ దెలికాంతి గదలియాడంగ
మనము హరించు నిర్మల హాసలవము
పెదవిపై మెదలాడ వదనంబుగమిచి
మెదివిన యలకలు ముద్దులు గురియ
లలితశీర్ష పేశలములు చెక్కు-
లెలవిచ్చి యరుణకాంతులఁ గ్రుమ్మరింప
పండరినాథుని వరమూను కంప
పండిన యట్లున్న బాలు వీక్షించి
యమిత సమ్మోద భారాక్రాంతునగును
శ్రమ విహీనములు వాక్యములు బాష్పంబు
భరితముల్గన్నులు పదములు చలన
వరములు - పులక సంపద్వ్యాప్త తనువు
మనము సాంద్రానంద మత్తంబు రంగ
ఘృణకు జీవనము పరిక్రీతమయ్యె—
పదుగులఁ జిఱుగజ్జెలల్లనలియ
బుడి బుడి నడలఁ బాపఁడు నడయాడ
పాండురంగని దయాభరముగేహంబు
మండనమైయుట్లు మాడ్కిఁభావించు
కిలకిలమనుచు నవ్వుల బండివోలె
చిలిపి పాపండు ముద్దులు జారి తోవ
నవ్విన యప్పు, డానంద నందమని
మువ్వలు మ్రోగిన పవ్వడి వినుచు,
కరతాళములకమగలముగఁ దరుణ
చరణముల్నర్తింప - శారద పద్మ
పరిభవ కారియౌ వదనంబునందుఁ
బరుగిడఁ జిఱునవ్వు బాలుండు పొండు

రంగని గుడిచి యభంగముల్వాడి
చెంగున నాట్యంబు చేసెడు వేళ
తన యింటి దీపమై దయచేసినట్టి
సనకాది ముని మనస్సంసేవ్యమైన
వేదవేద్యుండైన విఠలేశ్వరుఁడు
బోధస్వరూపుఁడౌ పురుషోత్తముండు
తనసృష్టి దిలకించి తానెసంతోష
మున నాడుచున్న చొప్పున సమీక్షించు,
వణిజుఁడు తనకోర్కె ఫలియించె నేటి
కని రెండు గన్నుల నిండు నీరములు—
నీరంబులందాడు నిర్ఝరపుణ్య
సారమ్ము సాత్వత, సత్త్వమహమ్ము
పాండురంగని రూపు భక్తజీవనము
పాండురంగని రూపుభవరోగహరము—
సొగసులే పులకించు మొగమెల్ల నెత్తి
బిగువుగా తడిముద్దు పెట్టికొన్నపుడు—
ఆళినీలములు కుంతలములనొత్తి
చిలుపని ముత్యాలు చిందించునపుడు—
కలకల చలువ నవ్వులు విరియించి
తెలిమల్లెలను చంద్రకాంతినిఁ జెందునపుడు
వలపు సంపెగల రేకులఁబోలు కనులఁ
బొలపంబుమెఱయఁజూపులఁ జూపు గలిపి
చూచిన యప్పుడు - సుమనోమనోర
థాచితపేటి బ్రహ్మానంద వార్ధి
దివ్యబృందావన దీప్రవరోహ
మవ్యయ మోక్ష విద్యాదేశికుండు
మురళీస్వనాయితమూర్తి సద్భక్త
తరణైకయానపాత్రంబు విఠలుఁడు

తననోము పంటగా దరిసెన మొనఁగె
నని పొంగుఁగోమటి యాపొంగులోనఁ
బడ వెత్తుఁ జిఱుగాలి పొరలనఁబోలి
పరమేశ్వరుని ప్రేమ బంధురాశయము——
తనసుతునకుఁ బసిధావంబొనర్చె
వణిజుండు నిర్ధనుండ నుదు వీరీతి
వానికోరిక మోక్షపదవికే మార్గ
మైనది రంగని యవ్యాజ కరుణ
వాని యిల్లాలును వాత్సల్యభక్తి
నాని సేవించె పుణ్యోజ్జ్వల మూర్తి——
ఫలియించినది కోర్కె - పాండురంగనికి
మొలనూలు చెల్లింపవలయునో కాదో!
వారిని వీరి విచారించి బచ్చు
వీర మాహేశ్వరాచారుని స్వర్ణ
కారుని దటిస కాంక్షనుఁ దెల్పినంత
నూఱట దక్కె యర్థోక్తులలోనె
హరహరా యనిలేచి యాలంబొనర్చి
హరభక్తునకు నిట్టులవమతి గూర్చ
వచ్చిన యీ పశుప్రాయుడెవ్వండు
చిచ్చరకంట విచ్చిన మంటగముల
భస్మ సాత్కృతిసేయు పశుపతి! వెగడ!
యనన్మద్విధుల తోడనా! బాల్యఖేల!
ప్రాణలింగ సమర్చనా నిష్ఠవృత్తి
ప్రాణముల్వోయిననైనఁ దదన్య
సేవలు సేయునే! చిత్తజారాతి
భావింప నేర్చిన పరమ భక్తునకు
మదికెక్కునే! యన్యమతి హీనకథలు
పదక వాదముసేయ వచ్చినావేర!

నందికేశ్వర పదాశిందంబునందు
డెందంబు సొగియునా పందంబులవము
బోలునే! తక్కొరుఁ బూన్చిన భక్తి!
కూళ! యెగుండెతోఁ గొనకొనవచ్చి
నాపుర! రుద్రు కన్నను జగంబందు
దైవంబు వేఱున్నదా! వక్రబుద్ధి
హరి విరించులు శివు నరిగాపులనుచుఁ
బరువడి వేదముల్వాలుకుట లేదొ!
పరమేష్ఠి గర్వంబు పావంగఁ దలలు
తఱిగి బోపెనొ! లేదొ! యురగభూషణుఁడు
హాలాహలపు చిచ్చులబరం బెల్లఁ
గ్రోలంగ దివుర సురాళిఁ బ్రోవంగ
వదలించి దాని హుమ్మని యాని జగము
బ్రదికించినట్టి యూఫాలాక్షు కరుణ
గోరని వారలెవ్వారురా! జడవి
చారులు నీవంటి వారలు దక్క-
పశుపతి కరుణకు బాహ్యుఁడవైన
పశువ! మహేశ్వరు ప్రతినముఁ జెఱుపఁ
దలఁచి వచ్చితివి నా తల యొత్తుధనము
గొలిచిన శివుఁదప్పఁ తలయెత్తిచూడ
ననిరోష సంభృతుండయి యదలింప
విని కన్నుగోనల తనువునయందు
వినయంబు దొలుకంగ - విద్విత్తముందు
వణిజుండు చిఱునవ్వు వాతెఱయంచు
లనువిల్వ, నిట్టులల్ల వఁబల్కెమృదుల
ఫణితులు — శివుసేవ భవరోగములనుఁ
దొలచిన పుణ్యమూర్తులు మీకు నీతి
పలుకఁగఁ బ్రాతె మావంటి మూర్ఖులకు!

నేనేమియంటినంచెదఁ గ్రుళ్ళరోష
మూనెద! రా శివునిపైని దోషంబు
నెంచితినేమి! ముగ్ధేందు ధరుండు
పంచాక్షరీమంత్ర పరదైవతంబు
దైవంబు కాదంటినో! వక్రబుద్ధి
కావరమూని భక్తప్రతారణము
చేసితినో! దేవభూసురజాతి
గాఁబెట్టితినా! నిష్కారణమేల
యలిగెదరయ్యా! దివ్యావతారునకు
మొలనూలు చేయించి - మ్రొక్కఁజెల్లింపఁ
దలఁచితి మిమ్ముల దక్షిణాకోర్కి
తెలియఁజెప్పితిని - ప్రార్థించితిఁదమ్ము—
కనకదామము పెక్కఁడని దీననేమి
వినయంబు కొలయయ్యో! విఠలేశునకు
మీసేవ గానఁగఁ గామింపఁగారాదా!
యీసకలంబున నేలినవాఁడు
దేవేంద్ర కోటీర దీధితిస్తోమ
లావణ్యనికషోప లపద విభ్రాజి
పరమేష్ఠి భావనాంబర దివాకరుఁడు
పరమదైవంబైన పాండురంగండు
తన యలంకృతులకుఁ దగఁడా! శంకరున
కునకు,నే పరమాత్ముఁ డొరవడివాని
నిందింపఁజెల్లునా! విటలనేత్రుండు
సందేహమేటి శంకమ్ము శ్రీహరికిఁ
బాండురంగని, కిదె పందెంబు సఖము
పాండురంగనియందె శివమూర్తి దోచు
కొంతునో! నేను చూపింపనేని
నీపాదములు పట్టి నిటలంబునందు

ధరియింతు భూతి తథ్యంబు సు 'మ్మనుడు
చరణతాడితమైన సర్పంబువోలె
మొగమెల్ల జేవురింపఁగ మంటఁగ్రక్కి
భుగభుగ మనుచును పూత్కార మెగయ
కుపిత తీవ్రంబు భ్రూకుటి సుడివడగ
నపరాద్ధునకు వల్గి హాయనియార్చి
పలికె మాహేశ్వర భక్తుండు బత్తు
నిలుపు మీ మాటలు నిలుపుము ప్రతిన
నిలుపు మీ యిలవేల్పు నిందు గౌరవము
పలుకు నెగ్గుటయన్న పరహాసమేమి?
పాండురంగనియందు భవమూర్తి చూప
కుండపీడను మఱియొండు మాటలను—
నీనుడి ఫలియించునేని వైష్ణవము
మానుదు తప్పదు మా! నిజంబన్న
కానిమ్ము! నీచేయు కనకదామమ్ము
పూనిన నిమునమే పురుషోత్తముందు
గజకృత్తి ధరియించి కరపద్మమందు
నజకపాలముబూని యుఱుతనెమ్ములను
హారముల్దాల్చి చంద్రాభరణమ్ము
దీరిచి చటులకార్తి యీకలోచ
నముతోడ హస్త సన్నద్ధ త్రిశూల
డమరులతోడ నిట్టలముగఁదోచి
కొలువిచ్చునంచు నా కోమటి తనదు
పలుకుల మఱి యనువాదంబుసేసె
వీరమాహేశ్వరా చారంబు గురువా!
వీరవైష్ణవమొ సపార మీనాడె
తేలిపోవలెనోయి! తేటతెల్లముగ
బాలభాషణముల పనియేమి! తెక్కు

కనకమ్ము, తెచ్చిన మణులు, చెక్కడను
పనిఁబూని కలుదుపూసలకు ప్రేఁగుగను
మఱచితి రంగని మధ్యప్రమాణ
మెఱుఁగను నీవు చెచ్చెఱఁదెచ్చి కొలత
యిచ్చినఁ దీరిచ యిత్తు నీక్షణమ—
చిచ్చఱ కనుగల్గు శివమూర్తి దక్క
పరికింప నన్యదేవతలనేనంచు
నెఱుగుదు పేరద! మఱతువో! యేమొ!
పఱచిన పందెంబు సత్యంబుగాఁగ
నఱకొఱ లేకుండనట్టులయున్న
దనిపల్క నిచ్చు, తథాస్తని నవ్వి
తనుగ్రేవలనఁ దృప్తి కనుఁబంప మ్రొక్కి
పండరినాథుని పాదపద్మముల
యందనుఁజేరి దుఃఖాక్రాంతుఁడగుచుఁ
బరులచే దండింపఁబడిన బాలుండు
పరువెత్తి తనతల్లి దరిఁజేరి వనవి
వనవి యేడ్చెడుభంగి వణిజుఁడు రెండు
కనులలోఁ గన్నీరు కావేరిగాఁగ,
సనకాది మునిమనోధనములు గోప
గణహృదయాహ్లాద కౌముదీరాత్రు
లంధకాంతక మానసాబ్జ భృంగములు
సింధుకన్యా మనశ్శ్రీరవి మూర్తు
లసురనాయక జీవహంతలు భక్త
వసుదానవణములు వల్లవీమాన
సత్యతోహరములు వసుమతీమధుర
కైశ్యమండనములు కలికల్మషఘ్న
ములు రంగవిభు పదంబులు కౌగిలించి
విలపించె - నీగతి వివశాత్ముఁడగుచు

పరమదుఃఖితులు మా మొఱలాలకించి
నెఱిదీర్చు ప్రభుఁడవు నీవుగాకున్న
నెవ్వరున్నారురా! యింకలోకేశ!
యెవ్విధినైన నీవే కటాక్షించి
యాపద దొలగింపరా! పాండురంగ!
యాపదుద్ధారకుండని పేరుమోచు
కడగి భక్తగణంబె కావలైతేని
కడలేని కన్నీరు తుడువవైతేని
నిలుచునా! నీకీర్తి నిర్మలమూర్తి!
తలమేదు నీ దొడ్డతనమును నమ్మి
చేసితి ప్రతిన నాచేసిన బాస
నీసమంతైనఁ దప్పింపఁబోకోయి!
పాండురంగఁడు భక్తపరతంత్రుఁడనెడు
నిందు సమాఖ్యను నిలుపుకొమ్మోయి!
హరవిరించులకును నాదికారణము
పరదైవతమ్ము మా పండరినాథుఁ
డనెడు ప్రస్తవము తథ్యంబుగాఁజూపి
కనులకుఁబండువు గావింపుమోయి
యని మ్రొక్కి కన్నీట నదుగుచు కడిగి
వనజాక్షు మధ్యమ్ము పరిమాణముగొని
వీరమాహేశ్వరాచారునకొసఁగి
చేరె గృహమ్ము నిర్భీకముఖుండు—
కనకదామము దీర్చెగంసలబత్తు
మణిగణమ్ములు చెక్కిమహితమౌరీతి
నెఱసంజతేకులు నెగడెను మింట
సురసుందరీ వదకోవిలాక్ష ప్ర
పరణంబువలె కల్పశాఖి శాఖాగ్ర
తరుణకిసాలయ తతకాంతకాంతి

పరగినయటు లక్ష్మీభామినీ లలిత
చరణ తులాకోటి సంబద్ధకోణ
మణిమరీచులు మింట మసలినయట్లు,
పణిజాండు నైకభావావిష్టహృదయుఁ
డయియల్ల నల్లన నడుగులు దూల
కయిమోడ్చి యాస్వర్ణకారుని దరిం
నిలచినఁ చిఱునవ్వు మొలకలై మోవ
మొల నూలుచెల్లించి మొగమున పొగరు
కుప్పతెప్పలుగాఁగఁ గోమటిమాచి
యెప్పుడు దర్శనంబిప్పింతువన్న!
యని బిట్టు నవ్విన - నా నవ్వుతోన
మనమునత్రాచులు మలంపవశ్యైన
కమలారఁబారు పఱంపర బాష్ప
కణముల నారుక్మకారుని చరణ
తలముల దడుపంగఁ దలవంచి వినయ
కలితమ్ము కాంతిరేఖా మండితమ్ము
పలుకులో నుపనిషద్భావంబు మ్రోయ
పలికె నీగతి నన్న! భవరోగహరుఁడు
పాండురంగఁడు నూత్న పల్లవకాంతి
మండితమురు జటా మధురమస్తమున—
తారకాకమన సుందర భూషణమున
హారి విపీల కంఠాబద్ధ మనుజ
కీకస హార వికీర్ణ కాంతులను
ప్రాకట ప్రమథ గర్వార్భటీ ఫుల్లి
కోల్లాస వాసుకి వేల్లనంబులను
మల్లికా విశదసు మధురగాత్రమున
నివ్విధ దర్శనంబిచ్చెదు నీకు—
తప్పదు దివిజ సంత్రాన హారకుఁడు

భవమూర్తి నిక్కంబు పండరినాథుఁ
డవతంస గుచ్ఛ బంధాచిత మౌళి
యనుమాటతోన భక్త్యావేశ మెసగి
తనువు కంపింప నా కనకదామంబు
గొని యాలయముఁజేరి కోరికలూర
వినతాతనయ ప్రాణవిభుఁ జూచిచూచి
చూచు చూపులతోన సొగసు దెందమున
వాచా మగోచర వైభవుఁడైన
రంగనిపదముల వ్రాలి దుఃఖంబు
పొంగంగ గద్గదపూర్ణమౌ నెఱఁగు
వెడల కందదుకులై విఱుచుకొనంగ
వెడఁద చుమ్మలుచుట్ట - నేచిన యూర్పు
మంటలు తీవ్ర జిహ్మాగములై వెడల
కంటి నీరూరగ గండరువట్టు
లోరంత బ్రొద్దుండి ఓయి! విఠోబ!!
పోరాని శోకలఁ బోయితినంచు
చేయరానిది బాప చేసితినంచు
నాయందు దయతప్పినావేమి తండ్రి!
శ్రీకాంత! నాబాస చెల్లింపకున్న
నీకు నాకునుఁగూడ నేటితోఁ దీరు
బాంధవంబని యుఱవలుకులోఁ దెలిసి
బంధుర దుఃఖ సంబాధ్య మానంబు
హృదయంబు వహ్నిపరీతమైనట్లు
బెదరి, తల్లడపడి వివశుఁడై నిలచి
నిలువని దుఃఖమ్ము నిలువంగలేక
నలగి రంగనిదయ నాపైని నేడు
తప్పనేమోయని తలరి, యట్లగునె
తప్పదంచని, లేని ధైర్యంబుపూని

కరములు వడకంగఁ, గనకదామంబు
పరమపూరుషుఁడైన పాండురంగనికి
ధరియింపఁజేసిన ద్వ్యంగుళీమాన
మరుదుగఁ దక్కువయ్యెన, వీక్షించి
తనువు కంపింప చింతాజర్జరితము
మనము వాత్యాచంక్రమణములఁ జిక్కి
పల్లటిల్లిన నవపల్లవంబువలె
నల్లాడ, నిటలపర్యస్తమౌ చెమట
యల్లన కాలువయై చెక్కులంట
మల్లంబు గ్రుమ్మినయోజ కలంగ—
రోదనోచ్ఛ్వాస మశ్రుపరీత గర్భ
మా దీనభావ లిప్తాపాంగ భరము
పంకచద్భృగివు ఖగ స్తమిత తేజమ్ము
కంకా విమూఢ నిశ్చల తారకమ్ము
కనుదోయి నిలపంచి - కర్తవ్యమేది
తన భవితవ్య నిర్ధాక్షిణ్య వృత్తి
దలచి రంగవిదయ తప్పనదేమి
కలుషంబు లంటిన కారణంబుననొ
నన్నుఁ బరీక్షించునా! విఠ్ఠలుండు
నన్ను దూరముసేయునా! పాండురంగఁ
డని యార్చి - నా పూజయందె లోపంబు
గనపడెనో! యంచు కరము చింతించి
గుండెలోనెక దట్టుకొన్న దుఃఖమ్ము
మండు నిప్పులయేటి ఘూడ్కిఁ బొంగంగ
గళము వగులగ, బిగ్గఱగాగ నార్చి
యిలఁగూలి విలపించె నిట్టులాబిష్ట—
నీమాయ దాటంగ నేనెంత వాఁడ
శ్రీమానినీ మనస్సేవధీ! కృష్ణ!

హర విరించులకు నూహ్యముగాని యట్టి
పరమ గుహ్యంబైన భావత్క చరిత
మెఱుగంగఁ దగునట్టి! యీకదద్యందు
పరమపూరుష! నీదు భక్తులకింక
గతి యెవ్వరోయి! నిష్కరుణ చిత్తమున
హాతమేది నీవే పరీక్షింపఁ బూన—
లౌకిక దుఃఖ విప్లవములఁ జిలికి
లోకేశ! నీవేవలోనైన శాంతి
యనుభవింతమటంచు నాసలుపెంచు
కొనిన నీ భక్తులకోర్కెలు త్రెంచి
యొండ.కీర్తికిగా రించెదవోయి!
కొందలపడు సాధుకోటి కన్నీరు
యాదవీ మధురాధరామృతా స్వాద
మేదుర రుచికన్న మిక్కిలియగునె?
హరిభక్తి వర్జితులౌ మూఢ జనులు
తరమిడి పెట్టు బాధలనెల్ల నోర్చి
యవమానములకోర్చి హాస్యంబులోర్చి
చవిలేని లౌకిక సంగతి కోర్చి
నీయందఁ జేరిన నీవు కన్గొనవు
మా యంతరంగమే మాడ్కి శాంతించు!
తీరని యగ్నిచే దీపితమగుచు
భారాయమాణ జీవనమున యంద
శ్రీకాంత! విధురచిస్ఫీతమైనట్టి
నీ కటాక్షములేక నిల్వంగ గలమె!!!
నా మనోధనమూర్తి! నా కంటి జ్యోతి!
నామోద రూపంబ! నా ప్రాణఫలమ
నా కష్టముల పంట! నా యార్పుగ్రోవి!
నా కల మృదు భావనాంబర చంద్ర!

నా మాతృదేవత! నా యదృష్టంబ!
నా మాన మాణిక్య! నవరుచి స్తబక!
యేలరా! నాపైని నింత కోపంబు
చాలురా! నాయోర్పు జర్జరితమ్ము
పలుకరా! నాతోడ పండరినాథ—
మొలనూలిలో రత్నములు చెక్కలేదా!
చెక్కిన రత్నము చెలువుగాలేదా!
చెక్కడమున నేర్పు చిక్కగాలేదా!
చాలదో! రత్నసంచయ ముకుందనము
కోలదో! యేలరా! మూగతనంబు
నా యెదనే గోతునా! ఖండములుగ
చేయింతునా! వాని చెక్కిదామంబు
నాయుష్ణ బాష్పసంతాన రత్నములె
మాయయ్య! చెలువుగా మాటింతునేమి?
ఏమి నీకోర్కె దేవేశ యటన్న
కామితార్థములిచ్చు ఘనమూర్తి నుండి
వార్షుక మేఘనిస్వన ధీరవృత్తి
తర్ష విహీన భక్త ప్రమోదమ్ము
ఈ షల్లసితహాస ధామశీతలమ్ము
ఘోషితామృత రస పూర్ణతాగుణము
పరిమితాక్షరభావ పరిమళాసార
పరివారిత దిగంత వలయమ్ము! పలుకు
వెలువడె నీరీతి వినవోయి! నేత్ర
ములనుష్ణ బాష్పముల్ పొంగులు వోవ
నేల యేడ్తువు? భక్తుఁడెదఁ గ్రుళ్ళినంత
జాలయి పాఱునా సరళచిత్తమ్ము,
గోవు వెన్నంటెడి కోడెవిధాన
భావంబు దొంగిలి పరచిన ప్రియుని

వెనువెంట మనమంటు వేదురుజిక్కి
చను, గతత్రప, యభిసారికమాడ్కి
యనుసరించెదను భక్తౌఘమ్ము నేను——
మనసిజ శితపుష్ప మార్గణ దూయ
మానసయై యుపపతి మార్గమ్ముసూచి
వాని రతంబులోపలి చవులెంచి
తలపోయు పుంశ్చలీ తరుణిమోహంబు
కొలదికి మిగులు భక్తులయందు నాకుఁ
గల ప్రేమ నావాని కాంత కపోల
తలముల నిరెండ దాకి కందినను
సహాయింపలేను నిశ్చయముగ నేను
మహిత దేవేంద్రాద్యమర కోటికన్న
గరుడుని కన్నను కమలజుకన్న
పరమప్రియంబు నా ప్రాణంబుకన్న
నాకు దగ్గఱివాఁడు నా భక్తవరుఁడు——
నేకాంత భక్తసమీక్ష బుభుక్ష
దలకొనవాని తెన్నులు చూచిచూచి
కళవళపడు నాదు కన్నులు వాని
పూతాంఘ్రి ధూళిని పూయంగఁ దలఁచి
యాతనపడును దేహము, వానితోడ
పలుకుటవలని తత్పరత వక్త్రమ్ము
కలగుందువడును నిష్కలుషమ్ము వాని
నామమ్ము జపియింప నమపుతోఁ బొగులు
నామన మనికమ్ము నాకును భక్త
వరునకు ద్వైవిధ్య భావమ్ములేదు
పరమేశ్వరుఁడె లేఁడు భక్తుఁడు లేక,
పన్నాశ్రయించిన నాభక్తు నెవఁడు
కన్నుల గర్వంబు గప్పకారించు

వానిపై నలుగుదు, వాని శిక్షింతుఁ
గాని సంస్తుత్య మేకాంతమ్ము భక్తి
లేక బాహ్యాచార లిప్తుడై యెన్ని
ఖోకలఁబోయినఁ బుట్టదునాకుఁ
గరుణ, సద్భక్తిదీక్షా గురుఁడైన
పరమ పూజ్యులమేలు బంతివొ నిన్ను
నేను పరీక్షింతునే! యేటి మాట!
యా నిటలాక్ష మహాభక్తుఁడైన
కంసలబత్తు - నిష్కారణవైర
పాంసులఁ డైవాఁడు భ్రమితుఁడై వాఁడు
వాయందు గాన, నజ్ఞానంబు దీర్చి
యోయన, నే వాని నుద్ధరించుటకె
పన్నితి, వింత యుపాయంబు వీమ్ము
పన్నగాభరణ దివ్య స్వరూపంబు
నేవ చూపింతు పీకేల సీవంత
నా వదుమునకును సవ్యదామంబు
వదులైన దనినొక్కి పలుకు మటన్న
ముదితుఁడై వాఁడు నమోవాక మనుచు
తలవంచి, తత్పద తామరసముల
కిలజాగి, మ్రొక్కి గ్రహించె మధ్యంబు
కొలత క్రమ్మఱ క్రొత్త కుతుకంబుమేన
పులక సస్యంబులఁ బూరింప మగిడె
పండరినాథుని భవ్యరూపంబు
రెండు కన్నులను నర్తింప భక్తుండు—
మధుపస్మరార్ద్రి పద్మాన సంజాత
మధురత మానంద మాధ్వీక మత్తుఁ—
డవిరళ పులక పుష్పాచిత దేహుఁ
డవదాత లలిత హాసాత్యంత శీత

ల కపోల దీప మాలాయిత కర్ణ
వికచ కుండల ప్రతిబింబిత కాంతి—
శ్రీనికేతన భద్ర సింహాసనాయ
మాన నిటాల కమ్ర తరోర్ధ్వ పుండ్ర
ధవళిత సకల భక్తతతి చిత్తుండు—
శివకేశవాద్వైత శీలుండు, రుక్మ
కారుని దటికి కంకాళ భూషణుని
కారుణ్యమునుఁగోరు కంనలబత్తుఁ
డల్లంత దూరంబునందె వీక్షించి
యల్లన నగ్గి, దక్కొనని చిట్టమిడిచి
చిదిముడి పడుచున్న చిత్తదావలము
గడవనేరక తన కన్నులయందు
నవహాస్యభరము నాట్యములాడ పెదవి
కపటాదరంబను గరళంబు దొలుక
నెదురుగఁ జనుదెంచి యేమోయి! అంత
విధుశేఖరు వియోగ వేదన నలిగి
కాచుకొన్నాము నీ కరుణకుఁ దండ్రి!
మాదనవుల మంచి మమ్ము నీవారి
తలఁద్రోవకున్న దుస్తరభవ వార్థి
తరియింప నెయ్యది తరణిఁ విర్గుఁడు
గ్రహాయించెనే కద! కనకదామమ్ము
నహహా! దర్శనంబప్పనే మాకు
నప్పకుండిన వైష్ణవాచరణంబు
దప్పరకద! శైవ తంత్రంబు స్వీక
రింతువే కద! చంద్రభృద్గాఢ భక్తి
మంతుఁడవై వీర మాహేశ్వరులను
సేవింతువే కద! చేసిన ప్రతిన
భావింపవో! సత్యవాక్యము దప్ప

ఘోర రౌరవ బాధ గూలంగఁ దలఁతో!
యేర! పల్కవటంచు నెకసక్కెమాడ
నలఁతి నవ్వుల పెరలక్షుల కొక్క
చెలువంబు ఘటియింపఁ, జేతిలో నున్న
కనకదామము చూచి కంసలబత్తు
మనము తీవ్రాశ్చర్య మగ్నమ్ము సేసి—
పలుకు పల్కవ నిల్చి పాండురంగండె
పలికింప—నీమాడ్కి బాషించెవాఁడు
నీ వచించినదెల్ల నిజము! నా ప్రతిన
వోవదు - సత్య సమ్మోథమ్ము గాదు
పాండురంగనిఁ గొల్చు భక్తుని బ్రతుకు
చండీశ పాద కంజాత సేవనము
భవ తరణంబు తద్భక్తుల ప్రమథ
నివహంబుగాక చన్నే! మర్త్యులనగ
మాహేశ్వరులపాద మధుర తీర్థంబు
లూహాతిగ పవిత్రితో జ్జ్వలితములు
శంకర భక్తభాషణము సమ్మోహ
సంకట దావాగ్నిచయము! తదంఘ్రి
సంపర్క పుణ్యసంచయ వాంతము, ని
లింప దుష్ప్రాప్య ధూళిపాళి నైక
భవ్యతపః పరిపాకాయితంబు—
సేవ్యుఁడౌ శంకరు సేవింపఁ గలిగి
వాని చింతనయందె వర్తించుకంటె
మానవునకు నింక మహాపియమెద్ది!!
యావేశభరమున నన్నానె కాని
మీవంటి భక్తుల మృదులాంఘ్రి సేవ
పావనభూతి సంభరణంబు! దేవ
దేవ శంకరపద దీక్ష—నా పుణ్య

ఫలమదెంతటి దయాభరము నాపైని
గలవా! పల్కరు జ్ఞాపకంబెలయించి
పురికొల్పుచున్నావు! భూతేశ చరణ
పరిపూజ నాచార భద్రసంగతికి
నీవె సద్గురుఁడవై నిలచి, శాసించి
నావు, నాపాలి దివ్యావతారుఁడవు—
కంసల బత్తుని కనుగొనలకవ
తంసమైనది దృ ష్టరదహార రేఖ
గమనించినాడు భ క్తకుల మండనము
విమలదయాభర విపశజీవనుఁడు
వినయశస్తుఁడు పంచిసూత్రిపై శ్యుఁ
దనయకళాదుని యవలేపభరము—
మటివల్కెనో వీరమాహేశ్వరుండ!
హరిహరులకు భేదమజ్ఞాన కృతము
పరమేశ్వరుఁడు గొల్చు పండరీనాథు
పరమేశ్వరుని గొల్చు పండరీశుండు—
పరమపూరుషుఁడైన పాండురంగండు
పరదైవతము, శండపరశువు సతత
వ క్తులు శావి పుష్పంబుమఁబోలె—
రి క్తవాదములతో ప్రత్యే కపుష్టి —
శివమూర్తి నగుణమై వెలగినయపుడు
భవనివారకుఁడైన పండరినాథు
కలుముల చెలి చెలికాని విర్గులుని
దలఁచు నిర్గుణునిగా తాను విర్గుఁడు
పరిపూర్ణ రూపుఁడై భాసించినపుడు
పరమేశు మదిలో సుపాసించుచుండు
నిణుపురకున రూప మెన్నంగలేదు
నిణుపురు రూప సమేధితుల్నిజము

హరిహరు లిఱువురటన్నదే మిథ్య
హరియె హరుండు నా హరుఁడే హరియును
ప్రళయకాలమునందు భయదంబుగాఁగ
చెలరేగి జీవుల శిక్షించునపుడు
హరుఁడంచు, ప్రాణిసంహతుల నిర్మించు
తరుణంబునందు విధాతయటంచు
ధరణి సర్వము దయార్ద్రమనస్కుఁడగుచు
భరియించునపుడు విశ్వంభరుఁడనుచు
నానావిధంబులు నామరూపములు
గాని సర్వేశుఁడొక్కండె నిశ్చయము—
వాఁడె నా తండ్రియౌ పాండురంగండు
వాఁడె లోకమ్ముల పతితపావనుఁడు
వాఁడె ఫల్గున రథప్రాదీతపనుఁడు
వాఁడె గోపీ మానసశ్యతోహరుఁడు
వాఁడె శ్రుతిస్మృతి వనమత్తగజము
వాఁడె దీనావన వ్రత దీక్షితుండు
సహాయింపలేదు కంసల బత్తుచిత్త
మహామకుటాన్య దైవాభివర్ణనము
చాలింపవోయి! ప్రజ్ఞావాదములను
గోల! భట్టువిధాన కొలిమాలి పలికె
దేది దామంబునందిమ్మన్న భక్తి
మాధుర్య భృశకంపమానంబు - కరము
దాచి వివేకముద్రా ముద్రితములు
పూచిన చిఱునవ్వు పూతలువెలయ—
నొసగుటతోన దామోదరుమధ్య
మనదు సీచేఎన యట్టిదామంబు
వదులైన దిదెకొమ్ము పట్టితెచ్చితిని
మధువైరి మధ్య ప్రమాణమ్ము మఱల,

తొలిసారి పొరపాటు తోచినదేమొ!
చెలువమునకుఁగూడ చెలువమౌ విరలు
నాకృతి తోచినయంత చిత్తమ్ము
నాకవశమ్ముగా నాట్యముసేయు
నేనేమిసేయుదు నెంతకు దింపఁ
బూనిన నిలువదు ముగ్ధకురంగ
చపలమ్ము నా యీదోసంగు మన్నించి
యుపకృతి గావింపు మురగ భూషణుఁడు
సంతోషమొనఁ దర్శనమిచ్చునీకు
సంతాపముడుగు మేచక్కటినైన
నీసేవ నీచేతనే పొందవలయు
భాసురమూర్తియౌ పండరినాథుఁ
డనివచించిన హృదయాంతరతాప
విని గూహనైక ప్రవిష్టయత్నమ్ము—
వలన నిశ్వాస ధూమ్యాశ్యామవర్ణ
కలితమ్ము శశ్వద్వికారావ గుప్త
తర్షతదంతరోద్గారితకృతక
హర్షావదాత పర్షాంకురభరము
తిలతండులన్యాయదీప్తమ్ము పెదవి
పెలవుల నెలనవ్వుచిత్తడి గురియ—
మొలసూలుగొని, రేపుప్రొద్దున రమ్ము
చెలువుగ దీర్చియిచ్చెదనని పలుకఁ
దలవంచి భాగవతావతంసాయ!
దళితపాపాయ శీతకరకోటీర
చరణతులాకోటి సౌమ్యచిత్తాయ
పురుషోత్తమాయ నమోనమ యంచు
పుడమిపై సాష్టాంగపడి దండమెఱిగి
యడుగడుగున మాధవాను చింతనము

చెలగంగ గృహమునఁజేరెనాబచ్చ—
నలినలోచన పదాబ్జాళింద రంగ
వల్లికాయిత సర్వవాసనామయుఁడు
తల్లినవృత్తి సంధ్యాకాలపూజ
చేసె కంసలబత్తు శివునకు, సర్ప
భాసురాంగదునకు, ప్రమథనాధునకు
పాటలిత ప్రత్న పల్లవాకార
జాటజూటునకు, చంచచ్చంద్రకిరణ
పరిణాహ సంపదాపాదితాపాంగ
కరుణావివృద్ధికి కందర్పదర్ప
సాగరాచామ భీషణ కుంభసంభ
వాగాధ కందరదగ్నినేత్రాంత
రుద్యదంగా రచ్ఛటోచ్ఛలద్ధ్వాన
సద్యోవిజయమురజాయిత దిక్కు-
నకు తద్దిగానిస్వనత్రస్తకర్ణ
వికలత్రసంపత్కుద్ర వేయకోటీర
శశ్వదుద్బంధనాసక్త హస్తునకు
విశ్వేశ్వరునకును వివిధప్రకార
తోష్టూయ్యమాన క్రతుభుజా ఘమాన
పేష్టపూరునకును నిందిరారమణ
మానస వనపుల్ల మందారమూర్తి—
కావత వైరికి - నఖిలైకగతికి—
ప్రణతపాలకుఁడైన భవుమూర్తి చెన్ను
కనుల యానలు దీరగాంచెదు నపుడు
తరుణేందు కరవికస్వర జటాపాళి
కరవిరి దండల వలరించునపుడు
పరదైవతము, ఖండ పరశునామంబు
పరమకౌతుకమునఁ బరియించునపుడు—

అష్టమూర్తికి జగదవనైకరతికి
శిష్టరీతుల నమస్కృతి సల్పునపుడు
కనులనిండుగ నీరు కరములనిండ
పెనుగొన్న రోమాంచ వీరున్నివహము
గళము నిండుగదైన్య గద్గదవృత్తి
కల శరీరమునిండ కంపమ్ముపుట్టె
వీరమాహేశ్వరా చారభక్తునకు
గౌరీశ పాదపంకజ లగ్నచిత్త
పరమ పాతివ్రత్య భరితవిచార
శిరములు మొగిచి - శంకరుఁదేవి చూచి
యర్థించె భర్తృమోక్షానంద వరము
సార్థకీకృతనిజ జన్మ, తత్పత్ని—
తదనంతరమ్ము శీతల చిత్తవృత్తి
సుదతి వడ్డింపగ శూలినివేది
తంబైన యన్నంబు తనివిదీరంగ
సాంబ నామావళీ జప తత్పరతను
భుజియించి, పదునాల్గు భువనంబులందు
గజకృత్తి వాసుఁడే ఘనుఁడైనదైవ
మనువూన్కి చెల్లించు నడియాన పూని
కనకమేఖల చెక్కఁగడఁగెనా బత్తు—
పండరినాధ దివ్యరసానుభూతి
మండిత చిత్తుండు మధుర జన్ముండు
సంతత బాష్పవర్ష స్నాపితాక్షుఁ
డాంతర దుఃఖకంపాయమానతనుఁ
డపనత శీర్షుఁ డాహ్లాదవియుక్తుఁ
డపజిత గాఢ దర్పాంధ కారుండు
శాంతి స్వరూపుఁడశ్రాంత గోవింద
చింతనాఖ్యాన నిశ్రేయస పరిధి

పరమవైష్ణవుఁడైన బిడ్డ, గృహంబు
పరువడి చేరఁటో - బాలుండు లలిత
చలితముల్-ముగ్ధభావ ప్రేంఖితములు
కలమందహాస వికస్వర రూప
ములు కౌతుకాక్రాంతములు క్రముచత్రి
తల పటచ్చూర్ణకుంతల బర్హభార
మృదు వితేదన పరిక్లిన్న నిర్గమము
లధర మాణిక్యచ్ఛటాసార గుంభి
తములు - చూపులఁచల్లి తరుణారవింద
కమనీయములు పదక్రమములు ముగుద
చిఱుగజ్జియల సవ్వ చిందులు మీర
పరుగెత్తుకొని వచ్చి బాహువులెత్తి
యాకలి కన్నుల నవ్వుఁదీక్షింప—
లేక లేక తపః ఫలితము భాగ్యమ్ము
గాఁగ జన్మించిన కందువఁ జూచి
యాగ నేరక కన్నులందు ప్రేమాశ్రు
వులు దూకినవి మేనపులకలునిండి
మొలకలైనవి కరమ్ములు సారె సారె
చలియించినవి సుధాసారంబు పోలి
నిలువెల్ల నాక్రమించిన ప్రేమవృత్తి
జనకున కంత హస్తమ్ములు చాచి
తనయు గ్రహించి కుంతలములు దుడుక
కరములు జడములై కంఠమ్ము దైన్య
భరితమై నా స్వామి! పండరినాథ!
యని పల్కఁబోయి పల్కను నోరురాక
తనమది లోననే తలఁచుకొన్నాడు
పరమ ధన్యంబైన వాత్సల్య భక్తి
పరిపాక మిట్టిదెవ్వరు నేర్పువారు?—

చిఱునవ్వు తొడవు దాల్చిన మోమునందు
పరమ గంభీరతా భావంబు దోప
వినయ సౌరభభార వీక్షణ పంక్తిఁ
దననాథు పాదముద్రల నీడలొలుక
ననురాగ కలితమైనట్టి చిత్త
మునకు వశ్యత్వమ్ము ప్రోది వెట్టంగ—
తరుణ సుందరమైన తనమోవియందు
పరమ పాతివ్రత్య భంగిమలలర
ఘలు ఘల్లుమను మాదిగములు ప్రాణేశు
సలలిత నామంబు జపియించుచుండ—
చెలగుచునవ్వు మంజీరముల్దనకుఁ
గల భాగ్యమునకు వ్యాఖ్యానముల్సలుక
పుడమికి దిగిన వేల్పుల గోవువోలె
నడచుచు వచ్చు మందాకిని వోలె
తనువు దాల్చిన సతీ ధర్మంబు వోలె
వనజాక్షి—కోమటివానియిల్లాలు
నెదురేగుదెంచి ప్రాణేశ్వరు దివ్య
పదధూళి ఫాలమ్ముపై ఘటియించి
జలములఁ గడిగి తత్సలిలము శీర్ష
తలమున భక్తితత్పరతనుఁ జల్లి
కొని గంగకును కోటి గుణములు హెచ్చు
తనపతి తీర్థపాదములావమించి
మ్రొక్కి నిల్చినను, విభుండింద యనుచు
నక్కుమారుని చేతికందివ్వ – తన్ను
లను కుచంబుల పయస్స్రవణంబులుబుక
కొని వెంట నడువ, భక్తుఁడు ప్రవేశించెఁ
దనయిల్లు, హరినివేదన పూత మన్న
మును భుజించెనో లేదో పుణ్యంకరంబు

పాండు రంగని నామభజనంబు చేత
గండరించినది సకల మందిరమ్ము—
నతియును నతియు నిశ్చలమైని నిష్ఠ
పతిత పావన మైన పండరి నాథు
నామముల్ పాడుచున్నారంత పూర్వ
కామినీ కుంకుమాంకమ్మును బోలె
కమలినీ హృదయకాంక్ష దివ్యమహము
తిమిర భ్రమల్లోక దివ్యాంజనంబు
ధేనుభూసుర తపోదీక్ష ఫలంబు
భానుండు దోచె నభ్రంబునయందు—
స్నాన సంధ్యాద్యను ష్ఠానంబు దీర్చి,
మానినీమణి నమ్రమ స్తయై మ్రొక్క
పెలవుల కొనల విచ్చిన చిఱునవ్వు
మొలకల తోడుత, మురహరభ క్తి
ర క్త ని దీవించి యా పాండురంగ
హ స్త నిష్ప్నెక మోక్షనంద కాంక్ష
దపగతే తరనిందితాఖిలామండు—
క్షణాంతరిక శత్రు సంచయుఁ దతుల
నామ పారాయణానంద మగ్నుండు
భూమికిఁ దొడవైన పుణ్యపూరుషుఁడు
కడువడి నడచుచు కంపలబ త్తు
కడప ద్రొక్కినయంత, కల కల నవ్వి
ప్రత్యూషకాల నిర్వ ర్తిత భూత
పత్యుపాసన బిల్వపల్లవ స్పర్శ
పరమ పవిత్రంబు పాణితలంబు
నరమదినె త్తి యాహ్వానంబొనర్చి
జాగరారుణ కటాక్షమ్ముల యందు
పొగెడు ప్రౌఢ హాస్యమ్ముతోఁజూచి

పండరినాథ భావస్నిగ్ధభక్తి
భండార! భక్తిదర్పణభూత! నీదు
కరుణకు నవకులై కాచికొన్నాము
తరుణేందు కోటీరదర్శ నోత్సవము
ఏనాటికైన సేయింతువో! లేదో!
దీనావన వ్రతాధీనంబుగాదొ
త్వాదృశ పురుష జీవనమిదె బోయి
మాధవునకును దామంబు చెల్లించి
పాండురంగఁడు తాను వరదైవమేని
చండీశుమూర్తి దర్శన మిప్పుమటంచు
పలుకుమటన్న నా పలుకులయందుఁ
జిలికిన విషము చూచియు రంగనాథు
వచనంబులోని భావంబు నూహించి
యచలుఁడై లేతనవ్వధరంబునందు
దొలుకాడ - నా కళాదుండిచ్చినట్టి
మొలిమాల గ్రహియించి పుష్కరంబుఁకు
ననుగులా కరముల నంజలిగూర్చి
ఘనకేశ చరణసంగత పావనాయ
ప్రమథస్వరూపాయ, భక్తిప్రదాయ
సమధిక జన్మనే శాంతిప్రదాయ
పురుషాయ తుభ్యం నమోనమ యంచు
పరమవినీతుఁడై పలికి విర్గలుని
దతిఁజేరి పెదవుల దొరకొనసూర్పు
విరిదమ్మికన్నుల నెఱసిన నీటఁ
బదములు గడిగి భువన మాతయైన
ధుసూదనుని మనోమందిరమైన
అ రుక్మిణీపతి కంజలివట్టి——
యించు కరముల శ్యామసుందరుని

దరిఁజేరి మొలనూలు దరియింపఁజేయ
నరుదారగా నొక్క యంగుళమంత
బిగువైన వీక్షించి భీతుఁడై మఱల
నగధారి వాత వచనంబులు దలఁచి
ఫలియింపనేరక భావంబునందె
బలిసిన తన ద్రొక్కుబడి నూహసేఁ—
యురియాడ మానస మెక్కింత తడవు
కర చరణంబులు గదలింపకుండి
వలవలనైనట్టి వదనంబునూర్పు
తలకొని వాడిన తరుణాధరంబు
గలిగి జాల్గట్టు వఱంపద బాష్ప
కలితార్ద్రములు కటాక్షములతోఁ బాండు
రంగని వీక్షించి, రాజీవనేత్రి
మంగళమయి దయామధురిమసీమ
సకలైక జనని వైష్ణవి యోగమాయ
యకలుష బ్రహ్మ విద్యామంత్రమూర్తి
నల రుక్మిణీపతి నార్తుఁడై చూచి
గళము చలింపంగ నిలువెల్ల వణక
తరుణ రాజీవ సుందరములు దుఃఖ
పరితప్త భక్త జీవాతువుల్ మోక్ష
సేవధు లార్తుల చిత్తముల్ సొగియు
తావులు లలిత పాదంబులు సోగి
లించి యన్యజ్ఞానమేది శోకించెఁ
బంచ భూతమ్ములు ప్రతినాద మీన
తల్లి! నీకైనను దయ గల్గలేదా!
ముల్లోకముల నేలు మురసూదనుండు
కరుణ దప్పెనదేమి కారణంబనా
సరళభావమున విచారింపవమ్మ!

నీదయ లేకున్న నీరజనేత్రు
సాధింపవచ్చునే! జనని! భావత్క-
కరుణా కటాక్ష, కింకరుఁడు విష్ణుండు
పరదేవతవు - నిన్ను భావించుటందె
పరవశమ్మయ్యె దివ్యత్రయీమూర్తి
హరవిరించాదుల కందనియట్టి
భవదీయమహిమ వైభవము రాగాంధు
లవివేకు లర్హులే యభినుతి సేయ
జనకుని హృదయమీ షత్కఠినంబు
జనని చిత్తమ్ము పుష్పసమాన మనుచు
జగములో నడుగురి సంభాషణములు
నగుబాటొనర్తువే! నాయెడ నేఁడు—
ధరణికు పుత్రకు వరయంగవచ్చు
ధరణికుమాతయెం దరయవలేదు—
నాదోష మేమని నాయందు నేఁడు
ఖేదంబు గల్గె సంవిన్మయీ! పాప
మలినచిత్తులకు దుర్మానబద్ధులకు
కొలఁదులే యఘములు! కోట్యర్బుదములు
నిక్కంపు దయ మాకు దిక్కుగాకున్న
నెక్కడఁ బోయెదమే! జగద్ధాత్రి!
యని యేడ్చి తనుదానె యాత్మ శాంతించి
మనము గూడగఁదెచ్చి మాధవుఁజూచి
దీన దీనము కృపాధిగత సంతోష
భావమ్ము, విస్మయభావ చుంబితమై
పెదవుల యంచులు విరుచుక పోవ
నదవదయగు వెఱ్ఱిహాసంబు చేసి
తనలోపమే యున్నదనుకొని మణుల
వనజాక్షు కటి సూత్రపట్టి గ్రహించి

యలస నేత్రములతో — నధిగతాయాస
మలిన ముఖమ్ముతో మాధవ విరహ
చింతాపరాధీన చిత్తమ్ముతో - ని
రంతర ప్రకట తీవ్రతర నిశ్వాస
శబలితాధరముతో స్వప్నమ్ము వోలె
నిబిడ నిదాఘ సన్నిపాత మధ్యాహ్న
శీతశీకము మందవాతమ్ము పోల్కి
నేతెంచె భక్తుని యింటి చక్కటికి —
పరమభక్తుని దీన వదనంబుపైని
గిరికొన్న శోక పంకిలత - కాదు
మొకమున నవ్వుగా మొనసి బింబించె
నౌకరి యేడుపు మఱియొక్కరి నవ్వు
చిత్రముల్ మానవ చిత్తప్రకృతులు!
నేత్రాంచలంబుల నిండిన కపట
వృత్తి, కోమటి మది వికలంబుసేయ
భక్తు బొమ్మలువంచి పల్కెడులోనె
కనుల నీరూరగఁ గరములు దాచి
కనకదామముఁ జూపఁ గంపలవాని
యానందమొక నిమిషార్ధంబులోనె
మ్లానమై నిట్టూరుపై నిలచినది,
వెక్కిరింపగఁ బోయి వెలికిలఁబడ్డ
చక్కటియై మనస్సద్మంబునందు
బరువడి తనతోకపై నిలుచుండి
పరవళ్ళుద్రొక్క దుర్వార మాత్సర్య,
మారయు కన్నులయందున తెల్వి
యారగాఁ జూచని యట్టులు చూచి
కళలుడి పోయి శుష్కంబైన మొగము
పలవలనై యార బయలుమఁ బోలి—

పొడమి లేనట్లున్న పొడినవ్వు నవ్వి
కడివోయినట్టి వాక్యమ్ములతోడ
జరిగినదేమన్న, స్వర్ణదామంబు
ఖరకరనేత్రుని కటిబంధమునకు
నొక్క యంగుళమంతి నిక్కంబుగాను
తక్కువైన యది సూత్రంబిదె కొమ్ము
కొలచి తెచ్చితినన్న కోపంబు పెదవి
సెలవులనే యాఁ చేతిని దాచి
పన్నగాభరణునిపై దైవమొక్క
టున్నదో! లేకున్నదో! నిర్ధరింప
వలెనను నదియాప పండరినాథు
తలఁచిన పూనిక తన హృదయంబు
తరుమంగ గాంగేయదామంబు గొనుచు
మఱునాడు రమ్మని నెఱినెచ్చరించి
హరశుభాకార నిధ్యాన పీయూష
పరిణతచిత్తుఁడు, బత్తుఁడేకాగ్ర
తనుఁబూని కాంచనదామంబు చెక్కి
వనిఁబూని మరుసటి వాసరంబననుఁ
జనుదెంచినట్టి యా పరజనేత్ర
ప్రణుతి శీలునకు నప్పవముపేయంగ
నాతండు గొనిపోయి యఖిలైకగతికి
ప్రీతితోడుత సమర్పించిన మఱల
ద్వ్యంగుళీ మానంబు వదులైన నెగులు
పొంగగనేడ్చి - యేమో విచిత్రంబు
జరిగెడునంచు నిశ్చయముగాఁదెలిఁ
తిరిగి కంసాలి దగ్గరి ప్రశ్రయమున
వినమితుఁడై యెల్ల వృత్తముసెప్పి
కనుదోయి భాష్పసంకలితముగాఁగ

కరములు ముకుళించి కంజాక్షభక్త
వరుఁడు, ముగ్ధమ్ముగాఁ బ్రార్థనసేసె.—
పరమేశ్వరైక జీవన! యెంతచక్క-
పఱచిన మొలనూలు - పంకజాక్షునకు
పరివోవదేమి యాశ్చర్యమో! వాని
పరమ పవిత్ర రూపమ్ము నాకంటఁ
బడిన తక్షణమ నాయెద విస్మరించి
బదులనై పోదును, బుద్ధివశంబు
గాదు నాకిచ్చెడు కటిబంధమాన
మాదరణీయమైనదియొ! కాదేమొ? 65
వివరింపలేను, నీవే యొక్కపారి
భువనపాలకు పుణ్యమూర్తి వీక్షించి
వచ్చిన, నీచిక్కు వదలునో కాదొ!
మచ్చిత్తతాపంబు మాసునో లేదొ!
దయసేయవన్న! భక్తకులకోటీర!
నయహితాచార! దీనత్రాణవివశ
ములు యథార్థంబు! మీటోంట్ల హృత్పద్మ
ములు భవదుపకృతిమొనపఁ భావించి
భావత్కచరణ రజంబుగాఁబుట్టి
సేవింతువిను, పూజసేయు పుష్పంబు 70
గావిలఁబుట్టి నిష్కలుష వాసనల
వేమపచరియింతుఁ - జేతు వీజన్మ
మందె త్వచ్చరణ దాస్యంబు రమ్మన్న!
డెందంబు కలుచఁ డింద్రింపంగ శిరము
వందు వజ్రాఘాతమైనట్లు మిడిఁ
తుందుడుకున శోకత్రాక్కిన త్రాచు
నాకృతి చిరచిరలాడుచు, నిన్ను
దాకిన కోతివిధమ్మున నెగిరి

కనుల రుణమ్మునఁ గ్రక్కవీక్షించి
తనువు కంపింపంగ దంతముల్గొఱికి
కటకటమ్మంత నుత్కటముగ వణక
నిటల దేశమ్మునవెఱయఁ జెమ్మటలు—
పదతలంబున బిట్టు వసుధ ధట్టించి
యదయుఁడై పలికె నా హరభక్తుఁడపుడు
ఛీఛీ, యెంతటి భక్తుండవోయి
తెలిసెలెమ్మింక, నీ తెక్కలితనము
లావలించిన ప్రేవులన్ని యెంచెదవు
భావంబె యొకతీరు పలుకొక్కతీరు
నంగిటబెల్లంబు నాత్మలో విషము
దొంగ! నావ్రతమును దోచవచ్చితివి—
కులశీలుఁడై వచ్చి గోష్ఠివై కూడ
చిలువవై - వడినన్ను చెఱుపనెంచితివా!
చాలుచాలింక లజ్జావంద్య వృత్తి
కూళ! నిగ్గనుఁగొన్న ఘోరపాపంబు—
వీరశైవాచారవిధి దీక్షితుండు
తారకా కమనసుందర భిన్నదర్శ
నైనంబు ధరియింపుమని యెంచినావొ?
దీనునివలె తరి తీపులుపల్కి
యెంతకు దిగితివోయీ! మొనగాడ!
వంతుకు వచ్చితివా! మెచ్చవచ్చు
కదలరా! యింక నాగడవ ద్రొక్కకుము
విధుతలఁ గూర్చిన విశ్వేశు భక్తి
వరునితో తగునని పరిహాసమాడఁ
దరమౌనె! నీకు వృధా ప్రయత్నుండ
యనుచు, గద్దించి బొమ్మనుచునుఁ దరుమఁ
దనయభాగ్యమునకుఁ దామదిఁగనలి

కాళ్ళీడ్చు కొంచు రంగని గుడిఁజేరి
తల్లీన వృత్తి పాదంబులు పెనిచి
పడియుండె, భక్తుని భావంబుదెలిసి
కడతేర్చు ప్రభువు - రంగఁడు దక్కయున్నె!!
ఖరకరుండంతట గగనమధ్యమున
ఖరకరంబులు విచ్చి కనకనవెలిఁగె,
పండరినాథ దేవస్థాన శృంగ
మండితమ్ములు, హేమమయములు కలశ
ములు సూర్యకరజాలములఁదోగి క్రొత్త
కళల గన్నవి దిదృక్షాసక్త భక్త
జనముల సందడి శాంతించుకొనె
కనక ఘంటల కలకల నినాదములు
నిలచిన నర్చక నికరంబు సుంత
యలత గూరిన క్రాంతి నందంగఁగోరె
దిక్కుమిపీ మణుల్గ్గురుమనఁగ
చక్కగ మధ్యాహ్న శంఖంబుమ్రోపె,
కనులలో బాష్పముల్ కాలువగట్ట
మనమున దుఃఖమువ్యక్తమై రేగఁ
దనమ్రొక్కుబడి వితథంబయ్యెననుచుఁ
బనవియేడ్చుచెగాని భావంబునందుఁ
దలఁపడతండు మధ్యాహ్నమయ్యెనని
తలపఁడు తనకూన తరళితాపాంగ
ములతోడ నెదురు తెన్నులు సూచుననుచు
తలఁపడు దుఃఖపేతము ద్రొక్కుచున్న
మనముతోఁ బావిత్ర్య మధురిమపీమ
తన బాహ్యప్రాణంబు తరుణి! స్వకీయ
భక్తశేషోత్సుకబుద్ధియై పోద
రిక్తదృష్టులను, నిరీక్షించుననుచు,

నెంతభావోద్రేక మెంతటితాల్మి
యెంతటి సన్నిష్ఠ, యెవ్వరికంటె
కడిది భక్తుండు, జగంబులయందుఁ,
బడఁతి దైవంబైన భర్తరాకున్న
కడునొచ్చి జాగేల గల్గెనోయనుచు
నొడలెల్లనుద్వేగ ముప్పతిల్లంగఁ—
దలఁచవందు రనది తనయునిఁ, దండ్రి
తలఁచి యేడ్చెడువాని తతబాష్పపూర
లలితనేత్రుని, ధరాలుఠిత శరీరు
కలిత ధూళీపాళి కబళితాలకుని
యూరార్పవెరవేది యువిద వితంబ
భారకాంచీ కలక్వణనమ్ము చెలఁగ
నలసాలసములు రమ్యమ్ములైన
లలితముల్ పాదముద్రలు నంచలముల
యందె యడంగు ప్రేమామృతసార
తుందిలములు హవిర్ధూమ పవిత్ర
ములు, మేచక కటాక్షములు నిత్యతృప్తి
దులకించు చిఱునవ్వు దోఁపంగవచ్చ
లక్షించె నాత్మవల్లభు భక్తిమయుని—
లక్షించి బాష్పమాలా పరిక్లిన్న
గళ భర్తృభావ విఘ్నవిశంకి చిత్త—
వలుకనేరక బొమ్మవగిది నిల్చుండె
జనకుని గన్నంతతనయుండు కనుల
బెనగొనునాపలై, ప్రీతి హస్తములు
దాచి యేడ్చిన వరంధాముని వరము
పూచిన తొడపైన పుత్రుని, హృదయ
మున కత్తుకొని, చిన్నిముంగురుల్దవి
వనజనాభునివైపుఁ బుంగందువైపుఁ

బలుమారు చూచి తీవ్రంబైన దుఃఖ
జలధి కట్టలు దూఁ సంభ్రమింపంగఁ
గావంగలేక గద్గద కంఠుఁడగుచు
భావంబు వివరించి పలుకంగలేక
నిలుపె బాష్పములుగా నిలచినవాని
తలము గావట్టి చిత్తక్లేశమునకు
లోఁగి యంగమ్ములు లోలముల్గాఁగఁ
దూగెడు వాని నిర్ధూత కల్మషునిఁ
బతిఁజూచి, ధీరతాస్పద చిత్తవృత్తి
యతివ, కన్నులనె బాష్పంబువులప్ప
శించి, శిరంబు వంకించి యోచించి
కించిద్విలాస వక్రీకృతమైన
వదనంబులో, లేత పరియాచకంబు
గదియంగఁ బలికె నెక్కడి చేతలివ్వి
మధుసూదనునకు మీ మధ్య నిదేన
యొదిగిన చెలిమి! సర్వోత్తమచిత్త
గతినింతయనదుగా గ్రహియించినారో!
యతనికి భక్తుని యాపదఁబాపు
నంతకుఁ, గన్నుల కంటునే నిద్ర!
సుంత! వాఁడే దీర్పఁజూచును మ్రొక్కు-
బడి! మనకేటికీవంత! మానవున
కొదఁగూడునెల్ల దైవోపాత్తమగుచుఁ
బోయినఁ బోవును పురుషుఁడు రెంటఁ
బాయంగవలయు దౌర్బల్యమ్మునందు
రందు వోవుదము బిడ్డండు రోషల్లై
పాండురంగఁడు మనభక్తి వాగురము
నందుండి యొరీతి యవతలఁ బడునో!
కందముగా కని, కంజాయతాక్షి

ముఎముఎ నగవులు మొగమున నునికి
నఎలేని నాథు వక్షమ్మునఁ జెంది
యమృత సేచనము సేయఁగ లేవనెత్తి
కొమరుని గ్రహియించి కుటిలకటాక్ష
చారు పాతంబుల శ్యామసుందరుని
పేరెదఁ గ్రుచ్చి—యాప్నతములు వాక్య
భంగుల భర్తృ భావము పల్లవింప
నింగిత మెఱఁగి భాషించుచు గృహము
చేరఁ- దోడుత నస్త శిఖరంబు పేరె
నీరేజ మిత్త్రుండు నెగడెను మింట
నంజకెంజాయలు చండికారమణ
మంజుల తాండవ మహావిసృమరము
శైవ కటాక్ష విన్యసములోప్లి—
కాననై నది చంద్రకళ తూర్పునందు
భయద భూతేశ్వర పాదవిక్షేప
రయగళితమ్ము సూర్ధ్వప్రేంఖమాణ—
మర్ధదృశ్యము - జిల్గుటందియఁ బోలి
స్వర్ధుని దరగళ శ్యామలదీప్త
పుంజముల్ దిశలలోఁ బొలయనవనఁగఁ
బుంజుకొన్నవి - లేతమొలక చీకటులు
గజవైరి కనకశృంఖలకాంతి దిక్కు-
లఁజెదిరి వచ్చియల్లనఁ జేరికొనఁగ
వెలిఁగెనో యనదీప కళికలు చెలఁగె
నలపై ధమావకాంతులు వరవర్ణి
నీకందనములు - నిలయంబులందు
ప్రాకట భక్తి సంభ్రమ పుల్లచిత్తఁ
దవదాత భస్మ కాంత్యాలింగి తాంగుఁ
దవగత శైవసిద్ధాంత రహస్యఁ

దపగతేతర దర్శనాకాంక్షి - శైవ
జపతంత్ర నిష్ణాత, చండీశభక్త
మహేశ్వరార్చా సమధిగతమహిమఁ
దేహ వివర్జితు డింద్రియజేత
యలికనేత్రునకు సాయంకాలపూజ
సలిపి తద్దర్శ నాశాపముచ్ఛ్వాస
ములు రెండు కన్నుల వెలలి బాష్పములు
తలముగా కెగఁదట్టి తనువెల్లఁదడుపఁ—
గరములు చేర్చి వికస్వర పులక
భరితమ్ము వార్షకాభ్ర పరాహతమ్ము
హరిత సుందరమైన యవనీ తలమ్ము
సరియగు - దేహమీషత్కంపితముగ—
నెఱఁగు వణంకగ నెదచలింపంగ
పలుకు రావడగ నీవగిది పచించె
జయతాండవోద్దండ జయధృతరుండ!
జయమహాకాల! భీషణరమ్యలీల!
జయనిటాలాక్ష! పంకాంత దక్ష!
జయపార్వతీనాథ! సకలైకనేత!
త్వజ్జటాజూట పర్వతము మాధుర్య
సజ్జిత చంద్రభాస్వత్కైశ్యభూష!
భవదీయ చారుచాపల వామభాగ
మవనమితాన్యరసాస్వాద మధురి
మమ్మ! సురాసుర మంగళ ఫలము
కమ్మని కడగంటఁ గ్రాలెడు చూపు
పులకాచిత స్తన కలశ సంరంభ
మిళనస్పృహానమున్మేషసంవలన
పరము దక్షిణ తనూభాగంబు, హాస
గరిమ దయారస కల్లోల సాంద్ర

మనవరతమ్ము తీయని కలలందు
కనుఎంచు గాత, నా కన్నులయందె
నిజముగావుత మల్ల పీడఁ వోలి
ప్రళయకాలమున సర్వము గ్రసియించి
యేకుఁడై యుండి యనేక భావంబుఁ
జేకొనునట్టు నీ చిత్తమ్మునుండి
వెలిగె నీసర్వంబు విష్ణుండు విధుఁడు—
ఘలుఘల్లుమని పాదకటకముల్ మ్రోయఁ
బలికె వేదమ్ములు బహుళ శాస్త్రములు
ఫలియించె సర్వదేవతల నోములును
నీకన్నపురు మహాత్మ్యాకల్ప మూర్తి
నీకన్న కారుణ్య నిచితనీరదము
నీకన్న దుష్ట సన్నిపాత మృత్యువును
నీకన్న గతియెందు నిక్కంబు లేదు
నీకన్న కానుపు నిబిడశోకంబు
బోకార్చి, కన్నులముందు నిల్పుండి
పలికింపవేమిరా! పార్వతీరమణ!
చిలికింపరానవ్వు చిఱుత వెన్నెలలు
ఎంతవి నిన్నుఁ బ్రార్థింతురా! తండ్రి
యెంతని తలపోఁప యేడ్తురా! జియ్య!
యీ వియోగంబు సహింపగాలేను
దావాగ్ని కన్నసుదృఢము నీ వొక్క-
వరి నన్నుఁజూచి ప్రపంచమ్మునందె
పురుగుగాఁ బుట్టింపుము కలం లేదు
కాని నీ యమృత వీక్షణములేకున్న
నీ నవ ఖండ ధాత్రీశ్వర పదవి
యచ్చినలేదు నా కావంత సుఖము
దప్పరగాదు! సత్యంబు నీతోడు

నీవు వచ్చెదునని యలిచినానోయి!
నీ వపుర్వీక్షకై నిత్యుపాసమున
కనలుచున్ననీ కనులు, నీతోడఁ
దనలోని కోటిచింతలు చెప్పుకొనగఁ
దహదహలాడుఁ జిత్తమ్ము! త్వత్పాద
గ్రహణంబునకు నాదు కరములుమిడుకు
నెన్నడు నీవు వీక్షింతువో! కాని
పన్నగాస్యంబు, నీ చరణ నీరేజ
ధూళికై వగఁగొన్నదో! లింగమూర్తి
చాలుమేలము మనఁజాలవో స్వామి!
యని పల్కి తన వదనాంచలమ్మువనుఁ
గనులొత్తుకొని నీలకంధరభక్తి
భరభుగ్న చిత్త తత్పరితృప్త ప్రకాశ
పరిణాహతారకా పరితఃప్రపూర్ణ
నయనావకాశ! వినయనయదీప్త
మయ! తవభాగ్యంబు మాఱఁజూచి
సుదతి! గంగాంబు సంశోభితజూటు
నెదలోన నిల్పి పూజించితే యనినఁ
జిఱునవ్వు మొగముపై చిత్తడి గురియఁ
బరిపూర్ణరేఖ నీశ్వరుఁడు మద్భావ
సదనంబు మగఁడుగా - సాక్షాత్కరించి
ముదముతో నేనిచ్చు పూజలనంది
కొనుచున్న వాఁడింక కొదువనాకేమి?
యనె! నాపె పతిభక్తియది యద్దిదానా!!
హర నివేదితమైన యన్నంబు గుడిచి
వరువుపై తన మేను వ్రాల్చినయంత
పంచాక్షరీజప ప్రణవ చిత్తమ్ము
వంచించి నిద్దురవట్టె నానాడు

కలయది కలలోన కాలగళుండు
తలవని తలఁపుగా దర్శనంబిచ్చి
యోయి! మద్భక్తి భావోద్రిక్త హృదయ!
నీయుపాసనము సన్నిహితఫలమ్ము
పండరినాథుని భవ్యరూపమ్ము
పండించు నీ కోర్కె వాఁడుగా నేను
నేనుగా వాఁడును నిఖిల లోకములు
పూని రక్షింతుము ముంతుము సుమ్ము
తరలు ముగుడికిఁ బ్రాంతఃకాలమందు
పరమ భక్తుండైన బచ్చుని గుఱిచి
పరుషమ్ములాడితి! ప్రమథులకన్న
పరతత్త్వమెఱిఁగిన బసవనికన్న
నగరాజ సుతకన్న నా కన్నవాఁడు
జగదభివంద్యుండు—చక్రి పూజకుల
నిటు నటుఁ బలుకఁ జన్నె ! యంచుఁ బలికి
నటులైన, నల్లన నజులు విప్పి
వివిధ భావమ్ము లుద్వేగమ్ములగుచుఁ
గవగూడి పెనగ వికారంబు పెంది
యోచించి యోచించి యోరిమికంది
వాచాతిగంబైన భవమూర్తి చెన్ను
తలపోసి తలపోసి తద్దయునలరి
పలికిన పలుకుల భావంబు దలఁచి
కలదని లేదని కడఁగి శంకించి
కలయని నిజమని కళవళమంది
జవరాల మేల్కొల్పి స్వప్న వృత్తంబు
వివరింపనెమ్మోము విరిపెనామెకును—
కనిపించినాడట! ఫణిభూషణుండు
మనపూజ నేటికి మదికెక్కె నేమొ

పాండురంగని కొక్కవరి సేవదీర్చి
రండు చూతము నిశారమణ కోటీర
నానతి గద! యన్న నర్ధోక్తులందె
ప్రాణేశు కుడికంటఁ బరిఢవిల్లినది
లలిత కిసాల కల్పంబైన జొత్తు,
పులకరించినది సంపూర్ణశరీర
మలివేణికతని భయంబుచేనానా॥
మలయమరుత సంగమమునవోశాక
విరిసెను చీకటుల్ విరియఁగలేదు
పరిపూర్ణములుగ దిగ్భాగంబులందు
కంసలవాని హృత్కంజాతమందు
సంశమపాస్తంబు సంశావపాస్త
మైనట్టి యజ్ఞానమట్లు, చంద్రుడు
దీనుఁడై వాడు సతీనాథుబోధ
గూడ కంసాలి చేకొనఁదేమొయంచు
పీఠంబులను మెడల్నిక్కించి కూసె
పులుగుల దళము లభూతపూర్వంబు
నలరింపనొక్క బ్రహ్మానంద భరము
చరణాయుధమ్ములు చైర్చి నాదముల
సరమోత్కతో బరాబరులు పేసనవి
విశ్వరక్షకుడైన విఠలేశునకు,
శశ్వత్ప్రమోద బాష్పవ్యాప్తమైన
హారి గద్గద మంద్రధీరమ్మునైన
యూరుజభక్తులోకోత్తర పాండు
రంగ గీత స్తుతి, ప్రత్యూషపవన
సంగ దీర్ఘ కృత సంచారమగుచు
నెఱిసెల్లవారల నిదురవేసనది,
పరమదైవంబైన పండరి నాథు

గుడిగోపురంబులఁ గొమరారుచున్న
పడగల కమరిన పంఁడిమెఱుంగు
చిఱుగంట లల్లన చెలఁగి నవ్వినవి—
కరుణా నిబద్ధ శంకరంవాత వచన
పరిబాధ్యమాన హృత్పద్ముండు, గూఢ
తరదుర్మదుఁడు శోక దళితుఁ డాబత్తు
తలరి కింకర్తవ్యతా మూఢుఁ డగుచు
మలవారుఁ డై పట్టి మల్లికార్జునిఁ
బూజించి తత్పాదముల నీరుగ్రోలి
యోజననేకథా యోజించికొనుచు
తడఁబడు పాదముద్రలతోడ గర్వ
ముడివోవుదాన దైన్యోద్విగ్నమైన
మనముతో వరచచ్చి మ్లాన బాష్పములు
కొనగోట మీటుచుఁ గోమటియింట
నడుగుపెట్టినయంత నాతండు లేచి
యడుగుల కెఱగి సాష్టాంగమ్ముగాఁగ
యెంత యదృష్టమో! యీ నాడు హరుఁడ
నంతాన తనగృహమ్ముకే వచ్చి
దరిసెన మొసఁగెఁ, దథ్యముగ నాభవము
తరియించె నంచు పాదమ్ములు గడిగి
జలములు గ్రహియించి సతియునుఁదాను
కులవర్ధనుండగు కొమరుతో జోత
వెట్టించి మొగమెల్ల వినయంబుదొలఁక
కట్టెదుటను నిల్చి కరములు మొగిచి
యానతియేమన్న! నా విర్ధలేశు
కానింపుము నేనె గ్రహియింతుఁగొలత
మొలనూలుకని' వ్యథాముషితుఁడై పలుకఁ—
బలుకును దానిలో భావంబుగూడ

తెలిసి, తెలియనట్లు తిన్నగా నవ్వి
కలవికస్వరములు కడగంటిచూపు
కోపులు పరిఁజట్టు కొనునట్లు దారిఁ
జూపిన శైవుండు శూన్యమనస్కుఁ
డై వెనువెంటనే యభిగమియించెఁ——
దీపెలు గొనుచున్న దృక్కులు నిటల
పరిరంస్వమాణముల్ పల్లవసామ్య
ఫరితోష్ఠ రుక్పరిష్వక్తముల్ చూర్ణ
కుంతలమ్ములు మీరకోమటి బిడ్డఁ
దంతఁ జంపకదామ హస్తముల్సాచి
తరుణ మనోహరి చరణనీరేజ
ఏరటాయితమ్ములు పాదాంగదములు
స్వనియింప వెనువెంటఁబడిన నిల్లాలు
తన పసిబిడ్డ రోదనమును హృదయ
కుతుకంబు గెడఁగు డికొనుచుఁ ప్రేరేప
పతివెంటనే పీడవలె వడచినది
యూరి వారెల్లరు నబ్బురపోయి
చేరి యీ వార్తయే చెప్పుకొన్నారు
వరసిజనేత్రి, కంసలవాని భార్య
తరుణార్క నేత్రుని దరిసించువేడ్క
కలసికొన్నది ప్రాణకాంతుని తోడ
వలమానవైక భావక్రాంతుఁడైన
వీరశైవుఁడు కనులిప్పనేలేదు
హార్యక్షరమ్ము పంచాక్షరీజపము
విడువనేలేదు నావెలఁది ప్రాణేశు
నడుగుల మఱచిన యదియునులేదు
రంగనిధ్యాన సారథు మత్తుఁడతఁడు
త్వగత్పతంగాయిత మదనకాయ

సారఙ్గ విషమాక్ష చటచటద్వ్యాఘ్ర
పూర, రుద్రధ్యాన భూషితుండితఁడు
విశదభస్మ ప్రభావేష్టితుఁడతఁడు
కృశతను పుండ్రాంక కీర్ణుండితండు
తులసికాదామ గంధిల కంఠుఁడతఁడు
లలిత రుద్రాక్షమాలా రమ్యుఁడితఁడు
హరిహరాభిన్నత్వమ మరివయల్లె
హరిహర భక్తులకైక్య మబ్బినది
వీక్షింపరో! మరుద్వీధులనుండి
యక్షుల మోదబాష్పాళితో సురలు!
వారేమి? రంగఁడే పరవశుఁడగుచు
కారుణ్యమునుకోటి కన్నుల తోడఁ
గురియించినాడు దిక్కోమలుల్ కమల
విరియించి చూచిరి వింతదృశ్యమ్ము —
కిరణ దళమ్ములు క్రిక్కిరియించి
కరమర్థిఁ దనలోనె కలకల విరిసి
తరుణత్రయీమూర్తి తానె కెందమ్మి
విరియయి, పూజింపవేచియున్నాడు —
తలల వలార్చి ముద్రతి వనస్పతులు
చిలికించినవి రస చిక్కణ మధువు
లానంద వికసితమైనట్టి వేళ
నానంద నందను నాలయమందు
కనక ఘంటికలు మంగళము పాడినవి
మనములు సమ్మోద మధురముల్గాఁగ
దరిసినారిర్వురు తటిదంబరుగుడి
పరమేశ్వరై కాంతభక్తునిఁ జూచి
నవ్వుకొన్నాఁడు లోవనె విఠ్ఠలుండు
నవ్వులే పువ్వులైనవి, విగ్రహమున

పండరినాథుని భద్రరూపంబు
దండఁ జేరిన యంతతనువు విస్తృతము
బచ్చిన కీకావ భక్తుని మేన
చిచ్చునాల్కలు దాచి చెరలాడినదియు
శ్రీ మనోహరు భక్తు చిత్తమ్మునందు
కామధేనువు పాలుకరుడు గట్టినవి
పచ్చవిల్తునిదాయ భక్తునెడంద
వచ్చినెత్తురు లొల్కి పాయవిచ్చినవి
నందనందన భావనాబద్ధమతిని
నందనారామంబు నివ్వెపోయినది
భోగిభూషణ పాదపూజకు హృదిని
నాగులు తలలెత్తి నాట్యమాడినవి—
కోమటి కన్నుల క్రోవుల నిండ
నామోద బాష్పంబు లావర్షించినవి
కంపాలి మీలితాక్షమ్ములనుండి
స్రంసమానమ్ము ఎచ్చొత్తావణలము
కమలాక్షభక్తశేఖరుఁ దూరణానకు
ప్రమదమ్ముతో మేను పరవశించినది
గారీధవార్చనై కరతికి కోక
భారంబుచే మేను పల్లటిల్లినది,
వలపుచే విర్దలు పరమభక్తునకు
పులకలు నిలువెల్ల పూచి పొంగినవి
కలితకుగ్ఫురితాప ఘనకళాదునకు
పులకలు కంటకంబులుగ నిల్చినవి
కంఠమ్ము మోద విక్లబము కోమటికి,
కంఠమ్ముదైన విక్లబము భక్తునకు,
కలితోష్ఠులిఖవురు బారుకపోల
తల్రప్రసవశ్వేదతతి రూషితులను

నిశ్వాస మాలికా నిభృతులిర్వురును
నశ్వర భవవాసనావి యుక్తులును
పరమ భక్త్యుద్రేకభరితులిర్వురును
పరమాత్మ వీక్షణ పరమానసులును
గమనించె గోమటి కన్నులు విచ్చి
కమలనాభుని దివ్యరమణీయ మూర్తి
దోచినధనములు దొరికినయట్లు
వాచాతిగము పై భవము దక్కినట్లు
తన భాగ్యమెల్ల ముందఱ నిల్చినట్లు
తన కలలెల్ల తథ్యములైన యట్లు
కటితట విన్యస్త కరములతోడ
విటుకపై నిలుచున్న యిందిరా రమణు
చరణముల్ గమిచి విస్రబ్ధగాత్రముల
ధరనొరగిన తన ధవుని వీక్షించి
కనులలో, గన్నీరు గ్రక్కుచు జాయ
తనయుని డించి యాతప్తచిత్తమున
నలరుక్మిణీ వ్రతి యడుగులదోయి
చిలికించినది శోకచిక్కణాశ్రువులు
బాలుండు ముగ్ధభావంబుతో నింద్ర
నీలకటాక్షముల్ నించినవాడు
లాలితా కారుడౌ లక్ష్మీశుమేన,
ప్రాలేయ కన్యకాప్రాణేశచరణ
పరిపూజనైక జీవనుడైన బత్తు
తెరువడు కనులు హృద్దేశంబునందు
పెనగొని యున్నవి వివిధభావములు
వనితా శిరోమణి వానియిల్లాలు
సేవించుచున్నది శ్రీ నికేతునుని
భావభవాంతకు భవ్యరూపమ్ము

చిన్నెలేమైనఁ దోచిన వేమొ! యాపె
కెన్నజ్ఞానములకేమి! యీ విభేదములు?
అబ్బురమోయినా రర్చకులెల్ల
గిబ్బ తత్తడి బత్తు కృపణదీక్షలకు
పది నడివేళ, దేవాలయమందు
గదిఁకొన్నది శాంతి ఘంటికాధ్వనులు
నిలచెను భక్తులు నిలయాభి ముఖ్య
చలితులు కతిపయ జనము లాశ్చర్య
కలితులందే దిదృక్షా కౌతుకమున
నిలచిరి, వారిలోపల నొక్కఁడేని
విగత సంస్కారుండు వెదకిన లేఁడు,
భగవతనైక కాంక్షలులితుండు
పరమార్థ తత్వ దివ్యస్వరూపంబు
పరమభక్తుఁడు కొంతవడికినిఁ దెలిసి
కనులు విప్పని వాని కఠిన పాషాణ
మునుఁబోలు కంసాలి మొనసి వీక్షించి
కరుణాశ్రువులు జడికట్టి! నో యన్న!
యరయని దేమి? దివ్యానంద భూమ
మైన రంగని చెలువదెకటీరంబు
మానుగాఁగొనుము ప్రమాణమంచనినఁ
గరము దావగఁ బోయి కనులిప్లైయున్న
పరవశత్వమునఁ జాపల్యమ్ముగలిఁగి
తిరతునో యనెడు సందియమున మునిఁగి
పరమశైవుండు సంవ్యానమ్ము తోడఁ
గములు గట్టికొని, దగ్గరి కటీరంబు
మునిశ్రేష్ఠుఁ బడికిన భుజగోపవీత
ఫణము కన్పింప, దిగ్భ్రాంతుఁడై వాఁడు
తమదానె నమ్మకఁ, దరుణాబ్జ నేత్రు

నాపాద చూడంబు నంటిన సర్ప
నూపురంబును గజనూతన కృత్తి
వ్యత్యస్త పాద విన్యాసంబు, పారి
తాత్యంత పీన భుజార్గళ యుగము
గళవలత్క్రకన కమనీయహార
ములు కపాల తరళమును తిగకన్న
జటిల జటాజూట జాహ్నవీ పూత
తటవికచిత చంద్రతరుణ సుమమ్ము
భుజగమండల నైక పూత్కారకోష్ణ
రణితగండస్థల భ్రాజిష్ణుమూర్తి
దోఁచిన నాశ్చర్య ధూత వివేకుఁ
డై చిత్రమట్టుల పాస్తచేష్టుండు
నిలుచుండి మదిలోన పలుపలు గతులఁ
దలపోసి, చంద్రావతంసుడే యనెడు
భావంబు తిరపడి, బహుళ విషాద
మావేశము గాఁగ నయ్యయో యిన్ని
దినములు తథ్యంబు తెలియనిదాన
వినతసురాసుర విమలకోటీర
మణిగణ చుంబిత మహనీయ పాద
భణితి మండను నిన్నుఁ బండరినాథుఁ
డని యెంచి, యపరాధుఁడై నాను తండ్రి!
నను దయ మన్నించి నాయఘంబులను
క్షమియింప వలయు నిష్కారణ బంధు!
భ్రమిత చిత్తుఁడనంచు బాష్పజాష్టంబు
లక్షిలు విప్పన, నా క్షణంబుననె
పక్షివాహనుఁడైన పాండురంగండు
సమచరణములతో, శారద వికచ
కమలముఖమ్ముతోఁ, గటితటన్యస్త

కరములతోఁ, పీతకౌశేయ కాంతి
హరిత సుందర లలితాంగంబుతోడ
కరుణా వికస్వర గండ ప్రదేశ
పరిణత తాటంక భాసురకాంతి
చయముతో, సాధురక్షయత్న దీక్ష
శయధృత మధుర వంశమ్ముతో మృదుల
చరణ తులాకోటి సామఋగ్గాన
భరముతోఁ, దదను రవవ్యగ్రయజుర
ధర్వణ హస్తాంగదంబుల, లలిత
సర్వమనోహరి సరసహాసమున
దరిసెన మొనఁగినఁ దల్లడమొంది
శిరమునల్లార్చి యాస్సియని రోస
తనుపు తీవ్రద్వేష దళితమై తూఁగఁ
గమలట్టై మూయుచఁ గరములు దాచి
పుడికిన, మఱి యదే భుజగభూషణము
నొడలిపై గజకృత్తి నిడుంద ముక్కన్ను
వలమాన వికట కపాలహారమ్ము
తలపైని రేఖేఁడు, తధ్యమ్ముగాఁగ
నచ్చు గ్రుద్దిన యట్టులమరినఁ జూచి
మెచ్చి యఘుల విప్ప మృదుల మయూర
ఎంఛ గుచ్ఛాపీడ పీనకైశ్యుండు
వంచక దూరవై భవుఁడు, గోపీ దృ
గుత్సవ మంజు గుంజోద్భాసితుండు
వత్సవత్సలుఁడు దివ్యనిగమశాఖి
శాఖాగ్ర పల్లవ చరణయుగ్మండు
సౌఖశాయనిక విష్వపరిష్వక్త
సనకాదిశోంద్రియ చషకపీయూష
కనదుదారస్మిత కలితుండు, విధృత

నవతులసీ వాసనా మృష్టుండు—
శివమనో మందార జీవపుష్పమ్ము
పొందుకంగఁడు దయాభరితుఁడై దోప
రెండు కన్నులయూఁ రేగినగాఁ
హరహర యని మూర్ఛమైనట్టి చిత్త
మరియాడఁ గన్నుల నూరు బాష్పముల
నిలచినఁ గంపాలి, నిబిడ నిశ్వాస
చలితాధరోష్ఠు, వేష్టనైక భావ
పరిపూర్ణమాన హృత్పద్మునిఁ జూచి
మురహర భక్తుండు మొనసి ప్రశ్నించు
వంతి వజ్ఞానాంధ కాసురహంత
సంతత భక్తరక్షా బద్ధ బుద్ధి
ప్రత్యక్ష దైవమ్ము పండరి నాథుఁ
డత్యంత మధుర వాక్యముల నీరీతి
పలికెను, భూతేశ భక్తుని గురిచి
కలిమలా విషయి సంకల్ప! గిరీశ
చరణాక్రమితము యుష్మద్ధృదయంబు
నిరవకాశమొ! కాక నిలువంగనైన
నావంత యవకాశమబ్బునో! మాకు
రావచ్చునో! యుడు రాజధరుండు
కోపగాడట నన్ను గూర్చి నీపేవ
నోవఁడో! గ్రహాయింప నూకొట్టవేమి?
యని తిన్నగా మేల మాడినఁ—గోల
గొని ప్రేఁపట్లైన ఘోరతాపమున
నదరు శరీరంబు నల్లాడు నెలఁగు
వదవదయైనట్టి యంగముల్లగ్గి
కను దమ్ములను నిండి కవియుచీకటులు
మనము చీకటియు ముమ్మరముగఁ జెనఁగ

నిలిచెఁ గళాదుండు నిండెను పులక
లల పంకజాక్ష సేవాయత్త మతికి
దచ్చున కానంద పరవశత్వమున
తచ్చపలాక్షి ముగ్ధంబైన హరిణి
పడువున సర్వేశుఁ బండరినాథు
నెడఁద నల్లని చూపు నింపవేసినది
మతిపల్కె నాశ్రిత మాయానిరోధ
పరిపూర్ణ హృదయుఁడౌ పాండురంగండు
పరమార్థ భావనా వంధ్యులు, వాద
పరిణత బుద్ధులు, వక్రప్రవృత్తు
లత్యల్ప సంస్కారు లజ్ఞాన చక్ర
వాత్యా విధూత తత్త్వజ్ఞానులైన
కుటిలులు గల్పించు కొరమాలినట్టి
నటనలు గాక యున్నదె మాకు మాకు
భేదలేశంబు, నోబేల! నీవేల
వాదంబులకుఁ జిక్కి వనమఱచెదెదు!!
హరిగిరీశులు భిన్నులమవారు వారి
వెరవుమాలిన పల్కు వినువారు ఘోర
నరక కూపంబున నవయుచుండుదురె?
హరుఁడు నాయాత్మ పశ్యత్పులు మదిని
దివిరి వెల్గొందెదు దివ్వెను నేమ
దివన కరుండ ద్వితీయుఁడై యున్న
వివిధ శరీరుఁడై వెలిఁగెదు భంగి
నవని మర్త్యులకు శ్రేయస్కాముఁ డగుచు
నానా విధంబుల నామరూపములఁ
బూని వర్తింతుము నేవ! యజ్ఞాన
మలవడనట్టి వారందంగలేరు
కలిగృహీతులు మోక్షకమనీయ పదవి

నా శివాంశమున కనన్యమౌ భక్తి
పేఁనదావ, నీ సేవల కలరి
నిన్నుద్ధరించు పూనిక మదిఁబూని
సన్నుతి నింత యుపాయమ్ము సుమ్ము,
అత్రి మహాముని యనఘుండు తొల్లి
పుత్రార్థియై తపంబునఁ జరియించి
నన్ను పాలించిన నన్నున మేము
సన్నుగ మువ్వురు ప్రత్యక్షమైన
నచ్చెఱు వడుచు నేనాది విష్ణువన
కిచ్చగించిన, నెట్టులివు దొక్కచారె
మువ్వురు ననుకంపఁ బూని తిరనఁగ
నవ్వి యో సుబ్రతా! నామ రూపములు
భిన్న రూపములైన బేలు తోయితివి
కన్నులు గాక, లోకన్నులు దెఱచి
కనుమోయి! సత్యంబు గందువుగాని
గణుతింప నొక్కఁడే గలదు దైవంబు
నిరుపాధికంబది, నిర్వికల్పంబు
నిరుపమానంబు వినిర్గతాద్యంత
సీమ లోకావవశిలమై భిన్న
నామరూపంబుల నైకప్రకార
ములవెల్గు కూటస్థ పురుష నర్చింప
కలదు వందఱఁ గొల్వఁగలుగు ఫలమ్ము
వాసుదేవ స్వరూపమునకు భక్తి
చేఁతిఁగాదో! నీ చేఁన తపము
వరున మువ్వుర కనువర్తించె సుమ్ము
పరమౌని! మాయంశభవుల నీకుఁ
దోఁక దత్తాత్రేయ దుర్వాస చంద్రు
లిడిత మతులు జన్మింతురు పత్య

మునివర మొసఁగితి నాయుదంతంబు
వినలేదా! ఏ వన్న, వీరశైవునకు
మనమువిచ్చినది రమాపతి కరుణ
తనువెల్లఁ బులక సంతానమ్ము విరిసె,
పాండురంగనిఁ గొల్చు పరమ భక్తునకు
పండు వెన్నెలకాంతి - వాని యిల్లాలు
పుణ్యజీవిత మంచుఁ బొంగిపోయినది
గణ్యవిచార యాకంపాలి భార్య
శ్రవణముల్ విచ్చి యాశ్చర్య సంతోష
వివశయై విన్నది విఠ్ఠలు పలుకు
దిక్కులన్నిట నొక్క దివ్యసందేశ
మక్కజంబు గనిండి నొక్కి పల్కినది,
యలసాలసంబైన యమృత మారుతము
జిలిబిలి యనువదించినది భాషణము
గగన మార్గమునుండి కదుపులై సురలు
నగుమొగంబులఁ జూచినారు, ధరిత్రి,
ప్రముదితమతి చంద్రభాగాస్రవంతి
గమనమ్ములో వింతకళలు చిమ్మినది,
మల్లికార్జున శిరోమాల్యమౌ - గంగ
యుల్లాసమున సుధనొలుకఁబోసినది,
గోరూప ధారిణి క్షోణీపవిత్రి
శ్రీ రమ్యములు, చనుశ్చేపు ఎండినది
ఫుల్లతంత్రీస్వన భూప్రజాహృదయ
వల్లకు లొక్కచే భంగి మ్రోగినవి
తపముచే బ్రహ్మంబు దర్శింపుమనెడు
నుపనిషత్తుల యమృతోపమ వాక్కు—
వీరశైవుని పుణ్య వీథి - విచ్చినది
వీరశైవుని కంచె వెలుఁగు విచ్చినది

నవ్వుచున్నాఁడు నటరాజు వెన్ను
పువ్వుల యెదలోని పొందమ్మియందు
నవ్వుచున్నాఁడు నందనందనుఁడు
మువ్వన్నె పులితోలు మునుఁగులఁదాగి
హరిహరులొక మూర్తి నైక్యమ్ము నెంది
దరిసెన మొసఁగిరధ్యాత్మధామములు
గళసీమ గద్గదాకలితమై వణక
పులకలు తంగేడు పూలుగాఁబూయఁ
గనుల నానందమే కాలువగాఁగఁ
దనువెల్ల జడము చిత్తము రాగ పూర
పూరితమును గాఁగ ముఖముల్లసిల్ల
వీరశైవుఁడు భక్తి వివశుఁడై కోటి
భవముల పుణ్యంబు పండినయట్లు
లవనీసతీ కుంకుమాంక చిహ్నములు
చంద్రికానిటల కాసార పద్మములు
ఖండిత నిజభక్త కలుషముల్ నిగమ
వీధీవిహారుండు విఠ్ఠలు పదము
లాదర మేదురమగు చూడ్కిఁ ద్రావు
కైవడి చూచుచుఁ గరములు చేర్చి
భావంబు సంభ్రమ భ్రమితమై తూఁగ
పలికె నాయపరాధ భరము సహించి
కలిమల జుష్టుని, గర్వాంధమతిని
కావించి కొన్నదే కోటి దీవెనలు
తలఁపౌనె! తండ్రి నీ దయ యింతయనఁగ
భవమంతయును వృథా భ్రాంతిలో మునిగి
యవివేకినైన నాయందు నీకెంత
మమకారమోయి! రమానాథ! నన్నుఁ
దమియించు నీ తీయదనపు వేదనలు,

హరిహరీ! శిక్షార్హుడైన నాయందు
కరుణ గుప్పితివి, నీ కఠిన విచిత్ర
శిక్ష నా హృదయమే చీల్చివేసినది—
దక్షాధ్వర ధ్వంస! పావకీనంబు
సలలిత ధీర దర్శనముతోపాటు
కలుపుకోరా నన్ను! కైలాసమునకు
శాంభ ఎంభ నందానిత మౌళి!
గోప గోపీ మనః కుట్మల సురభి!
తారకా కమన సుందర జటాశాలి
తారక! చంద్రికాధవళ శరీర!
హరిహరరూప దివ్యానంద వార్ధి
పరిపూర్ణ విగ్రహా! భాగ్యైక ఫలమ!
యనినుతియించి - సాష్టాంగంబుగాఁగ
వినమితుఁడైన ద్యోవీధిలోనుండి
కురియించె నిర్జరకోటి ప్రమోద
భరితమాశీర్వాద భద్రభాగ్యములు
పండరినాధుని భాగ్యంపుమోవి
నిండె వెన్నెలతావు నిలిచిన నవ్వు
కోమటి భక్తుని కోర్కెలు పండి
యామోదములు దిక్కులందుఁ బంచినవి
నెఱిఁ బరస్పరమును నిండు కౌగిళుల
కరగిపోయిరి బచ్చు కంసలి భక్త
మొలనూలు కట్టిరి ముత్ప్రిపుల్లితులు
నిలినాక్షి భక్తులు నడుమనకతికి
పరిపోయినది కాలసర్పపట్టంబొ
చిఱుగజ్జియలమ్రోత చిందుదామంటొ—
యాకళాదుని భార్యయర్యాని యువతి
శోక కన్నుల విరి చూపులతోనె

కలిఁకొన్నారు నిష్కలుష భాంధవము,
చిలిఁబూవులవప్పు చిందులు ద్రాక్ష-
బుడిబుడి నడలతో ముందుకు వచ్చి
బుడుతఁడు కంసాలి పుట్టంబుఁ బట్టి
యెత్తి కొమ్మని - చేతులెత్తుచున్నాఁడు
హస్తినయాశ్చర్య మంతరంగముల
కెచ్చుగాఁ గమ్ములనిఁ జింతలాఁడ
నచ్చంపు గండుర్వులైరి పూజరులు,
కలకలమని గుడిగంటలు మ్రోసెఁ
గలుగుమోదము పెళ్ళఁగ్రక్కెడు భంగి
తరలెత్తయుగమ్ము దత్నతీమణులు
దరలిరి, వెనువెంటఁ దరళాయతాక్షు
లవ్వారిబోయెడు నధ్వమ్ములందు
నవ్వారి, వినమితంబైన మస్తములు,
కాలాంతరంబునఁ గల్మషదూరు
లోలనమోక్షంబు నొందిరివారు
సందేహమేల! యీ సర్వలోకంబు
లందు, విర్ధుఁడు, ప్రత్యక్షదైవమ్ము,
వాని నామముకలి పాపమారకము
వానిరూపము భక్తభావమందార
మనియిట్లు, ప్రశ్రయధనుచేత వైష్ణ
వనతమస్తకుచేత పండరినాథ
చరణనీరేజ సంచరమాణ, భృంగ
పరివారని భవర్వ్యాసముచేత
నైకభాషాపరిజ్ఞాన దుగ్ధాబ్ధి
శీకరమృదువచస్సేచనుచేత,
ఘన గిరి తిరుమలగణ్యకాచార్య
జననపవిత్రిత ఘనవంశ జనన

చిరపుణ్య పరిణాహపరిమళుచేత
నిరతశబ్ద బ్రహ్మనిధ్యానసన్మ 25
నోరమకీర్తి కర్పూరునిచేత
పారణీయగుణుండు, పండరీశ్వరుని
కృతినాథుఁ గావించి, కీర్తింపఁబడిన
ప్రతిలేని పండరీ భాగవతమ్ము
శ్రీమహాతాకారు, చిత్సుఖాధారు
సామజరక్షకు, సర్వసురేడ్యు
పై జయంతీమాలవలె, సర్వసేవ్య
మై, జగమ్ములఁదావులందించుఁ గాఁత, 829

(నరహరి చరిత్రము సమాప్తము)

పండరీ భాగవతము సంపూర్ణము

ముద్రణ
క్రాంతి ప్రెస్,
12, ఫ్రాన్సిస్ జోసెఫ్ స్ట్రీట్,
మద్రాసు-1